# ఆత్మీయ రూపాంతరము

క్రీస్తు స్వరూపములోనికి రూపాంతరము చెందుటను గురించిన

***పాఠములు***

తిమోతి కీప్

shepherds GLOBAL CLASSROOM

ప్రతి హక్కు సంచితమైయునవి. పరీక్షా పత్రములు తప్ప, ఈ పుస్తకంలోని ఏ భాగమును **SGC** యొద్ద నుండి సరైన అనుమతులు లేకుండ ఏ విదముగానైన అనువదించడము మరియు తిరిగి ప్రచురించడం, అనగా మాధ్యమముల ద్వారాగాని, ముద్రించుట ద్వారాగాని, నకళ్ళ రూపములోగాని, లిపిబద్ధం చేయడం ద్వారాగాని, లేదా మరి ఏ ఇతర రూపములోను ప్రచురించరాదు. మా **SGC** యొక్క ఆంగ్ల పాఠ్యపుస్తకములను విక్రయించు ప్రతి ఒక్కరు మరి ఎక్కువగా మమ్ములను ఇతర భాషలలోనికి తర్జుమా చేయుటకు మరియు ప్రపంచ నలుమూలలలోని క్రైస్తవ నాయకులకు ఈ పాఠ్యపుస్తకమును అందించుటకు ప్రోద్బలము అందిచినవారు అగును. **SGC**ని సంప్రదించుటకు, లేదా మా ఈ దర్శనమును ముందుకు కొనసాగించుటకు సహకరించదలచిన వారు **ShepherdsGlobalClassroom.org.**ను సందర్శించగలరు.

ప్రత్యేకించి సూచించినవి మినహా ప్రస్తావించబడిన అని లేఖన భాగాలు **New King James Version** బైబిల్ తర్జుమా నుండి స్వీకరించబడినవి. **ESV** అని సూచించిన లేఖన భాగాలు **ESV®** బైబిల్ (**The Holy Bible, English Standard Version®**), **Good News Publishers** వారి ప్రచురణ పరిచర్య ద్వారా **Crossway** వారి యొక్క **Copyright 2001©.** నుండి తగిన అనుమతులతో స్వీకరించబడినవి. అన్ని అనుమతులతో ప్రచురించబడినది. అన్ని హక్కులు సంచితములు.

# <u>రూపాంతరము</u>

విషయసూచిక;

పాఠం 1 . క్రీస్తు స్వరుపములో రూపించడెను.

పాఠం 2. రూపాంతరమునకు పూనాది రాళ్ళు

పాఠం 3. రూపాంతరశక్తికి లేఖన భరోసా

పాఠం 4. దేవుని భావజ్ఞ ద్వారా రూపాంతరము చెందుట.

పాఠం 5. స్వజాగృతి ద్వారా రూపాంతరముచెందుట.

పాఠం 6. స్వాభిజ్ఞ ద్వారా రూపాంతరము చెందుట.

పాఠం 7. ఆద్యాత్మిక తర్ఫిదు ద్వారా క్రీస్తు స్వరుపమును పోందుట.

పాఠం 8. భక్తికి ( ఎకాంత ప్రార్ధన, వాక్యద్యానము, ఉపవాసము ప్రార్ధన, యదార్ధత) ఆద్యాత్మిక శిక్షణ.

పాఠం 9. భక్తికి ( వ్యక్తిగత ప్రార్ధన జీవితము) ఆద్యాత్మిక శిక్షణ.

పాఠం 10. నీతి క్రియలకై ( పాపములు ఓప్పుకోవడం, సమర్పణ జీవితం, పరిచర్య జీవితం)

పాఠం 11. స్వశిక్షణ ( మన నాలుక, మన అలోచన జీవితం).

పాఠం 12. స్వశిక్షణ ( భోజనము, సమయపాలన, ఇంద్రియనిగ్రహము, స్వనిర్ణయములు).

పాఠం 13. శ్రమ ద్వారా రూపించబడుట.

పాఠం 14. క్రైస్తవ సమాజం ద్వారా రూపించబడడం.

## నిర్వహకులకు సూచనలు;

ఈ పాఠ్యక్రమము క్రీస్తు స్వరూపములోని ఒక క్రైస్తవుడు ఆధ్యాత్మిక రూపాంతరము ఎ విదముగా పొందగలడో అని వివరిస్తుంది. ఒక తరగతి జరుగు సమయము 90 నుండి 120 నిమిషాలుగా, అనగా నియమిత సాధనములను తరగతి సమయంలో అదనంగా ఏర్పటుచేస్తు నిర్వహించవలెను.

## పాఠ్య ప్రణాళిక

1. **?** అను గుర్తును పాఠం మద్మలో గమనించినప్పుడు, అ గుర్తు తరువాత వచ్చే ప్రశ్నను విద్యార్థులను అడగవలెను. మరియు విద్యార్థుల మద్య అ ప్రశ్నను గురించి చర్చ ఏర్పాటు చెయవలెను. ప్రతి విద్యార్ధి చర్చలో పాల్గోనే విధంగా ప్రయత్నించాలి. అవసరం ఉన్న చోట విద్యార్థులను పేరు పేట్టి పిలిచి ప్రశ్నించవలెను.

2. చాలా పాదసూచికలు లేఖన భాగాలను సూచించును. బోధనసమయంలో వాటిలోని కొన్ని వచనాలను విద్యార్థులు తెరచి చదువగలుగునట్లు చేయవలెను. ప్రత్యేకంగా సూచించినవి మినహా పాఠంలోని మిగిలిన లేఖన భాగాలు **The King James Version (NKJV)** బైబిల్ అధారితంగా తిసుకోనబడినవి.

3. ప్రతి పాఠము నుండి కనీసం మూడు సాధనలు విద్యార్థులకు ఇవ్వబడినవి.

a). వాక్యాధారిత ప్రార్ధన చేయడం, సహవాసములో ఎదుగుటకు మరియు ప్రార్ధన ద్వారా ప్రభువులో సహవాసమును బలమును ఎర్పరుచుకొనుటకు **Dr. Allan Brow's** యొక్క **"Daily prayer Guide"** అను పుస్తకమును మిమ్ములను మీరు తర్ఫీదు పొందుటకు ఉపయోగించవలసిందిగా కోరడం జరిగింది.

b). పాఠము ద్వారా విద్యార్థులు ఏమి నేర్చుకుంటున్నారో సూచిస్తు మీ వ్యక్తిగత ప్రార్ధనను వ్రాయవలెను. అ ప్రార్ధనను వ్యక్తిగత ప్రార్ధనా సమయంలో తప్పక జ్ఞాపకము చెసుకొనవలెను. విద్యార్థులకు సాధనలు (కృత్యాలను) నేర్పబడిన పాఠంలోని బైబిల్ సత్యాలను వారి వ్యక్తిగత జీవితాన్ని ప్రభావితం చేస్తూ విద్యార్థులను సత్యమునకు నడిపించుటకై మరియు వాటిని మన:పూర్వకమైన ప్రార్ధనగా మలుచుకొనుటకై సిద్ధపరచడం జరిగింది.

c). మీరు ప్రతి అధ్యాయం ద్వారా దేవుడు మీకు ఏమి నేర్పించారు అనువాటిని అనుదిన వాక్యధ్యానముతో జతచేయవలసిందిగా కోరడం జరుగును.

4. ప్రతి తరగతి ప్రారంభ సమయములో విద్యార్థులు, వారి ఇష్టంమెరకు మాత్రమె, వ్యక్తిగత వాక్యద్యానమును మరియు ప్రార్ధనను సహవిద్యార్థులతో పంచుకోనులకు అవకాశము కల్పించవలెను. ఇలా చెయుటలోని ముఖ్య ఉద్ధేశ్యం విద్యార్థులు వినయమును మరియు ఒకరిపట్ల ఒకరికి పరస్పర భాద్యతయు మరియు ఆత్మీయ సహవాలమును అనుభవించుట అభ్యాసముగా మార్చుటే.

5. ప్రతి అధ్యాయం ముగింపులో పరిక్ష నిర్వహించవలెను. అపగించుకోవడం లేదా వ్రాతపుర్వకంగా పరిక్ష నిర్వహించవచ్చు.

# పాఠం 1

# క్రీస్తు స్వరూపములో రూపించబడెను.

## పాఠం విశేషములు.

ఈ పాఠం ముగింపులో ప్రతి విద్యార్థి

1. రూపాంతరము గురించి సరిగా నిర్వచించ సామర్థ్యం కలిగియుండాలి.
2. రూపాంతరమునకు లేఖన ఆధారాలను చూపించ కలగాలి.
3. క్రైస్తవ శాసనాలను స్పష్టముగా మరియు అర్థవంతముగా చెప్పగలగాలి.
4. రూపాంతరమునకు ఎదురయ్యే సవాళ్ళను చర్చించ సమర్థులై ఉండవలెను.

## జీవితములోని కొన్ని ముఖ్య సంఘటనలు.

మా పక్కింటి వారు క్రొత్తగా యేసును తెలుసుకున్నారు, మరియు వారు భక్తిలో ఎదుగుచున్న విధానము చూడడానికి ఆశ్చర్యముగా ఉంది. ఆ కుటుంబములో ఎవ్వరు గతములో క్రైస్తవ కుటుంబమునకు చెందినవారు కాదు. వారిలో ఎవరికి సంఘములో అంతగా అనుభవం లేదు. కాని **Becky** మరియు నేను సువార్త వారి జీవితాలను ప్రభావితం చెసిందో మరియు వారి కుటుంబ పరిస్థితి ఎ విధముగా మార్చివేసిందో చూచి ఎంతో ప్రోత్సహించబడ్డాము. ఎందుకో నాకు తేలియదు **Danny** మరియు **Kim**ల కంటే వాక్యము కొరకు ఆకలి కలిగినవారిని చేతి వ్రేళ్ళమీదలెఖపెట్ట కలిగినంత మందిని మాత్రమే నా జీవిత కాలములో చూశాను.

ఇట్టీవల కాలములో యెహాను సువార్తను ఆధ్యాయనం చేస్తూ ఉన్నాము. రెండు ముఖ్యమైన ప్రశ్నల మీద ప్రత్యేకమైన దృష్ఠితో ప్రారంభించాము: **“** ఈ వాక్యభాగము యేసుని గురించి ఏమని చెబుతుంది?**”** రెండవది, **“**మన జీవితాలు మారడానికి యేసుని గురించి అర్థం చేసుకోవడం ఎంత ప్రాముఖ్యము?**”**

**Kim** మా ధ్యానము మధ్యలో వచ్చిన ప్రశ్నకు అకస్మాత్తుగా మరియు రూఢిగా నమ్మకముతో **“**నేను చేయు పనులలో మరియు మాట్లడే విషయాలన్నింటిలో క్రీస్తువలె ఉండాలని అనుకుంటున్నాను. మరియు నా జీవితంలోని ప్రతి విషయములో అయనవలె ఉండాలని అనుకుంటున్నాను**”**. అని చెప్పింది. అది విన్న నాకు విశేషముగా దైవాంశ సహితమైన గడియగా అనిపించింది. ఎందుకంటే అమె ఇటువంటి ఆధ్యాత్మిక వాతావరణంలో పెరగ లేదు. అది నాకు చాలా విశేష అనుభవాన్ని కలిగించింది. ఎందుకనగా పరిశుద్ధాత్మ దేవుడు **Kim** యొక్క హృదయంలో దేవుని కొరకు బ్రతికే సాక్ష్య జీవితం కోరకైన కోరికను కలిగించాడు. **Kim** అదేవిధముగా **Danny** కూడా క్రీస్తు కొరకు అయనవలె ఉండాలనె బలమైన కోరికతో మరియు అత్యాకర్షితులైన వ్యక్తులుగా ఉన్నారు. ఇటువంటి సహజ వాంఛను ప్రతి యొక్క విశ్వాసి కలిగియుండవలెను.

## గొప్ప భావము.

దేవుడు మానవులను రక్షించుటలోని తాత్పర్యము కేవలం పాప క్షమాపణను అనుగ్రహించడం ఒక్కటే కాదు. కాని మనలను అయన స్వరూపములోనికి పునరుద్ధరించడమే అయన యొక్క ప్రథమ తాత్పర్యము.

## ఉపోద్ఘాతము.

రూపాంతరము అను ఈ పాఠ్యక్రమము మారుమనస్సు కోరుకొనె వారికి మరియు మారుమనస్సు చెందిన విశ్వాసుల కొరకు సిద్దపరచబడింది. ఈ పుస్తకము క్రీస్తుతో పున:రుద్ధనతను పొంది తిరిగి జన్మించిన స్త్రీపురుషులకు, పూర్ణహృదయముతో దేవునిని ప్రేమించువారికిని మరియు వెలకట్టలేని యేసు క్రీస్తు వారి స్వరూపములోనికి రూపాంతరము పొందాలని వాంఛ్చ కలవారి కోరకు రచించబడింది.

మనుమున్న ఆత్మీయ స్థితులనుబట్టి మనలో చాలా మంది సంపూర్ణ సంతృప్తి పొందలేకపోతున్నారు. (ప్రతి విశ్వాసి జీవితములో ఈ అసంతృప్తి గమనించగలము). ప్రపంచ నలుమూలలోని విశ్వాసులందరు దేవునికి దగ్గర కావాలని ఆకాంక్షిస్తున్నారు. ఇటువంటి ఆకాంక్షనే కీర్తనకారుడు తన ప్రార్ధనలో అద్భుతముగా వ్యక్తపరిచాడు, " దుప్పి నీటి వాగుల కొరకు ఆశపడినట్లు, దేవా. నా ప్రాణం నీ కోరకు ఆశపడుచున్నది".[1] ఆధ్యాత్మీక రూపాంతరము ద్వారా దేవుని కొరకు మనకున్న తృష్ణ సంతృప్తికరముగా మారుతుంది. ఎందుకనగా అది యేసు యొక్క జీవితము మనలో సంతృప్తిని కలిగిస్తుంది.

నిజమైన క్రైస్తవుడు లోతైన అనుభవమును కోరుకుంటాడు. మనము విశ్వాసముతో ఎదగాలి. మన జీవితములోని సుఖ: దుఖాలలో దేవుని యొక్క మహోన్నతమైన ప్రసన్నతను గుర్తించి మనము ఆయనతో సన్నిహితముగా జీవించాలి. మేము మరి ఎక్కువగా భక్తి క్రమములోను ఎదుగుచు మరియు ఇంద్రియ నిగ్రహము పొందుకోవాలి. మేము మరి ఎక్కువ నమ్మకస్తులంగాను, ఆనందముగాని, మరియు సమాదానము కలిగిన వారిగా ఉండాలని అనుకుంటున్నాము.

మనలో అనేక మంది స్థిరమైయిన భక్తి జీవితాన్ని కోరుకుంటాము. మేము భయము నుండి మరియు మనోదు:ఖమునుండి విడుదల పొందాలని ఆశపడుతున్నాము. మేము భయంకరమైన చెడు అలవాట్లనుండి విజయము పొందాలని అనుకుంటున్నాము. మరికొంతమంది వారిని అలుముకున్న పాపపు బంధకములను జయించాలని అనుకుంటున్నారు. మనమందరము మరి ఉన్నతంగా క్రీస్తులో ఫలించాలని మరియు ఫలవంతముగా మారాలని ఆశపడతాము. మేము మా అనుబంధములన్నింటిలో ఆశీర్వాదముగాను మరియు ప్రతి ఆశ నెరవేర్చబడవలెనని ఆశిస్తుంటాము.. మేము ఎల్లప్పుడు క్రీస్తు జీవితము ఇతరులకు మాలో కనిపించవలెనని ఆశపడుచున్నాము. నాకు తెలిసి అనేకమంది క్రైస్తవులు కూడా మార్పుచెందాలని కోరుకుంటున్నారు, కాని వారికి ఏ విదముగా మారాలో అని తెలియదు. చాలా మంది పాపు బంధకాలలో చిక్కుకుపోతున్నారు. మరి కొంత మంది మునుపటి కంటే ఘోరమైన రహస్య పాపములలో పడిపోతున్నారు. ఆధ్యాత్మిక రూపాంతరము మారుమనస్సు కోరుకునే వారికి మరియు మారుమనస్సు పొందుకోవలసిన అవశ్యకత ఉన్నవారికి మార్గ దర్శకంగా ఈ పుస్తకము పని చేస్తుంది.

> అనేక మంది ప్రజలు మారాలని ఆశపడుతున్నారు కాని వారిలో చాలా మంది అది సాద్యము అని నమ్మరు. కొన్ని సంవత్సరాలు ప్రయత్నించి ఓడిపోయిన తరువాత నీరాశతో కూడిన క్రైస్తవ జీవితమును కొనసాగిస్తారు.
>
> జెమ్స్ బ్రాయన్ స్మీత్

మనము కోరుకున్న మార్పును క్రీస్తు శిష్యరికము ద్వారా పొందవచ్చు లేదా ఆధ్యాత్మిక రూపాంతరము అనే భక్తిక్రమము ద్వారా పొందవచ్చు. మరియు దీనిని మరో పదములో 'పరిశుద్ధాత్మలో ఎదుగుట' అని, 'మరియు పరిశుద్ధతలో ఎదుగుట' అని మరియు 'పరిశుద్ధ భక్తి క్రమము' అని కూడా అంటారు. ఆధ్యాత్మిక

1. కీర్తనలు 42;1

రూపాంతరము 'హృదయమును నూతనపరుచుటలో'[2] నిమగ్నమైయున్నాడు. మరియు ఆది రెండు అనగా సమయమును మరియు భిన్న క్రమమును అవసరము. ఇది రెండు కీలకమైన మరియు అవృతి క్రమము అవసరము.

**<u>పాఠ్యంశము.</u>**

1 . రూపాంతరమునకు సంబంధించి నాలుగు ముఖ్యమైన లేఖన భాగాములు.

A. 2 కొరింధి. 3;18;

మనమందరమును ముసుకు లేని ముఖముతో ప్రభువు యొక్క మహిమను అద్దమువలె ప్రతిఫలింపజేయుచు, మహిమనుండి అధిక మహిమను పొందుచు ప్రభువువగు పరిశుద్ధాత్మచేత ఆ పోలికగాను మార్చబడుచున్నాము.

B. గలతీయులు. 4;19;

నా పిల్లలారా, క్రీస్తు స్వరూపము మీయందేర్పడు వరకు మీ విషయమై మరల నాకు ప్రసవ వేదన కలుగుచున్నది.

C. కొలస్సి. 1;28

ప్రతి మనుష్యుని క్రీస్తునందు సంపూర్ణునిగా చేసి ఆయన యెదుట నిలువబెట్టవలెనని , సమస్త విధములైన జ్ఞానముతో మేము ప్రతి మనుష్యునికి బుద్ధిచెపుచు, ప్రతి మనుష్యునికి బోధించుచు, ఆయనను ప్రకటించుచున్నాము

D. ఎఫిసి 4;13-14;

పరిశుద్ధులు సంపూర్ణులగునట్లు క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి చెందుటకును, పరిచర్య ధర్మము జరుగుటకును, ఆయన కొందరిని అపొస్తలులనుగాను, కొందరిని ప్రవక్తలనుగాను, కొందరిని సువార్తికులనుగాను, కొందరిని కాపరులనుగాను ఉపదేశకులనుగాను నియమించెను. అందువలన మనమికమీదట పసిపిల్లమైయుండి, మనుష్యుల మాయోపాయములచేత వంచనతోను, తప్పుమార్గమునకు లాగుకుయుక్తితోను, గాలికి కొట్టుకొనిపోవునట్లు, కల్పించబడిన ప్రతి ఉపదేశమునకు ఇటు అటు కొట్టుకొనిపోవుచు అలలచేత ఎగురగొట్టబడినవారమైనట్లుండక...

**?** ఈ లేఖన భాగముల నుండి అదేవిధముగా ఇంకా చాలా ఇతర వాక్యభాగాల నుండి, ఆత్మీయ రూపాంతరము అను పదము పరిశీలించగలము.

చదవబడిన పాఠ్యభాగములను అనుసరించి క్రైస్తవ జీవితం యొక్క అత్యున్నత ఉద్దేశ్యం ఏమిట్టి? పాఠ్యభాగాలలో గమ్యమును చేరుకొనుటకు ఎఫెసీయులకు వ్రాసిన పత్రిక భాగాలను బట్టి రూపాంతరము ద్వారా కలిగే ఫలితాలు ఏమిటి?

---

2. డాల్లస్ విలర్డ్ ఉపయోగించిన పదము

## 2. ఆత్మీయ రూపాంతరము యొక్క నిర్వచనము;

ఆత్మీయ రూపాంతరము అనునది ఇతరుల కొరకు క్రీస్తు స్వరూపములోనికి రూపించబడుట అను కృపా క్రమము.[3]

ఈ నిర్వచనమును మూడు భాగాలుగా విభజిస్తే- కృపా క్రమము, క్రీస్తు స్వరూపము, మరియు ఇతరుల కొరకు.

### A. ఆత్మీయ రూపాంతరము అనునది కృప ఫలము.

ఒక రకముగా చెప్పాలంటే మనము క్రీస్తు రూపములోనికి రూపించబడుటకు మన స్వశక్తితో ఏమీ చేయలేము. అయినప్పటికి దేవుని యొక్క కృపలోనికి రూపాంతరము చెందుట మనలను మనము దేవునికి సంపూర్ణముగా సమీపస్తులముగా ఉండుటకు సమస్త విధములుగా ప్రయత్నించవలసియున్నది. కృప అనునది ధనాపేక్షకు వ్యతిరేకము కాని ప్రయత్నాలకు కాదు.

ప్రపంచములో కొన్ని సంఘములు మానవ ప్రయత్నములు లేకుండా కృపను గురించి ఉద్ఘాటిస్తున్నాయి. ఈ పాఠ్యక్రమములో మరము కృపను గురించి మరింత లోతుగా చూడబోతున్నాము. క్రైస్తవ జీవితంలో కలుగు ప్రతి అభివృద్ధి కృప ద్వారా కలుగు ఆశ్చర్యకార్యములే అని స్పష్టంగా చూడబోతున్నాము. కాని కృప అనునది పరిశుద్ధాత్మ దేవునికి మరియు క్రైస్తవునికి మధ్య పరస్పర సహకార సంకల్పము ఇమిడి ఉన్నాయి.

కృప మరియు ప్రయత్నాల మధ్యగల ఈ పరస్పర సహకార సంకల్పమునకు ఉదాహరణగా వ్రాయబడిన లేఖన భాగాలను పరిశీలించవలెను. మన అందరికీ తెలుసు దేవుని వాక్యము దైవావేశము ద్వారా అనుగ్రహించబడింది'. మరో మాటగా చెప్పాలంటే ప్రతి వాక్యభాగము కృప యొక్క ఆద్భుతములే. దేవుడు మనుష్యులను లేఖనాలు వ్రాయుటకు ప్రేరేపించాడు, అయన వారికి శక్తిని అనుగ్రహించాడు, మరియు వారి రచనలను అయన భావితరము కొరకు భద్రపరచాడు. అయినప్పటికి మన జీవగ్రంథం(బైబిల్) కృపానుగ్రహము లేకుండా అందించబడినది కాదు. ధ్యానము చేయుటలో, సమాచారము సేకరించుటలో, మూలాధారములను సరిచూచుటలో, ఆలోచనలను క్రమబద్ధికరించుటలో మరియు పొందుపరచుటలో మానవులు తమ యత్నము లేకుండా మనకు బైబిల్ అందుబాటులో ఉండేది కాదు.[4] మన లేఖనములు శ్రమతో కూడిన ప్రేరణ ద్వారా అనుగ్రహించబడినవి!

పౌలు తన పరిచర్యను గురించి ఇలాగు వ్యక్తపరిచారు. 'నేను నాటితిని, ఆపోల్లో నీళ్లు పోసెను, వృద్ధి కలుగజేసినవాడు దేవుడే'.[5]

### B. ఆత్మీయ రూపాంతరము అనునది ఒక క్రమము.

ఆత్మీయ రూపాంతరమునకు ముఖ్యమైన నాలుగు లేఖన భాగాలో, 'మహిమ నుండి అధిక మహిమ', మీయందేర్పడు వరకు', 'మనందరము....... సంపూర్ణత కలవారమగువరకు',అను పదములను అధోరేఖాంకం చేయండి.

ఈ వాక్యభాగాలని క్రమము గురించి మరియు జరుగుచున్న క్రియలను గురించి మనకు బయలుపరుస్తున్నవి.

---

3. రాబర్ట్ ములోహాలానడ్ .జునియర్, ఇనివిటేషన్ టు ఎ జార్ని(డోనర్స్ గ్రు; ఇనటర్వరసిటె ప్రేస్) నుండి స్వికరించబడింది.

4. లూకా 1; 1-4

5. 1 కోరింధి. 3;6

6. 1 కోరిందియులకు 3;6-7

పౌలు నాటడం, నీళ్లు పోయడం, మరియు వృద్ధి కలగడం అనే క్రమము గురించి మాట్లాడుతున్నారు.[6] పౌలు క్రీస్తు ప్రేమలో[7], విశ్వాసములో,[8] మరియు జ్ఞానమందు,[9] ఎదుగుటను గూర్చి మాట్లడుచున్నారు. క్రీస్తు స్వరూపమునకు అనుగుణ్యం చెందుట కొన్ని సారులు ఆలస్యమైయిన మరియు అటు ఇటు తిరిగినప్పటికి, ఎదురైయిన అవరోధాలను దాటుకుంటు ముందుకు సాగే ఒక అద్భుతమైన ప్రయాణము. మనము మన ప్రయత్నలలో విఫలమైనప్పుడు నిరాశచెందక విఫలాలు మనకు అణుకువను మరియు అలవరుపును నెర్పుటకు స్వీకరించాలి.[10]

> అంతిమ పరిశీలనల ఫలితం ఎమిటంటే మన జీవితాలలో దేవునికి సమీపస్తులం అయి రూపాంతరమునకు కారణమైన అయన కృపా బాహుళ్యమును పొందుకొనుట తప్పనించి యేసు పరిచర్య మరియు ప్రేమ రూపమును పొందుకొనుటకు మరి ఏ మార్గము లేదు. మన బాద్యత కేవలం దేవుని రూపాంతరపు కృపను పొందుకోనుటకు మనలను మనము ఆయనకు సమర్పించుకోనులయే.
> - రాబర్ట్ ముల్‌హోలండ్ జునియర్

ఆత్మీయ రూపాంతరము అనేది ప్రతి విశ్వాసి జీవితంలో విభిన్న దశలలో జరుగుతుంది. రూపాంతరపు దశ అనేది విశ్వాసి యొుక్క ఆశల అంత:ర్యమును బట్టి ప్రభావితం అవుతుంది. ' నీతి కొరకు ఆకలిదప్పులుగలవారు ధన్యులు; వారు తృప్తిపరచబడుదురు'[11] అనే దేవుని వాక్యము బోదిస్తుంది. నీతి కొరకు ఆకలిని మరియు దప్పికను కలిగియుండడంలోని అంత:ర్యము సమానముగా ఉండదు.

## 1. ఆత్మీయ రూపాంతరము ఒక క్రమము ఎందుకంటే అది ఆలోచనల మార్పును కోరుతుంది;

దేవుడు మనలను యంత్రాలగానో లేదా మర బొమ్మలగానో సృష్టించలేదు. దేవుడు మనలను ఆలోచించే, అనుభవించే, మరియు నిర్ణయించుకొను సామర్థ్యం గల భిన్నక్లిష్ట మానవులుగా మనలను సృష్ఠించారు. ఆత్మీయ రూపాంతరము ఆలోచనల మార్పులోని వృద్ధితో ప్రారంభం అవుతుంది.[12] అది మన భాంధవ్యాల మార్పును మరియు సహజ స్వబావంలో మార్పును వృద్ధి చేస్తుంది.

నా స్నేహితుడు, బ్లాక్ జోనస్, కోది రోజుల క్రితం నాకు ఒక విసయాని గుర్తు చెశాడు. అది ఎమిటంటే పౌలు' ఆలోచనలు నూతనపరచబడటచేత రూపాంతరము పొందిన వారిమిగా గుర్తించబడవచ్చు' అని చెప్పారు. నూతన పరచబడుట అనగా 'తిరిగి కట్టబడుట' లేదా తిరిగి పున:రుద్దించుట' అని అర్దము. ఒక ఇంటిని పునరుద్ధరించు ప్రక్రియను గురించి మనకు తెలుసు. మనలో చాలా మందికి పరిశుద్ధమైన ఆత్మీయ ఇల్లు ఉండవచ్చు మరియు ఆధ్యాత్మికముగా జ్ఞాన మూలమైన ఇల్లు కూడా ఉండవచ్చు. కాని ఇంకా

---

7. ఎఫేసియులకు 4;16
8. 2 కొరింథియులకు 10;15
9. కోలోస్సయులకు 1;10
10. కీర్తనలు 103; 8-11, హెబ్రియులకు 12;5-6
11. మత్తయి 5; 6
12. రోమియులకు 12; 1-2

వారి జీవితములో పున:స్థాపించవలసిన అనేక కుళ్ళిన పదార్ధాలు ఉన్నవి. మరియు అందముగా అలంకరించవలసిన అనేక అందహీనమైన వస్తువులు ఉన్నవి, మరియు సరిచేయవలసిన వంకర మార్గములు అనేకములు ఉన్నవి. మనలో చాలా మందికి దేవుని కొత్త రూపము చుడవలసి ఉన్నవి మరియు వాటిని మన యొక్క హృదయమ ఇంటి గొడల మిద అలంకరించవలసిందే. ఈ విధమైన పున:రుద్ధరణ క్రమము'

బ్లాక్ ఎమనారంటే 'ఇంటిలోని వస్తువులను వాటిని పది నిమిషాలలో ఒక సారి చూసి ఇంటిని అందంగా సిద్ధపరచి కోత్తదానిని మరియు పాత స్వభావమును మార్చి చూపించడం వంటిది కాదు. నిజ జీవితంలో మన అలోచన సామర్థ్యమును మార్చుకొనుట.'

**2. ఆత్మీయ రూపాంతరము అనునది ఒక క్రమము అనగా ఉత్తమమైన వాటిని ఎన్నుకోనుట.;**

మనము క్రీస్తు రూపమును ఒక సారిగా అకస్మాత్తుగా పెరిగిన మహిమను బటి పొందలేము, కాని విదువక సాధనచేయుట ద్వారా పొందగలము.[13] నేను యవనస్తులకు దేవునికి సమీపస్తులు ఈవుటకు తిసుకోవలసిన మొదటి అడుగు 'వేకువజాముననే పడకల మిదనుండి లేవడం'ని ఎప్పుడు చెబుతూ ఉంటాను. నేను తెలుసుకున్నది ఏమిటంటే జీవితంలో బద్ధకస్తపు స్వభావ సరళిని అనుసరించడం వలన విజయాలను సాధించలేము. కాని దేవుని కృపను బట్టి సమస్యల ప్రవాహములో ఎదురు ఈదుట చేత మాత్రమే విజయలను పొందగలము. ఈ విషమై ఒక సామిత ఇల చెబుతుంది, 'నీవు సహజముగా ఏమైయున్నావో వాటిని సాదన ఎల్లప్పుడు సాదన చెసినట్లేతే , ఎమైఉన్నావో భవిష్యతులో కూడా అలాగే ఉంటాము.'

'మెట్టుకు ప్రభువైన యేసు క్రీస్తును ధరించుకోనినవారై, శరీరేచ్ఛలను నెరవేర్చుకోనుటకు శరీరము విషయమై ఆలోచన చేసుకోనుడి.' రోమా. 13;14

**3. ఆత్మీయ రూపాంతరము అనేది ఒక క్రమము ఎందుకనగా అది జీవిత అనుభవముల వలన మనము అలవరచుకున్న ఆకారము.**

అనుభవము అమాంతముగా ఒక సారిగా వచ్చేది కాదు. కాని కాలక్రమేణా కొద్దికొద్దిగా పొందుకునేది. సహజముగా అనుభవము అనేది జీవితములోని బాధాకరమైన భయంకరమైన శ్రమలతో నిండియున్నది. ..' ఒక మనిషి లోతైయిన గాయాలు అనుభవించే వరకు దేవుడు కూడా అతనిని గోప్పగా ఆయన తన పరిచర్యలో వాడుకుంటాడు అనేది అనుమానమే'. అని మనకు గుర్తుచేస్తున్నాడు. ప్రతి ఒకరు స్థిరపడినవారిని పొగుడుతారు. కాని ప్రతికూల పరిస్థితులు మరియు భయంకరముగా ఎదురాడు శ్రమలతోను, అవమానములతోను, మరియు చీకటి రాత్రులతోను

13. యిర్మియా 29; 13

మన ఆత్మలను అత్యంత మిక్కిలి బలముగా మారుస్తుంది.

ఒక రోజున మా కుమార్తెలలో ఒకరు చాలా చిత్రముగా ఇలా చెప్పింది,' నేను పెద్దదానిని అవడానికి ఎదురుచూడడం నావలన కావడం లేదు.' మనందరికి తెలుసు ఆ బాధ ఎలా ఉంటుందో. కాని మన ఆత్మీయ ఎదుగుదల విషయమై దేవుడు త్వరపడు వాడు కాదు. ఏ విదముగా అయితే ఒక తండ్రి తన పిల్లల విషయాలలో వారు ఎదుగుతున్న ప్రతి దశను ఆహ్లాదిస్తాడో, అదే విధముగా మన పరలోకపు తండ్రి ఈ రోజు మనలను బట్టి ఉత్సాహిస్తున్నారు. ఈరోజు ఉన్నట్టుగా మరో రోజు మనము ఏ విధముగా ఉండమో అదే విదముగా ఇది సమ్మశక్యము కాని మరియు స్వికరించలేని కఠిన సత్యం.

ఒక రచియిత క్రైస్తవ ఆత్మీయ ఎదుగుదలను ఈ విధముగా వక్రికరించారు. ' క్రోత్త నిబందన భాగము అంతా కూడా ఏ విధముగా ఎదగ గలము అనే భావాలతో నింపబడింది. అద్భుతములు ఆత్మీయ ఎదుగుదలను అత్యంత వేగవంతము చేసే క్రమము. అవి దేవుడు ఏ పని ఏ విధముగా చేయాలని అనుకుంటున్నారో అవిధముగా చేయ సమర్దునిగా కనుపరుస్తుంది. సాదారణ ప్రపంచములో సామ్యామైన పనులు ఏ విధముగా సంభవించునో ఆత్మీయ ఎదుగుదల కూడా దేవుడు అంతే సామాన్యముగా లోకములో పనిచేయాలని ఎన్నుకున్నాడు. ఒక వేళ్ళ ఆత్మీయ అభివృద్ది కేవలం కఠిన పరిస్థితులను ఎదురవుటను బట్టి పొందుకుంటాము అని అనుకుంటే మనము దేవుని సౌర్వభౌమ నిర్ణయాలను అవమానించినట్లు మరియు ఆయన యొక్క సౌర్వబౌమ సామర్ధ్యమును తక్కువ చేసినట్లే.[14]

## C. ఆత్మీయ రూపాంతరము క్రీస్తు రూపమును నిర్ధారిస్తుంది.

పై పాఠ్యబాగములో ఉన్న; 'సంపూర్ణ రూపములోనికి', 'క్రీస్తుని అనుసరించి' ' యేసుక్రీస్తునందు ప్రతి మానవుడు సంపూర్ణుడు' మరియు ' క్రీస్తు సంపూర్ణత యొక్క కొలమానములోనికి' అను పదాలను గుర్తించండి.

### 1. దేవుని స్వరూపమును; ప్రతి క్రైస్తవుని కొరకు దేవుని ఉద్దేశ్యము;

మానవుడు దేవుని స్వరూపములో సృజించబడెను? 'దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను; స్త్రీనిగాను పురుషునిగాను వారిని సృజించెను.'[15] నరులు దేవుని స్వభావమునకు ప్రతిబింబాలుగా సృజించ బడెను మరియు అయన ఈ లోకములో మనలను ప్రియమైన ప్రతిరూపాలుగా సృజించాడు. అక్కడ 'ఆశీర్వాదము' మరియు ఫలభరితమైన జీవితము ఉండేవి.[16] అక్కడ నిస్వార్ద జీవితం, అపాయత, ఆనందము, మరియు తమ సృష్టికర్తతో మరియు ఒకరితో ఒకరు వాసయోగ్యమైన సహవాసం కలిగియున్నారు.[17]

ఎప్పుడైయితే ఆదాము మరియు అవలు పాపం చెశారో, అప్పుడు వారిలో నుండి దేవుని స్వరూపము నిర్దుష్టమైనది( అయిన నాశనము చేయబడ లేదు). అప్పుడు వారు స్వయం ప్రజ్ఞలును, స్వయం ప్రధానులు, మరియు దేవుని సహవాసమునుండి వేరుపరచబడిన వారును అయ్యెను. కాని, నిరీక్షణ లేని అ ఘడియ

---

14. మేల్ లారేన్స్, దీ డెనమిక్స్ అఫ్ స్పిరిచువల్ ఫోర్మేషన్(గ్రాండ్ రాపిడ్స్; బెకర్ బుక్స్),31

15. ఆదికాండము 1:27

16. ఆదికాండము 1;28

17. ఆదికాండము 2;25, 3;8

నుండి దేవుడు తాను ప్రేమించిన వారిని తన స్వరూపములోనికి పున:రుద్దరించడానికి తన కృపాప్రణాళికలను అమలు చేయడం ప్రారంభించెను.[18]

**దేవుని ఉద్దేశ్యము, ఆయన క్షమాపణ అనుగ్రహించినప్పటికి, క్షమించడం మాత్రమే కాదుగాని దేవుని స్వరూపములోనికి సంపూర్ణముగా పున:రుద్దరించచడము.** - క్షమించచడము- సహవాసమును పున:రుద్దరించడం- తక్షణమె చేసెవి అయిన , దేవుని స్వరూపము యొక్క పున:రుద్దరణ అనేది ఒక క్రమములో జరిగె ప్రక్రియ.

ప్రతి విశ్వాసి తాను ఏ విధముగా రూపించబడ్డాడో అ విధముగా ఉండడము వారిపట్ల దేవుని ఉద్దేశ్యము కాదు- క్రీస్తు స్వరూపం ధరించి ప్రజలుగాను, దేవుని స్వరూపులుగాను,అందమైన దేవుని స్వభావ లక్షణాలను పొందుపరుచుకొను ప్రజలుగాను మరియు ఈ లోకములో వారు జీవితకాలమంతటిలో ఆయన ప్రతి రూపాలుగా లేదా ప్రతి బింబాలుగా జీవించాలనే అయన ఉద్దేశ్యము. కాని మనము ఏవిధముగా అ దశకు చేరుకోగలము? ఈ పాఠ్యక్రమము మన ఆత్మీయ యాత్రకు మార్గదర్శకముగా ఉండులాగున రూపరచన చేయబడింది.

## 2. యేసుక్రీస్తు ; అదృశ్య దేవుని స్వరూపి.

♦ 'ఆయన అదృశ్య దేవుని స్వరూపియై సర్వసృష్టికి ఆదిసంభూతుడైయున్నాడు.'[19]

♦ 'దేవుని స్వరూపియైయున్న క్రీస్తు మహిమను కనుపరచు సువార్త ప్రకాశము వారికి ప్రకాశింపకుండు నిమిత్తము, ఈ యుగ సంబంధమైన దేవత అవిశ్వాసులైన వారి మనోనేత్రములకు గ్రుడ్డితనము కలుగజేసెను.'[20]

♦ 'ఆయన దేవుని మహిమ యొక్క తేజస్సును, ఆన తత్వము యొక్క మూర్తిమంతమునైయుండి, తన eTV'ÔãÞ\ eÖ³ #Ûád˙Td˙TTqT“ sÂ/¾# ã# ãµ[21]

ఈ వాక్యభాగాలు యేసు అదృశ్యదేవుని స్వరూపి అని తెలియజేస్తున్నవి. యేసు నందు సంపూర్ణముగా దేవుడు మనలను సృజించిన విధముగ ఉన్న ప్రజలను మనము చూడగలము; ఆత్మీయ పరిపక్వమునకు యేసు నిర్ధిష్ఠ ఉదాహరణ.

## 3. క్రీస్తు స్వరూపము అనునది ఆత్మీయ పరిపక్వత్వము.

బైబిల్ క్రీస్తు స్వరూపము అనేది ఆత్మీయ పరిపక్వత్వము అని అభివర్ణిస్తుంది. ఆత్మీయ పరిపక్వత లేదా ఆత్మీయ పరిపూర్ణత అనేది 'క్రీస్తు సంపూర్ణతలోని లోతైన పరిమాణము యొక్క కొలతయై.'[22]

రోమాలోని విశ్వాసులను పౌలు వారి బ్రమలను బట్టి భిన్నముగ ఆలోచించమని బలపరచాడు. ఎందుకనగా సమస్తమును సమకూడి క్రీస్తు స్వరూపము కలవారు అవుటకు జరుగుచున్నవి.[23] సమస్తము అనగా పరిచర్య, కుటుంబ జీవితం, వ్యాధులు, కొరతలు, సంపద, పోరాటము, హింస, అపాయము, జయములు, కార్యసిద్ధి, శోకములు మరియు ఒంటరితనము. సమస్త విషయాలలో దేవుని ఉద్దేశ్యము ఏమనగా మనలను క్రీస్తు

18. కొలస్సియులకు 3;10, ఎఫెస్సీయులకు 2;10, 4;24

19. కొలొస్సీయులకు1;15, (NIV, emphasis added)

20. 2 కొరింధీయులకు 4;4(NIV, emphasis added)

21. హెబ్రియులకు 1;4 (NIV, emphasis added)

22. ఎఫెస్సీయులకు 4;13

2

23. రోమియులకు 8;28-29

పోలికలోనికి మార్చుటయైయున్నది.

యేసు సంపూర్ణ మానవుడు మరియు మనకు అయన గోప్ప ఉదాహరణ. క్రోత్త నిబంధన మొత్తము కుడా క్రీస్తు యొక్క అందమైన తత్వముతో నిండియున్నది. ఆయన అరణ్యములో ఉపవాస ప్రార్థన చేయడం, పాపులతో కలసి భోజనం చెయడం, చిన్న పిల్లలను ఆయన ఒడిలో కూర్చోబెట్టుకోవడం, సముద్రపు ఒడున స్వయముగా శిష్యులకు భోజనం సిద్ధపరచడం, కొరడా జులిపించడం, మరియు అన్యాయముగా వేధించబడుచున్నవారి పక్షముగా నిలబడడం, యాకోబు బావి యొద్ద దాహముతో ఉన్న స్త్రీకి సాక్షిగా నిలబడడం, ఆకలితో ఉన్న వారికి ఆహరం పంచ్చిపెట్టడం, అదైర్యపడుచు ఎమ్మాయి గ్రామమునకు వెళ్ళుతున్న ఇద్దరు శిష్యులతో కలసి వారితో కూడా వెళ్ళుతూ లేఖనభాగాలను వారికి వివరించడం,మరియు సిలువకు తనను తాను అప్పగించుకోవడం చూడగలము. ఇటువంటి క్రీస్తు తత్వము మరియు ఇంకా అనేక ఘటనలు ఏ విధమైన క్రైస్తవులముగా మనము ఉండాలో వివరిస్తున్నాయి.

క్రైస్తవ శిష్యత్వము యేసు నమ్రతను పొందుకొనేలా చేస్తుంది.[24] లోతైయిన ఆత్మీయత లేని శిష్యుల పట్ల ఆయన దీన ప్రేమ,[25] పాపుల విమోచన కోర్కైయిన ఆయన ప్రేమ,[26] ఆయన తగ్గింపు జీవితము,[27] కృపను మరియు సత్యమును సమకాలికంగా నెరవేర్చు ఆయన సంపూర్ణత,[28]మరియు శ్రమలను సహితము ఆనందముతో ఓర్చుకొనిన ఆయన  ఓర్పు,[29] మరణము వరకు ఆయన తగ్గింపు జీవితం,[30] ఆత్మలో ఆయన సంపూర్ణత,[31] దుష్టుడిపై ఆయన విజయం,[32] మరియు ఇంక అనేక విషయాలు అనుసరించులయైయున్నది.

క్రైస్తవ శిష్యత్వము అనేది యేసు యొక్క బాధ్యతలను పంచుకోనుటకు ఆయనను అనుసరించుట అదేవిధముగా - సువార్తను ప్రకటించుటలో,[33] శిష్యులను సిద్ధ పరుచుటలో,[34] వేదించబడుచున్నవారికి అండగా ఉండడం,[35] సమాజము మరచిపోయిన పేద ప్రజలకు పరిచర్య చేయడం,[36] మరియు ఇంకా అనేక విషయాలలో ఆయనను అనుసరించడము.

## 4. క్రీస్తు స్వరూపము ఒకని సత్ప్రవర్తనలో చూడగలము.

ఎఫెస్సీయులకు వ్రాసిన పత్రికలో పౌలు క్రైస్తవులను 'ప్రియులైన పిల్లలవలె దేవుని పోలి నడుచుకొనువారివలె'[37] క్రీస్తు నిదర్శనలను అనుసరించి నడుచుకొనవలసిందిగా ఆజ్ఞాపించాడు. మనము అనుసరించవలసిన యేసుక్రీస్తు యొక్క సద్గుణాలను (ఉదా; ప్రేమ, కరుణ, దయాళత్వం, ఆశానిగ్రహము,

24. ఫిలిప్పీయులకు 2;5-11
25. యోహాను 13; 34-35
26. 1. యోహాను 4;10-11
27. మత్తయి 11;29
28. యోహాను 1: 17
29. 1.పేతురు 2;21
30. ఫిలిఫియులకు 2;8
31. యోహాను 14; 16
32. 1 యోహాను 3;8-9
33. మార్కు 1?38 , లూకా 4;18
34. మార్కు 3; 13-19
35. మత్తయి 21;12-14; లూకా 4; 18
36. మార్కు 3;10-11, 6;36-44; మత్తయి 25; 34-40
37. ఎఫెస్సియులకు 5;1

మొదలగునవి) గురించి కొన్ని నిమిషాలు అలోచిదామా!

క్రింద ఇవ్వబడిన వాక్యాబాగాలను అనుసరించి మరియు పరిక్షించి దేవుడు మనలను రూపించాలి అని అనుకుంటున్న యేసు యొక్క సద్గుణాలలో ఎనిమిది సద్గుణాలను వివరించండి. మత్తయి 11;29, హెబ్రి. 1;9, 1 పేతురు. 2;21- 24, ఎఫేసి. 4; 32, యెహను. 13;5, యెహను 13;34, లూకా 23;34, సమాదానాలు పాఠము చివరలో ఇవ్వబడినవి.

1.

2.

3.

4.

5.

6.

7.

8.

సద్గుణాలను గురించి బృందముగా చర్చించుకోండి, ఎందుకు క్రైస్తవ గుణాలనే ప్రాముఖ్యముగా భావిస్తాము? మరియు అన్యులలో ఎందుకు వర్తించవు?

## 5. విశ్వాసులలో క్రీస్తు స్వరూపము చూడడానికి ఎలా ఉంటుంది?

కొలస్సీ. 3;10-17 లో క్రీస్తు స్వరూపము గురించి ఒక బలమైన వర్ణన వుంది. ఈ వాక్యభాగాలలో

పౌలు 'దేవుని స్వరూపమును' మనలో 'సృజింప'బడుచు వస్తుంది. కాని దానిని మనము కూడా ' ధరించవలెను' అని వివరించాడు.

అందరు కలసి కొలస్సి. 3; 10-17 ను చదవండి. మరియు 'నూతన స్వభావము' యొక్క చిహ్నములను కనుగోనండి. క్రింద ఇవ్వబడిన ఖాళీ పేజిలో ఆ నూతన స్వభావము యొక్క చిహ్నములను వ్రాయండి.

ప్రభువైన యేసు యొక్క ఈ జీవితము దేవుని పిల్లల కోరకు ఆయన పరిశుద్ధ అలంకరణల తృప్తిని కేవలం రూపాంతరము పొందిన జీవితము మాత్రమే అందించగలదు. మన నీతి క్రియలు కాని లేదా మన ఉన్నత ప్రయత్నాలు కాని ఏవి దేవుని నీతి అలంకరణలను పొందుకొనేలా లేదా ఆయన ఆశీర్వాదములను పొందుకొనేలా చేయలేవు.[38]

## D. ఆత్మీయ రూపాంతరము అనునది ఇతరుల ప్రయోజనార్ధము.

యేసు క్రీస్తు వారి అందమైన జీవితములో పాలుపొందుట అనేది మనకు ఎన్నడు లేని గొప్ప దైవానుభవమును అనుగ్రహిస్తుంది. అది మనము ఒకరమే అనుభవించెది కాదు. మరియు అవి మన ఒక్కరి కొరకు కాదు. 'క్రీస్తు శరీరమందు క్రీస్తు స్వరూపములోనికి మనము రూపించబడుట అనునది ఇతరుల ప్రయోజనార్ధము మరియు క్రీస్తును స్వీకరించని అన్యజనుల ప్రయోజనార్ధము రూపించబడినవి.'[39] యేసుక్రీస్తు స్వరూపమును ధరించుకొనిన విశ్వాసులందరు ఎల్లప్పుడు నలిగిన హృదయంగల జనులు మనము పొందుకున్న ఆనందము వారును పొందుకొనులాగున సమకుర్చుటకు అవకాశములను వెతుకుతు ఉంటారు. ఎందుకంటే ఇదే యేసు పరిచర్య. నిజమైయిన ఆత్మీయత అనేది చెదరిన ప్రపంచము నుండి ఒంటరిగా దూరముగా వెళ్ళిపోవడం కాదు. మన జీవితమును నలిగిన హృదయమును బాగుచేయుటకై అంకితము చేయడం.[40] అప్పుడు అక్కడ ఆయన సువాసనలు మన ద్వారా వెదజల్లును.[41] అప్పుడు యేసు యొక్క జీవితము మన ద్వారా బయలుపరచబడును.[42]

**ఆత్మీయ రూపాంతరము యొక్క పర్యవసానము జీవితము సంపూర్ణముగా దేవుని ప్రేమ చేత ఏలబడు జీవితమవుతుంది;** - క్రీస్తుకు అనురూపత అనేది క్రీస్తువంటి ప్రవర్తనకు అనురూపతే కాని కేవలం అంత:రంగమునందు కలిగి ఉండే గుణము వంటిది కాదు. క్రీస్తుకు అనురూపత అనేది ప్రేమామయుడైయిన దేవునిని పూర్ణహృదయముతో, పూర్ణ ఆత్మతో, పూర్ణ బలముతో, మరియు పూర్ణ యోచనతో స్వీకరిస్తూ మనవలె మన పోరుగువారిని ప్రేమించుట.[43] ఆత్మీయ రూపాంతరములో త్యాగపూరిత ప్రేమను మించిన గొప్పతనము ఏది లేదు.[44] తండ్రియగు దేవునితో యేసు యొక్క సంబంధము ఎల్లప్పుడు అవసరతలలో ఉన్నవారికి పరిచర్య చేయుటకు నడిపించబడిరి. అనగా - వెలివెయబడినవారు, విసర్జించబడినవారు, రోగులు, ఆకలితో ఉన్నవారు, ఆత్మీయంగా కృంగిన వారు. ఆయన ఈ విదమైయిన

---

38. లూకా 17; 10, రోమియులకు 3;12
39. మేల్‌హులానడ్ 168
40. యోహాను 17;15, 2 కోరింధియులకు 4;11
41. 2 కోరింధియులకు 2;15
42. మత్తయి 11;19
43. లూకా 10; 27
44. రోమియులకు 5;8

ప్రేమ కలిగిన వారే దేవుని రాజ్యమును స్వతంత్రించుకొందురు అని సెలవిచ్చెను.[45]

పైపై ఆత్మీయత కనికరము లేని భక్తికి కారణము. కాని ఆరాధన వినయమునకు నడిపించని యెడల లేదా అవసరములో ఉన్నవారిపై దాతృత్వమును కలిగించని యెడల అది నిజమైయిన ఆరాధన కాదు. ప్రార్ధన మనకు సహనమును, మృదు స్వభావమును, మరియు ఇతరులపై జాలి కలిగించని యెడల అప్పుడు మన ప్రార్ధన జీవితము యేసు యొక్క ప్రార్ధన జీవితమును మాదిరికరముగా చేసుకొనినది కాదు..

## 3. ఆత్మీయ రూపాంతరము యేసువైపు తేరిచూస్తున్నప్పుడు జరుగుతుంది.

క్రింద ఇవ్వబడిన వాక్యభాగము యేసు స్వరూపములోనికి రూపించబడుటకు మూలాధారమైన వాక్యము;

'మనమందరమును ముసుకు లేని ముఖముతో ప్రభువు యొక్క మహిమను అద్దమువలె ప్రతిఫలింపజేయుచు, మహిమ నుండి అధిక మహిమను పొందుచు, ప్రభువగు ఆత్మచేత ఆ పోలికగానే మార్చబడుచున్నాము.' (2 కొరింధి. 3;18).

### A. 'తేరిచూచుట' అను మాటకు అర్ధం;

'తేరిచూచుట' అనగా ఆత్మీయ నేత్రాలను ఆయన మిద స్థిరపరుచుట లేదా ఆశగా ఆయనను గురించి ధ్యానించుట. కాని మనము ఆశగా ఆయనను గురించి ధ్యానిస్తున్నామా? ప్రభువు యొక్క మహిమ' స్పష్టముగా ఒక వ్యక్తిగా మరియు యేసు క్రీస్తు యొక్క విమోచన కార్యము సువార్తలో ప్రధమ అంశము.[46] యేసు వైపు తేరిచూచుటవలననే మన పరిస్థితుల మార్పు కొరకైన నిరీక్షణ మార్గము.

### B. మనము యేసువైపు చూస్తునకోలది, పరిశుద్ధాత్మ మనలను అనునిత్మయు వృద్ధిచెందు మహిమతో యేసు స్వరూపములోనికి మార్చును. [47]

మనము విశ్వాసముతో క్రీస్తు మానవ అవతరణ వైపు చూస్తే, అయనలో ఉన్న తగ్గింపు ఆత్మ మనలో కూడా పనిచెయడం ప్రారంబించును. గెత్సమనే తోటలో యేసుతో కూడా విశ్వాసములో మొకాళ్ళు వేసినట్లేయితే ఆయనలోని సమర్పణ ఆత్మ మరియు తండ్రి చిత్తము నెరవేర్చుట కొరకైన పరిత్యాగ జీవితము మనలో ఉన్న అవిధేయత జీవితమును తీసివేస్తుంది.

మనము విశ్వాసముతో యేసుతో కుడా సమాజ మందిరముపు పెద్దల ముందు, పిలాతు ముందు,

మరియు హేరోదు ముందు నిలబడినట్లేయితె ఆయనలో ఉన్న భారబరితమైన ఆత్మ, ఆశనిగ్రహమను ఆత్మ మరియు దైర్యమను ఆత్మ మనలను మార్చునకు నడిపిస్తుంది. యేసుతో కూడా సిలువును మోసినట్లేతే మరియు సిలువ బరువు మోయలేక తడబడుతున్నప్పుడు, ఆయనలో ఉన్న సహవాసమను ఆత్మ మరియు పట్టుదల అను ఆత్మ మనలను పూర్ణులుగా చేస్తుంది.

సిలువలో యేసుతో కూడా మనలను మనము గుర్తించినట్లెతే మరియు ఆయయన మాట్లాడిన క్షమాపణమాటలను వినినట్లేయితె ఆయనలోని కృపా ఆత్మ మనపై అధికమవుతుంది. మనము అనుదినము

45. మత్తయి 25;34- 36

46. 2 కోరింధియుల 3; 19 తో 2 కోరింధియులకు 4;7 ను, అదే విదముగా యోహాను 1;14, ను సరిపోల్చండి.

47. 2 కొరింధి 3;18

యేసుతో కూడా విశ్వాసముతో చనిపోయినట్లే మరియు 'సమాప్తమాయెను', అని ఆయన పలికిన మటలు వినినట్లెయితే మనకు దేవుడు అప్పగించిన పనిని ముగించుటకు పట్టుదల ఆనే ఆయనలోని ఆత్మ మనలను బలపరుస్తుంది. యేసుతో కూడా విశ్వాసముతో పున:రుద్ధానులము అయినట్లు యేసు మరణము నుండి తరిగి లెపిన మరియు ఆయనను పరలోకము నందు తండ్రి కుడిపార్శ్యమున సమస అదికారముల కంటే మరియు ప్రభుత్యముల కంటే ఉన్నతమేన స్థలములో కూర్చుండ పెట్టిన ఘనమైన శక్తి మన పనుల ద్వారా మరియు మన ద్వారా కనపరచబడడం మనము చూడగలము.

సిలువపైన మన దృష్టిసారించినట్లెయితె గర్వము, స్వలాభము లేదా లోకములోని సు:ఖభోగములు అధికారము చెయలేవు. మన కనులు యేసువైపు త్రిపినట్లయితే అసహ్యాత మనలో ఉండదు. చేదు అనుభవాలను మరియు అసహనమును ఆశ్రయించము. మన కొరకైన ఆయన సిలువ త్యాగమును మరచిపోము. సణుగుట లేదా ఫిరియాదు చేయలేవు. పాపమునకు దాసులము కాము లేదా జీవితము అపజయపాలు అవదు.

మన కనులు యేసు మీద స్థిరపరచిన యెడల మరము వెనుతిరగము, విడువబడము, పడిపోము, ఓటమిని చూడము మరియు దేవుని ప్రేమ నుండి ఎవరు విడదీయలేరు. నేను సువార్తను స్వీకరించగా సువార్త యొక్క శక్తి నాలో గొప్ప బలముగా మారింది. యేసులోను మరియు సువార్తలోను మన కొరకు ఎంత గొప్ప నిధి ఉందో!

సంఘ ఆచారాలు, మంచివి అయినప్పటికి, మన జీవితాలను మార్చగలిగిన శక్తి వాటిలో లేదు. దైవభక్తులకు మన జీవితాలను మార్చె శక్తి లేదు.. ఎవరైయిన వారి తరము వారిని ప్రబావితం చేసిన దైవభక్తి కలిగిన పురుషులు లేదా స్త్రీలను పరిశిలిస్తే వారు క్రీస్తును కేంద్ర ఆధారముగా చేసుకున్నవారు మరియు మనుష్యులపై ఆధారపడినవారు కాకపోవడం మీరు గమనించవచ్చు. మార్టిన్ లూథర్ ఒక లూథరన్ కాదు. కాని అతడు ఒక క్రైస్తవుడు. జాన్ కాల్విన్ ఒక కాల్వినిస్టిక్ కాదు. కాని అతడు ఒక క్రైస్తవుడు. జాన్ వెస్లి ఒక వెస్లియన్ కాదు. కాని అతడు ఒక క్రైస్తవుడు. క్రీస్తు యొక్క గొపతనము మరియు సువార్త యొక్క సంపద ద్వారా మాత్రమే మనుష్యులు గొప్పవారు కాగలరు.

## C. మన కనుదృష్టిని బట్టే మన జీవితము ఉంటుంది.

మనము అనేక మార్లు చాలా కలవరపడుతుంటాము. ఆందువల్ల పరాశుద్దాత్మ దేవుడు మన జీవితములొ తీసుకురావలని అనుకున్న మార్పులు మనము పొందుకొ లేక పోతున్నాము. జాన్ పేపర్ గారు ఈ విదముగా వర్ణించారు;

యేసు మనలో లేకుండా పరిశుద్దాత్మ దేవుడు అందిస్తున్న ఈ రూపాంతరమును మనము పొందుకొలేము. విరామము లేకుండా గంటలు కొలది నిరుపయోగముగా మరియు అల్ప సంతోషము నిచ్చు **T.V.** చూడడం వలన కాని; మెల్ల మెల్లగా నిరుద్దేశ్యముగా సమయమును వృద చెసే **World Wide Web** ముందు కుర్చుని అన్వేషించడంవలన కాని; క్రీస్తును విస్మరించు విషయాల మీద మన మనస్సును పేటడం వలన కాని ఏ విధమైయిన ఉపయోగము లేదు. ఇట్టి విషయాలలో పరిశుద్దాత్మ దేవుడు మనలో పని చేయడు. పరిశుద్దాత్మ దేవుడు మన పై అరోహణమై, మన ద్వారా తన మహిమను కనుపరుచుటకు, మరియు సమస్త బందకములనుండి విడుదల ప్రకటించుటకు ఒక ప్రత్యేకమైన పరివర్తనను బట్టి మాత్రమే మనలో జరుగును.

ఎక్కడ మనము 'ముసుగులేని ముఖముతో ప్రభువు యొక్క మహిమను అద్దమువలె ప్రతిబింబిచుదుమో' (**VS.**15)అక్కడ పరిశుద్ధాత్మ దేవుడు పనిచేస్తాడు. పరిశుద్ధాత్మ దేవుడు యేసుని మహిమ పరుస్తుంది. పరిశు ద్ధాత్మ క్రీస్తును కనుగోనులాగున మనోనేత్రములను తెరుచును. ఆయన మన ఆత్మకు క్రీస్తు స్వరూపమును అలంకరిస్తుంది. క్రీస్తు మిద దృష్టి పెట్టక, మనస్సుకు నచ్చిన మార్గములో నడుస్తు మరయు ఇతర విషయాలపై మనస్సు నిలిపి, మనము పాపములచేత బంధించబడినవారమై శ్రమలను అనుభవిస్తు, మరియు దేవుని ధర్మశాస్త్రమును అనుసరించుట ఆనందముగా భావించక, భారముగా భావిస్తు, దేవుడు ఎక్కడ? అని అనుకోకుడదు. దేవుడు మనకు విమోచనా మార్గమును ప్రకటించాడు. మన మనస్సు రాత్రింబవళ్ళు దేవునివైపు కాక మనోఇచ్చలను అనుసరిస్తున్నట్లేయితే ఖచ్చితముగా దాస్యమను కాడి క్రింద బంధించబడతాము.[48]

మనము ఈ లోక కలతలను ప్రక్కకు నేటివెసి, మన మీద మనము అదికముగా ఆదారపడక, ఎదుటివారితో పోల్చుకుని అసుయపడక దేవునిపై ఆదారపడతామో అప్పుడు పరిశుద్ధాత్మ తన పనిని మనలో ప్రారంబించును.

**John Piper** పైన చెప్పిన విషయాలను గమనించండి; పరిశుద్ధాత్మ దేవుడిని మన జీవితములో పని చేయడానికి అనుమతించడం వలన ఏ విధంగా కలతలనుండి బయట పడగలము? మీ అలవాట్లను ఏ విధముగా మార్చుకోగలరు?

## 4. ఆత్మీయ రూపాంతరములో అనుసరించవలసిన జీవసత్యములు.

### A. ఆత్మీయ రూపాంతరము అనేది అంత:రంగము మరియు బాహ్యాజీవితం రెండింటి యొక్క మార్పు.;

క్రింద ఉన్న పాఠ్యభాగమును పరిశీలించినట్లయితే ఆత్మీయ రూపాంతరములో బౌతిక శరిరము కూడా భాగమే. దేవుడు ఆత్మీయమైన మన శరిరము ద్వారా తను మహిమ పొందాలని అనుకుంటున్నాడు.[49] కాని ఆత్మీయ రూపాంతరము హృదయములో మొదలవుతుంది, ఆత్మాయ రూపాంతరము ఒకని ప్రవర్తనను సరిచెయడంకంటె గోప్పది. అందుకని ఆత్మీయ రూపాంతరము ఎప్పుడు జరుగుతుందంటే కేవలం మన బాహ్య క్రియలలో మార్పువచినప్పుడు కాదుగాని, అంత:రంగములోని బుద్ది మారినప్పుడు. అదేవిదముగా మనమున స్థితిలో క్రీస్తు ఏ విధముగా నడుచుకొనునో ఆ విధముగా నడుచుకొనుటను అలవరచుకొనవలెను.

డలాస్ విలారడ్ మనకు తెలియపరుచు విషయము ఎమిటంటే 'ఆత్మీయ రూపాంతరము అనేది ప్రవర్తనను సరిచెయడం కాదు... (కాని ముఖ్యముగా)అంత:రంగ పురుషుని పున:రచన లేదా పురద్వికాసము, దృఢమైన వారుగా మారెంత వరకు, క్రీస్తు యేసువలె మారునంతగా- ఆయన మనస్సు, హృదయం, శాంతి, ఆనందము మనలో కలుగునంత వరకు. నిజానికి మనము ఆత్మీయ రూపాంతరములో ఈ విదముగా మారవలెను'.[50]

---

48. 2. కోరింధియులకు 3;18 నుండి జాన్ పేపర్ యొక్క ప్రసంగము

49. రోమీయులకు 8;11,1 కోరింధాయులకు 6; 19-20

50. డలాస్ విలార్డ్ విటొన్ కాలేజీలో ప్రసంగిచిన సందేవం నుండి సంక్షిప్తమునుండి తిసుకోనబడింది.

## B. ఆత్మీయ రూపాంతరము కృప ద్వారా అనుగ్రహించబడును.

ఈ పాఠ్యభాగములో క్రీస్తు స్వరూపము దేవుడు మనలో రూపించడానికి ఉపయోగించు మార్గాలను గురించి మాట్లాడుకొబోతున్నాము. అ మార్గములు అనేకము కలవు. ముందున్న పాఠంలో విటిని గురించి మరి ఉన్నతముగా చూడబోతున్నాము.

> దేవుడు మన సంపద మరియు ఆయన మన బోదకుడు మరియు స్నేహితుడు. కావున ఆయన మనలను ఒక క్రమము కలవారినిగా మరియు ఆయనను ప్రభువు అని ఎరిగి సంపూర్ణ విదేయులముగా రూపించాలని ఆయన యొక్క ప్రధమ ఉద్దేశ్యము మరియు లక్ష్యమైయున్నది.
>
> -**Dallas Willard**

నీ ఆత్మీయం పరిపక్వత క్రైస్తవ జీవితంలో దేవుడువాడుకోనిన లేదా వాడుకోనుచున్న సందర్భాలను గురించి చర్చించుకోనుడి.

ఒక చెట్టు ఏ విధముగా ఆరోగ్యముగా వర్షపు నీటి ద్వారా, సూర్యరశ్మి ద్వారా,ఉపద్రవములు(వేరులను లోతునకు వెళ్ళడానికి దోహదపగును)మరియు ఫలవంతమైన నేలను బట్టి ఫలించు చేట్టు వలె మారుతుందో, అదే విధముగా మనము కూడా ఆరోగ్యవంతులముగా, దేవుడు అనుగ్రహించిన ప్రతి ఈవిని బట్టి ఫలవంతముమైన క్రైస్తవులముగా మారగలము. చాలా మంది క్రైస్తవులు ఆత్మీయ ఎదుగుదల విషయంలో మోడుబారిన వారుగా అయిపోతున్నారు. ఎందుకనగా ఆత్మీయ ఎదుగుదలకు కారణం అయిన కోన్ని ముఖ్యమైన విషయాలను వారు నిర్లక్ష్యము చేయడమె ఇందుకు ప్రధాన కారణం. ఉదాహరణకు, ఒక క్రైస్తవుడు సంఘఆరాధన విషయామై నమ్మకస్తుడు కావచ్చు. కాని వ్యక్తిగత ప్రార్ధన జీవితం విషయాములో అవగాహనలేనిడైయితే క్రైస్తవ జీవితంలోని సంపూర్ణ ఆనందాని అతడు అనుభవించలేడు. ఆ విషయమై ముందున్న పాఠములలో మరింతలోతుగా చూడబోతున్నాము.

## C. దేవుని ఆనందమే రూపాంతరమునకు కారణం.

అందరి విషయములో నిత్యుడగు తండ్రి, కూమారుడు మరియు పరిశుద్ధాత్మ దేవుని అన్యోన్యతను, సంతోషకరమైన సహవాసము కలిగియున్నారు. సమస్త జనులు దేవుని స్వరూపములో సృజించబడుట మరియు మనము తండ్రి, కూమారుడు మరియు పరిశుద్ధాత్మ దేవునితో సహవాసము కలిగియుండుటే సమస్త సృష్టి నిర్మాణము యొక్క ప్రథమ ఉద్దేశ్యము. సృష్టి ఆరంభములో ఏమి జరిగిందో బైబిల్‌లో నేరుగా వ్రాయమడియున్నది, ‘‘చల్లపూటను .... తోటలో సంచరించుచున్న దేవుడైన యెహోవా స్వరము విని.’’[51] ఇది నాకు బాగా నచ్చిన విషయం. ఎందుకు ఆయన తోటలో సంచరించుచున్నారు? ఆయన సృజించిన స్త్రీ పురుషులతో అన్యోన్యసంబంధం, సహవాసం, కలిగియుండుటకు దేవుడు వచ్చెను. అదిమ దినాలలో విశ్వాసము మరియు దైవభక్తి అగుపరుచుట అనేది స్పష్టముగా ‘‘అతడు దేవునితో నడిచెను’’[52] అను ప్రవర్తనతో తెలుసుకోవచ్చు.

- హనోకు దేవునితో నడిచాడు.
- నోవాహు దేవునితో నడిచాడు.
- ఆబ్రహము దేవునితో నడిచాడు.
- ఇశ్రాయేలు దేవునితో నడిచాడు.

---

51. ఆదికాండము 3;8
52. ఆదికాండము 5; 22, 6;9,17;1, 1 సమూయేలూ 2;30, 1 రాజులు 2;4,8;25,9;4, 2 దినవృత్తాంములు 7;17
53. లూకా 24;15, 1 పేతురు 2; 21, 1 యోహను. 2;6
54. 1 యోహను. 1;3

అదే విషయం క్రొత్త నిబంధనలో కూడా కొనసాగింది.[53] యోహాను దేవుడు మనలను విశ్వాసులతో, ''తండ్రితో మరియు కుమారుడైన యేసు క్రీస్తుతో'' సహవాసములోనికి తిరిగి చెర్చడమె మానవుల విమెచన యొక్క ముఖ్య ఉద్దేశ్యము అని గుర్తు చెశాడు.'[54]

''దేవునితో నడవడం'', ''దేవునితో సహవాసం'', అనే ఆ మాటలు ఎంత అందమైయిన మరియు అర్ధపూరితమైయిన భావాలు. ఇవి దేవుడు మనలో ఉన్న క్లిష్ట స్వబావమునందు కాదుగాని కృపతో నింపబడిన సహవాసము- సాదారణ బందముతో కూడిన జీవితం, విషయపూరితమైన జీవితం దేవుని సంతోషమునిస్తుంది. ''దేవుడు మన ప్రభువు అని, ఆయన మన ఐశ్వర్యము అని, మరియు ఆయన మన బోదకుడు మరియు స్నేహితుడు అని గుర్తించి అన్ని వెళ్ళలో మరియు నిరాటంకముగా ఆయనకు విదేయులము అయిన ప్రజలుగా మారాలనే దేవుడు మనలను సృజించుట యొక్క ప్రధమ ఉద్దేశ్యము మరియు లక్ష్యమైయున్నది.[55] నిష్కాపటమును (యాదార్ధతను) బోదించని ఏ బోద బైబిల్ యొక్క బోదకాదు.''కానిఏదో విధముగా, అవ్వను తన కుయుక్తితో మోసం చేసిన సర్పమువలె క్రీస్తు యాదార్ధత మీలో ఉండకుండా మీ అలోచనలను పాడుచేస్తాడేమో అని నేను భయపడుతున్నాడు.''[56]

దేవునికి ఇష్టమైన జీవితం అనేది ఒకనిని క్లిష్టమైన సంకటములోనికి నేటడం కాదుగాని ఒకని జీవితం కృపతో నింపి యాదార్ధమైన సంబందము కలిగిన జీవితముగా సహవానములోనికి నడిపించడము.

గత కొన్ని సంవత్సరాలుగా, మా తండ్రిగారు ఆరోగ్యపరముగా అనేకమైన సవాళ్ళను ఎదుర్కోంటున్నారు. ఒక సారి గుండెపోట్టు మరియు రెండు సారులు గుండెపోట్టుతో కలిపి అనేక ఆనారోగ్యముల సవాళ్ళను ఎదుర్కోంటున్నాడు. ఈ పరిస్థితుల కారణంగా నేను మా తల్లిదండ్రుల యొక్క బాధ్యతలను- కోతకోయడం, శుభ్రం చెయడం,మొదలగు వాటికి బాద్యత వహించాల్సి వచ్చింది. కొన్ని సార్లు నా పనులు నన్ను తోందర పేడుతున్నా మా తండ్రిగారు తనతో కుర్చుని కోంత సమయం గడపాలని కోరుతుంటారు. ఆయన ఒక గ్లాసు మంచి నీళ్ళు నాకు అందించి ''కుమారా! కొంత సమయం కూర్చుని నాతో మాట్లాడవా!''అని అంటారు. ఆయనను త్రోసివేయలేను. మరిముఖ్యముగా ఎన్ని రోజులు ఈ అవకాశము ఉంటుందో అని తలుచుకున్నప్పుడు వారిని వదులి వెళ్ళాలని అనిపించదు. మా తండ్రి గారు నాతో కలిసి సమయం గడపాలి అని అనుకున్నంతగా నా పని విషయంమై ఆలోచించరు. నేను నమ్మేది ఎమిటంటే ఇదే విధంగా దేవుడు కూడా మన విషయమై ఆలోచిస్తున్నారు. అయన మనలను చెప్పలేనంత సంతోషకరమైన అన్యోన్యసహవాసములోనికి తీసుకుని వెళ్ళాలని అశిస్తున్నారు.

''యెహొవా ఉత్తముడని రుచిచూచి తెలుసుకోనుడి.''[57] అనేది ప్రతి విషయము మన భక్తిక్రమము మరియు క్రియలకు కారణమై ఉండవలెను. ఆత్మీయ రూపాంతరము అనేది ఒక బుద్ధికోలతలతో అనుసరించెది కాదు. కాని అది ఒక అనుబవసహితమైన ప్రవర్తన. ముందున పాఠములలో ప్రార్ధన, ఉపవాసము, వాక్యద్యానము, పరిచర్య మరియు అనేకమైన విషయాలను గురించి చర్చించబోతున్నాము. ఆతి ప్రాముఖ్యముగా మన ఆశయంపై అనగా దైవానుభవమును పొందుకొనుట గురించి సారించాలి. ఈ మన ఆశయము కేవలం కొంత జ్ఞానమును మరియు సమాచారము తెలుసుకోనుట కాదుగాని అంత:రంగములోనుండి ఒక మంచి సహవాసమునకు కట్టబడినవారిగా మారవలెను. 200 సంవత్సరాలకు ముందు **Johnathan Edwards** ఈ విధంగా చెప్పారు, దేవుడు కృపామయుడని, నమ్మడానికి మరియు కృపామయుడిగా రుచ్చి చూడానికి

55. **Dallas willard, https://www.youtube.xom/watch?v=DCJ-qYsRbM0.**

56. 2 కోరింధీయులకు 11;3

57. కీర్తనలు 34;8

మద్య సాదారణముగా అందరితో కలిసి పారంపర్య నమ్మకమును అనుసరించి తేనె తియ్యగా ఉంటుందని నమ్మడానికి మరియు తేనె రుచ్చిని మనము నిజముగా అనుభూతి చెందడానికి ఎంత తేడా ఉందో అంత బేధము ఉంటుంది.''[58]

## 5. ఆత్మీయ రూపాంతరము యొక్క సవాళ్ళు.

మనములో ముందుగానే విభిన్న పరిస్థితుల ప్రభావాలు ఉండడమును బట్టి ఆత్మీయ రూపాంతరము మరి ఎక్కువ సవాళ్ళతో కూడినది. ఈ రోజు మనము ఎమైయున్నామో అని గతములో మన జీవితాలను ప్రభావితం చేసిన వాటి వలననే మార్చబడ్డాము. మనము పెరిగిన ప్రదేశములో చుట్టూ ఉన్న వాటిని బట్టి చెడుతనము మనలో ఇమిడిపోయి ఉన్నది. మన సంస్కృతి, సంఘ ఆచారాలు, జీవిత అనుభవాలు, మరియు మన నిర్ణయాలు కూడా మన నమ్మకము మీద, విలువల మీద, హవభావాలమీద, సహవాసము మీద, మరియు మన ప్రవర్తనలన్నింటి మీద అపరిమితమైన ప్రభావాన్ని చూపిస్తున్నాయి.

ఎందుకంటే మనము నలిగిన ప్రపంచములో ఉన్నాము. నా అలోచన అంతయు కూడా మీకు మంచి మరియు చెడు అను రెండు అనుభవాలను కలిగి మన నిర్ణయాలు ప్రభావితం చెస్తాయి. మనలో చాలా మంది తెలియక నష్టపోతున్నారు. ఆత్మీయ రూపాంతరము విషయమై మనము అడిగె అతి ప్రాముఖ్యమైన ప్రశ్న ఏదనగా- ఈ రోజు మొదలుకొని, దేవుడు నన్ను రూపించాలి అని అనుకున్న రూపములోనికి మారటానికి సహయపడె అత్యంత విలువైన సైన్యము, ప్రోద్బలము మరియు ఉత్తమమైన నిర్ణయము ఎమిటి? ఈ ప్రశ్నకు మన ఈ పాఠ్యక్రమము సమాధానము ఇవ్వగలదు.

పాఠ్యబాగములో మనము నేర్చుకుంటున్న కొలది మన జీవితమును మలుపు త్రిప్పిన అనుకుల మరియు ప్రతికూల పరిస్థితుల ప్రభావాలను జాగ్రత్తగా పరిశిలించుకోవడం చాలా ప్రాముఖ్యమైన విషయము. నీ క్రైస్తవ జీవితమును మరియు దేవునిని గురించిన తేలియజేసిన జీవితంలోని కొన్ని ప్రాముఖ్యమైన ఘడియలను పొందుపరుచుటకు సమయం తిసుకొనండి. నిజాయితీగా ఉండండి. పంచుకోన కలిగితే మీ బృందముతో ఒకటి లేదా రెండు విషయాలను పంచుకోనండి.

## ఆత్మీయ రూపాంతరములో కొనసాగించటానికి ఎదురయ్యె అవరోదాలు;

క్రీస్తు రూపములోనికి సృజించబడడానికి క్రైస్తవులు ఎదుర్కోంటున్న శ్రమలకు అనేక కారణాలు ఉన్నవి. వాటిలో కొన్నింటిని పరిశీలిదాము;

### A. మొట్టమొదటిగా శాస్త్రీయోక్తమైన భక్తికి వ్యతిరేఖముగా పొరాడాలి.

శాస్త్రియోక్తమైన భక్తి అనేది దేవుని చేత మనము అంగీకరించబడడానికి నియమాలను కచ్చితంగా పాటించాలి అని తెలియజేస్తుంది. శాస్త్రీయోక్తమైన భక్తిని అనుసరించే వాళ్ళు స్వభక్తిపరులు- ఖండితమైన భక్తి జీవితము మరియు క్రమ శిక్షణతొ, కృపను కాకా, స్వనీతిని వెతుకుతు ఉంటారు. శాస్త్రీయ భక్తి సంకల్పశక్తి మీద ఆధారపడుతుంది. బైబిల్ మనకు ఏమి చెబుతుందంటే 'మన:పూర్వక ఆరాధన 'అనేది' శరీర పాపసంకిర్తన'[59]

---

58. తిమోతి జెల్లర్, ప్రాడిగల్ గాడ్ న్యూయార్క్: డటన్ 2008) 108

59. కోలోస్సియులకు 2;23

యొక్క ప్రాధాన్యతతో కుడినది కాదు.

ఒక విషయం గుర్తుపెట్టుకోవాలి ప్రార్థన, వాక్యపఠనము, వాక్యధ్యానము, ఉపవాసం, లేదా రూపాంతరము పొందిన వారముగా ఏది చెసిన మనలో జరిగిన కృపా కార్యము,మరియు జరుగుచున్నవి, నా కొరకు మరియు నాలో సువార్త ద్వారా జరిగియుండుట, వలన మాత్రమే ప్రయోజనకరముగా మారును. ఆత్మీయ క్రమములో జరుగుచున్న గొప్ప ప్రమాదకరమైన సంగతి ఎమిటంటే యేసుక్రీస్తు సంపూర్ణము చేసిన విమోచన కార్యమును బట్టి పరిశుద్ధాత్మ దేవుని ద్వారా నా హృదయము మరియు నా జీవితములో క్రుమ్మరించబడుచున్న దేవుని కృపను బట్టి కాక సంఘక్రమముల మీద ఎక్కువగా ఆధారపడడం.

## B. రెండవదిగా, కృపా అలక్ష్యమునకు వ్యతిరేఖంగా పోరాడాలి.

'ఆత్మీయ అజాగ్రత' లేదా ' కృపా అలక్ష్యము' దేవుని కృపను పాపమునకు మధేచ్ఛవిహారముగా మార్చి వేస్తుంది.[60] ఈనాడు చాలా మంది దేవుని కృపకు మరియు మానవ ప్రయత్నమునకు మద్య ఉన్న సంబందమును తప్పుగా అర్థం చేసుకుంటున్నారు. అటువంటి వారికి క్రియలు గురించిన ఏ బోధ అయిన ఆచారసంబందముగానే ఉంటుంది. కాని క్రొత్త నిబందన అంత కూడా విశ్వాస సహిత క్రియలను అనుసరిస్తున్న బోధలతో నిండియున్నది.[61]

క్రైస్తవ జీవితములో మనము భయముతోను మరియు వణుకుతోను మన రక్షణ క్రియలను కొనసాగిస్తుంటాము; ఆందుకు 'రక్షణ క్రియ అనేది దేవుడు మనలో మన పూర్ణాంగీకారముతోను ఆయన చిత్తమును మరియు దైవాభిష్ఠను నెరవెర్చుటకు పనిచేయును'. మనము కార్యము తలపెట్టగా దేవుడు కార్యమునేరవేర్చును. మనము మన రక్షణ కొరకు పనిచేయము, కాని మన అనుదిన జీవితములో కచ్చితముగా రక్షణ నియమాని పాటించాలి.

క్రీస్తు స్వరూపములోనికి రూపాంతరము చెందుట అనేది కృప చేత అందించబడుతుంది, కాని అందరు చాలా కఠినముగా శ్రమించాల్సి ఉంది. కఠిన శ్రమ అనగా 'మన జీవితములను దైవిక వాతావరణంలో జీవించడంపై దృష్టిసారించడము.' అక్కడ దేవుని కృప కార్యసాధకమవుతుంది.[62]

## C. మూడవదిగా, ఇంద్రియజ్ఞానవాదమునకు వ్యతిరేకంగా పోరాడాలి;

కోన్ని సంఘాలలో ఎక్కువగా సంచలనాత్మక, గోప్ప విశేషాత్మక, మరియు ఉద్వేగపూరిత అనుభవాలను ఉద్ఘాటించుచు దాదాపు సంపూర్ణముగా యోచనపూరితమైన, అదేశించబడిన, ప్రార్థనపూరితమైన, వాక్యానుసారమైన క్రైస్తవ జీవితమును నిర్లక్ష్యము చెస్తున్నది. ఇటువంటి ఉద్వేగ ఆరాధనలకు అకర్షితులైయిన విశ్వాసులు భక్తి పరిపక్వతను పొందుకోనె స్థాయిని ఎప్పటికి చెరుకోలేరు. అందుకు కారణం ఎద్దైన ఆధ్యాత్మీక అవసరమునకు త్వరిత మరియు సులబతరమైన పరిష్కారాముల కొరకు ఎదురుచుడడంలో సిద్ధహస్తులు అగుటవలననె. ఒక క్రమములో ఆత్మీయ పరిపక్వతను పొందుకోనుటయందు నమ్మిక ఉంచడమనేది దేవుని శక్తిని మితము చెయడం కాదుగాని, దేవుడు నియమించిన సాదారణ ఆత్మీయ భక్తి క్రమమును నిష్కపటముగా

---

60. రోమీయులకు 6;1, యూదా 4.

61. పిలిపియులకు 2;12-13, 2 పేతురు 4;3-11

62. మేల్‌హులానడ్, 105

అంగీకరించుట.

## D. నాలుగవది, పరిపూర్ణతావాదమునకు వ్యతిరేకముగా పోరాడాలి;

క్రైస్తవులు రూపాంతరము విషయమై హృదయ సంపూర్ణతను- పరిపూర్ణ ప్రేమ - నిరంకుశ సంపూర్ణతతో గందరగోళపరచినప్పుడు ఎంతగానో అందోళన చెందుతున్నారు. యేసు మనలను క్రైస్తవ సంపూర్ణత[63] మరియు ఘోరపాపముల యొక్క కుళ్ళుకు పరిష్కారమునకు పిలిచినప్పుడు,[64] క్రీస్తు స్వభావమునకు అనుగుణముగా మరియు యేసువలె మార్చబడుట అనేది జీవితకాలపు ప్రక్రియ అని దేవుని వాక్యము స్పష్టంచేస్తున్నది. దైవత్వము ఒక ఉద్దేశించిన స్థలమువలే కాక ఒక ప్రయాణమువలె అర్ధంచేసుకోవలెను.[65]

ఒక బృందముగా ఈ అవరోదాలను చర్చించడి. క్రైస్తవ జీవితములో అవరోధాలను ఏ విధముగా మీరు చూస్తారు? విటిని మా స్వజీవితములోనికి ఏ విధముగా అన్వయించుకొనుచున్నారు?

## దీర్ఘాలోచన సమయం కొరకు విరామము;

నిజానికి దీర్ఘాలోచన చేయడానికి మనము కచ్చిదంగా విరామము తీసుకోనివ్వవలెను. మీ ఆత్మీయ జీవితం వృద్ధి చెందుతుందా? నీ జీవితములో నీలో మరియు నీ ద్వారా జీవమైన యేసు యొక్క పరిచర్య పరిమాణము ఎదుగుదల ఉందా? నీవు ఆలోచనలలో, ప్రేమాలో, మరియు పరిచర్య చెయుటలో గత నేలకంటే ఈ నేల ఎంతవరకు ఆయనను పోలి ఉందో నీకు తెలుసా?

యేసు యొక్క అందమైన జీవితం మనలో పని చేస్తు వృద్ధి కలిగించుటను బట్టి మనము మరి ఉన్నతముగా యేసు యొక్క స్వరూపములోనికి ఆత్మీయంగా రూపించబడతాము. ఈ రూపాంతరము పరిశు ద్ధాత్మ దేవుని ద్వారా-విశ్వాసం ద్వారా, ఒక నూతనమైన ఆలోచనతో(వివేచనతో) మరియు ఎడతెగని శ్రమతో- ఫలవంతమైన క్రైస్తవ పరిచర్యను అనుగ్రహించును.

### తరువాత పాఠమునకు కొరకు చేయువలసిన సాధనలు;

1. ఈ పాఠములో చెప్పబడిన ఆత్మీయ రూపాంతరము యొక్క నిర్వచనమును కంఠస్తం చెయండి. మరియు మీ బృందములో ఎవరైయిన ఒక వ్యక్తికి అప్పజేపండి లేదా చూడకుండా వ్రాయండి.

2. 2. కొరింది, 3:18: మరియు  గలతీ. 4;19, ను కంఠస్తము చెయండి. అప్పచెప్పుటకు మరియు చూడకుండా వ్రాయడానికి సిద్ధంగా ఉండండి.

3. వాక్యభాగాలను తిరగచేస్తు, పరిశుద్ధాత్మ దేవుడు మర్మములను బయలుపరుచులాగున ఈ పాఠంను పునర్విచారము చేయుటకు కనిసం రోజులో 30 నిమిషాలు గడపండి.

4. దేవుడు నీకు బయలు పరిచిన క్రొత్త విషయాలను ముఖ్యంగా నీ జీవితములో కచ్చితంగా తీసుకోవలసిన మార్పులను అనుదిన ధ్యానమును వ్రాయడం అలవరచుకోండి.

5. రోజుకు కనిసం ఒక కీర్తనను ధ్యానము చేయండి మరియు ఆ కీర్తనలో దేవునిని గురించి మరియు ఆయన స్వభావమును గురించి కీర్తనాకారుడు ఏమని చేప్పాడో అనుదిన ధ్యానమునందు వ్రాయండి.

---

63. మత్తయి 5;48

64. కొలొస్సీయులకు 3;5

65. పిలిఫియులకు 3;12-14

6. ఈ పాఠమును ఆధారం చేస్తుకుని మీ వ్యక్తిగత ప్రార్థనలో ఆత్మీయ రూపాంతరము గురించి మరియు ఎదుగుదలను గురించి అనుదిన ధ్యాన పుస్తకంలో వ్రాయండి.

7. Dr. Brown's Daily Prayer Guide అను పుస్తకమును మీ వ్యక్తిగత ప్రార్థన సమయంలో ఉపయోగించండి.

**లోతైయిన జ్ఞానము కోరకు;**

ఈ పాఠమునకు ఉపయోగించిన సంబందిత పుస్తకములు మరియు మరికోన్ని ఆదారాలు.

పేజి 11-12 నుండి యేసు యొక్క సద్గుణాలు;

తగ్గింపు జీవితము, అణుకువ జీవితం, ఆనందం, సహనము, జాలి, దాయళత్వం-వినయం, ప్రేమా, క్షమాపణ.

## పరిక్ష పత్రం

1. మొదటి పాఠములో నేర్పబడిన ఆత్మీయ రూపాంతరము యొక్కనిర్వచనము ఏమిటి?
2. నిర్వచనమునకు కోన్ని వాక్యలను ఆదారములుగా చూపించండి.
3. ఖాళిలు పురింపుము;

    కృప అనునది ------------- వ్యతిరేకము కాదు. కాని ---------- వ్యతిరేకము.

4. క్రైస్తవ నియాములు ఏమిటి?
5. ' దేవుని మహిమపై దృష్టిసారించుము' అను వాక్యానికి అర్థం ఏమిటి?
6. ఎందుకు ఆత్మయ రూపాంతరము ఒక క్రమము?

# పాఠం 2.

## ఆత్మీయ రూపాంతరమునకు పూనాది రాళ్ళు.

క్రీస్తు స్వరుపము మనలో ఎ విదముగా సృజించబడింది.

### పాఠం 1 యొక్క పునర్విచారణ :

పాఠం1 నుండి ప్రాముఖ్యమైన అంశములను పునర్విచారణ చేయండి. విద్యార్థులలోనుండి ఎవరైయిన ఒకరు మొద్దటి పాఠం నుండి నేర్చుకున వ్యక్తిగత ప్రార్థన జీవితం గురించి పంచుకోవడానికి ఇష్టపడితె అవకాశం కల్పించండి.

### పాఠం యొక్క విశేషాలు :

ఈ పాఠం ముగింపులో విద్యార్థులు అందరు కూడా.

1. ఆత్మీయ రూపాంతరమునకు కావలసిన మూడు ప్రధాన పూనాది రాళ్ళను అర్థం చేసుకుని మరియు సమర్ధవంతముగా వివరించగలవారిగా ఉండవలెను.
2. ఆత్మీయ రూపాంతరము పొందుటలో పరిశుద్ధాత్మ దేవుని పరిచర్యను ప్రశంసించవలెను.

### జీవితములోని కొన్ని సంఘటనలు .

నేను ఈ పాఠం కొరకు సిద్ధపడుతున్న సమయంలో ఒక యవ్వనస్తుడు తన హృదయములోని మాటలు నాతో పంచుకున్నాడు. ఆతడు ఒక నిజమైన క్రైస్తవుడు. క్రీస్తును ప్రభువుగా అంగీకరించి మారుమనస్సు విషయమై అతను ఒక మంచి సాక్ష్యమును మరియు విశ్వాసముతో తన హృదయమును దేవుని చిత్తము నేరవేర్చుటకు ప్రభువైన క్రీస్తుకు సమర్పించుకున్నాడు. ఆతడు ఆనుదినము వాక్యము ధ్యానము చెస్తాడు, మంచి భక్తి జీవితం కలిగియున్నడు, మరియు నేను ఆతనిలో దేవుని యందు బయభక్తులు స్పష్టంగా గమనించాను. కాని 'విడువలెని కొన్ని పాపముల' నుండి బయటపడడానికి చాలా ప్రయాసపడుతున్నాడు. ఎందుకు ఈ శోదనలనుండి నేను తప్పించుకోలెకపోతున్నాను? నేను ప్రార్థన చెస్తున్నాను, వాక్యం చదువుతున్నాను, అయినాకూడా ఈ పాపము నుండి సంపూర్ణ విజయం పొందుకొలెకపోతున్నాను. నాతో ఉన్న తప్పేంటి?! నన్ను ఒంటరితనము వెంటాడుతుంది. నాకు ఎవరులెరు అనే అబధ్రత భావం నన్ను వెంటాడుతుంది. నాకు అనిపిస్తుంది నేను ఒక మంచి క్రైస్తవుడిని కాదెమో అని!, అని అతను అడిగాడు.

కొన్ని వారాలు మేము కలుసుకున్ని దేవుని వాక్యమును పంచుకున్న తరువాత నాకు అర్థం అయింది నా స్నేహితుడు ఒక మంచి విశ్వాసి అని. కాని కోన్ని విషయాలలో అతని అలోచనలను పునరుద్ధించుకొవలసి ఉంది. దేవునిని గురించి మరియు క్రైస్తవ జీవితమును గురించిన ఆతని అలోచనలు పూర్తిగా దేవుని వాక్యమునకు విరుద్ధంగ ఉన్నవి. నా స్నేహితుడు హృదయశుద్ధి, పరిశుద్ధ జీవితము, మరియు విదేయత జీవితము అనేవి మన ప్రమెయంలెకుండానె జరిగిపోతాయి అని ఆతని నమ్మకము. ఎందుకనగా అతని దగ్గర ఆత్మీయ రక్షణాలంకారములు మరియు భక్తి క్రమము లెకపోవుటను బట్టి నా స్నేహితుడు సంపూర్ణ జయ జీవితమును అనుభవించలేకపోతున్నాడు.

నా స్నేహితుని నీవు ఏవిధముగా బలపరుస్తావు? ఒక నిజమైయిన విశ్వాసి పాపపు బందకాలనుండి ఏవిధముగా జయముపొందగలడు?

మన ఆత్మీయ యాత్రలో పరిశుద్ధాత్మ దేవుడు తక్షణమే మన హృదయాలను మార్చగలడు మరియు మార్చూతాడు అని మనకు తెలుసు. అంతెకాదు, ఆయన మనలో ఒక క్రమము ప్రకారము పరిపక్వతను అందిస్తున్నాడు. క్రమము అనగా అలోచనలను నూతన పరచడం, ఆత్మీయ భక్తి క్రమము, మరియు తోటి విశ్వాసులతో మంచి సహవాసము కలిగియుండడం అనేవి మిళితమైయున్నవి.

ఆత్మీయ రూపాంతరపు బోధ అపూర్వఉజ్జీవము నుండి మరలించె క్రమము కాదు. యేసుని అనుసరించె అనేకమైన భక్తీపరులు వారి నూతన సృష్టికి మించిన గొప్ప దైవానుభవమునుపొందుకున్నారు. ఇట్టి అనుభవాని విభిన్న విధములుగా నిర్వచిస్తారు. అవి ఎవనగా, పరిశుద్ధాత్మ బాప్తిస్మము, పూర్ణ శుద్ధి, విశ్వాస నిచ్చలత, పరిపూర్ణ ప్రేమా, పరిశుద్ధాత్మ నింపుదల, మరియు మొదలగున్నవి. ఏవిధముగానైయితే ఆద్భుతాలు ప్రకృతి సహజ నియమాలను నాశనము చేయవో, అదే విధముగా మన యాత్రలోని అపూర్వ ఘడియలు లేదా యాత్ర యొక్క ఋుతుక్రమములను, ఆత్మీయ ఎదుగుదలా వడి వేగవంతమైయినప్పుడు, దేవుడు నియమించిన సాదారణ పరిపక్వత క్రమములో ఎటువంటి మార్పు ఉండదు.

ఆత్మీయ ఎదుగుదల శరీర ఎదుగుదల మాదిరిగానే వలెనె ఉంటుంది. పసిపిల్లలు రాత్రికి రాత్రి పెద్ద వారిగా ఏవిధముగానైయితే మారలేరొ, అదే విధముగా దేవుడు నియమించిన ఆత్మీయ పరిపక్వత క్రమము కూడా. ఆత్మీయ ఎదుగుదల కూడా అకస్మికంగా జరగదు. రెండు శారీరకంగా మరియు ఆత్మీయ పిల్లలు బలమైన బోజనము అవసరము.

## గోప్ప భావము.

యేసు క్రీస్తు యొక్క రూపములో సృజించబడుటకు బలమైన వాక్యపునాధి మీద కట్టబడాలి. ఈ పాఠములో దేవుని రూపమును, అంత:రంగముగా మరియు బాహ్యముగా, అనుగ్రహించె జీవితమును మరియు దేవునిని సంతోషపరిచె జీవితము కట్టబడుటకు ఒక బలమైన పూనాధిని స్థాపించడం గురించి మనము వెతకబొతున్నాము. ఆత్మీయంగా బలహీనులైన అనేకమైన వారి పూనాధివలె ఈ పూనాధి ఉండకూడదు.

## ఉపోద్ఘాతం.

### A. ఆత్మీయ రూపాంతరము బాహ్య మినుగు మార్పు కంటె గోప్పది.

చాలా వరకు మార్పు అనగానే కేవలం బహ్య మార్పు అనుకుంటారు. ఏవిధముగా అంటే లోతుగా వ్యాపించిన పెద్ద గాయమునకు ఒక చిన్న కట్టును కట్టినట్లుగా ఉంటుంది. కోంత కాలము వరకు మనకు అంత సరిగానే ఉన్నట్లుగా నటించగలము మరియు చెడు అలవాట్లను మరియు స్వభావమును ఎవరికి కనిపించకుండా దాచి ఉంచుతాము. కాని కొంత కాలము తరువాత అనుకోకుండ ఏవరోఒక్కరి ద్వారానో లేదా ఏదేనా విషయంలోనో అ గాయము పైకి పోడుచుకు వస్తుంది. ఎందుకనగా శోదనలు బహు బలముగా మారుతుంటాయి, మరియు మనము ఎమైయియున్నామొ వాస్తవం బయటకు వస్తుంది.

ఒక ఆసియా నుండి వచ్చిన సేవకులు తనను వెదించువారి ద్వారా దేవుడు ఏవిధంగా తన ఆత్మీయ స్థితిని బయలుపరచారో తెలుసుకుని దిగ్భ్రాంతికి గురయ్యారు. అనేక సంవత్సరాలనుండి ఒక మాంత్రికుడు

(పూజారి) దేవుని పనిని అటంకపరచాలని తాను చెయకలిగిన ప్రయత్నాలు అని కుడా చెశాడు. ఆరాధన సమయంలో రాళ్ళు విసరడం, గోడల మిద బులెట్లు పెల్చడం, మరియు చర్చి బవంతి మీద దుమ్ము పోయడం వంటివి చెశాడు. ఇది ఇలా జరుగుతుండగా నా స్నేహితుడు మరియు సంఘము యొక్క హింసకు కారణమైన అతని కోరకు మరియు అతని అనుచరుల కోరకు ప్రార్థన చేయడం ప్రారంబించారు. ఈ సేవకుడు నాతో ఈ విధముగా చెప్పసాగాడు, ’ నేను నాలో నిజమైయిన ప్రేమ మరియు క్షమగుణం ఉంది అని అనుకున్నాను. ఒక రోజు కోండ దగ్గర మలుపులో అకస్మాతుగా అతనిని చూశాను. నాలొ కోపం రగ్గులుకుంది. నా వాహనముతొ అతని మెటర్ సైకిల్‌ని గుది, అతనిని బెదిరించాను. అప్పుడు నాకు అర్దం అయింది, నేను అనుకుంటునట్లుగా నాలో ప్రేమ లేదు అని. నేను నా స్వశక్తి మీద ఎక్కువగా అధారపడుతున్నానని అర్దంఅయింది. మరియు పరిశుద్ధాత్మ స్వాదినములో నా జీవితం ఫలించడం లేదు అని అర్దం అయింది. దేవుడు ఈ సంఘటన ద్వారా నా జీవితమును మార్చి, వినయమును నేర్పించాడు. సంఘము ఎదుట మరియు నన్ను బాదించిన వాని(కోత్త మెటర్ సైకిల్ కొని ఇచ్చాను) ఎదుట దేవుడు నా హృదయమును నిజమైయిన ప్రేమతో మరియు ఆయన శక్తితో నింపాడు.

**దేవుడు మన పట్ల గాయాములకు కట్టు కటడం కంటే ఎక్కువ చేయాలి అని అశిస్తున్నాడు.పైపై మినుగుల కంటే గోప్పవి మన కొరకు దాచ్చియుంచారు.**

యేసు క్రీస్తు రూపములోనికి సృజించబడడం అనేది అయన గుణగణాలను అనగా (విలువలను) సద్గుణాలను మన ఆత్మలను లోతుగా చెక్కుకోవడం, **Dennis Kinlaw,** ఈ విదంగా మనకు గుర్తుచేస్తున్నారు, ’క్రీస్తు రూపములో సృజించబడడం కేవలం ఆయనను అనుకరించడం ఎలా అని నేర్చుకోవడమే కాదు. కాని €j ãq eTqdŸãqTe]] j ãTyÔ] “ ¿£Ðj ãT+&É&ûT.µ[66] దేవుడు మనలను శ్రమలలో ఆయన ఏవిధంగా స్పందిస్తారో అ విధముగా సహజ సిద్ధంగా మనము కుడా స్పందిచులాగున మార్పు చేందాలని కొరుకుంటున్నారు.

క్రీస్తు ప్రేమ మనలో ఎప్పుడు సంపూర్ణము అవుతుందో అప్పుడే ఆయన పట్ల వినయవిదేయతలు మనకు బారముగ అనిపించవు. ఎప్పుడైయితే ఆయన నీతి సంపూర్ణముగా మనలో సృజింపబడుతుందో అప్పుడు సత్యమును అనుసరించడం అనేది ఒక వింత అనుభవముగా భావించము. ఎప్పుడు మనము ఆయన శాంతి మరియు సంతోషము సంపూర్ణములు అవుతామో, అప్పుడు మన జీవితములో ఎదురయై బలమైన శ్రమలు అను తుఫానులో స్థిరముగా ఉండగలము.

## B. శాశ్వతమైన మార్పు సంబవము.

సువార్త ఏమిటంటే మార్పు అనేది ఎల్లప్పుడు సంబవము. ఉరకనే ఆశించడం వలన కలుగదు. కాని దేవుడు మన కోరకు బయలు పరచిన మారు మనస్సు క్రమమును అనుసరించడము ద్వారా జరుగును. ఎప్పుడైయితే మనము భిన్నముగా ఆలోచించడం ప్రారంబిస్తామొ అప్పుడు భిన్న అలవాట్లను స్వికరిస్తాము మరియు ప్రజలతో భిన్నముగా మాట్లాడడం ఏప్పుడు నేర్చుకుంటామో అప్పుడే ఆత్మీయ మారుమనస్సు సహాజముగానే సంభవిస్తుంది.

66. డెన్నిస్ కిన్లా, ది మైండ్ ఆఫ్ క్రైస్ట్ (విల్మోర్ ఫ్రాన్సిస్ అస్బరీ ప్రెస్), 14

## పాఠం;

ఈ పాఠములో క్రీస్తు రూపములోకి ఆత్మీయ మారుమనస్సు పొందుకొనుటలో సహకరించు మూడు పూనాది రాళ్ళను గురించి నేర్చుకొనబోతున్నాము.


ఆత్మీయ రూపాంతరమునకు పూనాది రాళ్ళు.[67]

1. మొద్దటి పూనాది రాయి.; నూతన మనస్సు ( ఫిలిపి. 2;5, రోమా. 12;1-2)
2. రెండవ పూనాది రాయి.; ఆద్యాత్మీక తర్ఫీదు (2. తిమోతి.4;7, 1 కోరింథి.9;27, హెబ్రి. 12;11)
3. మూడవ పూనాది రాయి.; క్రైస్తవ సమాజముతో సహవాసము. (ఎఫెసి. 4;13)

క్రింద ఇవ్వబడిన వాక్యములను మరియు వ్యాసములను నిర్వచించండి;

'ఈ మనస్సు మీలోను ఉండనియుడి', ' సాధకము చేసుకోనుము', మనమందరము...... సంపూర్ణ పురుషులమగు వరకు'. ఈ వాక్యముల యొక్క అర్ధం ఏమిటి? తరువాత పేజిలో ఇవ్వబడిన పట్టము పూనాది రాళ్ళను గురించి కళ్ళకు కట్టినట్టు చూపిస్తుంది.

### రూపాంతరమునకు పునాది రాళ్ళు




పై చిత్రము మరియు క్రింద ఇవ్వబడిన పట్టిక యొక్క వివరణ;

నూతన పరచబడిన మనస్సు రక్షణ అభయము, దేవునిని సంపూర్ణముగా తెలుసుకొనుట, మనలను మనము సరిచేసుకొనుట మరియు పరిశుద్ధాత్మ దేవుని పరిచర్యలతో కూడునది. ఆత్మీయ తర్ఫిదు అనేది ప్రతికూలత, ఆత్మీయ క్రమము యొక్క సాధన, మరియు వ్యక్తిగత నిబద్ధతతో కూడినది. క్రైస్తవ సమాజము అనేది దేవుని కుటుంబంలో మనము భక్తిలో కోనసాగుటకు ప్రతి ఒకరితొ కలసి జీవించడం, ఒకరినోక్కరు స్వికరించుకోనుట, మరయు బాద్యతయుతముగా జీవించడం మిళితమైయున్నది. ఇవ్వనియు కూడా మనలో పరిశుద్ధాత్మ దేవుని యొక్క క్రియలే.

| నూతన మనస్సు (ఫిలిపి. 2;5, రోమా. 12;1-2) | ఆద్యాత్మీక తర్ఫిదు (2. తిమోతి.4;7, 1 కోరింథి.9;27, హెబ్రి. 12;11) | క్రైస్తవ సమాజముతో సహవాసము (ఎఫెసి. 4;13) |
|---|---|---|
| రక్షణ అభయము | శ్రమలు & అపదలు | సంఘము యొక్క స్వభావమును అర్ధం చేనుకోనుట, మరియు ప్రతికూలత కోరకు ఒక్కరితో ఒకరు కలిసియుండుట |
| దేవునిని తేలుసుకోనుట | ఆత్మీయ క్రమశిక్షణ | అంగికారము |
| మనలను మనము పరిక్షించుకోనుట | వ్యక్తిగత క్రమశిక్షణ | బాద్యతయుతము |
| పరిశుద్ధాత్మ చేత | పరిశుద్ధాత్మ చేత | పరిశుద్ధాత్మ చేత |

67. Adapted from JamesSmith, The Good and Beautiful God (Downners Grove: Inter Varsity Press),24

## 1. ఆత్మీయ రూపాంతరమునకు మొదటి పూనాది రాయి నూతన మనస్సు;

ఆత్మీయ రూపాంతరము నూతన మనస్సుతో ప్రారంబించ బడవలెను. 'ఎందుకంటే ఒకని హృదయంలో ఏమి అలోచిస్తాడో, అదే అతని వాస్తవ జీవితము'.[68] మనుష్యుని ఆలోనలో హృదయము మరియు మనస్సు రెండు కూడా వాక్యము ప్రకారము ఒకటి. రూపాంతరము మొదలవవలసినది ఇక్కడే. మనస్సు ఒకని సమస్త జీవితమునకు నియంత్రణ కేంద్రము. మనము ఏమైయియున్నామో మరియు ఏమి అవుతామో అనేది మొత్తము కూడా నియంత్రణ గధి నుండి వస్తాయి.[69] యేసు ఈ విదముగా చెప్పారు, 'లోపలినుండి, అనగా మనుష్యుల హృదయము నుండి దురాలోచనలు, జారత్వములు, దొంగతనములు, నరహత్యలు.'[70] ఆయన ఇలా కూడా చెప్పారు, " నా యందు విశ్వాసముంచు వాడెవడో లేఖనము చెప్పిననట్టు వానికడుపులో నుండి జీవజలనదులు పారునని బిగ్గరగా చెప్పెను.'[71] ఈ పాఠ్యక్రమము యొక్క మొదట్టి భాగములో, మనము మన ఆలోచనలను స్థినపరుచుట మీద దృష్టి సారించి రక్షణ, దేవుడు మరియు దేవుని వాక్యానుసారమైన జీవితమును గురించి చూడబోతున్నాము. ఈ విధముగా మనస్సు నూతన పరచబడడం అనేది దేవుని స్వరూపములో ముఖ్యమైన విషయము.

'మీ చిత్తవృతియందు నూతనపరచబడినవారై'[72]

'.. జ్ఞానము కలుగు నిమిత్తము దానిని సృష్టించినవాని పోలిక చొప్పన నూతన పనచబడుచున్న నవీన స్వభావమును ధరించుకోనియున్నారు.'[73]

**Dr. Dennis Kinlaw,** ఈ విధముగా బోధిస్తున్నారు, ' క్రైస్తవ శిష్యత్వమునకు మూడు నియమాలు కలవు. అవి; (1). యేసు ఎవరో కనుగోనుము. ప్రతి మానవ అవసరములకు ఆయన యొక్క సముచితత్వంను నేర్చుకోనుము. (2). నీవు ఎవరో కనుగోనుము. ఎంత నిజాయితిగా నీవు ప్రయత్నించిన కాని, దేవుని రాజ్యములో పరిచర్యచేయుటకు నీకు గల అర్హతను తెలుసుకోనుము. (3). నీ మానవ బలహినతలను క్రీస్తు యొక్క పరిపూర్ణతతో పున:స్థాపించు పరిశుద్ధాత్మ దేవుని యొక్క శక్తిని కనుగోనుము. మనము విటిని చేసినప్పుడు, ప్రత్యేకముగా అలోచించడం ప్రారంభిస్తాము.; మనము ప్రత్యేకమైన భావములు కలిగియున్నాము, మన యొక్క మొత్తం వైఖరి మారిపోతుంది'.[74]

రోమా.12;2 ఈ విధముగా అజ్ఞాపిస్తుంది. 'మీరు ఈ లోక మర్యాదను అనుసరింపక మీ మనస్సు మారి నూతనమగుటవలన రూపాంతరముపొందుడి'(అనుకరణం పొందుపరచబడింది). సమస్తమును మనము ఏమైయున్నామో మరియు ఏవిధముగా ఉంటామో అనునది నియంత్రణ గదినుండి వస్తుంది.

## A. రూపాంతరమునకు వాక్యజ్ఞానము ప్రధానమైయినది.

బైబిలు యెడతేగక జ్ఞానమును వెదకుడని మరియు ఉపదేశములు పొందవలెనని మనకు సవాళ్ళు

68. సామెతలు 23;7
69. మత్తయి 15;19
70. మార్కు7;21
71. యోహాను 7; 7 38-39
72. ఎఫేస్సియులకు 4. 3
73. కోలోస్సియులకు 3;10
74. **Dennis Kinlaw, The Mind of Christ ( Wilmore Frncis Asbury press), 68**

చేస్తునె ఉంది. మనము ‘ మన ప్రభువును మరియు రక్షకుడైన యేసు క్రీస్తు యొక్క కృప యందును మరియు జ్ఞానమందును’.[75] అభివృది చెందవలెను. ఇందుకోసమే పౌలు ఎఫెస్సీ సంఘము కొరకు ఎడతెగక ప్రార్ధన చేశాడు. అది ‘జ్ఞానమును ప్రత్యక్షతయు గల మనస్సు, వెలిగించబడినందున’.[76]

నేను బైబిలు స్కూలులో ఉన్నప్పుడు మా ప్రెసిడెంట్, **Dr. Dennis Kinlaw,** అప్పుడప్పుడు విద్యార్థుల క్రైస్తవ మనస్సు యొక్క అభివృదిని గురించి మాతో మాట్లాడుతు ఉండెవారు. కొన్ని సార్లు ‘ఒక క్రైస్తవుడిలా అలోచించు’ అని ఆయన హెచ్చరించెవారు. ఆయనకు తెలుసు మేము క్రైస్తవులమని, కాని విద్యార్థుల యొక్క మనస్సు ఇంకా వారికి తెలియకుండానే కొన్ని విషయాలలో అన్యులవలె అలోచిస్తుంటుంది అని ఆయనకు తెలుసు.

**వాక్యమును కంఠస్తము చేయడం అనేది నా జీవితములోను మరియు ఈ పద్ధతి అనుసరిస్తున్న నా స్నేహితుల జీవితములోను కొన్ని సందార్భాలలో మములను మేము కనువరుచుకునే విషయాంలోను మరియు మా అలోచనలను నూతన పరుచుకునె విషయంలోను, శ్రమల పోరాటములో భవిష్యతులో రానున సవాళ్ళను ఎదుర్కొనుటకు సిద్ధవడుటలో ఆత్మీయ క్రమ శిక్షణగా దేవుడు ఘనముగా వాడుకున్నాడు.**

సరైయిన క్రమములో మన మనస్సు పరిపూర్ణముగా మార్పుచెందవలసియుంది. మనము ఖచ్చితముగా నేర్చుకోవలసినవి అనేక విషయాలు మరియు తెలుసుకోకుడని విషయాలు ఉన్నవి. మంచి విషయాలను తీసుకున్ని చేడు విషయాలను విడిచిపెటెయాలి. నా మనస్సును సత్యముతో నింపుకోవడం అనేది ఒక క్రమము-ఇది దాదాపుగా ఎల్లప్పుడు అనుసరించవలసిన నియమము. ఇది చెడు విషయాలను మరియు దేవునితో నాకు నేనును, నా చుట్టు ఉన్న ప్రపంచముతో మరియు నా క్రైస్తవ జీవితము యొక్క సత్‌సంబంధాలను చెడగొట్టు అలోచనలనుండి పరిశుభ్రపరుచుకొనే క్రమము. మన సంస్కృతుల మద్య, కొన్ని సార్లు సంఘములో, లేదా నా హృదయ గోషలో దేవుని స్వరము మరియు సత్య స్వరము వినడం అంత సులువైయిన విషయముకాదు. నా తలంపులలోని మరియు హృదయము సత్యమును పలుక లేనప్పుడు నిశబ్దంగా ఉండవలెను.

జాగ్రత్తగా ఉండండి! దేవుని గురించి లేదా మనలను గురించి తప్పు అవగాహనలను కూల్చివెయడం లేదా నాశనం చేయడం అనేది గట్టిగా వాక్యానుసారము లేదా నిరంకుశముగా దీనులు అయితే తప్పనించి ఇది ప్రమారకరమైనది. ఈ క్రమములో దేవుని గురించిన అభిప్రాయమును మనకు మనముగా సిద్ధపరచినట్లేయితే దురహంకారము దుర్భోద వైపు నడిపించి అవకాశము కూడా ఉంది. అహంకారంము వలన గతములో విడిచిపేటిన స్వబావమైన, అనగా దేవుని నిజస్వరూపమును తృణికరించిన, మనస్సు మరల మనలో ఏర్పడుతుంది. అయినప్పట్టికి దేవుని నిజస్వరూపమును పొందుకొనలేము.

## B. వినయము గ్రహింపునకు మూలాదారము;

దేవునిని గురించి సరిగా తెలుసుకొనుటకైన, మన జతపనివారైన దేవుని జనాంగమును గురించి, దేవుని వాక్యము యొక్క అధికారబలము గురించి, వినయము మన ప్రవర్తనైయుండుటను గురించి తెలుసుకొనుటకు మనలో తృష్ణ కలిగించుటకు పరిశుద్ధాత్మ దేవుడు మన సహాయకుడిగా ఉండును. ‘దేవుడు అహంకారులను ఏదిరించి దీనులకు కృప అనుగ్రహించును’.[77]

దీనత్వము అనగా నేను ఎంత ముల్యం చెల్లించవలసి వస్తుంది అని అలోచించక నను నేను

75. 2 పేతురు 3;18

76. ఫిలిప్పియులకు 1;19

77. యాకోబు 4;6

నియంత్రించుకుంటు దేవుని వాక్యములో ఫలబరితుడను అగుటకు సమర్పించుకోనుట. ఆత్మీయ రూపాంతరమును పొందుకొనుటకు కేవలం ఇదే సత్యమార్గము. మన ఆత్మీయ యాత్రలో నష్టపోవలసిన విషయాలలో సత్యవాక్యమును తిరస్కరించడానికి అనేక బలమైన శోధనలు ఉన్నవి. మన కుటుంబమును,సంస్కృతిని లేదా ఆచారాలను అబ్యంతరము కలిగించాలంటే మనము బయపడుతుంటాము. మనము గుర్తింపును కోల్పోవడం, తిరస్కరించబడడం లేదా బహిష్కరించబడడానికి ఇష్టపడము. దేవునిని సంతోషపరచడము కంటే ఎక్కువగా మనుష్యులను సంతోషసరుచుటకు శోదించబడతాము. ఒక విషయం గుర్తు పేటుకోవాలి బైబిలు మనకు 'భయపడుటవలన మనుష్యులకు ఉరి వచ్చును'[78] అని చేబుతుంది.

## C. విశ్వాసము అనునది ప్రథమ వ్యాయమ సత్యము;

విశ్వాసముతొ దేవుని వాక్యమును స్వకరివంచుటవలన అది మన జీవతములకు జీవవాక్యముగా మారుతుంది, దైవవాక్యాను సారమైయాన జ్ఞానము పొందుకొనుట వలన మన సంపూర్ణ జీవితము బలపరచబడుతుంది.

అ వాక్యానుసారమైన విశ్వాసము జ్ఞానముకంటే గోప్పది; అది నమ్మకము మరియు అచరణీయ నిర్ణయము. ఈ ప్రస్తుతత పరిస్థితులలో మీరు బహుశా కుర్చి మిద నమ్మికయుంచి ఉండిఉంటారు. దాని అర్ధం సాదారణంగా కుర్చిని గురించి మీకు మంచి అవగాహన ఉంది మరియు మరి ప్రాముఖ్యముగా 'మీ' కుర్చి మీద మీ పూర్తి బరువును మోపడానికి నమ్మకం ఉండి ఉంటుంది. బైబిలులో విశ్వాసమునకు అర్ధం కూడా ఇదే. సువార్త రచయితలు 'యేసు వారి విశ్వాసము చూచి కుమారుడా, నీ పాపములు క్షమించబడినవని పక్షవాయువుగలవానితో చేపెను.'[79] అని చెప్పుటలో ఉద్దేశ్యము కూడా ఇదే. యేసు విశ్వాసమును చుడడానికి ఏమి చూశారు? చూడడానికి విశ్వాసము ఎలా ఉంటుంది? యేసు పక్షవాయువు గలవాని స్నేహితులు ఆయన తమ స్నేహితునిని స్వస్థపరచగలడు అనే ఆశ అతనిని యేసు యొద్దకు తీసుకుని రావడములో ఉన్న నమ్మకమును చూశారు. యేసు ప్రజలలో ఆయనను గురించి వారికి తెలిసిన విషయం నిజమని నమ్మిక వారిలో చూశారు. ఆయన వారి విశ్వాస సహిత క్రియలను చూసి క్షమించడం, స్వస్థపరచడం, కృపానుగ్రహమును ప్రతి స్పందనగా అందించారు. ఇదే విశ్వాసము యొక్క శక్తి.

మనము దేవుని వాక్యమునందు విశ్వాసము ఉంచితే పరిశుద్ధాత్మ శక్తి ద్వారా ఆయన మనలను క్రీస్తు స్వరూపములోనికి మార్చును. రాబర్ట్ మోల్హొలండ్ జూనియర్ ఇలా చెప్పారు, 'లేఖనములు స్పష్టంగా దేవుడు బందకములనుండి విడిపించడగలడు అని, విరిగిన హృదయమును బాగుచేయువాడని, పాపమునుండి శుద్ధికరించగలడని మరియు అంధకారము నుండి నూతన జీవితమును ప్రసాదించగలడు అను సత్యమునకు సాక్ష్యముగా నిలుస్తున్నాయి. మన స్వహస్తముతో ఏమి సాదించలేము. కాని దేవుని చేత సంపూర్ణత కొరకు చెక్కబడుట అను అనుభవమును ఆత్మీయ రూపాంతరము. స్వబుద్ధిపై ఆధారపడడం అనేది మనలో లోతుగా నాటబడిపోయింది. ... మన ఆత్మీయ ఎదుగుదలకు సంపూర్ణత కలిగించువాడు దేవుడే మరియు మనము

78. సామెతలు 29;25

79. మార్కు 2: 5

80. ముల్హులాండ్,16

దేవుని చేతిలో మెత్తటి బంకమట్టి వంటి వారము.' [80]

మనము స్వబుద్ధి ద్వారా ప్రేమను, ఆనందమును మరియు శాంతిని పంచలేని శక్తిహీనులము. రూపాంతరము పొందు క్రమములో దేవుడు వాగ్దానాము చేసిన మరియు శాసించిన వాటి యందు నమ్మకము ఉంచి మనలను మనము దేవునికి సమర్పించుకొనవలెను. ఇదే దేవునిని సంతోషపరుచు విశ్వాసము (హెబ్రి 11;6). విశ్వాసము ఆశీర్వాదముల ద్వారాలను తెరుస్తుంది మరియు యేసు క్రీస్తు ద్వారా కడగబడి వారమగు మహ్దాభాగ్యమును అనుగ్రహించి వాటిని మన జీవితమలో స్తిరపపుస్తుంది. వాశ్వాపము యేసు మనకు అనుగ్రహించిన వాటిని అందిపోందుకోనుటయే కాక వాటిని మన కొరకు స్థిరపరుచును. నీజమైయిన విశ్వాసము ఒకరు పొందుటకు సత్యము ప్రతిస్పందిస్తుంది. మరియు దేవుని వాగ్దానాలను నేరవెర్చును. దేవుని వాక్యమునందున విశ్వాసము మరియు సంర్పణ జీవితమును, బట్టి పరిశుద్ధాత్మ దేవుడు మన జీవితములను మార్చి క్రీస్తువలే జీవించే శక్తిని అనుగ్రహించును మరియు ఇంక అనేకములు కలవు.

## 2. ఆత్మీయ రూపాంతరమునకు రెండవ పూనాది రాయి; ఆద్యాత్మీక తర్ఫీదు.

ఆత్మీయ రూపాంతరము అవశ్యముగా ఆధ్యాత్మీక తర్ఫీదుతో కూడినది. ఏవిధముగానైతే పౌలు తిమోతిని 'దేవభక్తి విషయములో నీకు నీవే సాదకము చేసుకోనుము.'[81] అని హెచ్చరించాడొ. పౌలు సహితం,' గాలిని కోటినట్లు నేను పోరాడుట లేదు గాని ఒక వేళ్ళ ఇతరులకు ప్రకటించిన తరువాత నేను భ్రష్టుడనైపొదునేమో అని నా శరీరమును నలగగోట్టి దానిని లోపరయుకోనుచున్నాను'.[82] అని సేలవిచ్చాడు.

### A. అధ్యాత్మీక తర్ఫిదు ఖచ్చితముగా దృఢమైన సిద్ధాంతముతో కుడినదైయుండవలెను .

జాన్ వేస్లి నమ్మినది ఏమిటంటే క్రైస్తవ జీవతము యొక్క గమ్యము దేవునిని మరియు మనుష్యులను ప్రేమించడము. కాని ప్రేమలో వర్ధిలే మార్గము మాత్రం అధ్యాత్మీక క్రమశిక్షణ మాత్రమే. అతని నమ్మకం ఏమిటంటే క్రైస్తవ్యం 'ప్రపంచమునకు కొంత మంచి మాత్రమే పంచకలిగింది.' లేదా గోప్పగా ప్రభావం ఎందుకు చెయలేకపొయింది అంటే అందుకు ముడు కారణాలు కలవు.;

1. దృఢమైన సిద్ధాంత లోపము
2. బాధ్యతయుతమేన క్రమశిక్షణా లోపము
3. ఆత్మర్పణను విస్మరించడం.[83]

సిద్ధాంతము, క్రమశిక్షణ, ఆత్మార్పణలు విటిలో ప్రతి ఒకటి ఫలవంతమైన క్రైస్తవ జీవితం మరియు సాక్ష్యమునకు ఏందుకు అవసరము?

వేస్లి క్రైస్తవ జీవితం యొక్క క్రమశిక్షణను రెండు ప్రధాన భాగాలుగా విభజించాడు.; భక్తి క్రియలు మరియు దయ క్రియలు.[84]

వేస్లి యొక్క ప్రసంగములలో ఒక ప్రసంగము యొక్క సారాంశం ఇలా ఉంది. 'షుద్ధికరణకు అవసరమని భావించి ఆచరిస్తున మంచి పనులు ఏమిటి? మొద్దటిది భక్తి క్రియలు, అనగా సముహిక ప్రార్దన, కుటుంబ ప్రార్దన మరియు సనిహితులో కలిసి చేసే ప్రార్దన? ప్రభువు బోజనము స్వీకరించుట,

---

81. 1 తిమోతి 4;7
82. 1 కోరింధియులకు 9;27
83. Matt Friedman, *Discipleship* (Wilmore: Francis Asbury press,2017),40
84. John Wesley, "The Scripture Way of Salvation," John Wesley's 52 Srandard Sermons, paragraphs 9,10.

లేఖనాలను వినుట ద్వారా, చదువుట ద్వారా, ద్యానించుట ద్వారా శోదించుట? మన ఆరోగ్యము (శరీరము)సహకరించిన కోలది ఉపవాసమును పాటించుట.

రెండవది, దయ క్రియలు, ఇవి మనుష్యుల శరీరమునకు మరియు మనస్సుకు సంబందిచినవి. అవి ఏవనగా ఆకలితో ఉన్న వారికి ఆహారం అందించడం, వస్త్రహీనులకు వస్త్రములు పంచడం, పరదేశు లను పరామర్శించడం, ఖైదిలను పరామర్శించుడం, రోగులను లేదా బాదలలో ఉన్నవారిని పరామర్శించడం; మనస్సుకు సంబందించినవి ఏవనగా మూఢులకు బుద్ధిచెప్పుట, బద్ధిహీనులైన పాపులను మేల్కోలుపుట, నులుకెచ్చని భక్తి జీవితమును హెచ్చరించుట, చంచల మనస్సు కలవారికి నిబ్బరము కలుగజేయుట, బలహీనులను బలపరుచుట, శోదించబడుచున వారిని ప్రొత్సహపరుచుట లేదా మరణము నుండి వారి ప్రాణమును ఏదోవిధముగా రక్షించుడం, ఇది పశ్చత్తాపము మరియు పశ్చత్తాపము పొందినవారి ఫలాలు అనగా సంపూర్ణ శుద్ధికరణకు అవసరమైయినవి. ఇందుకొరకే దేవుడు ఆయన పిల్లలను సంపూర్ణ రక్షణ కొరకు సిద్ధపరచాడు.

దేవుని వాక్యము క్రీస్తు స్వరూపములోనికి రూపించుట అనునది మారుమనస్సు అనుబవము కంటే గోప్పదిగా స్పష్టం చేస్తుంది. ముందున పాఠములలో, తర్ఫీదు అవుతున విషయాలు కాక దేవుని గురించి మరియు మన జీవితములను గురించిన అపోహలు, అశిక్షత స్వబావము మరియు బోజన అలవాట్లు, మరియు చెదరిన హృదయమువంటివి మనము క్రీస్తు రూపాములోనికి మారుటకు గల మన ఆశలను భంగముచేయును. ఈ పాఠములో క్రీస్తు రూపములోనికి రూపాంతరము చెందుటకు ఆద్యాత్మీక తర్ఫీదు మరియు క్రమశిక్షణ యొక్క ముఖ్యపాత్రను గురించి నెర్చుకోనబోతున్నాము. మీ అనుదిన జీవితమునకు ఉపయోగకరముగా ఈ పాఠం ఉంటుందని నేను నమ్ముచున్నాను.

## B. ఆధ్యాత్మీక తర్ఫీదు భిన్నరూపాలలో ఉంటుంది.

మనలను సిద్దపరచడానికి దేవునికి అనేక మార్గాలు ఉన్నవి. విపత్తులు, లేదా శ్రమలు, అనేవి మనలను ఆయన రూపములోనికి చెక్కుటకు దేవుని యొక్క బలమైన అస్త్రములు. అంతేకాకుండా సాంప్రదాయ ఆధ్యాత్మీక క్రమశిక్షణలు- ప్రార్ధన, వాక్యధ్యానము, ఏకాంత ప్రార్ధన, ఉపవాస ప్రార్ధన. యాదార్ధత, సమర్పణ, ఆరాధన, సహవాసము, సాక్ష్యము, మరియు విదేయతతో కూడినదివి; అదే విధముగా వ్యక్తిగత క్రమశిక్షణ- నోటిని కాచుకోనుట, అలోచనలను నియంత్రించుకోనుట, అన్నపానముల విషయములో నియంత్రణ కలిగియుండడం, సమయ పాలన, మరియు మనకు మనమీద నమ్మకంను బలపరచుకోనుట, అనునవి. దేవుడు మనలను పదును చేయుటకు ఉపయోగించు అస్త్రములు. విటి విషయమై మరింతగా ముందున పాఠములో వివరించుకుందాము.

ఆధ్మాత్మీక తర్ఫీదు ద్వారా ప్రతి ప్రతికూల పరిస్థితులలో క్రీస్తువలె ఆలోచించడం మరియు వ్వవహరించడం క్రమెణ సులభముగాను మరియు అలవాటుగాను మారుతుంది. క్రమశిక్షణ తర్ఫీదు ద్వారా క్రీస్తు స్వరూపము మనలో సహజ గుణముగాను మరియు శాశ్వతముగా మన స్వభావ రూపముగా మారిపోతుంది.

నేను మరియు నా భార్య, బిక్కి, బైబిల్ స్కూల్‌లో ఉన్నపుడు, మేము వృద్ద క్రైస్తవ దంపతులు, ఫోస్ట్ మరియు అతని భార్య, ఉంటున్న ఇంటికి ప్రక్కనే ఉన్న భవంతిలో ఉండేవారము. వారిని చూడడానికి సహనమునకు మరియు ఆనందమునకు ఎంత మంచి సాక్ష్యులు వారు! ఫాస్ట్ గారి భార్య పది

సంవత్సరాలనుండి ఆనారోగ్యముతో క్షీణిస్తున్నారు. కాని అమె భర్త ప్రతి రోజు అమెను కరుణతోను, అనురాగముతోను, మరియు సంతోషముతోను అమెను చూసుకుంటున్నారు. ... తోను మరియు నా ప్రొఫెసర్స్‌తోను నను నేను సరిపోల్చుకునేవాడిని. నా కంటే వారి స్వభావము  చాలా ఉన్నతముగాను మరియు నేను అందుకోలేనంతగా కనిపించింది. నేను వారి లాగా స్వచ్ఛమైన ప్రేమ, మనో:బలము మరియు సహనమును పొందుకోగలనా? నాకు అర్ధం కాని విషయము ఏమిటంటే ఎన్ని సంవత్సరాలు,  లేదా దశాబ్దాలు విళ్ళు వారి యొక్క క్రైస్తవ జీవితమును సాధకము చేశారొ మరి. వాళ్ళు నాకంటే ఉన్నతముగా ఉండుటకు కారణం చాలా కాలము నుండి వారు క్రైస్తవ తర్ఫిదును పొందుకుంటున్నారు.

ఆధ్యాత్మీక క్రమశిక్షణ క్రైస్తవ జీవితములో విజయం పొందుకొనుటకు చాలా ప్రాముఖ్యమైనది, మరియు ఆద్యాత్మీక క్రమశిక్షణ లేకుండా శోధన సమయంలో పడిపోవుటను బట్టి అశ్చర్యపోవలసిన అవసరం లేదు. ఆందుకనే పౌలు తిమోతిని 'దేవభక్తి విషయములో నీకు నీవే సాధకము చేసికోనుము' అని హెచ్చరించాడు. పేతురు కూడా 'ఆ హేతువుచేతనే మీ మట్టుకు మీరు పూర్ణజాగ్రతగలవారై. మీ విశ్వాసమునందు సద్గుణమును, సద్గుణమునందు జ్ఞానమును, జ్ఞానమునందు ఆశనిగ్రహమును, ఆశానిగ్రహమునందు సహనమును, సహనమునందు భక్తిని, భక్తియందు సహోదర ప్రేమను సహోదర ప్రేమయందు దయను అమర్చుకోనుడి. ఇవి మికు కలిగి విస్తరించినయెడల అవి మన ప్రభువైన యేసు క్రీస్తును గూర్చిన అనుభవజ్ఞానము విషయములో మిమ్మును సోమరులైనను నిష్ఫలువలెను కాకుండచేయును'.[85] అతను ఎమంటున్నాడంటే క్రీస్తు యొక్క సద్గుణాలు అకస్మాతుగా కాక క్రమక్రమెపి నిజాయితితో చెసె ప్రయత్నాలతో అలవరచుకోవాలి.

## C. ఆధ్యాత్మీక తర్ఫిదు స్వతంత్రతను మరియు వెడుకను ప్రారంభిస్తుతుంది;

ఎప్పుడైయితే పరిశుద్ధాత్మ దేవుడు మనలను బట్టి సంతృప్తి చెందునట్లుగా సిద్దడతామో అప్పుడై సంపూర్ణ స్వతంత్రులము. మనము శరీర్చెలను అనుసరించడం నుండి స్వతంత్రులము ఎప్పుడవుతామో- మనము ప్రతి విషయములో యదార్దాముగా దేవుని కోరకు ఆశకలిగియున్నాట్లేయితే, మనము స్వతంత్రులము. మనము ఇహలోకములో పేదవారము అయినప్పటికి, లేదా శ్రమనోందుతున్న, కాని యేసుతో సహవాసము కలిగియుంటే ఒనము స్వతంత్రులము. పౌలు యొక్క వ్యక్తిగత క్రమశిక్షణ జివితం ఇటువంటి స్వతంత్రమును అనుగ్రహించింది. తను ఇలా వ్రాస్తాడు.; 'నాకు కోదువ కలిగినందున నేనేలాగు చేప్పుట లేదు. నేనున్న స్థితిలో ఉండనెరుగుదును. ప్రతివిషయములోను అన్ని కార్యములను కడుపు నిండియుండుటకును ఆకలిగోనియుండుటకును, సమృద్ధికలిగియుండుటకును లేమిలో ఉండుటకును నేర్చుకోనియున్నాను. నను బలపరుచువానియందే నేను సమస్తమును చేయగలను'.[86]

ప్రతికులత, క్రమశిక్షణ మరియు వ్యక్తిగత క్రమశిక్షణ అనే ఆత్మ యొక్క సిద్ధపాటు ద్వారా మన ఆత్మ సర్వస్వాతంత్ర్యమును పొందును మరియు దేవుని సంతోషపరుచు వాటినే నేరవేర్చుతాము. చిత్రకారుని యొక్క కూంచివాటము క్రమముగా నేర్చుకోనుట ద్వారా సులభముగాను మరియు దారాళముగా ఉంటుంది. ఒక క్రిడాకారుడు నైపుణ్యముతో సాదన చేస్తే విజయం సాదించగలడు. అందుకు శారీరకంగా అనేక గంటలు శ్రమించడం, సాదన చేయడం, మరియు మరల మరల తిరిగి ప్రయత్నం చేయడం అనేవి విజయం వెనుక ఉన్నది. ఒక ఉపాద్యాయుడు నిమ్మళముగాను మరియు దారాళముగాను మాట్లడతాడు కారణం ప్రార్దనలోను మరియు అతని అంశంపై అతని యొక్క ఆంశంపై అతని యొక్క పట్టుదల దాగియున్నవి. సంఫితకారిణి

85. 2. పేతురు 1;5-8

86. పిలిఫియులకు 4;11-13

సులువుగాను మరియు అందంగాను వాయించడం వెనుక కొన్ని సంవత్సరాల సాదన ఉంది. మరియు పరిపక్వత చేందిన క్రైస్తవుడుగా క్రీస్తు రూపములోనికి పరివర్తన చెందడానికి జీవితములోని అనేక శ్రమలు రోజు రోజుకు, వారం వారనికి, మరియు సంవత్సరం సంవత్సరానికి అతనిని దేవుని కృప చేత రూపాంతరము కోరకు సిద్ధపరుచును.

## క్రమశిక్షణ లేనప్పుడు ఎమి జరుగును?

క్రమశిక్షణ లోపించినప్పుడు ఒక కళాకారుడు ప్రావిణ్యలేని వారగును. తప్పులు చేయడం సర్వసాదారణం అవుతుంది. తాను పనిలో నైపున్యతను కోల్పోవును, క్రిడకారుడు క్రమశిక్షణ లేనివాడైయితే చులకనగా చెయబడును, ఎటు వెళ్ళలేని పరిస్థితులు ఎర్పడును. ఘోరముగా అవమానిచబడును. క్రైస్తవ జీవితములో క్రమశిక్షణ లోపించినప్పుడు మనము క్రైస్తవ నడవడిక విషయములో నైపుణ్యతను కోల్పోయినవారమగును. ప్రతిసారి ఆత్మలో జారిపడిపోతుంటాము. పరిశుద్ధాత్మ దేవునిలో ఉన్న మన బందము తెగిపోతుంది. పదెపదె అపరాదములలో పడిపోతుంటాము. మన:శాంతి ఉండదు. ప్రతి ఒక్కరిచే అసహ్యించబడతాము మరియు దేవునిలో ఫలహినమవుతాము.

ప్రస్తుత తరము వారి నుండి క్రైస్తవ క్రమశిక్షణ జీవితము గురించి మనము ఎక్కువగా విన లేము. ఎందుకు? ఎందుకంటే మనము మన ఆధ్యాత్మీక జీవితమును అతి త్వరగా మరియు సులువుగా పొందుకొవాలని అశిస్తుంటాము. కొంతమంది క్రైస్తవులు ఆత్మ యొక్క మాయాజాలము కొరుకుంటారు. గాలిలో చేతులు ఉపి మన ఆధ్యాత్మీక జీవితమునకు కావలసినవన్ని వచ్చేయాలి అనుకుంటాము. చెడిపోయిన పిల్లలవలె కష్టమైయిన వాటి కొరకు తక్కువ ఆశతో ఉంటాము. - అనగా ఎద్దైయిన మనలను ఎక్కువా ఆజ్ఞాపించేవిగాని, కఠనమైయినవిగాని, లేదా అయాసకరమైయినవిగాని, యేసు మనలను ఆయన శిష్యులుగా పిలిచిన పిలుపును మరచిపోతుంటాము; 'ఎవడైనను నన్ను వెంబడింప గోరిన యెడల తనుతాను ఉపేక్షించుకోని, ప్రతిదినము తన సిలువను ఎత్తికోని నన్ను వెంబడింపవలెను.'[87]

క్రైస్తవ జీవితంలో నిరాశ అనేది క్రైస్తవ జీవితము యొక్క ఆపరాదం కాదుకాని మన కోరికలలోని ఆపరాదము. చాలా సార్లు మనము దేవుడు తక్షణమే దైవత్వములోనికి మారిపోవాలని ఎదురుచూస్తుంటాము! ఎది ఎమైయిన దేవుడు ఆధ్యాత్మీక మాయాజాలమును ఆశపడె వారిపై అశక్తి లేదు కాని ఆయన ఆత్మలె ఎదుగుటకు షరతులతో కూడిన ఆధ్యాత్మీక జీవితము యొక్క గెలుపు కొరకు పోరాడై సైనికులు, పనివారు మరియు యోదులు అనగా ఎవరైయితె దేవుడు అప్పగించిన పనిని సక్రమముగా ముగించి పరుగు పందెంలో విజయం పొందుకుంటాకురో వారి కొరకు ఎదురు చూస్తున్నారు. తరువాత భాగములో మీరు సాంప్రదాయ మరియు వ్యక్తిగత క్రమశిక్షణలను మరియు అనుదిన జీవితములో సూచనలు ఇవ్వబడును. ఇవ్వని కూడా క్రీస్తువలె మనలను మార్చుటకై సూచించబడినవి.

## 3. మూడవ పూనాది రాయి; క్రైస్తవ సమాజముతో సహనుభవము;

ఆధ్యాత్మీక రూపాంతరము పొందిన వారు ఖచ్చితముగా దేవుని బిడ్డలతో సహనుభవము కలిగియుండాలి(స్థానికంగా ఉన్న సంఘముతో జోడించబడాలి). క్రీస్తు శరీరము యొక్క ముఖ్యపాత్రను విస్మరించడం చేయారాని పని- ఆయన సంఘము- మన యొక్క ఆధ్యాత్మీక రూపాంతరముకు ఎంతగానో సహకరిస్తుంది. ఆధ్యాత్మీకంగా క్రీస్తు శరీరంతో సంపనులు మరియు అందంగా లేని వారు ఎలా అవుతారో

87. లూకా 9;23

అతిగా అంచనా వేయడం అసాధ్యం. దేవుని కుటుంబంతో సహవాసము ద్వారా మన జీవితం కట్టబడుతుంది. సంఘజీవితము ద్వారా నేను క్రీస్తు జీవితమును సాధన చేయడాంలో నైపుణ్యవంతుడిగా అవుటకు ఆభ్యాసాని పొందుకున్నాను. ఏ మనిషి ఒక ద్వీపము కాదు. ఎవరు కుడా పోషన నుండి, సహవాసము నుండి, పరిచర్య నుండి, రక్షణ నుండి, మరియు దేవుని జనుల యొక్క క్రమశిక్షణ నుండి దురముగా ఉండి దేవునితో ఉన్న సంతోషకరమైన సహవాసములో పాలుపంపులు పొందలేడు. దేవుడు త్రియేక దేవుడు- తండ్రి, కుమార మరియు పరిశుద్ధాత్మ- సమకాలికంగాను మరియు సహజీవనమును నిత్యత్వమునకు కలిగినవారు. జనులు ఆయన రూపములో ఒకరి కొరకు ఒకరు కలిసి జీవించడం కోరకు రూపించబడెను. మనము సంబంధభాదవ్యాలు కలిగి ఉండుటకై సృజింపబడాము. మనము ఒంటరిగా ఉండడం కొరకు సృజింపబడలేదు, కాని ఒకనినొక్కరు క్రీస్తులో సంపూర్ణులు అగుటకు రూపించబడెను.

నేను కోన్ని వారాలుగా సంఘాఆరాధనకు రాలేకపోతున్న ఒక రైతును సందర్శించిన సేవకుడి గురించి విన్నాను. చలి మంట ముందు ఇద్దరు కలిసి కుర్చున్నారు. ఆ రైతు సేవకుడితో సంఘము యొక్క అవసరం ఆతనికి లేదు అని చెప్పాడు. అతడు ఇంకా ఇలా అన్నాడు,'నేను దేవునితో మాట్లాడడానికి పోలములోనే చాలా బాగుంది'. అందుకు సేవకుడు ఏమి మారు పలకలేదు; కాని ఇంక అ రైతు ఎందుకు తనకు ఇతర క్రైస్తవ సోదరులతో సహాసము అవసరములేదో చేబుతూండగా, సేవకుడు ఒక్కోకటిగా చలిమంటలో నుండి పుల్లలను తిసివేయడం మొదలు పేట్టాడు. చివరికి ఒక పుల్ల మాత్రమే మిగిలింది. వెంటనే పుల్ల చల్లారిపోవడం మొదలైయింది, మరియు మంట అరిపోయింది. అ రైతు సేవకుని యొక్క మౌనసందేశంను అర్ధం చేసుకున్నాడు. మరియు అ తరువాత వారం దేవుని మందిరమునకు వచ్చాడు.

ఒంటరిగా మనము దేవుడు ఆసించిన స్థాయిని ఎన్నటికి పొందుకొలెము. ఉదాహరణకు, ఆత్మీయ సహావాసము, సహయములు మరియు క్రీస్తు శరీరము యొక్క బహుమానములు క్షేమకరమైయిన ఆత్మీయ రూపాంతరమునకు ముఖ్యమైనవి. క్రైస్తవ సమాజముకు ఈ క్రింద విషయములను ద్వారా సృజించబడుటకు సహయపడును.

A. క్రైస్తవ సమాజము నాకు ఒక ఆత్మీయ కుటుంబమును అందిస్తుంది. అది లేకుండా నాకు ఉండడానికి స్థలము లేదు లేదా నిజంగా స్వికరించెవారు లేరు. నా గురించి పట్టించుకునె వారు లేరు. మరియు బలపరుచువారు లేరు.

B. క్రైస్తవ సమాజము నేను దేవుని వాక్యములో ఎదుగుటకు కావలసిన వాక్యజ్ఞానమును ఆందిస్తున్నది.

C. క్రైస్తవ సమాజము నాకు కావలసిన మార్పును వెదుకుటకు నను తోందరపెడుతుంది.

D. క్రైస్తవ సమాజము నా యొక్క ఆత్మీయ బాద్యతలను గుర్తుచేస్తుంది.

E. క్రైస్తవ సమాజము నేను లోకమును, శరీరమును మరియు దుష్టుడిని ఎదిరించడానికి కావలసిన బలమును మరియు సహకారమును అందిస్తుంది.

F. క్రైస్తవ సమాజము పరిచర్య అవకాశములను కలిగిస్తుంది మరియు ఆత్మీయ వరములను సాధకము చేయుటకు కావలసిన ప్రతి అవకాశమును ఆందిస్తుంది.

G. క్రైస్తవ సమాజము ద్వారా ప్రధాన ఆజ్ఞను ముందుకు తీసుకు వెళ్ళగలుగుటకు బలమును ఇస్తుంది.

## 4. రూపాంతరపు పూనాది రాళ్ళు పరిశుద్ధాత్మ దేవుని చేత వెయబడును.

యేసుక్రీస్తు యొక్క రూపములో సృజించబడడం కేవలం పరిశుద్ధాత్మ దేవునిని అభిషేకం పొందుకొనుట

ద్వారా జరుగును.

## A. పరిశుద్ధాత్మ దేవుడు అపరాదములను తెలియపరుచును

ఆయన వచ్చి, పాపమును గూర్చియు నీతిని గూర్చియు తీర్పును గూర్చియు లోకమును ఒప్పుకొనజేయును. యోహాను 16;8

## B. పరిశుద్ధాత్మ దేవుడు పాపులను కడిగి బలపరుచును.

మిలో కొందరు అట్టివారై యుంటిరి గాని, ప్రభువైన యేసు క్రీస్తు నామమునను మన దేవుని ఆత్మయందును మిరు కడుగబడి, పరిశుద్ధపరచబడినవారై నీతిమంతులుగా తీర్చబడితిరి. 1 కోరింధియులకు 6;11

అయినను పరిశుద్ధాత్మ మి మిదికి వచ్చునప్పుడు మిరు శక్తినొందెదరు గనుక మిరు యెరుషలేములోను, యూదయ సమరయ దేశములయందంతటను భూదిగంతముల వరకును, నాకు సాక్ష్యులైయుందురని వారితో చెప్పెను. అపోస్తలులకార్యములు 1;8

## C. పరిశుద్ధాత్మ దేవుడు క్రీస్తునందు మన విశ్వాసమును స్థిరపరుచును.

ఆయన ఆజ్ఞలను గైకొనువాడు ఆయన యందు నిలిచియుండును, ఆయన వానియందు నిలిచియుండును, ఆయన మనయందు నిలిచియున్నాడని ఆయన మనకనుగ్రహించిన ఆత్మమూలముగా తెలిసికొనుచున్నాను. 1 యోహాను 3;24.

మిరును సత్యవాక్యమును, అనగా మి రక్షణ సువార్తను విని, క్రీస్తునందు విశ్వాసముంచి, వాగ్దానము చేయబడిన, ఆత్మచేత ముద్రింపబడితిరి. ఎఫెసీయులకు 1; 13

## D. పరిశుద్ధాత్మ దేవుడు క్రీస్తు స్వరూపములో మనలను స్థిరపరుచును.

మరమందరమును ముసుకు లేని ముఖముతో ప్రభువు యొక్క మహిమను అద్దమువలె ప్రతిఫలింపజేయుచు, మహిమనుండి అధిక మహిమను పొందుచు, ప్రభువగు ఆత్మచేత ఆ పోలికగానే మార్చబడుచున్నాము. 2 కోరింధియులకు 3;18

## E. పరిశుద్ధాత్మ దేవుడు శరీరేచ్ఛలను సిలువ వేస్తుంది.

మిరు శరీరానుసారముగా ప్రవర్తించినయెడల చావవలసినవారై యుందురు గాని ఆత్మచేత శారీర క్రియలను చంపినయెడల జీవించెదరు. రొమా 8;13

నేను చెప్పునదేమనగా ఆత్మానుసారముగా నడుచుకొనుడి,అప్పుడు మిరు శరీరేచ్ఛను నెరవేర్చరు. గలతీ. 5;16

## F. పరిశుద్ధాత్మ దేవుడు మనతో మాట్లాడును.

ఆత్మవశుడై అతడు దేవాలయములోనికీ వచ్చెను. ఆంతట ధర్మశాస్త్రపద్ధతి చొప్పున ఆయన విషయమై జరిగించుటకు తలిదండ్రులు శిశువైన యేసును దేవాలయములోనికి తీసికొనివచ్చినప్పుడు ఆతడు తన చేతులలో ఆయనను ఎత్తికొని దేవుని స్తుతించుచు. లూకా 2; 26,27.

## G. పరిశుద్ధాత్మ దేవుడు మనలను నియంత్రించును.

మరియు మద్యముతో మత్తులైయుండకుడి, దానిలో దుర్వ్యాపారము కలదు; అయితే ఆత్మ పూర్ణులైయుండుడి. ఎఫెసీయులకు 5;18

## H. పరిశుద్ధాత్మ దేవుడు మనము దేవుని దత్తపుత్రులమని గుర్తుచేస్తున్నాడు.

మరియు మీరు కుమారులైయున్నందున- నాయనా తండ్రి అని మొఱ్ఱపెట్టు తన కుమారుని ఆత్మను దేవుడు మన హృదయములలోనికి పంపెను. ఎఫెసీయులకు 4;6

## I. పరిశుద్ధాత్మ దేవుడు మనకు దాతృత్వమును కలిగించును.

ఎందుకనగా ఈ నిరీక్షణ మనలను సిగ్గుపరచదు. మనకు అనుగ్రహింపబడిన పరిశుద్ధాత్మ ద్వారా దేవుని ప్రేమ మన హృదయములలో కుమ్మరింపబడియున్నది. రోమా 5; 5

మనము యేసు స్వరూపములోనికి రూపించడుటకు వెదుకుతుండగా, పరిశుద్ధాత్మ దేవుడు చేపకు సముద్రము ఎలాగొ! చేపకు సముద్రము జీవనాధరము, చేపకు సముద్రము సమస్తము- చేపకు శ్వాస, ఆహరం, నిళ్ళు,ఇల్లు! సముద్రము అనేది చేప అడుకునే స్థలము, మరియు వేటాడే మరియు గుడ్లు పేటే స్థలము. ఒక వేళ్ళ చేప సముద్రములో కాదు ఒడున ఉండాలని అనుకుంటే, అది ఎంతో సమయం బ్రతకదు.

'ఆత్మలో' ఉండుట అనగా యేసు పరిశుద్ధాత్మ దేవునిని మనలో జీవన ఆదారముగా మరియు శక్తిగాను,వెలుగుగాను మరియు వివేకముగాను, మరియు ఆయన లేకుండా మనము మృతులము- ఏ విధముగానైయితే చేప సముద్రము బయట బ్రతుకలేదో! పరిశుద్ధాత్మ దేవుడు లేకుండా క్రీస్తు యొక్క రూపము మనలో ఎప్పటికి రూపించబడదు.

## ముగింపు;

ఈ పూనాది రాళ్ళు ఒకదానికి ఒకటి సరిచేయబడితే అప్పుడు మనము క్రీస్తు రూపములోనికి రూపించబడుటకు సహాయపడును.

## తరువాత పాఠమునకు చేయవలసిన సాధనలు;

1. పాఠములోని బోమ్మ మరయు పట్టికను క్షుణంగా చదవండి, మరియు తరగతిలో అడిగితే చెప్పడానికి సిద్దంగా ఉండండి.
2. వాక్యభాగాలను తిరగచేస్తు, పరిశుద్ధాత్మ దేవుడు మర్మములను బయలు పరుచ్చులగున ఈ పాఠంను పునర్విచారము చెయుటకు కనిసం రోజులో 30 నిమిషాలు గడపండి.
3. దేవుడు నీకు భయలు పరిచిన కోత్త విషయాలను ముఖ్యంగా నీ జీవితములో కచ్చితంగా తీసుకోవలసిన మార్పులను అనుధిన ద్యానమును వ్రాయడం అలవరచుకోండి.
4. రోజుకు కనిసం ఒక కీర్తనను ద్యానము చెయండి మరియు ఆ కీర్తనలో దేవునిని గురించి మరియు ఆయన స్వభావమును గురించి కీర్తనాకారుడు ఎమని చెప్పాడో అనుదిన ద్యానమునందు వ్రాయండి.
5. ఈ పాఠమును ఆదారం చేస్తుకుని మీ వ్యక్తిగత ప్రార్ధనలో ఆత్మీయ రూపాంతరము గురించి మరియు ఎదుగుదలను గురించి అనుదిన ద్యాన పుస్తకంలో వ్రాయండి.
6. Dr. Brown's Daily Prayer Guide అను పుస్తకమును మీ వ్యక్తిగత ప్రార్ధన సమయంలో ఉపయోగించండి.

## పరిక్ష పత్రం

1. 2వ పాఠములోని ఆత్మీయ రూపాంతరము చిత్రము మరియు పట్టికను గియండి మరియు పూర్తి వాక్యబాగములలో వివరించండి.
2. తరువాత తరగతి గదిలో నోటితో చెప్పడానికి సిద్దంగా ఉండండి.

# పాఠం -3

## రూపాంతరశక్తికి లేఖన భరోసా

**పాఠం 1 మరియు 2 యొక్క పునర్విచారణ :**

ప్రతి క్రైస్తవుని యొక్క గమ్యం ఎమిట్టి? ఆత్మీయ రూపాంతరము యొక్క పూనాది రాళ్ళు ఏమిటి? 2వ పాఠం నుండి విద్యార్దులు తమ ప్రార్దనను పంచుకున్నారా?

**పాఠము యొక్క ముఖ్యఉదేశ్యము;**

ఈ పాఠం ముగింపులో ప్రతి విద్యార్ధి;

3). ఎందుకు రక్షణ వాగ్దానాము ముఖ్యమైయినదో అర్ధం చేసుకోవాలి.

4). వాగ్దానామును వృద్ధి కలిగించె వాటిపి కనుగోనాలి.

5). సువార్తను గురించి వివరించగలగాలి - ముఖ్యముగా వాగ్దాన పూనాది గురించి వివరించగలగాలి.

6). 'విశ్వాస జీవితం అంటే ఎమిటి?' అను ప్రశ్నకు సమాదానం చెప్పగలగాలి.

7). పరిశుద్ధాత్మ దేవుని యొక్క సాక్ష్యమును అర్దం చేసుకోవాలి.

8). పది వాగ్దానాపు పరిక్షలను అదికమించాలి.

**జీవితములోని కొన్ని ముఖ్యమైన సంఘటనలు;**

◆ ఎప్పుడైయిన తప్పిపోయావా? నేను తప్పిపోవయాను, పిలిప్పియన్స్ దేశములో సువార్తికులు మరియు అ దేశ సేవకులు కలిసి బృందం మార్గము తప్పిపోవడం నేను ఎప్పటికి మరిచిపోలేను. ఒక చల్లటి సాయంత్రం వెళ్ళ కోరడిలర అనే ప్రాంతములో ఒక చోట బైబిల్ తరగతులను ఎర్పాటు చేయడం జరిగింది. బైబిల్ తరగతులు ముగించుకునివస్తున్నాము. వెళ్ళడానికి సరైయిన రోడ్లు లేవు. అందుకని త్వరగా వెనకి వెళ్ళిపోవాలని అనుకున్నాము. అక్కడికి వెళ్ళడానికి సుమారుగా నాలుగు నుండి ఐదు గంటల సమయం పడుతుంది. తిరిగి వచ్చెటప్పుడు దారి తప్పిపోయి వెరొక్క దారిలోకి వెళ్ళడం వలన వర్షంలో, అడవిలో దాదాపు రాత్రాంత సుమారుగా బయట పడటానికి పదకోండు గంటలు పట్టింది. మద్యరాత్రి సగం దారిల

◆ తప్పిపోవడం లేదా తప్పిపోయమని అనిపించినా భయం కలిగిస్తుంది అభద్రతాభావం ఏర్పడుతుంది ఆందోళన మొదలవుతుంది మరియు ఓడిపోయినట్లు అనిపిస్తుంది. కానీ మరో విషయమై భరోసా మనకు ధైర్యం కలిగిస్తుంది, మనశ్శాంతి నిస్తుంది, మరియు బలము నిస్తుంది.ఇది తెలుసుకొనుటవలన వస్తుంది! క్రైస్తవ జీవితంలో ఆత్మీయత ఖచ్చితముగా విశ్వాసములో నిలబడడం, ఆధ్యాత్మిక ధైర్యమును మరియు దేవుని రాజ్యములో నివసించుటకు జయమును అనుగ్రహిస్తుంది. అందుచేత ఆత్మీయ రూపాంతరపు యాత్ర భరోసాతో ప్రారంభం అవుతుంది.

గొప్ప భావం

యేసు మనలో సజీవులుగా నివసించునట్లయితే మనలో ఉన్న దేవుని యొక్క స్వరూపము నూతనపరచబడుతుంది. అనేక సంవత్సరాల నా పరిచర్య తరువాత,నేను కనుగొన్నది ఏమిటంటే అనేకమంది విశ్వాసులు వాగ్దాన ఫలము విషయమై సతమతమవుతున్నారు. శత్రువు ఎప్పుడైతే మన రక్షణ వాగ్దానమును దొంగిలించాడు, అప్పుడే వాడు మన మనో ధైర్యమును మరియు మన నమ్మకమును తెంచివేస్తున్నాడు. వాగ్దాన నెరవేర్పు కొరకు ఇబ్బందులు పడుతున్నట్లు అయితే దాని అర్ధం ఆ వ్యక్తి రక్షించబడి లేదు అని కాదు, కానీ వారు సాతాను చేత సంధించడానికి మరియు పాపభీతి కలగకుండా చేయడానికి చాలా అవకాశాలు కలవు. వాగ్దాన బలము లేకపోవటం వలన శక్తి చేతను, ప్రేమ చేతను మరియు క్రమశిక్షణ భక్తి చేత నింపబడవలసిన వారు పిరికితనముతోనూ మరియు భయముతోనూ నింపుబడతారు.

'దేవుడు మనకు శక్తియు ప్రేమయు ఇంద్రియనిగ్రహము గల ఆత్మనే ఇచ్చెను గాని పిరికితనము గల ఆత్మను ఇవ్వలేదు. ' 2 తిమోతి 1;7

అయితే, మనము దేవుని పిల్లలముగా చెప్పుకొనినట్లయితే, ఏ ఆధారంతో దేవుని పిల్లలముగా చెప్పుకుంటున్నాము? మనము చెప్పుకున్నట్లుగా దేవుని పిల్లలమే అని ఎలా తెలుస్తుంది? మనము ప్రాముఖ్యంగా సమాధానం తెలుసుకోవలసిన విలువైన ప్రశ్న ఇది. ఎందుకనగా శత్రువైన సాతాను మనలను నిందించడానికి[88], మనలను మ్రింగి వేయడానికి[89], మరియు మన విశ్వాసము నాశనం చేయడానికి ఏదైనా చేస్తాడు. మనము విశ్వాసములో నిలిచియున్నామో లేదో పరీక్షించుకొనవలసిందిగా పౌలు హెచ్చరించుచున్నాడు.[90]

ఉపోద్ఘాతము

## 1. ఆత్మీయ రూపాంతరము కేవలం పరిశుద్ధాత్మ చేత ఆత్మలు సజీవులుగా చేయబడిన వారికి మాత్రమే.

''నిజమైన విశ్వాసము తక్షణమే విశ్వాసుల యొక్క ఉద్యమంలో కనిపిస్తుంది. క్రీస్తు రూపము లోనికి ఒదగడం మొదలవుతుంది. మనము పరిశుద్ధముగా మార్చబడతాయి. ఒకవేళ మనము పరిశుద్ధలను కాకపోయినట్లయితే, క్రీస్తు మనలో లేడు మరియు మన విశ్వాస జీవితము కాళీ అవుతుంది.''[91]

ఏది ఏమైయినా, పరిశుద్ధాత్మ చేత సజీవులుగా మార్చబడిన వారు మాత్రమే క్రీస్తు రూపములోనికి రూపాంతరము చెందగలరు. జీవము లేకుండా వృద్ధి కలుగదు- యేసే జీవము! ఆత్మీయ రూపాంతరము మరో క్రొత్త స్వభావమును మనకు అనుగ్రహించ లేదు. ఆత్మీయ రూపాంతరము క్రీస్తులోనికి మాత్రమే సాధ్యం, కారణం మనము ఆయన నూతన స్వభావమును కలిగి ఉన్నాము.

దేవుని వాక్యము మనలను ఆయన ఎలా ఉన్నాడు నేను అలాగునే తానును నడుచుకొని బద్ధుడై ఉన్నాడు.[92] లేదా దేవుని పోలినడుచుకొనుడి[93] లేదా మీరు తన అడుగుజాడలు యందు నడుచుకొనునట్లు[94]అని

88. ప్రకటన 12;10
89. 1 పేతురు 5;8
90. 2 కోరింథి 13; 5
91. http://www.ligonier.org/learn/devotionals/conforming-image-christ
92. 1. యోహాను2:6
93. ఎఫ్సీలకు. 5:1
94. 1 పేతురు 2:21

మిమ్ములను చచ్చిన వారిని ఆజ్ఞాపించినట్లు అజ్ఞాపించడం లేదు, కానీ క్రీస్తునందు సంజీవులును మరియు ఇప్పుడు ఎవరిలో పరిశుద్ధాత్మ దేవుడు నివసిస్తున్నారో అటువంటి పిల్లల వలే ఆజ్ఞాపిస్తున్నాడు.

సమాధుల వద్దకు వెళ్లి పాతి పెట్టబడిన శవములను క్రీస్తువలే మారండి అని ఎలాగు ఆజ్ఞాపించలేమో, అలాగే నూతనముగా జన్మించిన వారు కూడా క్రీస్తు రూపములోనికి మార్చబడలేరు.

## A. నూతన జన్మకు ఎఫెసీయులకు 4:25 నుండి ఉదాహరణ:

ఆత్మీయ నూతన జన్మ యేసు క్రీస్తు యొక్క రూపములోనికి రూపాంతరం పొందడానికి ద్వారాలు తెరుస్తుంది. పౌలు ఎఫెస్సీ క్రైస్తవులకు " నవీన స్వభావమును ధరించుకొని రావలెను", అని చెప్పినప్పుడు, ఇంకా చేబుతూ " నీతియు పరిశుద్ధమైన దేవుని పోలికలో సృజించబడినా"( అనువాదం చేయబడిన వాక్యము). మరో మాటలో, దేవుడు మిమ్ములను నూతనమైన పురుషునిగాను మరియు స్త్రీనిగాను నీతియందును మరియు పరిశుద్ధతయందును నిర్మించెను గనుక అలాగున జీవించుడి. పౌలు మరలా ఈవిధముగా చెబుతున్నాడు, "అందుచేత, మీ ప్రాచీన స్వభావమును విడిచి, మనము ఒకరినొక్కరు అవయవములవలే ఉన్నాము. తన పొరుగువానితో సత్యమే మాట్లాడవలెను(అనుకరణ చేయబడిన వాక్యము). మనము సత్యము మాట్లాడుటకు కారణం ఏమిటంటే మనము పాపములో చచ్చిన వారమాయుండగా దేవుడు ఆత్మ పూర్ణులుగా చేశాను. మనము దేవుని జీవమును ముందుగానే పొందు ఉన్నాము.

## B. 2 పేతురు 1:4 నుండి నూతన జీవము నాకు మరో ఉదాహరణ:

పేతురు యేసుక్రీస్తుతో వ్యక్తిగత అనుభవం ద్వారా, మనము " ఆయన దైవశక్తి, జీవమునకు భక్తికి కావాల్సిన వాటన్నిటినీ మనకు దయ చేయించునందున," [95] మరియు మనలను"దైవ స్వభావమునందు పాలివారు అగునట్లును "( VS 4) మరియు " లోకమందున భ్రష్టత్వమును ఈ వాగ్దానము ద్వారా మీరు తప్పించుకొనుడి"(VS 4) అని గుర్తు చేస్తున్నాడు. దైవ స్వభావము మన ఆత్మలు అనుసరించటంవలన క్రింద పేర్కొనబడినవి సంభవించును:

"ఆ హేతువు చేతనే మీమట్టుకు మీరు పూర్ణ జాగ్రత్తగలవారై, నీ విశ్వాసమునందు సద్గుణము, సద్గుణమునందు జ్ఞానమును, జ్ఞానమునందు ఆశా నిగ్రహము, ఆశా నిగ్రహమునందు సహనమును, సహనమునందు భక్తిని, భక్తియందు సహోదర ప్రేమను, సహోదర ప్రేమయందు దయను అమర్చుకొనుడి. "(2 పేతురు 1:5-7)

సద్గుణము జ్ఞానము ఆశా నిగ్రహము, సహనము మరియు భక్తి అనునవి కూడా ప్రభువైన యేసు క్రీస్తు యొక్క స్వభావములు. వీటిలో మనము పాలిభాగస్తులు కావలసినది. అందుకు కారణం మనకు ముందుగానే దైవస్వభావము అను విత్తనము అనుగ్రహించబడింది.

ప్రశ్న ఏమిటంటే "నీ ఆత్మలో దేవుని స్వభావము అనే విత్తనము వేయబడిందా? నీవు తిరిగి జన్మించావా?

95. 1 పేతురు 1:2

## C. కీడులనుండి ఉపమానము:

నేను అంత మంచి ఆటగాడినికాదుగాని, గోల్ఫ్ ఆట అంటే నాకు చాలా ఇష్టం. ఒకవేళ ప్రపంచ మేటి గోల్ఫ్ ఆటగాడు నా శరీరంలోనికి ప్రవేశిస్తే ఏమవుతుంది? నా మెదడు మరియు శరీరం అతని స్వాధీనంలో (నియంత్రణలో)ఉండుటకు నేను కావాలని అప్పగించు కుంటే ఏమవుతుంది? నా ఆటతీరులో ఏమైనా మార్పు జరుగుతుందా? ఖచ్చితముగా!

సువార్తయందు విశ్వాసము ద్వారా, పరిశుద్ధాత్మ చేత ప్రభువైన యేసుక్రీస్తు మనలో నివసించడాని(యోహాను14:16-18) వ్యక్తిగతంగానూ మరియు క్రీస్తు సర్వ శరీరముగాను పొందుటకు వచ్చును (1 కొరింది 3:16,6:15) మన లో నివసించడం అనగా క్రీస్తులో పనిచేసిన శక్తి మనలో కూడా పనిచేయడం అని అర్థం (ఎఫేసి 1:9, 3:20). ఆశక్తి క్రీస్తు యొక్క స్వరూపము ప్రతి విశ్వాసిలో నిరూపించబడుట సాధ్యముఅని రుజువుపరుస్తుంది.

## 2. ఆత్మీయ రూపాంతరము దైవ స్వభావమును పండించుటలో ఇమిడి ఉన్నది కానీ ఉత్పత్తి చేయడంలో కాదు.

మన హృదయంలో దైవభావన ఉత్పత్తి చేయలేము, కానీ దైవ స్వభావము పరిపక్వత చెందడానికి కావలసిన పరిస్థితులను ఏర్పరుచుకోవాలి.

మనంతట మనము దైవభావన ఉత్పత్తి చేయలేము. ఎందుకనగా అది పరిశుద్ధాత్మ చేత కృప ద్వారా మనలో నాటబడినది. మనము అనుకూల పరిస్థితులను మరియు దైవ స్వభావం ద్వారా మన స్వభావము పరిపక్వత చెందుటకు, యేసు స్వభావము, వృద్ధి చెందును.

మనము మన జీవితము ద్వారా ఆత్మ ఫలములు: ప్రేమ, సంతోషము, శాంతి, దీర్ఘశాంతము, దయ మంచితనము, విశ్వాసము, దయ్యాళత్వము మరియు ఆశానిగ్రహము (గలతీయులకు 5: 22-23) ఫలించలేము. పౌలు ఈ ఫలములు ఆత్మఫలములే కానీ మన ఫలములు కావు. కానీ మనము పరిశుద్ధాత్మ దేవుడు మనకు అనుగ్రహించును లాగున వాటిని సాధనము చేయవలేను. గలతీయులకు పౌలు "ఆత్మ అనుసారముగా నడుచుకొనుడి" అని కోరుతున్నాడు. ఆత్మ అనుసారముగా నడవడం అనేది మనము పూర్తి స్పృహతో తీసుకునే నిర్ణయం, ఆత్మను సారమైన జీవితమునకు ఆకర్షితులము అగుట మరియు ప్రయత్నించే స్థాయిలో ఉండటం.

వ్యవసాయకుడు ఒక కండి గింజ కూడా తయారు చేసే శక్తి లేదు. కానీ అందరికీ తెలిసిన విషయం ఏమిటంటే అతనే వాటిని పండిస్తాడు. నేలను దున్ని ఎరువులు వేస్తాడు. అతడు క్రొత్త మొలకలకు

అడ్డంగా ఉండే కలుపుమొక్కలను తీసివేశారు. సూటిగా చెప్పాలంటే అధిక పంట దిగుబడి కోసం అతను అన్ని పరిస్థితులలో చేయగలిగిన అన్ని పనులు చేస్తాడు. ప్రతి క్రైస్తవుడు వారి ఆత్మ విషయమే ఒక వ్యవసాయకుడు. ఒకవేళ ఆత్మీయ సద్గుణాలు ప్రేమ, ఓర్పు, దయ, మరియు ఆశా నిగ్రహములు అనునవి మన స్వభావములో పరిపక్వతను కలిగించడం లేదు అంటే, మనలో ఏర్పడిన దైవ స్వభావం యొక్క లోపము కాదు. కానీ వ్యవసాయం యొక్క జాగ్రత్త లోపము. మీరు మీలో ఉన్న దైవ స్వభావము అనే “విత్తనము” విషయమై ఎంత జాగ్రత్తగా ఉంటున్నారు.

### 3. దూరంగా పెట్టవలసిన అత్యంత మిక్కిలి ప్రమాదకరమైన రెండు విషయాలు ఉన్నవి: శాశ్వతమైన భద్రత మరియు శాశ్వతమైన అబద్ధపు అనర్హత:

ప్రస్తుత రోజుల్లో రచనలలో ఉన్న మిక్కిలి ప్రమాదకరమైన రెండు విషయాలను గురించి నేను మీకు తెలియ చేయాలని అనుకుంటున్నాను.

శాశ్వతమైన అభద్రత (ఒక క్రైస్తవుడు ఎప్పటికీ భద్రముగా లేకపోవడం) మరియు అనర్హత మరియు బేషరతుగా శాశ్వత భద్రతా ( క్రైస్తవుల జీవితం ఫలించకపోయినప్పటికీ భద్రతగా ఉండటం). ఈ రెండు కూడా సువార్తకు మరియు ఆత్మీయ రూపాంతరమునకు విధ్వంసకరమైనవి.

నేను ఆత్మీయంగా పెరిగిన సంస్థలో శాశ్వత అభద్రతకు కారణమైన కొన్ని అంశాలు ఉన్నవని నేను నమ్ముతున్నాను. బైబిల్ ఆధారితముగా అనుసరించవలసిన నిజమైన పశ్చాత్తాపము, జాగ్రత్తతో కూడిన వినయము, హృదయ కుమ్మరింపు మరియు భక్తి స్వభావమును జాగ్రత్తగా బైబిల్ యొక్క కృప బోధకు సమతూకంగా చూచుకొవడంలో జాగ్రత్త లేకపోయినట్లయితే అనారోగ్య మన ఆత్మీయ పరిస్థితులకు మరియు నిరాశకు నడిపిస్తుంది. మనము కొన్ని సార్లు రక్షణ పొందిన తర్వాత చేసిన ఏ పాపం వలన మన రక్షణ కోల్పోతుందని నమ్మకము కల్పిస్తుంటారు మరియు ఆత్మీయ యవ్వన దశలోని పాపములను ఆధారముగా శ్రమలు కలుగుతున్నాయి ఏమో అని చిన్న నిరీక్షణను కలిగిస్తుంటారు.

నాకు గుర్తుంది ఒక ప్రత్యేకమైన ఉజ్జీవ సభలు తర్వాత, ఇక్కడే ఉన్నా నేను నా స్నేహితులు “రక్షణ పొందుకున్నాము”, ‘ఇప్పుడే రక్షణ పొందుకోవాలి!’ అని మనము నిర్ణయించుకోవడానికి సాయశక్తులా ప్రయత్నిస్తాము. దాని అర్థం ఏమిటంటే మనము దేనికీ భయపడకూడదు మరియు పక్కింటివారి టెలివిజన్ లో ఎటువంటి చెడు సినిమాలు చూడకూడదు, మా అక్క, చెల్లెలు,అన్న,లేదా తమ్ముడుతో పోట్లాడకూడదు, పాఠశాల యొక్క నియమాలను ఉల్లంఘించ కూడదు, తల్లిదండ్రులకు అవిధేయత చూపకూడదు, తప్పుగా ఆలోచించకూడదు! పాపం చేయకుండా ఉండడానికి మనము సాయశక్తులా ప్రయత్నిస్తాము, ఎందుకంటే మనకు తెలిసినంతవరకూ రక్షణ అనేది చాలా సున్నితమైనది అది ఎప్పుడైనా పోవచ్చు. అయినప్పటికీ క్రైస్తవుడుగా ఉండడానికి సాయశక్తులా ప్రయత్నములు చేస్తాము. ఒక రెండు మూడు వారాల తర్వాత చివరిగా ఇది చాలా కష్టమైన పని అని ఒక నిర్ణయానికి వస్తాము మరియు ఆశ వదిలేస్తాము! అంతేకాదు అవి అవిధేయతను స్వతంత్రముగా కూడా భావిస్తాము, మరియు మను “రక్షించుకొనుటకు” మరొక అవకాశం మేరకు ఉజ్జీవ సభలు జరుగుతాయో అక్కడ పొందవచ్చు అని అనుకుంటాము. లోలోపల అనుమానం కలుగుతున్న ఎవరైనా రక్షించబడిన వారు ఉన్నారా అని అనుకుంటాము.

ఎప్పుడైతే విశ్వాసము మరియు వాగ్దానము క్రీస్తుని బట్టికాక మరియు సిలువ రక్తముచేత

అందించబడినదికాకపోయినట్లయితే చివరిగా ఫలితం అభద్రతే. ఒక నీ విశ్వాసము క్రీస్తు తన కొరకు చేసిన నీతి క్రియలను బట్టి కాక, స్వనీతిని బట్టి అయితే అతడు తొట్రిల్లిపోతాడు. ఎప్పుడైతే కృపను బట్టి కాక, కొన్ని కార్మికులు రక్షణ ఫలముగా భావించక, రక్షణ పొందుటకు మార్గముగా చేస్తారో అప్పుడు సువార్త కాస్త చెడు వార్తగా మారుతుంది. క్రీస్తు ఆధారం చేసుకొనక నిరంతరము స్వబుద్ధి ఆధారిత విశ్వాసము ఓటమికి, ఆతరువాత నిరాశకు, మరియు ఆత్మీయ జీవిత నావ మునిగిపోవుటకు దారితీస్తుంది. శాశ్వత భద్రత అనేది విశ్వాసమును మోసమునకు మరియు నాశనమునకు అర్హత కలిగించి బేషరతుగా నిత్యరక్షణను కోల్పోజేస్తుంది.

మరొక పక్క అనర్థం అయినా నిత్య భద్రత అనేది ఉంది - పునర్జన్మ లేకుండా "రక్షణ" లేదా "పాప క్షమాపణ" పొందుకొనుట. దేవుని గ్రంథమైన బైబిల్ విశ్వాసులు భద్రపరిచబడ్డారని మరియు వారి భద్రత వారిని బట్టికాక క్రీస్తు నెరవేర్చిన రక్షణ కార్యము చేత భద్రపరచబడారు అని బోధిస్తున్నది. కానీ ప్రస్తుత దినాలలో అనేక మంది బోధకులు నూతన జన్మ లేకుండా లేదా తిరిగి జన్మించకుండా మోక్షము మరియు పాపక్షమాపణ పొందవచ్చుని బోధిస్తున్నారు. వాక్యము సమృద్ధిగా స్పష్టముగా క్రీస్తునందు నమ్మకం ద్వారా క్రీస్తునందు మృతులకు నూతన జీవమును అనుగ్రహించ బడును అని బోధిస్తున్నది.[96] ఈ అబద్ధ బోధకులవలన నీతి విషయమే అనేకమంది నిర్లక్ష్యంగా ఉంటున్నారు. సంపూర్ణ మారుమనస్సు లేకపోవడం మరియు ఆత్మీయ జీవితంలో గుడ్డివారు అవుతున్నారు.

> పువ్వులు వసంతమును తినుకురాలేవు, కాని పువ్వులు లేనిదే వసంతములేదు. పక్షులు వేసవిని తిసుకురాలేవు, కాని పక్షులు రాకుండ వేసవి రాదు. అలాగుననే నీతి నన్ను రక్షించలేదు, కాని క్రీస్తు నందు రక్షణ నన్ను నీతిమంతునిగా తీర్చును.
>
> **A.W. Tozer**

ఒక రేడియో ప్రసరణ కార్యక్రమములో ఒక ప్రఖ్యాత బైబిల్ బోధకుడకి మరియు ప్రేక్షకునికి మధ్య జరిగిన సంభాషణలోని వాస్తవ విషాద గాథ ఇది. ప్రేక్షకుడు ఫోన్లో ఈ విధంగా చెప్పాడు: "అయ్యా నేను చిన్నతనంలో పిల్లవాడిగా ఉన్నప్పుడే యేసుక్రీస్తును స్వీకరించాను, కానీ చాలా సంవత్సరాలు మందిరమునకు వెళ్లలేదు మరియు చాలా సంవత్సరాల నుండి దేవునికి వ్యతిరేకమైన జీవితమును జీవిస్తున్నాను. నేను తాగుడుకు బానిస అయ్యాను, అనేక సార్లు వ్యభిచారం చేశాను మరియు ఒకసారి జైలుకి కూడా వెళ్లాను. అయితే ఇప్పుడు నేను ఇంకా రక్షణ పొందినవాడినే అని మీరు అనుకుంటున్నారా?"అని అడిగాడు. అందుకు ఆ ప్రశ్నకు బోధకుడు ఈ విధంగా సమాధానం ఇచ్చాడు, "మంచిది, నీవు నిజంగా క్రీస్తుని సొంత రక్షకుడిగా చిన్నప్పుడు అంగీకరించినట్లయితే, ఎంత ఘోరదుష్టుడుగా మారామన్నది సమస్య కాదు, నీవు నిజంగా పరలోకం చేరుకుంటావు మరియు నీవు ఎప్పటికీ ఆ మార్గం నుండి తొలగించబడును. " అంతే, ఒక హెచ్చరిక లేదు ప్రేమతో గద్దించిందిలేదు కేవలం ప్రోత్సహించాడు ఆ బోధకుడు.

ఈ సంభాషణ వినిన తర్వాత నా మనసులోకి తీవ్రమైన ప్రశ్న ఒకటి మెదలడం ప్రారంభించింది: తమ ఇష్టానుసారంగా పాపం చేసే ఏ మనుష్యుడు అయినా వాక్యధార విమోచన వాగ్దానము ఎలా పొందుకొనగలరు? నిరంతరము అవిధేయులుగా జీవిస్తున్న వారికి బైబిల్లో ఏ గ్రంథకర్త అయినా ఎప్పుడైనా రక్షణ వాగ్దానము చేశారా? పాపమును అనుసరించిన వారికి క్రొత్త నిబంధన గ్రంథకర్తలు ఎప్పుడైనా వాగ్దానం చేయడం జరిగిందా? ఎప్పుడూ జరగలేదు. నిజానికి యేసు గద్దించాడు:"

" ప్రభువా, ప్రభువా, అని నన్ను పిలిచు ప్రతివాడు పరలోకరాజ్యంలో ప్రవేశింపడుగాని పరలోకమందున్న నా తండ్రి చిత్త ప్రకారము చేయువాడే ప్రవేశించును. " మత్తయి 7:21

---

96. 1 యోహాను 5;12, ఎఫేస్సి 2;5, 2 కోరింధి. 5;17

పౌలు క్రైస్తవులుగా జీవించడానికి అలా ఊహించవద్దు అని బ్రతిమాలాడుచున్నాడు:

" మీరు విశ్వాసంగలవారైయున్నారో లేదో మిమ్మును మీరే శోధించుకొని చూసుకోనుడి మిమ్మును మీరే పరీక్షించుకోనుడి మీరు భ్రష్టులు కాని యెడల యేసుక్రీస్తు మీలో ఉన్నాడని మిమ్మును గూర్చి మీరే ఎరుగరా?" 2 కోరింది 13:5

ఈ క్రింద ఇవ్వబడిన వాగ్దానమును పరిశీలించుము మరియు మీరు ఎంత బాగా సువార్తను అర్థం చేసుకున్నారో పరిశీలించుకొనుము.మీ బైబిల్‌ను ఉయోగించుటకు సందేహించవదు.

## వాగ్దాన పరీక్ష [97]

## సువార్తను ఎంత బాగా అర్థం చేసుకున్నారు?

చాలామంది విశ్వాసులు విశ్వాసులమని చెప్పుకొనుచున సువార్త అంటే పూర్తిగా తెలియదు. దేవుడు యేసు యొక్క సిలువ మరణం ద్వారా పాపక్షమాపణ కలిగించాడని వారు నమ్ముతారు,కానీ అది ఎలా,ఎందుకు అని మాత్రంవారు వివరించలేదు. ఒక వ్యక్తి సువార్తను గురించి పూర్తి అవగాహన లేకుండా కూడా రక్షించబడగలడు. నమ్మకము మరియు వాగ్దానము జ్ఞానము ద్వారా బలపరచబడతాయి. జ్ఞానము లేకపోవడం వల్లనే అనేకమంది క్రైస్తవులు సాతాను తంత్రాలు ఎదుర్కొనలేక పోవుచున్నారు. జ్ఞానము లేని క్రైస్తవులు అనేకమార్లు అవమానము మరియు నిరాశ కృంగిపోతున్నారు. దేవుడు ఈ విధంగా జీవించమని ఆశించలేదు.

1. ఏ వాక్యము సరైయినది?( సరైన సమాధానాలు గుర్తించి బైబిల్ వాక్యము జతపరచండి)

- ♦ క్రియలను అనుసరిస్తూ, విశ్వాసము ద్వారా కృప చేత రక్షించబడెను.
- ♦ క్రియలను అనుసరిస్తూ , క్రియల చేత రక్షించబడెను.
- ♦ విశ్వాసము ద్వారా కృపను అనుసరించి, విశ్వాసము ద్వారా కృపచేత రక్షించబడెను.

ఎందుకు ఈ సమాధానము ఎందుకున్నావో? మీ బృందము నాకు వివరించండి.

ప్రతి మనిషి రక్షించ బడాలని బైబిల్ స్పష్టంగా చెబుతుంది ( అపోస్తు4:12). మనం ఎందుకు రక్షణ పొందాలి? అనునది అర్థం చేసుకొనుటకు ఈ క్రింద ఇవ్వబడిన ప్రశ్నలు సహాయపడును.

2. మనము రక్షణ పొందాలి ఎందుకనగా మనము ఋ-( రోమా 3:10,23, యేషయా 53:8).

3. పాపము వలన కలిగే మూడు పాప ఫలాలు ఏమిటి?

- ♦ మనలను దేవుడు నుండి ------------- (యెషయా 59:1-2).
- ♦ దేవుని ---------- మన మీదికి వచ్చును.( ఎఫెసి 5:5-6).
- ♦ ------------- వచ్చును.(రోమా 6:23 ఎఫెసీ 2:1)

4. పాపమువలన వచ్చు జీతమును యేసు యొక్క మరణము పునరుత్థానము నందున విశ్వాసము ఏవిధంగా తుడిచివేయును ?

- ♦ దేవుడు ఏసు ప్రభు మన కొరకు ------------- గా చేసెను. (1కొరింథీ 5:21, 1పేతురు 2:24).

---

97. అధ్యాయం చివరలో సమాదానములు ఇవ్వబడినవి.

- పాపముల నిమిత్తమై మనకు బదులుగా యేసు --------- దేవుని వద్ద ............ నుండి వచ్చేను. (మత్తయి 27:46).
- యేసు మనకు బదులుగా దేవుని యొక్క -------------- గా పుట్టెను. (యెషయా 53:6-7).
- పునరుద్ధానం యందు విశ్వాసము ద్వారా యేసు మనలను ఆత్మీయంగా మరియు శాశ్వతంగా ------------- . (ఎఫెసీ 2:6, 1 పేతురు 1:3).

5. ఏసు క్రీస్తు యొక్క మరణ పునరుద్ధానం యందు విశ్వాసము ద్వారా నూతన జీవన పొందుతున్నాము అనుటకు ఉన్న కొన్ని నిర్దిష్ట సూచనలు ఏమిటి?

- మనము దేవుని పిల్లలము అనుటకు -------, -------- అనూ సాక్ష్యములు కలవు. (రోమా 8:16).
- దేవుని వాక్యమును తెలుసుకొనుటకు మరియు ---------- అనే ఆశ మనకు కలదు. (యోహాను 8:31,1 పేతురు 2:2-3,1 యోహాను 2:3-4).
- యేసు కొరకు మరియు ఇతరుల కొరకు మనలో ---------- కలదు. (యోహాను 8:42, 13:35, 1 యోహాను 3:14).
- ఏది ఏమైనప్పటికీ మనము ఇంకనూ సరి చేయబడే వలసి ఉన్నది.మనము ఆత్మ -------- ఫలించుచున్నాము. (యోహాను 15:8, గలతీ. 5:22-23), మరియు కొంతమంది పాపము నుండి విమోచన కొరకు శోధింబడుతున్నారు. (యోహాను 2:1 హెబ్రీ 12: 1), మనము మనఃపూర్వకపు మరియు అనుదిన క్రియల మీద జయము పొందుచున్నాము. (1 యోహాను 2:29). జాన్ వెస్లీ ఈ విధంగా అన్నారు, "పాపము మన లో మిగిలి ఉన్నది, కానీ మన పాపమునకు అధికారములేదు. "

6. యేసు ఎందుకు తన రక్తమును చిందించాలి?( హెబ్రీ.9:22, 1 పేతురు 1:18-19).

- ఎందుకనగా దేవుని నిర్ణయము ప్రకారము పాప రహితమైన -------- చిందించకుండా పాపమునుండి ---------- లేదు.

7. ఏసు మానవునిగా అవతరించడానికి గల ప్రాముఖ్యత ఏమిటి?

- దేవునిగా మరియు మానవునిగా యేసు దేవునికి మరియు మనుషులకు మధ్య --------- ఆయెను. ఆయన పరిశుద్ధ మైన దేవునిగా పాపులైన మానవుల తరపున ప్రాతినిధ్యం వహించాను. ఆయన పాపము ఎరుగని రెండవ ఆధారముగా మార్చబడ్డారు. మరియు అందుచేతనే మన పాపములకు పరిపూర్ణ బలి దానమునకు అర్హులు అయ్యారు.

8. మన రక్షణ విషయమే మన క్రియ యొక్క పాత్ర ఏమిటి? (యాకోబు 2:17,తీతుకు 3:8,ఎఫెసీ 2:10)

- మంచి క్రియలు కొత్త జన్మ యొక్క -------.

9. రక్షణ పొందుటకు మనం ఏమి చేయాలి?( రక్షణకు A,B,C లు).

a). నీవు పాపివి అని --------- మరియు -------. (రోమా 6:23, అపొస్తల. 3:19).

b). సువార్త యందు -----------. (అపొస్త. 16:31,ఎఫెసీ. 2:8)

c). యేసు ప్రభువు అని -------------. (రోమా 10:9).

10. క్రీస్తు సంపూర్ణం చేసిన క్రియల యందు కేవలం విశ్వాసం ద్వారా రక్షించబడుటకాదు గాని -------- -------- చేత రక్షణయందు స్థిరపరచబడితిమి. ( 1 పేతురు 1:5).

ఆయన పిలుపునకు మరియు ఎన్నికలో స్థిరులగుటకు అన్నింటి యందు జాగ్రతులమై ఉండుట ప్రతి ఒక్కరి కర్తవ్యం: ఎందుకనగా అందునుబట్టి సమాధానం మందును మరియు పరిశుద్ధాత్మ యందును సంతోషమునందును ప్రేమ యందును మరియు దేవునికి కృతజ్ఞతలమై యుండుటయందును, విధేయత కర్తవ్యము నందున బలము మరియు సంతోషమును నందును మరియు పరిపూర్ణ వాగ్దానం ఫలము కొరకు ఆయన తన హృదయమును విశాలపరుచును. -వెస్ట్ మినిస్టర్ కన్ఫెషన్ ఫెయిత్.

<u>పాఠము</u> -- వాగ్దానమునకు మూడు పునాదిరాళ్లు.

వాగ్దాన జీవితమునకు మూడు ప్రధాన విషయాలను మనము ఇప్పుడు చర్చించుకోబుతున్నాము. (1) క్రీస్తు నెరవేర్చిన రక్షణ కార్యము నందు విశ్వాసము చేత స్థిరపరచి పడుట. (2.) పరిశుద్ధాత్మ దేవుని యొక్క సత్య సాక్ష్యం మరియు (3.) క్రైస్తవుడు ఆత్మలో ఫలించెడి జీవన విధానము. ముందున్న పాఠాలలో మరీ లోతుగా పరిశీలించు కుందాము.

<u>1. క్రీస్తు నెరవేర్చిన రక్షణ కార్యము నందు విశ్వాసము చేత మాత్రమే మనకు వాగ్దానము కలదు.</u>

రక్షణ విశ్వాసము యొక్క బలమైన పునాది అనుక్షణము మర్చిపోయి మన భావోద్రేకాలు. విఫలయత్నం లైన మన అనుభవము లేదా వాక్య విరుద్ధమైన మన ఆత్మీయ నటనా జీవితం మీద వేయడలేదు. కానీ నిత్యము ఏకరీతిగా వుండు మరియు నిత్యత్వమునకు స్థిర పరచబడిన దేవుని విమోచన కార్యమునందు వేయబడేను.

క్రైస్తవ జీవితంలో భావోద్వేగాలు మరియు అనుభవాలు చాలా అద్భుతమైనవి. కానీ అవి స్థిరములు బహు విధములు మరియు అవిశ్వాసనీయమైనవి. అలా అయితే చివరికి అన్య మతములు కూడా ఆత్మీయ అనుభవమును అనుగ్రహించవచ్చు. ఎందుకనగా "వెలుగు దూత మోసగాడు."[98]

నీతి అనేది రక్షణ ఫలము, కానీ ఆఖరికి గొప్ప గొప్ప పరిశుద్ధులు కూడా పాపములు పడిపోయిన అనుభవం ఉంది. మన రక్షణ మనకంటే, మన భావోద్వేగాల కంటే, మరియు మన గత అనుభవాల కంటే చాలా ఉన్నతంగా నమ్మదగినదిబీ అది సత్య సువార్త మీద ఆధారమైఉన్నది.

విమాన నావికుడు మేఘాలలో విమానం అడుగుతున్నప్పుడు అతని బుద్ధి ఎందుకు కాక అతను ఆయుధముల మీద నమ్మకం ఉంచవలసిందిగా చెబుతుంటారు అదేవిధంగా విశ్వాసులు కూడా ఆత్మీయ తుఫాన్లను ఎదుర్కొన్నప్పుడు మన యందు మనము నమ్మికయుంచుటయందు కాక, దేవుని వాక్యము నందు విశ్వాసము ఉంచవలెను.

మా తండ్రిగారు అడవిలో తప్పిపోయిన ఒక వేటగాడి గురించి చెప్పారు అతని దగ్గర దిక్సూచి ఉన్న కూడా అతనికి ఆ దిక్సూచి మీద నమ్మకం లేదు విషాదం ఏమిటంటే కొన్ని రోజుల తర్వాత అడవి అధికారులకు అతడు చనిపోయి కనిపించాడు. దేవుని వాక్యము మన నమ్మవలసిన రక్షణ దిక్సూచి.

## A. క్రీస్తు సంపూర్ణము చేసిన కార్యము ఏమిటి?

యేసుక్రీస్తు సంపూర్ణము చేసిన కార్యము అంటే ఏమిటి? దాని అర్థము నేను యేసు నాకు బదులుగా

98. 2. కొరింథి 11;14

మరణించినా ఆయన నమో ద్వారా మాత్రమే[99] నా పాపములకు ప్రాయశ్చిత్త మైన మరణము నుండి తప్పించ బడ్డాను.[100]

♦ యేసు నాకు బదులుగా మరణించెను. ఎందుకంటే మానవుడు పాపం చేశాను అందుకు మానవుడు పరిహారం చెల్లించవలసి ఉన్నది యేసు తీర్పు నందు మానవుని యొక్క స్థానమును తీసుకోనేను. మరియు మానవుని దేవునితో పునరుద్ధరించుటకు మానవునిగా (దైవ మానవునిగా) మారెను.[101]

♦ యేసు తన పరిశుద్ధ పాపరహిత రక్తము పాపవిమోచనార్థమై చిందించేను.[102]

♦ యేసు తన శరీరమందు మన పాపములను భరించిను. పాపము కొరకై సంపూర్ణ బలియాగముగా ఆయన మారేను..[103]

♦ మనము నిత్యత్వమునకు దేవుని నుండి వేరుచేయబడిన కూడదని,యేసు తండ్రియైన దేవుని యొద్ద నుండి విడువబడి నువ్వు అనుభవించవలసిన పాపపు శిక్షను ఆయన అనుభవించెను.[104]

♦ పాపముల కొరకై మరణించిన యేసు నందు విశ్వాసము ద్వారా మన పాత పాపపు స్వభావము ఆయనలో కొట్టివేయబడును.[105]

♦ యేసు యొక్క మరణ పునరుద్దానము నందు నూతన జీవమును పొందుటకై పునరుద్ధానం లను చేశేను.[106]

♦ ఆయన పునరుద్ధానము ద్వారా యేసు పాపము మీద, మరణము మీద, మరియు ప్రతి విధమైన దుష్ట శక్తుల మీద జయము పొందును. విశ్వాసము ద్వారా ఈ పునరుద్ధరణ శక్తి మనకు కూడా అనుగ్రహించ బడును.[107]

♦ పునరుద్ధానము ద్వారా పాపమునందును మరియు అతిక్రమమునందును చచ్చిన వారికి పరిశుద్ధాత్మ దేవుడు నూతన జీవమును అనుగ్రహించును.[108]

♦ క్రీస్తు మనలో ఉన్న “మహిమ నిరీక్షణ.”[109]

♦ రక్షణ అనగా దైవ అనుభవములో పాలిభాగస్తులుముగా మార్చబడడము[110] మరియు రక్షణ యందు క్రీస్తు ద్వారా దేవునిలో దాచబడడం.[111]

ఈ సందేశం ద్వారా సువార్త యందు నమ్మకం ముంచువారు కేవలం విశ్వాసమును బట్టి రక్షింపబడును. దేవుని మెప్పించుటకు వారు చేసిన క్రియలను బట్టి వారు రక్షించబడలేదు.[112] మన రక్షణకు కారణమైన విశ్వాసము వలనే మనము నిత్యత్వమునకు స్థిరపరచపడతాము.[113]

---

99. అపోస్తులు 4:12,
100. 2 కొరింథీయులు 5:21
101. 2 కొరింథీయులు 5:21 , రోమీయులు 5:19,
102. హెబ్రి 9:22
103. 1 పేతురు 2:24 ; యోషయా 53:5-6
104. గలతీయులకు 3:13; మత్తయి 27:46
105. రోమీయులు 6:6,
106. రోమీయులు 6:4,
107. ఎఫెస్సి 1 :19-21,
108. ఎఫెస్సి 2 :5, 2 కొరింథీయులు 5:17
109. కోలస్సి 1:27
110. 2 పేతురు 1:4
111. కోలస్సి 3:3
112. ఎఫెస్సి 2 :8-9,
113. 1 పేతురు 1:5

క్రైస్తవ జీవితంలో నిత్యజీవమును గురించిన విశ్వాసము యేసుక్రీస్తు సిలువ మీద సంపూర్ణము చేసిన ఓ చిన్న కార్యము మీద మాత్రమే ముంచువారుగా మార్చబడవలెను. మంచి పనులు రక్షణ ఫలాలు మాత్రమే రక్షణకు ఆధారములు కాదు. ఏ విధముగా అయితే భర్త భార్య పట్ల దయ కలిగి ఉండటం అనేది ఆహా జీవితము యొక్క ప్రారంభమునకు ఆధారము కాక, కేవలం వివాహ బంధమునకు ప్రతి రూపమగునో, అలాగుననే మంచి పనులు రక్షణ ప్రతి ఫలాలు. మన క్రైస్తవ జీవితంలోనూ మానవ సంబంధములువలె, నా ప్రేమ సంపూర్ణముగాను, మరియు మన ప్రయత్నాలు కొన్ని సమయాల్లో విఫలమవుతూంటాయి. అనుభవాలు కొన్ని సార్లు నిరాశను మిగులుస్తుంది.

బైబిల్ కళాశాలలో ఉండగా మా ప్రొఫెసర్ ఆయన యొక్క ఇద్దరు విద్యార్థులను గురించి చెప్పిన కథను నేను ఎప్పటికీ మర్చిపోలేను. ఇద్దరు యవ్వనస్తులు ఒకరినొకరు ప్రేమించుకున్నారు,అదేవిధంగా ఇద్దరికీ నిశ్చితార్థం జరిగింది. మరియు వివాహం కోసం ముహూర్తం నిర్ణయించుకున్నారు. పెళ్లి రోజు రానే వచ్చింది అందంగా ఆనందంగా పెళ్లి కార్యక్రమం జరిగింది మరియు వారిద్దరూ ఒకరిని ఒకరు మనఃపూర్వకంగా మరియు భావోద్వేగాలతో ప్రమాణాలు చేసుకున్నారు. కొన్ని నిమిషాల తర్వాత భోజనం వికటించడం వలన కొత్తగా పెళ్లయిన నవదంపతులిద్దరూ అనారోగ్యం పాలయ్యారు. వారి మొదటి రాత్రి హాస్పటల్లో గడిచింది!

మా ప్రొఫెసర్ "వారి పెళ్లి తర్వాత అలా జరగడంవలన ఈ ఇద్దరి వివాహములో లోపము ఉందా?" అని విద్యార్థులను ప్రశ్నించారు. నిజానికి ఆ ప్రశ్నకు సమాధానం మనందరికీ తెలుసు. రక్షణ కూడా వివాహము లాగానే, చెప్పురా మానము లేదా నిత్య నిబంధన మీద ఆధారపడి ఉంది. అది అశాశ్వతమైన భావోద్రేకాల మీద లేదా అస్థిరమైన అనుభవాల మీద ఆధారపడి ఉండదు.

## B. విశ్వాసం యొక్క స్వభావము:

రక్షణ విశ్వాసము ద్వారా గ్రహించబడిన ఎడల, విశ్వాసం యొక్క స్వభావంను అర్థం చేసుకోవడం చాలా ప్రాముఖ్యం. దేవుని వాక్యము స్పష్టముగా రక్షణకు కారణమైన విశ్వాసమును జీవనాధారమైన విశ్వాసముగా అభివర్ణిస్తుంది. క్రీస్తునందు ఇప్పుడు నమ్మకం ఉంచడమే విశ్వాసము! జీవనాధారమైన విశ్వాసము క్రీస్తు విమోచన కార్యమునందు తక్షణమే నమ్మకము ఉంచును. జీవనాధారమైన విశ్వాసముజీవితము నుండి రక్షించుటకు మరియు వర్తమానంలో నిత్యరక్షణను అందించుటకు దేవుని దయను అనుగ్రహించును. జీవనాధారమైన విశ్వాసము ఆధార పూరితమైనది. "మృత విశ్వాసము" క్రియలు లేని విశ్వాసం. అది దుష్ట శక్తులకు కూడా ఉంది.[114] ఈ క్రింది వచ్చనాలలో జీవనాధారమైన విశ్వాసం గురించి చూడవచ్చు:

"మనస్సాక్షికి విమర్శలు తోచకుండాఉన్నట్లు ప్రోక్షించబడిన హృదయము గలవారమును, నిర్మలమైన ఉధకముతో స్నానము చేసిన శరీరములు గలవారమునే ఉండి, మనము దేవుని సన్నిధానంలో చేరుదము. " హెబ్రీ 10:22

"కడవరి కాలమందు బయలుపరచుటకు సిద్ధంగా ఉన్నా రక్షణ మీకు కలుగునట్లు, విశ్వాసము

---

114. యాకోబు 2:14-20

ద్వారా దేవుని శక్తిచేత కాపాడుటకు మీ కొరకు భద్రపరచబడినది'' **1 పేతురు 10:5**

ఈ వాక్య భాగముల నుండి మరియు మరికొన్నింటి బట్టి ఈ క్రింద ఇవ్వబడిన జీవనాధార విశ్వాసము గురించి మనము నేర్చుకొనగలము.

## 1). జీవనాధార విశ్వాసము నిష్కళంకమైనది- ఇది ''యధార్థమైన హృదయము'' నుండి వస్తుంది.

ఒక నిష్కపటమైన విశ్వాసి మంచి మన సాక్ష్యం కలిగి ఉంటాడు. అతడు పాపం అయితే విశ్వాసి కాదు, కానీ మనసాక్షి నుండి వేరు చేయబడిన [115] వారై యుందురు.

ఒక నిష్కపటమైన విశ్వాసి వినయము కను పరచును. అతను ఇక ఎప్పటికీ పాపమును దాచుకునే లేదా సమర్థించుకునే విశ్వాసి కాదు. ఒకవేళ దేవుని వాక్యము ఆత్మీయంగ '' తప్పిపోయినట్లుగా'' అపరాధిగా ఎంచక, అందుకు అతడు పాపములు ఒప్పుకోనును మరియు వేషధారణ జీవితమును విడిచిపెట్టెను.[116] యధార్థముగా ఉండే విశ్వాసి దేవునియొద్ద నుండి తండ్రియొద్దకు కుమారుడు వచ్చినట్లు హృదయ విదారక పరిస్థితులను ఎదుర్కొనవలసి ఉన్నది.[117] ఈ హృదయ విదారక పరిస్థితి కూడా సత్య జీవమునకు గుర్తు.

ఒక నిష్కపటమైన %జఅంఖుంఅ% విధేయతను అవలంబించును[118] నామక విశ్వాసులు అలవాటు ప్రకారము దేవునికి అవిధేయత గా ఉండును. వారిని అబద్దాలు కూలుగా పిలుస్తారు.[119]

## 2). జీవనాధారమైన విశ్వాసం వాగ్దానమును అనుగ్రహిస్తుంది. ''విశ్వాసం యొక్క సంపూర్ణ వాగ్దానము''

వాగ్దాన జీవితము సువార్తను గురించిన జ్ఞానము తో ప్రారంభమవుతుంది.[120] సువార్త వాగ్దానం నాకు ఆధారము. జ్ఞానము మరియు వాగ్దానము ఆవిశ్వాసమునకు భయమునకు శోధనకు మరియు దుస్తుల యొక్క అబద్ధపు నిందల నుండి కాపాడే ఒక బలమైన కవచము.[121]

## 3). జీవనాధారమైన విశ్వాసము దేవుని శక్తిచేత భద్రపరచబడును - ''విశ్వాసము ద్వారా దేవుని శక్తి చేత భద్రపరచబడుతుంది. ''

''భద్రపరచబడి'' అనే ఈ పదము యొక్క అర్థము దుర్గము లేదా కోట యందు కాపాడుట అని అర్థం వచ్చును. దేవుని యందు విశ్వాసము ద్వారా దైవ శక్తి కాపాడుతుంది, భద్రపరుస్తుంది మరియు చివరిగా పరలోకమునకు నడిపిస్తుంది. జీవనాధారమైన విశ్వాసముగల విశ్వాసులు కార్యము మొదలుపెట్టిన వాడును మరియు దానిని ముగించువాడైనా యేసుని పోలి యుండును.[122] ఆయనే రక్షణ అనే మంచి కార్యమును

---

115. అపొస్తులు 23:1,24;16, 2 కొరింథి 4;2, 1 తీమోతి 1;5,19
116. మత్తయి 6;12
117. హెబ్రి 12;5 11
118. యోహాను 8;31, 15;10
119. 1 యోహాను 2;3,4
120. 1 కొరింథి 15;3,4 , కోలస్సి 2;2
121. ఎఫెస్సి 6;17
122. హెబ్రి 12;4

వారిలో మొదలుపెట్టు వాడును మరియు ముగింపు వాడును ఆయనే".[123]

చాలా చాలా జాగ్రత్తగా ఉండండి: ఆత్మీయ యాత్ర లో సమస్త కృపా దేవుని నుండి వస్తుంది. ఆయన తొట్రిల్ల నీయకుండా నిన్ను కాపాడును తన మహిమ ఎదుట ఆనందముతో మిమ్మును నిర్దోషులుగా నిలబెట్టుటకును "సమర్థుడు.[124] దేవునికి ఆయన కృపను క్రుమ్మరించుటకు కేవలం యథార్థ విశ్వాసము అనే ఒక మార్గం అవసరం. దేవుని శక్తి చేత నిష్కపట విశ్వాసము ద్వారా మనము ఆత్మీయ నిత్యజీవమునకు భద్రపరచు కృపను పొందుకుంటాము.

### 4). జీవనాధారమైన విశ్వాసము భద్రపరచు విశ్వాసము - విశ్వాసం మీద ఆధారపడి నట్లయితే విశ్వాసం ఎల్లప్పుడూ వర్తమానకాలమే.

ఏసు మరియు క్రొత్త నిబంధన రచయితలు బోధించినది ఏమనగా నిజమైన విశ్వాసము భద్రపరచు విశ్వాసము.

పునాది మీద కట్టబడినవారై స్థిరముగా ఉండి ఈ సువార్త వలన కలుగు నిరీక్షణ నుండి తొలగిపోగా విశ్వాసమునందు నిలిచియుండుడి. **కోలసి 1:23**

నీతిమంతుడు విశ్వాస మూలముగా జీవించును కానీ అతడు వెనక్కి తీసుకున ఎడల అతని యందు నా ఆత్మకు సంతోషం ఉండదు. **హెబ్రీ 10:38**

నీవు విశ్వాసమునకు మంచి మనస్సాక్షి కలిగినవాడవై., అతి మనస్సాక్షిని కొందరు త్రోసివేసి విశ్వాస విషయమే ఓడ బ్రద్దలై పోయిన వారి వలె చెడి ఉన్నారు. **1 తిమోతి 1 :19**

> ఎందుకంటే మనలను పరిశుభ్రంగా ఉంచడానికి అదే యోగ్యత మరియు క్రీస్తు రక్తం యొక్క శక్తి అవసరం.
> **Adam Clarke**

వాక్యానుసారమైయిన విశ్వాసము వర్తమాన విశ్వాసము. అది రక్షణ నిరీక్షణను మాత్రమే కలిగి క్రీస్తును అంటిపెట్టుకొని ఉన్నది. మరీ ముఖ్యంగా మనము ఆత్మలో పడిపోయినప్పుడు సిలువ ధర పశ్చాత్తాపము పడుచు మోఅపెట్టవలెను. ఒకవేళ మనము తొలిగిపోయి నట్లయితే వెనుకంజ వేస్తున్నట్లు అయితే సువార్తయందున విశ్వాసమునందు భయమువలన వెనుకంజ వేసే అవకాశంలేనిఎడల ఎందుకు క్రొత్త నిబంధన గ్రంథకర్తలు మనలను బలముగా హెచ్చరించుచున్నారు? విశ్వాసము మనలను పరిశీలించుకొనవలెను.

## C. రక్షణ విశ్వాసము యొక్క ఫలితము:

యేసుక్రీస్తు నందు నెరవేర్చ బడిన జీవనాధారమైన విశ్వాసము ఆయనలో ఐక్యపరుస్తుంది. మనము రక్షించబడి ఉన్నప్పుడు ఆత్మయందు క్రీస్తుతో ఐక్యపరచబడినవారము మరియు ఆయన శరీరమందు లేదా సంఘము నందు ను పాలి వారము చేయబడి ఉన్నాము. మనము రక్షణ పొందిన ఘడియల్లో, కొన్ని అద్భుత విషయాలు జరుగును:

?విద్యార్థులు ఈ విషయాలకు సానుకూలమైన వాక్యములను చదివారా? వీటిలో ఏ సత్యవాక్య భాగము ఇప్పటికీ మీకు విలువైనదని అనిపిస్తుంది?

### 1. మనము విమోచించబడ్డాము:

యేసు యొక్క విమోచన కార్యము నందు విశ్వాసము ద్వారా తండ్రియైన దేవుడు ఉచితముగా

---

123. పిలిప్పి 1;6

124. యూదా 24

నీతిమంతులను తీర్చెను - ఇప్పుడు పాపము చేయని వారముగా మార్చబడ్డాము.[125] బైబిల్ కూడా బోధిస్తున్నది రక్షణ విశ్వాస సమయములో దేవుడు మన క్రియలను బట్టి కాక ఆయన నీతిని మనకు అనుగ్రహించెను.[126]

**2. సజీవులము చేయబడ్డము:**

క్రీస్తు యొక్క మరణ పునరుద్ధరణయందు,ఆత్మలో మనము సజీవులమును[127]లేదా తిరిగిజన్మించినవారము.[128] మరియు ఆత్మయందు నూతన పచ్చబడుటను బట్టి,[129] పాపపునింద మరియు పాపపు మరకలను కడిగి వేసెను.

**3. మనము శుద్ధీకరించబడ్డాము:**

దేవుడు మనలను పరిశుద్ధులుగా పిలుస్తున్నాడు! మరో మాటలో ఆయన కొరకు మనలను పాపమునుండి వేరుపరచెను. ఇప్పుడు మనము కేవలం దేవుని యొక్క సొత్తు.[130]

4. **మనముదేవునితో సమాధాన పరచబడ్డాము:**

ఆయన బలియాగము ద్వారా, ఏసు పరిశుద్ధ దేవుని మరియు పాపిఅయిన మానవుని తిరిగి పునరుద్ధరణకు తీసుకుని వచ్చాను. ఇప్పుడు మనము దేవునికి శత్రువులు కాదు, ఆయన మిత్రులము.

**5. మనము దేవుని కుటుంబంలోనికి దత్తత చేయబడెను:**

దేవుడు మనలను తండ్రి-పిల్లల సంబంధంలోనికి సమస్త అధికారమునకు మరియు ఆధిక్యతతో ఆయన కుమారుడు మరియు కుమార్తెగా మార్చేను.[132] విశ్వాసము ద్వారా క్రీస్తు సంపూర్ణము చేసిన రక్షణ కార్యముచేత దేవుని వారసులం మరియు క్రీస్తు సహవారసులుగా చేయబడును.

**6. మనకు వాగ్దాన స్వాస్థ్యము కలదు:**

ఈ స్వాస్థ్యము గతించిపోదు మరియు పరలోకరాజ్యములో మన కొరకు సిద్ధపరచబడింది.[133]

రక్షణ సమయంలో ఇట్టి కృపను గురించి సంపూర్ణంగా మనకు తెలియదుబీ కానీ జ్ఞానము నందు ఎదుగుతున్న కొలది ఈ సత్య వాక్యములు చాలా చాలా విలువైనదిగా మరియు నమ్మదగినదిగా ఈ నూతన గుర్తింపు మీద మనసు నిలిపి నప్పుడు మనము వాటిని కనుగొనగలము.

## జీవనాధార విశ్వాసమునందు వాగ్దానాలు ఫలించును

ఒకసారి ఒక వ్యక్తి జాన్‌వెస్లీ గారికి ఈ విధంగా వ్రాశాడు ఒక విశ్వాసం ఉన్న వ్యక్తి రక్షణను కోల్పోయి విశ్వాసులను నిరాశకు నడిపించును. ఈ వ్యక్తి వెస్లీకి ఇలా వివరించాడు, "అలా అయినట్లయితే సమస్త ఆదరణకు వీడ్కోలు చెప్పండి" ఆ మాటకు ఉత్సాహవంతులైన వెస్లీ ఈ విధంగా ప్రతిస్పందించారు:" నా ఆదరణ నా ఉద్దేశం ప్రకారం కాదు" విశ్వాసి పడిపోవచ్చు మరియు కాకపోవచ్చు. నిన్న జరిగిన విషయములను తులసి కోట భక్తి కాదు, కానీ ఈ రోజు ఏమిటి అనునదియే, క్రీస్తునందు దేవుని గుర్తించి ఈరోజు నా జ్ఞానము

125. రోమీయు 3;24, 5;9
126. రోమీయు 4;6
127. ఎఫెస్సి 2;5, 3;3
128. 1 యోహాను 1;9
129. యోహాను 3;1-8, తీతు 3;5,6
130. 1 కోరింధి 6;9-11
131. కోలస్సి 1;21,22, రోమీయు 5;10
132. యోహాను 1;12,13
133. 1 పేతురు 1;4, 5;4

ఆయనతో సమాధానం వచ్చుచున్నది. ఏసు క్రీస్తు యొక్క ముఖము దేవుని మహిమ వెలుగును నేను చూచుచున్న విధానమును బట్టియు ఆయన వెలిగేయున్న ప్రకారము వెలుగునందు జీవించుటను బట్టి మరియు తండ్రితోనూ కుమారునితోనూ  సహవాసమును బట్టి స్థిరపరచబడెను. నా ఆదరణకృప ద్వారా ప్రభువైన ఏసుక్రీస్తు అని నమ్ముతున్నాను, మరియు పరిశుద్ధాత్మ ఆత్మతో నేను దేవుని కుమారుడిని అని సాక్ష్యం ఇచ్చునది. నేను యేసు దేవుని కుడి పార్శ్వమున కూర్చొని వ్యక్తిగతముగా నా కొరకు ఇతరుల విషయమై కాక నిష్కళంకమైన సంపూర్ణ నిరీక్షణ కలిగి యేసు ప్రేమ హృదయమందు పోయబడి పాపము సిలువ వేయబడిది. ఆనందము ఏమిటంటే నా మనసాక్షి నుండి నిష్కపటముతో మరియు నిజాయితీగా, ఈ లోకములోని శరీర జ్ఞానమును బట్టి కాదు కానీ  దేవుని కృప చేత మాత్రమే.

వెస్లీ చెబుతున్నది సత్యము. అది రక్షణ విశ్వాసము గత మును గూర్చి కాదు గాని వర్తమానముతో ఆధారపడి ఉన్నది. ఇది సజీవమైనది. వాక్యానుసారంఅయిన విశ్వాసము అనుదినము అటువైపు చూడటం మరియు ఆయన కృపను అనుదినము అనుభవించడం. అట్టి విశ్వాసము నీకు ఉందా?

## 2. పరిశుద్ధాత్మ యొక్క సాక్ష్యము ద్వారా మనకు వాగ్దానము కలదు

దాదాపు యొక్క సాక్ష్యము రెండవ ఆధ్యాత్మిక వాగ్దానాలకు పునాది రాయి. "ఏలయనగా మీరు మరలా బయటకు మీరు దాస్యపు ఆత్మలు పొందలేదు గాని, దత్త పుత్ర ఆత్మను  పొందితిరి. ఆత్మ కలిగిన వారమై మనము అబ్బా తండ్రి అని మొఱ్ఱపెట్టుచున్నాము."[134]

ఆధ్యాత్మిక వాగ్దానము పరిశుద్ధాత్మ సాక్ష్యము ద్వారా మనము దేవుని కుమారులు మరియు కుమార్తెలము  అని తెలియపరచు నది. ఇది అంతరంగమున నిశ్చయత మరియు క్షమించపడ్డాము మరియు దేవుని యందు తిరిగి జన్మించాము అనుటకు ఆత్మీయ ప్రతిఫలము.

ఆధ్యాత్మికముగా  విమోచన మరియు దత్తత పొందడము  అనే ఉద్దేశ్యము ఒక అద్భుతమైన సత్యము. కొత్త నిబంధన కాలంలో  దాస్యత్వము  ఒక బాధాకరమైన వాస్తవము ఒక బాధాకరమైన వాస్తవము. కానీ అను నిర్ధారించి చెల్లించుట ద్వారా దాసత్వము నుండి  విడిపించ బడి స్వతంత్రులం చేయడము. బానిసను ఖరీదు చెల్లించి విమర్శించిన తర్వాత విమోచకుడు అతనిని లేదా ఆమెను ఆస్తి అంతటికీ వారసులుగా మరియు పిల్లల దత్తత చేయబడతారు. విమోచన కార్యము దత్తత చేయబడటంతో సంపూర్ణం అవుతుంది.

బైబిల్ చెప్పేది ఏమిటంటే మారుమనస్సు పొందినదే మనము ఇంకనూ బానిసలమే. మన యజమాని పాపము. ఆయన తన రక్తము చిందించుట ద్వారా క్రీస్తు మన పాపములకొరకు విమోచన క్రయధనము చెల్లించేను. మనలను విడిపించుటకు దాస్యపుశక్తిని తెంచివేసెను మరియు ఆయన ప్రియ కుమారులుగా మరియు కుమార్తెలుగా  మనలను దత్తత చేసుకొనేను. విశ్వాసము ద్వారా మనము "దేవుని వారసులము మరియు క్రీస్తుతో సహవారసులము."[135] ఆత్మీయ చెల్లింపునకు దృష్టాంతమే బైబిల్ పిలిచే పరిశుద్ధాత్మ యొక్క సాక్ష్యము లేదా ప్రమాణము. దేవుని పిల్లల మనేది అంతరంగం యొక్క జ్ఞానము.[136] దేవుడు ఇప్పుడు శత్రువు లేదా పరదేశి ఏమాత్రమునుకాదు. ఆయన అబ్బా తండ్రిఅని క్రమేపీ  పిలువ తగిన దేవుడు-ఆయనతో మనము మిక్కిలి అన్యోన్యతనుకలిగిఉన్నాము.[137]

ఆత్మీయ రూపాంతరము నకు అంతరంగమునందు దేవునితో ఉన్న సంబంధము ఒక అత్యంత

134. రోమీయు 8;15,16 , 1 యోహాను 4;13

135. రోమీయు 8;17

136. 1 యోహాను 4;13

ప్రాముఖ్యమైన పునాది. ఈ పరిశుద్ధాత్మ దేవుని యొక్క సాక్ష్యము మీరు అనుభవిస్తున్నారా? దేవుడు నీకు ఎంత దగ్గరగా ఉండాలని అనుకుంటున్నాడో గ్రహించవా ఎప్పుడైనా? నీవు మరియు నేను ఆయనకు సన్నిహితముగా చేర్చుటకు దేవుడు చెల్లించుటకు సిద్ధముగా ఉన్న విలువను నీవు ఎప్పుడైనా అర్థం చేసుకున్నావా? నీకు తెలుసా దేవుడు నిన్ను ఎంతగా దీవించాలని మరియు ఆయన కృపను అపారముగా నీపై కుమ్మరి ఉంచాలని అనుకుంటున్నాడో?

## 3. ఫలబరితమైన క్రైస్తవ నడవడిక ఆధారము ద్వారా మనము వాగ్దానము పొందు కోరుచున్నాము

ఆధ్యాత్మిక వాగ్దానం యొక్క మూడవ అంశం దేవునితో ఫలభరితమైన నడవడిక. మనము కృప చేత విశ్వాసము ద్వారా మాత్రమే రక్షించబడి మరియు విశ్వాసము ద్వారా మాత్రమే భద్రపరచబడిన వారము అయినప్పటికీ రక్షణ విశ్వాసము ఎప్పటికీ వేరు కాదు. ప్రతి యధార్థమైన విశ్వాసి వారి స్వభావములో మరియు జీవితములో రక్షణ గుర్తులను ఆధారములతో గుర్తించగలరు నిజమైన విశ్వాసి వారి క్రియల ద్వారా విశ్వాసమును కనుగొనవచ్చును:

"మరియు వాటి యందు మనము నడుచుకొనవలెనని దేవుడు ముందుగా సిద్ధపరచిన సత్క్రియ చేయుటకై మనము క్రీస్తుయేసునందు సృష్టింపబడినవారమై ఆయన చేసిన పనియై ఉన్నాము" **ఎఫెసీ 2:10**

వ్యర్థుడా క్రియలు లేని విశ్వాసం నిష్ఫలమైనదని తెలిసికొనగోరుచున్నావా ?**(యాకోబు 2:20)**

యేసు ఫలభరితమైయున్న క్రైస్తవ జీవితము నిజమైన శిష్యులకు నిరూపణయైయున్నదని బోధించెను **(యోహాను 15:8)**. ఒకవేళ ఒక జీవితం ఫలభరితమైన స్వభావమును పొందుకో లేదు అంటే అది ఆత్మీయ మరణమునకు చిహ్నాము.

**<u>రక్షణ విశ్వాసము యొక్క ఫలము: వాగ్దాన జీవితం యొక్క పది వాడికి పరీక్షలు</u>** [138]:

ఈ క్రింద ఇవ్వబడిన పది పరీక్షలు మన విశ్వాసము నిజముగా సజీవమైన దా లేదా మరియు ఫలములు ఫలిస్తుందా లేదా అని మనకు మనము పరీక్షించు కొనవచ్చు. క్రీస్తు యొక్క క్రియల సంపూర్ణత రక్షణ యొక్క ఆధారము కాగా, ఈ పది ప్రశ్నలు రక్షణ ఫలములను పరీక్షించు కొనుటకు సహాయపడును:

**1). రహస్యముగా నేను ఏం చేస్తున్నాను?**

రక్షించబడిన జనులు వారి రహస్య జీవితంలో సంపూర్ణ మార్పును అనుభవిస్తారు. రక్షణ నీవు అంతర్జాలంలో ఏమిచూస్తున్నావు మరియు నిన్ను ఎవరూ చూడనప్పుడు నువ్వు ఏమిచేస్తున్నావు వాటిలో మార్పులు తెస్తుంది. ఒకవేళ నీ రహస్య జీవితంలో సంపూర్ణ మార్పు చెందని ఎడల, నీవు మారుమనస్సు పొందిన వ్యక్తి కాదు. రక్షించబడిన స్త్రీ లేదా పురుషులలో పరిశుద్ధ హృదయము కొరకు బలమైన ఆశ కలుగుతుంది![139]

**2. నిజమైన పశ్చాత్తాపము ఉందా?**

రక్షణ వినయము, పశ్చాత్తాప హృదయమును కలిగిస్తుంది- కేవలం మారుమనస్సు సమయంలో కాదు. కానీ ఆత్మీయంగా పడిపోయినప్పుడు దేవుడు నీతి గురించి మాట్లాడిన ప్రతి సారి పశ్చాత్తాప పడవలెను. పేతురు, అప్పటికే మూడు సంవత్సరాల నుండి శిష్యునిగా ఉంటూ యేసును గురించి మూడుసార్లు ఎరుగని బొంకిన తర్వాత కన్నీటితో ఏడవడం మొదలు పెట్టాడు.[140] పౌలు తప్పు త్రోవలో ఉన్న కొరింథి సంఘమును గద్దించగా,

---

137. గలతీయు 4;6
138. పాస్టర్ టిమ్ కాన్వే సందేశం నుండి స్వీకరించబడింది, https://youtu.be/QjBW7SoUfc.
139. కీర్తనలు 139; 23,24

దైవికంగా దుఃఖము చేత పశ్చాత్తాప పడటం మొదలుపెట్టారు.- భక్తి గలవారై పాపము నుండి దేవుని కొరకు పరుగులు మొదలు పెట్టారు.[141]

### 3. క్రీస్తు కొరకు ప్రేమ నీలో ఉందా?

రక్షణ యేసుతో ఒక బలమైన బంధం ఏర్పరుస్తుంది. యేసుప్రభువు ఈ విధంగా చెప్పారు ఆదిదేవుడు నీ తండ్రి అయితే నీవు ఆయనను ప్రేమిస్తావు.[142] ఎవరితోనైనా ప్రేమలో ఉన్నప్పుడు ఎవరు ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు, మరీ ముఖ్యంగా దేవునితో ప్రేమలో ఉన్నప్పుడు, ప్రేమ మనసును ఉత్సాహపరుస్తుంది. అది ఉదయమున నిద్ర లేవగానే మరియు ఈ పండుకునే సమయంలో ఆలోచించేలా చేస్తోంది. అట్టి ప్రేమ మనలను నడిపిస్తుంది. ఆ ప్రేమ చేతనే మనలను మనము సమర్పించుకునేలా చేస్తుంది. ఆ ప్రేమ కొరకై బ్రతుకుతున్నాము.

### 4). నీవు ప్రజలను ప్రేమిస్తున్నావా?

అపోస్తులడు అయినా యోహాను ఈ విధం గా రాస్తున్నాడు, ఏమనగా ఒక వ్యక్తి ప్రజలను తమ అనుదిన జీవితంలో ప్రేమ చూపని ఎడల (మనము కలిగి ఉన్న వాటిని పంచుకొనుట) మరియు సిలువలో చూపిన ప్రేమను చూడకపోయినా ఎడల దేవుడు మనలో లేడు.[143]

### 5). నేను దేవుని వాక్యమునకు సమర్పించుకున్నవా?

దేవుని వాక్యము నాకు సమర్పించుకొనుట అనేది నూతన జీవమునకు స్పష్టమైన గుర్తు. యేసు మాటలకు విధేయులు మాత్రమే నిజమైన శిష్యులని వివరించారు.[144] మరియు ఆయన "ప్రభువా, ప్రభువా అని నన్ను పిలిచిన ప్రతివాడును పరలోకరాజ్యంలో ప్రవేశించాడు గాని ఇక ముందున్న నా తండ్రి చిత్త ప్రకారము చేయువాడే ప్రవేశించును."[145] మీ జీవితముపై దేవుని వాక్యము అధికారము చేయుచున్నదా? లేదా వాక్యమును మీరు తోసివేయడం సులభముగా ఉందా?

### 6). నీ మనసు ఎక్కడ ఉంది?

రక్షణ మనుషుల్లో మార్పు తీసుకొస్తుంది. రోమీయులకు పౌలు శరీరాన్ని సార్లు(క్రైస్తవులు కానివారు) శరీర విషయముల మీద మనస్సు ఉంచుతారు, శరీరానుసారమైన మనస్సు మరణము. దాని ఆత్మాను సార్లు (నిజమైన క్రైస్తవులు)ఆత్మ విషయములను మీద మనస్సు ఉంచుతారు. ఆత్మను సారమైన మనస్సు జీవమును సమాధానమునైయున్నది, అని చెప్పారు.[146] నీవు దేవుని గురించి, వాక్యమును గురించి మరియు పరలోక సంబంధమైన వాటిని గురించి ఎంతగా ఆలోచిస్తున్నావు? వాక్యానుసారమైన జీవితం క్రమశిక్షణతో కూడినది. మరియు అది నూతన జీవం యొక్క ఫలితము కూడా.

### 7). నా విగ్రహములు నాశనము చేయబడినవా?

ప్రవక్త అయిన యెహ్కేలు ద్వారా దేవుడు పాపుల మీద శుద్ధజలము చల్లమని అపవిత్రత పోవునట్లు మరియు గ్రహములవలన కలిగిన అపవిత్రత అంతయు కడగమని, వారికి నూతన హృదయమును నూతన ఆత్మను,నీ రాతి గుండెను తీసివేసి మాంసపు గుండెను ఉంచమని మరియు ఆయన కట్టడలను అనుసరించు

---

140. లూకా 22;62
141. 2 కోరింది7;9-11
142. యోహాను 8;42
143. 1 యోహాను 3;10,16-9
144. యోహాను 8;31
145. మత్తయి 7;21
146. రోమీయు 8;5,6

వారిగా ఆయన ఆత్మను వారిపై అనుగ్రహించుటకు వాగ్దానం చేసియున్నారు.[147] ఇది నీ జీవితములో ఆయన చేశాడా? ఇంకా చేస్తూనే ఉన్నాడా? నీ ప్రేమ మరియు అనుబంధము కొరకు ఆయన రోషము గలవాడై యున్నాడు. మరియు మీరు ఆయన పిల్లలు అయినట్లయితే, ఆయన ప్రేమ నుండి మిమ్ములను దూరము చేయు ప్రతిదానినీ నాశనము చేయును.

**కాడి మొక్క కాడి అయినట్లే, క్రైస్తవ శిశువు కూడా క్రైస్తవుడే. అయితే బ్రాంబుల్ పొదను కాడి చెట్టు అని పిలవడం ఎంత హాస్యాస్పదంగా ఉంటుందో, క్రైస్తవుల లక్షణాలేవీ లేని మనిషిని క్రిస్టియన్ అని పిలవడం కూడా హాస్యాస్పదం.**

## 8). నేను నూతన సృష్టియేనా?

ఇతరులు నీలో మార్పు చూస్తున్నారా? క్రైస్తవుడిగా జీవించటం అనేది ఆత్మీయ మరణమునుండి ఆత్మీయ జీవమునకు మారుట. ఎవరికీ తెలియ కుండా ఎవరు మరణమునుండి లేపబడరు. ! దేవుని కృప నీలో కలిగిన మార్పును ఇతరులు చూడు లేనప్పుడు నీవు మరణమునుండి పునరుద్ధానము పొందు కొనలేదు.

## 9). నేను క్రీస్తుని నమ్ముతున్నావా?

క్రీస్తును ఏ సందేహంగా నమ్మికయుంచు హృదయమే రక్షణ పొందుకొనుటచున్నారు అనుటకు ఒక బలమైన ఆధారము. నిజమైన విశ్వాసులు క్రీస్తును రక్షణ కొరకు మాత్రమే నమ్మికయుంచుతారు. కానీ బుజ్జి నా జీవితము కొరకు, ఎలాగంటే వారి తిండి మరియు వస్త్రము మొదలగు అన్నింటియందు క్రీస్తునందు విశ్వాసముంచును.[148] ఇతరులు నిన్ను గురించి తప్పుగా అర్థం చేసుకున్నప్పుడు మరియు తప్పుగా మాట్లాడినప్పుడు నీవు సురక్షితంగా ఉండటం కోరుకొనక యేసుతో నీటిమీద నడుచుటకు ఇష్టపడుతున్నావా? ఆయన యందు నమ్మిక ఉంచు ఉన్నావా? తీసుకునే నిర్ణయము నువ్వు ఎవరిని నవ్వుతున్నావో తెలియజేస్తుంది- ధనము, శరీర సంబంధమైనవా లేక క్రీస్తునా?[149] నీవు విశ్వాసి అయినట్లయితే, నీ యొక్క ఆర్థిక స్థితి విషయమై, కుటుంబం, ఆరోగ్యం, ఉద్యోగం మరియు ఇతర విషయాలలో తీసుకునే నిర్ణయాల విషయమై అన్యులు అవివేక నిర్ణయాలుగా భావించవచ్చు.[150]

## 10). నేను క్రీస్తును మరియు ఇతర మనుషులను క్రొత్తగా చూస్తున్నానా?

నిజమైన విశ్వాసులు క్రొత్తగా చూస్తారు. పౌలు ఈ విధంగా చెప్పారు, ఇప్పటి నుండి మనము మనుషులను శరీరానుసారమైనగా ఇక మీదట చూడము- వారు సామాజిక స్థితిని బట్టియు ఆర్థిక స్థితులను బట్టి కాక- వారి ఆత్మీయ స్థితిని బట్టి- దేవుడు ప్రేమించిన వారివలె మరియు ఎవరి కొరకు అయితే క్రీస్తు మరణించి మరియు తిరిగిలేచారు వారివలె ఉండవలెను.[151] (2 కొరింథి 5:14-15) ఎలాగైతే క్రీస్తును కేవలం ఒక సాధారణ మనుష్యునివలె పరిగణించమో, అలాగుననే మన తోటి విశ్వాసులను వారు క్రీస్తునందు ఏమై ఉన్నారో- నూతన సృష్టిగా మార్చబడి దేవునితో సమాధాన పరచబడిన ప్రకారముగా ఉండవలెను. ఒకప్పుడు చూసినట్లు ఇప్పుడు నువ్వు మనుషులను నువ్వు చూస్తున్నావా?

## ముగింపు.

ఇక్కడ కొన్ని ఆత్మీయ రూపాంతరము యొక్క ప్రశ్నలు ఉన్నవి:

---

147. యెహెజ్కేలు 36; 25-27
148. మత్తయి 6;25
149. 1 తీమోతి 6;17
150. 1 కోరింధి 1;27
151. 2 కోరింధి 5; 14-15

- క్రీస్తు సంపూర్ణము చేసిన కార్యమునందు నీకు నమ్మకం ఉందా? నీ నిరీక్షణ ఆయన యొక్క సిలువ బలిదానం మీద ఉన్నదా?
- నీవు దేవుని ఎదుట అంగీకరించబడుటకు నీ స్వాక్రియలమీద మరియు స్వనీతి మీద ఉంచిన నమ్మకమును బట్టి పశ్చాత్తాప పడవలసిన అవసరం ఉందా? నీ స్వక్రియల మీద ఇంకా ఆధారపడుతూ ఉన్నావా?
- సువార్త యందు ఉన్న నీ విశ్వాసము దోచుకొనుటకు నమ్మశక్యము కాని నీ భావోద్రేకముల మరియు వైఫల్యం లోపాల మీద కలుగని అవగాహనను అనుమతించవా?
- నీవు దేవుని సంతానమని నీ అంతరంగమందు పరిశుద్ధాత్మ దేవుడు చెపు సాక్ష్యము నందు ఆనందిస్తున్నావా?
- దేవునితో నీకున్న బంధము ఈ యొక్క బాధ్యత మరియు భాగ్యమును గురించి అధికముగా నేర్చుకున్నా కోరుచున్నవా?
- నీ జీవితంలో రక్షణ విశ్వాసము యొక్క ఫలితములు పంచగలవు తిన్నావా?

నీవు క్రైస్తవుడిగా అయినందున కోర్టు నిన్ను దోషిగాఎంచి, నీపై రుసుము విధించినప్పుడు నీవు క్రైస్తవుడిగా నిలబడుటకు కావాలిసిన బలమైన విశ్వాస ఆధారం నీకు ఉందా?

అలాకాని యెడల ఇప్పుడే దేవుని ఎదుట మోకరించుటకు సరైన సమయము. నీకు విశ్వాసము కొదువుగా ఉన్నట్లయితే, సువార్తయందు నమ్మకం ఉంచు మరియు నీ హృదయములోనికి దాన్ని స్వీకరించు. క్రీస్తుయందు సంపూర్ణ నమ్మకము ఉంచుటకు దేవుని సహాయం అడుగుము. నీవు పాపివి అని మరియు అవిశ్వాసిగా ప్రవర్తించిన్నట్లయితే, మారు మనస్సుతో పశ్చాతాపడవలెను. మరియు దేవుని కృప మరియు దయ కొరకు ప్రభువును అడుగుము. దేవుడు అహంకారులను అణచివేయును కానీ వినయము గల వారికి కృప చూపును.[152]

### తరువాత పాఠమునకు చేయవలసిన సాధనలు;

1. పాఠములోని బోమ్మ మరయు పట్టికను క్షుణంగా చదవండి, మరియు తరగతిలో అడిగితే చెప్పడానికి సిద్ధంగా ఉండండి.
2. వాక్యభాగాలను తిరగచేస్తు, పరిశుద్ధాత్మ దేవుడు మర్మములను బయలు పరుచ్చులగున ఈ పాఠంను పునర్విచారము చెయుటకు కనిసం రోజులో 30 నిమిషాలు గడపండి.
3. దేవుడు నీకు భయలు పరిచిన కోత్త విషయాలను ముఖ్యంగా నీ జీవితములో కచ్చితంగా తీసుకోవలసిన మార్పులను అనుధిన ద్యానమును వ్రాయడం అలవరచుకోండి.
4. రోజుకు కనిసం ఒక కీర్తనను ద్యానము చెయండి మరియు ఆ కీర్తనలో దేవునిని గురించి మరియు ఆయన స్వభావమును గురించి కీర్తనాకారుడు ఎమని చెప్పాడో అనుదిన ద్యానమునందు వ్రాయండి.
5. ఈ పాఠమును ఆదారం చేస్తుకుని మీ వ్యక్తిగత ప్రార్థనలో ఆత్మీయ రూపాంతరము గురించి మరియు ఎదుగుదలను గురించి అనుదిన ద్యాన పుస్తకంలో వ్రాయండి.
6. Dr. Brown's Daily Prayer Guide అను పుస్తకమును మీ వ్యక్తిగత ప్రార్థన సమయంలో ఉపయోగించండి.

---

152. యాకోబు 4;6

## పాఠం 4.

## దేవుడిని తెలుసుకొనుట ద్వారా రూపాంతరము

**3 పాఠం పున:ర్విచారణ :**

మూడవ పాఠం ముఖ్యమైన అంశాలను వివరించండి. మూడవ పాఠం ద్వారా వారు నేర్చుకున్న ప్రార్థనా జీవితాలను పంచుకో తలచిన వారు ఎవరైనా ఉన్నారేమో విద్యార్థులను అడగండి మరియు ఆత్మీయ పునాది రాళ్లను పున:ర్విచారణ చేయండి

**ముఖ్య ఉద్దేశ్యము:**

ఈ పాఠం ముగిసేసరికి విద్యార్థులు

(1) దేవుడు ఎవరు అనే ప్రశ్నకు సమాధానం కొరకు ఎక్కడ వెతకాలో తెలిసి ఉండాలి

(2) దేవుడు తనను తాను బయలు పరుచుకున్న మూడు ముఖ్యమైన మార్గాలను క్షుణ్ణంగా అర్థం చేసుకొని ఉండవలెను

(3) ఆత్మీయ రూపాంతరము నకు దేవునిని తెలుసుకొనుట ఎంత ప్రధానమో అర్థం చేసుకొనవలెను

(4) కొన్ని ప్రధాన దేవుని స్వభావములను వివరించ గలగాలి.

(5) దేవుని స్వభావమును యేసు ఎంత కచ్చితత్వంగా బయలు పరచేనో అర్థం చేసుకోగలను.

**జీవితంలో కొన్ని సంఘటనలు:**

ఏదోను తోటలో మానవుడు పాపములో పడిన అప్పటినుండి దేవుని గురించి చెడుగా నమ్ముటకు శోధింపబడుతూనే ఉన్నాడు. మనము నమ్మిన దేవుని ప్రేమను లేదా ఆయనను అనుసరించడానికి ఎప్పటికీ ఇష్టపడము. కొంతమంది విశ్వాసులు క్రీస్తును పోలి జీవించడానికి ఇబ్బంది పడుతూ ఉంటారు, కారణం యేసు యొక్క గొప్పతనమును ఇతరులకు కనపడినట్లు వారికి కనిపించకపోవడమే.

విపత్తులలో బాధించబడినవారు, ప్రకృతి విపత్తులు, ఆతంకవాదచర్యలు, లేదా దేశంలో అంటువ్యాధులు ప్రబలుతున్నప్పుడు కొంతమంది ఆధ్యాత్మక నాయకులు అది దేవుని ఉగ్రత కుమ్మరింపుగాను మరియు ఆయన తీర్పుగాను పరిగణించి ప్రకటిస్తుంటారు. అనేకమంది క్రైస్తవులు ఈ విధమైన ఆలోచనలను బట్టి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరీ ముఖ్యంగా అనేకమంది విశ్వాసులు అవిశ్వాసులవలన బాధింపబడుతున్నారు.

■ **బైబిల్ పాఠశాల విద్యార్థులు**

అనేకమంది బైబిల్ పాఠశాల విద్యార్థులు ఒకసారి ఆ పాఠశాల అధ్యక్షుడిని శిష్యత్వము కొరకు కలిశారు. ఆ సమయంలో ఒక రోజు సాయంకాలమున వారి అధ్యక్షుడు మరియు ఉపాధ్యాయుడు కలసి విద్యార్థులను ఈ విధంగా అడగారు "ఒకవేళ యేసుప్రభువు ఆకస్మాత్తుగా ఇప్పుడు గుమ్మము నుండి లోపలికి తినగా నీముందుకు వస్తే నీవు నమ్మగలవా? నీ ముఖము కవళికలు ఏమిటి? ఆ ప్రశ్నకు విద్యార్థులు ఆశ్చర్యపడి , వారు ఆలోచనలో మునిగేలా చేసింది. కొంతమంది యేసు వారిని చూచి నిరాశకు పడతారని చెప్పారు",మరి కొందరు ఆయనవారిని చూచి "నీవు ఇంకా బాగాచేయగలవు" అని, వారిలో ఒకరు మాత్రం యేసు

కోపగించుకుంటారు" అని చెప్పారు. ఒక విద్యార్థిని మాత్రం సమాధానం చెప్పలేక బావోద్వేగమునకు గురై ఏడవడం మొదలుపెట్టింది. ఒకరు మాత్రమే "యేసు గుమ్మము గుండా లోపలికి వచ్చి ఒక చిరునవ్వుతో చూస్తాడు" అని నమ్మాడు.

## ■ యవ్వన భార్య మరియు తల్లి

నూతనంగా రక్షించబడిన త్రిషకు స్థిరమైన మరియు సంపూర్ణమైన క్రైస్తవ జీవితం అంత సులువు కాదు అని బోధించడానికి మరియు సలహా ఇవ్వడానికి ప్రయత్నిస్తుంది. ఆమె వాస్తవ మాదిరి జీవితముతో నిందలపాలయిన, మరియు విరిగిన కుటుంబ పరిస్థితుల మధ్య పెరిగింది. తన యవ్వన యుక్తవయసులో ఆమె ఒక కుటుంబంల అనిపించినా, మనసును కించపరిచే కృప లేని క్రైస్తవ్యంమునకు నడిపించిన ప్రలోభపరిత ఒక నామకక్రైస్తవ సమూహమును కలిసింది.

ఈ పరిస్థితుల మధ్య త్రిష ఎప్పటికీ అభివృద్ధిని అనుభవించలేదు. రక్షణ సంతోషమును అనుభవించుటకు బదులుగా ఆమె అనుమానము, భయము, మరియు అవమానములను అనుభవించింది. ఆత్మీయంగా అగమ్య పరిస్థితికి చేరింది. ఆమెకు విలువైన బైబిల్ సిద్ధాంత ప్రధాన అంశములని నిసార సిద్ధాంతములను తన సంఘము నుండి ఎలా విడదీయాలిలో తనకు అర్థం కాలేదు. ఆమె ఈ మాసిక ఒత్తిడిని తట్టుకోలేక, ఆమె వెళ్ళే సంఘము నుండి విడిపోయి నేను పరిచర్య చేస్తున్న మందిరమునకు హాజరవడం ప్రారంభించింది. అలసిన మరియు నిరాశతో కూడిన స్వరముతో ఒక ఆదివారం నాడు ఆమె నిలబడి తన సాక్ష్యం పంచుకుంది, చివరికి ఈ విధంగా ముగించింది. "రక్షణ పొందడానికి నేను నా సాయశక్తులా ప్రయత్నిస్తున్నాను," త్రిషకి దేవుడు బలవంతం చేసేవాడిలాగా కనిపిస్తున్నాడు. ఆయనను ఒక భారమైనా వాడిగా ఆరాధిస్తుంది మరియు ఆయనను మెప్పించడం చాలా కష్టసాధ్యం అని భావించింది.

నేను త్రిషకి సువార్త సత్యమును మరియు దేవుని కృప సిద్ధాంతమును బోధించడానికి ప్రయత్నిస్తున్నప్పుడు నా వైపు చాలా అనుమానంతో చూస్తున్నట్లు అనిపించింది. నాకు తెలిసి తాను మొదట వెళ్లిన సంఘకుటుంబం బోధించిన ఇహలోక సేవకులతో నన్ను కూడా ఒకడిగా పరిగణించినట్లు అనిపించింది. నిజానికి ఆమెకు చాలా అల్పమైన క్రైస్తవ జీవితంను గురించి మాత్రమే అందిస్తున్నాను. ఏమై ఒక క్రైస్తవుడిగా జీవించడం చాలా కష్టంతోకూడుకున్నది అనుకున్నది కాబోలు. కానీ నేను దానిని చాలా సులభతరం చేయడానికి ప్రయత్నిస్తున్నాను.

## ■ వేదనలుఉన్న ఒక క్రైస్తవుడు

ఆసియాలోని ఒక చిన్న గ్రామంలో ఆకస్మాత్తుగా చిత్రమైన పుళ్ళతో తన ఒళ్ళంతానిండిపోయి బాధపడుతున్న ఒక పేద రైతు భార్యను నేను కలిశాను. కొన్ని వారాల నుండి చెప్పలేనంత బాధతో బాధపడుతుంది. డాక్టర్ వ్రాసి ఇచ్చిన ఏ మందు తన బాధను తగ్గించలేకపోయింది. ఒక రోజు వారి గ్రామమునకు దగ్గరగా ఒక ఆశీర్వాదాలు బోధకుడు మహాసభను ఏర్పాటు చేశారు ఆమె కుటుంబం అతని దగ్గరికి తనను తీసుకువెళ్లారు. అతని రోగములు మరియు రుగ్మతులు పాపంవలన కలుగుతాయని మరియు శరీర బలహీనతల నుండి స్వస్థపరచడం దేవుని చిత్తంఅని బోధించాడు. శారీరిక స్వస్థత అనునది ప్రతి విశ్వాసిపొందుకునే సర్వ స్వాస్థ్యముగా అడిగేది అని అతను బోధించ సాగాడు! అతడు ఎవరికైతే అధిక విశ్వాసం ఉంటుందో మరియు ఎవరైయితే కానుకలు అనే విత్తనమును విత్తుతారో వారు వెంటనే స్వస్థత పొందుకుంటారని బోధించాడు.

నిరాశతో ఉన్న ఈ పేద స్త్రీ ఎంత ఇవ్వగలదో అంత ఇచ్చింది. మరియు మన:పూర్వకంగా స్వస్థత పొందుకుంటానని "విశ్వాసం" ఉంచింది. మరియు ఆమె ఆశతో ప్రార్థన చేయడం మొదలు పెట్టింది. కానీ ఆమె స్వస్థత పొందలేదు ఎందుకు? ఆమెకు ఏమీ అర్థం కాలేదు. ఆమె దేవుని దృష్టిలో అర్హురాలు కాదేమో అనుకుంది తన విశ్వాసం దెబ్బతింది ఆమె దేవుని చేత విడువబడినట్లుగా భావించింది.

## ■ ఒక వృద్ధ క్రైస్తవురాలు

దేవుని గురించిన ఆలోచనలు చేత క్షోబ అనుభవిస్తున్న ఒక వృద్ధ క్రైస్తవురాలు నాకు తెలుసు. ఆమె తనకు జరిగిన చెడు సంఘటనలని కూడా అంతరంగమునందు దేవునికి విధేయత చూపడంలోని వైఫల్యంనకు దేవుని ఎసిన శిక్షవలననే జరిగినవని నమ్ముచుండేది. ఒకసారి ఒక సభకు వెళ్లవలసిందిగా దేవుడు తనకు చెప్పినట్లు భావించింది. కానీ ఆమె మరియు ఆమె భర్త అనారోగ్యంగా ఉండడంవలన వాళ్లు వెళ్ళలేక పోయారు. కొన్ని రోజుల తరువాత ఆమె జారిపడడం వలన తన చేయి విరిగింది అందుకు ఆమె ఇది ఖచ్చితముగా దేవునికి అవిధేయత చూపించడం వలన కలిగిన శిక్షగానమ్మింది. ఈ మంచి స్త్రీ భయంకరమైన ఆందోళనతో బ్రతుకుతుంది.

## ■ ఆసియాలో ఒక వ్యవసాయకుడు

ఇంతకు ముందుగానే ఫిలిపిన్స్‌లోని కోపముతో ఆందోళన చెందిన మరియు సంఘ కుటుంబ విషయమే తప్పుగా భావించిన ఒక క్రైస్తవ వ్యవసాయకుని గురించి వివరించాను. అతడు ఇలా వివరించాడు నా పొలం ప్రక్కన ఉన్న అన్యజనులపొలంలోని ఉల్లిపాయ పంట చక్కగా ఫలవంతముగా ఉంటే నా పొలంలోని ఉల్లిపాయ పంట నిస్సారంగాను మరియు పాడైపోయినట్లు ఎందుకు ఉందో నాకు అర్థం కావడం లేదు? దేవుడు పక్షపాతిలా ఉన్నాడు. నేను క్రైస్తవుని కాబట్టి దేవుడు నా ప్రక్కనవారి పంట కంటే ఎక్కువ నా ఉల్లిపాయ పంటను సమృద్ధిగా ఎందుకు చేయలేదు?

## ■ మెక్సికోలోని ఒక యవ్వనస్తుల గుంపు

మెక్సికోలోని ఒక యవనస్తుల గుంపును మందిర ప్రాంగణంలోని స్థలములో ఆటలు ఆడడాన్ని నిషేధించారు. మందిరం యొక్క పెద్దలు "ఇది పరిశుద్ధ స్థలం! మీరు ఆడుకోవాలని అనుకుంటే దేవుని మందిరమునకు దూరంగా వెళ్లి ఆడుకోండి" అని ప్రతిసారీ వారికి బోధించడం మొదలుపెట్టేవారు. సంఘము యొక్క నాయకులు మరియు ఆ సంఘంలోని యవనస్తులు ఆత్మీయత విషయమే సంక్షోభంలో పడిపోయారు. ఆ సంఘములో పెరిగి పెద్దవారైయిన యవ్వనస్తులు దేవుని నుండి తప్పిపోతున్నారు

ఈ కథలలోని ఒక్కొక్కరూ దేవునియందు నమ్మకం ఉంచడం అంటే ఏమనుకుంటున్నారు? వారి జీవితాలను దేవుడు ఏ విధంగా రూపిస్తాడని వారు అనుకుంటున్నారు?

## దేవుని గురించి ఏమని నమ్ముచున్నాము అనేది ప్రాముఖ్యం

నిస్సందేహంగా మన ఆత్మీయ రూపాంతరంను ప్రభావితం చేయు ఏకైక విషయం దేవుని గురించిన మన ఆలోచనలే. దేవుని గురించి నీవు ఏమని ఆలోచిస్తావో అది నీ జీవితమును ప్రభావితం చేస్తుంది. అది ఇతరులతో ఉన్న మీ సంబంధాలను కూడా ప్రభావితం చేస్తుంది. అది దేవునితో ఉన్న మీ సంబంధాన్ని కూడా

ప్రభావితం చేస్తుంది. **A.W. Tozer** చెప్పిన ఈ మాటలను జాగ్రత్తగా చదవండి.

మనసును మలుపు త్రిప్పుటకు మరియు నిరాకారం చేయుటకు ధర్మశాస్త్రం లేదా దేవుని యెదుట అనర్హులము అనే భావన కన్న మరి ఏది కూడా చేయలేదు. కొన్ని మత బోధనలలో దేవుడు క్రూరుడు మరియు కఠినుడుగా వారు నమ్ముతుంటారు. అందుకనే వారు చాలా ఉన్నతమైన బాహ్యానైతిక జీవితమును మంచిగా కొనసాగిస్తుంటారు. కానీ వారి నీతి కేవలం బాహ్యాశరీరమునకు మాత్రమే పరిమితమైనది. పరిసయ్యులు దేవుడితో జీవించడానికి అంత సులభమైన దేవుడు కాదు, అందుకనే ఆయన మతము భయంకరమైనది మరియు కష్టసాధ్యమైన మరియు ప్రేమ లేనిది........

దేవునితో జీవించడం సులభతరంఅని మనము నేర్చుకుంటే ఎంత బాగుంటుంది. ఆయన మన ఆకారమును గుర్తుచేసుకుంటాడు. మరియు మనము మన్ను అని ఆయనకు తెలుసు. ఆయన కొన్ని సమయాలలో గద్దించవచ్చు. ఇది సత్యము. కానీ గద్దింపు కూడా చిరునవ్వుతో చేస్తుంటాడు.[153]

## దేవుని విషయమై మూలాలో మనము ఏమని నమ్ముచున్నాము

- ఉద్యోగస్తులైన స్నేహితులు దేవుడు ఎల్లప్పుడూ నీతిమంతులను దీవించును మరియు పాపులను శిక్షిస్తాడని ఆలోచిస్తుంటారు. అందుకనే శ్రమలలో ఉన్నవారి స్నేహితుడిని పాపిగా తీర్పు తీరుస్తారు. మరియు అసహ్యించుకుంటారు
- రాజైయిన సౌలు దేవుడు దహనబలిని విధేయత కంటే ఎక్కువగా ఇష్టపడతాడని భావించాడు. అందువలన తన రాజ్యమును కోల్పోయాడు
- రాజైన దావీదు దేవుని ధర్మశాస్త్రము కేవలం సలహాలకోసమే అని అనుకున్నాడు. అందుకే ఉజ్జియాని చంపినందుకు దేవుడు అతని మీద కోపగించుకున్నాడు.
- పరిశయులు దేవుని ముందు కనపరచు అధిక క్రియలవలన పరిశుద్ధత వస్తుందని భావించారు. అందుకనే క్రియలకు మరియు దహనబలులకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు. కానీ ఆత్మీయంగా గర్విష్ఠులు మరియు దోషకులుగా మారారు.
- యేసుప్రభువు వారి సమయంలోని సామాన్య ప్రజలు విపత్తులు మరియు రోగము వ్యక్తిగత లేదా కుటుంబము యొక్క క్రియలవలన దేవుడు అనుగ్రహించే దేవుని శాపంగా భావించారు. అందుకే వారు పుట్టుక దోషములు మరియు కూలుతున్న దుర్గములను నిందిస్తూ బాధ్యులుగా చెప్పేవారు.[154]
- చివరకు శిష్యులు కూడా యేసుప్రభువు ఒక సేనిహిద్రియుడిగా నమేవారు, అందుకే వారి కుటుంబంలోని వారిని కాక ఇతర దైవికమైన పనివారిని పరిత్యాగించారు.

వాస్తవంగా దేవుని ఎలా నమ్ముతున్నాము! అనునది చాలా ప్రాముఖ్యము.

## <u>గొప్ప భావము</u>

ఈ పాఠములో మేము సహాయపడాలని అనుకుంటున్న ప్రశ్న ఏమిటంటే: దేవుని గురించి ఒక మంచి ఆలోచనను వృద్ధి చేయడం ప్రారంభించడం ఎలా? దేవునికి చెవియొగ్గె చెవులను మరియు దేవునిని స్పష్టంగా చూడగలిగే కనులను వృద్ధి చేయడం ఎలా?

153. https://dailytozer.wordpress.com/2021/09/01/god-is-the- most-winsome-of-all-beings

154. యోహాను 9;3, లూకా 13;2,5

దేవుడు నిత్యము ఏకరీతిగా ఉండువాడు. కానీ మన కనుదృష్టి అనేక మబ్బులచేత మూయబడినది. అవి: సాంప్రదాయం మరియు సంస్కృతి అనే మబ్బులు, భ్రమలు అనే మబ్బులు, పాపము అనే మబ్బులు, అహంకారమను మబ్బులు మరియు కొన్ని సమయాల్లో ఆత్మీయ దూషణలను మబ్బులు, మనము మన కుటుంబం చుట్టూ ఉన్న సంస్కృతి దేవుని గురించి అందించే సమాచారమును బట్టి మనలో దేవుని స్వరూపమును వృద్ధి చేసుకుంటూ ఉంటాము. నిజానికి మనం నేర్చుకునే ప్రతిది తప్పుకాదు, కానీ కొంత ఖచ్చితంగా దోషము ఉంది. అందుకనే ప్రతి ఒక్కరి జీవితంలో దేవుని రూపము ఏదో విధంగా తప్పుగా రూపొందించబడుతుంది. మన ప్రాణమునకు శత్రువైన సాతానుడు అది గమనిస్తున్నాడు. ఆత్మీయ రూపాంతరము దేవుని సత్య రూపమును చూడడానికి అడ్డగిసున్న ప్రతి ఆటంకమును తొలగించుటకు సహాయపడుతుంది.

నేను చిన్న పిల్లవాడిగా ఉన్నపుడు కొంతకాలం మా ÅÆ³ T+‹ + U.S.లోని అందమైన నగరం అయినా వాషింగ్టన్ నగరంలో నివసించేవారము. ఆ రోజుల్లో జరిగిన సంఘటనలలో నాకు గుర్తున్న, నాకు చాలా ఇష్టమైనది రైనిర్ పర్వతమును సందర్శించడం, అది 4392 మీటర్ల గొప్ప ఎత్తయిన పర్వతము దాని శిఖరమును పగటివేళ సమయంలో ఒక వంద మైళ్ల దూరం వరకూ కూడా చూడగలము

ఒకరోజు మా నాన్నగారు మా కుటుంబము రైనిర్ పర్వతం దగ్గరకు తీసుకువెళ్లారు. మబ్బులు ఎక్కువగా కమ్మడం వలన పర్వతం దగ్గరగా ఉన్నా మేము దాన్ని శిఖరముల సరిగ్గా చూడలేకపోయినా అందుకు చాలా నిరుత్సాహానికి గురయ్యాము. నాకు బాగా గుర్తుంది నిరాశతోమా వెంగన్ నుండి వెనుక ఉన్న కిటికీ దగ్గర కూర్చుని ఆ పర్వతంవైపే కొంతవరకైనా కనబడక పోతుందా అని కూర్చున్న అకస్మాత్తుగా మేఘాలన్నీ విడిపోయాయి. మరియు అది ఎలా ఉందంటే, అది మాటల్లో చెప్పలేని గొప్ప విషయం! ఈరోజుకి కూడా పర్వతం యొక్క అందమును మరియు నీలి రంగు ఆకాశంలో కలిసి పోతున్నట్లుగా మేము ఉన్న ప్రాంతమునకు రెండు కిలోమీటర్ల ఎత్తులో ఉన్న ఆ దృశ్యములు చాలా అందంగా అనిపిస్తుంది.

విశ్వాసుల జీవితంలో మబ్బులన్నీ మాయమైపోయి దేవుని సత్య రూపమును చూడగలిగిన ఎడల ఎంత అద్భుతమైన రోజు అది. యేసులో అందముగా మరియు ఎంతో సంపూర్ణముగా దేవుడు_బయలు పరచబడెను.

ఈ పాఠ్య భాగంలో దేవునిని గురించిన మంచి ఆలోచనలు విభిన్న మార్గములలో రూపించడం గురించి స్పష్టంగా నేర్చుకొన్నబోవుచున్నాము.

(1) దేవుడు తనను గురించి తాను బయలుపరచిన వాటిని ధ్యానించుట ద్వారా ముఖ్యంగా తన సృష్టి నైపుణ్యంలో మరియు లేఖనముల సత్యము చేత మన మనసును నింపుకొనకపోతే మన మనసులో ఉన్న పాపము యొక్క చెడు ఆలోచనలను తొలగించడం కష్టం. నిర్మలమైన దేవుని వాక్యమను గాలిచేత మనలను కమ్ముకున్న ప్రతి చెడ్డ మేఘము తొలగించబడతాయి.

(2) మన ఆలోచనలు యేసు మీద నిలుపుట ద్వారా, దేవుని సంపూర్ణ స్వారూప్యము యేసునందు తన్నుతాను బయలుపరుచుకున్నాడు.మనకు మనము దేవునిని చూడడానికి, బోధించడానికి, మరియు యొక్క విమోచన కార్యము కొరకు సిద్ధపరచుకుంటున్నాము.

(3.) వ్యక్తిగతంగా దేవునితో స్వానుభవంతో ఆయనతో నడవడంవలన అధికము నుండి అధికమునకు ఆయన

తన సుందర స్వరూపము బయలుపడుచున్నది అని మనము నేర్చుకొన్నగలము. పూర్వము దేవుడు తనతో ఏర్పడినా బంధమునుబట్టి తనను గురించిన సత్యమును బయలుపరచుటకు నిర్ణయించుకొనేను. అప్పుడు మనము అనుదిన ఆలోచనలను నియంత్రించగలము మరియు ఆయన బయలుపరచిన సత్యమునకు విధేయులుగా చేస్తుంది.

<u>పాఠం</u>

## 1. దేవుడు తనను తాను బయలుపరచు కొనుట ద్వారా దేవుని గురించిన మంచి అవగాహన మొదలవుతుంది

దేవుడు మనుషులకు తనను తాను అనేక మార్గాలలో బయలుపరచుచున్నాడు. ఆయన సృష్టించిన మరియు నిలబెట్టిన ప్రపంచములోని అందాలు మరియు అద్భుతాలలో ప్రతిరోజు తనను తాను బయట పడతాడు ఆకాశములు మరియు ఆయన చేతి క్రియలు ఆయన మహిమను కనుపరుస్తూంది.[155] భూమి యొక్క మనోహరమైన నిన్న జీవులు, గంభీరమైన పర్వతములు మరియు పారుతున్న జలపాతములు సంపూర్ణ సముద్రములు మరియు సమృద్ధికరమైన మొక్కలు, చక్కనైన నిర్మాణము మరియు మనోహరమైన ప్రతి రహస్యము ఆయన వివేకమును[156] ఆయన శక్తిని మరియు ఆయన దైవ స్వభావమును[157] వివరించును. యేసు యొక్క మనస్సు కూడా ఆయన నిర్మించిన లోకము చేత విస్మయమొందింది. అది పదేపదే ఆయన బోధలలో వివరించారు[158] కానీ ఈ పాఠ్య భాగములో దేవుని యొక్క సంపూర్ణ ప్రకటనను గురించి అధికముగా చూడబోతున్నాము

### A.ఆయన సద్గుణములు ద్వారా లేఖనములో తనను తాను బయలు పరచుకొనెను.

దేవుడు తనను తాను నిర్వచించిన మార్గములను అధ్యయనం చేయడం చాలా ప్రాముఖ్యం. ఈ క్రింద ఇవ్వబడిన వాక్యము భాగములను ఉదాహరణగా తీసుకోనుము

"అతని యెదుట యెహోవా అతని దాటివెళ్లుచు యెహోవా కనికరము, దయ, దీర్ఘశాంతము, విస్తారమైన కృపాసత్యములుగల దేవుడైన యెహోవా."[159]

ఈ వాక్య భాగము మహిమ గల దేవుని సద్గుణములను వివరించు కొన్ని విషయాలను కనుగొనుటకు లేఖన భాగంలోని ఒక విలువైన భాగము. ఈ వాక్యభాగములో దేవుడు స్నేహితుడైన మోషే[160] దేవుని మహిమను చూడగోరెను. ఇది ధైర్యంతో కూడిన ఒక అభ్యర్థన. దేవుడు "ఆయన నా మంచితనమంతయు నీ ఎదుట కనుపరచెదను. యెహోవా అను నామమును నీ ఎదుట ప్రకటించెదను ...... నా మహిమ నిన్ను దాటి వెళ్ళుచుండగా ఆ బండ సందులో నిన్ను ఉంచి, నిన్ను దాటి వెళ్ళు వరకు నా చేతితో నిన్ను కప్పెదను.[161] అయినను మోషే దేవుని వెనుక భాగములోని కొంత చూశేను గాని, ఆయన సంపూర్ణ మహిమను

---

155. కీర్తనలు 19;1
156. కీర్తనలు 104;24 ,ఈ అధ్యాయం మొత్తం దేవుని సృష్టికర్తగా మరియు ఈ లోకాని కాపాడే వ్యక్తిగా అందంగా చిత్రీకరించబడింది.
157. రోమీయు 1;20
158. ఒక ఉదాహరణగా మత్తయి 6;26 29
159. నిర్గమ 34;6
160. నిర్గమ 33;11
161. నిర్గమ 33;19,22

ఆయన ముఖమును ఆ రోజు చూడలేదు[162] అయినప్పటికీ దేవుని యొక్క ప్రత్యక్షత ఎంతో పరిశుద్ధమైనది మరియు అందమైనది మరియు మోషేను" మోకరించి తన తలను నేలకు వంచి ఆరాధించేలా" చేసింది. ఆ తదనంతరం మోషే దూరంగా పారిపోకుండా దేవుని ఈ దర్శనం తన ప్రజలతో దేవుడు తోడుగా ఉండవలసిందిగా బ్రతిమిలాడేలగా చేసింది.

"మా దోషమును పాపమును క్షమించు"అని మరియు మమ్మును నీ స్వాస్థ్యముగా చేసుకోనుమనెను.[163] మోషే ఈ దేవునికి సొంతమైపోవాలి అని అనుకున్నాడు.

దేవుడు సీనాయి పర్వతం మీద మోషేకు ప్రత్యక్షపరిచిన దేవుని సద్గుణాలను ప్రార్థన పూర్వకంగా అనుసరిస్తూ నీ ప్రతిస్పందనగా నిన్ను నీవు ప్రశ్నించుకుంటూ, నా మనసులో మరియు హృదయములో నేను తెలుసుకున్న దేవుడినేనా మోషే చూసిన దేవుడు?

### 1. ప్రభువు- యాహువె

మోషే దేవుడు ప్రభువు, ప్రభువు దేవుడు అని నేర్చుకున్నాడు. ప్రభువు అని ఆంగ్ల భాషలో ప్రథమ శ్రేణి అక్షరాలతో వ్రాయబడిందో, అప్పుడు అది ఇశ్రాయేలీయుల దేవుని యొక్క వ్యక్తిగా పేరు, - యాహువెను సూచిస్తుంది. యాహువే అనగా ప్రేమించే, అనుగ్రహించే, కాపాడే మరియు ఆయన స్వాస్థ్యము క్రమపరచు దేవుడు.

### 2. కనికరం కలవాడు లేదా దయాళుడు

యాహువె యొక్క మొదటి గుణము కనికరము గల దేవుడు అని వ్రాయబడియున్నది. అందుకు అర్థం ఆయన స్వచ్ఛమైన మనసుతో మానవులను గురించి జాగ్రత్త వహించండి. మరియు వారి పై దయ మరియు కనికర గుణములతో వారిని ఆదరించును

### 3. కృపా సంపన్నుడు

రెండవది యాహువె తనకు తాను "కృపా సంపన్నుడిగా" అభివర్ణించాడు. అందుకు అర్థం ఆయన ప్రజలకు వారు పొందుటకు అర్హత లేని వాటిని వారి కొరకు అనుగ్రహించును మరియు ప్రజల పక్షముగా ఆశించిన వాటికంటే అధికముగా వారికి అనుగ్రహించును

### 4. కోపగించుటలో నిదానించువాడు.

మూడవది యాహువె తనకు తాను "కోపగించుటకు నిదానించువాడు" అని వివరించాను. అందుకు అర్థం ఏమిటంటే అసంతృప్తికరమైన మరియు వైఫల్యమైన విషయాలలో ఆయన సమానము కలిగినవాడు ఆఖరికి వారి నైతిక వైఫల్యాలలో కూడా సహనం కలిగినవాడు. యాహువె రెండవ అవకాశం కలిగించే దేవుడు.

### 5. ప్రేమామయుడు

నాలుగవది యాహువె తనకు తాను "ప్రేమ"యందు అమితమైన గొప్పవాడు అని భాషాంతరము. 'హిసేద్' అనే హెబ్రీ పదమునకు ప్రేమ**(NIV)** మరియు మంచితనము**(NKJV))** అని అనువాదం చేయబడింది. ఇది దేవుని ప్రేమగా 175 సార్లు బైబిల్‌లో వాడబడింది. అది ఆయన యొక్క యోగ్యమైన, నిశ్చలమైన ప్రేమ

162. నిర్గమ 33;23

163. నిర్గమ 34;9

మరియు వాత్సల్యమును గురించి మాట్లాడుతుంది. ఈ పదము నిబంధన బంధములోని ఒక వ్యక్తి మరో వ్యక్తిపై కనుపరిచే కనికరము, శాశ్వతమైన, ప్రేమ ఆరాధనను గురించి మాట్లాడుతుంది. ఏది ఏమైనా ఐశ్వర్యవంతులు మరియు నమ్మదగని మనుష్యులు దేవునితో సంబంధం కలిగిన వారిలో ఉండవచ్చు. అయినను ఆయన అన్ని పరిస్థితులలోనూ మరియు ప్రతి నిత్యము సంపూర్ణముగా ఆయన వాగ్దానములకు విశ్వాసనియుడు.

### 6. సత్యవంతుడు.

ఆయన తనను తాను సత్య సవృదిగల వానిగా వివరించాడు. దానికి అర్థం ఆయన ఏమి చెప్పినా అది సత్యం, నమ్మదగినది, మరియు జీవితపర్యంతము మరియు మరణకరమైన వాటియందు లేదా నిజముగా నిత్య జీవము నాకు మరియు మరణము వరకు నమ్మదగినవాడు ఆయన.[164]

దేవుని సద్గుణాలను ధ్యానం చేయుటకు మరియు నీ మనసులో ఉన్న దేవుడిలాగా ఈయన ఉన్నాడా అని ఆలోచించండి. మోషేతో దేవుడు జరిగించినట్లుగా నీకు ఆయన అద్భుతంగా కనిపిస్తున్నారా?

## 2. దేవుడు తనను తాను ప్రత్యక్ష కొనిన యేసు వైపు మనము చూడడం మీద ఒక మంచి అవగాహన అనేది ఆధారపడి ఉంటుంది

### A. ఏసు దేవుని యొక్క మహిమయైయున్నారు

యోహాను1:14-18 జాగ్రత్తగా చదవండి.

ఈ భాగములో యోహాను మోషే దేవుని యొక్క మహిమను చూడలేకపోయాడు మరియు అతను చూడడానికి అనుమతించబడదు. మనము యేసు యొక్క ప్రత్యక్ష తద్వారా దేవుని మహిమను చూడగలిగాము అని చెప్పను

ఆ వాక్యము (వాక్యము దేవునియొద్ద “ఉండెన వాక్యము” దేవుడై “యుండెను.[165]) శరీరధారియై కృపా సత్య సంపూర్ణుడుగా మనమధ్య నివసించెను. మనము ఆయన మహిమను కనుగొంటిమి........ ఆయన పరిపూర్ణతలో నుండి మనమందరమూ కృప వెంబడి కృపను పొందితిమి. ఎన్నడును ఎప్పుడైనను దేవుని చూడలేదు. తండ్రి రొమ్మున అనుకోని ఉన్న అద్వితీయ కుమారుడే ఆయనను బయలు పరచెను.[166]

ఈ వచనములో యోహాను దిగ్భ్రాంతి కలిగించే సత్యమును బోధిస్తున్నాడు. అది యేసు దేవుని యొక్క మహిమ యొక్క సంపూర్ణ ప్రత్యక్షత మరియు యేసు తండ్రి యొక్క కుడిపార్శ్వమున కూర్చుని ఉన్న వారు లేదా తండ్రితో లీనమైయున మరియు తండ్రిని క్షుణ్ణంగా తెలిసినవారై తండ్రిని గురించి మనకు తెలియజేయడానికి వచ్చెను. కేవలం ఆయన గురించి తెలిసిన వానిగా కాదు కానీ ఆయన గురించి క్షుణ్ణంగా తక్షణమే తెలిసిన వానిగ వచ్చేను.

సువార్తలలో తండ్రి అనే పేరు సంపూర్ణంగా బయలుపరచబడింది. క్రొత్త నిబంధన క్రీస్తునందు విశ్వాసము ద్వారా దేవుడు మనకు తండ్రి. తండ్రియె యేసుఅని తెలియజేస్తుంది. తండ్రి అనే దేవుని పేరు కేవలం15 సార్లు పాత నిబంధనలలోనూ వాడబడింది, కానీ 245 సార్లు కొత్త నిబంధనలో వాడబడింది! తండ్రి

---

164. Stuart. D.K. (2006). Exodus(Vol. 2,pp.715-716). Nashville: broadman & Holman Publishers.

165. యోహాను 1;1

166. యోహాను 1;1, 14,16,18

అనే దేవుని పేరు దేవుని సంరక్షణ ప్రేమ,పోషణ, క్రమశిక్షణ మరియు మన ప్రార్థనలో దేవునిని పలికే విధానము గురించి ప్రాధాన్యం ఇస్తుంది. యేసు ద్వారా తండ్రియైన దేవుని సహవాసమునకు మనము తెబడియున్నాము.[167]

యేసునందు దేవుడు ఆయన నామముల కంటేను మరియు సద్గుణాల కంటే అధికముగా అనుగ్రహించెను. తనను తాను అర్పించుకొనెను. మనము ఆయనను మన కన్నులతో చూడ కలుగుటకు, చెవులతో వినగలుగుటకు మరియు మనను చేతులతో తాకగలుగుటకు ఆదిక్యతను అనుగ్రహించెను.[168]

## B. యేసు దేవుని స్వభావమును స్పష్టంగా దృశ్యపరిచెను.

అంధకారంలో నుండి వెలుగు ప్రకాశించును గాక అని పలికిన దేవుడే తన మహిమను గూర్చిన జ్ఞానము యేసుక్రీస్తునందు వెల్లడి పరచుటకు మా హృదయములలో ప్రకాశించెను.[169]

'తన మహిమను గూర్చిన జ్ఞానము యేసుక్రీస్తునందు వెల్లడి పరచుటకు' అనే వాక్యము యొక్క అర్థం గురించి మిరు ఎమనుకుంటున్నారు ?

యేసునందును దేవుని యొక్క ప్రతి గుణమును, ప్రతి శ్రేష్ఠతను విశ్వాసుల అందరికి హృదయాలలో ప్రకాశింప చేశాను. అనే వచనం యొక్క అర్థం ఏమిటి? త్రియేక దేవుని యొక్క మహిమ యేసునందు రక్తమాంసములుగా ప్రత్యక్షమాయెను.

యేసునందు దేవుడు సంపూర్ణంగా ప్రత్యక్షపరచబడును అని అర్థం చేసుకొనుట ఆత్మీయ రూపాంతరంనకు మన జీవితంలో ప్రేరణ కలిగించే అతి ప్రాముఖ్యమైనదని మనము సంపూర్ణముగా గ్రహించవలెను ఎందుకు? ఎందుకంటే దేవుడు మరియు ఆయన ఆలోచనల విషయమై అగమ్యగోచరంగా ఉన్న సమయాలలో సమాధానం కొరకు యేసు యొక్క జీవితము మరియు బోధన వైపు తిరిగి నేర్చుకొన గలము. జ్ఞానము పొందగలము

దేవుని యొక్క సంపూర్ణ ప్రత్యక్షత తన సృష్టిలో కానీ, ఆయన నామములలో కానీ, లేదా ఆయన చేతులలో గాని లేదు. అవన్నీ అద్భుతములు మరియు దేవుని సత్య ప్రత్యక్షత లు కానీ దేవుని యొక్క పరిపూర్ణ ప్రత్యక్షత ప్రభువైన యేసుక్రీస్తు అను వ్యక్తిలోనే ప్రత్యక్షమాయెను. ఈ అద్భుతమైన సత్యమును ఎవరు నిజముగా గ్రహిస్తారో మరియు స్వీకరిస్తారో వారు స్వాతంత్రతను, స్వస్థతను, మరియు పరిపూర్ణత అను మార్గములో నిలిచియుండును

సమస్త విషయములలో దేవుడు ఏమై ఉన్నా అది యేసు కూడా దేవుని యొక్క సమస్త గుణములు కూడా సుగుణములు వంటివి. దేవుని యొక్క అన్ని నామములు యేసు యొక్క నామములే. యేసు ఏమైయున్నాడో దేవుడును అదియే ఉన్నారు. దేవుడు అను అంశము నా మనసులో ఉంది అనే వ్యక్తి విమోచన క్రియకు మరియు ప్రభువైన యేసు క్రీస్తు యొక్క బోధలకు అనగా దేవుని వాక్యములో చెప్పబడిన వాటితో సమానం కాదు. అది దేవుని గురించి కల్పితమైనదే.

పాత నిబంధన దేవుడు మరియు కొత్త నిబంధన దేవుడు ఇద్దరూ ఒక్కరే. కానీ దేవుని పుట్టుకలోనూ కేవలం సువార్తలోనే దేవుని గురించి స్పష్టంగా అర్థం చేసుకోనగలము.

---

167. మత్తయి 7;11, యాకోబు 1;7, హెబ్రి, 12;5 11, యోహాను 15;6, 16;23, రోమీయు.8;14 17, గలతి. 4;4 7, ఎపేస్సి 2;18,3;15, 1 థేస్స. 3;11

168. 1 యోహాను 1;1

169. 2 కోరింధి4;5

యేసు దేవుడు పవిత్రమైన ప్రేమ కలవాడని ప్రత్యక్షపరుస్తున్నాడు. అనగా ఆయన మంచివాడు, శాంతమూర్తుడు, నమ్మదగినవాడు, దయాలుడు, విశ్వాసనియుడు, పరిశుద్ధమైనవాడు, న్యాయమూర్తి మరియు ఇంకా అనేకమైయున్నాడు.

నీ జీవితంలో రూపాంతరపు ప్రభావమును గురించి ఆలోచించుటకు కొంత సమయం తీసుకొనుము. నీ కుటుంబము, సంఘము, మరియు సంస్కృతి దేవుని గురించిన అవగాహనను మార్చిందని మీరు అనుకుంటున్నారు? నా కుటుంబం లేదా సంఘము యొక్క దేవుని గురించి బోధ, యేసు యొక్క జీవితము మరియు బోధలకు సమానముగా లేవని అనుకుంటున్నావా?

## C. మన దేవుని యొక్క ప్రాముఖ్యత

నేను ఇతర దేశములకు వెళ్ళినప్పుడు నాకు ఒక వ్యాఖ్యాత అవసరం. ఎందుకంటే? ఇతరుల భాషలు సరిగ్గా అర్థంకావు అని కాదు, కానీ భాష నాకు అర్థం కాదు గనుక నా మెదడు ఇతర విభిన్న భాషలను మరియు బావవ్యక్తములను అర్థం చేసుకోవడం, వాటిని వ్యాఖ్యానం చేయడం నేర్చుకోలేదు. అందుకనే వారు అర్థం చేసుకొని, నాకు వివరించడానికి ఒక వ్యాఖ్యాత అవసరం. నేను కనుగొన్న మంచి వ్యాఖ్యాతలు ఎవరంటే? నా యొక్క సంస్కృతిని మరియు భాషను అర్థం చేసుకునే వారు కాదు. కానీ నేను అర్థం చేసుకోవాలని అనుకునే ప్రజల యొక్క భాష మరియు సంస్కృతి తెలిసిన ఆ ప్రాంతపు వారు మాత్రమే ప్రాంతీయ బోధకులు అర్థం చేసుకోగలరు. మరియు వారి సంస్కృతిలో వ్యాఖ్యానించ గలరు. ఆ విధంగా బయట నుండి వచ్చిన ఇతరులు చేయలేరు. అదేవిధంగా దేవుని ప్రవక్తలు యాజకులు మరియు కీర్తనకారులు దైవికంగా దేవుని యొక్క స్వభావమును మార్గములను మరియు చిత్తమును వివరించుటకు ప్రేరేపించబడిరి. వారు వారి సామర్థ్యం కొలది చేస్తారు. కానీ దేవుడు మాత్రమే తనకు తనను గురించి సంపూర్ణంగా బయలుపరచగలడు మరియు వివరించగలడు. అందుకనే యేసు దైవమానవుడును, పరలోకపు ప్రాంతీయుడై వచ్చేను. ఆయనలో మరియు ఆయన ద్వారా దేవుడు అత్యంతగా వినకలిగాడు, చూడగలిగాడు మరియు రక్తమాంసములతో తాకగలిగాడు. ఆయన ద్వారా మాత్రమే పాపి అయిన మానవుడు దేవునితో సమాధానం పొందగలడు పొందగలడు.

### <u>ఒక వ్యక్తిగత ప్రయాణం</u>

క్రీస్తు ఆత్మీయ రూపాంతరము అనే గ్రామము ఒక క్రమ క్రమముగా పునఃస్థాపించుచు నాశనకరమైన చిత్రములను మరియు ఆలోచనలను యేసు యొక్క చిత్రములతో మరియు ఆలోచనలతో మనసులో నింపును.''[170]

ఒక అద్భుతమైన దైవికమైన క్రమములో పెరగడం నాకెంతో ఆశీర్వాదకరంగా భావిస్తున్నాను. నా బాల్యం అంతా కూడా మంచితనముతో దైవసేవకులతో, నన్ను ప్రేమించిన నా తల్లిదండ్రులు కూడా దేవుని వాక్యము ద్వారా ఉపదేశించారు. మరియు అనుసరించడానికి అనేక అద్భుతమైన ఉదాహరణలు చెప్పేవారు. అనుకోకుండా ఒక యవ్వనస్తుడుగా కొంతమంది బోధకులు మరియు ఉపదేశికులు నేర్పిన సంగతులు సువార్తలను వక్రీకరించారు. వారి సందేశాలు నాకు సందేహాలను కలిగించాయి. బైబిల్‌లో ఉపదేశకుల యొక్క

---

170. Quote by Dallas willard in :James Bryan Smith, The Good and Beautiful God(Downers grove, 111: InterVarsity Press,2009). 75.

అవిశ్వాసం మరియు ఆధ్యాత్మిక అభద్రతా భావం, పాపము మరియు వాటి పరిణామాలను గురించిన తప్పుడు బోధవలన కొన్ని శ్రమలు కూడా కలిగినవి.

నాకు గుర్తుంది నేను దేవునితో నడవడం ప్రారంభించిన ప్రారంభదినాలలో దేవునితో "తండ్రి ఈ మాటలతో మరియు తలంపులవలన నాకు ఏమీ అర్థం కావడంలేదు. మా సంఘము ఒకటి బోధిస్తుంది. మరియు ఇతర సంఘములు మరొకటి బోధిస్తున్నాయి. ఒక బైబిలు ఉపదేశకుడు ఒకటి బోధిస్తుంటే, మరొక ఉపదేశకుడు మరొకటి అతనికి వ్యతిరేకముగా బోధిస్తున్నాడు. ఎవరు సత్యందేవా? నేను సత్యమును తెలుసుకోవాలని అనుకుంటున్నాను? అని ప్రార్థించాను

ఈ విధంగా జవాబులను వెతుకుతున్న సమయంలో ప్రధానముగా నా మీద దేవుడు ఈ లోకములోనికి తన కుమారుడిని పంపించడానికి గల ప్రథమ కారణము గురించిన అరుణోదయము నాలో దేవునిని గురించిన ప్రతి సందేహాన్ని తుడివేస్తూ ఉదయించడం మొదలయ్యింది. చిన్నతనం నుండి యేసు దేవుడని నేర్చుకున్నాను. కానీ యేసు దేవుడు ఏమైయున్నాడో బయలుపరచడానికి వచ్చాడని సంపూర్ణంగా అర్థం చేసుకోలేకపోయాను. పరిశుద్ధాత్మ దేవుడు తక్షణమే నా హృదయంలో కొన్ని వాక్య భాగాలను క్రింద ఇవ్వబడినని ఉంచెను.

> నన్ను చూచినవాడు తండ్రిని చూచి యున్నాడు గనుక తండ్రిని మాకు కనపరచు మని ఎలా చెప్పుచున్నావు?[171]
>
> ఆయన అదృశ్య దేవుని స్వరూపి యై సర్వసృష్టికి ఆది సంభూతుడైయున్నాడు.[172]
>
> ఆయన యందు సర్వ సంపూర్ణత నివసింప వలెనని తండ్రి అభిష్ట మాయేను.[173]

చివరగా యేసు నిజముగా శరీరధారైయినా దేవుడని. దేవుని యొక్క సంపూర్ణ మరియు అంతిమ ప్రత్యక్షత అని మరియు దేవుడు మరియు ఆయన మార్గాలను అర్థం చేసుకొనుటకు సహాయపడే వాడు ఆయనే అని నేను నమ్ముటకు సరిపోలిక నాలో ప్రారంభమైయ్యింది. ఇప్పుడు దేవుడు క్రమేపీ బైబిల్ చరిత్ర అంతటి ద్వారా తనను తాను బయలు పరుచుకున్నటి నేను అర్థం చేసుకోవడం ప్రారంభించాను. యేసు అప్పుడు మరియు ఇప్పుడు శరీర రక్తమాంసములో సంపూర్ణము మరియు పరిపూర్ణమైన దేవుని ప్రత్యక్షత.[174]

నాకు అర్థం అయ్యింది ఏమిటంటే? పాత నిబంధన చరిత్ర ద్వారా దేవుడు మానవులందరికీ ఆయనను గురించి బోధించెను. మరీ ముఖ్యంగా ఆయన విమోచన ప్రేమను గురించి తెలియజేసెను. ఆయన లోకము యొక్క సృష్టి ద్వారా ఏదోను వనములో సాయంకాలమున ఆదాము మరియు అవ్వతో ఆయన సహవాసం ద్వారా పాపంలో పడిన తరువాత కూడా రక్షకుని గురించిన వాగ్దానము ద్వారా, దేహములను కప్పు కొనుటకు దేవుడు అనుగ్రహించిన చర్మపు వస్త్రం ద్వారా, ఒకే ద్వారం కలిగిన నోవాహు ఓడ ద్వారా, అబ్రహాము మరియు అతని వంశమువారికి దేవుడు చేసిన నిబంధన ద్వారా, బానిసత్వం నుండి ఎఱ్ఱ సముద్రము ద్వారా, ఆయన ఎన్నుకొనిన ప్రజలను విడిపించుట ద్వారా, సీనాయి పర్వతం మీద ఆయనయొక్క అద్భుతమైన దర్శనము ద్వారా ,ఆయన పరిశుద్ధ ధర్మశాస్త్రం ద్వారా, విమోచన చిహ్నములతో అభిషక్తులేయిన యాజకులతో, రక్తంతో కూడిన దహనబలు లతో మరియు మహిమతో నింపబడిన అందమైన మందస గుడారము ద్వారా, అవిధేయులుపై తీర్పును ప్రకటించడం ద్వారా, ఆయన అద్భుత కార్యములైన మన్న ఆహారము మరియు

---

171. యోహాను 14;9

172. కొలస్సి 1; 15

173 కొలస్సి 1;19

174. హెబ్రి 1;1,4

కొట్టబడిన బండ నుండి త్రాగుటకు నీరు అందించుట ద్వారా, దేశములపైన ఆయన అనుగ్రహించిన జయములు ద్వారా, వాగ్దాన భూమి ద్వారా, మరియు ఆయన తీర్పు మరియు ఇశ్రాయేలీయులలోని ఆయన ప్రవక్తలు మరియు కీర్తనకారులు ద్వారా, ప్రకటించిన నిరీక్షణ ద్వారా, సర్వ సృష్టితో ఆయన మాట్లాడెను. దేవుడు మాట్లాడిన ప్రతిసారీ కూడా ఆయన పాపి అయిన మానవునిని పాపరహితుడై పడిపోయిన వారిని విడిపించేడి మరియు దేవునితో సత్‌సంబంధాలను పునరుద్ధరించేడి రక్షకుని వైపు చూపించేను. అందుకనే బైబిల్‌లోని ఏ విషయమునైనా అర్థం చేసుకోవాలని అనుకుంటే అందుకు గల ఏకైక మార్గము యేసును తెలుసుకొనుటయే. సమస్తమును మరియు సర్వజనులు చూసేది యేసుని ఒక్కడినే. ఆయనే సమస్తమునకు ఆదియును మరియు అంతమునైయున్నారు.

**యేసు నిజంగా దేవుని యొక్క పూర్తి మరియు చివరి ద్యోతకం, మరియు దేవుణ్ణి మరియు అతని మార్గాలను అర్థం చేసుకోవడంలో సహాయపడటానికి నేను అతనిని విశ్వసించగలను అని అది చివరకు మునిగిపోయింది.**

ఒక యవ్వనస్తుడినైనా నాకు యేసుప్రభువు గురిగా మారినప్పుడు కొద్దికొద్దిగా కలవరము అనే మబ్బులు తొలగిపోవడం మొదలైయ్యింది. పరిశుద్ధాత్మ దేవుని సహాయంతో నేను విను ప్రతి బోధను పరిశీలించడం మొదలుపెట్టాను. అదే విధముగా దేవుని గురించిన అవగాహన విషయమై ఈ బోధ మరియు విశ్వాసము యేసు ప్రత్యక్షపరిచిన దేవునిని గుర్చిన సత్యముతో సమానముగా ఉన్నదా?[175]అనే ప్రశ్నతో ప్రారంభించేవాడిని. నాకు నేనుగా రెండు వేల సంవత్సరాలకు ముందు యేసును అనుసరించిన శిష్యుల యొక్క ఆంతర్యము ఏంటి? అని ఇప్పుడు యేసును అనుసరించడంలోని ఆంతర్యమేమిటి? అని ప్రశ్నించుకొనే వాడిని కొద్దికొద్దిగా కలవరము మనుషుల యొక్క విరుద్ధపు మాటలు నా నుండి తొలగిపోవడంమొదలయ్యింది. మరియు నాకు కాపరి యొక్క స్వరము వినడం మొదలైయ్యింది. దేవుని కృప చేత మరియు దైవజనులు యొక్క యోచన బోధనవలన యేసును అనుసరించడంలోని అందమైన జీవితమును మరియు నిష్కాపట్యమును పునఃవ్యవస్థీకరించడం మొదలుపెట్టాను

## D. యేసు యొక్క వృతాంతములలో ప్రత్యక్షపరచబడెను.

దేవుడు ఏమైయున్నాడు అని మనం అర్థం చేసుకొనడానికి ఒక చక్కని రూపమును సువార్తలలోని యేసు యొక్క వర్ణనలు సహాయపడతాయి. ఒక వర్ణనలో ఆయన పాపులతో కలిసి భోజన బల్లపంచుకోవటం చూడవచ్చు. మరొకచోట భయమూ లేకుండా చిన్న పిల్లలు ఆయన ఒడిలో సంతోషంగా కూర్చోవడం మనము చూడగలము. మరొకచోట ఆయన భారముతోనూ మరియు తడిసిపోయిన తన శిష్యుల కోసం సముద్రపు ఒడ్డున ఇసుకలో చేపలను కాల్చడం మనము చూడగలము. యేమాయి గ్రామమునకు వెళ్లి మార్గములో ఇద్దరి శిష్యులతో కలసి నడుస్తూ వారికి బోధించడం గురించిన బైబిల్ వర్ణన అంటే నాకు చాలా ఇష్టం. పస్కా వారంలో జరిగిన అనేక సంఘటనలు ఆయన శిష్యుల యొక్క పాదాలు కడగటం, రొట్టెను విరవడం మరియు ద్రాక్షారసమును పోయ్యడం, తోటలో మోకాళ్ళు వేసి ప్రార్థించడం, ఆయనను అవమానించేవారి ముందు మౌనంగా నిలబడడం మరియు ఇష్టపూర్వకంగా సిలువపైన వేలాడడం ఈ ప్రతి సంఘటనలు దేవుడు తన విమోచన ప్రేమను గురించి ఎంతో చెబుతున్నవి.

యేసు యొక్క వృత్తాంతములలోని దేవుని గురించి స్పష్టంగా నేర్చుకున్నా ప్రతిదీ దేవునిని గురించిన

175. Adapted from JamesSmith, The Good and Beautiful God (Downers Grove: Inter Varsity Press),24

అతి ప్రాముఖ్యమైన విషయాలను మనము నేర్చుకుంటాము.

- ♦ దేవుడు పాపులను ప్రేమిస్తాడని యేసు తెలియజేసెను.
- ♦ దేవుడు దయాళుడు అని యేసు తెలియజేసెను.
- ♦ దేవుడు కఠినాత్ముడు కాదని, ఆవేశపరుడు కాదని, జాలిలేని వాడు లేదా ఆయన శిష్యులు విఫలమైనప్పుడు కోపగించుకునే వాడు కాదు అని యేసు బయలుపరిచెను.
- ♦ నిజమైన యేసు యొక్క శిష్యుడు అనగా అతను లేదా ఆమె తన సిలువను ఎత్తుకుని అనుదినము ఆయనను అనుసరించే వారే అని యేసు బయలుపరిచెను.
- ♦ ఆయన పిల్లల పట్ల దేవుని యొక్క ప్రేమ, నిరుపాధికమైనదని యేసు బయలుపరిచెను.
- ♦ రక్షణ సంపాదించుకునేది కాదు. అది దేవుని కృప చేత విశ్వాసము ద్వారా ఆయన యందు పొందుకొనగలమని యేసు బయలుపరిచెను.
- ♦ ఇహ లోకములో గుర్తింపులేని వారందరూ పరలోకములో గొప్పవారుగా యంచబడుదురు అని యేసు బయలుపరిచెను.
- ♦ దేవుని రాజ్యములో ఆయనకు పరిచర్యచేయువారే గొప్పవారని యేసు బయలుపరిచెను.
- ♦ కృప లోక సంపాదనకు వ్యతిరేకం. కాని ప్రయత్నాలకు కాదు అని యేసు బయలుపరిచెను.
- ♦ దేవుడు మనలను ఎన్నిసార్లు క్షమించాడు అనికానీ పశ్చాత్తాపపు మనసు కొరకు ఎల్లప్పుడూ క్షమించునని యేసు తెలియజేసెను
- ♦ దేవుడు ఆయనను ప్రేమించు వారిని నిర్బంధించి సరిచేస్తాడు కానీ ఎప్పటికీ శిక్షించాడు అని యేసు బయలుపరచేను.
- ♦ దేవుడు మన వైఫల్యాలను చూసి ఆశ్చర్యపడు వాడు కాదు అను యేసు బయలుపరచచెను
- ♦ మన బల్హులుకంటే అధికముగా ఆయన కొరకు మరియు ఇతరుల కొరకు మనలో ఉన్న ప్రేమను దేవుడు ఐశ్వర్యముగా మలుచునని యేసు బయలుపరచెను.
- ♦ దేవుడు ఆయన పిల్లలను శ్రమ అనుభవించుటకు మరియు ఆయన విమోచన ప్రణాళికలో పరిచర్యకు మరణమునకు కూడా అనుమతించునని యేసు బయలుపరచెను.
- ♦ దేవుడు పాపమును అసహ్యించుకొనును అందుకనే పాప సహితులమైన మన కొరకు ఆయన ఏకైక పుత్రుని ఈ లోకంలోనికి పంపెననీ యేసు బయలుపరచెను.
- ♦ దేవుని మీద మరణమునకు ఏ విధమైన అధికారము లేదు అని యేసు బయలుపరచెను.

ఇవన్నీ ఆయన గురించి తెలుసుకొనకోరుచున్న మన కొరకు యేసు స్పష్టంగా బయలుపరచిన కొన్ని పాఠములు.

- ♦ ఈ అధ్యాయం ప్రారంభంలోని విషాద కథలను మన్నన చెయ్యండి మరియు దేవుని గురించి తప్పుగా అర్థం చేసుకుని రక్షణను అనుభవిస్తున్న వారి సహాయార్థం ఈ అధ్యాయంలో మీరు ఏమి నేర్చుకున్నారో చర్చించండి.

## 3. మనకు మనము దైవాను భావము పొందుకొనుట మీద దేవునిని గురించిన మంచి అవగాహన ఆధారపడి ఉంటుంది.

మన దైవానభవము దేవుని వాక్యము చేత కొలత వేయబడాలి. అయినా దేవుడు మన అనుదిన జీవితములో తనకు తాను బయలుపరచుకొనును.

బైబిల్ గ్రంథములో తనను వివాదములు, కరువులు మరియు అతని యొక్క సొంత భయము ద్వారా శ్రమలను అనుభవిస్తూ నమ్మదగిన దేవునిని గురించి విశ్వాసముతో దేవునితో నడవడంవలన నేర్చుకున్నాడు. యాకోబు మోసపూరితమైన తన స్వభావమును బట్టి మరియు ఆశీర్వాదము కొరకు దేవునితో చేసిన పెనుగులాటను బట్టి పరిశుద్ధపరచు దేవుని గురించి నేర్చుకొనెను. యేసేపు ఐగుప్తులో బానిసగా బలవంతపరచబడినప్పుడు దేవుని యొక్క క్షమించే ప్రేమ లోతులను తెలుసుకున్నాడు. యవ్వనస్థుడైయిన దావీదు బలహీనతలో దేవుని యొక్క శక్తిని గొల్యాతు వద్దకు ఐదు రాళ్లు ఒడిసెలను తీసుకొని వెళుతున్నప్పుడు నేర్చుకునేను. మోషే పర్వతం మీద ఆజ్ఞలను పొందుకున్నప్పుడు దేవుని మహిమలు గురించి నేర్చుకొనెను. యేసు ఆయన అనుభవించిన శ్రమల ద్వారా వినయమును నేర్చుకొనెను. శ్రమల ద్వారా వినయమును నేర్చుకొనెను. శిష్యులు యేసు యొక్క శ్రమలను చూసినప్పుడు దేవుడు పాపమును ద్వేషించేవారిని మరియు ప్రార్థన ఆజ్ఞనను బట్టి అమోఘమైన కృపను మరియు దైవ శక్తిని పొందుకున్నారు.

అదే విధముగా అనుదినము మనము ఆయనతో నడవడంవలన దేవుని గురించి నేర్చుకొనివచ్చును. శ్రమ చేతను కొన్ని మన జీవిత యాత్రలో కొన్నిసవాళ్లను ఎదుర్కొనడం వలన దేవుడు మన మనోనేత్రాలను తెరవబడం వలన దేవునిలో ఉన్న అనేకమైన మర్మ సత్యముల అందమును తెలుసుకొనలేము. శ్రమలను ఎదుర్కొనే వరకు మన గురించిన బాధాకరమైన సత్యమును మనము తెలుసుకోనగలము. మనము తొందర పడవలసిన అవసరం లేదు. నిరాశ చెందవలసిన అవసరం లేదు. యేసుతో మనము వేసే ప్రతి అడుగును బట్టి మనలను ఆయన రూపంలోనికి మార్చును.[176] మనము చూడగలిగే కళ్ళు ఉంటే, వినగలిగిన చెవులు ఉంటే ప్రతి తప్పిదము మరియు ప్రతి అనుభవం మనకు బోధకు మనలను నడిపించును.

నాకు తెలుసు దేవుడు సౌరబౌముడు ఎందుకంటే మన కుటుంబ యాత్రలో ఎదురయ్యే శ్రమలను బట్టి ఆయనను గ్రహించలేక పోతున్నాము. ఫిలిప్పీయన్స్ నుండి **USA**కు వచ్చినప్పుడు మా ఐదు సంవత్సరాల కుమారుడు జేసి క్యాన్సర్ చేత బాధపడుతున్నాడు. ఆ సమయంలో మేము **USA**లో ఉండవలసిన సమయం కాదు. కానీ ఒక సంవత్సరం క్రితం మా వీధిలో జరిగిన హత్య విషయమై నేను సాక్షిగా ఉండటంవలన ప్రతిసారి రావలసివచ్చింది. మేము **USA** రాకపోయి ఉంటే మా కుమారుడు జేసికి వైద్యసేవలు అందేవికావు.. కారులో మా భార్య వాళ్ల తల్లిదండ్రుల ఇంటికి వెళ్ళుతుండగా మా హృదయం స్తుతులతో పొంగిపోతుంది. మరియు గంభీరమైన దేవుని సౌరబౌమతోనిండిపోయింది.వివరంగా చూస్తే దేవుడు మా అడుగులను నడిపిస్తున్నాడు. మనీలాలోని పర్వతశిఖరము దగ్గరగా **USA** యంబసి ప్రక్కకు మారాము. అప్పుడు మేము వివరించలేనటువంటి పరిస్థితులలో దేవుడు మమ్ములను సమకూర్చాడు.

నాకు తెలుసు దేవునియొద్ద సర్వశక్తి ఉండదని, అది మనము అనుభవించగలము. ఇతర దేశములలో పరిచర్య చేస్తుండగా ఒక రాత్రి నేను మరియు నా భార్య మధ్యరాత్రిలో భయంకరమైన దుష్టశక్తి మా గదిలో ఉండడంవలన మేల్కొన్నాము. 8 సంవత్సరాల తిమోతి గదిలోనుండి తన మెడ పట్టుకుని ఎవరో తన మెడ పట్టుకొని నొక్కుతూ ఉన్నట్లుగా ఉందని వచ్చాడు. మేము ఆశ్చర్యపోయాం! నేను బైబిల్ పట్టుకుని ఈ విధంగా

176. రోమీయు 5;3

కీర్తన 91 చదవటం మొదలుపెట్టాను. "మహోన్నతునిచాటున నివసించువాడు సర్వశక్తుని నీడను విశ్రమించాడు." ఈ అధ్యాయం పూర్తయ్యేలోపు దేవుని శాంతి దుష్టుడి మీద జయమిచ్చింది. మరియు తిమోతి నేల మీద నిద్రపోతూ కనిపించాడు.

మనము దైవ అనుభవమును ఖచ్చితముగా పొందుకొనవలెను! మన కొరకు, మన పిల్లల కొరకు, మరియు మనము సంతానము కొరకు మనము దేవుని వ్యక్తిగత అనుభవం ద్వారా తెలుసుకొనగలవు.

విద్యార్థులు పొందుకొనిన దైవానుగ్రహము ప్రశ్నించండి. ప్రతి దైవ అనుభవమును దేవుని వాక్యము ద్వారా సరిచూసుకోవడం మరువవద్దు.

## తరువాత పాఠమునకు చేయవలసిన సాధనలు;

1. వాక్యభాగాలను తిరగచేస్తు, పరిశుద్ధాత్మ దేవుడు మర్మములను బయలు పరుచ్చులగున ఈ పాఠంను పునర్విచారము చెయుటకు కనిసం రోజులో 30 నిమిషాలు గడపండి.
2. దేవుడు నీకు భయలు పరిచిన కొత్త విషయాలను ముఖ్యంగా నీ జీవితములో కచ్చితంగా తీసుకోవలసిన మార్పులను అనుధిన ద్యానమును వ్రాయడం అలవరచుకోండి.
3. రోజుకు కనిసం ఒక కీర్తనను ద్యానము చెయండి మరియు ఆ కీర్తనలో దేవునిని గురించి మరియు ఆయన స్వభావమును గురించి కీర్తనాకారుడు ఎమని చెప్పాడో అనుదిన ద్యానమునందు వ్రాయండి.
4. ఈ పాఠమును ఆదారం చేస్తుకుని మీ వ్యక్తిగత ప్రార్థనలో ఆత్మీయ రూపాంతరము గురించి మరియు ఎదుగుదలను గురించి అనుదిన ద్యాన పుస్తకంలో వ్రాయండి.
5. Dr. Brown's Daily Prayer Guide అను పుస్తకమును మీ వ్యక్తిగత ప్రార్థన సమయంలో ఉపయోగించండి.

# పాఠం 5

## స్వజాగృతి వలన రూపాంతరం పొందుట

**పాఠం 4 పునపరిశీలన:**

నాలుగో పాఠం యొక్క ముఖ్యమైన అంశములను పునపరిశీలించుము. 4 పాఠమును బట్టి విద్యార్థుల యొక్క ప్రార్థనను పంచుకునేలాచేయుము. అదేవిధంగా ఆత్మీయ రూపాంతర పునాది రాళ్లను పునపరిశీలించుము.

**ముఖ్య ఉద్దేశం:**

ఈ పాఠం ముగించేసరికి విద్యార్థులు:

1). మనం మన గురించి తెలుసుకొనుటకు సహాయపడు ప్రాముఖ్యమైన ఆత్మీయ సత్యములను అర్థంచేసుకోవలెను.

2). అహంకారం యొక్క స్వభావములను అర్థం చేసుకోగలవలెను.

3). కృంగిన వారిని మరియు కృంగిన వారి స్వభావమును నిర్వచించగలవలెను.

4). ఈ పాఠంలోని సత్యములు ఆమె లేదా అతని యొక్క జీవితమునకు అన్వయించుకొనిగలవలెను.

**జీవితంలోని కొన్ని సంఘటనలు:**

ఒకసారి వృద్ధిచెందుతున్న సంఘము యొక్క యవ్వన సేవకుడిని,"మీ పరిచర్యలో మీరు ఎదుర్కొనే కఠిన సవాళ్లు ఏమిటి?" అని ప్రశ్నించగా, అతను ఎక్కువగా ఆలోచించకుండా "నేనే" అని సమాధానం చెప్పారు. అతని నిజాయితీని నేను అభినందించాను.

సేవా పరిచర్య కొరకు సిద్ధపడుతున్నా ఒక యవ్వన క్రైస్తవుడు కొన్నిసార్లు తోటి విద్యార్థులతో మరియు అతని అధ్యాపకులతో తనకు తాను విరుద్ధంగా భావిస్తుంటారు. ఎందుకు ఇలా? అని ఆశ్చర్యపడుతూ ఉంటారు. అంతరంగములో తను ఆశపడుతున్న నెమ్మదిని పొందలేకపోతున్నాను అని ఆశ్చర్యపడుతూ ఉంటారు. కొంతకాలం తర్వాత అతని హృదయములోని అహంకారస్వభావము చూడ్డం మొదలు మొదలుపెట్టాడు- మరిముఖ్యంగా అతని యొక్క కఠినత్వం గురించి మరియు స్వార్థజీవితం గురించి, చివరిగా తనను గురించిన సత్యము తెలుసుకొనడం మొదలుపెట్టాడు. అతను స్వకేంద్రీయ జీవితము నుండి మరియు తన మనసులోని అంతరంగ శోధనలను బట్టి దేవుడిని హృదయమును శుద్దీ కరించమని మరియు విడుదల అనుగ్రహించమని ప్రార్థించేలా చేసింది.

ఒక క్రైస్తవ గృహిణి మరియు తల్లి దేవుని పిలుపుకు వ్యతిరేకంగా తన భవిష్యత్తును కుటుంబం కొరకు హెచ్చించడం వలన ఆమెకు నిప్పులగుండంలో ఉన్నట్లుగా అనిపించింది. అప్పుడు ఆమె తన ప్రణాళికలను సమృద్ధిగాను, సంపూర్ణముగా దేవుని ప్రణాళిక కొరకు పనిచేయడంలోని సంతోషం యొక్క రహస్యమును కనుగొన్నది. అప్పుడు ఆమె తన చిన్న పిల్లలను మరియు భర్త బాగోగులు

చూసుకోనుటలోని  అనుభవము యొక్క సంతోషంలోని గంభీరత్వము వర్ణనాతీతము.

ఒక క్రైస్తవ జంట మధ్య ఒకరితో ఒకరు ఎడతెగని బేధాభిప్రాయాలు ఏర్పడినవి. వారి అనురాగం తెగిపోయాయి, మరియు వారి వివాహ జీవితం ప్రశ్నార్థకంగా మారింది. వాక్యమును పరిశోధించుట ద్వారా మరియు దైవనుసారమైన ఆలోచనలతో సుందరమైన దేవుని యొక్క త్యాగపూరితమైన ప్రేమస్వభావము ముందు భయంకర స్వలాభాపేక్షతోనిండియున్న వారి స్వభావము గుర్తించడం మొదలుపెట్టారు. వారు పశ్చాతాప పడగా దేవుడు వారి ప్రేమదీపమును మరలా వెలిగించారు!

ఈ సంఘటనలన్నీ కూడా విధేయులైన ప్రతి విశ్వాసి రూపాంతరము కృపను పొందుకుంటారని గుర్తుచేస్తున్నది. మనము క్రీస్తు శరీరమైన సంఘము నీతిమంతుల యొక్క ఉజ్జీవము కొరకు పరితపిస్తున్న కాలములో జీవిస్తున్నాము. అమెరికా సంయుక్త రాష్ట్రాలలో, క్రైస్తవులుగా చలామణి అవుతున్న అనేకమంది రక్షణపొందని లోకస్తులవలె జీవిస్తున్నారు. అనేకమంది యవ్వనస్తులు, "శరీరఆశలతో, నేత్రాశలతో మరియు జీవపుడంబము" అనే వాటితో రహస్యంగా పోరాడుతు ఓడిపోయి లైంగిక అసాంఘికములలో, ఇహలోక సంబంధమైన ఆశలతో  లోకములో పడిపోతున్నారు.[177] ఆఫ్రికా మరియు ఆసియా ప్రాంతాలలోని క్రైస్తవులుగా పిలువబడుతున్నవారు వాక్యానుసారమైన క్రైస్తవ జీవితమును పితరుల ఆరాధనతోనూ మరియు జంతువుల పిచ్చి భక్తితో అనుసంధానం చేస్తుండడం చూడవచ్చు.[178] వివాదాలవలన ప్రపంచనలుమూలలలోని సంఘములు మరియు కుటుంబాలు అనేకమార్లు నాశనము చేయబడుతున్నది.  ఈ విషయమై దైవస్వభావమును అధికముగా బోధించు మరియు జీవించు పరిశుద్ధతను, పునరుద్ధనశక్తిని విస్మరించే సేవకులు మరియు సువార్తికులను నిందిస్తున్నారు.[179]

దేవుడు మనలను పిలిచిన పిలుపునకు తగినట్లుగా, పరిశుద్ధంగా ఉండగలమా?[180] మనము రూపాంతరము పొందగలమా? ప్రభువును మన పూర్ణహృదయముతో, పూర్ణ బలముతో, మరియు పూర్ణ మనసుతో ప్రేమించగలమా? మరియు మన పొరుగువారిని మనవలె ప్రేమించగలమా?[181] యేసువలే మనము జీవించగలమా? మనలను మనం సరిచేసుకోవడానికి సిద్ధంగా ఉంటే చేయగలము.

## <u>గొప్ప భావం</u>

స్వజాగృతి- నా గురించి నేను తెలుసుకోవడం- అనేది క్రీస్తు రూపంలోనికి రూపాంతరం చెందుట బహుకఠసాధ్యమైనది. ఒకరు తన గురించి తాను  తెలుసుకొనుటలో అపవిత్రమైన "స్వాభిమానము" అనేది అతని యొక్క భయంకరమైన శత్రువు.

## <u>పాఠం</u>

నీ గురించి నీకు ఎంతగా తెలుసు? డానిస్ కీనేలా  ఈ విధంగా రచించారు: " ఎందుకు  అవతరించాము

---

177. 1 యోహాను 2;16

178. నేను సందర్శించిన ఒక దేశంలో నేను అరటిపండ్ల గుత్తిపై చేతులు వేయమని అడిగాను మరియు చర్చిలోని బంజరు స్త్రీలు వాటిని తినవచ్చు మరియు వారి గర్భాలు ఫలవంతమవుతాయి. నేను స్త్రీల కోసం ప్రార్థించాను కానీ అరటిపండ్లు కాదు! అనేక దేశాల్లో ఇంద్రియ ఆరాధన భక్తి, బోధలు మరియు ప్రార్థనలను భర్తీ చేసింది.

179. 2 తిమోతి 3;5

180. 1 పేతురు 1;15,16

181 లూకా 10;27

అని నిర్ణయించడానికి ప్రతి మానవుడు రెండు ప్రశ్నలను ఎదుర్కొంటూ ఉంటాడు. మొదటి ప్రశ్న దైవస్వభావమును గురించినది. ఎవరు ఆయన మరియు ఎలా ఉంటాడు? రెండో ప్రశ్న చాలా ప్రాముఖ్యమైన ప్రశ్న ఇది ఎవరు ఎన్నడూ ఎదుర్కొనని ప్రశ్న. అది నీవు మరియు నేను ఎవరు? మరియు ఎలా ఉంటాము? మనము దైవస్వభావమును మరియు మనస్వభావము అర్థం చేసుకున్నట్లయితే పరిచర్య నియమము ప్రకారము ఒక అర్థపూరితమైన మరియు ప్రభావితమైన జీవితమును జీవించే గొప్ప సదవకాశంవుంది.“[182]

మన గురించి మనం తెలుసుకోవడం అనేది మనము ఏమైయున్నామో ఆ విధంగా వాస్తవం చూచుటకు ఇష్టపడటంతో ప్రారంభమవుతుంది. కానీ, మన గురించి మనం తెలుసుకొనుట, దేవునికి మన గురించి తెలుసుకొనుట పరిశుద్ధాత్మ సహాయము లేకుండా అసాధ్యం. లేఖనములు “హృదయము అన్నిటికంటే మోసకరమైనది, అది ఘోరమైన వ్యాధిగలది, దానిని గ్రహించగల వాడెవడు?”[183] అని బోధిస్తున్నది. సామెతలలో కూడా “తన మనసును నమ్ముకొనువాడు బుద్ధిహీనుడు”[184] అని హెచ్చరిస్తున్నది.

? ప్రభువు మన గురించి మనకు మంచి అవగాహన దయచేయులగునా ఈ పాఠమును ప్రార్థనతో ప్రారంభించాము. కీర్తన 139: 23, 24 ప్రకారము ప్రార్థన అనుసరించేదము.

ఈ పాఠములోనూ మరియు తరువాత భాగంలోనూ మన గురించి మనం ఉన్నతంగా తెలుసుకొనుటకు సహాయపడు ఎనిమిది ప్రాముఖ్యమైన సత్యములను మనము చూడబోతున్నాము.

## 1. ప్రాముఖ్యమైన సత్యం : నూతజన్మించుట అహంకారమును గురించిన అవగాహన వైపు నడిపించును.

ఆత్మయందు నూతనంగా జన్మించుట ద్వారా, మనము కడగబడ్డాము, మరియు పరిశుద్ధాత్మ దేవుడు మనలో నివసించును.[185] క్రీస్తుయేసునందు మనము నూతన సృష్టిగా మార్చబడ్డాము-పాతవి గతించిపోయెను కొత్తవి అనుగ్రహించబడెను.[186] ఆశలు మారిపోయినవి, పాపము విషయమై మన స్వభావము మారిపోయింది. తక్షణమే మనము చీకటి నుండి వెలుగునకు కొనిపోబడ్డాము. ఇప్పుడు బైబిలు మనలను “ప్రతిష్ఠితమైన పరిశుద్ధులుగా”అభివర్ణిస్తున్నది.[187] మనకు దేవుని ఎదుట నీతిమంతులుగా నిలబడే అర్హత అనుగ్రహించబడింది. మనము ఇంకనూ “పాపులమైయుండగా” మరియు పాపమును విడిచిపెట్టుటకు పోరాటం చేస్తున్నప్పటికీ[188], పాపపు అలవాట్ల మీద జయమును అనుభవించగలము.[189] మనము మారుమనస్సు పొందక ముందు

182. Dennis Kinlaw, Malchus'Ear(Wilmore< Franci Ashury Press,2017), 56
183. యిర్మీయా 17;9
184. సామెతలు 28;26
185. తీతు 3;5,6 రోమియు 8;1,2 ,9 11
186. 2 కోరింథి 5;17
187. 1 కోరింథి1;2, 2 కోరింథి1;1 , ఎఫేస్సి 1;1
188. హెబ్రి 12;1
189. రోమియు 6;1

పాపము చేసిన ఎడల ఉన్నడు పొందని దుఃఖమును మరియు పాపము విషయమై కనువింప్పును పొందుకుంటాము.[190] నిజమైన రూపాంతరము మనం పొందుకుంటాము మరియు మన చుట్టూ ఉన్న వారు మనలో కలిగిన మార్పులను గ్రహించగలరు.

రక్షణ పొందుకున్నారని చెబుతూ ఇంకనూ పాపపు అలవాట్లు కొనసాగించే వారి విషయమై జాగ్రత్తగా ఉండండి

? మత్తయి 7 :21-23 చదవండి. తండ్రి చిత్తమును నెరవేర్చకుండా లేదా పాటించకుండా యేసును " ప్రభువా, ప్రభువా" అని పిలిచే వ్యక్తి గురించి యేసు ఏమని చెప్పారు? తీర్పు దినమున ఆయన వారితో ఏమని చెప్పారు?

మన హృదయము నూతన పరచబడినప్పటికీ మన పాత స్వభావము నూతన స్వభావమునకు వ్యతిరేకముగా పోరాటం చేస్తుంది. అనేకమార్లు, ఆశ్చర్యంగా నూతన విశ్వాసులలో ఈ అంతరంగపు యుద్ధం జరుగుతుంటుంది. ఆనందము మరియు సమాధానము వారి హృదయములలో నిరంతరము ఉంటాయని వారు అనుకుంటారు. కానీ పాత స్వభావము మరియు ఆశలు నూతన స్వభావముతో యుద్ధము చేయడం చూసి నూతన విశ్వాసులు చాలా నిరాశకు గురవుతుంటారు.

పాత స్వభావం అనగా ఏమిటి? ఏ విధముగా మనము దానిని నిర్వచించగలము? ఏపదం కూడా నిర్వచించలేనంతగా ఒకే పదము సంపూర్ణముగా పాపపు స్వభావమును నిర్వచించగలదు. అది అహంకారము. "అహంకారము మహాఘోర పాపము. ఎందుకనగా అది పాపుల యొక్క సజీవ హృదయమైయున్నది."[191]

## 2. ప్రాముఖ్యమైన సత్యం: అహంకారం- విరగని మనస్సు - అనేది ఆత్మీయ రూపాంతరమునకు ఒక గొప్ప శత్రువు.

పరిశుద్ధతను పాటించుటకు అహంకారం- స్వలాభాపేక్ష- తప్ప మరి ఏది అడ్డగించలేదు. గర్వం పాపమునకు మూలాధారం- ఒకనిని స్వార్థజీవితమునకు దారితీస్తుంది.[192] "స్వయంనిర్ణయాలు దైవికనియంత్రణకు తిరస్కరణ."[193] అహంకారము పరలోకము[194] నుండి లూసీఫర్‌ను క్రిందకు పడద్రోయబడేలా చేసింది మరియు అహంకారము వలన ఏదోను వనములో నుండి మొదటి పురుషుని మరియు స్త్రీని బయటకు నెట్టి వేయబడేలా చేసింది.[195] వారు " మీరు దేవుడిలా మారతారు" అనే మాటకు స్పందించారు. తినకూడని ఫలములు తిని ఆదాము మరియు హవ్వలు దేవుని చిత్తము మీరీవారి ఇష్టమునకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు. వారి శరీరమును అనగా నగ్న శరీరమును కప్పుకొనడానికి ప్రయత్నించారు.

అహంకారం అనేది బాబేలు పాపము వలన భాషలను తారుమారు అగులగున చేసింది. మరియు దేశములుగా విడిపోయేలా చేసింది. "మరియు వారు మనము భూమియందంతట చెదిరిపోకుండా ఒక పట్టణమును ఆకాశమునందు శిఖరముగల ఒక గోపురమును కట్టుకొని, పేరు సంపాదించుకొందుము రండని మాట్లాడుకునిరి."[196] అహంకారము స్వలాబాపేక్ష వలన కలుగును. ఇది క్రొత్తనిబంధన సమాజం యొక్క

190. యోహాను 16;8
191. Peter Kreefr, "It takes humility to know how prtud we are," *High callining,* January- February 2017,4
192. యోషయా53;6
193. Quote from Alexander MacLaren, commentary on Issiah 53
194. యోషయా 14;12 14
195. అదికాండము 3;5
196. అదికాండము 11;4

వివాదము మరియు సంఘము యొక్క నాయకులలోనూ వారు క్రీస్తు యొక్క ఇష్టము కంటే స్వాభిష్టమునకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు.[197] పుట్టుకతో వచ్చే రోగమే అహంకారము అది రాచపుండు లాంటిది. దేవుడుకి అహంకారమును అసహ్యము![198] ఆయన అహంకారము అడ్డగించును![199] ఆయన అహంకారమును హృదయములో నుండి తుడిచివేయును.

నేను ఆఫ్రికాలో ఉన్నప్పుడు. ఒక వ్యక్తి జేబులో మాంసపు ముక్కను పెట్టుకుని ఇటు అటూ ఇటూ తిరుగుతున్నాడు. ఆ వ్యక్తి చుట్టూ కుక్కలు ఎందుకు వెంట పడుతున్నాయో అతనికి అర్థం కాలేదు. మనము జేబులో వేసుకున మాంసం ముక్క అహంకారము. అది బాధను, ఓటమిని, మరియు మరణమును కూడా అందిస్తుంది. అది మన దగ్గర నుండి శుభ్రము చేయబడవలెను.

కొంతమంది ఆధ్యాత్మిక గురువులు మానవుల యొక్క పాపపు స్వభావమును పాపమునకు "తలవంచుట" అని లేదా అత్యధికంగా స్వజీవితమునకు తల ఉంచుట అని అభివర్ణించారు. మంచిచెడులు అనే భేదం లేకుండా నచ్చినవి చేయడం! "విమోచన యొక్క ఉద్దేశం స్వాకేంద్రీయ ధోరణిని బయటికి తుడిచి వేయవలెను. అందుకే మనము మన కోసమే కాకుండా ఇతరుల క్షేమమును చూపించవలసియున్నది."[200]

నీవు నిజంగా దాని గురించి ఆలోచిస్తే మన జీవితంలోని ప్రతి పాపము మరియు వివాదములు అహంకారము అనే నేలలో వేరు వేసుకున్నవే. మోసము, అపహాస్యపు ఆత్మ, పగ, అత్యాశ మరియు కఠినత్వంఅనే అన్నీ కూడా అహంకారం అనే విషపు నీటి బుగ్గ నుండి ఉబికినవే. పరిశుద్ధ జీవితంలో సంపూర్ణము అగుటకు ముందు, మన హృదయంలో మిగిలిపోయిన ఈ సమస్యను పరిష్కరించాల్సి ఉంది.

? గలతీ 5:19-21 ను చదవండి. ఈ వాక్య భాగంలో అహంకారము వలన శరీర పాపము ఏ విధంగా ఆవిర్భవించిందో చెప్పబడిన వాక్యమును బృందంతో కలిసి చర్చించండి. మీ హృదయములను పరిశీలించుటకు మీరు సిద్ధంగా ఉన్నారా? ఇతరులతో నీ సంబంధాలు ఎలా ఉన్నాయి? అనగా అనేక శ్రమలకు కారణమైన అహంకారం విషయంలో నీవు కనికరం చూపని నిజాయితీని చూపడానికి ఇష్టపడుతువా?

అహము, స్వార్థం, స్వప్రయోజనము తనకు తానుగా కల్పిస్తుంది. స్వప్రయోజనము కొన్నిసార్లు మన ఉత్తమ ప్రయత్నాలను మరియు స్వతంత్రంగా జీవించడానికి, అద్భుతమైన పరిశుద్ధ జీవితం కలిగి ఉండడానికి మనకు ఉన్న ఆశలను పడదోలుతుంది. ఈ అహం అనేది దేవుని వాక్యమునకు వ్యతిరేకంగా తనకు తాను గొప్ప చేసుకొనుటకు ను వెతుకుతుంది. మరియు పరిశుద్ధాత్మతో యుద్ధం చేస్తుంది. ఈ మానవ "తుచ్ఛ అహము ను క్రింద పేర్కొనబడిన విధంగా వివరించవచ్చు.

**A.** స్వయ - నెరవేర్పు దేవునికి దూరంగా తమ వ్యక్తిగత సుఖములను వెతుకుతాడు.

**B.** స్వయ - సంతృప్తి - దేవుని మహిమ పరిచేవికాక ఏవి వారికి మంచిగా అనిపించినో వాటిని వెతుకుట.

**C**. స్వయం- వృద్ధి - దేవుని యొక్క ఘనతకు బదులుగా మనుషుల యొక్క ఘనతను వెతుకుట.

**D**. స్వయం సంపూర్ణత్వము - దేవుని నమ్మికొనుటకు బదులుగా మనకు మనమీద అపారమైన నమ్మకం కలిగి ఉండుట

---

197. పిలిప్పి 2;21
198. సామెతలు 6;16,17
199. యాకోబు 4;6
200. Dennis Kinlaw, "The mind of Christ," High Calling, January- February

**E**. స్వియ - జాలి - కలిగి ఉన్న దానికంటే అధికమైనవాటికి అర్హులుగా భావించడం.

**F**. స్వియ సంరక్షణ - దేవుని యొక్క జ్ఞాన పూరితమై మరియు అందమైన ప్రణాళికలో నేను వృద్ధి చెందుట కంటే నేను నమ్మినదే నా జీవితమును సరైయినది అని భావించడం

**G**. మొండిపట్టు.- దేవుని అధికారము కంటే స్వఅభీష్టంలకు తలవంచుటకు నిర్ణయించుకోనుట.

మార్కు సువార్తలో నుండి ఈ క్రింద ఇవ్వబడిన వచనములను క్షుణ్ణంగా గమనించండి. మరియు స్వప్రయోజనము(గర్వం) ప్రతి పాపమునకు మరియు వారి జీవితంలోని బలహీనతలకు కారణమో గమనించండి. మార్కు8:33-9:19, 9:33,10:14,10:37,14:66-68.

ప్రతి విశ్వాసి కూడా హృదయంలోనిండియున్న స్వప్రయోజనము గురించి జాగ్రత్త వహించవలసి ఉన్నది. ఈ సత్యమును తిరస్కరించడం వలన కలుగు "మరణాంతకమైన స్వభావము" గురించి గుర్తు చేస్తూఉంటాడు. ఈ అంతరంగపు యుద్ధమును విస్మరించిన వారిని బలహీన విశ్వాసుల యొక్క కవచమును విరిచివేయను, మరియు సమస్తమైన ఈ లోకపు మర్యాదలకు, శరీరఆశలకు మరియు సాతానుకి చిక్కుకొనేలా చేస్తుంది. [201]

శిష్యులవలె మనకు మనము ముఖాముఖిగా ఎదుర్కొన వలసియున్నది. డెనిస్‌కిన్లా "మనలో అల్పమైన వారి కంటే గొప్ప వారు లేరు. బలహీనుల కంటే బలమైనవారు లేరు. శరీరానుసారమైన గొప్పవి ఆత్మీయతకు సరిపోనటువంటివి."[202] అని చెప్పారు. ఒక విశ్వాసి పరిశుద్ధంగా బతకాలి అని అనుకున్నంత కాలము వారిని శ్రమలకు దేవుడు అప్పగించును. ఒకరు దేవుడు తనను చూసినట్లుగా చూడడానికి తిరస్కరించినంతకాలం శోధనలో పడిపోతూనే ఉంటుంటారు. 1792లో జాన్ హైడ్ అనే ఒక క్రొత్త %జాతీశీయిుఝితీఞుఅ% సువార్తికుడు భారతదేశమునకు ప్రయాణమై ఓడ ఎక్కివచ్చారు. తీరం చేరగానే తన కుటుంబమునకు అత్యంత గౌరవనీయుడైన మరియు సన్నిహితుడైన వ్యక్తి వ్రాసిన లేఖను తీసి చదవగా, అందులో " పరిశుద్ధాత్మ దేవుడు అని యందు పరిపూర్ణుడు అయ్యేవరకూ నీ కొరకు ప్రార్థించడం నేను మానను" అని ఉంది. ఆ మాటలకు జాన్ యొక్క అహంకారం కొంత చిన్నబోయింది మరియు పరిశుద్ధాత్మ దేవుని యొక్క సంపూర్ణ కలిగే వరకూ కుదరదా? అని అంటూ కోపంతో నిండిపోయాడు.

"నా అహం దెబ్బతింది మరియు నాకు బాగా కోపం వచ్చింది. నేను లేఖ నేలకు విసిరికొట్టాను. ఒక మూలకు విసిరి పారేశాను. అక్కడినుండి కోపంతో వెళ్ళిపోయాను. ఆ రచయిత అంటే నాకు చాలా ఇష్టం. ఆయన యొక్క పరిశుద్ధ జీవితం నాకు తెలుసు. నా హృదయ అంతరంగములో ఆయన మాటలు సత్యమని నేను గ్రహించాను. నేను ఒక సువార్తికుడుగా ఆయనముందు సరిపోను." అని నేను తెలుసుకున్నాను.

నిరాశతో, ప్రభువా నన్ను పరిశుద్ధాత్మతో నింపుము అని ప్రార్థించిన వెంటనే నాలో ఉన్న సమస్త శాంతిని తొలగించి సంపూర్ణముగా నా హృదయంలోని వాతావరణం మారిపోయింది. నన్ను నేను చూడడం ప్రారంభించాను మరియు నాకు నేను స్వార్థపరుడుగా కనిపించాను. యాత్రను ముగించడానికి జరుగుతున్న యుద్ధం ఇది. కానీ ఇది నేను తీరం చేరకముందే చేసినా ప్రయత్నం. ఏది ఏమైనా

---

201. John Wesley, from his sermon, "On Sin in Believers"

202. Dennis Kinlaw, *Malchus' Ear* (KY: Francis Asbury Press,2017) 80.

203. http://www. actsamerica.org/biographhices/2011-04-Praying-Hyde.html.

నేను పరిశుద్ధాత్మ చేత నిలబడ్డాను.''[203]

అతను భారతదేశం చేరుకున్న తర్వాత ఒక వీధి కూటమునకు హాజరయ్యాడు. అక్కడ వర్తమాన ఇప్పుడు సువార్త శక్తిని బోధిస్తు - పాపములో అంతరించకుండా ఉండటానికి సువార్త పాపమును క్షమించుటమే కాకుండా పాపంపై విజయంను ప్రకటించింది, అని బోధించాడు.[204] ఈ సువార్తను ప్రకటిస్తూ ఉండగానే, జాన్ అతని మాటల ద్వారా సువార్తశక్తితో మరింత బలము పొందుతున్నట్లు తెలుసుకున్నాడు. ఆత్మీయంగా తడబాటు నలుగురు చేస్తున్నా పాపపు అలవాట్లు ఒకటి అతనిలో మిగిలిపోయింది. జాన్ తన గదిలోకి వెళ్ళి, '' నా పాపము మీద అనగా నన్ను బలహీనపరుస్తున్న పాపము మీద నీవు జయము ఇస్తున్నావా? లేదా నేను అమెరికాకు తిరిగి వెళ్ళి వేరే ఏదైనా పని చేసుకోనా? నా జీవితంలో సువార్త శక్తి పొందుకోనంత వరకూ నేను సువార్తను ప్రకటించలేను.'' అని ప్రార్థన చేయటం మొదలు పెట్టాడు.

తన విశ్వాస జీవితంలో విడుదల కొరకై క్రీస్తు వైపు చూశాడు. ఆతర్వాత అతను ''ఆయన నాకు విడుదల ఇచ్చాడు. అప్పటి నుండి నాకు విషయమే ఎటువంటి సందేహం లేదు. ఇప్పుడు నేను ఎటువంటి తడబాటులేకుండా ఆయన నాకు విజయం అనుగ్రహించాడు అని సాక్ష్యం చెప్పగలను'' అని చెప్పాడు. జాన్ హెడ్‌ను తప్పిపోయిన ఆత్మలు విషయమే అతని యొక్క భార్య భర్త పైన ప్రార్థన బట్టి ''ప్రార్థన హెడ్''గా పిలవడం ప్రారంభించారు. అతను 47 సంవత్సరాల వయసులో అతని మరణానికి కొన్ని సంవత్సరాలు ముందు దేవుని రోజుకు ఒక ఆత్మను రక్షించమని అడిగాడు -ఆ సంవత్సరం ప్రభువు 365 పైగా ఆత్మలను సంఘములో చేర్చాడు. తర్వాత సంవత్సరం జాన్ రోజుకు రెండు ఆత్మలను అనుగ్రహించమని ప్రభువును అడిగాడు, మరి సంవత్సరం నలుగురి కొరకు ప్రార్థించాడు. అతని ప్రతి ప్రార్థన ఫలించింది. జాన్ ''పరిశుద్ధాత్మ యొక్క ఉజ్జీవము రోజు మనకు అవసరం'' అని ఉజ్జీవము యొక్క రహస్యము మరియు ఫలితం రెండింటికీ ఇదే కారణమని అతను చెప్పాడు.

గర్భము దేవునియొక్క దయ పొందకుండా నిర్బందిస్తుంది, కానీ వినయముతో కూడిన సిలువ ఆయన ఆశీర్వాదములను అందించును.

## 3. ప్రాముఖ్యమైన సత్యం 3: లోకసంబంధమైన ఆత్మవిశ్వాసము వలన మనలను క్రీస్తు స్వరూపంలోనికి మార్చు పరిశుద్ధాత్మకు వ్యతిరేకంగా పోరాడుతుంది.

విశ్వాసి హృదయంలో ఆధిపత్య పోరు ఉంది. ఈ యుద్ధం గలతీయులలో ఇలా వర్ణించబడింది: ''నేను చెప్పునదేమనగా ఆత్మానుసారముగా నడుచుకొనుడి, అప్పుడు మీరు శరీరేచ్ఛను నెరవేర్చరు. శరీరము ఆత్మకును ఆత్మ శరీరమునకును విరోధముగా అపేక్షించును. ఇవి యొకదానికొకటి వ్యతిరేకముగా ఉన్నవి గనుక మీరేవి చేయనిచ్ఛయింతురో వాటిని చేయకుందురు.''[205] జాన్ వెస్లీ ఇలా పేర్కొన్నాడు, ''న్యాయమైన వ్యక్తి పాపానికి బానిస అని నేను అనుకోను: అయినప్పటికీ నేను పాపం అనుకుంటున్నాను. సమర్థించబడిన వారందరిలో (స్వీయ-కేంద్రీకృత) మిగిలి ఉంది (కనీసం కొంత సమయం వరకు).... దోపిడీదారుడు సింహాసనం నుండి తొలగించబడ్డాడు. (పాపం)అతను ఒకప్పుడు పాలించిన చోటనే ఉంటాడు. కానీ సంకెళ్లలో ఉంటాడు. అతను

---

204. 1 యోహాను 1;9

205. గలతి 5;16-17

206. John Wesley, from his sermon, "On sin in Belivers"

యుద్ధం చేసినప్పటికీ (ఇంకా బలహీనంగా) ఉంటాడు. మరియు బలహీనమైనది. విశ్వాసి బలం నుండి అధిక బలానికి, మరియు జయము నుండి జయశాలులుగా ఎదుగుదురు."[206]

స్వీయ-కేంద్రీకృతం (శరీరం) మరియు ఆత్మ మధ్య యుద్ధం క్రైస్తవులలో ఒక సాధారణ అనుభవం. వెస్లీ కొనసాగిస్తు,

ప్రతి వ్యక్తిలో, అతను నితీమంతులుగా తీర్చబడిన తర్వాత కూడా, రెండు విరుద్ధమైన సూత్రాలు ఉన్నాయి... పరిశుద్ధ పాల్, శరీరము మరియు ఆత్మ అని పిలుస్తారు. అందువల్ల, క్రీస్తులోని శిశువులు కూడా పవిత్ర పరచబడినప్పటికీ, ఇంకా కొంత భాగం మాత్రమే. ఒక విధముగా, వారి విశ్వాసం యొక్క కొలత ప్రకారం, వారు ఆధ్యాత్మికం. ఇంకా మరో విధముగా వారు శరీరానుసారులు. తదనుగుణంగా, విశ్వాసులు నిరంతరం శరీరము, అలాగే లోకమునకు మరియు దుష్టునుకి వ్యతిరేకంగా చూడటానికి ప్రోత్సహించారు. మరియు దీనికి దేవుని పిల్లల స్థిరమైన అనుభవం అంగీకరిస్తుంది. వారు తమలో తాము సాక్షిని అనుభవిస్తున్నప్పుడు, దేవుని చిత్తానికి పూర్తిగా రాజీనామా చేయలేదని వారు భావిస్తారు. వారు అతనిలో ఉన్నారని వారికి తెలుసు. మరియు ఇంకా అతని నుండి బయలుదేరడానికి సిద్ధంగా ఉన్న హృదయాన్ని కనుగొనండి, చెడుకు ప్రవృత్తి. .. మరియు మంచిదానికి వెనుకబాటుతనం... .మనం పునరుద్ధరించబడినా, శుద్ధి చేయబడినా, శుద్ధి చేయబడినా, పవిత్రమైనా, మనము క్రీస్తును నిజంగా విశ్వసించిన తరుణంలో, ఇంకా ధరించలేదు, శుద్ధి చేయబడి, పూర్తిగా శుద్ధి చేయబడదు. కానీ శరీరము, చెడు స్వభావం, ఇప్పటికీ మిగిలి ఉంది (అణచివేయబడినప్పటికీ) మరియు ఆత్మకు వ్యతిరేకంగా యుద్ధాలు. ఇంకా చాలా ఎక్కువ, "విశ్వాసం యొక్క మంచి పోరాటంలో పోరాడటంలో మనం అన్ని శ్రద్ధలను ఉపయోగిస్తాము. "ఇంత ఎక్కువ శ్రద్ధగా, లోపల ఉన్న శత్రువుకు వ్యతిరేకంగా మనం" చూస్తూ ప్రార్థిద్దాం" దేవుని మొత్తం కవచం. "అది... మనం "చెడు రోజులో నిలబడగలము మరియు నిలబడటానికి అన్ని చేసాము."[207]

## A. స్వనీతి ఓటమి వైపు నడిపిస్తుంది.

> ? గలతీయులు 5; 16-24 చదవండి మరియు పరిశుద్ధాత్మ దేవునికి మరియు శరీరమునకు మధ్య జరిగే పోరాటం గురించి చర్చించండి. నీ జీవితంలో ఈ విధమైన పోరాటం ఏవిధంగా జరిగిందో పంచుకొనుటకు సిద్ధంగా ఉండు.

యేసు యొక్క నిజమైన ప్రతి యొక్క శిష్యుడు కూడా ఈ విధమైన అంతరంగ యుద్ధమును అనుభవిస్తూనే ఉంటారు. ఇప్పుడైతే పరిశుద్ధాత్మ దేవుడు విజయం వైపు నడిపించాడు అప్పుడు ఆత్మఫలములు అయినా ప్రేమ, సంతోషము, సమాధానము, సాత్వికము, ఓర్పు, మంచితనం, విశ్వాసము, వినయము మరియు ఆశానిగ్రహములు ఫలించును. కానీ ఈ ఒక్క క్షణమైనా అహంకారము నాకు ఇది ఓటమిని కలిగిస్తుంది: లైంగిక పాపము, అపవిత్రత, అపరిశుభ్రత, విగ్రహారాధన, అవిధేయత, అసూయ, కోపము, పగ, ప్రతీకారము, కలహములు, ద్వేషములు, మరియు సమస్తమును కలుగును. అందుచేతనే విశ్వాసులు అందరూ నూతన స్వభావాన్ని అనుగ్రహించడం మరియు పరిశుద్ధాత్మ యొక్క సన్నిధి హృదయాలలో స్వనీతికి వ్యతిరేకముగా పోరాటకు అనుమతించవలసినది. అప్పుడు అవియు క్రైస్తవుని యొక్క జీవితం మీద అధికారం చూపించలేవు.[208] కానీ నీ విశ్వాస నిత్య జీవితంలో

207. Ibid.

208. 1 యోహాను 2;3-4, 3;7-9

పరిశుద్ధాత్మ యొక్క సంపూర్ణ స్వాధీనంలోకి వచ్చినంత వరకు చర్యలు మనపై ప్రభావం చూపుతాయి.

పరిశుద్ధాత్మ దేవుని యొక్క సర్వ స్వాధీనములో జీవిస్తున్న క్రైస్తవులు కూడా కొన్ని సందర్భాలలో వారు జీవితంలో అహంకారమును చూపించే సమయాలు ఆమె లేదా అతని యొక్క జీవితంలో ఎదురవుతూ ఉంటుంది. ఒక మిషనరీగా నేను ఎదుర్కొన్న శ్రమలను ఎప్పటికీ నేను మర్చిపోలేను. నాకు తెలీకుండానే కొన్ని సమస్యల మధ్య నేను అన్యులవలె క్రీస్తు ఎరుగని రీతిలో ప్రవర్తించటం ప్రారంభించాను. కొన్ని సందర్భాలలో నా సమస్యను ఒప్పుకొనుట ఎంత కష్టమో నాకు గుర్తుంది. ప్రభువు నా హృదయంతో మాట్లాడి ఇలా చెప్పాడు,"కుమారుడా, నీవు కోపిష్టి మనిషివి", అందుకు "ప్రభువా నేను కోపిష్టిని" కాదు "నేను సమస్తని విడిచి పెట్టి ఈ దేశానికి వచ్చిన ఒక మిషనరీని"అని నేను అనుకున్నాను. ప్రభువు మరలా నా హృదయంతో మాట్లాడుతూ, "మంచిది అలా అయితే నీవు ఒక కోపిష్టి సువార్తికుడు!" నన్ను నేను సమర్థించుకొనుట కంటే వినయంతో ఈ సత్యమును ఒప్పుకొనుట నా జీవిత యాత్రలో మరో గొప్ప మలుపుగా మారింది.

## B. స్వనీతి వివాదములకు ఆధారము.

? యాకోబు 4: 1 - 8 చదవండి. యాకోబు ఎవరికి రాస్తున్నారు వారి మధ్యలో వివాదములకు వారి యొక్క అంతరంగ పోరాటమే మరియు వివాదమే ఈ పత్రిక యొక్క ప్రథమ కారణం? ఎందుకు వారి ప్రార్థనలకు సమాధానం దొరకడం లేదు? యాకోబు ఈ క్రైస్తవులను "వ్యభిచారులు వారి వ్యభిచారిణులుగా" ఎందుకు పిలుస్తున్నాడు?

మన అంతరంగం లోని శరీరమునకు మరియు ఆత్మకు మధ్య యుద్ధం ముగిసే వరకు మనము వివాహమైన తరువాత కూడా వారివారి పూర్వపు ప్రేమికులతో శృంగార ఆలోచనలతో గడిపే వివాహమైన స్త్రీ పురుషులుగా ఉంటాము. శారీరకంగా సంబంధం కలిగి ఉండకపోయినా మన యొక్క భావోద్వేగాలు చంపబడ అంతవరకు కూడా సంపూర్ణముగా భార్యాభర్తలుగా ఉండలేము. పైన ఇవ్వబడిన వాక్య ఉదాహరణ చూసిన తర్వాత, నాకు తెలిసి ఇ సంఘములో ప్రియుల మధ్య వారి అంతరంగంలో ఏర్పడుతున్న వివాదములు లేదా పోరాటములకు ప్రథమ కారణం అహంకారము అనే వేర్లు వారి హృదయములో పాతుకుని ఉంటే అని స్పష్టమవుతుంది. అహంకారము వలన నే దేవుడు వారిని అణచి వేస్తున్నాడు."అహంకారులను దేవుడు అణచివేయును."[209]

> పాపానికి తప్ప దేనికీ భయపడని మరియు దేవుణ్ణి తప్ప దేనికీ భయపడని వంద మంది బోధకులను నాకు ఇవ్వండి. మరియు వారు మతాధికారులు లేదా సామాన్యులు అనే విషయాన్ని నేను పట్టించుకోను, అలాంటి వారు మాత్రమే నరకం యొక్క ద్వారాలను కదిలిస్తారు మరియు భూమిపై స్వర్గ రాజ్యాన్ని పెంచుతారు.
>
> జాన్ వెస్లీ

కిందపడిన యదార్థ గాథ ను బట్టి సర్వ సాధారణంగా ఎదురయ్యే శ్రమలు మరియు సమస్యలకు కారణాలు మనం తెలుసుకోవచ్చు. నేను పరిచయం చేసిన ఫిలిప్పీన్స్లోని ఒక పెద్ద సంఘము యొక్క చరిత్ర లో నమ్మశక్యము గాని ఒక యదార్థ గాథ ఉన్నది: ఒక ప్రత్యేకమైన ప్రాంతంలోని సంఘమును నడిపించడానికి దేశ నాయకులు ఒక పాస్టర్ని ఒక సంఘమునకు పంపించడం జరిగింది. కానీ కొంతమంది సంఘ సభ్యులు యొక్క ఆశ మేరకు అంతకుముందు పరిచయం చేస్తున్న సేవకుడు అక్కడి నుంచి విడిచి వెళ్ళడానికి సమ్మతిగా లేడు. కొంతకాలము కొత్త సేవకుడు మరియు పాత శాఖకు ఇద్దరు కలిసి అదే ప్రాంతంలో అదే సంఘమునకు కాపరి.గా వ్యవహరించారు! కొత్తగా

209. యాకోబు 4;6

వచ్చిన సేవకుడు అధికార పూర్వకమైన సేవకుడు మరియు దేశ నాయకుల చేత ఎన్నుకొనబడిన,నియమించబడిన, మరియు సహాయం పొందుతున్న సేవకుడు. పాత సేవకుడు కొంతమంది సానుభూతి దారులు మరియు హృదయం కలిగిన సంఘ సభ్యుల చేత నియమించబడిన వాడు. ఎవరైనా ఊహించగలరు అక్కడ అ ఎటువంటి సందేహం తలెత్తుతుంది అని! ఎవరు ప్రసంగించాలి? ఎవరు నడిపించాలి? సంఘము ఎవరి అధికారులకు లోబడాలి కొత్త సేవకుడా? ఆ విషయమై సంఘము పాత సేవకుని అనుసరిస్తూ తూ ఆశీర్వాదములు సౌకర్యాలను అనుభవించాలా లేదా అనుసరిస్తూ దేశ నాయకుల యొక్క ఆశీర్వాదములు వర్ధిల్లాలి అని నిర్ణయించుకోవాల్సి ఉన్నది. వారు దేశ నాయకుల యొక్క అధికారులకు వినయము చూపించి వారితో కొనసాగుతూ ప్రభువు కొరకు గొప్ప కార్యములు చేసినందుకుగాను దేవునికి స్తోత్రములు.

ప్రతి విశ్వాసికి తెలుసు పాత స్వభావము మరియు కొత్త స్వభావం యొక్క వివాదము యొక్క అనుభవం. తన యొక్క స్థానము మరియు పరపతిని కాపాడుకొనుటకై “పాతవి” “విడిచిపెట్టి”జీవించ వలసియున్నది. సాతానుకి మీద ఏ అధికారము లేదు. కానీ తనకు అధికారం ఉంది అని నిరూపించుకోవాలని ఆశపడుతుంటాడు. క్రీస్తు రక్తము చేత పరిశుద్ధ పరచబడి నూతన స్వభావమును పొందుకొనియున్నాము. నూతనమైన వ్యక్తి పిలువబడిన మరియు ఎన్నుకొనబడిన మరియు నీతిమంతులుగా రూపొందించబడి పరిశుద్ధతను గ్రహించబడినవారై. నూతనమైన స్వభావము పరిశుద్ధాత్మ దేవునిచేత ముద్రించబడి మరియు దేవుని యొక్క నివాసస్థలముగా రూపొందించబడి మరియు పాత స్వభావము యొక్క అధికారమును కొట్టివేసి దేవుని సింహాసనంగా మార్చబడిన స్వభావము.

పాత స్వభావము మనలో ఉన్నంత వరకు, అతనిని పెంచిపోషించినంతకాలం, అతను ఉండటానికి హృదయములో ఏ మూలైయిన స్థానం కల్పిస్తే, అతడు కలవరము, అంతరంగా యుద్ధమును, మరియు నాశనమును నన్ను కలిగిస్తాడు. పాత స్వభావము చనిపోవలసింది. అతని పక్షాన జాలి చూపించి హృదయంలో ఏ కొంచెమైనా స్థానం కల్పిస్తే అప్పుడు అతడు పరిశుద్ధాత్మ యొక్క ఫలములన ప్రేమ సంతోషం సమాధానం ఓర్పు మరియు పరిశుద్ధతకు వ్యతిరేకంగా పోరాటం కల్పిస్తాడు.[210]

**?** ఈ సమయంలో ప్రతి ఒక్కరిని తమకు తాము నిజాయితీగా వారిని వారు పరీక్షించుకోవలసినగా కోరుచున్నాను. మౌనముగా మనలో మనము ఈ ప్రశ్నను అడగ వలసినదిగా కోరుచున్నాను: అంతరంగ పోరాటాలకు నిజమైన.............. ఏమిటి? నిన్ను నీవు రక్షించుకొనుటకు పరిశుద్ధాత్మ దేవుని సహాయము కొరకు ప్రార్థించుచున్నాము. మీకు సహాయంగా కింద ఇవ్వబడిన ప్రశ్నలను ఉపయోగించుకోవచ్చు:

నేను త్వరగా అభ్యంతర పచ్చ బడుతున్న నా? నన్ను ఇతరులు దూషించిన అప్పుడు నన్ను నేను నియంత్రించుకొనగలగుతున్నానా? చిన్నపిల్లలు నీ యొద్దకు రావడానికి భయపడుతున్నారా? నన్ను కించపరచు వారి విషయంలో త్వరగా ఆవేశపడుతున్నానా? నా చుట్టూ ఉన్నవారు వారి అభిప్రాయం నాతో పంచుకోవడానికి భయపడుతున్నారా? ఇతరుల కంటే ఆత్మీయంగానూ నైతికంగాను నేను ఉన్నతంగా ఉన్నానా? ఇతరులు సమస్యలు నేను వింటున్నానా లేదా కేవలం వారితో నేనే మాట్లాడుతున్నానా? నా స్వరమును ఆలోచన పూర్తిగా మరియు మర్యాదపూర్వకంగా చూపించడానికి ఉందా? సమస్య వినడానికిముందే నా ఆలోచనను మీద ఉద్దేశాన్ని వ్యక్తపరుస్తున్నానా? నన్ను నేను మంచి వాడిగా చూపించడానికి ఇద్దరు లేక లోపాలను ఎత్తి చూపిస్తున్నానా? నా వాదనను గెలవడం కోసం

210. ఫిలిపి 2;3-4

దేవుడు నాకు చెప్పాడు అని వాదిస్తున్నానా? ఇతరుల యొక్క పై రూపాన్ని చూసి వారిని విమర్శిస్తున్నానా? నా కోసం మంచివి మరియు పెద్దవి దాచుకున్నాన? ఇతరులకంటే నన్ను నేను గొప్పవానిగా నా హృదయంలో నేను అనుకుంటున్నానా?

## 4. ప్రాముఖ్యమైన సత్యం 4: నూతనంగా జన్మించిన తర్వాత దేవుని యొక్క సంపూర్ణతను మరియు పరిశుద్ధ జీవితం యొక్క సంపూర్ణతను అనుభవించడానికి స్వార్థజివితమందు చనిపోవలసియున్నది.

యేసు ఎవరైనా గాని ఆయనను అనుసరించడం శిష్యులువలే అనుసరించాలి అనుకుంటే వారు సంపూర్ణముగా వారి వారి సిలువను మోసుకుని ఆయనను అనుసరించవలసిందిగా తెలియజేశారు.[211] సిలువ అనగా ప్రస్తుత సమాజంలో అందంగా తయారు చేయబడి అలంకరణ కోసమే మెడలో వేసుకునే ఒక అలంకారపు వస్తువు కాదు, అది రోమియులు మరణానికి వాడే ఆయుధము. ఎవరైనా గాని ఒక నేరస్తుడు సిలువబడితే అతడు మరల తిరిగి జీవించడం అసాధ్యం. సిలువ వేయబడిన ఖైదీ యొక్క రక్తము మొత్తం కారి అతను చివరిశ్వాస విడిచే వరకు సిలువపై వేలాడ తీయబడతాడు. యేసు ఆయన ప్రతి శిష్యులను సిలువ ఎత్తుకొని అనుదినము ఆయనను అనుసరించుడి అని చెప్పినప్పుడు దాని యొక్క ఉద్దేశం మన పాత అహంకారం స్వభావమును, కఠినస్వభావమును యేసు క్రీస్తు వారి యొక్క సిలువపై మేకులు కొట్టి, క్రీస్తు విమోచించి అనుగ్రహించిన జీవమును పొందిన పరిచారకులవలె జీవించవలెను. పాత స్వభావము అనగా మన పాత కోరికలు ఆలోచనలు మన పేరు ప్రతిష్ఠలు కొర్కైన ప్రణాళికలు పాత జివిత విధానము సుఖభోగములు యొక్క పరుగు ఐహిక సుఖముల కోరికలను క్రీస్తు సిలువపై పరిత్యాగము చేసి జీవించడం. సంపూర్ణముగా ఆయన కొర్కై జీవించడం.

? మత్తయి సువార్త 16;24 అందరూ కలిసి చదవండి

అహంకారమును పరిత్యాగము జయ అంటే సమృద్ధి జీవము పొందుకొనుట![212] క్రీస్తు యొద్దకు పాపక్షమాపణ కొర్కై వచ్చే అనేక మందికి క్రీస్తు మరణము యొక్క సంపూర్ణ గురించిన అవగాహన తెలియకపోవచ్చు! సంఘ చరిత్ర లోని అనేక మంది గొప్ప పురుషులు మరియు స్త్రీలు ఈ సత్యం విషయమే అర్థం చేసుకొనెను:.

1). మార్టిన్ లూథర్: "దేవుడు శూన్యము నుంచి సమస్తము సృష్టించెను. అందుచేతనే దేవుని యొద్దకు వచ్చే మానవులు జూనియర్ కాకుండా దేవుడు వారి నుంచి ఏమి చేయలేడు.".

2). చానల్స్ హెడెన్ స్పర్జన్: "ప్రభు దగ్గర నన్ను నేను ఈ ప్రార్థన చేయడానికి నా మనసును కేంద్రీకృతం చేసుకొని ని నా స్వాతి జీవితమును విడిచిపెట్టి ఆయనయందు సంపూర్ణముగా జీవించుట నా ప్రార్థన.".

3). రీఛార్జ్ బాక్సటర్: "స్వనీతి అనేది ఒక భయంకరమైన శత్రువు...... మిగిలినవి రోగములు అన్నిటికంటే గుర్తించుట చాలా కష్టం మరియు దాని నుంచి బయటపడటం కూడా చాలా కష్టం.".

4). డైట్రిక్ బోన్ఆఫర్: " క్రీస్తు ఒక మనిషిని ఆయన ముందు అర్పించుటకు మరియు తన్నుతాను పరిత్యాగం చేయుటకై పిలిచెను".

---

211. మత్తయి 16;24

212. యోహాను 12;24

5). జే.ఐ. పాకర్ : "యేసుక్రీస్తు పరిత్యాగము ఒక ప్రాముఖ్యమైన షరతుగా ఏర్పరచెను. పరిత్యాగము అనగా దేవుని తండ్రిగా మరియు యేసుక్రీస్తుని ప్రభువుగా గుర్తించి అధికారమునకులోబడి జీవించుటకు సిద్ధముగా ఉండుట అని అర్థం... శరీర సంబంధమైన ప్రతి విషయంలోనూ చనిపోయి క్రీస్తు కొరకే జీవించుట దేవుని యొక్క అర్థము."

జార్జ్ ముల్లర్ అనే ఒక గొప్ప విశ్వాసమునకు మరియు ఇంగ్లాండ్‌లోని వేలమంది అనాథ పిల్లలకు 19వ శతాబ్దంలో ఇంగ్లాండ్ ప్రాంతంలో పరిచర్య చేసిన వ్యక్తిగా గుర్తింపు పొందిన వ్యక్తి. ఆయనను ప్రభువు పరిచర్యలో వర్ధిల్లడానికి మీ యొక్క రహస్యం ఏమిటి అని అడగగా, "ఒకరోజు నేను చనిపోయాను. ఆరోజు నేను పూర్తిగా చనిపోయాను"అని సమాధానమిచ్చాడు. ఆ మాట చెప్పి ఆయన క్రిందకి భూమిని తాకేంతగా మోకరించి, "జార్జి ముల్లర్‌గా నేను చనిపోయాను-అతని ఆలోచనలు, అతని అభిప్రాయాలు, అతని అభిరుచులు మరియు అతని యొక్క ఆశలు సహోదరులు ముందు సాక్షిగా ఉండటానికి ఆ క్షణం ముందు మరియు అది మొదలుకొని దేవుని ఎదుట అంగీకరించబడిన వ్యక్తిగా పొందుటకై చనిపోయాను".[213]

"పశ్చాత్తాపము", మరియు "విరిగి నలిగిన" జీవితమునకు ఇతర వాక్యదారిత పదాలు.[214]

## A. విరిగి నలిగిన జీవితమును గురించిన తప్పు భావములు .[215]

1. వీరిగినలిగిన హృదయం అనగా విచారము మరియు దుఃఖ ముఖముతో ఉండటము: విచారంతో ఉన్న వారి గురించి నవ్వు లేదా సంతోషము కోల్పోయిన వారిగా ఊహించవచ్చు. నిజానికి వాక్య ఆధారంగా విరిగి నలిగిన వారి జీవితములు విడిపించబడినవారై మరియు హృదయ అంతరంగమందు సంతోష కలిగినవారుగా గుర్తించవచ్చు.
2. విరిగి నలిగిన జీవితం అనగా బాధాకరమైనది: "నాలో మంచితనము లేదు! నేను పురుగు వంటి వాడును!" అని తప్పు భావములు ఇక్కడ కలగవచ్చు.
3. విరిగి నలిగిన నా మనసు అనగా లోతైన భావోద్వేగాలతో కూడినది: "బాధాకరమైన విషయం ఏమిటంటే, చాలామంది బకెట్లు బకెట్లుగా కన్నీళ్లు కారుస్తూంటారు. కానీ నిజమైన పశ్చాతాప జీవితం వారి జీవితంలో కలగదు".
4. విరిగి నలిగిన జీవితము అనేది లోతుగా గాయపరిచిన విచారకరమైన పరిస్థితి: ఒకరు అనేకమైన బాధలు ఎదుర్కొనవచ్చు కానీ, వారు ఇంకా గర్వంగానే జీవిస్తారు.

## B. విరిగి నలిగిన హృదయమును బైబిల్ ఈ విధంగా నిర్వహిస్తుంది

1. **విరిగినలిగిన మనస్సు:** "విరిగిన మనసు అనేది సంపూర్ణముగా ఒకరు స్వనీతిని విడిచిపెట్టడం- దేవుని చిత్తమునకు సంపూర్ణముగా సమర్పించుకోవడం. అనగా"అవును ప్రభు!" అని-ఏ విధమైన ఆటంకములు, హృదయ కాఠిన్యము చూపించకుండా- నా జీవితంలోని ప్రతి విషయంలో దేవుని యొక్క చిత్తమునకు లోబడియుండుట.[216]
2. **పశ్చాతాపం:** ఈ పదము ఒక రాయిని పొడి చేయడం లేదా ముక్కలు చేయడంగా అర్థం ఇస్తుంది.

---

213. http://www.rhetransformedsoul.com/additional-studies-life-studies/ dying-to self

214. కీర్తనలు 51;17,

215. క్రింద ఇవ్వబడిన సారాంశము ఎక్కువగా, Nancy Leigh DeMoss, Brokenness, Surrender, Holiness(chicago IL< Moody Publishers,2008)43-45

216. Ibid,44

217. Ibid, 44

"దేవుడు మనలో పొడి చేయాలనుకున్నది ఏమిటి? మన ఆత్మలను ముక్కలు చేయాలని, మన వ్యక్తిత్వంను నాశనం చేయాలని ఆయన ఉద్దేశం కాదు. ఆయన మన స్వార్థం జీవితమును తీసివేయాలని అనుకుంటున్నాడు."[217]

ఒక గుర్రపు స్వారీ చేసే వ్యక్తి గుర్రాన్ని భావించాలని లేదా కోపాన్ని తీర్చుకోవాలని దానిని కొట్టడు గాని, తన మాట వినాలని ఉద్దేశంతో దానిని కొడతాడు. నిజమైన విరిగి నలిగిన జీవితం ఏదనగా మన స్వార్థజీవితం విడిచిపెట్టి జీవము దేవుని ఆత్మను ప్రభువు మనకు అనుగ్రహించును లాగున దేవుని పై సంపూర్ణ విశ్వాసముతో ఆధారపడకు మరియు........ హృదయము నడిచి ....... మృదువుగా మారుటకు...... దేవుని నిజాయితిగా ఉండటం ........ ఇతరుల ఎదుట తగ్గించుకుని జీవించడం".[218]

## C. విరిగి నలిగిన వారి యొక్క స్వభావములు

మనలో "విరిగి నలిగిన మరియు పశ్చాత్తాప హృదయము" ఉంది అని ఎలా తెలుసుకొనగలవు? క్రింద పేర్కొనబడిన కొన్ని స్వభావులు క్రీస్తులో కనుగొనబడింది మరియు యు.కె నింపబడిన క్రైస్తవుల అందరిలో నిజముగా పెంపొందించబడిన స్వభావములు:

1. విరిగి నలిగిన హృదయం కలిగిన వారు ఇతరులకు బోధించే ఆత్మను కలిగి ఉంటారు.
2. విరిగి నలిగిన హృదయం కలిగిన వారు ఇతరుల కొరకై జీవించుటకు సిద్ధంగా ఉంటారు.
3. విరిగి నలిగిన హృదయము కలిగినవారు దేవుని భయము కలిగి ఉంటారు.
4. విరిగి నలిగిన హృదయము గలవారు సమర్పణ ఆత్మను కలిగి ఉంటారు.
5. విరిగి నలిగిన హృదయం కలిగిన వారు వారి యొక్క సంస్కృతి మరియు ఆచార విషయములో దేవుని యొక్క ఉద్దేశ్యము అంగీకరించును.
6. విరిగి నలిగిన హృదయం కలిగిన వారు తొందరపడుట లేదా కొరతలను చూసి భయపడరు.
7. విరిగి నలిగిన హృదయం కలిగిన వారు కృపనుబట్టి నిరహంకారంగా గౌరవమును స్వీకరించెను.
8. విరిగి నలిగిన హృదయం కలిగిన వారు వారి తప్పులను బట్టి మరియు వారి యొక్క పేరు ప్రఖ్యాతలు విషయమై భయపడేవారు కాదు.
9. విరిగి నలిగిన హృదయం కలవారు ప్రతి చిన్న విషయంలో దేవునికి విధేయులై ఉంటారు.
10. విరిగి నలిగిన హృదయం కలవారుదేవుని యొక్క నిర్ణయము కొరకై ఎదురుచూస్తారు.
11. విరిగి నలిగిన హృదయం కలవారు ఐహికమైనవాటిని బట్టి కాక విశ్వాసమును బట్టి జీవిస్తారు.
12. విరిగి నలిగిన హృదయం కలవారు సంతోషమును కాక పరిశుద్ధతను అనుసరించేవారు.

## 5. ప్రాముఖ్యమైన సత్యం 5: స్వానీతి యందు చనిపోవుట, పరిశుద్ధ జీవితము కొరకు సంపూర్ణమైన సమర్పణను కోరుకుంటున్నది.

దేవుని చిత్తము అనేది మనకు మనముగా అర్పించుకొనుట మరియు విధేయులుగా జీవించుటకు నిశ్చయత కలిగి ఉండకపోతే మన జీవితంలో జరగదు అని క్రీస్తు యొక్క మరణము మనకు తెలియజేస్తుంది. శ్రమల గుండా ఉంచకుండా సమర్పించుట మరియు దేవుని చిత్తములో ఎదుట అనేది మనలో చాలా మంది జీవితంలో జరగదు. దుష్టుడు చాలా తెలివైనవాడు. అనేకమంది విశ్వాసులను సాధారణ క్రైస్తవ జీవితం దేవుని

218. Ibid, 44

చిత్తము చిత్తమునకు వ్యతిరేకంగా పోరాడమని మరియు అందులో అంతిమ విజయం అనేది లేదు అని మోసగిస్తూ ఉంటాడు. శ్రమలు సర్వసాధారణగా కలుగుతూ ఉంటాయి, కానీ అవి శాశ్వతం కాదు. విశ్వాసము ద్వారా మనలో ఏర్పడుతున్న క్రీస్తు జీవితము అనేది ఇది శాశ్వత క్రైస్తవ జీవితం.

మానవ మరియు ఆత్మీయ యుద్ధ చరిత్రలో అనేకమైన విజయవంతమైన కథలు ఒక పరిపూర్ణమైన నిర్ణయంతోనే సాధ్యం అని వివరిస్తాయి. విజయము కొరకైన ఆకాంక్ష లేనప్పుడు యుద్ధ జీవితము, యుద్ధమునకు ఉపయోగించు బలాబలాలు అర్థమై పోతుంటాయి మరియు దైవికమైన జీవితమును కోల్పోవాల్సి ఉంటుంది. అందుకనే ప్రస్తుత విశ్వాసుల తరము విజయ కాంక్షతో ముందుకు వెళ్లడం అనేది అవసరం!

## A. మానవుడిగా యేసు యొక్క జీవితం విజయ కాంక్షకు ఒక ఉదాహరణగా మార్చబడినది.

గెత్సమనే తోటలో యేసు సిలువ శ్రమను పొందుటకు ఎంతో కలతచెందారు. కానీ ఆ తోట నుండి బయటికి రావడానికి ముందు ఆయన యొక్క హృదయము తండ్రి చిత్తమును నెరవేర్చుటకు సమ్సిద్ధముగా మార్చబడినది.[219] ఆయన దేవుని యొక్క "శాశ్వత" మాదిరి.

- ♦ తోటలో, యేసు దేవుని చిత్తము విషయమే నిజమైన శ్రమను అనుభవించాడు. ఆయనలో పాపపు స్వభావము లేదు, కానీ విధేయత కలిగి ఉండడానికి ఆయన యొక్క మానవ స్వభావం మీద ఒక బరువైన భారముతో కూడిన ఒత్తిడి తనపై పడింది.
- ♦ సార్వభౌముని యొక్క చిత్రము జరిగించుటకు యేసు తండ్రి యొక్క నిర్ణయమునకు విధేయత చూపించుట మార్గముగా నడిపించబడను.
- ♦ "నా చిత్తము కాదు నీ చిత్తమే జరుగును గాక", అని ఎప్పుడైతే యేసు ప్రార్ధించెనో, ఆ క్షణమందే విజయం అనుగ్రహించబడేను.
- ♦ తండ్రి చిత్తమునకు సమర్పించుకున్న క్షణమందు యేసు ఒంటరితనమును, మోసమును, అన్యాయము, అవమానవులను, మరియు మరణమును ఎదుర్కొనుటకు కృప మరియు ధైర్యము అనుగ్రహించబడేను. తండ్రి చిత్రమునకు సమర్పించుకున్న ఆ గడియలోనే యేసు దైవశక్తిని పొందుకున్నారు.

లోక పునాదులు వేయబడక ముందు నుంచి యేసు పాపము కొరకై అర్పించబడవలసిన దేవుని గొర్రెపిల్లగా ఎన్నుకొనబడేను. ఒకరకంగా దేవుని యొక్క ఆలోచనలలో విమోచన కార్యము ముందుగానే ముగించబడింది మరియు విజయం నిర్ణయించబడినది. అయినా కూడా అ విమోచన కార్యము అనేది ఒక యాంత్రికమైయినది కాదు. కానీ తగిన సమయంలో విజయము కొరకై శ్రమించవలసియున్నది. అదే మనకును అను గ్రహించబడినది.

అందుచేతనే దేవుని వాక్యము స్థిరముగా మరియు స్పష్టముగా దేవుడు విమోచించిన ప్రతి విశ్వాసిని,"పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైనా సజీవయాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడనీ, ఇట్టి సేవ మీకు యుక్తమైనది"[220] అని పిలుచుచున్నాడు.

---

219. లూకా 22;42

220. రోమియు 12;1

## B. అబ్రహాము: సంపూర్ణ సమర్పణ కు ఒక ఉదాహరణ.

ఒక రోజు దేవుడు, అబ్రహామును ఇస్సాకును తీసుకొని, క్రీస్తు చనిపోయిన పర్వతమైన మోరేబు పర్వతమునకు, అబ్రహాము తనను తాను దేవునికి సంపూర్ణముగా సమర్పించుటకు రమ్మని పిలిచాను. అబ్రహాముకు మరియు దేవునికి మధ్య ఏర్పడిన సంబందమునకు ఇది చాలా ప్రాముఖ్యమైన గడియ మరియు తన జీవితంలో దేవుడు పెట్టిన ఒక గొప్ప పరీక్ష.[221] తన ప్రయాణం మొదలుకొని అబ్రహాము విషయంలో దేవుడు చాలా స్పష్టముగా ఉన్నాడు. ''అప్పుడాయన నీ కుమారుడిని అనగా నీవు ప్రేమించు ఇస్సాకును తీసుకొని మోరియా దేశమునకు వెళ్లి అక్కడ అ నేను నీతో చెప్పు పర్వతములలో ఒకదానిమీద దహనబలిగా అతనిని అర్పించు మనిచెప్పను.''[222] అప్పుడు అబ్రాహాము ఏమాత్రము వ్యతిరేకించలేదు. మూడు దినాల కఠిన ప్రయాణం తర్వాత తను ప్రేమించు తన కుమారుని బలిపీఠముమీద కట్టి తన కత్తిని ఎత్తగా అబ్రహాము యొక్క నిర్ణయము చూడగలము.

గొప్ప విషయం ఏమిటంటే, అబ్రహం దహన బలి అయిన ఇస్సాకును, దేవుడు కోరుకోన లేదు. కానీ ఇస్సాకు అర్పించునంతగా అతని యొక్క సమర్పణను దేవుడు కోరుకున్నాడు.[223] ఇస్సాకుకు బదులుగా దేవుడు సంపూర్ణము మరియు పరిపూర్ణమైన దహనబలిగా యేసును అనుగ్రహించాడు. దేవుడు దహనబలులను కోరుకొనలేదు. కొన్ని శతాబ్దాల తరువాత రాజైయిన దావీదు హృదయశుద్ధిని కోరుకుంటూ ఈ విధంగా ప్రార్థన చేశాడు,''నీవు బలిని కోరుకొనువాడవు కావు, గోరినయెడల నేను అర్పించుదును, దహనబలి నీకిష్టమైనది కాదు, విరిగిన మనస్సే దేవునికి ఇష్టమైన బలులు. దేవా, విరిగి నలిగిన హృదయమును నీవు అలక్ష్యము చేయవు.''[224] నిజముగా దేవునికి మనము అర్పించ గలిగినది లేదా చేయగలిగినది ఈ లోకంలో ఏదీ లేదు. మన మీద ఉన్న పాపపు మరకలను మరియు నిందను తీసివేయగలిగినది ఏదీ లేదు. మనము చేయగలిగింది ఒక్కటే దేవుని వద్దకు వచ్చి విరిగిన మనసుతో సంపూర్ణ సమర్పణతో ఆయనకు విధేయత చూపుట ద్వారా కృప పొందుట మాత్రమే.

మరొకసారి, దేవుడు ఇస్సాకును చంపాలని అనుకోలేదు. ఆయన అబ్రాహాముతో కూడా ఇస్సాకును తీసుకుని వెళ్ళమన్నాడు. కారణం అబ్రహాము యొక్క నియంత్రణను తెలుసుకొనుటకు.''అప్పుడు ఆయన ఆ చిన్నవాని మీద చేయి వేయకుము, అతనిని ఏమియు చేయకుము, నీకు ఒక్కడైన్న నీ కుమారుని నా కియ్యా వెను తిరగలేదు. కనుక నీవు దేవునికి భయపడువాడవని ఇందువలన నాకు కనబడుచున్నది.''[225]

మరో మాటగా ''నాకు కావలసింది ఆ బాలుడు కాదు. కానీ నువ్వే అబ్రహం! నీవు సంపూర్ణముగా మరియు నీకున్న సమస్త విలువైనవని నాకు అర్పించగలవని తెలుసుకొనకోరుచున్నాను.'' మరో బావము ఏమిటంటే అబ్రాహాము తన కత్తిని దేవునికి విధేయతతో ఎత్తినప్పుడు అక్కడ చనిపోయింది ఇస్సాకు కాదు అబ్రహాము. వాగ్దాన పుత్రుని సైతము అర్పించుటకు సిద్ధపడిన అబ్రహాము తన వాగ్దానం కూడా విడిచిపేటడానికి చనిపోయెను. ఇది తెలుసుకొనుటయే దేవుని యొక్క పరీక్ష వెనకాల ముఖ్య ఉద్దేశం.

అదేవిధంగా దేవుడు మనకు విశ్వాసము ద్వారా శాశ్వత జీవము అందించాలని అనుకుంటున్నాడు. మరియు ఆయన మనలను సజీవ దహనబలిగా మన కత్తి నెత్తి "ప్రభువు ఇది నా జీవితం కాదు ,నీదే! అని,

---

221. అదికాండం 22;1

222. అదికాండం 22;2

223. అదికాండం 22;12

224. కీర్తనలు 51;16-17

225. అదికాండం 22;12

నీవు నిర్ణయించిన సమస్తము నా జీవితంలో జరిగించు, ఏమి జరిగినా నీకు సంపూర్ణ వినయము చూపిస్తాను. నీవు ఎక్కడికి వెళ్ళమని అజ్ఞాత ఇస్తావో అక్కడికి నేను వెళ్తాను, నీవు ఏమి చెప్పినా అది నేను చేస్తాను, ఎక్కడ ఉండమని నీవు చెప్తావో, అక్కడ నేను ఉంటాను, నీవు ఏమి ఉండాలని కోరుకుంటున్నాము ఆ విధంగా నేను ఉంటాను" అని చెప్పడం దేవుడు కోరుకుంటున్నాడు. ఈ విధంగా చేయడం చాలా కష్టం. ఎందుకనగా మన స్వార్ధ స్వభావము వెనక్కి లాగుతూ ఈ లోకం వైపు నడిపిస్తుంది.

దేవుడు తన సార్వభౌమత్వమునకు మరియు సంపూర్ణ అధికారమునకు అడ్డగిస్తున శరీరమునందు చంపబడిన వారుగా ఉండాలని కోరుకుంటున్నాడు. ఈ విషయములలోనే మన శరీరం దేవునికి వ్యతిరేకంగా పోరాడుతుంది మరియు ఆయన చేతులను వెనక్కి నెట్టి వేస్తుంది. ఈ శరీరస్వభావము ఎప్పటికీ దేవుని విమోచనను పొందుకొనలేదు. మరియు ఆయన అధికారమునకు లోబడి ఉండలేదు

సంపూర్ణ సమర్పణ జీవితాన్ని నీవు కలిగి ఉన్నావా? దేవుడు జీవితములో నీవు ప్రేమించే విషయంలో చనిపోయి ఉన్నాడు?

## తరువాత పాఠమునకు చేయవలసిన సాధనలు;

1. వాక్యభాగాలను తిరగచేస్తు, పరిశుద్ధాత్మ దేవుడు మర్మములను బయలు పరుచ్చులగున ఈ పాఠంను పునర్విచారము చెయుటకు కనిసం రోజులో 30 నిమిషాలు గడపండి.
2. దేవుడు నీకు భయలు పరిచిన కోత్త విషయాలను ముఖ్యంగా నీ జీవితములో కచ్చితంగా తీసుకోవలసిన మార్పులను అనుధిన ద్యానమును వ్రాయడం అలవరచుకోండి.
3. రోజుకు కనిసం ఒక కీర్తనను ద్యానము చెయండి మరియు ఆ కీర్తనలో దేవునిని గురించి మరియు ఆయన స్వభావమును గురించి కీర్తనాకారుడు ఎమని చెప్పాడో అనుదిన ద్యానమునందు వ్రాయండి.
4. ఈ పాఠమును ఆదారం చేస్తుకుని మీ వ్యక్తిగత ప్రార్ధనలో ఆత్మీయ రూపాంతరము గురించి మరియు ఎదుగుదలను గురించి అనుదిన ద్యాన పుస్తకంలో వ్రాయండి.
5. Dr. Brown's Daily Prayer Guide అను పుస్తకమును మీ వ్యక్తిగత ప్రార్ధన సమయంలో ఉపయోగించండి.

# పాఠం 6

## స్వాబీజ్ఞా ద్వారా ఆత్మీయ రూపాంతరం

### 5 పాఠం పునర్విచారణ:

చివరి అధ్యాయం నుంచి ఆరు ప్రధాన సత్యాలను రాయండి. ఐదవ పాఠం నుంచి నేర్చుకున్న వ్యక్తిగత ప్రార్థన వాటిని గదిలో పంచుకోవడానికి సిద్ధంగా ఉన్న విద్యార్థులను అడగండి. అదేవిధంగా ఆత్మీయ పునాదిరాళ్లను మరొకసారి పునర్విచారణ చేయండి.

### ముఖ్య ఉద్దేశం:

పాఠం ముగిసేసరికి విద్యార్థులు:

1. మన గురించి మనం తెలుసుకుంటూ ప్రథమ సత్యాలను అర్థం చేసుకుని ఉండాలి.
2. ఆధ్యాత్మికంగా నలిగిన వారికి కలుగు కృపా ఫలములను అర్థం చేసుకుని ఉండాలి.
3. ఆత్మీయంగా నలిగిన వారి జీవితాలను యేసుక్రీస్తు వారి జీవితము ఏ విధంగా మలచునో వివరించ సమర్థులైన ఉండాలి.
4. క్రీస్తు స్వరూపమును ఏవిధంగా పెంపొందించుకోవాలో తెలిసి ఉండాలి.

### జీవితంలోని కొన్ని ఘటనలు:

మా మామగారు ఇంటి ముందు అందమైన బేరి పండు చెట్టు ఉంది. అది ఒక అందమైన చెట్టు చూడడానికి బొమ్మలు కొంచెం కిందకి వాలి అందంగా ఉంటుంది. నాకు గుర్తుంది 15 సంవత్సరాల క్రితం ఆ చెట్టు నాటినపుడు నేను మా కుటుంబం సందర్శించడానికి వచ్చాం. మొదటగా నేను గుర్తించింది ఏంటంటే దాన్ని నాటిన వారు చిన్నగా సరిగా నాట లేదు. నేను దానిచుట్టూ తవ్వి దాని వేర్లు సరిచేసి మరలా తిన్నగా నాటాలి అనుకున్నా, కానీ ఎప్పుడూ నేను ఆ పని చేయలేదు. ఇంతలో మొక్క కాస్త అది ఒక మంచిచెట్టు అయ్యింది, కానీ ఇప్పటికీ నాటినపుడు ఏ విధంగా ఒంకరగా నాటబడినదో అలాగే పెరిగింది. కాలక్రమంలో అది తిన్నగా చేయబడలేదు. సంవత్సరాల తరబడి కాస్తున్న సూర్యుడి గాని, గాలి కానీ,వర్షం కానీ దానిని తిన్నగా చేయలేక పోయాయి. చెట్టు పెరిగి పెద్దదయింది దాని కొమ్మలు విస్తరించాయి. సమతుల్యంగా లేని ఈ చెట్టును కూలి పోతుందేమో అన్నంతగా ఎదిగాయి. కానీ అలా జరగలేదు. కానీ అది ఎప్పటికీ వంగిన చెట్టు లాగానే ఉంది.

మనుషులు కూడా ఆ చెట్టు వలె వాళ్లు నాటబడిన చెట్టుగానే ఎదుగుతూ ఉంటారు. మనలో ఉన్న వంకర తనము తిన్నగా చేయబడుతుంది, మరియు గరుకైనవి నున్నగా చేయబడతాయి. దీనినే కృప అంటారు! క్రైస్తవ జీవితంలో దేవుని వాక్యమునకు విధేయతా హృదయము,బోధించే ఆత్మ, మరియు తగ్గించుకొని విధేయులుగా జీవించడం కంటే మరి ఏది కూడా ప్రాముఖ్యము కాదు. వంగిన మనుషులు వంగిన మొక్క లాంటి వారు, వారు జీవిత కాలంలో హృదయమనే ఈ మట్టిని కఠినత్వాన్నికి అనుమతించడంవలన వాళ్ళు

తిన్నగా చేయబడడం చాలా కష్టం.

పూర్వపు పాఠంలో మనము ఎనిమిది ప్రాముఖ్యమైన సత్యాలకు విధేయులుగా ఉండు స్త్రీలనుగా మరియు పురుషులనుగా ఉండుటకు దేవుడు పిలిచాడని మనము బోధించుకున్నాము. ఈ పాఠంలో వాటిలో కట్టడం ఎలా అనేది నేర్చుకుంటాము.

## గొప్ప భావం

స్వాబీజ్ఞాన- నన్ను గురించిన జ్ఞానం- క్రీస్తు స్వరూపములో రూపించడం అనేది అతి క్లిష్టమైనది. ఒక్కరు తమ గురించి తాము తెలుసుకొనుటలోనీ సత్యం ఏమిటంటే అపవిత్రమైన "నేను" అనే తత్వం భయంకరమైన శత్రువు అని తెలుసుకొనుటయే.

## పాఠం

### 6. ప్రాముఖ్యమైన సత్యం-6 : స్వార్ధ జీవితంమునందు మరణము క్రీస్తు స్వరూపము లోనికి ఆత్మీయ రూపాంతరం చెందటకు కేవలము కృప చేత విశ్వాసము ద్వారా

స్వార్ధ జీవితం యొక్క ముగింపు కృప యొక్క క్రియగా అర్థం చేసుకొనుటలో జాగ్రత్తగా ఉండాలి. చాలామంది క్రైస్తవులు వారి పాప స్వభావమును చంపుట ద్వారా నీతిమంతులుగా మారాలని ప్రయత్నిస్తున్నారు. కానీ మనకు మనముగా పాపపు స్వభావాన్ని చంపలేము. అంతేకాదు పరిశుద్ధ జీవితమును,పునరుద్ధాన జీవితమును మనంతట మనము కలిగియుండలేము. కేవలం దేవుడు మాత్రమే వీటిని మనలో సంపూర్ణము చేయును. మన క్రమశిక్షణ మరియు చిత్తశుద్ధి అహంకారమును మరియు దాని యొక్క స్వలాభ స్వభావం వల్ల పుట్టుకొచ్చిన వాటన్నిటిని ఓడించ లేవు.[226] నేను అనే అహంకారం, ఒక మహావృక్షం యొక్క వేరులులాగా మన యొక్క ప్రతి నిర్ణయంలో, ప్రతి మంచి పనిలో, ప్రతి క్రియలలో, సమర్పణలో మరియు మన జీవితము లోని అన్ని బంధాలలో ఇమిడిపోయి ఉంది. కేవలం కృప మాత్రమే ఈ బంధకాలను తెంచగలదు. ఈ కృప ఎక్కడ దొరుకుతుంది?

### A. సిలువ మరియు పునరుద్ధరణ శక్తిలో కృప కనుగొనబడి, విశ్వానము చేత రూఢీపరచబడింది.

స్వార్థం నుండి కేవలం శిలువ మాత్రమే విడిపించగలదు. క్రొత్తనిబంధన నిరంతరము అందిస్తున్న సందేశము ఇదే. గలతీయులకు 5:24 మరలా చూడండి. ఇక్కడ పౌలు సిలువ మరియు సిలువలో దాని యొక్క ముఖ్యమైన పాత్ర, ఆత్మతో నింపబడిన జీవితం గురించి ఈలాగు చెప్పెను, "క్రీస్తుకు చెందినవారు శరీర స్వభావాన్ని, దానితోకూడా దాని కోరికలనూ ఇచ్ఛములనూ **సిలువ వేశారు.**" "సిలువ" అనే పదము క్రీస్తు సిలువను సూచిస్తుంది.

గలతి సంఘము వ్రాసిన ఈ పత్రికలో పౌలు ముందుగా సాక్ష్యం ఇస్తూ స్వార్థ జీవితం మీద సిలువ వద్ద జయము ప్రకటించబడింది అని, మరియు తను ప్రస్తుతం అట్టి సత్య జీవితమనే జీవిస్తున్నానని:" **నేను క్రీస్తుతో కూడా సిలువ వేయబడియున్నాను.** ఇకమీదట జీవించువాడను నేను కాను, క్రీస్తే నాయందు

226. కొలస్సియు 2; 23

జీవించుచున్నాడు! నేనిప్పుడు శరీరమందు జీవించుచున్న జీవితము నన్ను ప్రేమించి, నా కొరకు తనను అపగించుకొనిన దేవుని కుమారుని యందలి విశ్వాసమువలన జీవించుచున్నాను."[227] ఇక్కడ విరుద్ధవాదం ఒకటి వినిపిస్తుంది. ఒక మనిషి ఒకేసారి మరణించి మరియు బ్రతికి ఎలా ఉండగలడు?

? **విచారించండి:** ఒక మనిషి ఆత్మీయంగా మరణించి మరియు ఆత్మీయంగా సజీవుడుగా అదే సమయంలో ఉండగలిగే సందర్భము ఏమిటి? ఈ వాక్యభాగములో విశ్వాసము ఎంత ప్రాముఖ్యం?

"నేను సిలువ వేయబడితిని" అని పౌలు చెప్పినప్పుడు, అతను పాతమృత ఆత్మీయస్వభావము- పాత అహంకార జీవితం, స్వార్థజీవితం గల పౌలు -సిలువ యొద్ద జయించబడెను, అని చెప్తున్నాడు. "నేను" అనే జీవితం సజివముగా చెయబడిన పునరుద్దాన జీవితమే, "నేను" అనే జీవితం జయించిన క్రీస్తు జీవిస్తూ మరియు ఆయనే రాజ్యమేలుతున్నారు. ఈ జీవితం ఇప్పుడు పరిశుద్ధాత్మ దేవుని యొక్క స్వాధీనంలో ఉన్నది.ఈ జీవితంలోనే ఒకని యొక్క సొంత నిర్ణయాలు తీసివేయబడి క్రీస్తు నిర్ణయము ప్రధానముగా చేయబడును. పౌలు యొక్క సాక్ష్యము క్రీస్తు యొక్క మరణ పునరుద్ధానములో పాలిభాగస్తులగుట ప్రధానమని కేవలం పాపక్షమాపణ కోసమే కాక స్వార్థ జీవితంలో మృతులముఅని కూడా బయలు పరుస్తుంది. [228]

చాలామంది క్రైస్తవులు ఓటమిపాలైన జీవితంలో జీవిస్తున్నారు. కారణం సిలువు యొద్ధ ఓడించబడిన శత్రువుని తమంతట తాము జయించాలని ప్రయత్నిస్తున్నారు. వారు తమవైపు అధికంగా చూసుకుంటూ క్రీస్తు వైపు తరచూ చూస్తూ ఉంటారు. హీరో ఓనోడా అనే ఒక జపాన్ సైనికుడు యొక్క యదార్థ కథ ఈ విధంగా చెబుతోంది. జపాన్ శత్రువుల యెదుట లొంగిపోయింది అని వార్త తెలియకపోవడం వలన రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత 24 సంవత్సరాలు, 1974 వరకు, ఫిలిప్పీన్స్‌లోని లుబాంగ్ అనే దీనిలో మిగిలిపోయాడు.[229] ఈ సంవత్సరాలలో మిస్టర్ ఓనోడా ఫిలిపినో ప్రాంతీయుల మీద యుద్ధం చేయించు 30 మందిని చంపేశాడు! చాలామంది యుద్ధం ఆగిపోయిందని అతనిని ఒప్పించడానికి ప్రయత్నించారు, కానీ అతడు తన పూర్వపు కమాండింగ్ అధికారి అతను చూడటానికి వచ్చి అధికారికంగా ఆదేశాలను సమర్పించే అంతవరకు అలా చేస్తూనే ఉన్నాడు.

హీరో లాగానే చాలామంది క్రైస్తవులు సిలువ యొద్ద పాత అహంకార జీవితము మరియు స్వార్థ జీవితము ఓడిపోయినవనివారి హృదయాలుకు సందేశం అందకపోవడం వలన లింకును ఓడిపోయిన శరీరముతో యుద్ధం చేస్తూనే ఉన్నారు. కృప యొక్క రహస్యం ఏమనగా సిలువయందు ఆనందించడమే.

## B. మనలో నివసించు యేసు యొక్క ప్రసన్నత ద్వారా కృపను కనుగొనవచ్చు.

గలతీయులకు2:20-21 లో క్రీస్తుతోకూడ సిలువ వేయబడడం దేవుడు ఏర్పాటుచేసిన ఏకైక పరిష్కారమని స్పష్టముగా పౌలు చెప్పెను. క్రీస్తుతో సిలువ వేయడం అనేది మనలను క్రీస్తు సంపూర్ణతకు, సంపూర్ణ వినయము, సమర్పణ ప్రేమ,:" క్రీస్తే నాయందు జీవించుచున్నాడు,.... నన్ను ప్రేమించి, నా కొరకు

227. గలతీయు 2;20,21

228. గలతీయు 6:14-15 ను కూడా గమనించండి.

229. http://ww.bbc.com/news/world-asia-25772192

తన్నుతాను అప్పగించుకొన్నిన దేవుని కుమారుడు," అప్పగించుకొనుటయే. పౌలు తన జీవితం గురించి ఇప్పుడు" క్రీస్తే నాయందు జీవించుచున్నాడు" అని వివరిస్తాడు. ఇదే పరిశుద్ధ జీవితం యొక్క రహస్యం! డెన్నిస్ కినలా " క్రీస్తు వలే మారడమే కృపా కార్యము. ఇది కేవలము క్రీస్తు మనలో జీవించుట వల్ల కలుగుతుంది, మనము ఆయనలా జీవించడానికి ప్రయత్నించడంవలన ఇది కలగదు."[230]

విచారకరమైన సంగతి ఏంటంటే ప్రస్తుత దినాలలో అనేకమంది క్రీస్తు యొక్క జీవిత అనుభవమును పొందలేకపోతున్నారు. కారణం మనలో నివసించు ఆయన ప్రసన్నత గుర్తించలేక పోవడం వల్లనే వారు జీవించలేక పోతున్నారు. ఇతరులు ఆయన బలము చేత జీవించటం లేదా వారు కలిగి ఉండవలసిన ఆయన సహవాసమును కనుగొనలేకపోతున్నారు.

? యోహాను 15లో ఫలభరితమైన జీవితమునకు యేసు చెప్పిన "రహస్యం" ఏమిటి? క్రీస్తులో అంటు కట్టబడటం అంటే ఏమిటి అని వివరించండి.

## C. మనలో నివసించు పరిశుద్ధాత్మ దేవుని యొక్క ప్రసన్నత ద్వారా కృప అనుగ్రహించ బడును.

ఆత్మార్పణ అనేది పరిశుద్ధాత్ముని యొక్క సంపూర్ణ ప్రసన్నత మరియు స్వాధీనములో ఉండుటకు అవకాశం కల్పిస్తుంది. ఎఫెసీయులకు5:18 యొక్క అర్థం ఇదే:" మధ్యముతో మత్తులై ఉండకుడి,.... అయితే ఆత్మ పూర్ణులైయుండుడి." పరిశుద్ధాత్మ దేవుని ద్వారా యేసు మనలో నివసిస్తాడు. కానీ సంపూర్ణముగా మనము పాపములో మృతులైనప్పుడు మాత్రమే ఆయన కార్యములు మనలో సంపూర్ణముగా జరిగిస్తాడు.[231] గలతీయుల 5వ అధ్యాయము మరియు కొత్త నిబంధనలోని మరికొన్ని వాక్య భాగాలను అనుసరించి, క్రీస్తును పోలిన జీవితము, ఆయన ప్రసన్నత మనలో నివసించుటయే విజయమునకు ప్రథమ కారణం. దీని గురించి పౌలు ఎలా చెబుతున్నాడో గమనించండి: "అయితే ఆత్మ ఫలమేమనగా, ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము."[232] ఇక్కడ ఆత్మఫలములు అనగా ఆయన(పరిశుద్ధాత్మ యొక్క) ఫలములు అని అర్థం, మనది కాదు! నీవు నేను భూమియందు పడి చనిపోయిన గింజ మాత్రమే[233] అని మనం చనిపోయినప్పుడు, మరియు అనుదినము చనిపోతున్నప్పుడు, ఆయన్ని మనకు జీవము అనుగ్రహించెను, వృద్ధి కలిగించి మరియు ఫలాలు అనుగ్రహించెను. కొన్నిసార్లు ఈ విషయం మనం మరిచిపోయి మనంతటగా మనము మంచిగా ఉండాలని ప్రయత్నిస్తుంటాము! కానీ దేవుడు మాత్రమే నన్ను మంచిగా మార్చగలడు.

దేవుడు నన్ను మంచిగా మార్చే విధానం కొన్నిసార్లు బాధాకరంగా ఉంటుంది. ఎలాగంటే ఆహారంలో కల్తీ ఉన్నట్టుగా, అహంకారము మరియు దాని యొక్క ప్రతిరూపములు నా స్వభావములో ఇమిడి ఉన్నవి. కేవలం పరిశుద్ధాత్మ దేవుడు మాత్రమే దానిని శుద్ధి చేయగలరు. ఆయన దీనిని ఎలా చేస్తాడు? బాప్తిస్మమిచ్చు యోహాను యేసు "పరిశుద్ధాత్మతోను మరియు అగ్నితోనూ మీకు బాప్తిసం ఇచ్చును" [234] అని ప్రకటిస్తాడు. ఒక విశ్వాసి యొక్క హృదయము బంగారం లాంటిది బయటినుండి శుభ్రపరచపడదు. ఎందుకంటే మురికి లోపల ఉండి దేవుని యొక్క నీతితో కలిసిపోయి ఉంటుంది. అది పరిశుద్ధాత్ముని యొక్క అగ్నిచేత కరిగించి మరియు శుద్ధి చేయవలసియున్నది.

---

230. Dennis Kinlaw, "The mind of Christ," High Calling, January- February,2017,1,9.

231. యోహాను 14;16

232. గలతీయు 5;22

233. యోహాను 12;24

234. మత్తయి 3;11

పేతురు యొక్క సాక్ష్యం ప్రకారం పెంతుకోస్తు రోజున శిష్యులందరూ ఈ శుద్ధీకరణ అనుభవాన్ని పొందారు:" మరియు హృదయములను ఎరిగిన దేవుడు మనకు అనుగ్రహించినటుగానే వారికిని పరిశుద్ధాత్మను అనుగ్రహించి, వారినిగూర్చి సాక్ష్యం ఇచ్చెను. వారి హృదయములను విశ్వాసము వలన పవిత్ర పరిచి మనకును వారికిని ఏ భేదమైనను కనపరచలేదు."[235] మన హృదయములను నిరంతరము శుద్ధిచేయు పరిశుద్ధాత్మ యొక్క ప్రసన్నతయందు సంతోషించుము.

**7. ప్రాముఖ్య సత్యము-7: మనలో ప్రభువైన యేసుక్రీస్తు వారి యొక్క జీవితం మనము అహంకారమునందు మరణించుట యొక్క ఫలము.**

అహంకారం వద్ద చనిపోవుట ముఖ్యము కాదు కానీ క్రీస్తుకు సమర్పించుకున్న జీవితం యొక్క ప్రారంభం. భూమిలో విత్తనములు పాతి పెట్టబడడం వాటిని నాశనం చేయడానికి కాదు, కానీ అవి ఎన్నడూ ఊహించలేని రితిగా అవి జీవించడానికే పాతిపెట్టబడుటలోని ముఖ్యకారణం!

**యేసు యొక్క స్వభావము ఇంకా ఇంకా ప్రతిబింబించే జీవితమే క్రైస్తవ జీవితం.** పరిశుద్ధంగా జీవించడం యొక్క అర్థం ఇదే. ఆయన యొక్క జీవితము మరియు బోధలు లేని ఏ విధమైన పరిశుద్ధ జీవితం లేదా పరిశుద్ధత గురించిన బోధ పరిశుద్ధమైనది కాదు. "ప్రపంచం క్రీస్తును తెలుసుకునే ఏకైక మార్గమే మన ద్వారానే. అందుకనే మన జీవితాలకు మనము ఎవరి పక్షాన ప్రాతినిధ్యం వహిస్తున్నమో ఆయనకు మధ్య సత్ సంబంధాలు ఉండవలెను. "[236]

- ♦ పరిశుద్ధత ఒక శక్తి కాదు.
- ♦ పరిశుద్ధత అంటే లోక నుండి విడిపోవుట కాదు.
- ♦ పరిశుద్ధత అంటే సరైన పనులు చేయడం కాదు.
- ♦ పరిశుద్ధత అంటే ఆత్మీయ వరము కాదు.

ఇవన్నీ కూడా పరిశుద్ధత యొక్క ఫలాలు, కానీ నిజమైన నీతి తత్వం యేసు యొక్క జీవితమే. అహంకారంలో చనిపోవుట క్రీస్తు జీవితం మనలో ఏర్పడుట లేదా తద్వారా ఏర్పడుట. మనలో ఎదుగుతున్న యేసు యొక్క జీవిత స్వభావములను గూర్చిన కొన్ని స్వభావములు. :

**A. యేసు యొక్క జీవితం హృదయశుద్ధి గలవారు ద్వార విశదపరచపడుతుంది అది దయాళ్ళుత్వము, సమర్పణ,త్యాగపూరితమైన ప్రేమ కలిగిన జీవితములో ఎదుగుతున్న జీవితము.** [237]

**B. పరిశుద్ధాత్మ చేత నింపబడిన మరియు బలపరిచిన బడినహృదయశుద్ధి గల జీవితము ద్వారా యేసు యొక్క జీవితము విశదపరచపడుతుంది.** [238]

**C. హృదయ శుద్ధి కలిగి శుద్ధీకరణ యందు : శాంతి, మంచితనము, విధేయత, దయ, నిస్వార్థము, మరియు వేషధారణలేని జీవితమునందు యేసు యొక్క జీవితము విశదపరచపడుతుంది.**[239]

**D. ఆత్మీయ బోధ యందు లోతైన జీవితం కలిగియున్న హృదయశుద్ధి కలిగిన జీవితమునందు యేసు యొక్క జీవితము విశదపరచబడుతుంది.** [240]

**E. నిమ్మలమును, శాంతమును మరియు భయమును మరియు ఆందోళన నుంచి**

---

235. అపోస్తలు 15;8, 9

236. Kinlaw,9.

237. యాకోబు 1;27, 1 యోహాను 3;16

238. ఎఫేస్సి 5 ;18, అపోస్తలు 2;4, 4;31.

విడుదల పొందిన శుద్ధ హృదయంనందు విశదపరచపడుచున్నది. [241]

**F.** నహవాన జీవితం కలిగిన శుద్ధహృదయంనందు యేసు యొక్క జీవితము విశదపరచబడుచున్నది.[242]

**G.** అనుదిన పాపముల యందు జయించిన వారు జీవితంనందు శుద్ధ హృదయం ద్వారా యేసు యొక్క జీవితంవిశదపరచబడినది. [243]

**H.** మానవతా విలువలు కలిగిన నా హృదయమునందు యేసు యొక్క జీవితం విశదపరచబడుచున్నది.[244]

పరిశుద్ధ జీవితం యొక్క స్వభావమును నేర్చుకొనుటకు బైబిల్ గ్రంథము నుండి ఏదైనా ఒక పేజీని నేను ఎన్నుకోవాల్సిన సందర్భం వచ్చినప్పుడు నాకు తెలిసి ఫిలిప్పీయులు 2 నేను ఎన్నుకొనే వాక్యము. మనము జీవించవలసిన జీవితమును గురించి మరియు మారవలసిన జీవిత విధానము గురించి సత్యమును బయలు పరిచిన బైబిల్‌లోని చక్కని అధ్యాయము ఇది.

? ఫిలిపి 2; అధ్యాయము నుండి యేసునందు నిస్వార్థ పరిశుద్ధ స్వభావం గురించి పట్టికను తయారు చేయుము. మీ బృందంతో అవి పంచుకొనవలెను.

స్వార్థంతో నిండి ఉన్న వాళ్లు అలంకారములకు మరియు పేరు ప్రఖ్యాతలకు బానిసలుగా ఉండటం మరియు తోటి మానవులకు వినయముతో పరిచర్య చేయలేరు.

డాక్టర్ డానిస్ కీన్‌లా అనే ఒక మంచి శక్తివంతమైన సువార్తికులు మరియు సాల్వేషన్ ఆర్మీలో ప్రభావితమైన నాయకుడిగా గుర్తింపు పొందిన వ్యక్తి గురించి ఈ విధంగా చెప్పారు.

శామ్యూల్ బ్రేనగల్ చివరి సంవత్సరంలో బోస్ట్ యూనివర్సిటీలో చదువుతున్నప్పుడు అతనికి ఒక సంపన్నమైన సౌత్ ఇండియనా ప్రాంతంలోని సంఘాన్ని అప్పజెప్పాలని ఆశించారు. తన పరిచర్యను ఉన్నతమైన సామాజిక సంఘంలో మొదలు పెట్టడానికి మంచి అవకాశం దొరికింది. కానీ అది అతను దేవుని చిత్తంకాదని సాల్వేషన్ ఆర్మీలో జతకలిసి జనరల్ విలియం బూత్ దగ్గర పనిచేశారు.

బూత్ "నువ్వు చాలా ప్రమాదకరం నువ్వు మాకు వద్దు" అని చెప్పారు. అందుకు బ్రేనగల్ " ప్రమాదకరం? అంటే మీ ఉద్దేశం ఏమిటి?"అని అడిగాడు. బాగా చదువుకున్న నీ పైన ఉన్న అధికారులకు నువ్వు లోబడి ఉండటానికి ఇష్టపడవు." అనే బూత్ చెప్పాడు. అందుకు బ్రేనగల్ "నాకు ఒక అవకాశం ఇవ్వండి"అని అడిగాడు. అప్పుడు బ్రేనగల్ బూట్లుతో చూడడానికి లండన్‌లో సెంట్రల్ సాల్వేషన్ ఆర్మీ క్రాప్స్ నందు నియమించబడ్డాడు. శుభ్రంగా లేని ఆ ప్రాంతంలో నీళ్ళతోనిండి చాలా అపరిశుదముగా ఉన్నా నేలపై కూర్చుని బ్రేనగల్ అక్కడి వస్తున్నా విశ్వాసుల యొక్క బూట్లు తుడవడం ప్రారంభించాడు.

ఒకరోజు బ్రేనగల్‌కి అంతరంగములో ఒక స్వరం,"నువ్వు ఒక మూర్ఖుడివి"అని వినపడింది. అందుకు బ్రేనగల్ "దాని అర్థం ఏంటి?" అని అడిగాడు. గుర్తుచేసుకో తన ప్రతిభ అంతటినీ భూమిలో పాతిపెట్టిన మనిషిని? నీవ్వు తీసుకున్న ప్రతి తర్ఫీదు వ్యర్థం అయిపోయింది. వాటిని దూరంగా నువ్వు విసిరేశావు."అను స్వరం వినబడినప్పుడు. బ్రేనగల్ దిగాలుగా కూర్చుని,"ప్రభువా, నేను ఓడిపోయానా? నీ యొద్ధ నేర్చుకోవడం నేను కోల్పోయానా?" అని

239. యాకోబు 3;16 ,17
240. మత్తయి 5;8
241. కీర్తన 37;37, యోషయా 26;3, మత్తయి 11;28 30
242. 1 యోహాను 1;6-7
243. హెబ్రి 12;1
244. ఫిలిపి 2

ప్రార్థన చేయడం ప్రారంభించాడు. అందుకు ప్రభు, "శ్యామ్ నీ పాదాలు నేను అడిగాను గుర్తు పెట్టుకో" అనే సమాధానం వినేను. ప్రభు సన్నిధి కనుగొన్న వెంటనే కూర్చున్న మురికిగా ప్రాంతం అంతా కూడా బ్రేనగల్‌కి స్వర్గంలా మారింది. ఆ రోజు మొదలుకొని అతను ఇతరుల కొరకు సమయాన్ని వెచ్చించడం ప్రారంభించాడు. ఇది కేవలం పరిశుద్ధాత్మ దేవుని యొక్క శక్తి చేత సమర్పణతో ఆలోచించడం ద్వారా మాత్రమే సాధ్యమవుతుంది."[245]

ప్రభువైన యేసు యొక్క వినయ జీవితానికి పరిశుద్ధ జీవితం సరిత ఎడల దాని విషయంలో జాగ్రత్తగా ఉండు.

## 8. ప్రాముఖ్యమైన సత్యం 8. క్రీస్తును పోలి ఫలించే జీవితం కలిగి ఉండటానికి ఒక స్థిరమైన నిస్వార్థ మరియు క్రీస్తు స్వాధీనమైన ఉన్నతమైన జీవితాన్ని మరియు స్వభావం కలిగి ఉండటం ముఖ్యం.

హృదయశుద్ధి కలిగి ఉండుట పరిశుద్ధతను అనుసరించుటకు సంబంధం లేదు. మనము నడుపుతున్న మరియు క్రిందకి దింపడానికి సిద్ధంగా ఉన్నా విమానం పైలెట్ లాంటి వాళ్ళము. విమానం దింపడానికి అనుమతి లభించిన దానిని దింపడానికి అనేక విధాలుగా సరిచూసుకోవలెను.

క్రైస్తవుల యొక్క ఆత్మీయత స్వార్థ జీవితమునందు మరణించి, నిరంతరం మరణిస్తూనే ఉండే జీవితము.[246] మన బలి సజీవ బలి. ఒక నిరంతర బలి. శరీరమందు మరణించుట అనేది ఆత్మ యొక్క సత్యములను నేర్చుకొనుట అంతేగాక దేవుని వాక్యమును బట్టి దేవునికి దూరముగా ఉండకుండా జాగ్రత్తపడుట. పరిశుద్ధ హృదయము అనేది పవిత్రత కొరకు దప్పిక లేనిది అని కాదు. శుద్ధ హృదయం అనేది సమర్పణ కలిగి జీవిత యాత్రలో ఉన్నతమైన నా జీవిత విధానం ఉన్నది.

ఆత్మచేత నింపబడిన జీవితం అనగా ఆత్మలో ఎదిగి మరియు నిరంతరము శుద్ధి చేయబడే జీవితము. దేవుని ఆత్మ చేత మనమందరము "మహిమ నుండి మహిమకు" మార్చబడుచున్నాము.[247] పరిశుద్ధ జీవితం యొక్క లోతైన అనుభవం కొరకు ఈ క్రింద ఇవ్వబడిన సూచనలను అనుసరించవలెను.[248]

### A. పరిశుద్ధతను పెంపొందించుకొనిము.

పరిస్థితులను అనుసరించడానికి క్రింద డాక్టర్ ఫిల్ బ్రౌన్ కొన్ని సూచనలను మన సహాయార్థం ఒక వ్యాసంలో తెలియజేశారు.

### పరిశుద్ధతను పొందడానికి 6 అడుగులు.

**డాక్టర్ ఫిల్ బ్రౌన్**

హెబ్రీయులు12;14 "పరిశుద్ధతను కలిగియుండుటకు ప్రయత్నించండి"అని మనలను బలపరుస్తుంది. పరిశుద్ధతను అనుసరించడం అనేది మనము దేవుని పరిశుద్ధత అనగా యేసు యొక్క సంపూర్ణ వ్యక్తిత్వమును అనగా పాపము నుండి మనలను నిందా రహితులుగా, శుద్ధులుగా మరియు నీతి మంత్రులుగా మార్చిన దేవుని పోలి ఉండవలెను.[249]

---

245. Kinlaw, 9.
246. లూకా 9;23
247. 2 కోరింధి 3;18
248. 1 కోరింధి 6;11

**మొదటి అడుగు, సమస్త భారములను విడిచిపెట్టి పరిశుద్ధత కొరకై ప్రయత్నించు.** [250] మరతోనులో పరుగులు తీసే వారు వారి పరుగును నిర్ధారించే ప్రతిదీ విడిచి పెడతారు. నీ పరిశుద్ధతను కొనసాగించకుండా అడ్డగించేవి, అవి ఏవైనాగాని అన్నిటినీ నీవు విడిచిపెట్ట వలసియున్నది! మాధ్యమాలు, ధనము, సంగీతము, అహంకారము, సమస్తబంధములు-అనగా అవి ఏవైనా కానీ విడిచిపెట్టవలెను. నీవు పరిశుద్ధతను పొందుకొనడానికి సమస్త బరువులను విడిచి ప్రయత్నిస్తున్నారా?

**రెండో అడుగు, త్వరగా చిక్కుల పెట్టు పాపములను విడిచిపెట్టి పరిశుద్ధత కొరకై ప్రయత్నించవలెను.** [251] భారము మాత్రమే విడిచిపేట్టడం కాదు. త్వరగా చిక్కులు పెట్టే పాపములను విడిచిపెట్టాలి. త్వరగా చిక్కులు పెట్టే పాపము అంటే? నిన్ను త్వరగా పాపమువైపు మళ్ళించే స్వభావం. విశ్వాసులు అందరు స్వార్ధ ప్రియులుగా త్వరగా పాపంలో పడిపోతుంటారు. ఇది ప్రధాన పాపపు స్వభావము. క్రీస్తు యొద్దకు రావడం ద్వారా పరిశుద్ధాత్మ దేవునిచేత కడగబడి అయన యొక్క పరిశుద్ధతను పొందుకుంటాము. దేవుని నమ్మిన తర్వాత కూడా కొన్ని పాపములు మనలను దేవుని నుంచి కొన్నిసార్లు దూరం చేసేవిగా ఉన్నవి. వాటన్నింటిని విడిచిపెట్టవలెను. కృప ద్వారా దేవుని వాక్యము చేత సమస్త పాపములనుండి మనము కడగబడగలము.[252] శరీరంలో కామవాంఛలను కలిగించే వాటిని దూరంగా ఉంచండి.[253] విశ్వాసమును, నీతిని, ప్రేమను, సమాధానం, మరియు దేవుని పిలుపును అనుగ్రహించిన శుద్ధహృదయను దూరం చేసే ప్రతి శోధన నుండి దూరంగా ఉండు.[254] ఆత్మయందు స్థిరత్వముతో సాగుడి.[255] సులువుగా చిక్కులు పెట్టు పాపముపై నీవు జయము పొందావా?

**మూడవ అడుగు, క్రీస్తు వైపు చూస్తూ పరిశుద్ధతను అనుసరించండి.** [256] పరుగు పందెంలోని ప్రతి ఒక్కరికి గురివైపు పరుగు పెట్టాలి అని తెలుసు. గురి వైపు కాక ధ్యానములు తప్పించు వారు ఓడిపోయిన వారు. ''చూడు'' అను పదము గురి తప్పకుండా చూడుము, నీ కనుదృష్టిని గురివైపు నిలుపు అని అర్థం. నీ కనుదృష్టిని నమ్మదగిన యేసు వైపు తన ప్రాణాలను రక్షించగలిగిన వానిగా విశ్వసించి ముందుకు నడవవలెను. ఎందుకనగా ఆయనే పరిశుద్ధులకు ఆదర్శం. ఇతరులను చూడటమే మన అపరిశుభ్రతకు ప్రథమ కారణం. యేసు వైపు చూచుట ద్వారా మాత్రమే మనము పరిశుద్ధముగా ఉండగలను. యేసుపై నీ దృష్టి నిలిపావా?

**నాలుగవ అడుగు, పాపమునకు వ్యతిరేకముగా పోరాడుతూ పరిశుద్ధతను పొందవలెను.** [257] ఈ వాక్యము పరిశుద్ధులమై విజయం పొందడానికి మంచి ఆలోచనలను మనకు కలిగిస్తుంది. అవును మన మీద ఉన్న ప్రతి భారమును మరియు సులువుగా చిక్కులుపెట్టు పాపము నుండి దూరంగా ఉన్నా మనము

249. హెబ్రి 1;9, 4;15, 7;26
250. హెబ్రి 12;1
251. హెబ్రి 12;1
252. కీర్తనలు 119;11, మత్తయి 26;41, ఎఫేసి. 6;13-18
253. రోమియు 13;14
254. 2 తీమోతి 2;22
255. గలతి 5;16
256. హెబ్రి 12;2
257. హెబ్రి 12;3-4

పోరాడే వారమే.! మనము పరిశుద్ధతను పొందుకోవడానికి యుద్ధం చేస్తున్నాం. క్రీస్తు ప్రేమలోని ప్రతి రూపము మనలను తప్పించడానికి విరుద్ధంగా శత్రువు ఉపయోగిస్తుంటారు. ఈ విధమైన అనుభవాన్ని పొందడానికి వయస్సుతో,మరియు స్థాయితోనూ సంబంధం లేదు. మనము క్రీస్తువలే నిలబడవలెను. మన నాయకుడు దుష్టుని యొక్క ముల్లును విరిచివేసెను. దేవుని కృప చేత నింపబడిన నీవు పాపమునకు వ్యతిరేకముగా పోరాడుతున్నవా?

**ఐదవ అడుగు, దేవుని గద్దింపునకు లోబడుట మరియు కృతజ్ఞతతో జీవించడం ద్వారా పరిశుద్ధతను పొందుకోన్నగలము.** [258] మనము పరిశుద్ధతను అనుసరించిన ఎడల దేవుని గద్దింపును పొందుకోకూడదు. ఇది మంచిదేనా? తప్పు! ఈ విధముగా దేవుడు పనిచేయడు. దేవుడే తన సారబౌమత్వము నుండి కొన్ని గద్దింపులకు మరియు శ్రమలకు అనుమతి క్రీస్తు రూపంలోనికి రూపొందించడానికి అనుమతించును. పాత సామెత "కష్టే, ఫలి" మన పరిస్థితిని స్పష్టంగా మాట్లాడుతుంది. దేవుని గద్దింపును కృతజ్ఞతతో స్వీకరించుట వినయం కలిగియుండుట పరిశుద్ధతను పొందుకొనుటలో భాగము. పరిశుద్ధత కొరకైన గద్దింపును తండ్రి యొద్ద నుండి నీవు పొందుకున్నావా?

**ఆరవ అడుగు, ఒకరిని ఒకరు బలపరచుకొనుట ద్వారా పరిశుద్ధతను అనుసరించగలము.**[259] ప్రపంచము యొక్క ఉద్దేశము "ప్రతి మానవుడు తన కొరకే"అని. కానీ పరిశుద్ధతను పొందుకొనుటలో ఈ పదము ఉపయోగపడదు. పరిశుద్ధత అనేది ఇది ఒక సమూహంగా పొందుకొనగలం. ఒకరిని ఒకరు బలపరచుకొనడం, ఉపదేశించుకొనడం ద్వారా క్రీస్తు పరిశుద్ధతను పొందుకొనగలము. పరిశుద్ధత కొరకైన ఈ పరుగు పందెంలో అందరం చేయి కలపడం ద్వారా మాత్రమే ముందుకు సాగగలము. ఇతర పరిశుద్ధులతో నీ చేయి కలిపావా?

## ముగింపు

పరిశుద్ధ హృదయము మరియు జీవితము ఒక ప్రయాణం లాంటిది. ఈ ఆరు వాక్యాఆధారిత సూత్రాలు. మన ప్రాణములను భయంకర పరిస్థితుల నుండి మరియు శోధనల మధ్య పరలోకపు గవిని వైపు పరిగెత్తుటకు సహకరించును.

## తరువాత పాఠమునకు చేయవలసిన సాధనలు;

1. వాక్యభాగాలను తిరగచేస్తు, పరిశుద్ధాత్మ దేవుడు మర్మములను బయలు పరుచ్చులగున ఈ పాఠంను పునర్విచారము చెయుటకు కనిసం రోజులో 30 నిమిషాలు గడపండి.
2. దేవుడు నీకు భయలు పరిచిన కొత్త విషయాలను ముఖ్యంగా నీ జీవితములో కచ్చితంగా తీసుకోవలసిన మార్పులను అనుధిన ద్యానమును వ్రాయడం అలవరచుకోండి.

---

258. హెబ్రి 12;5-11
259. హెబ్రి 12ం12-13

3. రోజుకు కనిసం ఒక కీర్తనను ద్యానము చెయండి మరియు ఆ కీర్తనలో దేవునిని గురించి మరియు ఆయన స్వభావమును గురించి కీర్తనాకారుడు ఎమని చెప్పాడో అనుదిన ద్యానమునందు వ్రాయండి.
4. ఈ పాఠమును ఆదారం చేస్తుకుని మీ వ్యక్తిగత ప్రార్థనలో ఆత్మీయ రూపాంతరము గురించి మరియు ఎదుగుదలను గురించి అనుదిన ద్యాన పుస్తకంలో వ్రాయండి.
5. Dr. Brown's Daily Prayer Guide అను పుస్తకమును మీ వ్యక్తిగత ప్రార్థన సమయంలో ఉపయోగించండి.

## అధ్యాయం 7

# ఆధ్యాత్మిక తర్ఫీదు ద్వారా క్రీస్తు స్వరూపము

### అధ్యాయం 6 యొక్క పునర్విచారణ:

ఆరవ అధ్యాయము లోని ప్రధాన అంశములను తిరిగి చూడండి. విద్యార్థులను ఆరవ అధ్యాయం ద్వారా పొందుతున్న వారి యొక్క వ్యక్తిగత ప్రార్థన అనుభవాన్ని పంచుకోగల వారికి అవకాశం కల్పించు.

### అధ్యాయం ఒక ముఖ్య ఉద్దేశం

ఈ పాఠ్యాంశంలో విద్యార్థులు

1. తిమోతి 4 : 7 యొక్క భావాన్ని అర్థం చేసుకుని ఉండాలి.
2. క్రీస్తు స్వరూపములోనికి రూపాంతరం చెందుటకు ఆత్మీయ తర్ఫీదు ఎందుకు అవసరమో తెలుసుకొనవలెను.
3. విభాగం ద్వారా నేర్చుకున్న అంశాలను అనుదిన జీవితంలో పాటించడం ప్రారంభించవలెను.

### జీవితంలోని కొన్ని ముఖ్య ఘటనలు:

ఒక యవ్వన విశ్వాసి చిన్న చిన్న విషయాలలో దేవునికి విధేయుడై జీవించడానికి చాలా ఇబ్బంది పడుతున్నాడు. దేవుడు అతని జీవితమును తన శక్తి చేత గొప్ప మార్పును అనుగ్రహించాడు మరియు భయంకరమైన బాధ నుంచి,గాయపడిన ఆత్మీయ జీవితమును, స్వస్థతనిచ్చాడు. అయినా కూడా తన జీవితంలో ఇంకా కొన్ని సమస్యలు ఎదురవుతూనే ఉన్నాయి. విశ్వాసంతో జీవించడానికి అతనికి శ్రమ ఎదురవుతున్నాయి. అతను అతను ఆలోచనల మీద గొప్ప విజయము కొరకు ఎదురు చూస్తున్నాడు. అతడు అతని ఎవర్ని బిడ్డలకూ గొప్ప గుర్తింపు కలిగిన తండ్రిగా ఉండాలని ఆశ పడుతున్నాడు. అతడు తన భావోద్వేగాలను కదలికలేని సముద్రపు అలలవలె లేవు అని భావించేవాడు. అతడు తన జీవితకాలమంతా ఒక మంచి ఉదారస్వభావం గలవాడిగా ఉండాలని ఆశపడుతున్నాడు. అతడు తన ఉద్యోగ బాధ్యత వరకే ఉండటం చాలా ఇబ్బందిగా భావిస్తూ మరికొన్ని అవకాశాల కోసం వెతకడం ప్రారంభించాడు. ఒకరోజు రాత్రి నాకు ఫోన్ చేసి "నేను అనుకుంటున్నాను నా దేవుడు నా జీవితంలోని ప్రతి ద్వారమును క్రమశిక్షణ నేర్పించడానికి మూసివేస్తున్నాడు. నా జీవితం ఎప్పటికి ముగింపులేని కార్యముల ఉంది. నాకు తెలిసి ఒకవేళ దేవునితో నా బంధం నిజంగా వర్ధిల్లలేకపోతుంటే, నేను ప్రారంభించిన దానిని కొనసాగించుటం మరియు ముగించటం నేను నేర్చుకోన్నలేకపోతున్నానని నాకు అర్థమైంది. అసహనం అనే నా స్వభావము నా జీవితంలోని ప్రతి అంశమును ప్రభావితం చేస్తుంది!" అని చెప్పాడు. నా స్నేహితుని యొక్క తగ్గింపు మరియు జ్ఞానమును నేను చూసినప్పుడు ఆశ్చర్యపోయాను. అతడు మరింత లోతుగాను మరియు బలముగాను సాధన ద్వారా ఎదుగుతున్నాడు.

### గొప్ప భావం

ఈ పాఠ్ భాగములోని గొప్ప భావం ఏమిటంటే విలువైన దైవస్వభావము - మనలో క్రీస్తు యొక్క స్వరూపము యొక్క రూపాంతరం పొందుటకు ఆధ్యాత్మిక తర్ఫీదు అనేది చాలా ప్రాముఖ్యమైనది. ఈ తర్ఫీదులో

ప్రతికూల పరిస్థితులు, ఒక సాధారణ క్రమశిక్షణ( అనగా వాక్యధ్యానము, ప్రార్థన, ఉపవాసము, మరియు మొదలగునవి), అదేవిధంగా వ్యక్తిగత క్రమశిక్షణ కూడా భాగముగా ఉంటుంది.

కొంతమంది తర్క వాదన చేస్తూ నా స్నేహితుడుపైన చెప్పబడినట్లుగా ఆత్మీయ సంపూర్ణత మరియు పరిశుద్ధాత్మ శక్తిని తన జీవితంలో పొందుకోవాడానికి సరిపోవునని వాదిస్తున్నారు. ఇందులో ఎటువంటి సందేహం లేదు అది సత్యం. కానీ పరిశుద్ధాత్మ దేవుడు విధేయత లేకుండా విశ్వాసులను ఆత్మ చేత నింపబడడం మరియు ఆత్మ బలము అనుగ్రహించడం జరగదు. ఇది జొన్న లేదా వరి పంటలు రైతు నమ్మకం తో చేసే సేద్యము మరియు నీరు కట్టడానికి ఏ విధంగా సంబంధించినదో, అదేవిధంగా ఆత్మీయ విలువల పంట క్రైస్తవుని యొక్క క్రైస్తవం యొక్క విశ్వాసం ప్రయత్నాలుకు సంబంధించినది.

ఈ పాఠ్య భాగము దేవునితో జాగ్రత్తతో, నిజాయితీతో మరియు జాగరూపకముగా నడవడం, విశ్వాసములో వేరుపారడం మరియు ప్రేమ చేత బలపరచబడడమునకు ఆహ్వానిస్తున్నది.

## 1. పౌలు మరియు పేతురుల నుండి దైవత్వము మీద సమ్యగ్ధ దృష్టి

రెండు ప్రాముఖ్యమైన వాక్యభాగాలు ఆత్మీయ రూపాంతరం యొక్క ప్రాముఖ్యతను గురించిన మన జ్ఞానమునకు రూపముపొందుటకు సహాయపడును.

### A. పౌలు యొద్ద నుండి.

> అపవిత్రమైన ముసలమ్మ ముచ్చటలను విసర్జించి, దైవభక్తి విషయంలో నీకు నీవే సాధకము చేసుకోనుము. శరీర సంబంధమైన సాధకము కొంచెముమట్టుకే ప్రయోజనకరమవును గాని దైవభక్తి ఇప్పటి జీవము విషయంలోనూ రాబోవు జీవము విషయములోను వాగ్దానంతో కూడినదైనందున అది అన్ని విషయములలో ప్రయోజనకరమవును.[260]

ఇక్కడ ముఖ్యమైన పదాలు "సాధకము" మరియు "దైవభక్తి". ఏ విధంగా ఈ రెండు అర్థాల యొక్క బంధము గురించి ఏమనుకుంటున్నావు?

### దైవభక్తి యొక్క నిర్వచనము

? "దైవభక్తి" అనే పదము గురించి మీ బృందంతో కలిసి చర్చించండి. ఒక్కొక్కరు ఒక నిర్వచనాన్ని తెలియపరచండి.

ప్రస్తుత కాలంలో దైవభక్తి అంటే యదేచ్ఛగా తెలుసుకొనగలవు అని నేను అనుకోవడం లేదు. మన సంఘప్రపంచము చుట్టూ చూస్తే దైవభక్తిని ఏవిధంగా తప్పుగా అర్థం చేసుకున్నారో మనం చూడగలము. చాలామంది భక్తి గల వ్యక్తి గురించి వారు గంభీరంగా ఉండే మనిషి, ఎవరైతే నిరంతరము పెద్ద బైబిల్ పట్టుకుని తిరిగే వారిని, ఎప్పుడూ భక్తి మాటలు మాట్లాడే వారిని మరియు సమయము మందిరంలో గడిపేవారని భక్తులు భావిస్తుంటారు.

కానీ భక్తి కలవారు ప్రతి రూపంలోనూ, ఆకారంలోనూ, సంస్కృతిలోనూ, మరియు వ్యక్తిత్వములోనూ

---

260. 1 తీమోతి 4;7,8

భక్తిని కనుపరచేవారే. దైవ భక్తి అనేది పాత నీలి రంగు జీన్స్ జత సూట్ మరియు టై మీద ఎంత సౌకర్యంగా ఉంటుందో అంత సౌకర్యవంతమైనది. దైవభక్తిలో విభిన్న ప్రార్ధనస్వరాలు లేదా శబ్దాలు లేవు. దైవభక్తికి ఒక ప్రత్యేకమైన ఆరాధన విధానము లేదా సంగీత స్వరాలు వంటివి లేవు.

భక్తి జీవితము పరిశుద్ధాత్మ చేత మనలో పరిపక్వత కలిగించబడిన అందమైన యేసు యొక్క జీవితము. భక్తి జీవితం అనేది వాక్యానుసారముగా, చిత్తశుద్ధితో, మరియు అధికారము కలదిగా తెలుసుకొనుట, ఆనందించుట, విధేయత కలిగియుండుట, మరియు దేవునితో నడవడము. భక్తి అనేది ప్రతి ఒక్కరికీ, ప్రతిచోటా, ప్రతి సంస్కృతిలోనుండి, మరియు ప్రతి తెగలొ జీవిత విధానము, ఎందుకనగా భక్తి జీవితం అనేది ఒక వస్తువు కాదు, అది ఒక వ్యక్తిత్వము. దైవ భక్తి అనేది ప్రభు యేసు యొక్క జీవితము.

? ఈ సత్యమును తెలుసుకోడానికి ఎందుకు మకు కష్టంగా ఉంది? భక్తి జీవితం అనేది కొన్ని సార్లు అనేక సంవత్సరాలుగా భక్తిలో ఎదుగుతున్న భక్తుల కంటే నూతన విశ్వాసులకు త్వరగా అర్ధం అవుతుంది ఎందుకు?

## భక్తి జీవితం మీద పౌలు యొక్క సమ్యగ్ద దృష్టి

**1). మొదటిది, భక్తి జీవితము అనేది ఒక ప్రయాణము** - "దైవభక్తి వైపు". మనం నిరాశ చెందవద్దు. దేవుడు మనలను సహిస్తూ ఉన్నాడు అన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి, "ఒక తండ్రి తన పిల్ల మీద జాలిపడి నట్లుగా, ప్రభు ఆయనకు భయపడేవారు మీద జాలిచూపించును." సంపూర్ణ భావం అనేది ఒక శత్రువు లాంటిది మనలో అనేక మంది దానికి వ్యతిరేకంగా పోరాడవలసియున్నది.

**2). దైవభక్తి అన్వేషణలో దూరపరచవలసిన అనేకమైన కలవరములు కలవు.** "నేర్పు లేని మూఢూల వితర్కముల నుండి మరియు అపవిత్రమైన వట్టి మాటలకు విముఖుడవైయుండుము." [261] ఈ అపవిత్రమైన మాటలు ఫలితము లేని ఉట్టి మాటలతో కూడినవి, అనగా దేవదూతలు అవతారము మరియు మరియు వాటి శక్తులు మరియు ఇంకా అనేకమైన దేవుడు బయలు పరచని సంగతులు అందంగా సిద్ధపరచిన యూదుల కల్పితకథలు మరియు సంస్కృతులు వాటిలో ఇమిడి ఉన్నది. కథలు, అతిభక్తితనము మరియు కల్పిత కథలు అప్పటి నుంచే ప్రబలడం ప్రారంభించెను!

**3). దైవభక్తిని విశ్వాసం ముందు వేరుపారి దాదాపు చేయడం వలన పొందగలము.** " దైవభక్తి రాములు నీకు నీవే ముఖము చేసుకొనుము. " "సాధకము" అనే పదము "వఞవతీషఱంవ" అనే ఆంగ్ల పదము నుండి తర్జుమా చేయబడినది. సాధకము అనేది మెదడుకు కలసిన కండరాలను, బరువులు ఎత్తడం, మండుతున్న ఊపిరితిత్తులను మరియు చెమటతో తడిసిన ముఖమును చేరవేస్తుంది! వెస్లీ, " దైవభక్తి సాధకులలో మిమ్మును మీరు గ్రీకు ఆటలలో పాల్గొను వారివలె సాధన చేయుము. నీ హృదయము మరియు జీవితం

---

261. 2 తీమోతి 2;16,23 కూడా చుడండి.

యొక్క పరిశుద్ధ కొరకై అత్యంత శ్రమతోను, శక్తితోనూ మరియు శ్రద్ధతోనూ తర్ఫీదు పొందండి" అని చెప్పను.[262]

మనం గమనించాల్సిన విషయం ఏమిటంటే అతడు లేదా ఆమె మనఃపూర్వకంగా పాపము చేస్తూ భక్తి సాధకము చేయలేరు. మనఃపూర్వకమైన ప్రతి పాపము విషయమై "మరణించినవలెను."( కొలస్సి 3:5)!

పౌలు తిమోతిను భక్తిలో అడ్డదారులు వెతుకుటను ఏమాత్రము ప్రోత్సాహపరిచ్చకపోవడం నాకు చాలా ఆసక్తికరమైన విషయముగా కనిపించినది, ఎందుకనగా భక్తిలో అడ్డదారులు లేవు. నూతనముగా జన్మించుట అనేది తక్షణము మరియు కేవలం ప్రభువైన యేసుక్రీస్తునందు విశ్వాసమును గురించిన విషయమే.భక్తి విలువలు మరియు స్వభావములో అభివృద్ధి పొందుటకు అధికముగా ప్రయత్నించవలెను.

4). **భక్తిజీవితం అనేది ఉన్నతమైన వర్తమాన జీవితము కొరకు మరియు భవిష్యత్తులోనూ రాబోవు జీవితము కొరకు భక్తిసాధకము ద్వారా మాత్రమే పొందగలము.** జాన్ వెస్లీ, " దేవుని భయముతోనూ, ప్రేమతోను పరిచర్యచేయు మనిషి జీవితకాలమంతయు కూడా దేవుని ఆశీర్వాదములు పొందుకొనును. అతని మతం అతన్ని చర్య మరియు అభిరుచి రెండింటి నుండి కాపాడుతుంది, ఇది జీవితానికి పునాది వేస్తుంది మరియు ఉనికిని తరచుగా భారం చేస్తుంది.హృదయంలో దేవుని శాంతి మరియు ప్రేమ ప్రశాంతత మరియు ప్రశాంతతను ఉత్పత్తి చేస్తాయి, దీని వలన జీవిత దీపం స్పష్టంగా, బలంగా మరియు శాశ్వతంగా మండుతుంది..అందువలన, దైవభక్తికి రెండు ప్రపంచాల వాగ్దానం మరియు ఆశీర్వాదాలు లభిస్తాయి."[263]

## B. పేతురు యొద్ద నుండి

2 పేతురు1:5-8 పేతురు తన లేఖను " మన దేవుని యొక్కయు రక్షకుడైన యేసుక్రీస్తుయు నీతినిబట్టి, అమూల్యమైన విశ్వాసం పొందిన వారికి"(1:1), ఎవరైతే " దైవ శక్తి, జీవమునకును భక్తికినీ కావాల్సిన వాటన్నిటినీ పొందుతున్న వారికి"(1:3),మరియు అమూల్యమును అత్యధికమూలునైన వాగ్దానములు మూలముగా దైవస్వభావమునందు పాలివారైన"(1:4) విశ్వాసులకు రాసాను. "ఈ కారణం చేతనే" వారు "వారు తమ విశ్వాసాన్ని జోడించాలి":

> ఆ హేతువుచేతనే మీమట్టుకు మీరు పూర్ణజాగ్రత్తగలవారై, మీ విశ్వాసమునందు సద్గుణమును సద్గుణమునందు జ్ఞానమును, జ్ఞానమునందు ఆశానిగ్రహమును, ఆశానిగ్రహమునందు సహనమును, సహనమునందు భక్తిని, భక్తియందు సహోదరప్రేమను, సహోదరప్రేమయందు దయను, అమర్చుకొనిడీ.[264]

**గమనిక:** వ్యాఖ్యాతలు కూడా " దైవ స్వభావమునందు పాలివారు" అను మాటకు అర్థం దేవుని రూపములోనికి నవీకరణ లేదా పునఃనిర్మాణము అనే అర్థమునకు అంగీకరించారు!యాడమ్ క్లర్క్ అనే వ్యాఖ్యత, "దేవుని యొక్క ప్రతీ వాగ్దానం యొక్క ఉద్దేశము. పడిపోయిన మానవుని తిరిగి అతడు కోల్పోయిన దేవుని రూపంలోనికి తీసుకురావడమే" అని వ్యాఖ్యానించారు.[265] యేసుక్రీస్తు నందు మరియు సువార్తలో ఉన్న ప్రతి వాగ్దానమునందు విశ్వాసముంచు ప్రతి ఒక్కరిపట్ల దేవుని ప్రణాళిక ఇదే. దేవుని యొక్క స్వభావము ప్రతి విధమైన కృపను అనుగ్రహిస్తూ, దైవభక్తివలనకలుగు అత్యధికమైన వాటిని అనుగ్రహించనటువంటిది.

---

262. 1 తీమోతి 4;7 మీద జాన్‌వెస్లి యొక్క ద్యానము.
263. 1 తీమోతి 4;8 మీద జాన్‌వెస్లి యొక్క ద్యానము.
264. 2 పేతురు 1;5-7
265. Adam Clarke Commentary on 2 పేతురు 1;4

**పేతురు యొక్క సమ్యగ్ధ దృష్టి**

**1). దైవిక స్వభావం దేవుడి నుండి వచ్చినప్పటికీ, దేవుని కృప ద్వారా మరింత ఎక్కువగా దైవస్వభావములో భాగం వహించాల్సి ఉంటుందని పేతురు మనకు హామీఇస్తాన్నాడు.**

విశ్వాసాన్ని కాపాడే పునాదిపై ఆధ్యాత్మిక ధర్మాన్ని నిర్మించడానికి ప్రతి ప్రయత్నం అవసరమని పేతురు చాలా స్పష్టపరచాడు. ఒక వ్యాఖ్యాత: "నూనె మరియు మంట పూర్తిగా దేవుడి దయతో ఇవ్వబడినవి: మరియు విశ్వాసులు "తీసుకుంటారు": ఇకపై 'వారి దీపాలను సరిచేసుకోవడం.' వారి వంతు." అని చెప్పాడు.[266]

**2). ప్రతి విశ్వాసి పూర్తిగా నిమగ్నమై ఉండాలి మరియు ప్రకృతి పట్ల పూర్తిగా శ్రద్ధ వహించాలి మరియు తమలో నాటిన దైవిక స్వభావాన్ని పెంపొందించుకోవాలి.**

ప్రాథమిక భాషలో పేతురు చాలా నిర్దిష్టత కలిగినవాడు. పేతురు విశ్వాస జీవితంలో మనం కలిగించవలసినదిగా బలపరిచిన కొన్ని దైవిక స్వభావములు ఏమిటి?

**3). మనము ప్రభువైన యేసుక్రీస్తు జ్ఞానంలో సోమరులైనను లేదానిష్ఫలులైనను కాకుండునట్లు తప్పక పాటించవలసిన ధర్మామమూల యొక్క నిర్దిష్ట జాబితాను పేతురు మనకు తెలియజేసెను.**[267]

- **విలువలను పొందుట** - నైతిక విలువలు, ముఖ్యంగా కష్టకాలంలో మరియు శోధనలో.
- **జ్ఞానమును పొందుట:** దేవుని చిత్తము యొక్క భిన్నత్వాము.
- **ఆశానిగ్రహము పొందుట:** భూలోక సంబంధమైన ఆనందాలను సవ్యముగా ఉపయోగించుట,
- **స్వీయ సంయమనం పాటించడం**: మరియు శరీర సంబంధమైన ఆకలి లేదా కోరికలను ఎప్పటికీ అధికమించకుండా చూసుకోవటం.
- **పట్టుదల పొందుట:** ఇది బాధ మరియు కష్టాలలో రోగి యొక్క సహనం.
- **దైవభక్తిని పొందుడి:** ఒక దైవభక్తి గల వ్యక్తి అనగా దేవునికి భక్తుడు, తన ప్రజలు మరియు తన ఉద్దేశాలన్నింటిలో కూడా భక్తుడు.
- **సహోదర దయ్య పొందుట:** దైవభక్తికి మనము దానగుణము, మర్యాద మరియు ఉల్లాసము జోడించవలెను. దైవభక్తి అనేది నిరాశతోను, అపవిత్రతతోను, అస్తిత్వం లేదా మూర్ఖత్వంతో కూడినది కాదు!
- **ప్రేమ పొందుట**: నిస్వార్థ సేవ, కేవలం దేవుని కుటుంబం కొరకు మాత్రమే కాదు, కానీ ప్రతి మనిషికి.

## 2. క్రీస్తు యొక్క విలువలు సాధకము ద్వారా మనలో రూపొందించబడును.

వ్యాయామం నడవడానికి వెళ్ళటం నాకు చాలా ఇష్టం. అది మంచి ఆరోగ్యంతో ఉండటానికి సహాయపడుతుంది. నా మెదడును చురుకుగా చేస్తుంది. నేను నడుస్తూ ప్రార్థన చేయగలను కనుక నడక నన్ను దేవునికి దగ్గరగా చేస్తుంది. వేడిగా ఉన్న చల్లగా ఉన్నా నేను నడుస్తూనే ఉంటా. వర్షంలోనూ మనుషులను నేను అనేకసార్లు నడవడానికి వెళ్లాను.

---

266. Jamieson- fausset -Brown commentry on 2 పేతురు 1;4-5
267. 2 పేతురు 1;8

భూమి దాదాపుగా 40000 కిలోమీటర్లు (24000మైళ్ళు) చుట్టుకొలత ఉంది, నేను దాని చుట్టూ ఒక్కసారి నడవాలని ఆశపడుతున్నాను, అనగా దూరమును గురించి మాట్లాడుతున్నాను! మరో మాటగా చెప్పాలంటే, నేను చనిపోవడానికి ముందు కనీసం 40000 కిలోమీటర్లు వ్యాయామం నడకను చేయాలని ఆశ పడుతున్నాను. నేను ఎనిమిది సంవత్సరాల క్రితం ప్రారంభించానుబీ కానీ నేను ఆరోగ్యంగా ఉంటే, మరియు దేవుడు నాకు బలము ఇస్తే అలా చేయడానికి ఇంక్కో 22 సంవత్సరాలు పడుతుంది. ఎనిమిది సంవత్సరాల తర్వాత, రోజుకి 6.4 కిలోమీటర్లు (నాలుగు మైళ్ళు), సుమారుగా వారానికి 25 కిలోమీటర్లు(16 మైళ్ళు) మరియు ఒక సంవత్సరానికి 1287 కిలోమీటర్లు (832 మైళ్ళు), ఆ లెక్క చొప్పున నేను ఇప్పటికీ 10300 కిలోమీటర్లు( 6400 మైళ్ళు) నడిచాను. ఇంకా 30 వేల కిలోమీటర్లు నడవాల్సి ఉంది, దీని గురించి అంతగా నేను ఆలోచించలేదు. నేను నా అనుదిన వ్యాయామాన్ని చాలా ఆస్వాదిస్తాను.

ఒక పెద్ద ఆశయం, అనగా ప్రపంచంఅంతా నడిచి రావడం, కొంచెం కొంచెంగా చేయడం ద్వారా మాత్రమే సాధించగలము. అది ఉదయాన్నే నిద్రలేచి వ్యాయామం నడక సిద్ధపడి ఉంటేనే సాధించగలం. నేను ఆ విధంగా ముందుకు వెళితే, ఒకరోజు నాకు కష్టతరంగా కనిపించినది సాధించి చూపించగలను.

ఆత్మీయ రూపాంతరము కూడా అలాగే చాలా పెద్దది. ఈ పార్టీ భాగములు మనము క్రీస్తు స్వరూపమునకు నిశ్చలమై ఉండుటయే మనం సాధించే ఆశయం, కేవలం మన ఆలోచనలు నూతన పంచుకుంటే ద్వారానే కాకుండా, అపోస్తులుడైన పౌలు చెప్పిన "సాధకము" ద్వారా పొందగలము.

ప్రతి దైవభక్తుడు నాకు తెలుసు ఆ విధంగా అవడానికి చాలా కృషి చేయవలసి ఉన్నది. రక్షణ కృప కృప చేత విశ్వాసము ద్వారా పొందుకొనగలము, కానీ పరిశుద్ధత - విలువలను మరియు స్వభావమును అభివృద్ధి చేసుకొనుట - సార్లు బాధతోకూడిన పరిత్యాగముతోనూ మరియు మనఃపూర్వకపు కృషితో పొందుకొనగలము. పౌలు "గురి యొద్దకు పరిగెత్తుము"[268] అని పిలుపునిచ్చాడు. కృప, నిజానికి, మన ప్రతి ప్రయత్నంలోనూ పనిచేయును.[269]

## సాధకము ద్వారా క్రైస్తవ విలువలను పెంపొందించడం

### A. వ్యాయామం సాధనతో కూడినది.

బెకీ(నా భార్య) మరియు నేను ఒకరితో ఒకరు మరియు పిల్లలతో సంభాషణ చేసేటప్పుడు మృదుస్వభావిమును పెంపొందించుకోనుట మీద ధ్యానం చేస్తూ వస్తున్నాం. ఒక రోజు మా యొక్క బోధనలలో

> ఎవరెస్ట్ పర్వతాన్ని అధిరోహించడం అనేది ఒక సవాలు కాదు. అత్యంత పురాతనమైన పర్వతం దాదాపు 10,000 మీటర్లు (30,000 అడుగులు) ఎత్తులో ఉంది, దాని శిఖరం వద్ద సముద్ర మట్టం కంటే 2/3 తక్కువ ఆక్సిజన్ ఉంటుంది. మూడు వందల మంది అధిరోహకులు దానిని ఎక్కడానికి ప్రయత్నించి ప్రాణాలు కోల్పోయారు. ఆరోహణ చేయడానికి సుమారు 75,000 డాలర్లు మరియు 40 రోజులు ఖర్చవుతుంది! క్రైస్తవ జీవితం కూడా నిబద్ధతను కోరుతుంది మరియు ఒక ప్రయాణం సులభం అని భావించలేము

268. పిలిప్పి 3:14

269. పిలిప్పి 1;6

ఒక +.ఞ.ఔ. ఖీూఖచీఱ యొక్క అరణ్యంలో భక్తి దారులు అనే దానిని కనుగొనము:

!.ఆత్మ యొక్క దయ అనుకోకుండా మనపై స్థిరపడదు. మరియు మనం దయ యొక్క నిర్దిష్ట స్థితిని గుర్తించకపోతే, మరియు వాటిని ఎంచుకుంటే, మరియు మన ఆలోచనలలో వాటిని పోషించినట్లయితే, అవి మన స్వభావం లేదా ప్రవర్తనలో ఎన్నటికీ కట్టుబడి ఉండవు. దయలోని ప్రతి ముందడుగు ముందుగానే దానిని పట్టుకోవడం ద్వారా ముందుగానే ఉండాలి, ఆపై దానిని పొందాలని ప్రార్థనాపూర్వక నిర్ణయం తీసుకోవాలి.[270]

ధర్మమును సాధనం చేస్తున్నారా? ఈ విధంగా ఆలోచించే వారు చాలా అరుదు, కానీ ఈ విషయమును అర్థం చేసుకోవటం చాలా ప్రాముఖ్యం.

క్రైస్తవ జీవితం యొక్క గమ్యం కేవలం మంచి చేయడమే కాదు అనిగుర్తుపెట్టుకోవాలి. ఏమైనా తప్పు కారణాలవల్ల విశ్వాసులు మంచి కార్యములు చేయొచ్చు - అవి సిగ్గుచేతను, భయముచేతను, మరియు అహంకారంచేతనో అయ్యుండొచ్చు. మనలను అంతరంగములో నుండి "అనునిత్యము మరియు నిస్సందేహముగా దేవునికి విధేయత"[271] చూపించే జనాంగముగా మన స్వభావం రూపాంతరము పొందే అంతవరకు ఆత్మ ఫలములు ఒక అలవాటుగా అయ్యేంత వరకు మనము రూపించబడాలనేదే దేవుని యొక్క ఉద్దేశ్యము మరియు ప్రాధాన్యత.

మత్తయి సువార్తలో, యేసు "ప్రయాసపడి భారము మోసికొనుచున్న" ప్రజలను ఆయనతో కలిసి విశ్రాంతికి,సందేహముగా విధేయత చూపించే జీవితమునకు ఆహ్వానించేను. "ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్త జనులారా, నా యొద్దకు రండిబీ నేను మీకు విశ్రాంతి కలుగజేతును. నేను సాత్వికుడును దీనమనస్సు గలవాడు కనుక నీ మీద నాకాడి ఎత్తుకొని నా యొద్ద నేర్చుకొనుడిబీ అప్పుడు మీ ప్రాణములకు విశ్రాంతి దొరుకును. ఏలయనగా నా కాడి సులువుగానూ నా భారము తేలికగానూ ఉన్నవి."[272] యేసుకు, అంతరంగం లోని ప్రతి వైఖరి మార్పు చెందినప్పుడు కాడి చాలా "సులువుగా" ఉంటుందిబీ హృదయము దేవుని చిత్తమునకు వ్యతిరేకముగా తిరగక "వినయము మరియు విధేయత" కలిగి ఉన్నప్పుడు - అనగా ఈ సందర్భంలోనే పదాలు అంగీకారము గురించి తెలియజేయునది. అదే దేవుడు మనలో చేయాలని ఆశ పడుతున్నాడు.

## B. సాధన ద్వారా స్వభావము వృద్ధి చెందుతుంది.

క్రైస్తవ జీవితంలో ధర్మమును మరియు స్వభావమును అర్థం చేసుకొనుట చాలా ముఖ్యమైనది. ఆత్మీయ వైఫల్యాలు కొన్నిసార్లు సూటిగా, నిజాయితీ లేకపోవడంవలననో లేదా ఆశ లేకపోవటంవలననో లేదా భక్తి లేకపోవటంవలననో కాదు, కానీ ప్రభుతో నడిచేటప్పుడు క్రైస్తవ ధర్మము మరియు స్వభావము యొక్క ముఖ్యపాత్రను గురించి తప్పుగా అర్థం చేసుకోవడం వల్లనే కలుగుతున్నవి.

ఈ పాఠ్యభాగం రచిస్తునప్పుడు, నేను మరియు నా భార్య మా ఇంట్లో కొన్ని బైబిల్ అధ్యాయం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. బైబిల్ అధ్యయన కార్యక్రమం జరుగుతున్నప్పుడు, ఒక ఇవ్వనా తల్లి తిరమైన క్రైస్తవ జీవితము జీవించ లేకపోవడంవలన తనలో ఉన్న అసహనాన్ని వ్యక్తపరిచింది. ఆమె "ఇవి వినడానికి అర్థమైన మాటలులాగా అనిపించవచ్చు. కానీ నిజానికి నేను దేవుని చేత ఎన్నుకొనబడిన ఒక వ్యక్తిని కాదు,

---

270. Lerrie Comman, Streams inthe desert ( Grand rapids:Zondervan,1996), june 11

271. Qupte from Dallas Wikkard noted in lesson one.

272. మత్తయి 11;28 30

నేను ఎంత బలముగా ప్రయత్నించిన బలమైన క్రైస్తవురాలుగ నేను ఎప్పటికీ మరువలేను అనే ఆలోచనలు నా మెదడులో మెలుగుతూ ఉండేవి.'' అని వివరించింది

ప్రస్తుత దినాలలో, మనలో చాలా మంది ఆ విధంగా ఆలోచించక పోవచ్చు, కానీ చాలామంది నిజాయతీగల క్రైస్తవులు ఉన్నతమైన భక్తి స్థితులు కేవలము ''ప్రత్యేకమైన'' క్రైస్తవులకు లేదా ''ఉన్నతమైన పరిశుద్ధులకు'' మాత్రమే కేటాయించబడింది! అని ఆలోచిస్తూ ఉంటారు. కానీ దేవుడు వ్యక్తులను బట్టి గౌరవమును నిర్ణయించలేదు, మరియు ప్రతి విశ్వాసి కూడా క్రీస్తు స్వరూపములోనికి రూపాంతరము పొందగలడు. మనకున్న సమస్య ఏంటంటే కేవలము క్రైస్తవ స్వభావం యొక్క లేమి మరియు ప్రభుతో నడవడానికి క్రైస్తవ స్వభావం యొక్క ముఖ్య పాత్రను గురించి సరిగా అర్థం చేసుకోలేకపోవడమే.

ఏ విధంగా అయితే ఇనుప చువ్వలు కాంక్రీటును బలపరుస్తాయొ మరియు కండరాలు శరీరంను బలపరుస్తాయొ, అదే విధంగా క్రైస్తవ స్వభావము క్రైస్తవ జీవితం యొక్క విలువలను బలపరుచ్చును. క్రైస్తవ స్వభావము ఆత్మను బలపరచును. క్రైస్తవ స్వభావము మనలో ప్రేమ,సంతోషము, సమాధానము, ఓర్పును కలిగించును మరియు ప్రతి ఆత్మీయ ఫలములను మన ఆత్మలొ స్థిరపరచును. క్రైస్తవ స్వభావము క్రీస్తులో జీవించుటకు మరియు యేసుతో విధేయతతోను మరియు సహవాసములోనూ జీవించుటకు బలపరచును. ఆత్మీయ ఇనుప చువ్వలు అనేవి లేకుండా, మనము ఎంత నిజాయితీగా మరియు చిత్తశుద్ధితో ఉన్నాము అన్నది కాదు, జీవితంలో ఎదురయ్యే ఒత్తిడులను, శ్రమలు అనే గాలులను మరియు శోధనలు అనే అలలను ఎదుర్కొని ముందుకు సాగడంలో కృంగిపోతాము.

పరిశుద్ధాత్మ ద్వారా ఎందుకొనిన దైవ స్వభావమే ప్రేమకు ఆధారము మనుషులందరూ ప్రేమించలేని విధంగా మనపట్ల వ్యవహరిస్తున్నప్పుడు వారిని ప్రేమించడానికి శిక్షణ అవసరం.

**సౌమ్య స్వభావం** అనే దైవ విత్తనము విశ్వాసము ద్వారా మన హృదయాల్లో నాటబడినను, భయంకరమైన నిందలలొ సౌమ్యముగా వ్యవహరించడం మరియు పోట్లాడుతూ ఉన్న వారితో సౌమ్యముగా సమాధానం చెప్పడం అనేవి మన నాలుకకు శిక్షణ ఇవ్వడం ద్వారా మాత్రమే పొందగలము.

**| ŸXæ‑'Æã <ê Ü&Ţ Ū సమాధానమునకు** ఆధారము, కానీ ఆందోళనలలోను మరియు ఒత్తిడి పరిస్థితులలోనూ మన హృదయము నువ్వు సంపూర్ణ సమాధానంతో నిలుపుట నేర్చుకొనడం కేవలం ఆత్మ శిక్షణ ద్వారా మాత్రమే సాధ్యము.

**ఆశా నిగ్రహము** పరిశుద్ధాత్మ దేవుని యొక్క ఫలము. కానీ ఉద్రేక పరిస్థితులలో మన భావోద్రేకాలను మరియు ఆకలిని నియంత్రించుకొనుటకు, మరిముఖ్యంగా తమ తమ ఆశలకు లేదు అని చెప్పలేని వ్యక్తులకు క్రమశిక్షణ సాధనము అవసరమైయున్నది.

**ఓర్పు**. విలువ కూడా మన ఆత్మలొ దేవుని ద్వారానే నాటబడేను. దైవ స్వభావం యొక్క గుణము. ఆశపడిన వాటి కొరకు, ఆలస్యం అవుతున్న ఆనందం కొరకు, ఎదురు చూడడమను సామర్థ్యము, మరియు తొందర పేడుతున్న సమయంలో కూడా శాంతిముగా ఉండే మన గుణము మనఃపూర్వక ప్రయత్నములు ద్వారా మాత్రమే సాధ్యం.

**నమ్మకత్వం** అనే స్వభావము దైవ స్వభావము. కానీ సమయాన్ని పాటించడం, కష్టపడి పనిచేయడం, మాట నిలబెట్టుకోవడం మరియు నిబద్ధతను అనుసరించడం, ముఖ్యంగా సోమరితనమునకు అలవాటుపడినవారికి, అప్రమత్తమైన శిక్షణ అవసరమైయున్నది.

**వినయము** పరిశుద్ధాత్ముని యొక్క ఫలము. కానీ ఇతరులను మనకంటే గొప్పవారిగా భావించడమనే స్వభావము, అందరిలో తగ్గించుకుని కూర్చునే స్వభావము, మరియు సేవకుడిలా పని చేయడము అనే నైపుణ్యము కేవలము క్రమశిక్షణ ద్వారానే సాధించగలము.

**పరిశుద్ధ హృదయము** విశ్వాసము ద్వారా పరిశుద్ధాత్ముని బట్టి కలుగును, అని మన హృదయమును కాపాడుకొనుట అనేది కేవలము శ్రద్ధతో కూడిన ఆధ్యాత్మిక సాధన ద్వారా మాత్రమే పొందగలము!
ఆశా నిగ్రహము అనే దైవవిత్తనము దేవుని యొద్ద నుండి పొందినది, కానీ నాలుకను నియంత్రించుకొనుట నా మాటలను స్వాధీనంలో ఉంచుకొనుట అనేది కేవలం సాధన ద్వారా మాత్రమే వస్తుంది.

**సంతోషం** అనే ఫలము ఆత్మ ద్వారా పొందినదే, కానీ అన్ని సమయములలో దేవుని స్తుతించుట నేర్చుకోవడం సిద్ధమనసుతోనే సాధ్యము.[273]

విమోచన ద్వారా దేవుడు భక్తి స్వభావమునకు కావాల్సిన వాటన్నిటినీ గ్రహించాను. కానీ ఆ స్వభావమును నిర్మించుట, రాయి వెంబడి రాయి, గది తరువాత గది నిర్మించుకొనుట మన అనుదిన సవాలు. కృపా ఎక్కడ స్థిరపరచబడును? కృపా అనేది విశ్వాసులు శిక్షణలో మునిగి ఉన్నప్పుడు అనుగ్రహించబడేది.

## C. సాధన శిక్షణలో కష్టాలు కూడా ఉంటాయి.

శ్రమలు మనకు అనేక విషయాలు నేర్పిస్తాయి. పౌలు "అంతేకాదు, శ్రమ ఓర్పును, ఓర్పు పరీక్షను, పరీక్ష నిరీక్షణను, కలుగజేయునని ఎరిగి శ్రమలయందును అతిశయపడుదము."[274] విలువల యొక్క పాఠశాలవలే దేవుడు మనలో ఇబ్బందులకు అనుమతించినప్పుడు వాటియందు ఆనందించవలెను. దేవుని యొక్క గద్దింపు కూడా మనకు అనేక విషయాలను నేర్పిస్తుంది. హెబ్రీయులకు వ్రాసిన పత్రికలో మనం ఇలాగు నేర్చుకుంటాము, "నా కుమారుడా, ప్రభువు శిక్షను తృణీకరించకుము ఆయన నిన్ను గద్దించినప్పుడు విసుకకుము, ప్రభువు తాను ప్రేమించినవారిని శిక్షించి తాను స్వీకరించు ప్రతి కుమారుని దండించును."[275] ఆయన మరి మంచి కొరకే మనలను గద్దించెను మన తెలుసుకుంటాము, "తన పరిశుద్ధతలో పాలుపొందవలెనని మన మేలు కొరకై ఆయన ఆశిస్తున్నాడు."[276]

## D. సాధన ఆత్మీయ క్రమశిక్షణతో కూడినది.

క్రమశిక్షణ మనకు అనేక విషయాల గురించి నేర్పిస్తుంది. ఆత్మీయ క్రమశిక్షణ అనేది కృప ద్వారా అనుగ్రహించబడుతుంది. క్రమశిక్షణ వ్యాసం సాధన ద్వారా, పరిశుద్ధాత్మ దేవుడు పనులను శరీరదౌర్జన్యాల నుండి, ఆకలి, శారీరక ఆశలు, మరియు అహంకారము నుండి విడుదల ఇస్తాడు, మరియు క్రీస్తు స్వరూపములో నిరూపిస్తూ మన ఆత్మకు స్వస్థతను ఇస్తాడు.

ఈ పాఠ్య భాగము, మనము కేవలము కొన్ని ఉన్నతమైన మీ యొక్క క్రమశిక్షణ మాత్రమే చూడగలము. ఈ క్రింద ఇవ్వబడినట్లుగా విభజించడం జరిగింది:

**భక్తి క్రమము**

- ఏకాంత ప్రార్థన - దేవునితో ఏకాంతంగా సమయం గడుపుట.

---

273. కీర్తనలు 34;1
274. రోమియు 5;3,4
275. హెబ్రి 12;5,6
276. హెబ్రి 12;10

- ధ్యానము - దేవుని తెలుసుకొనుటకు మరియు ఆయనకు ఇష్టంగా ఉండుటకు దేవుని వాక్యమును నెమరువేయుట.
- ఉపవాసం - దేవుని యొద్ద నుండి ఉన్నతమైన ఆదరణ పొందడానికి భోజనము చేయకుండా ఉండుట.
- సాధారణ జీవితం - ముఖ్యమైన విషయాలపై దృష్టి పెట్టడానికి కొద్దిపాటి వాటితో సాధారణ జీవితం జీవించెల నేర్చుకోవడం.
- సమర్పణ - దేవుని మీద ఆధారపడుటను పెంపొందించుటకై మానవతావాదం కంటే ఉన్నతముగా మన జీవితంలోని సమయమును మరియు సమస్త సౌకర్యాలను విడిచిపెట్టుట.

**అనుదినక్రియల క్రమశిక్షణ**

- ప్రార్ధన- దేవునితో సంభాషించుట
- ఆరాధన- ఎనలేని స్తుతులను మరియు ఆరాధనను దేవునికి సమర్పించుట.
- సహవాసము- ఆదరణ మరియు సేవ పొందుటకు మరియు ఇవ్వడం కొరకు ఇతర క్రైస్తవులతో కలవడం.
- ఒప్పుకోవడం- నమ్మదగిన క్రైస్తవ స్నేహితుని యొద్ద మరియు దేవుని ఎదుట అనునిత్యము నిజాయితీ మరియు పారదర్శకతను కనుపరుచుట.

- సమర్పణ- బంధువులలో భాద్యత యుతమైన వారిగా ఉండటం కొరకు దేవుని ఎదుట మరియు ఇతరులు ఎదుట ఏమి నీవు తగ్గించుకొనుట. బంధములు మనకు అనేక విషయాలు నేర్పించును. మనలను దేవుడు తన స్వరూపంలో నిర్మించడానికి కొన్నిసార్లు వాడే ఆయుధములై మనుషులు. కొన్నిసార్లు ఆయుధములు బాధాకరంగా ఉంటాయి. ఆత్మీయ వరములు కూడా ఇతర విశ్వాసుల యొక్క "అభివృద్ధి" కొరకు లేదా "పరిశుద్ధుల యొక్క" శిక్షణ కొరకై ఉపయోగించును,[277] క్రీస్తు సంపూర్ణత పొందే అంతవరకు మనము అభివృద్ధి చెందినట్లుగా ఉపయోగించును.[278]

## E. సాధన వ్యక్తిగత క్రమశిక్షణతో కూడినది.

ఆత్మ పరిత్యాగము లేదా ఆత్మ సమర్పణ మనకు అనేక విషయాలను నేర్పిస్తుంది. ఆత్మ పరిత్యాగము అనేది శరీర కోరికలు బలముగా మారినప్పుడు మరియు మరీముఖ్యంగా అవి ఒకనీ ఆత్మీయ జీవితమును అధిగమిస్తూనప్పుడు పద్ధతులను అనుసరించి శరీరకోరికలకు "విముఖత" చూపించడం. పౌలు ఈ విధంగా చెబుతున్నాడు "మరియు పందెమందు పోరాడు ప్రతివాడు అన్ని విషయములయందు మితముగా ఉండును. గాలిని కొట్టినట్టు నేను పోరాడు లేదు గాని ఒకవేళ ఇతరులకు ప్రకటించిన తర్వాత నేనే భ్రష్టుడనై పోదునేమోనని నా శరీరము నలగగొట్టి, దానిని లోపరుచుకొనుచున్నాను." [279]

ఈ భాగంలో చర్చించడానికి కనీసము ఐదు క్రమశిక్షణ నియమాలు ఉన్నవి: 1). నాలుక క్రమశిక్షణ, 2). ఆలోచన జీవితం యొక్క క్రమశిక్షణ. 3). ఆశల క్రమశిక్షణను. 4). మన ఆవేశముల యొక్క క్రమశిక్షణ. 5). సమయపాలన క్రమశిక్షణ. మరియు 6). వ్యక్తిగత నిర్ణయంలలో క్రమశిక్షణ.

ఈ సాధన, కష్టాలు, ఆత్మీయ క్రమశిక్షణలు, మరియు వ్యక్తిగత క్రమశిక్షణలు: మన జీవితంలో దేవుని

---

277. ఎఫెస్సి 4;12
278. ఎఫెస్సి 4;13
279. 1 కోరింధి 9;25,27

కృప దారుల కురిపించే ప్రధాన శిక్షణా సాధనలు. ఇవి మనకు ఇహలోక కోరికలను సరిచేసుకోవడంలో, మంచి అలవాట్లు అలవర్చుకోవడంలో, మరియు పరిశుద్ధాత్మ దేవుడు కోరుకున్నట్లుగా మన జీవితముల మీద పాలన చేస్తూ మరియు యేసుక్రీస్తులో మనలను స్థిరత్వములోనికి నడిపించును.

మనలో అనునిత్యము క్రీస్తుకు మరియు ఆయన ఉద్దేశ్యంలకు స్థిరత్వము ఎందుకు కలుగుటలేదు? నిశ్శబ్దమైన శోధనలో మనలో ఎందుకు కలుగుచున్నవి? మనలో కొంతమంది క్రైస్తవ జీవితం విషయమే ఎందుకు నిరాశతో ఉన్నారు? ఎందుకనగా చాలా కొద్దిమంది క్రైస్తవులు మాత్రమే దేవుని యొక్క ఆత్మీయ వ్యాయామశాలలో సాధన చేయుటకు చేరారు.

## 3. సాధన ద్వారా అభివృద్ధి అనునది మన యొక్క రూపాంతరము కొరకు దేవుడు ఏర్పరిచిన సాధారణ మార్గము.

నా ఆత్మీయ యాత్రలో పరిశుద్ధాత్మ దేవుడు మన హృదయము యొక్క మార్పును క్షణమే అనుగ్రహించగలడు మరియు అనుగ్రహిస్తున్నాప్పుడు, మనకు సంపూర్ణ పరిపక్వత కలిగిస్తున్నాడు అనే విషయం కూడా తెలుసుకోవాలి. నూతనముగా జన్మించుట మరియు పరిశుద్ధాత్మ యొక్క బాప్తీస్మము అనే అద్భుతములు గొప్పవి మరియు హృదయ సమస్యలన్నింటినీ తీర్చును, కానీ ప్రవర్తన సమస్యలను యదేచ్ఛగా పరిష్కరించదు.

### A. ఆత్మీయ వృద్ధి సాధారణంగా శారీరక ఎదుగుదల తర్వాత రూపొందించబడుతుంది.

పసి పిల్లలు రాత్రికి రాత్రే యవనస్తుల కాలేరు, దేవుడు అనుగ్రహించిన విధానములోనే పెద్ద వారు అవుతారు. అదేవిధంగా ఆత్మీయ అభివృద్ధి కూడా దేవుడు నియమించిన పద్ధతిలో మాత్రమే జరుగును.

### B. ఆత్మీయ రూపాంతరం అనేది ఒక అభివృద్ధి క్రమము ఎందుకనగా మన సమస్యలు మనకు తెలిసినంత వాటికంటే లోతైనవి.

మనము కలిసి పొందిన వాటి కంటే మన సంస్కృతి, కుటుంబము, అనుభవములు, మరియు వైఫల్యాల వలనే మన ఆకారము నిరూపించబడినది. మారుమనస్సు అనే అద్భుతము ద్వారా అన్ని అలవాట్లు తుడిచివేయు బడలేదు. కొంతమంది క్రైస్తవులు ఇప్పటికీ పోట్లాడుతూనే ఉంటారు. కొంతమంది క్రైస్తవ తండ్రులు కొన్ని సందర్భాల్లో కోపంతో రగిలిపోతూ ఉంటారు. క్రైస్తవ భార్యలూ అధికముగా సమయాన్ని వ్యర్థం చేస్తుంటారు. క్రైస్తవ సోదరులు కొంతమంది తిరుగుతున్న కళ్ళతోనే లేదా ఆలోచనలతో సతమతమవుతూనే ఉంటారు. క్రైస్తవులు కొన్ని సార్లు ''వ్యర్థమైన కోరికలతో'', ''అధికంగా మాట్లాడటం'', ''అతి నిద్ర'' వంటి మొదలగు వాటితో పోరాడుతున్నారు. నేను దేవుడు పాపను క్షమించినందుకు, నూతన పరచును, ఆయన పరిశుద్ధాత్మను మనకు అనుగ్రహించును, అద్భుతములు చేయును, మరియు దయ్యములను వెళ్ళ కొట్టినందుకు స్తుతులు చెల్లిస్తున్నాను అయినప్పటికీ జీవితంలో శిక్షణ పొందటం అనునిత్యము అవసరం.

### C. ఆత్మీయ రూపాంతరం అనేది ఒక అభివృద్ధి క్రమము ఎందుకనగా కొన్ని అలవాట్లు చాలా బలమైనవి.

మీరు రక్షణ పొందడానికి ముందు చదవడం మీకు నచ్చకపోతే, మీరు చదవడానికి ఇష్టపడని ఒక

క్రైస్తవుడు కావచ్చు. మీరు మీ మనసును చదవటానికి సాధన చేయాలి. నీకు వ్యతిరేకమైన మనస్సు లేదా విమర్శాత్మక మనస్సు ఉంటే, మీ మీరు మీ ప్రవర్తనను కృతజ్ఞత మరియు ఇతరులను అంగీకరించే మనసు కొరకు శిక్షణ పొందవలసినది. రక్షణ పొందడానికి ముందు మీరు బాగా ఆవేశం గలవారైతే, ఇప్పుడు మీరు రక్షణ పొందిన ఆవేశపరులు అవుతారు. ఇప్పుడు మీరు మీ ఆవేశమును నియంత్రించుకోవడంలో నిమగ్నమై ఉండాలి. మీరు నిరంతరం దూషించే లేదా స్త్రీలను చులకన భావంతో చూసే ఎందుచేత చేపట్టిన వారైతే, ఇప్పుడు మీరు ఇతరుల పట్ల ప్రేమను మరియు గౌరవమును పొందుట చూపించుటకు ఇంక నువ్వు ఇబ్బంది పడుతూనే ఉంటారు. మీకు మీరే శిక్షణ పొందండి. మీ తల్లి తన దారికి అడ్డంగా ఉన్న మీ తండ్రిగారు తో రహస్య వైద్యం చేస్తున్నట్లయితే, మీరు కూడా ఎటువంటి చెడు అలవాటుతో ఇప్పటికీ బాధపడుతుంటారు. దేవుని వ్యాయామశాలకు రండి! నీలో వర్గభేదం లేదా పక్షపాతము ఉన్నట్లయితే, మీరు ఇప్పటికీ మీ కుల గర్వముతో ఇబ్బంది పడుతూ ఉంటారు. అందర్నీ దేవుడు చూసినట్లుగా మీరును చూడడానికి ఆమె మనస్సుకు మీరు శిక్షణ పొందండి. ఈ విధంగా మీరే ఇప్పటి వరకు ప్రభావితులు కాని వారైతే, మీరు క్రైస్తవ ప్రభావంను మీ జీవితంలో చూపించుటకై ప్రయత్నించవలెను.

చెడు అలవాట్లు - ఆలోచించే విధానము, వ్యక్తపరిచే విధానము, సమస్యలకు ప్రతిస్పందించే విధానము - మీ గుణగణలలో లోతుగా పాతుకుపోయిన వీటి పరిశుద్ధాత్మ దేవుని యొక్క సహాయము మరియు తర్ఫీదు లేకుండా నుంచి బయట పడడం అసాధ్యం! నిరంతరమైన తర్ఫీదు లేకుండా క్రీస్తు స్వరూపములోనికి మారడం జరగదు. శిష్యులు ఈ సత్యమునకు సాక్షులు:

ఆయన మరలా వారి వద్దకు వచ్చి, వారు నిద్రించుట చూచి- ఒక గడియను నాతో కూడా మేల్కొనియుండలేరా? మీరు శోధనలో ప్రవేశించకుండునట్లు మెలకువగా ఉండి ప్రార్థన చేయుడి. ఆత్మ సిద్ధమే గాని శరీరము బలహీనము అని పేతురుతో చెప్పి ( మత్తయి 26:40-41)

ఒక శిష్యుడు యేసు యొక్క శ్రమలను పంచుకోడానికి మరియు చివరి గడియలో ఆయనతో ప్రార్థనలో నిలబడడానికి వచ్చిన ఎంత మంచి అవకాశాన్ని కోల్పోయాడు. ఆ యొక్క అడుగుజాడల్లో నడవడానికి మరియు ఆయన యొక్క జీవిత విధానమునకు అనుగుణంగా జీవించే ఎంత మంచి అవకాశము. కానీ శరీరము ఆదిపత్యం చూపించినది మరియు క్రమశిక్షణ లేనిదిగా మారింది. అంచేతనే శిష్యులు పోరాట సమయంలో యేసును దూరంగా పెట్టారు.

చాలామంది పెంతుకోస్తు రోజు తర్వాత శిష్యులు ఎన్నడూ కూడా ప్రార్థన సమయంలో నిద్రపోలేదు మరియు వాళ్ళు మెలకువగా ఉండి ప్రార్థనలో కనిపెట్టారు అని వాదిస్తూంటారు! ఈ వాదన మీద నాకు చాలా అనుమానం ఉన్నది! పెంతుకోస్తు రోజు పరిశుద్ధాత్మ దేవుని యొక్క నివాసంగా వారు మార్చబడ్డారు, కానీ పరిశుద్ధాత్మ దేవుడు శిష్యుల యొక్క ఆత్మ క్రమశిక్షణ నియమాన్ని తీసి వేయలేదు. పేతురు, పెంతుకోస్తు దినమున ఒక ముఖ్యమైన పాత్ర వహించిన తన జీవిత చరిత్ర శిష్యులకు నిరంతర సాధన అవసరమని తెలియజేస్తుంది.పేతురు నమ్మకమైన క్రైస్తవ జీవితానికి కావలసిన ప్రతిదీ కూడా దేవుడు మనకు అనుగ్రహించాడు అని, కానీ సాధన ద్వారా మనలను మనం కట్టుకోవాలని రూఢీవచ్చాడని గుర్తుపెట్టుకోవాలి.[280]

## జీవితం నుంచి తర్ఫీదు యొక్క ఉపమానాలు

క్రీడాకారుడు తర్ఫీదు ద్వారానే నైపుణ్యమును సాధించగలదు. వాళ్ల క్రీడారంగంలో

280. 2 పేతురు 1;5

ప్రవేశించడానికి లేదా మైదానంలో అడుగుపెట్టడం వరకూ ఎదురు చూస్తూ కూర్చున్నారుబీ వారు ప్రదర్శించడం కొరకు ఎదురు చూడరు. ఒక సైనికుడు తన ఆయుధములను ఎలా ఉపయోగించాలో తెలుసుకోవడానికి యుద్ధం వచ్చేవరకు కూడా ఎదురు చూడడు. వడ్రంగి తన యొక్క సాధనాలమూలను పదే పదే ఉపయోగించడం ద్వారా పట్టు సాధిస్తాడు. ఏ విధంగా అయితే క్రీడాకారుడు సైనికుడు మరియు వడ్రంగి వారు సాధన ద్వారా నైపుణ్యాన్ని పెంపొందించుకుంటారో అదే విధంగా ఒక క్రైస్తవుడు కూడా క్రైస్తవ విలువలను- ఓర్పు, దయ, ఆశానిగ్రహము- నిరంతరం సాధన చేయడం ద్వారా నైపుణ్యవంతుడుకాగలడు.

ఒక ఆలోచన నాటు, ఒక క్రియను కోయ్యి,
ఒక క్రియను నాటు, ఒక అలవాటును కొయ్యి,
ఒక అలవాటు నాటు, గమ్యాన్ని చేరుకో.

## స్వీయ శిక్షణకు ఉదాహరణ

దానియేలుకు బబులోనుకు ఆకర్షితుడై దేవుని మరియు ప్రియమైన దేశమును మరచిపోవుట ఎంత ప్రమాదమో తెలుసు. అసలు బబులోనుకు బందీగా వెళ్ళినప్పుడు, బబులోనుకు ఆకర్షితులు కాకుండా తన హృదయాన్ని మరియు తన మనస్సును ఏ విధంగా కాపాడుకోవాలిఅని ఆశ్చర్యపోయి ఉంటాడు. తన బానిసత్వపు మొదటి రోజులలో తన మనస్సును దేవునికి మరియు తన దేశమునకు నమ్మకస్తుడిగా ఉండటానికి సిద్ధపరుచుకున్నాడు:

ఇట్టి శాసనము సంతకం చేయబడిననీ దానియేలు తెలుసుకొనినను అతడు తన ఇంటికి వెళ్లి, యథాప్రకారముగా అనుదినము ముమ్మారు మోకాళ్ళని, తన ఇంటి పైకి అది కిటికీలు యేరుషలేము తట్టునకు తెరవబడియుండగా తన దేవునికి ప్రార్థనచేయుచు ఆయనను స్తుతించుచువచ్చెను.[281]

తన బందీగా వెళ్ళిన మొదటి దినాల నుంచే, దానియేలు ఒక పద్ధతిని అనుదినము నెలకొల్పుకున్నాడు- తన ప్రతి మబ్బులోని వైపు తప్పకుండా క్రమశిక్షణ, సరస్వతి దేశం మీద మనసు నిలుపుకొనుట, మరియు యెహోవా మీద ఆప్యాయతను కాపాడుకొనెను.

దానియేలు యొక్క శిక్షణ దర్శనములు, ఆత్మీయత మరియు సమాజములో పేరు, ప్రభావవంతమైన ప్రార్థనలో కనిపిస్తుంది. మరియు అతను బానిసత్వంలో ఉన్న అనేక మంది యువతులకు ఆదర్శంగా నిలిచాడు. దానియేలువలె తమను తాము భక్తి విషయంలో క్రమశిక్షణ కలిగినవారే విజయవంతమైన క్రైస్తవులు.

## ముగింపు

నీవు బలమైన క్రైస్తవుడుగా ఉండాలని ఆశ పడుతున్నావా? యవ్వనంలో ఉన్న స్త్రీలు పురుషులు కొన్నిసార్లు సత్యము యొక్క బలమును సరిగా అర్థం చేసుకోలేరు. బలము అనగా శోధన యొక్క నిర్మూలనకాదు. బాధకు, అందమునకు, అన్యాయమునకు, శరీర సుఖములకు స్పష్టమైన ఉదాసీనత కాదు. బలమైన క్రైస్తవులు అహంకారం లేని వారు అని కాదు, హృదయమును పోస్తూ గాయపరిచి మాటలు లేని వారని కాదు, నిషేధించబడిన ఏ ఫలములకైయినను ఆకర్షితులు కాని వారు, లేదా శరీర సంబంధమైన

281. దానియేలు 6;10

వాటికై పరితపించేవారు కాదు. ఇంకా గొప్పగా చెప్పాలి అంటే వారు ఎటువంటి స్పర్శ లేని వారు, ఏమి చూడలేనివారు, ఏ విధమైన భావన లేనివారు మరియు రుచి చూడలేనటువంటి వారు, అనగా వారు బలవంతులు కాదు, కానీ చచ్చినవారు!

**నిజమైన బలము వీటియందు కనుగొనబడింది:**

- పాపంతో మరియు మన ఆధ్యాత్మిక పురోగతికి ఆటంకం కలిగించే దేనితోనైనా నిర్ణయాత్మకంగా వ్యవహరించే కృప.
- దైవ భక్తి విషయమై కృప పొందుటకై అనుదినము దేవుని వ్యాయామశాలలో ఉండులాగున క్రమశిక్షణ కలిగి ఉండుట.
- శోధనకు గురి చేసే విషయములలో వినయముతో రక్షణ వలయం కట్టుకునే ధైర్యం కలిగి ఉండుట.
- ఆత్మీయ క్రమశిక్షణకు మరియు ఆత్మీయ బలము పొందుటకు భక్తి విధానమునకు నిబద్ధత కలిగియుండుట.
- అనుదిన భక్తి జీవితమునకు మరియు ప్రార్థన జీవితమునకై దేవుని యొక్క కవచమును ధరించుకొనుటకు జాగరూకుడవై యుండుట.
- పరిశుద్ధాత్మ చేత నింపబడుట.

అంధుడైన నా కుమారుడు జెస్సీకి అందమైన మార్గదర్శకంగా పని చేసే "నాలా" అనే కుక్క ఉంది. నాలా క్రమశిక్షణ మరియు శిక్షణ యొక్క ప్రయోజనాల గురించి నాకు అనేక విషయాలు నేర్పించింది. తన యజమానికి ఉపయోగకరంగా ఉండటానికి-కాపాడడానికి మరియు నడిపించడానికి- ఎనిమిది నెలల పాటు కఠినమైన శిక్షణలో ఉంది. తను ఉపయోగకరంగా ఉండడానికి తను కచ్చితంగా ఒక క్రమశిక్షణ జీవితాన్ని కలిగి ఉండాలి. తన భోజనము మరియు మంచినీళ్లు చాలా జాగ్రత్తగా అందించాలి. తన నిద్ర మరియు కాళీ సమయాలు సరిగా నిర్వహించాలి. అది పిల్లులను చూచినప్పుడు వాటి వెనకాల పరుగులు తీయడం లేదా అరవటం చేయకుండా ఉండడానికి శిక్షణ ఇవ్వబడుతుంది! అది రోజు మొత్తం కూడా జెస్సికి దారి చూపించడం లేదా జెస్సి ఏదైనా చెప్పేంతవరకు తన పక్కనే నిశ్శబ్దంగా ఎదురు చూస్తూ కూర్చోవడం చేస్తుంటుంది. తన శిక్షణ ఎంతో ఆప్యాయతతో, బలమైన ఆహారంతో, మరియు అర్థము ఆటల సమయం ద్వారా గౌరవించ బడుతుంది! నాలా క్రమశిక్షణ జీవితం వలన చాలా సంతోషకరమైన మరియు గౌరవప్రదమైన జీవితాన్ని కలిగి ఉంది.

## తరువాత పాఠమునకు చేయవలసిన సాధనలు;

1. వాక్యభాగాలను తిరగచేస్తు, పరిశుద్ధాత్మ దేవుడు మర్మములను బయలు పరుచ్చులగున ఈ పాఠంను పునర్విచారము చెయుటకు కనిసం రోజులో 30 నిమిషాలు గడపండి.

2. దేవుడు నీకు భయలు పరిచిన కొత్త విషయాలను ముఖ్యంగా నీ జీవితములో కచ్చితంగా తీసుకోవలసిన మార్పులను అనుధిన ద్యానమును వ్రాయడం అలవరచుకోండి.

3. రోజుకు కనిసం ఒక కీర్తనను ద్యానము చెయండి మరియు ఆ కీర్తనలో దేవునిని గురించి మరియు ఆయన స్వభావమును గురించి కీర్తనాకారుడు ఎమని చెప్పాడో అనుదిన ద్యానమునందు వ్రాయండి.

4. ఈ పాఠమును ఆదారం చేస్తుకుని మీ వ్యక్తిగత ప్రార్థనలో ఆత్మీయ రూపాంతరము గురించి మరియు ఎదుగుదలను గురించి అనుదిన ద్యాన పుస్తకంలో వ్రాయండి.

5. ణతీ. దీతీశీషణ్ణం ణుఖఅశ్రీఖాతీఝఎవతీ +బఅనవ అను పుస్తకమును మీ వ్యక్తిగత ప్రార్థన సమయంలో ఉపయోగించండి.

# అధ్యాయం 8

# భక్తికి (ఏకాంత ప్రార్థన, వాక్యధ్యానము, ఉపవాసము ప్రార్థన, యదార్థత) ఆధ్యాత్మిక శిక్షణ.

### పునర్విచారణ

ఏడవ అధ్యాయం నుండి ముఖ్యమైన విషయాలను చర్చించండి. ఏడో పాఠం ద్వారా నేర్చుకున్న విషయాలను విద్యార్థులు ఎవరైనా పంచుకోడానికి ఇష్టంగా ఉన్నారేమో కొనుగొనండి.

### ముఖ్య ఉద్దేశం

ఈ అధ్యాయం ముగించేసరికి విద్యార్థులు:

1. ఆత్మీయ రూపాంతరము కొరకై సాంప్రదాయ ఆత్మీయ క్రమశిక్షణ యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకోవాలి.
2. ఈ క్రమశిక్షణల గురించి లోతైన భావాన్ని తెలుసుకోవాలి.
3. ఈ క్రమశిక్షణను అనుసరించటం ప్రారంభించాలి

### జీవితంలో కొన్ని ముఖ్యమైన ఘటనలు

- ◆ డైసీ ప్యారిస్‌లో ఓవర్సీస్ ఫారెన్ వర్కర్స్(ాఖీఔా) ఈ యొక్క సంఘము నడిపిస్తున్నది. ఆర్థిక మనుగడ కొరకు తన సంఘమంతా కూడా ఒక చిన్న భవంతిలో కాగా జనాభాతో వున్న ప్రాంతంలో నివసిస్తున్నారు. సంవత్సరమంతా కూడా విశ్రాంతి లేకుండా పని చేస్తూనే ఉంటారు. ఆత్మీయ రూపాంతరము ఈ క్లిష్ట పరిస్థితులలో వారు పొందుతున్నగలరా?
- ◆ ఖూా వెలుపల క్రైస్తవులు అధికంగా ఎక్కువ జనాభా ఉన్న పట్టణప్రాంతంలో, నగరాలలో నివసిస్తూ ఉంటారు. చాలామంది పేదరికంలో జీవిస్తున్నారు, రోజుకి నాలుగు డాలర్లు లేదా అంతకంటే తక్కువ సంపాదనతోనే జీవనం సాగిస్తున్నారు. చాలామంది సంపాదన కొరకై రోజు సుదీర్ఘమైన ప్రయాణం చేస్తూంటారు. కొన్నిసార్లు రెండు నుంచి మూడు గంటలు కేవలము ప్రయాణానికి హెచ్చిస్తుంటారు. అనేకమంది తమ కుటుంబాలతో వలస వెళుతున్నారు లేదా వారి కుటుంబాలను వదిలి వేరే వారితో ఉంటున్నారు. ఇటువంటి విశ్వాసులకు దేవునితో వ్యక్తిగత సమయము మరియు ఆరాధించే ప్రాంతము దొరకటం ఒక పెద్ద సవాలు: అనుదిన ప్రార్థన మరియు దేవుని వాక్య ధ్యాన సమయమునకు సమయం హెచ్చించడం అనేది కఠినమైన నిబద్ధతతో కూడినది.
- ◆ పాశ్చాత్య దేశాలలో, అనేకమంది క్రైస్తవులు వేగవంతమైన భౌతిక ప్రపంచంలో చేస్తూ ఉంటారు. ఆత్మీయంగా బలపడాలని కొరకు సమయమును హెచ్చించుట వీలుపడదు. వారికి దేవునితో ఏకాంతంగా గడపడానికి కావలసిన స్థలం ఉంది, అనగా తగిన వసతితో వారు జీవిస్తున్నారు, మరియు ఆత్మీయ క్రమశిక్షణ కొరకై వాళ్ళు కొంచెం సమయాన్ని మద్యం తీసుకుంటే సరిపోతుంది. వారి ముందున్న సవాల్ ఏందంటే ఆత్మీయ క్రమశిక్షణ మరియు దేవుని సన్నిధిలో ఫలితంగా

మారడానికి కావాల్సిన సమయం యొక్క విలువను తెలుసు కొనడమే.

## ఉపోద్ఘాతము

దక్షిణ కరోలినాలోని ప్యారిస్ ద్వీపమునందు ఉన్న నావికా దళం యొక్క శిక్షణా శిబిరం ద్వారం వద్ద "మార్పు మొదలయ్యే ప్రదేశము!"[282] అని వ్రాయబడి ఉంది. సంయుక్త దేశాల నావికాదళం యొక్క మార్పు ఏమిటి? నావికాదళ శిబిరం దగ్గర ఉన్న కొన్ని మార్పులు ఏంటంటే: దృఢమైన శరీరం ఆకారం, మచ్చ లేని మంచి బట్టలు, పసికట్టే దృష్టి మరియు కార్య సాధనకై దృఢ సంకల్పం,వ్యక్తిగత క్రమశిక్షణ, భౌతిక మరియు మానసిక దృఢత్వం, ఆదేశాలను పాటించడానికి నిరంతరము సన్నద్ధులై యుండుట, బృందంతో కలిసి పని చేయడానికి కావలసిన సామర్థ్యం. ఇటువంటి స్వభావాలు అన్నీ కూడా ప్యారిస్ ద్వీపములో గల శిక్షణా శిబిరంలో శిక్షణ తీసుకునే సమయంలో వృద్ధి చెందినవే. నావికా దళంనకు తెలుసు వారి జీవితము వారు తీసుకునే శిక్షణ మీద ఆధారపడి ఉంటుంది. శిక్షణ అనగా మార్పు ప్రారంభమయ్యే ప్రదేశము!

? ఒకవేళ ఒక అవిశ్వాసి మీ సంఘములోని క్రైస్తవులను చూసినప్పుడు, అవిశ్వాసులకు మరియు విశ్వాసులకు మధ్య ఉన్న భేదాలను తెలియజేసే విషయాలు ఏమిటి?

సంఘము, దేవుని సైన్యం, "సమస్త జనాంగము ఆయన శిష్యులుగా చేయుటకు"[283] పిలువబడేను. నూతనంగా దేవుని మందిరానికి ఒక వ్యక్తిని రక్షణ సాక్ష్యం పంచుకొనుటకు మించిన లోతైన అనుభవంలోకి నడిపించడం: ఒక నూతన విశ్వాసిని క్రీస్తు స్వరూపములోనికి రూపించబడుటకు సహాయము చేయడం. వారి జీవితము మరియు సంఘము ఎక్కడ జీవితము ఈ పిలుపు మేరకు నమ్మకస్తుడిగా జీవించడం మీద ఆధారపడి ఉంటుంది.

ఇది ఏ విధంగా సాధించగలము? యేసును భక్తితో అనుసరించేవారిని గా మనం ఎలా చేయగలము? ఈ పార్టీ బాగా మీరు ఆ ప్రాముఖ్యమైన విషయం, క్రీస్తు వంటి గుణములను ఏ విధంగా వృద్ధి చేయగలము? విరిగిన స్థితి నుండి మరియు స్వార్థ జీవితము నుండి దేవుని రాజ్యములో సంపూర్ణులుగా మరియు ప్రయోజకులుగా ఏ విధంగా మార్పు చెందగలము? ఈ ప్రశ్నకు సమాధానం సాంప్రదాయ ఆత్మీయ క్రమశిక్షణలను సాధన చేయడమే. రిచ్చర్డ్ ఫోస్టర్, మిడి మిడి తనమే ఈ యుగం యొక్క శాపం.. ఈరోజు ఎక్కువగా తెలివైన వ్యక్తులకు లేదా విలువైన వ్యక్తుల అవసరం లేదు, కాని లోతైన ఆత్మీయ వ్యక్తుల కోసం.... ఆధ్యాత్మిక జీవితంలో సాంప్రదాయ భక్తినుండి లోతైయినా భక్తి జీవితములోనోకి సాగాలని పిలుపునిచ్చాయి."[284]

"ఉత్తమ భక్తి" అనగా అర్థం అన్ని తరములలో నమ్మకంతోనే క్రైస్తవుడు అనుసరించినా భక్తి.

## గొప్ప భావం

పరిశుద్ధాత్మ దేవుని యొక్క పరిచర్యతోపాటు ఆత్మీయ క్రమశిక్షణను అనుసరించటంవలన విజయవంతమైన జీవితమునకు శిక్షణ పొందుకుంటాము. నామకభక్తి, నులివెచ్చని భక్తి, కొన్నిసార్లు ఓడిపోయిన

283. మత్తయి 28; 19

284. Richard Foster, Celebration of Discipline(New York:HarperCollins,1998),1,

క్రైస్తవ జీవితమునకు మించిన జీవితమును అనుభవించడానికి ఉండవలసిన అతి ప్రాముఖ్యమైనవి. నమ్మకమైన ప్రతి క్రైస్తవ తరుము వీటిని రూఢీ పరిచినవి.

## పాఠము

**ప్రతి క్రైస్తవ విశ్వాస జీవితంలో ఆత్మీయ క్రమశిక్షణ ఉండవలసిన ప్రాముఖ్యమైన ప్రదేశాలు.**

యేసు యొక్క జీవితంలో ఆత్మీయ క్రమశిక్షణలు చాలా ప్రాముఖ్యమైనవిబీ మనము ఆయన రూపంలో రూపంచబడితే, అవి మన జీవితంలోనూ చాలా ముఖ్యమైనవి.

1. **ఆత్మీయ క్రమశిక్షణలు లోకమునకు శరీరమునకు మరియు దుష్టుడుకి వ్యతిరేకంగా పోరాడతాయి.**

క్రైస్తవ జీవితము అనేది ఒక యుద్ధ భూమి అని చక్కగా అర్థం చేసుకోవడం మంచిది.[285] ఆపేక్ష, విశ్వాససహితమైన ప్రయత్నములు మరియు ఆత్మీయ పోరాటముల యొక్క అవశ్యకత గురించి యేసు మరియు అపోస్తులు స్పష్టముగా అభివర్ణించారు. యేసు, "బాప్తిస్మమిచ్చు యోహాను దినములు మొదలుకొని ఇప్పటి వరకు పరలోకరాజ్యము బలాత్కారముగా పట్టబడుచున్నది,బలాత్కారాలు దానిని ఆక్రమించు కొనుచున్నారు."[286] పౌలు క్రైస్తవ జీవితాన్ని పోరాటంగా వర్ణిస్తారు.[287] ఈ పోరాటం అప్రమత్తంగా, జాగ్రత్తగా, మరియు మేలుకొనిన క్రైస్తవుల యొక్క అవశ్యకతను కోరుకుంటుంది. నామక క్రైస్తవులు, నులివెచ్చని విశ్వాసులు ఈ పోరాటంలో కొనసాగలేరు.

> క్రమశిక్షణలు నామమాత్రపు జీవనాన్ని దాటి యేసు యొక్క లోతులలోకి వెళ్లాలని మనల్ని పిలుస్తాయి. వారు మమ్మల్ని సాధారణ క్రైస్తవ మతానికి మించి శక్తివంతమైన ఆధ్యాత్మిక యాత్లెటిసిజం అని పిలుస్తారు, ఇది దేవుని సముద్రపు లోతులను మరింత ఎక్కువగా అనుభవించడానికి అనుమతిస్తుంది. - Richard Foster

జాన్ బన్యన్ చేత రచించబడిన, యాత్రికుని ప్రయాణం, అని దృష్టాంతంలో, క్రైస్తవుడైన ప్రధాన పాత్రధారుడు వ్యాఖ్యాత ఇంటిని సందర్శిస్తాడు. అక్కడ క్రైస్తవుడు తనకు కలిగిన దర్శనంలో యుద్ధసన్నద్ధులైనా ఒక క్రైస్తవుడు పరలోక ద్వారం వైపు పరుగులు పెడుతున్నాడు, ద్వారపాలకులు దాటుకుని పరిశుద్ధ పట్టణం యొక్క ద్వారములలో గొప్ప సంతోషంతో ప్రవేశించాడు. క్రైస్తవుడుకి దర్శనం యొక్క భావం అర్థంకాలేదు, అందుకే వ్యాఖ్యాత దాన్ని వివరించాడు.ఈ దర్శిని యొక్క అర్థం ఏమిటంటే పరలోకంలో ప్రవేశించాలనుకునే ప్రతి క్రైస్తవుడుకి అత్యవసరమైన, అత్యుత్సాహమైన సంకల్పం అవసరం, ఎందుకనగా పరలోకములో ప్రవేశించకుండా నరకం మనలను ఆపుతుంది.

ఆత్మీయ క్రమశిక్షణలను సాధన చేయడం వలన మన హృదయము బలపరచు పడుతుంది మరియు మానసికంగా మరియు ఆత్మీయంగా లోకము తోనూ శరీరము తోనూ మరియు దృష్టిని తోనూ చేయు పోరాటములో మనలను దృఢ పరుస్తుంది.[288]

2. **ఆత్మీయ క్రమశిక్షణలు అనేవి పోరాటమునకు మనలను సిద్ధం చేసే దేవుని కృపా యొక్క సాధనము.**

ఈ యుద్ధభూమిలో మనకు కృపా అవసరం. నీవు మరియు నేను ఈ లోకమునకు శరిరమునకు లేదా అదృష్టానికి సరిపోము. నిజానికి, నీతి కొరకైనా ప్రతి మానవుని ప్రయత్నము విఫలమే. నీతి అనేది దేవుని వద్ద నుంచి వచ్చే బహుమానము. యేసు యొక్క సంపూర్ణతను సాధించుట మనవల్లకాదు. రీఛార్జ్ పోస్టర్ తన

---

285. 1 తీమోతి 6;12
286. మత్తయి 11;12
287. 2 తీమోతి 4;7
288. ఎఫేస్సి 6;12, 1 యోహాను 2;16

రచనలలో, ''గోధుమ గింజ పండడానికి రైతు యొక్క ప్రతి ప్రయత్నము విఫలమే, అతను చేయగలిగింది అల గోధుమ పంటకు అనుకూలమైన పరిస్థితులను ఏర్పరచడమే. అతడు నేలను దున్నుతాడు, మొక్కను నాటి, మొక్కకు నీరు పోస్తాడు, భూమిలో ఉన్న ప్రకృతి సంబంధమైన గుణము దాని స్వాధీనపరచుకొని గోధుమను అందిస్తుంది. ఆత్మీయ క్రమశిక్షణ కూడా అదే విధముగా- ఎవరికి వారు పరిశుద్ధాత్మలో నాటబడాలి. ఆత్మీయ క్రమశిక్షణలు భూమిలో చేసుకొనుటకు దేవుడు ఏర్పాటుచేసిన మార్గము. పరిశుద్ధాత్మ దేవుడు మనలో పనిచెయులాగున మరియు మన జీవితాములు మార్పుచెందులాగున ఆత్మీయ క్రమశిక్షణలు మనలను నిలుపుతాయి.''[289]

ఆత్మీయ రూపాంతరము యొక్క బోధకుడు మరియు రచయిత అయిన రాబర్ట్ మల్హోలాండ్, ''చివరిగా, యేసు చేసినట్లుగా ప్రేమించడం మరియు పరిచర్య చేసినట్లుగా మనము మార్పు చేసుకొనుటకు చేయగలిగింది ఏమీలేదు. దేవుని యొక్క రూపాంతరము కృపా మనలో పని చేయులాగున జీవితాలను దేవునికి అనుగుణంగా మార్చుకోనుట తప్ప నుంచి ఇంకేమీ చేయలేము.''[290] అని తెలియజేశాడు. అతను ఆత్మీయ రూపాంతరము కొరకు దేవునికి అనుగుణంగా మార్చుకొని టకు మూడు మార్గములు ఉన్నవని వివరించెను: ఎదుర్కొనుట, ఏర్పాటు చేయబడట మరియు ఆత్మీయ క్రమశిక్షణలు:

చా. **ఎదుర్కొంటున్న ద్వారా కృపా అనుగ్రహించ బడుతుంది** - '' క్రీస్తునందు సోదరి మరియు సోదరుడు- కొన్ని మార్గాల ద్వారా- వాక్యము, ఆరాధన... - మనము క్రీస్తు స్వరూపం కలిగి లేని జీవితంలోని కొన్ని విషయాలలో ఆత్మ దేవుడు కలవరపడుతున్నారు. ''[291]

దీ. **సమర్పణా జీవితముపై కృపా అనుగ్రహించబడుతుంది.** -'' దేవుడికి ఇష్టం లేని ప్రతి విషయంలోనూ దేవునికి మనము ఖచ్చితముగా సుముఖత చూపించవలెను. దేవుడు మనలో చేయదలుచుకున్న కార్యముల కొరకు దేవుని అనుమతించాలి. ఎందుకనగా రూపాంతరం అనేది మనలో బలవంతంగా జరిగేది కాదు.''[292] దేవునికి మన ఆత్మ ద్వారాలు తెరిచి ఉంచవలెను.

జ. **ఆత్మీయ క్రమశిక్షణ ద్వారా కృపను అనుగ్రహించబడుతుంది** . - అనగా నిరంతరము దేవుని చిత్తము జరిగించుటకు నిరంతరము హృదయపు తలుపులు తెరిచియుంచుట.

**?** చర్చించవలసిన ప్రశ్న: మన సంఘంలో జరిగే దానికి మరియు సైనిక శిబిరంలో జరిగే దానికి ఏమైనా సామ్యము ఉన్నదా ? నీ వ్యక్తిగత జీవితం గురించి ఏమిటి? ఈ ప్రాంతములోని క్రైస్తవ సమాజం యుద్ధ భూమిలో ఉన్న సైనికులను గుర్తు చేస్తున్నారా లేదా విధానంలో ఆడుకుంటున్నా పిల్లలవలే ఉన్నారా? నీవు యుద్ధభూమిలో నివసిస్తున్నారు అని ఆలోచించడానికి మరియు ఇప్పటి ప్రస్తుత జీవితానికి ఎంత వ్యత్యాసం ఉందని నువ్వు అనుకుంటున్నావు ?

**3. ఆత్మీయ క్రమశిక్షణలు దేవునిలో గొప్ప అనుభవాన్ని అందిస్తాయి.**

ఆధ్యాత్మిక క్రమశిక్షణలు ఎప్పుడూ కేవలం అలవాట్లు కాకూడదు, కానీ దేవుని యొక్క సంపూర్ణ ఆనందం యొక్క అనుభవముల అభ్యాసానమవాలి.

అవును, మనము సైనికులము. కానీ మనము వివాహ భోజనానికి సిద్ధపడుతున్న సైనికులము. ఆత్మీయ క్రమశిక్షణ కలిగిన క్రైస్తవుల గురించి అని అనేక సార్లు గంభీరంగా మరియు అతి పవిత్రతతో, విచారకరమైన

---

289. Foster, 6
290. Mulholland, 26, emphasis added
291. Ibid, 37
292. Ibid, 38

మోహంతో ఉంటారని భావిస్తుంటాము. తొలి సందర్భాల్లో ఇది సత్యమేబీ కానీ క్రైస్తవ జీవితము అనగా ఓల్డ్ పోరాటమే అనుకోవడం కాదు, అది సంతోషకరమైన వివాహం అని కూడా మనం తెలుసుకోవాలి.[293]

మనము వివాహానికి సిద్ధపడుతున్న క్రీస్తు వధువులము. మన వివాహం రోజు క్రీస్తుతో సంపూర్ణ కలయిక రోజు మరియు శాశ్వతకాల సంబరాలు మరియు విందు జరిగే రోజు. క్రైస్తవ జీవన యాత్రలో, మన వరుడు, క్రీస్తు కొరకు ఆనందంగా ఎదురుచూసే అనుభవము మరియు క్రీస్తులో అనుసంధానమై ఎదిగే అనుభవము గొప్ప ఆనందాన్ని మనకు అందిస్తుంది, అనగా మన హృదయంలోనూ మరియు అనుదిన జీవితంలో ఈ ఆనందము పొంగిపొర్లుతుంది. నా జీవితమును క్రీస్తు వైపు ప్రభావితం చేసిన పరిశుద్ధుల యొక్క జీవితం విచారముతోనూ మరియు దుఃఖముతోను కూడినది కాదు. వారు నిరుత్సాహము లేదా ప్రతికూల ఆలోచనలు కలిగిన వారు కాదు. వారి ఆత్మీయ క్రమశిక్షణ సాధన జీవితము వారిని ఆత్మీయ అహంకారులను లేదా సామాన్యుల నుండి దూరాస్తులుగా వారిని చేయలేదు. వారు ఖచ్చితంగా జాగ్రత్త పరులును మరియు మెలకువ కలిగినవారుబీ అయితే, యేసు వలే, వారు వినయపూర్ణులు, ఆశావాదులు మరియు ప్రపంచంలో అత్యంత ఆనందభరితులు.

లోక సంబంధమైన భారములన్నిటిని బుజ్జముల మీద వేసుకొని నడుస్తున్నా క్రైస్తవులందరూ కూడా వాక్యమునుసరించి ప్రార్థన, ఉపవాసము లేదా వాక్యధ్యానము అను వాటిని సాధనము చేయనివారే. ఆత్మీయ క్రమశిక్షణలు ఎందుకోసం అయితే సహాయపడి నడిపించునో, ఆ దేవుని ప్రసన్నత సాధన ఆత్మీయ స్వాతంత్ర్యమును అనుగ్రహించును. ఆందోళన భయము మరియు పాపముల చేత అణిచివేయడం అనేవి యేసు యొక్క సన్నిధిలోని పట్టుదలను బలహీనపరచును.

క్రైస్తవులు యుద్ధభూమిలో ఉండి కూడా దేవుని యొక్క మంచితనము మరియు ఆశీర్వాదములను బట్టి సంతోషించుట అనేది నేర్చుకోవడం చాలా ప్రాముఖ్యమైనది. మనము జీవితంలో చేసుకునే "చిన్న చిన్న" సంబరాలు వివాహానికి ముందు పెళ్లిచూపులు వంటివి! జాన్ వెస్లీ దేవుని ప్రేమను గురించి ఇలా బోధించాడు, దేవుని ప్రేమ అనేది "ఆయనలో ఆనందించుట, ఆయన చిత్తమును నెరవేర్చుటలో సంతోషించుట, నిరంతరము ఆయనను సంతోష పెట్టుటకు పరితపించడం,ఆయనలో మన సంతోషాన్ని వెతుకుట మరియు పొందుకొనుడం, మరియు పగలు రాత్రి ఆ యొక్క సంపూర్ణ ఆనందము కొరకై తృష్ణ కలిగియుండుట."[294] ఆత్మీయ క్రమశిక్షణలు ఏవో క్రైస్తవ నామమాత్రపు సాంప్రదాయాలు మారకూడదు, కానీ వాటిని అనుసరించటం అనేది దేవునియందు సంపూర్ణ ఆనందమును మరియు ఆయన ఆశీర్వాదములను పొందుకునులాగున మనలను నడిపించుయునవై ఉండవలెను.

ప్రార్థన, ఉపవాసము లేదా మరి ఏవైన ఆత్మీయ క్రమశిక్షణలను దైవానుగ్రహము పొందుకొనుటకు, దేవుని మన రుణగ్రహీతగా మార్చుటకు, లేదా ఈ లోక సంబంధమైన "ఆశీర్వాదముల" కొరకు ఆచరించక ఉండునట్లు జాగ్రత్తపడుడి. కొంతమంది క్రైస్తవులు దేవునికి కొన్ని అర్పణలు చేయడం ద్వారా, దేవుడికి వారికి ఏదో రుణపడి ఉన్నట్టుగాను మరియు వారు ఏది అడిగితే అది ఇవ్వవలసిన బద్ధునిగాను దేవుని విషయమై భావిస్తూ ఉంటారు. ఆత్మీయ క్రమశిక్షణలు దేవునిలో లోతైన అనుభవముతో కూడిన బంధాన్ని ఏర్పరుస్తుంది, కానీ దేవున్నీ మనకు రుణగస్తునిలా చేయవు.

---

293. ప్రకటన 21;9

294. See Wesley's , "On Love" http://wesley.nnu.edu/john-wesley/the-sermons-of-john-wesley-1872-edition/sermon-139-on-love/.

**4. ఆత్మీయ క్రమశిక్షణలు ఒక సాధారణ శిష్యుడుని కూడా క్రీస్తు రూపములో రూపొందించబడడానికి కృప పొందుకున్నే మార్గము.**

ఆత్మీయ క్రమశిక్షణలో ఒక గొప్ప క్రైస్తవులుగా మార్చేవి కాదు. అటువంటివి ఏవీ లేవు. ఆత్మీయ క్రమశిక్షణలు గృహాల్లో ఉండే తల్లులకు, రైతులకు, కార్మికులకు, వలసదారులకు, అధ్యాపకులకు, విద్యార్థులకు, వ్యాపారవేత్తలకు మరియు మొదలగు అనందరి కొరకు.

యేసు యొక్క శిష్యులు కేవలం సామాన్య మత్స్యకారులు. అయినప్పటికీ ఏకాంత ప్రార్థన, వాక్య ధ్యానము, ప్రార్థన, ఉపవాసము, సమర్పణ, ఆరాధన, పరిచర్య, మరియు ప్రభు భోజనము వంటి ఆచరణలను ఏసు యొద్ద నుండి వారు నేర్చుకున్నారు. వారు ఆ ఆచరణలను పాటించిన కొలది ఆయనవల్లే మార్చబడ్డారు. ఈ క్రమశిక్షణను ఆచరించటం వలన వారిపై దేవుని శక్తి కుమ్మరించ బడినది మరియు వారి జీవితముల ద్వారా కొరకు మార్చబడినది.

యాకోబు ప్రతి సామాన్య క్రైస్తవుని "ఏలీయా మనవంటి స్వభావముగల మనుష్యుడే. వర్షింపకుండునట్లు అతడు ఆసక్తితో ప్రార్థన చేయగా మూడున్నర సంవత్సరములవరకు భూమి మీద వర్షింపలేదు. అతడు మరల ప్రార్థనచేయగా ఆకాశము వర్షమిచ్చెను, భూమి తన ఫలము ఇచ్చెను."[295]అను మాటల ద్వారా బలపరిచే వాడు. దేవుడు ప్రతి సామాన్య మానవుని కలిసి వారిని ఆయన మహిమ కొరకు వాడుకొనును.

## శ్రేష్టమైన ఆత్మీయ క్రమశిక్షణ యొక్క నిర్వచనము

ఈ పాఠ్య భాగములో మరియు ముందున్న భాగంలో, శ్రేష్టమైన ఆత్మీయ క్రమశిక్షణ కొన్నిటిని క్షుణ్ణంగా విశదీకరించండి మరియు దేవునితో మనం నడవడానికి వాస్తవికంగా అవి ఎలా ఉపయోగపడతాయో ఘనంగా తెలుసుకొనబోతున్నాము.[296] కొన్ని మిగిలిన వాటి కంటే ఎక్కువగా వివరించవలసి ఉన్నవి.

**1. ఏకాంత ప్రార్థన అనే ఆత్మీయ క్రమశిక్షణ:** " ఆయన పెందలకడనే లేచి ఇంక నువ్వు చాలా చీకటి ఉండగానే బయలుదేరి అరణ్య ప్రదేశం లోకి వెళ్లి అక్కడ ప్రార్థన చేయుచుండెను."[297]

### A. ఏకాంతత యొక్క అర్థము

ఏకాంత ప్రార్థన అనగా దేవునితో ఏకాంతంగా ఉండటం కొరకు మరియు ఆయనకు దగ్గరగా చేరడం కొరకు మనుషుల నుండి దూరంగా ఉండడం. ఆత్మీయ క్రమశిక్షణను బట్టి ఏకాంత అనగా ఏకాంతంగా ఒక్కడివే ఉండటం కాదు, కానీ ఏకాంతంగా దేవునితో ఉండడం. ఏకాంత అనగా మన ప్రథమ కర్తవ్యం ఐనా దేవునితో స్నేహం కొరకు ఈ లోక స్నేహమునకు దూరంగా ఉండడం.

కానీ మనము ఏకాంతత అనగా కేవలం శారీరకంగా దూరంగా ఉండటమే కాదు, మానసికంగా కూడా అన్నింటికీ దూరంగా ఉండడం. ఏకాంత అనగా మన మెదడు యొక్క అన్ని తలుపులను కొంత సమయం వరకు అంతరంగ పురుషుని యొక్క పునరుద్ధరణ కొరకై బయట ప్రపంచమునకు మూసివేయడం.

---

295. యాకోబు 5;17,18

296. For these lessons on the classic spiritual disciplines I am relying heavily on Richard Foster's book, Celebration of Discipline, as well as a helpful little booklet,, Disciplines of Grace, by Dr. Dan Glick, and the book, Soul shaper, by Keith Drury.

297. మార్కు 1;35

## B. యేసు యొక్క జీవితంలో ఏకాంత ప్రార్థన.

లూకా యేసు గురించి కొన్ని సార్లు, " ఆయన ప్రార్థన చేయుటకు అరణ్యములోనికి వెళ్లి చుండెను"[298] అని వివరించాను. ఎందుకు ఆయన అలా చేసెను? ఎందుకనగా ఆ యొక్క ఆత్మీయ వనరులను ప్రజల కొరకు ఖర్చు చేయగా వాటిని మరలా పొందుకొనుట ఏకాంత ప్రార్థనలో గడిపెను. ఆయన భూలోకంలో తన కారు నెరవేర్చడానికి కొంత సమయం ఉండడం వలన, యేసు కావాలని తన జీవితం నుంచి శిష్యులకు దూరంగా వెళ్లి తండ్రితో ఏకాంతంగా గడిపే వాడు.

## C. ఆత్మీయ రూపాంతరములో ఏకాంత ప్రార్థన యొక్క శక్తి

ఒక చర్చ్ ఫాదర్ గమనించింది ఏమిటంటే మనుషుల కొరకు మన హృదయమనే ద్వారాన్ని ఎక్కువ సమయం తెరచి ఉంటే మన హృదయంలో నీ ఆత్మలు తప్పించుకుని వెళ్లిపోతాయి.[299] ఇది నా జీవితంలో కూడా నేను గమనించాను. యేసు యొక్క పాదాల దగ్గర గణపతి ముందు నేను విఫలమైనప్పుడు ఆత్మీయంగా పడిపోవటం ప్రారంభమైంది. కోపము, అసహనం, మనోధైర్యం కోల్పోవడం, నిరాశతో కూడిన మనస్సు, ఏదో తెలియని అసంతృప్తి, కృంగిపోయిన ఆత్మ వంటివి అనేకములు ఏకాంత ప్రార్థన లేనప్పుడు జరుగుతాయి. ఈ ఏకాంత ప్రార్థన వలన మనుషులతో ఉన్న బలహీన బంధాలను కోల్పోతాం. ఏకాంత ప్రార్థనలొ మనుషుల వైపు చూడడంమాని మరియు మన బాధించు అటు వైపు చూడక ప్రభు వైపు దృష్టి సారించడం. నిజమైన ఏకాంత ప్రార్థన పరిశుద్ధాత్మ దేవునికి మన పూర్తి ఏకాగ్రతను అందించడం. ఆయన మన సమస్త ఆలోచనలను మరియు ఉద్దేశ్యములను నూతన శాంతితో ప్రేమతో మరియు మన హృదయములను సంతోషముతో నింపును. ఏకాంత ప్రార్థన వలన మనము కర్తవ్యము మరియు బాధ్యతల వైపు పరిశుద్ధాత్మ దేవుని యొక్క అభిషేకము కృపను పొందు కుంటాము.

ఏకాంత ప్రార్థన మరణకరమైన రోగమైన పురుగుల నుండి మరియు కార్యముల నుండి విడిపించును. ఏకాంత ప్రార్థన వలన దేవుడు మనం ఆయన కొరకు ఏమి చేస్తున్నాము అని విలువ ఇవ్వరు కానీ మన అంతరంగంలో మనం ఏమి ఉన్నామో దానిని బట్టి తన కార్యము నెరవేర్చును అని తెలుసుకునగలము. లోక సంబంధమైన మనుషులు మనం దేవుని సన్నిధిలో నూతన పచ్చబొట్టేసిన మన మనస్సు కంటే ఏమి సాధించాము అని లెక్క వేస్తుంటారు. ఆత్మ సంబంధమైన వారు దేవుని యొక్క విమోచనా కార్యములోని ప్రధాన ఉద్దేశ్యం అయినా అంతరంగ పురుషుని యొక్క నూతనత్వం మరియు క్రీస్తు స్వరూపంలోనికి పునరుద్ధరణ గురించి ఆలోచించను.

> మనం ఒక రోజంతా మనుష్యులతో (సంభాషణ) కొనసాగించడం, మన ఆత్మను కోల్పోకుండా, మరియు కొంత మేరకు దేవుని పరిశుద్ధాత్మను దుఃఖించడం కష్టం. మనం ప్రతిరోజూ ప్రపంచం నుండి విరమించుకోవాలి, కనీసం ఉదయం మరియు సాయంత్రం, దేవునితో సంభాషించడానికి, రహస్యంగా ఉన్న మన ఫాదర్‌తో మరింత అనుభూతి చెందడానికి.

ఏకాంత ప్రార్థన ద్వారా పరిశుద్ధాత్మ దేవుడు మన నిష్ప్రయోజనమైన ప్రతి కార్యము ఆయన కొరకే ఒక గొప్ప కార్యము జరిగించుటకు మనము ఆయనలో నివసించు దానికంటే అధికమైన కార్యములను

298. లూకా 5;16( మత్తయి 14;23, మార్కు 1;35,లూకా 4;42 కూడా చూడండి)

299. Drury,27,

300. యోహాను 15;4

కలలో నెరవేర్చుట మనము కనుగొనగలము.[300]

## ఏకాంత ప్రార్థనలను ఎలా ప్రారంభించాలి

### 1). నీకు అనుకూలమైన ఒక స్థలాన్ని ఎంచుకోండి

సృజనాత్మకంగా ఉండాలి. ఆసియాలోని బైబిల్ కాలేజీలో ఒక విద్యార్థి తన మంచం కింద దూరి ప్రార్థన చేసేది. అంటే అక్కడ మాత్రమే ప్రశాంతగా దేవునితో గడిపే సమయం దొరికేది! మరికొంతమంది, నాలాంటి వారు, మా ఇంటి పక్కన ఉన్న పార్కులో నడుస్తూ దేవునితో ఏకాంతంగా గడుపుతాం. బాగా జనసాంద్రత గల ఫిలిప్పీన్స్ వంటి దేశాలలో ఒక సేవకుడు జనం నుండి దూరంగా ఏకాంతంగా గడిపే ప్రాంతం తన మరుగు గదిగా కనుగొన్నాడు! ఏది ఏమైనా మన యొక్క పరిస్థితులు దేవునితో ఏకాంతంగా గడిపే ప్రదేశములను తెలియజేయును. దేవుడు నీ పరిస్థితులను అర్థం చేసుకోని నీకు సహాయము చేయును.

### 2. ఏకాంత ప్రార్థన కొరకై ఒక సమయాన్ని పాటించు.

ఏకాంత ప్రార్థన కొరకై క్రమశిక్షణతో ఒక సమయాన్ని అనుదినము దేవునితో గడపడానికి ఏర్పరచుకుని దానిని పాటించడం చాలా ప్రాముఖ్యం. జాన్ వెస్లీ చెప్పారు "ఏదైనా సమయం" అనగా "సమయం లేకపోవడం". అనగా దేవుని కొరకు ఒక సమయాన్ని నిర్ధారించుకుని కాకపోతే ఏకాంత ప్రార్థనలో గడపటం అసాధ్యం.

### 3. నీ దృష్టి దేవుని మీద ఉంచు.

ఆత్మీయ దర్శనాలు, కలలు, లేదా అద్భుత కార్యములు కొరకు చూడొద్దు. దేవుని వాక్యము ద్వారా పరిశుద్ధాత్మ దేవుని బట్టి నీ మనసును దేవునితో సహవాసము కొరకై సిద్ధ పరుచుకున్నవలెను.

### 4. సహనముతో ఉండు

: క్రమశిక్షణ ఎల్లప్పుడూ ఒక గొప్ప అనుభవాన్ని ఇస్తుంది! ఇది అన్ని క్రమశిక్షణల విషయమై సత్యము. ఏకాంతప్రార్థన యొక్క బలము పొందడానికి మొదట మనము సహనముతో కనిపెట్టాలి.

## 2. వాక్య ధ్యానముఅనే ఆత్మీయ క్రమశిక్షణ.

యెహోవా ధర్మశాస్త్రమునందు ఆనందించుచు దివారాత్రము దానిని ధ్యానించువాడు ధన్యుడు. అతడు నీటి కాలువల యోరను నాటబడిన చెట్టు వలే ఉండును... "[301]

### A. వాక్య ధ్యానం యొక్క అర్థము

హగహ్ ( హెబ్రీ)- తనతో తాను మాట్లాడడం, యోచించడం.[302]

మెల్‌టో (గ్రీక్)--మనస్సులోనే జాగ్రత్తగా పరిష్కరించడం: మరల మరల ధ్యానం చేయడం.[303]

---

301. కీర్తనలు 1; 2,3

302. యెహోషువ 1: 8, దానిలో వ్రాయబడిన వాటన్నిటి ప్రకారము చేయుటకు నీవు జాగ్రత్తపడునట్లు దివారాత్రము దాని ధ్యానించినయెడల నీ మార్గమును వర్ధిల్లజేసికొని చక్కగా ప్రవర్తించెదవు.

303. 1తిమోతికి 4: 15, నీ అభివృద్ధి అందరికి తేటగా కనబడు నిమిత్తము వీటిని మనస్కరించుము, వీటియందే సాధకము చేసికొనుము.

దేవుని వాక్యం మీద ధ్యానము అనగా మనతో మనం మాట్లాడుకోవడం. పరిశుద్ధాత్మ దేవుడు నా హృదయములో పనిచేయు వరకు, దేవుని వాక్యము మీద ప్రార్థన పూర్వకంగా పదే పదే మన మనసులో ధ్యానం చేయడం, అనగా పరిశుద్ధాత్మ దేవుడు మన హృదయమునకు ఉపదేశమును, హెచ్చరికను మరియు దిద్దుబాటు కలగజేసేంత వరకు, మన ప్రాణములు మధురంగా మార్చబడేంత వరకు పరిశుద్ధాత్మ దేవుడు మనలను నడిపించును. దేవుని యొక్క ప్రతి శిష్యునిలోనూ వాక్య ధ్యానము పరిశుద్ధాత్మ దేవుని యొక్క కృప వెలుగును కలగజేయడం కోరుకొనుచున్నాడు.[304]

? 1 కోరింది 2:9-14 ఎవరైనా చదవండి. దేవుని యొక్క వాక్య వెలుగును కలుగజేయడంలో పరిశుద్ధాత్మ దేవుని యొక్క పనిని గురించి ధ్యానం చేయండి.

రాజైయినా దావీదు "అవి బంగారు కంటెను విస్తారమైన మేలిమి బంగారు కంటెను కోరదగినవి తేనె కంటెను జుంటి తేనె ధారలకంటెను మధురమైనవి"[305] అని తెలుసుకునేంత వరకు దేవుని వాక్యమును జాన్ ఇస్తూనే ఉన్నాను. "ఒక మేక ముందు గడ్డి తినేసి తర్వాత వెళ్లి ఒక చెట్టు కింద కూర్చుని నిదానంగా నెమరు వేసుకొని మరల మింగినట్టుగా ఒక క్రైస్తవుడు దేవుని వాక్యమును చదివి మరిచిపోవును, కానీ తర్వాత మాట్లాడుతూ దానిని ధ్యానము చేయును. ఇది రూపాంతరము పొందుతూనే శిష్యుల యొక్క గుణము. అనేకమంది క్రైస్తవులు బైబిల్‌ని చదువుతారు, కానీ కొంతమంది మాత్రమే తరువాత ఆ వాక్యమును నెమార వేస్తారు.

## B. ఆధ్యాత్మిక ధ్యానము అనేది మనస్సును ఖాళీ చేయడం కాదు, కానీ నీ దేవుని వాక్యము చేత నింపుకోవడం.

తూర్పు దేశం లేక ధ్యానములు మనసును ఖాళీ చేసుకుంటాం నేర్పిస్తుంది మరియు అది చాలా ప్రమాదం. ఖాళీగా ఉండే మనస్సు దేయములకు నివాసస్థలముగా మార్చబడుతుంది.[306] ఆధ్యాత్మిక జ్ఞానము దేవుని వాక్యము చేత మనస్సు నింపడం గురించి నేర్పిస్తుంది. కీర్తనకారుడు ఈవిధంగా తెలియజేస్తాడు,"నీ ధర్మశాస్త్రము నాకెంతో ప్రియముగానున్నది దినమెల్ల నేను దానిని ధ్యానించుచున్నాను."[307]

ఫిలిప్పీయుల 4, పౌలు విశ్వాసులను వారి మనస్సులను ఖాళీ చేసుకొనడం కాక "వీటియందు మీ మనస్సు నిలుపుము"[308] అని బలపరుస్తాడు. ఏ విషయము నందు? గత పాపమును గురించి కాదు, గత వైఫల్యాలను గురించి కాదు, లేదా ఇతరుల యొక్క తప్పులను గురించి కాదు. కానీ "ఏవి సత్యమైనవో", "ఏవి మాన్యమైనవో", "ఏవి న్యాయమైనవో", ఏవి పవిత్రమైనవో", "ఏవి రమ్యమైనవో", "ఏవి ఖ్యాతిగలవో", వాటిమీద ధ్యాన ముంచుకొనుడి. దేవుని పిల్లలు ఒక్కొక్కటిగా చెడు నంతటిని మరియు కించపరచు ఆత్మ ఆలోచనలను దేవుని వాక్యముతో భర్తీ చేయడం వారి ఆత్మీయ రూపాంతరమునకు నిదర్శనం.

304. 1 కోరింది.2: 9-14.

305. కీర్తనలు 19:10.

306. మత్తయి 12:44.

307. కీర్తనలు 119:97.

308. ఫిలిప్పీయులు. 4:8.

## C. ఆత్మీయ రూపాంతరము నకు అధ్యాత్మిక ధ్యానము యొక్క ఉద్దేశం.

వాక్య ధ్యానం యొక్క శక్తి అనుదినము దేవుని వాక్యములు కనబడుటకు అవకాశములను కలిగిస్తుంది.[309] దేవుని వాక్యము మనము ఆలోచించే మరియు ప్రవర్తించి విధానమును మారుస్తుంది. దేవుని వాక్యపు వెలుగు[310] దాగియున్న సమస్త పాపములను తీసివేయుము [311] మరియు నాశనకరమైన దృష్టి యొక్క అబద్ధము తీసివేయుము. దేవుని వాక్యము మన ప్రాణములను యేసువలే ఆలోచించకు మరియు ప్రవర్తించకు సత్య మందు మనకు శిక్షణ అనుగ్రహించెను.

అనేకమంది క్రైస్తవులు వారి ఆత్మీయ పోరాటంలో కత్తి లేకుండా - ఆత్మఅనే కత్తి[312]- పోరాటవలన ఓడిపోవుటకు కారణం. దేవుడు నిన్ను నిజంగా ప్రేమించడం లేదు, దేవుని ప్రేమను నీవు ఎప్పటికీ పొందుకోలేవు, నీవు నిజమైన క్రైస్తవుడు కాదు, నీవు పరిశుద్ధ జీవితమును కలిగి ఉండలేవు, అందరూ ద్వేషించే వారే, లేదా దేవుడు నేను క్షమించడు... అనేవి సాతాను యొక్క ఆయుధములు. కానీ నీ యొక్క క్రమశిక్షణ, వాక్యధ్యానం వలన దినదినము, నెలనెలా, సంవత్సరములు తరబడి సంవత్సరములు అభివృద్ధిచేంది, సాతానును ఓడించి దేవుని వాక్యమునందు విశ్వాసమును బట్టి స్థిరత్వం పొందుకొనగలము.

## D. దేవుని వాక్యమును ధ్యానం చేయుటవలన కలుగు ప్రయోజనములు.

1. దేవుని వాక్యము విశ్వాసమును కలుగజేయును[313], అందుచేత దేవుని వాక్యమునందు మనకు నిశ్చయత కలుగుతుంది.
2. దేవుని వాక్యము మన ఆలోచనలను మరియు జీవితమును పరిశుద్ధ పరుస్తుంది,[314] అందుచేత దేవుని వాక్య ధ్యానము మనలో ఉన్న తప్పు భావములను సరియైన ఆలోచనలతో నింపును.
3. దేవుని వాక్యము సాతానుకు వ్యతిరేకమైన బలమైన సాధనం అనుగ్రహించెను,[315] అందుచేత దేవుని వాక్య ధ్యానము మనలను కాపాడును.
4. దేవుని వాక్యము విశ్వాసుల యొక్క జీవితమును ఫలితంగా మార్చును,[316] అందుచేత దేవుని వాక్య ధ్యానము ఆయన ఉన్నతమైన ఆశీర్వాదము పొందు లాగున నడిపించును.

## వాక్య ధ్యానము ప్రారంభించడానికి కొన్ని ఆచరణ యోగ్యమైన నా ఆలోచనలు.

1. దేవుని వాక్య ధ్యానము క్లిష్టమైనదిగా భావించరాదు.

దేవుని వాక్యమును గురించి జాన్ వెస్లీ యొక్క విధానము అంటే నాకు చాలా ఇష్టం: అనేకమైన ఒత్తిడుల మధ్య

---

309. ఎఫెసీయులకు 5: 26.
310. కీర్తనలు 119:105.
311. కీర్తనలు 19:12.
312. ఎఫెసీయులకు 6:17.
313. రోమీయులు 10:17
314. కీర్తనలు 119:9, 1 పేతురు 1:22, ఎఫెసీయులకు 6: 17.
315. మత్తయి 4:1-11, ఎఫెసీయులకు 6:17.
316. యెహోషువ 1:8, కీర్తనలు 1:3

ఉన్న నేను ఇక్కడ ఉన్నాను: నేను ఒంటరిగా కూర్చున్నాను: ఇక్కడ నాతో కేవలం దేవుడే ఉన్నాడు. పరలోకమునకు మార్గమును కనుగొనుటకై ఆయన సన్నిధిలో నేను ఈ పుస్తకమును తెస్తున్నాను. నాకు అర్థం కానివి ఏవైనా నేను చదివేటప్పుడు ఎదురైతే? నా హృదయమును తండ్రివైపు త్రిప్పి: "ప్రభువా, ఇది నీ వాక్యము కదా, ఎవరికైనా అను జ్ఞానము కొదువైన యెడల దేవుడిని అడగవలెను?.. ఆ విధంగా దేవుని వాక్య ధ్యానం "ఆత్మకు కావలసిన ఆత్మీయ సందేశములు" పొందుకుంటాము. ఈ విధంగా సంపూర్ణ క్రమశిక్షణతో మరియు నిబద్ధతతో నా మనస్సును వాక్యధ్యానముపై కొనసాగిస్తాను. ఇంకా ఏవైనా సందేహాలు ఉంటే దేవుని యొక్క అనుభవజ్ఞానము గలవారిని సందర్శిస్తాను. ఏవైతే నేర్చుకున్నానో అవే నేను బోధిస్తున్నాను.

2. ప్రశాంతమైన ప్రదేశాన్ని కనుగొను."ఊరకుండుడి నేనే దేవుడనని తెలిసికొనుడి."[317]
3. దేవుని వాక్యమునకు విధేయుడు అవుటకు ప్రార్థన పూర్వకంగా ధ్యానం చేయండి.[318]
4. నీ ఆశలను జాగ్రత్తగా అదుపులో ఉంచుకొను. సూచనలను లేదా గొప్ప అద్భుతములను వెతకడం చేయరాదు. దేవుని తెలుసుకొనుటకు మరియు దేవుని చేత గుర్తించబడ్డ కై ప్రాధాన్యత ఇవ్వవలెను.
5. వాక్య ధ్యానము నుండి విడిచి వెళ్లేటప్పుడు కనీసం ఒక్క విషయాన్ని ఈ మనస్సులో దృఢంగా నిలుపుకొని ఆ రోజంతా దానిని ధ్యానించవలెను.
6. ఆ రోజంతా కూడా అనుదిన కార్యములలో నీ ఆలోచనలన్నిటిని దేవుని వాక్యము చేత భర్తీ చేయుటకు ప్రయత్నించు.

? అందరమూ ఒక ఐదు నిమిషాలు వాక్య ధ్యానము సాధన చేద్దాం. యెహోషువ 18 వాక్యమును అందరూ ధ్యానం చేద్దాం. బైబిల్ ధ్యానమునకు కావలసిన ముఖ్యమైన వాక్యాలను ఇందులో నుండి వెతక వద్దు. ఆ కథలో నిన్ను నీవు ఊహించుకో. జోషువా వలె నిన్ను నీవుఊహించుకొని ఆ వాక్యము అతనికి ఎందుకు ఇవ్వబడిందో అర్థం చేసుకోండి. నీ జీవితం గురించి ఆలోచించు. ప్రభువు నీకు ఏ సందేశాన్ని ఇవ్వాలని ఆశపడుతున్నాడు?

## 3. ఉపవాసం అనే ఆత్మీయ క్రమశిక్షణ.:

అందుకు యేసు పెండ్లికుమారుడు తమతో ఉన్నంతకాలము పెండ్లి ఇంటివారిచేత మీరు ఉపవాసము చేయింపగలరా? పెండ్లికుమారుడు వారియొద్ద నుండి కొనిపోబడు దినములు వచ్చును. ఆ దినములలో వారు ఉపవాసము చేతురని వారితో చెప్పెను."[319]

ఉపవాసం అనేది ఆత్మీయ రూపాంతరమునకు ఒక ప్రధమ గుణము. కానీ అన్ని ఆత్మీయ క్రమశిక్షణల అన్నిటిలో ఇది చాలా కష్టమైనది మరియు అనేకమందిచే నిర్లక్ష్యం చేయబడుతున్నది. చిత్తశుద్ధితో ప్రార్థన పూర్వకంగా దేవుని కొరకు ఆకలి కలిగి ఉండటం అద్భుతములు చూడడానికి, వరములు పొందడానికి, శుద్ధి చేయడానికి, మార్గాలు తెరవడానికి, దేవుని వాక్యంలో నుంచి సత్యమును గ్రహించడానికి మరియు పరిశుద్ధాత్మ దేవుని యొక్క శక్తిని మరియు అభిషేకము పొందడానికి ఇది ఒక బలమైన ఆయుధము.

## A. ఉపవాసము యొక్క అర్థం.

వాక్యానుసారంగా ఉపవాసము అనగా ఆత్మీయ అభివృద్ధి కొరకు భోజనమును దూరంగా పెట్టడం. ఉపవాసం

317. కీర్తనలు 46 :10.
318. యోహాను 7: 17
319. లూకా 05:34-35.

అనేది ఒక వ్యాయామం కాదు! వాక్యానుసారంగా ఉపవాసము అనగా ఇతర మాధ్యమాల నుండి, ఆహ్లాదకరమైన వాటినుంచి, సామాజిక కార్యక్రమం నుండి లేదా ఇంకా ఏ ఇతర కార్యక్రమం నుండైనను దూరంగా ఉండటం కాదు. ఉపవాస క్రమములో మనలను మనము నూతన పరుచుకోనుట మరియు ఆత్మ పరిత్యాగమును ఆత్మీయ ఎదుగుదలను పొందడానికి పెంపొందించుకోవాల్సిన ప్రాముఖ్యమైనవి, కానీ ఇవన్నీ ఉపవాసనియములో లేవు. బైబిలులో ఉపవాసము అనగా భోజనము తప్ప మిగిలినవన్నీ అని చెప్పడానికి ఆధారాలు లేవు.

## B. ఉపవాసము అనేది ఆజ్ఞ కాదు, కానీ క్రైస్తవుల మధ్య నిరూపించబడినది.

దేవుని వాక్యము వాసము అగ్నిగా ప్రకటించలేదు, కానీ క్రైస్తవుల మధ్య ఆచరణకు గుర్తింపు పొందినది. పైన పేర్కొన్న వాక్యము[320] ప్రతి విశ్వాసి "ఉపవాసము" ఆచరిస్తారని యేసు తెలియజేశారు. ఫిలిప్పి దేశంలో ఒక మధ్యాహ్నం వెస్లీ డెవిల్ అనే అని ఒక గొప్ప సువార్తికుడు "యేసు చెప్పాడు ఆయన శిష్యులు ఉపవాసం ఉంటారు అని. అయితే నీవు దేవుని శిష్యుడువా? నీవు దేవుని క్రమశిక్షణలో పాటిస్తున్నావా?"అని చెప్పిన మాటలు నాకు గుర్తుకు వస్తున్నవి. దేవుని వాక్యం నన్ను తాకింది. నా క్రైస్తవ జీవితము శక్తివంతముగా లేకపోవడానికి కారణం క్రమశిక్షణను నిర్లక్ష్యం చేయడం వల్లే అని నేను తెలుసుకున్నాను.

ఉపవాసము యేసు యొక్క జీవితంలో, అపోస్తుల యొక్క జీవితంలోనూ మరియు క్రొత్త నిబంధన సంఘ జీవితంలోనూ ఒక ప్రాముఖ్యమైన స్థానం కలిగి ఉంది. మరియు దేవుని యొక్క ప్రతి గొప్ప కార్యము వెనకాల ఈ ఆత్మీయ క్రమశిక్షణ యొక్క ప్రాముఖ్యత ఉంది. "ప్రతి మంచి మెథొడిస్ట్ విశ్వాసి వారానికి రెండు సార్లు ఉపవాసం ఉంటారు" అని జాన్ వెస్లీ చెప్పాడు. సలామిస్‌లొని సంఘము యొక్క కాపరి మరియు బిషప్ అయిన ఇపిఫనాస్ సేప్రస్ "ప్రపంచంలో ఉన్న క్రైస్తవులందరూ వారంలో నాలుగో రోజు మరియు ఆరవ రోజున ఉపవాసం ఉంటారు అని ఎందుకు తెలియదు?" అని చెప్పారు.

## C. ఉపవాసమునకు ఆధ్యాత్మిక ఉదాహరణలు.

బైబిల్‌లో ఉపవాసమునకు అనేకమైన ఉదాహరణలున్నవి. మోషే, హన్నా, దావీదు, ఏలియా, ఎస్తేరు, దానియేలు, ప్రవక్తలు, అన్న, బాప్తిస్మమిచ్చు యోహాను, యేసు, పౌలు, అపోస్తులు, అంతియోకు సంఘం యొక్క పెద్దలు మరియు కొర్నేలి అందరూ కూడా ఉపవాసం ఉన్నారు.

మోషే ఉపవాసం ఉండగా, దేవుడు స్నేహితునితో ముఖా ముఖిగా మాట్లాడినట్టు తనతో మాట్లాడాడు,[321] హన్నా ఉపవాసముండి ప్రార్థించగా దేవుడు తన గర్భమున తెరచి సముయేలును అనుగ్రహించెను.[322] దానియేలు ఉపవాసముండి ప్రార్థించగా,"దేవుని వాక్యమును అర్థం చేసుకునే జ్ఞానమును,"[323] పారసీకుల రాజును ఓడించడానికి మరియు దానియేలు ప్రార్థనకు సమాధానమును,[324] దేవుడు అనుగ్రహించాడు. పౌలు ఉపవాసంతో ప్రార్థించగా, పరిశుద్ధాత్మ దేవుని చేత నింపబడి తన కనులు తెరవబడేను.[325] కొర్నేలీ ఉపవాసముండి ప్రార్థించగా అది దేవుని ఎదుట ఒక జ్ఞాపికగా మార్చబడేను,[326] మరియు తన ప్రార్థన తన కుటుంబమును రక్షించేను. ఉపవాస ప్రార్థన ద్వారా దేవుడు తన శక్తిని బయలుపరుస్తాడు

---

320. లూకా 05: 34-35.
321. నిర్గమ 33: 1.
322. 1 సమూయేలు 1:8, 17-18,.
323. దానియేలు 9:3,22-23,.
324. దానియేలు 1:3, 12 -13,.
325. అపోస్తులు 9 :9 ,17 -18,
326. అపోస్తులు 10:4.

అనడానికి ఇవి కొన్ని ఉదాహరణలు.

## D. ఉపవాసం వలన కలుగు నాలుగు శక్తివంతమైన ఫలాలు.

### 1). ఉపవాసము ఆత్మ తగ్గింపును దయచేయును.

కీర్తనకారుడు,"వారు వ్యాధితో నున్నప్పుడు గోనెపట్ట కట్టుకొంటిని ఉపవాసముచేత నా ప్రాణమును ఆయాసపరచు కొంటిని."[327] అని చెప్పాను. ఎజ్రా బందీలైన యూదులను వారి సొంత దేశమునకు తీసుకువెళ్లడం దేవుని కృప చేత మాత్రమే జరుగుతుందని తెలుసుకున్నాడు. అనేక శ్రమలు మరియు అపాయాలు ముందు ఉన్నవ్ అని తెలుసుకొని: "అప్పుడు దేవుని సన్నిధిని మమ్మును మేము దుఃఖపరచుకొని, మాకును మా చిన్న వారికిని మా ఆస్తికిని శుభ ప్రయాణము కలుగునట్లుగా ఆయనను వేడుకొనుటకు అహవా నదిదగ్గర ఉపవాసముండుడని ప్రకటించితిని."మేముఉపవాసముండి ఆ సంగతినిబట్టి మా దేవుని వేడుకొనగా ఆయన మా మనవిని అంగీకరించెను".[328] అని వ్రాయబడియున్నది.

ఉపవాసము మన ఆత్మను ఏ విధంగా దినపరుస్తుంది? శారీరకమైన భోజనం నుంచి దూరంగా ఉండటం వలన మన ఆత్మ సహాయం కొరకు ఎదురుచూస్తుంది మరియు దేవునిమీద ఆధారపడేలా చేస్తుంది. మనము శారీరకమైన వస్తువులచేత రక్షించబడలేదు, గానీ ఆత్మీయమైన భోజనము చేత బలపరచుపడ్డామని తెలియజేస్తుంది. వాక్యానుసారంగా క్రీస్తు ఆధారిత ఉపవాసం దేవుని ఎదుట సాక్షిగా నిలబెడుతుంది మరియు ప్రాణమునకు నెమ్మదిస్తుంది. "దేవా నేను నీ కొరకు ఆకలితో ఉన్నాను. పరిశుద్ధాత్మ దేవా, భోజనం కంటే మరి ఏ ఇతర ఆశీర్వాదములు కంటే నీవు నాకు కావాలి, ప్రపంచంలో ఉన్న వాటన్నింటి కంటే నీవు నాకు కావాలి." అనే దినమనస్సును అనుగ్రహించును.

ఫలబరితమేన ఆద్యాత్మిక జీవితానికి ఉపవాసం ఒక అయుదమువలే పనిచేయును అని నేను తెలుసుకున్నాను. దేవుని వాక్యమును బట్టి కఠినత్వం, క్రూరత్వాన్ని కలిగిన హృదయముతో ఉన్నాను. ఎండి, మోడుబారిన నా జీవితాన్ని ఉపవాస ప్రార్థన దేవుని వాక్యము ద్వారా కటేను.

### 2. ఉపవాసము ప్రకృతికి సంబంధించిన ఆశయాలను విడిచి ఆత్మీయ ఆకలిని కలిగిస్తుంది.

ఉపవాసము మన శారీరక బలమైన ఆశలైన పాపము మరియు స్వార్థజీవితం నుండి ఆత్మీయ విషయములకై విధేయత చూపులాగుంన మన శరీరములను నడిపించును. ఒక సంఘు కాపరి" ఉపవాసము మన ఆత్మను కాలిన మన పొట్ట మార్చలేదు"[329] అని చెప్పారు. మా ఫిలిపినో సోదరుడు డేవిడ్ ఊకాడియా ఒకసారి తనలో శరీర కోరికలు పెరుగుతున్నప్పుడు తను ఉపవాసం ఉండాలసిన అవశ్యకత ఉందని నాతో చేప్పారు. మరో విషయం ఈ విధంగా అహంకారమును లేదా శరీర ఆశల నుండి తప్పించుకునే మార్గం ఉపవాసం. అనేక భక్తులు కూడా ఉపవాసము శరీరములోని కామ వాంఛలను తుడిచివేస్తుందని సాక్ష్యం ఇచ్చారు.

రీచార్డ్ ఫాస్టర్, "మన కడుపు చేడిపోయిన పిల్లవాడి లాంటిది, చెడిపోయిన పిల్లవాడికి కావలసింది చనువు కాదు, అతనికి క్రమశిక్షణ అవసరం!"అని చెప్పారు. మనందరికీ తెలుసు చెడిపోయిన పిల్లవాడిని క్రమశిక్షణలోకి తీసుకురావడం ఎంత కష్టమో తెలీదా? దేవుని వాక్యమునకు విధేయులై "నేను పాపము చేయను"అని నేర్చుకునేంతవరకు ఆ పని మనకు సవాలుగా మారుతుంది. అలాగే మన అంతరంగమందు

---

327. కీర్తనలు 35: 13,
328. ఏజ్రా 8 :21,23
329. నాల్గవ శతాబ్దంలోని
330. యోహాను 4:31 -32,
331. మత్తయి 5 :6,

చెడిపోయిన పిల్లవాడిలాగానే ఉంటుంది!

### 3. ఉపవాసము ఆత్మీయ ఆకలి పెంచుతుంది

యేసు తండ్రి చిత్తమును నెరవేర్చుట డానికి శరీర ఆహారము[330] కంటే ఆత్మీయ ఆహారమునకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు. అలాగున మనం కూడా చేయాలని నేర్పించారు. "నీతి కొరకు ఆకలి దప్పికలు కలవారు ధన్యులు: వారు తృప్తి పరచ బడుదురు."[331] అని ఆయన చెప్పారు. నేను ఉపవాసం ఉన్నప్పుడు ఆకలితో ఉండగా మరింత బలం పొందుతున్నాను . అప్పుడు దేవునితో ఇలా చెప్పాను "ప్రభువా ఈ ఆకలి బాధలు నీ కొరకే. నీ కొరకు నేను ఆశపడుతున్నాను." ఈ ప్రవర్తన నా బాధలు అన్నిటినీ వెంటనే తీసే లేకపోయినా దేవుని విడిచిపెట్టిన సమయం కంటే ఉన్నతమైన నా ఆశీర్వాదం పొందుతున్నాను. మనము మన బాధితులను మన ప్రార్థనా జీవితమునకు దేవుని యందు విశ్వాసముతో కనిపెట్టక మార్చు కొనవలెను.

### 4. ఉపవాసము ఆత్మీయ వివేకమును దయచేయును.

ఉపవాస ప్రార్థన ద్వారా అంతియోకలోని క్రొత్తనిబంధన సంఘం దేవుని చిత్తము జరిగించు డానికి సువార్త పరిచర్య ప్రారంభించడానికి వివేకమును పొందును: "వారు ప్రభువును సేవించుచు ఉపవాసము చేయుచుండగా పరిశుద్ధాత్మనేను బర్నబాను సౌలును పిలిచిన పనికొరకు వారిని నాకు ప్రత్యేకపరచుడని వారితో చెప్పెను."[332] శ్రద్ధతో దేవుని ఎదుట ఉపవాసం ఉండి ప్రార్థన చేస్తే మన జీవితంలోని అనేకమైన ప్రాముఖ్యమైన నిర్ణయాలకు తీసుకోనుటకు సహాయం చేయును మరియు స్పష్టత అనుగ్రహించును.

యేసు యొక్క ప్రార్ధనా జీవితమును మరియు ఉపవాసం ఆత్మవిషయమై ఆకలి కలిగించటానికి మరియు నిరంతరము వారిపై ప్రేమ చూపించడానికి మరియు ఆయన ఆత్మ తండ్రి చిత్తమును నెరవేర్చుటకు జాగ్రత్త కలిగియుండెను. శిష్యులవలె మనం కూడా మన జీవితంలోని అనేక విషయాలతో నింపబడి మన అవసరాల కొరకై మన ఆత్మీయతను కోల్పోతూన్నాము. ఉపవాసము అని ఆశలను సరిచేస్తూ పరిశుద్ధాత్మ దేవుని యొక్క స్వరమును మరియు ఆయన కార్యములను చూడగలము.

**?** యోహాను 4: 27-34 వరకు అందరూ కలిసి చదవండి. యేసు మరియు శిష్యుల మధ్య ఆహార విషయమైనా సంబంధాన్ని చర్చించండి. "యేసు మీకు తెలియని ఆహారము నా కొరకు సిద్ధపరచ బడింది. నా ఆహారము నన్ను పంపిన తండ్రి చిత్రము నెరవేర్చుటయే."అని చెప్పిన మాట లెక్క అర్థాన్ని గమనించండిగమనించండి.

### 5. ఉపవాసము మన విశ్వాసమును బలపరుస్తుంది మరియు శత్రువును ఓడించడానికి సహాయపడుతుంది.

నేను నమ్ముతాను చాలా మంది స్త్రీ మరియు పురుషులు బలహీనంగాను శక్తిహీనంగా ఉండడానికి కారణం ఉపవాసం అనే ఆచరణ క్రమంగా చేయకపోవడమే. మత్తయి 17 శిష్యులు ఉదయం పెట్టిన నుంచి దాన్ని తీసివేయడానికి శక్తి హీనులుగా భావించి పడ్డారు. యేసు స్పష్టంగా మాట్లాడుతూ అందుకు కారణం వారిలో ఉన్న అవిశ్వాసమే:"

తరువాత శిష్యులు ఏకాంతముగా యేసు నొద్దకు వచ్చి మేమెందుచేత దానిని వెళ్లగొట్టలేకపోతిమని అడిగిరి.

---

332. అపోస్తులు 13: 2,,

333. మత్తయి 17 :19-20.a

334. మత్తయి 17: 23,.

335. 2 కొరింథీయులకు 11 :27 -28,.

అందుకాయన మీ అల్పవిశ్వాసము చేతనే..."[333] "ఉపవాసము మరియు ప్రార్థన లేకుండా ఇట్టి కార్యములు జరగవు"[334] అని యేసు వారికి బోధించేను.

ఎడతెగని ప్రార్థన, ఉపవాస ప్రార్థన మరియు విశ్వాసమునకు మధ్య సంబంధం ఏమిటి? ఎడతెగని ప్రార్థన మన విశ్వాసమునకు బలమును చేకూరుస్తుంది మరియు దేవుని పరిచర్యలో శక్తిని మరియు ప్రభావమును పెంచుతుంది. మన ఆత్మీయ పోరాటంలో ఉపవాస ప్రార్థన లేకుండా దేవుని యొక్క విమోచన కార్యమును ఎప్పటికీ అనుభవించలేరు. పౌలు తనకుతానుగా అనేక ఆత్మీయ యుద్ధంలో ఉపవాసం ద్వారా చేయించాడు.[335]

అభివృద్ధి చెందిన దేశాలలో పనిచేస్తున్నా సోదర సోదరిమణులు కూడా దయ్యములు చేత ఆటంకపరచపడుతున్నారు. ఉపవాస ప్రార్థన లేకుండా ఆత్మీయ బంధాలను తెంచడం అసాధ్యమని వారికి తెలుసు. వారు దేవుని వాక్యమును శ్రద్ధగా విని వాటిని అనుభవిస్తూ గొప్ప దైవ శక్తిని పొందుకున్నారు.

## E. బైబిల్లో ఉపవాసం యొక్క రెండు ప్రాథమిక పద్ధతులు.

1. సాధారణ ఉపవాసం- మంచినీళ్లు తప్పనించి మిగిలిన అన్ని ఆహారములకు లేదా పానీయంలకు దూరంగా ఉండటం.
2. పార్షిక ఉపవాసం[336]- సంపూర్ణంగా ఆహారమును దూరంగా పెట్టుకుండం, షరతులతో తీసుకోవడం.

## ఉపవాసం ప్రారంభించడానికి కొన్ని చిట్కాలు.

1). మీ శారీరక ఆరోగ్య పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని డాక్టర్ యొక్క సలహాలను పాటించండి.

2). 24 గంటలు పార్షిక ఉపవాసంతో ప్రారంభించండి. రోజుకి రెండు సార్లు మాత్రమే భోజనం తీసుకోండి. కేవలం పళ్లరసం తీసుకోండి. ఈ విధంగా వారానికి ఒకసారి లేదా కొన్ని వారాలు లేదా కొన్ని నెలలు చేయొచ్చు.

3). అలవాటు అలవరుకోనుటకు 24 గంటలు పాటు సంపూర్ణ ఉపవాసమును పాటించండి. కేవలం మంచినీళ్లు తీసుకోండి. అవసరం మేరకు పౌష్టిక ఆహారం తీసుకోండి. ఇలా వారం వారం చేయండి.

4). కొంతకాలం తర్వాత 36 గంటల సాధారణ ఉపవాసం ప్రారంభించండి. రాత్రి భోజనం తర్వాత రెండవ రోజు ఉదయం అల్పాహారం వరకు ఉపవాసం పాటించండి. ఈ విధంగా కొన్ని వారాలు లేదా కొన్ని నెలలు పాటించండి.

5). కొన్ని రోజులు సంపూర్ణ ఉపవాసం ప్రయత్నించండి. అప్పుడు మీ జీవితంలో ఆధ్యాత్మిక విడుదల పొందుకోవడం మీరు చూడగలరు.

6). ఉపవాసం మీ జీవితంలో ఒక సాధారణమైన అలవాటుగా మార్చుకోండి! ఖాళీ కడుపుతో ఉన్న బాధను అనుభవిస్తూ దేవుని యొక్క ఉన్నతమైన కృపను పొందుకోవచ్చు.

**?** ఉపవాస క్రమం మీద యొక్క సాక్ష్యాలను పంచుకోవడానికి ఉండండి. ఈవారం ఉపవాసము ఆచరించి వచ్చేవారు మీ యొక్క అనుభవాన్ని పంచుకోవడానికి సిద్ధంగా ఉండండి.

**4. సంతృప్తి అను ఆత్మీయ క్రమశిక్షణ.** "ధనాపేక్షలేనివారై మీకు కలిగినవాటితో తృప్తిపొందియుండుడి. నిన్ను ఏమాత్రమును విడువను, నిన్ను ఎన్నడును ఎడబాయను అని ఆయనయే చెప్పెను గదా." [337]

---

336. దానియేలు 10 :3,.

337. హెబ్రీ 13: 5

## A. సంతృప్తి అను క్రమశిక్షణ యొక్క అర్థం.

సంతృప్తి అనే క్రమశిక్షణ దేవుని యొక్క ఉద్దేశ్యములపై దృష్టిపెట్టి జీవిత విధానాన్ని అందుకు అనుగుణంగా మార్చుకోవడం. సంతృప్తి అనేది అంతరంగమందు నిర్ణయించుకున్న స్వభావాన్ని బట్టి జీవితం ఒక ఉన్నత స్థితిలో అన్నిటినీ విడిచి దేవుని గురించి తెలుసుకోవడం మరియు పరిచర్య కొరకు సమస్తమును విడిచిపెట్టడం. ఇది జీవితం యొక్క స్థిరమైన నిశ్చయతను తెలియజేస్తుంది.

బాహ్య సంతృప్తికర జీవితము అనగా ఆచరణలోనూ మరియు ఆత్మీయత విషయంలోనూ ప్రభావితులుగా ఉండుటకు ప్రయత్నించడం: మన నిత్యసంతోషమును దొంగలించు ప్రతి విధమైన విషయము నుండి దూరంగా ఉండటం: మనలను సమస్యల్లో పడవేయు ప్రతి విధమైన దుష్టత్వము విడిచిపెట్టడం, ఆందోళన కలిగించు ప్రతి విధమైన చిక్కుల నుండి, రోధనకు గురిచేస్తున్న అప్పుల నుండి మరియు సమస్త విధములైన ఆటపాటలకు దూరంగా ఉండటం.

దేవుడు అంతరంగమందు సంతృప్తికరంగా ఉండు ప్రతి క్రైస్తవుడని- ఏక మనసుతో దేవుని ప్రేమించే వారు మరియు ఏక మనసుతో భక్తితో దేవుని రాజ్యమును వెతికే ప్రజలను పిలుస్తున్నాడు.[338] సంతృప్తికర జీవితము అనేది మన అంతరంగమందు ఏర్పరుచుకున్న సంతృప్తికరమైన అనుదిన జీవిత విధానమును బట్టి బలపరచుబడుతుంది. చాలామంది క్రైస్తవులు స్వతంత్రులుగా మరియు సంతృప్తికరమైన జీవితం కొనసాగించాలని ఆశ పడుతున్నారు కానీ వారి యొక్క విస్తారమేన ప్రయత్నాలు, అధిక ప్రసంగం, ఢాంబికమైన హామిలు, వ్యర్థమైన వాటి కొరకు సమయమును వ్యపరుచుట, ధనాపేక్షా, విస్తారమైన పనుల బారము, మరియు పరిచర్య కొరకైన అధికమైన అత్యాశ వారు కోరుకున్నటున జీవితమునకు ఆటంకాలుగా ఉన్నవి.

## B. యేసు యొక్క సంతృప్తికరమైన జీవితం.

యేసు ఆయన యొక్క పనులలో మరియు ఆశలలో సంతృప్తికరమైన క్రమశిక్షణకు ఉదాహరణ జీవితాన్ని జీవించారు. ఆయన యొక్క జీవిత కథను చదివినప్పుడు ఆయన ఎక్కడా కూడా అధిక ఆయాసంతో పని చేసినట్లు లేదు, అయినా కుడా అనేక విజయాలను పొందారు. ఆయన యొక్క ప్రతి పని కూడా నిర్ణీత ఉద్దేశ్యంతో చేయబడినవి.[339] పరిశుద్ధాత్మ దేవుడు ఆయనను ప్రతి పనిని అర్థవంతముగానూ మరియు అవశ్యకతను బట్టి ఆలోచనపూరితంగా జరిగించుటకు అనుక్షణము నడిపించెను.[340] ఆయన అనాలోచితంగా ఆయాసంతో పనిచేయలేదు. ఆయన వివేకంతో పని చేశారు. తండ్రిని సంతోషపరుచు పనులను మాత్రమే నిరంతరము జరిపించారు.[341]

యేసు యొక్క జీవితము సులభమైనది కాదు, కానీ సాధారణమైనది. ఆయన ఎందుకొరకు జీవిస్తున్నారో తెలుసు మరియు చిన్ననాటి నుంచి తన తండ్రి చిత్తమును జరిగించుటను గురించి ఆలోచించేను.[342] యేసు మాట్లాడి

338. కీర్తనలు 27: 4, 40:8, మత్తయి 06:33,.
339. లూకా 04:43,.
340. లూకా 04:43,.
341. యోహాను 4 :34,.
342. లూకా 02:49,
343. యోహాను 14: 10,.
344. మత్తయి 5 : 37,.
345. 2 కొరింథీయులకు 8: 9
346. మత్తయి 09:20,

నప్పుడు తన మాటలను చాలా పొదుపుగా పలికెను.[343] ఆయన "అవును" అని చెప్పగా దాని అర్థం "అవును" అని మరియు "కాదు" అని చెప్పగా దాని అర్థం "కాదు" అని ఖచ్చితత్వము కలిగెను.[344] ఆయన అతిసాధారణ జీవితాన్ని ఎంనుకున్నారు.[345] నీతి బోధలకొరకు ఆయన జీవితాన్ని అంకితం చేశారు మరియు కృపచేత అనేకమందిని స్వీకరించారు.[346] ప్రజల యొక్క ఇహలోక సంబంధమైన అవసరాలను గాక, విడుదల కొరకు ఎదురు చూస్తున్న ప్రజల మరియు ఆధ్యాత్మిక తర్ఫీదు కొరకు ఎదురు చూస్తున్న శిష్యుల కొరకు ప్రాధాన్యతను కలిగియుండెను. ఆయన నిరంతరము ఒక చోటు నుంచి మరో చోటుకు తిరుగుతూ సువార్త పరిచర్య కొరకైన జీవితమును కలిగియుండెను మరియు అనేక మంది చేత ఆదరించబడేను. ఆయన ఆరువుగా తీసుకొనబడిన సమాధిలో పాతి పెట్టబడెను. ఆయన సిలువ మరణమును పొందారు. ఈ లోకంలో అయన సంపాదించుకున్నవి కేవలము ఒంటి మీద ఉన్న వస్త్రములు మాత్రమే. అయన తండ్రి చిత్తమును నెరవేర్చుటే ప్రథమ లక్ష్యంగా సంతృప్తికరమైన క్రమశిక్షణ జీవితాన్ని జీవించేను.

## C. బైబిల్‌లో సంతృప్తికరమైన క్రమశిక్షణ జీవితం.

బైబిల్‌లో సంతృప్తికరమైన జీవితాన్నికి ఏ విధమైన నిబంధనలు ప్రత్యేకంగా జీవించమని ఏర్పాటు చేయలేదు, కానీ అనేకమైన హెచ్చరికలు మరియు ఉపదేశములు ఇవ్వబడినది. యేసు లోకసంబంధమైన వాటిపై యుద్ధాన్ని ప్రకటించెను. ఆయన దేవునికి మరియు ధనమును ఒకేసారి సేవించలేమని తెలియజేసెను. ఈహ లోక ధనము సంపాదించుకోవడమును ఆయన హెచ్చరించెను.[347]మరియు వేషధారణను,"మరియు ఆయన వారితోమీరు ఏవిధమైన లోభమునకు ఎడమియ్యక జాగ్రత్తపడుడి. ఒకని కలిమి విస్తరించుట వాని జీవమునకు మూలము కాదనెను."[348] అని ప్రకటించాను. ధనవంతుడైన యవ్వనస్తుడుని సమస్తమును విడిచి ఆయనను అనుసరించమని ఆజ్ఞాపించారు.[349] పౌలు ఐశ్వర్యము ఆశించువారు శోధనలు పొందుదురని చెప్పను.[350] కీర్తనకారుడు,"బలాత్కారమందు నమ్మికయుంచకుడి దోచుకొనుట చేత గర్వపడకుడి ధనము హెచ్చినను దానిని లక్ష్యపెట్టకుడి."[351] అని హెచ్చరించాను.

## D. ఆధ్యాత్మిక రూపాంతరములో సంతృప్తి యొక్క శక్తి.

సంతృప్తికరమైన జీవితం యొక్క ఉద్దేశము మనలను స్వతంత్రులుగా చేయడమే. సంతృప్తికరమైన జీవిత విధానము భయంకరమైన లోక సంబంధమైన విషయాలనుండి మనలను తప్పిస్తుంది మరియు దేవుని రాజ్యము కొరకు అధిక సమయము మరియు ఉపకరణములను సమకూర్చుకునేందుకు, మరియు మనుషుల యొక్క మెప్పు విషయమైనా బంధకములనుండి విడిపిస్తుంది. సంతృప్తికరమైన పనులు మరియు పరిచర్య మనము ఎందునిమిత్తము దేవుని చేత పిలువబడియున్నామో ఆది జరిగించుటకు మరియు ఎందుకొరకైయితే సిద్ధపరచబడియున్నామో వాటిని జరిగించుటకు మరియు ఉన్నతముగా దేవుని కొరకు పని చేయుటకై స్వతంత్రులుగా చేస్తుంది. సంతృప్తికరమైన మాటలు మనం చేయలేని పనులు విషయమైనా వాగ్దానాలు మరియు ఒప్పందాల నుండి తప్పిస్తుంది మరియు మనము చెసిన వాగ్దానాలను నెరవేర్చుటకు బలము అందించును.

## E. సంతృప్తి జీవితంలో ఎదురయ ప్రమాదములు. కొన్ని ప్రమాదాలు ఈ విషయమై మనము

347. మత్తయి 6 :21
348. లూకా 12: 15
349. మత్తయి 19 :16 -22,
350. 1 తిమోతి 6: 9,
351. కీర్తనలు 62 : 10,.

జాగ్రత్తగా ఉండాలి.

1. చట్ట పరమైన ప్రమాదాలు పొంచియున్నవి. పరిశుద్ధాత్మ దేవుడు ప్రతి ఒకరిని ఒకే విధమైన జీవిత విధానపు నిర్ణయాల కొరకు నడిపించడు. మనము జీవించి జీవిత విధానము మరియు దరియిచే వస్త్రాలు, నివసించే గృహము, ధనం లేదా ఇతరుల కొరకు ఖర్చు పెట్టే ధనము దేవునితో మన యొక్క వ్యక్తిగత సంబంధమునుబట్టి అనుగ్రహించబడును. వీటిని బట్టి ఇతరులను విమర్శించరాదు.

2. ఈ లోక సంబంధమైన వస్తువులను పాపంగా ఏంచే ప్రమాదం ఉంది. దేవుని యందు సంతృప్తికరమైన జీవితం సమస్త సంపదను విసర్జించమని కోరదు, కానీ వాటిని వాటి స్థాయి ప్రకారము ఎంచుకొనవలెను.

3. దేవుని కృపానుగ్రహమును కూడా పాపముగా ఏంచే ప్రమాదం ఉంది. పౌలు సమర్పణ మరియు సమృద్ధి జీవితములను రెండింటిని కలిగియుండెను.[352] తను సమృద్ధిగా కృతజ్ఞత అర్పణగా అనేకమైనవి తన స్వీకరించవచ్చు. దేవుడు దివించునప్పుడు వాటియందు సంతోషించవలెను. వాటిని బట్టి సిగ్గు పడకుడదు! అలా అని మీ హృదయములు ఆశీర్వాదముల కోరకు పరుగు పేటకుడదు. శ్రమలను కూడా "సంతోషంగా దేవుని కొరకు అనుభవించు."!

## సంతృప్తికరమైన జీవితమును కొనసాగించడానికి కొన్ని ఆచరణీయమైన సూచనలు.

1. అప్పుల బాధలలో ఇరుక్కున్న వద్దు.[353]
2. వస్తువులను కొనేటప్పుడు ఆకర్షణకు కాక, వాటి యొక్క నాణ్యత మరియు ఉపయోగతను దృష్టిలో ఉంచుకొని కొనవలెను.
3. ఇతరులకు సహాయం చేయుట అనే అలవాటును పెంపొందించుకొనుము.[354]
4. నీవి కాని వస్తువులు అనుభవించడానికి ఆశపడద్దు.
5. జీవితంలో సాధారణమైన జీవితమును మరీ ముఖ్యంగా సహజమైన దేవుని రాజ్యం యొక్క అద్భుతము ప్రేమించడం అలవర్చుకొనము.
6. ధనవంతులకు దానికి చేసే ప్రయత్నాలను విరమించుకో. ఎందుకంటే వాటిలో దురాశ ఆత్మ ఉన్నది.[355]
7. నీవు చేయగలిగిన వాగ్దానాలు మరియు ఒప్పందాలకు మాత్రమే హామీ ఇవలెను.[356.]
8. దయా గుణము కలిగి ధనము విషయమైనా పిసినారి తనాన్ని విడిచిపెట్టు.[357]
9. దేవుని రాజ్యమును మరియు నీతిని వెతుకుటకు ఆటంకురచు ప్రతి దానిని విడిచి పెట్టుటకు పడవలెను.

## తరువాత పాఠమునకు చేయవలసిన సాధనలు;

1. వాక్యభాగాలను తిరగచేస్తు, పరిశుద్దాత్మ దేవుడు మర్మములను బయలు పరుచ్చులగున ఈ పాఠంను

352. ఫిలిప్పీయులకు 04:12,
353. సామెతలు 20 :7
354. లూకా 3: 11, సామెతలు 11: 24
355. సామెతలు 28 : 20
356. కీర్తనలు 76 :11, సామెతలు 20: 25, మత్తయి 5 :37,
357. సామెతలు 11 :25, 22: 9

పునర్విచారము చెయుటకు కనిసం రోజులో 30 నిమిషాలు గడపండి.

2. దేవుడు నీకు భయలు పరిచిన కోత్త విషయాలను ముఖ్యంగా నీ జీవితములో కచ్చితంగా తీసుకోవలసిన మార్పులను అనుధిన ద్యానమును వ్రాయడం అలవరచుకోండి.
3. రోజుకు కనిసం ఒక కీర్తనను ద్యానము చెయండి మరియు ఆ కీర్తనలో దేవునిని గురించి మరియు ఆయన స్వభావమును గురించి కీర్తనాకారుడు ఎమని చెప్పాడో అనుదిన ద్యానమునందు వ్రాయండి.
4. ఈ పాఠమును ఆదారం చేస్తుకుని మీ వ్యక్తిగత ప్రార్థనలో ఆత్మీయ రూపాంతరము గురించి మరియు ఎదుగుదలను గురించి అనుదిన ద్యాన పుస్తకంలో వ్రాయండి.
5. Dr. Brown's Daily Prayer Guide అను పుస్తకమును మీ వ్యక్తిగత ప్రార్థన సమయంలో ఉపయోగించండి.

# అద్యాయము 9

## భక్తికి (వ్యక్తిగత ప్రార్ధన జీవితము) ఆద్యాత్మిక శిక్షణ.

**ముఖ్య ఉద్దేశం;**

ఈ పాఠం ముగింపులో విద్యార్ధులుః

( 1 ) యేసు వంటి ప్రార్దనను చేయడం తెలుసుకోనవలెను.

(2) యేసు ఏర్పాటుచేసిన ప్రార్థన నమూనాను అనుసరించుచు సాధన చేయడం తేలుసుకోనవలెను.

**జీవితంలోని కొన్ని సంఘటనలు.**

3). మనస్సాక్షి ఉల్లంఘనగా పాపం[433] - మనం దేవుని వాక్యాన్ని నేరుగా ఉల్లంఘించకపోయినా, పాపం అని మనం అనుకునే పని చేయడం.

4). అజ్ఞానతో పాపం[434] - దేవుని ఆజ్ఞలను అనుకోకుండా ఉల్లంఘించడం, దాని గురించి మనకు ఎప్పటికీ తెలియకపోయినా, యేసు రక్తం కప్పడం అవసరం.

5). ఒకే పాపం[435] - దేవుడిని అసంతృప్తికి గురిచేసే ఒక చర్య.

6). పాపమును అభ్యాసం చేయడం[436] - జీవన విధానంగా పాపం చేయడం, ఇది నిజమైన దేవుని బిడ్డ చేయదు. కుంటివాడు మరియు వ్యభిచారి స్త్రీ ఇక చేయకూడదని యేసు ఆజ్ఞాపించిన పాపం ఇది.

7). మన స్వంత వేషధారణ యెడల అంధత్వం[437] - ఇది పేతురు మరియు అతనితో ఉన్న ఇతర క్రైస్తవుల అజ్ఞాన పాపం.

8). పరిశుద్ధాత్మను దుఖించడం[438] - పరిశుద్ధాత్మను దు%ఎ%ఖపరిచే ఏవైనా క్రీస్తువలె లేని ఆలోచన, మాట లేదా కార్యం.

---

431. యాకోబు 4;17
432. 1 యోహాను 3:4
433. రోమీయులకు 12:22-23
434. లేవికాండం 4:2,22
435. 1 యోహాను 2:1-2
436. 1 యోహాను 3:4-9
437. గలతీయులకు 2:11-21
438. ఎఫేస్సియులకు 4:30
439. సంఖ్యాకాండం 11:1,4
440. డా. జాన్ ఓస్వల్ట్ ఉపయోగించిన ఒక పదము.
441. గలతీయులకు 6:1

9). లోక వైఖరులు లేదా కోరికలు[439] - దేవునికి వ్యతిరేకంగా గొణుక్కోవడం మరియు ఫిర్యాదు చేయడం లేదా తప్పుడు విషయాల పట్ల తృష్ణ.

10). అనుకోకుండా చేసే పాపము,[440] లేదా ఆశ్చర్యకరమైన పాపాలు[441] - శోదన మరియు బలహీనత సమయంలో ఒక క్రైస్తవుడిని అధిగమించే పాపం.

గ్రంథంలో కనిపించే పాపం గురించి అనేక వర్ణనలు మనల్ని వినయపూర్వకంగా చేస్తాయి మరియు మన పాపములను శుభ్రపరచే యేసు యొక్క రక్తం మనకు నిరంతర అవసరాన్ని కేలిగేలా చెస్తాయి. యేసు మరణించి, తిరిగి లేచాడని వారు మనకు గుర్తు చేయాలి - ఉద్దేశపూర్వక పాపానికి ప్రాయశ్చిత్తం చేయడానికి మాత్రమే కాకుండా, నొప్పిని కలిగించే మరియు అతని కీర్తికి దూరంగా ఉండే ప్రతి ఆలోచన, మాట మరియు చర్యకు ప్రాయశ్చిత్తం జరిగింది. మనం ఎంత దూరం వచ్చినా వారు మనకు గుర్తు చేయాలి.

**డాక్టర్ మైఖేల్ అవేరి ద్వారా పాపానికి సంబంధించి ఆచరణాత్మక మరియు పాస్టర్ గారి సలహా**

మీ పాపాన్ని ఎప్పుడూ చిన్నగా చూడవద్దు - "ఆహ్ ఇది ముఖ్యం కాదు"!

మీ పాపాన్ని ఎన్నటికీ పెంచుకోకండి - ఎలా? మనస్సాక్షికలిగియున్న విశ్వాసులు పశ్చాత్తాపపడటానికి మరియు ముందుకు సాగడానికి నిరాకరించవద్దు - వారు తమను తాము క్షమించుకోలేకపోతున్నారు మరియు వారు వారిని వెంటాడేందుకు వీలు కల్పించారు.

పరిస్థితుల కారణంగా మీ పాపాన్ని ఎప్పుడూ సమర్థించవద్దు.

ఒక వ్యక్తి తన పాపంతో ఎలా వ్యవహరిస్తున్నాడు అనునది వారి గురించి మరియు వారి %ళి%పరిపక్వత%రి% గురించి చెబుతుంది. నిజాయితీగల, పరిణతి చెందిన క్రైస్తవుడు మాటలతో ఆడడుబీ కానీ ... వారి వైఫల్యాన్ని త్వరగా అంగీకరిస్తారు, దాని గురించి పశ్చాత్తాపపడతారు, దయను కనుగొంటారు, అవసరమైతే ప్రతిఫలం చేస్తారు మరియు ముందుకు సాగుతారు. అపరిపక్వ లేదా శరీరసంబందమైన క్రైస్తవుడు దేవునితో కుస్తీ పడతాడు, తమను తాము సమర్థించుకుంటాడు మరియు బహుశా పాపాన్ని కూడా తిరస్కరించవచ్చు. ఇది మత గర్వం యొక్క %ష్ట్రవఱస్త్రష్ట్ర%న్నత్యం. గుర్తుంచుకోండి, దేవుడు గర్విష్ఠులను ప్రతిఘటిస్తాడు కానీ వినయవంతులకు దయను ఇస్తాడు.

**మూడు అవకాశాలు:**

**ముందుగా, మనం పాపాలను కప్పిపుచ్చుకోవచ్చు మరియు దాని పర్యవసానాలను అనుభవించవచ్చు.** " అతిక్రమములను దాచిపెట్టువాడు వర్థిల్లడు వాటిని ఒప్పుకొని విడిచిపెట్టువాడు కనికరము పొందును (సామెతలు 28:13).

**రెండవది, మనం పాపాలను ఒప్పుకోవచ్చు మరియు స్వస్థతను కనుగొనవచ్చు.** యాకోబు 5:16 ప్రకారం, ఒప్పుకోలు స్వస్తంత తెస్తుంది. ఒప్పుకునేవారు తిరస్కరించేవారికి లేని స్వేచ్ఛను కనుగొంటారు.

**మూడవది, మనం కృప ద్వారా పాపాలను జయించవచ్చు.** పరిశుద్ధాత్మ శక్తి ద్వారా క్రీస్తులో కృపపై

---

442. 1 యోహాను 2:1

443. ఆత్మీయ రూపాంతరమును గురించిన *Going Deep* అనే శీర్షిక రచనలనుండి స్వీకరించబడింది.

444. *God's Revivalist*, 2001

ఆధారపడి జీవించడం ద్వారా మనం అన్ని ఇష్టపూర్వకంగా, తెలిసిన పాపాన్ని జీవించగలము!

ప్రభువుతో కలిసి మనం ఎంత దూరం నడిచినా, మనకు నిరంతరం యేసుయ న్యాయవాదిగా కావాలి అని వారు మనకు గుర్తు చేయాలి: "నా చిన్నపిల్లలారా, మీరు పాపము చేయకుండుటకై యీ సంగతులను మీకు వ్రాయుచున్నాను. ఎవడైనను పాపము చేసినయెడల నీతిమంతుడైన యేసుక్రీస్తు అను ఉత్తరవాది తండ్రియొద్ద మనకున్నాడు.[442]

డాక్టర్ మైక్ అవేరి ఇలా వ్రాశాడు, "క్రైస్తవులు పాపం చేయరు. అయితే, మనం పరలోకానికి చేరుకునే వరకు పాపం చేసే అవకాశం ఉంటుంది. నీ జీవితములో ఎక్కడో దగ్గర నీవు చేస్తాము మరియు నీకు క్షమాపణ అవసరము. అందుకే 1 యోహాను 2: 1-2 వ్రాయబడింది.[443] రిచర్డ్ టేలర్ ఇలా అంటాడు," మంచి నిజాయితీ గల వినయంతో, తప్పులు సరిచేసుకుంటూ,  మన వైఫల్యాల నుండి మనం నేర్చుకోవలసినది చాలా పవిత్రమైనది. మన పాపములను ఒప్పుకోకపోతే ఎప్పటికి నేర్చుకోలేము. "[444]

## D. ఒప్పుకోలు యొక్క శక్తి:

విశ్వసనీయత గల సోదరుడు లేదా సోదరి దగ్గర ఒప్పుకొనుట ఒక  పాపాము మరియు ప్రలోభాలకు వ్యతిరేకంగా ఒక శక్తివంతమైన ఆయుధం.

1) ఒప్పుకోనూట శోధన యొక్క శక్తిని కోల్పోయేలా చేస్తుంది

రహస్య యుద్ధాలు గెలవడం చాలా కష్టం, మరియు మనం ఏకాంతముగా మరియు ఒంటరిగా ఉన్నప్పుడు శోధన మరింత బలంగా ఉంటుంది. సాతాను మిమ్మల్ని ఏ పాపం వైపు ఆకర్షిస్తున్నాడు? మీరు వాటిని వెలుగులోకి తేకపోతే మీ హృదయంలో ఏ పాపా స్వభావాలు పెరుగుతాయి? ఒప్పుకోలు ప్రార్థన నా యుద్ధంలోకి  బలం, ఓదార్పు మరియు ఒక ఆధ్యాత్మిక స్నేహితుడి సలహాను తెస్తుంది మరియు విజయాన్ని మరింతగా చేకూరుస్తుంది.[445] చొరబాటుదారులను నిరోధించడానికి అనేక కుటుంబాలు రాత్రిపూట తమ ఇళ్ల వెలుపల కాంతి స్తంభాలను ఉంచుతారు. ఒప్పుకోలు పాపాన్ని నిరోధిస్తుంది ఎందుకంటే ఇది మన శాధనలను మరొకరు చూచునట్లుగా చేస్తుంది  మరియు వాటిని వ్యతిరీకించుటకు సహాయపడుతుంది.

2) ఒప్పుకోలు అనునది మన గొప్ప శత్రువు అయిన "అహంకారానికి" నిర్ణయాత్మక దెబ్బ

మన రూపమును కాపాడుకునే ధోరణి మనందరిలో ఉంది. ప్రజలు మన గురించి మంచిగా ఆలోచించాలని మనము కోరుకుంటున్నాము మరియు అందువల్ల, ముసుగు ధరించి, మనం నిజస్వరూపమును దాచుటకు శోదించబడతాము. ఒప్పుకోలు యొక్క వినయపూర్వకమైన చర్య వేషధారణను నిర్మూలిస్తుంది మరియు నీతియను పంట కోసం మన హృదయమను మట్టిని సిద్ధం చేస్తుంది.[446]

3) ఒప్పుకోలు తరచుగా అపరాధ మనస్సాక్షిని కలిగిస్తుంది  మరియు క్షమాపణకు హామీ ఇస్తుంది.

దేవుడు మాత్రమే క్షమించగలడని మనకు తెలుసుబీ కానీ, క్రీస్తు శరీర సభ్యులుగా, ఆయన ఆత్మ

---

445. సామెతలు 11: 14, 17:17, 27:17, ప్రసంగి 4:9

446. సామెతలు 28:13

447. మత్తయి 16:19, 18:18, 20:23

448. లేవికాండం 13:23

మనలో నివసించబడుతుండగా, భూమిపై ఆయనకు ప్రాతినిధ్యం వహించడానికి మనము నియమించబడ్డాము. పరిశుద్ధాత్మ ద్వారా, మనం ఒకరినొకరు క్షమించుకున్నప్పుడు, దేవుని ఆధ్యాత్మిక స్వస్థత విడుదల చేయబడుతుంది. ఆత్మతో నిండిన సోదరులు మరియు సోదరీమణులు ఒకరి యెడల ఒకరు దయగల మాటలు మాట్లాడుతుప్పుడు, యేసుయ్యే స్వయంగా ఆ మాటలు మాట్లాడినట్లుగా ఉంటుంది. మనము ఒకరినొకరు స్వతంత్రులముగా చేసుకుంటున్నాము. ఈ కోణంలో, పరలోకములో ఏది విప్పబడిందో వాటిని మనం భూమిపై విప్పుతాము.[447]

పాత నిబంధన నిబంధన ప్రకారం, లేవి గోత్రపు యాజకులు దేవుని యొక్క మానవ ప్రతినిధులు, వారు భూమిపై ఉన్న మనుషులకు దేవుని క్షమాపణను ధృవీకరిస్తూ మరియు ఆయన దయను పునరుద్ధిస్తుంటారు. ఈ యాజకులు బలులను అర్పించడము మరియు ప్రార్థనలు చేయడమే కాకుండా, తన ప్రజలను ఆచారబద్ధంగా పరిశుద్ధులని మరియు క్షమించబడ్డారని చెప్పడానికి వారు దేవుని యొక్క మానవ ప్రతినిధులు.[448] ఉదాహరణకు, కుష్టు వ్యాధిగ్రస్తుడు, అతడిని ఆరాధనకు మరియు సహవాసానికి అనర్హుని చేసిన అతని కుష్ఠురోగం నుండి స్వస్థత పొందినప్పుడు, అతను ఈ స్వస్థత యొక్క నిర్ధారణ కొరకు తనను తాను యాజకులకు కనుపరచుకోవలసి వచ్చింది. దేవుని యాజకులు, ఒక వ్యక్తిని దేవుని సహవాసములోనికి పునరుద్ధరించే అధికారం కలిగిన దేవుని యొక్క మానవ ప్రతినిధులు.

? లూకా 17:14 లో పది మంది కుష్ఠురోగులను యేసు అద్భుతంగా బాగు చేసిన తర్వాత, వారు ఏమి చేయాలి?[449] అతనకి ఇది ఎందుకు అవసరం? దేవుడు తన సంఘాన్ని అరుదుగా దాటవేస్తాడు కానీ సంఘము ద్వారా తన కృపను కుమ్మరిస్తాడు అనే సత్యాన్ని ఇది వివరిస్తుంది.

కొత్త నిబంధన విశ్వాసుల యజకత్వమును బోధిస్తుంది. పరిశుద్ధాత్మ ఆత్మతో నిండిన యాజకులముగా , మనము దేవునికి ఆమోదయోగ్యమైన ఆధ్యాత్మిక బలులు అర్పించడమే కాదు,[450] కానీ ఒకరి యెడల ఒకరు దేవుని ప్రేమను చూపించు వారమని సూచిస్తాము. దేవుడే తన క్షమించే ప్రేమను చూపినట్లుగా, మనము క్షమించే-ప్రేమను చూపాలి. ఆత్మ ద్వారా, మనము, మరొక క్రైస్తవుడి నిజమైన విచ్ఛిన్నతను మరియు పశ్చాత్తాపాన్ని గ్రహించి, వారితో, "దేవుడు మిమ్మల్ని క్షమించాడు, మరియు మేము మిమ్మల్ని క్షమించాము" అని చెప్పినప్పుడు, వారి హృదయంలో స్వస్థత పోయబడుతుంది, అపరాధం మరియు అవమానం నుండి వారిని కడుగుతుంది. మనం ఒప్పుకున్నప్పుడు కూడా అదే జరుగుతుంది. దీనిని అనుభవించిన వారెవరైనా, స్వస్థత చేకుర్చుటకు దేవుడు తన సంఘముకు ఇచ్చిన అద్భుతమైన అధికారానికి సాక్ష్యమిస్తారు.

### ఒప్పుకోలు సాధన కోసం ఆచరణాత్మక సలహాలు

1), మీరు కొన్ని పాపములను లేదా రహస్య పోరాటాన్ని ఒప్పుకొని మరియు పవిత్రులగా వచ్చుటకు దైవభక్తిగల (పరిపూర్ణుడు కాదు) వ్యక్తిని వెతకండి. మీ కోసం ప్రార్థించమని వారిని అడగండి.

2) నిజాయితీగా ఉండండి మరియు ఇతరులను నిందించకుండా చూసుకోండి. అనవసరమైన వివరాలను ఒప్పుకోకండి. జ్ఞానాన్ని వెతకండి.

---

449. లూకా 17;14
450. 1 పేతురు 2;5
451. Drury,93.
452. Ibid, 92.

3) మీరు ఒప్పుకోవడానికి ఏమీ లేదని మీకు అనిపిస్తే, మీ జీవిత భాగస్వామిని, రూమ్‌మేట్ లేదా స్నేహితుడిని మీకు కొన్ని సూచనలు ఇవ్వమని అడగండి! "నా జీవితంలో బాధ కలిగించే విషయాలు మీరు చూస్తున్నారా?" అని అడగండి.
4) మీ ఎవరికైతే ఒప్పుకుంటున్నారో వారు చెప్పే దేవుని మాటలను అంగీకరించండి. "ఇది విశ్వాసుల యాజకత్వము యొక్క ఉత్తమ అవగాహన. మీరు క్షమించబడ్డారన్న దేవుని హామీని వినండి మరియు విశ్వసించండి."[451]
5) మీ ఒప్పుకోలును బహిర్గతము చేయవద్దు. ఆధ్యాత్మిక నాయకుడి యొక్క కొన్ని నైతిక వైఫల్యాలను సంఘము యెదుట ఒప్పుకోవడము అవసరం కావచ్చు, కానీ మా ఒప్పుకోలులలో చాలా వరకు ఒకరు లేదా ఇద్దరు మధ్య మాత్రమే అవసరం. కీత్ డ్రూరీ ఇలా అంటాడు, "ఒప్పుకోలు యొక్క వృత్తం నేరం యొక్క వృత్తం కంటే అరుదుగా పెద్దదిగా ఉండాలి."[452]

? మీ గ్రూప్‌లో ఒప్పుకోలు యొక్క క్రమశిక్షణపై ప్రతిబింబించండి. ఏ అంతర్దృష్టులు సహాయపడతాయి? ఈ బోధనలో గందరగోళంగా ఉన్న భాగాలు ఉన్నాయా? వ్యక్తిగత ప్రతిబింబం కోసం కూడా కొన్ని నిమిషాలు వెచ్చించండి.

**2. లోబడుట అను ఆధ్యాత్మిక క్రమశిక్షణ:** - చిన్నలారా, మీరు పెద్దలకు లోబడియుండుడి. మీరందరు ఎదుటివాని యెడల దీనమనస్సు అను వస్త్రము ధరించుకొని మిమ్మును అలంకరించుకొనుడి. దేవుడు అహంకారులను ఎదిరించి దీనులకు కృప అనుగ్రహించును."(1 పేతురు 5: 5).

లోబడుట అను క్రమశిక్షణ కంటే క్రమశిక్షణ ఏదీ ముఖ్యం కాదు, ఇది కొన్ని సవాళ్లతో కూడినదైనప్పటికి, ఇది తరచుగా అపార్థము మరియు దుర్వినియోగం చేయబడింది. (ఈ విభాగంలో ఈ సవాళ్లు, అపార్థాలు మరియు దుర్వినియోగాలలో కొన్నింటిని మనము క్లుప్తంగా గుర్తిస్తాము.)

## A. లోబడుట అను క్రమశిక్షణ బైబిల్ ద్వారా నిర్వచించబడినది:

రిచర్డ్ ఫోస్టర్ లోబడుట అను క్రమశిక్షణను "ఎల్లప్పుడూ మనకు ఇష్టము వచ్చిన మార్గములో వెళ్ళాలి అనే భయంకరమైన భారాన్ని తగ్గించే సామర్థ్యం"[453] అని నిర్వచిస్తుంది. ఈ క్రమశిక్షణ, దాసుని స్వరూపము ధరించి, మరణం వరకు విధేయుడైన యేసయ్య యొక్క మాదిరిని అనుసరిస్తుంది.[454]

? కింది శ్లోకాలను జాగ్రత్తగా చదవండి. లోబడుటకు సంబంధించిన అన్ని పదాలను అండర్‌లైన్ చేయండి.

- ♦ స్తెఫను ఇంటివారు అకయయొక్క ప్రథమఫలమై యున్నారనియు, వారు పరిశుద్ధులకు పరిచర్య చేయుటకు తమ్మును తాము అప్పగించుకొని యున్నారనియు మీకు తెలియును. కాబట్టి సహోదరులారా, అట్టివారికిని, పనిలో సహాయముచేయుచు ప్రయాసపడుచు ఉండు వారికందరికిని మీరు విధేయులై యుండవలెనని మిమ్మును బతిమాలుకొనుచున్నాను. (1 కొరింది 16:15-16)
- ♦ క్రీస్తునందలి భయముతో ఒకనికొకడు లోబడియుండుడి. (ఎఫెసీయులకు 5:21)
- ♦ స్త్రీలారా, ప్రభువునకువలె మీ సొంతపురుషులకు లోబడియుండుడి. క్రీస్తు సంఘమునకు శిరస్సై యున్న లాగున పురుషుడు భార్యకు శిరస్సై యున్నాడు. క్రీస్తే శరీరమునకు రక్షకుడైయున్నాడు. (ఎఫెసీయులకు 5:22-23)
- ♦ సంఘము క్రీస్తునకు లోబడినట్టుగా భార్యలుకూడ ప్రతి విషయములోను తమ పురుషులకు లోబడవలెను.

453. Foster, 111

454. ఫిలిప్పి 2:7-8

(ఎఫెసీయులకు 5:24)

- ♦ దాసులారా, యథార్థమైన హృదయముగలవారై భయముతోను వణకుతోను క్రీస్తునకువలె, శరీర విషయమై మీ యజమానులైనవారికి విధేయులై యుండుడి. మనుష్యులను సంతోషపెట్టువారు చేయునట్లు, కంటికి కనబడుటకే కాక, క్రీస్తు దాసులమని యెరిగి, దేవుని చిత్తమును మనఃపూర్వకముగా జరిగించుచు, (ఎఫెసీయులకు 6:5-6)
- ♦ భార్యలారా, మీ భర్తలకు విధేయులై యుండుడి. ఇది ప్రభువునుబట్టి యుక్తమైయున్నది.(కొలొస్సయులకు 3:18)
- ♦ పిల్లలారా, అన్ని విషయములలో మీ తలిదండ్రుల మాట వినుడి. ఇది ప్రభువునుబట్టి మెచ్చుకొనతగినది. (కొలొస్సయులకు 3:20)
- ♦ మనుష్యులు నియమించు ప్రతి కట్టడకును ప్రభువు నిమిత్తమై లోబడియుండుడి.(1 పేతురు 2:13)
- ♦ చిన్నలారా, మీరు పెద్దలకు లోబడియుండుడి. మీరందరు ఎదుటివాని యెడల దీనమనస్సు అను వస్త్రము ధరించుకొని మిమ్మును అలంకరించుకొనుడి. దేవుడు అహంకారులను ఎదిరించి దీనులకు కృప అనుగ్రహించును.(1 పేతురు 5:5)
- ♦ మీపైని నాయకులుగా ఉన్నవారు లెక్క ఒప్పచెప్పవలసినవారివలె మీ ఆత్మలను కాయుచున్నారు. వారు దుఃఖముతో ఆ పని చేసినయెడల మీకు నిష్ప్రయోజనము గనుక దుఃఖముతో కాక, ఆనందముతో చేయునట్లు వారి మాట విని, వారికి లోబడియుండుడి. (హెబ్రీయులకు 13:17)

ఈ వచనములు ఎవరినీ వదలవు! లోబడుట అనేది అందరికీ ఒక క్రమశిక్షణ: ‘‘సేవకులు,’’ ‘‘సోదరులు,’’ ‘‘ఒకరికొకరు,’’ ‘‘భార్యలు,’’ ‘‘పిల్లలు,’’ ‘‘మీకు,’’ ‘‘యువకులు,’’ ‘‘మీరందరూ.’’ దేవునికి, రాజులకు మరియు పాలకులకు, ఆధ్యాత్మిక నాయకులకు, భర్తలకు, తల్లిదండ్రులకు, యజమానులకు మరియు ఒకరికొకరు లోబడియుండమని లేఖనాలు మనల్ని పిలుస్తున్నాయి.

1) లోబడుట అనేది విధేయత యొక్క చర్య.

పౌలు ఇలా అంటాడు,‘‘కాబట్టి అధికారమును ఎదిరించువాడు దేవుని నియమమును ఎదిరించుచున్నాడు. ఎదిరించువారు తమమీదికి తామే శిక్ష తెచ్చుకొందురు.’’[455] అధికారానికి లోబడియుండుట పరిశుద్ధాత్మ ద్వారా ఆదేశించబడింది. దేవుడు చెప్పినందున లోబదియుండడం బహుశా మనం నేర్చుకోగల గొప్ప పాఠాలలో ఒకటి. ఇది దేవుని వాక్యానికి లోబడుట.

2) లోబడుట ఒక చర్య మాత్రమే కాదు,  స్వభావము కూడా.

లోబడుటలో కేవలం లోబడు చర్యల కంటే లోబడు స్వభావము కూడా ఉంటుంది. ప్రజలు వారి పట్ల కోపాన్ని అంతర్గతంగా ఉంచేటప్పుడు, ప్రజలు బాహ్యంగా అడిగేది మనం చేయవచ్చు. చెడ్డగా ప్రవర్తించిన ఒక చిన్న పిల్లవాడి కథ నాకు గుర్తుకు వచ్చింది. అతని తల్లి అతన్ని కూర్చోమని చెప్పింది, అతడు చేసాడు. కానీ ఎవరో విన్నారు, ‘‘నేను బయటకు కూర్చున్నాను, కానీ లోపల నిలబడి ఉన్నాను!’’ మనం లోపల మరియు వెలుపల ‘‘కూర్చొని’’ ఉండే వ్యక్తులుగా ఉండాలని దేవుడు కోరుకుంటున్నాడు!

455. రోమియులకు 13;1,2
456. Ibid.

3) దేవుడు నిర్దేశించిన అధికారానికి లోబదియుండడం నమ్మకమైన చర్య.

మొదటిగా, ఇది దేవుని సార్వభౌమ ఎంపికలపై మన విశ్వాసానికి నిదర్శనం. పౌలు మనల్ని "ప్రతివాడును పై అధికారులకు లోబడియుండవలెను. ఏలయనగా దేవునివలన కలిగినది తప్ప మరి ఏ అధికారమును లేదు. ఉన్న అధికారములు దేవునివలననే నియమింపబడి యున్నవి."[456] ఎవరు ఎన్నుకోబడతారు, నా బోధకుడు లేదా పర్యవేక్షకుడు ఎవరు, నా తల్లిదండ్రులు ఎవరు, నా భర్త ఎవరు, లేదా ఎవరు స్థానం పొందారు అను విషయములో దేవుడు నిజంగా సార్వభౌముడని మరియు బాధ్యత వహిస్తాడని మనం విశ్వసిస్తే, అప్పుడు లోబడుట అతని జ్ఞానంలో విశ్వాసానికి సాక్ష్యంగా మారుతుంది.

గుర్తుంచుకొండి, పౌలు క్రూరమైన రోమనియంతల క్రింద జీవించాడు. ఇంకా అతను తిరుగుబాటును సమర్థించలేదు. దేవుడు సార్వభౌముడు అని అతనికి తెలుసు. అతనికి శతాబ్దాల ముందు, దేవుడు దానియేలు ద్వారా నెబుకద్నెజరుతో ఇలా చెప్పాడు, "సర్వోన్నతుడగు దేవుడు మానవుల రాజ్యముపైన అధికారియై యున్నాడనియు, తానెవనికి దాని ననుగ్రహింప నిచ్ఛయించునో వానికి అనుగ్రహించునని."[457] దేవుడు సార్వభౌముడు అని నమ్మండి.

రెండవది, లోబడుట అనేది మన నాయకుడి హృదయాన్ని మార్చగల దేవుని సామర్థ్యంపై నమ్మకం కలిగించే చర్య. మనము నిర్ణయాలు ఇష్టపడనప్పుడు, అందులో మనం మార్చేది ఏమీ లేదు, మనము వాగ్దానాన్ని ప్రార్థిస్తాము, "యెహోవా చేతిలో రాజు హృదయము నీటికాలువల వలెనున్నది. ఆయన తన చిత్తవృత్తిచొప్పున దాని త్రిప్పును."[458] భార్యలు తమ భర్తలతో గొడవలు మానేసి, వారి కోసం ప్రార్థించడం మరియు వారికి గౌరవం చూపడం మొదలుపెట్టినప్పుడు, దేవుడు వారి భర్తల హృదయాలను మార్చడం ప్రారంభించాడని భార్యలు సాక్ష్యమివ్వడం నేను విన్నాను!

4) లోబడుట అనేది ఆరాధన చర్యగా మారవచ్చు.

మీరు భయం నుండి విముక్తి పొందుటకు మీ లోబడుటలో క్రీస్తుపై దృష్టి పెట్టండి! పౌలు ఎఫెసి సంఘును ఇలా హెచ్చరించాడు: "స్త్రీలారా, ప్రభువునకువలె" "పిల్లలారా...ఇది ప్రభువునుబట్టి మెచ్చుకొనతగినది", "దాసులారా,... క్రీస్తునకువలె". పౌలు వ్రాస్తున్నప్పుడు అతను ఏమి అడుగుతున్నాడో అతనికి తెలుసు. మానవ నాయకులు ఎంత తరచుగా లోపభూయిష్టంగా ఉంటారో అతనికి బాగా తెలుసు, కాబట్టి అతను ఇలా అంటాడు, "నాయకుడిని వారి పైన ఉన్న పరిపూర్ణమైన వ్యక్తిని మరియు వారిని నియమించిన వ్యక్తిని చూడండి! అతని కోసం చేయండి ! అతని మీద గౌరవముతో చేయండి! లోపభూయిష్ట భూస్వామి నాయకుడికి లోబడుట ఎప్పటికీ విఫలం కాని లేదా తప్పు చేయని వ్యక్తిని ఆరాధించే చర్య."

> **?** మనం ఇంతకు ముందు చదివిన వచనాలలో, లోబడటానికి చాలా ఆదేశాలు ఎలా అనుసరించబడు తున్నాయో గమనించండి, "ప్రభువు హస్తం వలె", "క్రీస్తు వలె," "దేవుని భయంతో," "ప్రభువుకు, "మొదలైనవి. మీరు మీ జీవిత భాగస్వామి, మీ యజమాని, మీ గురువు లేదా మీ పాస్టర్ కంటే మీ లోబడుటలో ప్రభువును దృష్టిలో ఉంచుకుంటే లోబడుట పట్ల మీ వైఖరి ఎలా మారుతుందని మీరు అనుకుంటున్నారు?

---

457. దానియేలు 4;25

458. సామెతలు 21:1

మనమందరం నాయకులకు సేవ చేయాలి మరియు కొన్ని సమయాల్లో కష్టంగా ఉన్న వ్యక్తుల కోసం పని చేయాలి. స్వేచ్ఛకు కీలకమైనది లోబడుటను ఆరాధనగా చేయడం. ప్రార్థించడానికి, యేసు, మీరు నా జీవితంలో నియమించిన ఈ నాయకుడు లోపభూయిష్టంగా ఉన్నాడు, కానీ మీ కొరకు నేను లోబడుతాను! నేను వారి బలహీనతలను చూస్తున్నాను, కానీ నేను వారి బలహీనతలను బహిరంగ విమర్శ లేదా నిశ్శబ్ద తిరుగుబాటుకు సాకుగా ఉపయోగించను. దేవుడా, నేను నీ కోసం నాయకుడిని చూస్తాను మరియు మీరు మా కోసం చేసిన ఈ ఎంపికలో మీ జ్ఞానం కోసం నిన్ను ఆరాధిస్తాను. నాకు, నా కుటుంబానికి,

నా దేశానికి ఏది ఉత్తమమో మీకు తెలుసు. భవిష్యత్తులో మీ లక్ష్యాలు
ఏమిటో మీకు తెలుసు. కాబట్టి నేను మీ ఇష్టానికి వ్యతిరేకంగా తిరుగుబాటు
చేయను, కానీ మీ సార్వభౌమ ప్రణాళికకు సమర్పించుకుంటాను.

దీని అర్థం, మనం నిష్క్రియాత్మకంగా మారడం కాదుబీ మేము మార్పు కోసం ప్రార్థన లేదా పని చేయము. మేము న్యాయం చేయడానికి మా వంతు కృషి చేయము. కానీ అన్ని ప్రయత్నాలు విశ్వాసం మరియు దేవుడు మన జీవితాలను మరియు మన ప్రపంచాన్ని నియంత్రిస్తాడనే విశ్వాసంతో పాతుకుపోయినట్లు అర్థం.

పేతురు బానిసలకు ఈ మాటలు వ్రాశాడు: "పనివారలారా, మంచివారును సాత్వికులునైనవారికి మాత్రము కాక ముష్కరులైన మీ యజమానులకును పూర్ణభయముతో లోబడియుండుడి. క్రీస్తుకూడ మీకొరకు బాధపడి, మీరు తన అడుగుజాడలయందు నడుచుకొనునట్లు మీకు మాదిరి యుంచిపోయెను."[459] ఇవి వినడానికి సులభమైన పదాలు కావు, కానీ మనం వాటిని తప్పక వినాలి.

5) క్రైస్తవులు ఒకరికొకరు లోబడియుండాలని లేఖనాలు బోధిస్తున్నాయి.

దేవుడు నిర్దేశించిన అధికారులకు లోబడియుండటం గురించి బైబిల్ స్పష్టంగా మాట్లాడుతుంది, కానీ క్రీస్తు శరీరంలోని ఆత్మతో నిండిన సభ్యులుగా ఒకరికొకరు పరస్పర లోబడుటను గురించి కూడా చెబుతుంది. తరచుగా, లోబడుటను బోధించే చోట, భార్యలు మరియు పిల్లలు మాత్రమే ఉపదేశించబడతారు. కానీ ప్రతి క్రైస్తవుడు ఒకరికొకరు పరస్పర లోబడుటను కూడా లేఖనాలు నొక్కిచెబుతున్నాయి. మీరందరు ఎదుటివాని యెడల దీనమనస్సు అను వస్త్రము ధరించుకొని మిమ్మును అలంకరించుకొనుడి.[460] ఒకరికొకరు లోబడియుండుట అంటే మన హక్కులను పాటించుట నేర్చుకొనుట, ఒకరి అవసరాలకు మరొకరు స్పందించడం, ఒకరి అభిప్రాయాలను మరొకరు వినడం, శాంతి మరియు సామరస్యం కోసం త్యాగం చేయడం. కళాశాల విద్యార్థులు, పిల్లలు, జీవిత భాగస్వాములు మరియు చర్చి సభ్యులు నేర్చుకోవడానికి ఇది కష్టతరమైన విభాగాలలో ఒకటి. కానీ, దానిని నేర్చుకోవడంలో స్వేచ్ఛ ఉంది!

ఇల్లు, సంఘము మరియు ప్రభుత్వంలో దేవుడిచే నియమించబడిన నాయకులు పర్యవేక్షణను పాటించాలి, కానీ "మీ బాధ్యతలో ఉన్నవారిపై ఆధిపత్యం వహించకూడదు."[461] మనం ఎవరిని బాధపెట్టడానికి అధికారం ఉపయోగించకూడదు కానీ సహాయం చేయాలి. సువార్త క్రీస్తు శరీరంలోని ప్రతి సభ్యుడిని ఉద్ధరిస్తుంది మరియు గౌరవిస్తుంది,

459. 1 పేతురు 2:18,21

460. 1 పేతురు 5:5

461. 1 పేతురు 5:2-3

462. Ibid

కాబట్టి మనమందరం ఒకరికొకరు లోబడే మార్గాలు ఉన్నాయి. భార్యలు తమ భర్తలకు లోబడియుండాలి, కానీ భర్తలు కూడా తమ భార్యలను ప్రేమించాలి మరియు క్రీస్తు వలె వారికి సేవ చేయాలి. సంఘ సభ్యులు తప్పనిసరిగా సంఘ నాయకులకు లోబడియుండాలి, కానీ ఈ నాయకులు ఎన్నడూ " మీకు అప్పగింపబడినవారిపైన ప్రభువునైనట్టుండక మందకు మాదిరులుగా ఉండుడి."[462] ప్రతి క్రైస్తవుడు దీన వస్త్రమును ధరించినప్పుడు, శరీరంలో దేవుడు ఇచ్చిన స్థానాన్ని అంగీకరించి సంతోషంగా ఉంటారు. ఒకరికొకరు సేవ చేయడం, లోబడియుండటం ఒక ఆశీర్వాద అనుభవం. క్రైస్తవులు ప్రేమతో నిండినప్పుడు మరియు దీనత్వమును ధరించినప్పుడు లోబడుట ఆరోగ్యంగా ఉంటుంది.

6) అధికారానికి లోబడుట ఆధ్యాత్మిక పరిపక్వతకు చాలా ముఖ్యం.

అధికారానికి లోబడకుండా, అతను లేదా ఆమె కోరికలకు, అభిప్రాయాలను మరొకరి అధీనంలో ఉంచకపోతే క్రీస్తు స్వరూపంలోకి ఎవరూ ఎప్పటికీ ఏర్పడలేరు. మనము అనుసరించడం నేర్చుకునే వరకు మనము ఎప్పటికీ నడిపించాలేము. మనము ఆదేశాలను పాటించడం నేర్చుకునే వరకు మనము ఆదేశించుటకు విశ్వసించబడము.

ఒకరికొకరు లొంగకకోవడం మరియు మన హక్కులను నిర్మూలించడం వల్ల ఇల్లు, పాఠశాల, కార్యాలయం, సమాజం మరియు స్థానిక చర్చిలో అనేక వివాదాలకు మూల కారణం. అధికారానికి విధేయత అనేది దేవుని విధానములో మనల్ని కాపాడటం, మనల్ని అభివృద్ధి చేయడం, మనల్ని ఏకం చేయడం మరియు మనలో క్రీస్తును ఏర్పరచడం.

ఫిలిప్పీన్స్‌లో టీచర్‌గా ఒక సోమవారం ఉదయం నాకు కలిగిన నిరాశ మరియు ఆగ్రహాన్ని నేను ఎప్పటికీ మర్చిపోలేను. కొన్ని రోజుల ముందు, త్వరలో పట్టభద్రులయ్యే విద్యార్థులకు నేను సాధారణమైన, ముఖ్యమైన, చివరి నియామకాన్ని ఇచ్చాను. సోమవారం ఉదయం అసైన్‌మెంట్ గడువు ఉందని, ప్రతి విద్యార్థి తప్పనిసరిగా హాజరు కావాలని, ఈ అసైన్‌మెంట్ గ్రాడ్యుయేషన్ కోసం అవసరమని నేను స్పష్టం చేశాను. నేను క్లాస్‌కు వచ్చినప్పుడు, మా గ్రాడ్యుయేట్ మినిస్ట్రీయల్ విద్యార్థులు ముగ్గురు క్లాస్ మరియు అసైన్‌మెంట్‌ని దాటవేయాలని ఎంచుకున్నారని తెలుసుకున్నాను. వారు లేకపోవడం "స్టుపిడ్" అసైన్‌మెంట్ అని వారు విశ్వసించిన దానికి నిరసన అని నేను గ్రహించాను.

నేను క్లాసును వదిలి, పురుషుల వసతి గృహానికి చేరుకున్నాను, ఈ ముగ్గురు విద్యార్థులు తమ గదులలో ఒకదానిలో నవ్వుతూ మరియు సరదాగా గడుపుతున్నారు. వారు తెలివైనవారని వారు భావించారు. పర్యవసానం లేకుండా తాము చేయాలనుకున్నది చేయగలమని వారు భావించారు. అసైన్‌మెంట్ అప్రధానమని, మరియు వారు దీన్ని చేయనవసరం లేదని వారు భావించారు. నేను వారిపై చాలా కోపపడ్డాను, ఎందుకంటే నాకు తెలిసిన విషయం ఏమిటంటే, వారు కాపరిని నడిపించేవరకు దేవుని మందను నడిపించడానికి వారు ఎన్నడూ అర్హత పొందలేరు.

ముగ్గురు యువకులు నా క్రమశిక్షణకు లోబడ్డారు, మరియు సంవత్సరాల తర్వాత వారు నాకు కృతజ్ఞతలు తెలిపారు. ఆ యువకులలో ఇద్దరు నేడు పాస్టర్లు.

## B. లోబడుటలోని పరిమితులు - లోబడుట ఎప్పుడు విధ్వంసకరంగా మారుతుంది?

లోబడుట విధ్వంసకరంగా మారిన సందర్భాలు ఉన్నాయి మరియు తిరస్కరించాల్సిన అవసరం కూడా ఉండవచ్చు. చర్చ కోసం ఇక్కడ కొన్ని మార్గదర్శకాలు ఉన్నాయి:

1) లోబడుట డిమాండ్ మరియు దుర్వినియోగం అయినప్పుడు విధ్వంసకరంగా మారుతుంది

గుడ్డి విధేయత మరియు బుద్ధిహీనుమైన ఆధీనతను కోరుకునే నాయకుల నుండి దూరంగా ఉండండి. "నేను చెప్పేది చేయండి మరియు ప్రశ్నలు అడగవద్దు!" అనేది దుర్భాష, ముఖ్యంగా పెద్దవారితో మాట్లాడినప్పుడు. నేడు ఈ రకమైన దుర్భాష వలన చాలామంది గాయపడ్డారు. లోబడుట అంటే మనం ఎప్పుడూ మన అభిప్రాయాన్ని వినిపించడం, సమస్యలను ఎదుర్కోవడం లేదా వివాదాస్పద సమస్యలను లేవనెత్తడం కాదు. గౌరవప్రదమైన సమర్పణ స్ఫూర్తితో వీటిని చేయవచ్చు.

లోబడుట, ప్రేమ వంటిది, మనం క్రీస్తు పట్ల గౌరవముతో ఒకరికొకరు ఇచ్చే బహుమతి. బలహీనమైన నాయకుడు లోబడుటను బలవంతముగా తీసుకుంటాడు. మన అధికారం దేవుని నుండి వచ్చినప్పుడు, మనం దానిని డిమాండ్ చేయనవసరం లేదు. దేవుడు తన నాయకులను కాపాడుతాడు. దేవుడు వారి యుద్ధాలు చేస్తాడు. ఇతరులు ఇష్టపూర్వకంగా అనుసరించే ఆధ్యాత్మిక అధికారాన్ని దేవుడు వారికి ఇస్తాడు.

వినయం కలిగిన నాయకుడిని దేవుడు కాపాడుతాడని ఆహారోను మరియు మిరియాము కఠినమైన మార్గాన్ని నేర్చుకున్నారు. వారు అతని కుటుంబంలో చూసిన లోపాల కారణంగా వారు మోషే నాయకత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటును చేసారు.[463] వారి తిరుగుబాటు మోషే భార్య పట్ల అయిష్టంతో మొదలై మోషే అధికారాన్ని ప్రశ్నించడానికి దారితీసింది: " వారుమోషేచేత మాత్రమే యెహోవా పలి కించెనా? ఆయన మా చేతను పలికింపలేదా? అని చెప్పు కొనగా " మోషే ఈ సమస్యను నిశ్శబ్దంగా ఉంచడం ద్వారా మరియు దేవుడుకి అప్పగించడం ద్వారా జయించాడు.[464]

2) లోబడుట వేరొకరి పాపాని కప్పడానికి వాడినప్పుడు విధ్వంసకరంగా మారుతుంది:

అపొస్తలుల కార్యములు 16:37 లో, పౌలు పాపాన్ని కప్పిపుచ్చడానికి రూపొందించ బడినందున ఆజ్ఞను పాటించడానికి నిరాకరించాడు. మనము వారి పాపాన్ని కప్పిపుచ్చడానికి చేయాలని లేదా వారి పాపంలో పాలుపంచు కోవాలని ఏదైనా అధికారి కోరితే, లోబడుటను తిరస్కరించే హక్కు మరియు బాధ్యత మనకు ఉంది.

3) మానవ చట్టానికి లోబడి మనం దేవుని వాక్యాన్ని ఉల్లంఘించినప్పుడు లోబడుట విధ్వంసకరంగా మారుతుంది.

యేసు పేరిట పేతురు మరియు యోహాను ఇకపై బోధించవద్దని లేదా మాట్లాడకూడదని సంహేద్రిన్ అధికారులు కోరినప్పుడు, వారు గౌరవపూర్వకంగా ఇలా ప్రతిస్పందించారు, "అందుకుపేతురును యోహానును వారినిచూచి దేవుని మాట వినుటకంటె మీ మాట వినుట దేవుని దృష్టికి న్యాయమా? మీరే చెప్పుడిబీ మేము కన్నవాటిని విన్నవాటిని చెప్పక యుండలేమని వారికి ఉత్తరమిచ్చిరి"[465]

4) లోబడుట యొక్క పరిమితులను గుర్తించడం ఎల్లప్పుడూ సులభం కాదు.

ఈ విషయంపై బోధించడం ఎల్లప్పుడూ కష్టం ఎందుకంటే ఇది మానవ సంబంధాలను కలిగి ఉంటుంది, మరియు సంబంధాలు పాపంతో సంక్లిష్టంగా ఉంటాయి. అధ్యక్షులు, డైరెక్టర్లు, భర్తలు, నిర్వాహకులు, నియంతలు

463. సంఖ్యాకాండం 5:5
464. Ibid, 3.
465. అపోస్తలు 4:19,20

మొదలైనవారితో సహా మనుషులు లోపభూయిష్టంగా ఉన్నారు.

ఒక పౌరుడు తమ ప్రభుత్వానికి భ్రష్టుపట్టినా కూడా లోబడియుండాలి? గౌరచబడే అర్హత లేనప్పుడు ఉద్యోగి తన యజమానికి గౌరవం ఇవ్వాళా? రిచర్డ్ ఫోస్టర్ ఇక్కడ మాకు చాలా తెలివైన పదం ఇచ్చారు:

కొన్నిసార్లు లోబడుట యొక్క పరిమితులను గుర్తించడం సులభం. ఒక పిల్లవాడిని అన్యాయంగా శిక్షించాలని భార్యను అడిగారు. చట్టవిరుద్ధమైన అభ్యాసంలో యవ్వనుడికి సహాయం చేయమని పిల్లవాడిని అడుగుతారు. రాష్ట్రం (ప్రభుత్వం) కొరకు ఒక పౌరుడు గ్రంథం మరియు మనస్సాక్షి ఆదేశాలను ఉల్లంఘించమని కోరాడు. ప్రతి సందర్భంలోనూ, శిష్యుడు సాత్వికతోను మరియు లోబడే స్ఫూర్తితో తప్ప అహంకారంతో నిరాకరించాకూడదు.

తరచుగా లోబడుట యొక్క పరిమితులను నిర్వచించడం చాలా కష్టం. జీవిత భాగస్వామి యొక్క వృత్తిపరమైన కెరీర్ కారణంగా ఉక్కిరిబిక్కిరి అయిన మరియు వ్యక్తిగత విషయాలకు దూరంగా ఉన్న వివాహ భాగస్వామి గురించి ఏమిటి? ఇది స్వీయ-తిరస్కరణ యొక్క చట్టబద్ధమైన రూపమా, లేదా ఇది విధ్వంసకరమా? విద్యార్థిని అన్యాయంగా ఫెయిల్ చేసిన టీచర్ గురించి ఏమిటి? విద్యార్థి లోబడతడా లేదా ప్రతిఘటిస్తాడా? అభిమానం ఆధారంగా తన ఉద్యోగులను ప్రోత్సహించే యజమాని గురించి ఏమిటి? ప్రత్యేకించి అతని లేదా ఆమె కుటుంబ శ్రేయస్సు కోసం డబ్బులు అవసరమైతే, అణగారిన ఉద్యోగి ఏమి చేస్తాడు?

మానవ సంబంధాలు సంక్లిష్టంగా ఉన్నందున ఇవి సంక్లిష్టమైన ప్రశ్నలు. అవి సులువైన సమాధానాలకు లొంగని ప్రశ్నలు. ప్రతి పరిస్థితిని కవర్ చేసే లోబడే చట్టం వంటివి ఏవీ లేవు. ప్రతి పరిస్థితిని చక్కబరచడానికి ఉద్దేశించిన అన్ని చట్టాలపై మనం చాలా సందేహాస్పదంగా ఉండాలి ....

లోబడుట యొక్క పరిమితులను నిర్వచించడంలో, మనము పరిశుద్ధాత్మపై లోతుగా ఆధారపడాలి.[466]

లోబడుటలో ఉన్న ఈ పరిమితులను చర్చించడానికి కొన్ని క్షణాలు కేటాయించండి. బహుశా మీరు జోడించే పరిమితులు లేదా గుడ్డిగా లోబడుటలో ఉన్న ప్రమాదాల గురించి మీరు పంచుకునే సాక్ష్యాలు ఉండవచ్చు.

## లోబడుటను అభ్యసించడానికి ఆచరణాత్మక సలహాలు

1) మీరు ఒక కళాశాల విద్యార్థి లేదా మంత్రిత్వశాఖ లేదా కంపెనీ కోసం పని చేస్తుంటే, ఎల్లప్పుడూ సంస్థాగత విధానాలు మరియు నియమాలు ఉంచబడతాయి. వాటిని తప్ప అభ్యాసము చేయండి.
2) అధికారం పట్ల మరింత లొంగిన వైఖరిని ఎలా అభివృద్ధి చేయాలో మీకు బోధించమని పరిశుద్ధాత్మను అడగండి.
3) మీ హక్కులను డిమాండ్ చేయడం కంటే మీ చుట్టూ ఉన్నవారికి లొంగిపోవడం నేర్చుకోండి.
4) చిన్న ఆజ్ఞలకు కుడా లోబడటానికి మీరే శిక్షణ పొందండి: "దూరంగా ఉంచండి," "చెత్త వేయవద్దు," మొదలైనవి
5) ఈ పాఠంలో లోబడుటపై లేఖనాలను సమీక్షించండి మరియు వాటిని మీ జీవితంలో ఎలా అన్వయించుకోవాలో తెలుసుకునేలా ప్రభువును అడగండి.

> **క్రమశిక్షణతో కుడిన సేవా లోకసంబంధమైన అటలకు మరియు అదికారమునకు లేదు అని చెప్పుటకు బలమునిచ్చును.**

466. Taylor ,121
467. లూకా 22:25-26

**3. సేవ యొక్క ఆధ్యాత్మిక క్రమశిక్షణ** - ఆయన వారితో ఇట్లనెను అన్యజనములలో రాజులు వారిమీద ప్రభుత్వము చేయుదురుబీ వారిమీద అధికారము చేయువారు ఉప కారులనబడుదురు. మీరైతే ఆలాగు ఉండరాదు. మీలో గొప్పవాడు చిన్నవానివలెను, అధిపతి పరిచారకుని వలెను ఉండవలెను.[467]

సేవా క్రమశిక్షణ మనకు లోతైన, మరింత క్రీస్తు లాంటి వినయముకు శిక్షణ ఇస్తుంది. ప్రపంచ సంఘములలో పాస్టర్లు, టీచర్లు, సంగీతకారులు మరియు సాధారణ క్రైస్తవులలో అసూయ అనేది మానవ హృదయంలో పాతుకుపోయిన అత్యంత విషపూరిత పాపాలలో ఒకటి. చాలా సార్లు దాని ఘోరమైన ఉనికి గురించి మనకు కూడా తెలియదు. ఎప్పుడైనా మీకు కలిగిన అర్హతకు తగినట్లుగా గుర్తించబడనప్పుడు మరియు గౌరవించబడనప్పుడు మీరు బాధపడతారా? మీరు చేసిన పనికి ఇతరులు క్రెడిట్ పొందినప్పుడు మీకు కోపం వస్తుందా? ఇతరుల విజయాలలో సంతోషించడం మీకు కష్టంగా ఉందా? ఇతరులు విఫలమైనప్పుడు మీరు రహస్యంగా సంతోషించారా? ఇతరులను ప్రశంసించినప్పుడు మీకు అభద్రతగా అనిపిస్తుందా? ఇతరులు బాగా ప్రదర్శించినప్పుడు, మీరు బాగా చేయగల రహస్య ఆలోచనలను మీరు కలిగి ఉన్నారా? సేవా క్రమశిక్షణ మనల్ని, తగ్గింపు స్వభావముకు పరిపూర్ణమైన మోడలైన యేసయ్య వద్దకు తిరిగి తీసుకువెళుతుంది.

మనమందరం ఈ విధంగా కొంత వరకు శోదించబడతాము. మనం ఇతరులు అనుభవిస్తున్న మెరుగైన జీవితాన్ని చూసి అసూయపడేలా శోధింపబడుతాము. మనము ఇతరులు కలిగిన స్థానాలు, బహుమతులు, పేరు, గుర్తింపు, దుస్తులు, జీవిత భాగస్వామి, సమాజం మరియు జీవనశైలిని కోరుకుంటాము. ప్రాముఖ్యత కోసం పోటీ పడుతున్న స్వభావమును పెంటెకోస్ట్ ద్వారా అనగా పరిశుద్ధాత్మ అగ్ని ద్వారా మాత్రమే కాల్చగాలము.[468] పెంతెకొస్తు తర్వాత కూడా, మనం క్రీస్తు యొక్క వినయపూర్వకమైన మనస్సును, దాసుని మనస్సును పెంపొందించుకోవాలి.

## A. సేవా క్రమశిక్షణను నిర్వచించడం

**తనకు కీర్తి లభించినంత కాలం, ప్రయోజనము ఎవరికి దక్కుతుందో పట్టించుకోని పురుషుడు లేదా స్త్రీని కనుగొన్నప్పుడు దేవుడు ఏమి చేయగలడు అనేదానికి అవధులు లేవు**

సేవ యొక్క క్రమశిక్షణ అనేది జీవితంలోని ప్రతి కాలములో దాసుని యొక్క మనస్సు మరియు మంచి పనులను పెంపొందించడం. సేవకుడు అంటే ఏమిటో యేసయ్య నిర్వచించాడు. అతను ఇతరులకన్నా గొప్పవాడు, ఇతరులకన్నా ఎక్కువ వదులుకున్నాడు మరియు ఇతరులకన్నా తనను తాను తక్కువ చేసుకున్నాడు.

**?** ఫిలిప్పీయులు 2: 5-11 కలిసి చదవండి.

దాసుని జీవితం దాస్య మనస్సుతో ప్రారంభమవుతుందని ఫిలిప్పీయులకు వ్రాసిన పత్రిక మనకు బోధిస్తారు.

---

468. మత్తయి 3:11-12
469. *Pulpit Commentary*
470. హెబ్రి 1;15
471. యోహాను 14;9,10
472. యోహాను 5;18
473. యోహాను 20;28

1) దాసుడు వినయంతో వర్ణించబడతాడు, తన్ను తాను కనుపరుచుకొనుటను బట్టి కాదు.

యేసయ్య"దేవుని రూపంలో" ఉన్నాడు(vs.6a). యేసయ్య "దైవత్వము యొక్క ముఖ్యమైన లక్షణాలను కలిగి ఉన్నాడు."[469] హెబ్రీయులకు వ్రాసిన పత్రిన చెబుతుంది, "ఆయన దేవుని మహిమ యొక్క తేజస్సును,3 ఆయన తత్వముయొక్క మూర్తి మంతమునైయుండి"[470] యేసు పేర్కొన్నాడు, "నేనును తండ్రియును ఏకమై యున్నాము మరియు "నన్ను చూచిన వాడు తండ్రిని చూచియున్నాడు...తండ్రియందు నేనును నాయందు తండ్రియు ఉన్నామని నమ్ముడి"[471]

కానీ యేసయ్య " దేవునితో సమానముగా ఉండుట విడిచిపెట్టకూడని భాగ్యమని యెంచుకొనలేదు గాని " (vs.6a). దేవుడు అంటే, యేసు మాత్రమేబీ ఇంకా ఆయన దానిని పట్టుకోలేదు. ప్రతి కోణంలో, యేసు దేవుడితో సమానం. ఆయన తన కోసం ఈ సమానత్వాన్ని కూడా ప్రకటించాడు, మరియు దీని కోసం యూదులు అతన్ని ద్వేషిస్తారు: " దేవుడు తన సొంత తండ్రి అని చెప్పి, తన్ను దేవునితో సమానునిగా చేసికొనెను"[472] మరియు తోమా ఆయనను ఆరాధించాడు:"నా దేవా, నా దేవా."[473] హెబ్రియులకు రచయిత యేసయ్యను దేవుని స్వభావం యొక్క" ఖచ్చితమైన స్వరూపముగా "గా వర్ణించాడు, చెక్కతో చెక్కడం, లోహంపై చెక్కడం, మట్టి మీద ముద్రించడండం మరియు నాణెం మీద ముద్రవేయడం కోసం వాడే పదమును వాడాడు. యేసయ్య శరీరమును ధరించిన దేవుడు.

> అతను నిండుగా ఉన్నాడు, అయినప్పటికీ అతను తండ్రి ఖాళీగా ఉన్నట్లు కనిపించాడుబీ ఎందుకంటే అతను మనుషులు మరియు దేవదూతల దృష్టి నుండి తన సంపూర్ణతను కప్పివేసాడు.

యేసయ్య "తన్ను తానే రిక్తునిగా చేసికొనెను." (7b). "తనను తాను చేసుకున్నాడు" అనే పదం గ్రీకు పదం "కెనోసిస్" నుండి వచ్చింది, "తనను తాను ఖాళీ చేసాడు" లేదా "పక్కన పెట్టాడు" అని అర్థం. దీని అర్థం యేసు క్రీస్తు తన దైవాన్ని విడిచిపెట్టనప్పటికీ, కొంతకాలం అయన హక్కులను మరియు అతని దైవిక స్వభావం యొక్క విశేషాలను పక్కన పెట్టాడు. యేసుక్రీస్తు తన దైవత్వమును ఎన్నడూ విడిచిపెట్టనప్పటికీ, కొంతకాలం అయన తన రాజ వస్త్రాలను పక్కన పెట్టడానికి మరియు మానవత్వం యొక్క దీనవస్త్రమును ధరించడానికి ఎంచుకున్నాడు. జాన్ వెస్లీ ఇలా అంటాడు, "అయన సంపుర్ణుడిగా ఉన్నప్పటికీ,[474] ఇంకా అయన రిక్తునిగా ఉన్నట్లుగా కనిపించాడుబీ ఎందుకంటే అయన మనుషులు మరియు దేవదూతల దృష్టి నుండి తన సంపూర్ణతను కప్పుకున్నాడు."

యేసయ్య సారాంశం మరియు గుర్తింపు ఎన్నటికీ మారదు. కానీ మానవుల విమోచన కోసం, ఆయన తన ప్రత్యేకత, గౌరవం మరియు కీర్తిని బలహీనంగా మరియు నిస్సహాయంగా మారడానికి మరియు సాధారణ మరియు తక్కువ వానిగా కనిపించడానికి విడిచి పెట్టాడు. ఇక్కడ సేవకుని హృదయం మరియు మనం అనుసరించడానికి ఉదాహరణ ఉంది.

మన ప్రభువు ఏమి పక్కన పెట్టాడో నేను ఆలోచించినప్పుడు, నేను నా హక్కుగా అంటిపెట్టుకుని, కాపాడిన వాటిని బట్టి మూరు?డిని అయ్యాను . సరైన పని చేయడం కంటే, మన గురించి, మన కీర్తి లేదా మంచి అనుభూతి, లేదా ప్రజలు మన గురించి ఏమనుకుంటున్నారో అనువాటి కోసం మనం తరచుగా ఎక్కువ ఆందోళన చెందలేదా? ప్రభువా, యేసు యొక్క వినయపూర్వకమైన మనస్సు మనలో ఉండనివ్వండి! యేసయ్య ఆలోచనా విధానం ప్రతి రూపంలోనూ మనలోని స్వార్ధ ఆశయానికి అది బలమైన మందలింపు.

అతను సంపుర్ణుడిగా ఉన్నప్పటికీ, ఆయన రిక్తునిగా ఉన్నట్లు కనిపించాడుబీ ఎందుకంటే ఆయన

474. యోహాను 1;14

మనుషులు మరియు దేవదూతల దృష్టి నుండి తన సంపూర్ణతను కప్పుకున్నాడు. - జాన్ వెస్లీ

2) నిజమైన సేవకుడు తన యజమాని యొక్క చిత్తాము పట్ల భక్తిని కలిగి ఉంటాడు.

యేసు "దాస్యస్వరూపమును" (7b) తీసుకున్నాడు. "దాసుడు" గా ఉండడం అనేది జీవితం యొక్క అత్యల్ప స్థితిలో ఉండటం. ఒక దాసుడు తన యజమాని ఇష్టానికి మాత్రమే జీవిస్తాడు.

యేసయ్య పరిచర్యలో ప్రవేశించినప్పుడు, ఆయన తన తండ్రి చిత్తానికి తన ఇష్టాన్ని అప్పగించాడు మరియు వినయపూర్వకంగా ఆధారపడే జీవితాన్ని ఎంచుకున్నాడు. ఆయన తన్ను తాను కనుపరచుకొనుటకు లేదా అతను ఎంత సంపాదిస్తాడో అనువటి కోసం ఆలోచించలేదు. దాసుడు మనస్తత్వము అనేది గృహనిర్వహకుడు తన యజమానుని సంతోషపెట్టే విషయాల పట్ల శ్రద్ధ కలిగియుండటం.

కొన్ని సంవత్సరాల క్రితం మా చిన్న ఏడేళ్ల కుమారుడు తిమోతి ఆలోచించిన విధంగా జాగ్రత్తగా ఉండండి. నేను కాసేపు ఇంటి నుండి వెళ్లిపోవలసి వచ్చినప్పుడు, "కుమారుడా, నేను రెండు గంటల్లో తిరిగి వస్తాను , నేను తిరిగి వచ్చేటప్పటికి నీ బెడ్‌రూమ్ శుభ్రం చేయాలి" అని చెప్పాను. "సరే, డాడీ!" అని అతను ఉల్లాసంగా చెప్పాడు. నేను తిరిగొచ్చాక, అతను నన్ను పెద్ద చిరునవ్వుతో కలుసుకుని, "చూడండి, డాడీ, నేను సింక్‌లోని అన్ని వంటలను కదిగేసాడు!" "ఓహ్, ఇది చాలా బాగుంది" అని నేను స్పందించాను. అప్పుడు నేను అడిగాను "నీవు నీ గదిని కూడా శుభ్రం చేశావా?" అని. ఇప్పుడు అతని తల పడిపోయింది, మరియు చిరునవ్వు అదృశ్యమైంది. "ఊ ... లేదు డాడీ." "అవిధేయత యొక్క పర్యవసానం మీకు తెలుస్తుంది," అని నేను విచారంగా చెప్పాను. మరియు నేను నా కుమారుడిని సరిచేశాను ఎందుకంటే అతను విధేయత యొక్క సొంత మార్గాన్ని ఎంచుకున్నాడు, అతని "త్యాగం" తిరుగుబాటు యొక్క స్వార్థపూరిత చర్య కంటే తక్కువ కాదు. ఇతరులు అతని శ్రమను అభినందించవచ్చు, కానీ నాకు బాగా తెలుసు. మన స్వంత స్వార్థ సాధనలలో అత్యంత వీరోచిత పట్టుదల కూడా దేవునికి వ్యతిరేకంగా తిరుగుబాటు అని ఈ కథ మనకు గుర్తు చేస్తుంది. ఒక సేవకుడు తన యజమాని ఇష్టాన్ని చేస్తాడు.

3) నిజమైన సేవకుడు తనకు సేవ చేయాలని పిలవబడే వారి బలహీనతలను పంచుకోవడానికి సిద్ధంగా ఉంటాడు.

యేసు "మనుషుల పోలికలో" మరియు "మనిషిగా కనబడ్డాడు" (7a-8b) వచ్చాడని పౌలు బోధిస్తాడు. దీని అర్థం యేసు మానవాళికి అవసరమైన అన్ని లక్షణాలను తీసుకున్నాడు. క్రీస్తులో, దేవుడు తన శాశ్వతమైన మహిమ నుండి, మనలా కనిపించడానికి, మన బాధను అనుభవించడానికి, మనలాగే బాధపడటానికి మరియు మనలాగే శోదించబడటానికి దేవుడు తన నిత్య మహిమ నుండి దిగివచ్చాడు. ఆయన ఎందుకు ఆవిధముగా చేశాడు? ప్రేమ కారణంగా![475] మనకు బదులుగా ఉండటానికి! మన బలహీనతల పట్ల సానుభూతి పొందడానికి:

కాబట్టి ఆ పిల్లలు రక్తమాంసములు గలవారైనందున ఆ ప్రకారమే మరణముయొక్క బలముగలవానిని, అనగా అపవాదిని మరణముద్వారా నశింపజేయుటకును, జీవితకాలమంతయు మరణభయము చేత దాస్యమునకు లోబడినవారిని విడిపించుటకును, ఆయనకూడ రక్తమాంసములలో పాలివాడాయెను. (హెబ్రీ. 2:14)

కావున ప్రజల పాపములకు పరిహారము కలుగజేయుటకై, దేవుని సంబంధమైన కార్యములలో కనికరమును నమ్మకమునుగల ప్రధానయాజకుడగు నిమిత్తము, అన్నివిషయములలో ఆయన తన సహోదరుల

475. యోహాను 3;16

476. మత్తయి 26:38

477. కీర్తనలు 45;7

వంటివాడు కావలసివచ్చెను. (హెబ్రీయులు 4:17).

మన ప్రధానయాజకుడు మన బలహీనతలయందు మనతో సహానుభవము లేనివాడు కాడు గాని, సమస్త విషయములలోను మనవలెనే శోధింపబడినను, ఆయన పాపము లేనివాడుగా ఉండెను. (హెబ్రీయులు 4:17).

యేసులో, దేవుడు పూర్తిగా మనిషి అయ్యాడు. మరియు క్రీస్తు యొక్క మనస్సు పేదరికం, ఆకలి, దాహం, నిరాశ్రయులత, అలసట, కోపం, బాధ, శారీరక బాధ, ద్రోహం మరియు ఇతరుల కొరకు భావోద్వేగ నిరాశలో పాలుపంచుకోవడానికి సిద్ధంగా ఉంది.[476] గెత్సేమనే తోటలో, యేసు, మనము విమోచనను అనుభవించడానికి మరణమగునంతగా దుఃఖించాడు. ఇంకా ఆయన జీవించిన వారిలో అత్యంత సంతోషకరమైన వ్యక్తి.[477] ఇలాగే సేవకుడు కనిపిస్తాడు. మరియు మనం కూడా అదే మనస్సు కలిగి ఉండాలి. అది సాధ్యమేనా?

## B. క్రమశిక్షణ మరియు కృపతో కూడిన మానవ ప్రయత్నం ద్వారా క్రీస్తు లాంటి సేవకుడు

క్రీస్తు వినయం చాలా లోతుగా, చాలా విస్తృతముగా వుంటుంది. కానీ మనం స్వార్థంతో శోధింపబడ్డాము. సేవ చేయడానికి పిలవబడిన మనము నిరుపేదలము మాత్రమే కాదు, తరచుగా స్వార్థపూరితంగా, అసభ్యంగా మరియు కృతజ్ఞతతో వుంటాము, మరియు కొన్ని సమయాల్లో మన శరీర అలసట మరియు ఏకాంతం కోసం చాలా తక్కువ శ్రద్ధను చూపుతాము. మనము తరచుగా విమర్శించబడుతున్నాము. మన సంభాషణలకు తరచుగా అంతరాయం కలుగుతున్నది మరియు వాటి డిమాండ్లు మరియు అత్యవసర పరిస్థితుల ద్వారా మన స్పందన తగ్గుతున్నది. క్రీస్తు మనస్సు మనలోలేకపోతే, మనము ఆయన హృదయంలోని సున్నితత్వాన్ని మరియు మనోభావాలను కోల్పోతాము. మరియు మన పరిచర్యలో వినయం కంటే చిరాకు ఎక్కువగా వుంటుంది. కాబట్టి మనం ఈ మనస్సును ఎలా స్వీకరిస్తాము?

1) సేవకుని మనస్సు క్రమశిక్షణ ద్వారా పెంపొందించబడుతుంది.

| స్వనీతి సేవ | నిజమైన సేవ |
|---|---|
| మానవ ప్రయత్నం ద్వారా స్వనీతి సేవ వస్తుంది | నిజమైన సేవ దేవునితో మనకున్న సంబంధం నుండి వస్తుంది. |
| స్వనీతి సేవ పెద్ద ఒప్పందంతో ఆకట్టుకుంది. | నిజమైన సేవ పెద్దది మరియు చిన్నది అనే తేడాను గుర్తించదు. |
| స్వనీతి సేవకు బాహ్య బహుమతులు అవసరం. | నిజమైన సేవ దాగి ఉండటం ద్వారా సంతృప్తి చెందుతుంది. |
| స్వనీతి సేవ ఫలితాల కోసం చూస్తుంది. | నిజమైన సేవ ఫలితాలను లెక్కించాల్సిన అవసరం లేదు అని అనుకుంటుంది. |
| స్వనీతి సేవ ఎవరికి సేవ చేయాలో ఎన్నుకుని నిర్ణయించు కుంటుంది. | నిజమైన సేవ అందరికి ఉపయోగపడుతుంది. |
| స్వనీతి సేవ అశ్యక్తిని బట్టి ప్రభావితమవుతుంది. | నిజమైన సేవ కష్టంగా ఉన్నప్పుడు కూడా అవసరాలను తీర్చుకోవడానికి క్రమశిక్షణనిస్తుంది. |
| స్వనీతి సేవ తాత్కాలికం. | నిజమైన సేవ ఒక జీవనశైలి. |
| స్వనీతి సేవ సున్నితమైనది కాదు, అది కోరుకోనప్పుడు కూడా సేవ చేయాలని పట్టుబట్టింది. | అవసరమైతే నిజమైన సేవ తన సేవను నిలిపివేయగలదు. |
| స్వనీతి సేవ క్రీస్తు శరీరాన్ని విచ్ఛిన్నం చేస్తుంది | నిజమైన సేవ సమాజాన్ని నిర్మిస్తుంది. |

ఈ మనస్సు మీలో “ఉండనివ్వండి” అని పౌలు ఫిలిప్పీయుకు వ్రాసిన పత్రిక రెండోవ అధ్యాయములో చెప్పారు. ఆయన ఉపయోగించే పదం అంటే ఆస్వాదించడం, అత్యంత ఎక్కువగా గౌరవించడం, ఒకరి అభిమానాన్ని చూరగొనడానికి, ఒకదాని కంటె మరొకదానికి ఎక్కువగా విలువనివ్వడం. ఇది ప్రతీ క్రైస్తవుడు చెయ్యాలి. మన అనుదిన జీవితములో, అని సమస్యలలో, మన సొంత పద్ధతి కంటె దేవుని విధానముని ఎంచుకోవాలి.

2. దాస్య మనస్సును వినయముగా స్వీకరించాలి

మనము దాసుని మనసును తయారుచేయలేము. పరిశుద్ధాత్మ దేవుడే మనలో మరింతగా అభివృద్ధి చేయనివ్వండి. క్రీస్తు తన ఆత్మ చేత మనలో నివసిస్తున్నాడు, ఒక విధముగా ప్రతీ విశ్వాసిలో క్రీస్తు మనస్సు ఉంది, మనము దానిని కలిగియుండాలి. కృప చేత దానిని సంపాదించుకొనుటకు ఎంచుకోవాలి.

## C. నిజమైన సేవ నుండి స్వనీతి సేవను ఎలా గుర్తించాలి

## .D. సేవకుల యొక్క ప్రతిఫలం

మేము ఫిలిప్పీన్స్‌లో పరిచర్య చేసే అవకాశము పొందినప్పుడు కొన్ని సంవత్సరాల క్రితం అక్కడ పాస్టర్‌లకు రాసిన హృదయపూర్వక లేఖతో నేను ఈ పాఠాన్ని ముగిస్తున్నాను. ఇది సంవత్సరాలుగా మేము చూసిన అనేక సేవా చర్యలను సూచిస్తుంది, క్రైస్తవులు ఒకరికొకరు సేవ చేయగల అనేక మార్గాలను ప్రదర్శిస్తుంది మరియు మా సేవకు ప్రతిఫలం లభించే రోజు కోసం ఎదురుచూస్తోంది.

ప్రియమైన సోదరులారా,

మీలో చాలా మంది పాస్టర్‌లు మరియు కార్మికులు క్రీస్తు మనస్సును మా కుటుంబానికి అందంగా వివరించారు, మరియు మీ విశ్వాసం ద్వారా మేము అద్భుతమైన ఆధ్యాత్మిక పాఠాలు నేర్చుకున్నాము.

మీకు ఎన్నటికీ కృతజ్ఞతలు చెప్పలేని వికలాంగులైన పిల్లలను మీరు ఓపికగా మరియు ప్రేమగా చూసుకున్నారు, దేవుడు అద్భుతాన్ని చేసే వరకు ఎంతో కాలముగా బలహీనులుగా ఉన్న జీవిత భాగస్వామిని చూసుకున్నరు, మిమ్మల్ని బాధపెట్టిన సంఘానికి సేవ చేయడానికి తిరిగి వచ్చారు మరియు మీ గర్వమును విరుగగొట్టి , ఆత్మీయ అధికారము అను ఎత్తైన స్థలములో మిమ్ములను ఉంచుటకు మీరు దేవునిని అనుమతించారు. మీరు దేవుని ప్రేమను కనుపరచారు.

మీరు కీడుకు ప్రతిగా మేలు చేసారు, తక్కువ గుర్తింపు లేదా ప్రశంసలు లేనప్పుడు కూడా విశ్వసనీయంగా శ్రమించారు, మీలో వితంతువులను మరియు నిరుపేదలను చూసుకున్నారు, సహచరుడి ప్రేమ మరియు మద్దతు లేకుండా ప్రభువును ఉల్లాసంగా సేవిస్తారు, గతములో చేసిన తప్పులు మిమ్మల్ని తగ్గించడానికి మరియు ఈ రోజున మీరు ప్రార్థన చేసే వ్యక్తిగా మరియు అభిషేకం కలిగిన వ్యక్తిగా మిమ్మల్ని రూపొందించుటకు మీరు అనుమతించారు, మీరు క్రీస్తు మనస్సును ప్రదర్శించారు.

మీరు నిరంతరం, సంక్షోభం మరియు పేదరికం ద్వారా యజమానునికి ఉత్తమమైన వాటిని అందించినప్పుడు, అది ప్రజాదరణ లేని సమయంలో కూడా సత్యం మరియు ధర్మం కోసం నిలబడ్డారు, పరిచర్య కోసం మిమ్మల్ని మీరు అంకితం చేసుకోవడానికి మీ ఇతర పనిని వదులుకున్నారు, మీ వినయపూర్వకమైన స్థానములలో నిశ్శబ్దంగా మరియు సౌమ్యతతో దేవుడిని సేవించారు , మీరు సేవకుని హృదయాన్ని ప్రదర్శించారు.

స్వర్గం మీ సేవను నమోదు చేసింది. యేసయ్య మీకు పట్టాభిషేకం చేసే రోజు కోసం నేను వేచి

ఉండలేను! క్రీస్తు మనస్సు కలిగి జీవించినందుకు, మీరు మీ అద్భుతమైన బహుమతిని అందుకున్నప్పుడు నేను అక్కడ ఉండాలనుకుంటున్నాను!

? దిగువ స్థలంలో, మీరు సేవకుని హృదయాన్ని మరింత అభివృద్ధి చేయగలరని మీకు తెలిసిన కనీసం మూడు మార్గాలను రాయండి? దేవుని దయతో ఈ మార్పులు చేయడానికి సిద్ధంగా ఉండండి మరియు మీ తదుపరి సమావేశంలో మీ సమూహంతో మీ సాక్ష్యాన్ని పంచుకోవడానికి సిద్ధంగా ఉండండి.

1.

2.

3.

### తదుపరి తరగతి సమావేశం కోసం పాఠం అసైన్‌మెంట్‌లు

1. పరిశుద్ధాత్మను అంతర్దృష్టి కోసం అడగడం, లేఖన సూచనలతో సహా ఈ పాఠాన్ని సమీక్షించడానికి ఈ వారం కనీసం ముప్పై నిమిషాలు కేటాయించండి.
2. మీ జీవితంలో చేయవలసిన నిర్దిష్టమైన మార్పులను ప్రభువు వాటిని మీకు తెలియజేసినట్లుగా మీ జర్నల్‌లో రికార్డ్ చేయండి.
3. మీ రోజువారీ భక్తి సమయంలో కనీసం ఒక కీర్తనను ధ్యానం చేయండి మరియు కీర్తనకర్త దేవుని స్వభావం మరియు స్వభావం గురించి ఏమి చెబుతున్నారో మీ పత్రికలో రికార్డ్ చేయండి.
4. ఈ పాఠం ఆధారంగా ఆధ్యాత్మిక పరివర్తన మరియు ఎదుగుదల కోసం వ్యక్తిగత ప్రార్థనను మీ జర్నల్‌లో రికార్డ్ చేయండి.
5. మీ రోజువారీ ప్రైవేట్ ప్రార్థనలో డాక్టర్ బ్రౌన్ డైలీ ప్రార్థన గైడ్‌ని ఉపయోగించి ప్రాక్టీస్ చేయండి.

### 10వ పాఠం పై పరీక్ష

1. క్రొత్త నిబంధనలోని ఏ వచనము మన అపరాధాలను ఒకరికొకరు ఒప్పుకోవాలని మనకు నిర్దేశిస్తుంది?
2. బైబిలు పాపాన్ని వివరించే ఐదు మార్గాలను పేర్కొనండి.
3. డాక్టర్ అవేరి పాపానికి సంబంధించి ఇచ్చిన మూడు సలహాలు ఏమిటి?
4. అధికారానికి లోబడటం ఆరాధన చర్యగా ఎలా మారుతుంది?
5. లోబడుట ఎప్పుడు విధ్వంసకరంగా మారుతుంది?
6. నిజమైన సేవ యొక్క మూడు లక్షణాలను వ్రాయండి.

## పాఠం 11

## వ్యక్తిగత క్రమశిక్షణ

వ్యక్తిగత క్రమశిక్షణలు: నాలుక మరియు ఆలోచన జీవితం

### పాఠ్య సమీక్ష

పాఠం 10 యొక్క ప్రధాన అంశాలను సమీక్షించండి. 10వ పాఠం నుండి తమ వ్యక్తిగత ప్రార్థనలను పంచుకోవడానికి సిద్ధంగా ఉన్న విద్యార్థులను అడగండి.

### పాఠం లక్ష్యాలు

ఈ పాఠం ముగిసే సమయానికి, విద్యార్థి తప్పక:

(1) క్రీస్తు స్వరూపంగా ఏర్పడటానికి వ్యక్తిగత క్రమశిక్షణ యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకోవాలి

(2) నాలుకను ఎలా క్రమశిక్షణ చేయాలో నేర్చుకోవాలి మరియు ఈ క్రమశిక్షణను ఆచరించడం ప్రారంభించండి

(3) ప్రతి ఆలోచనను ఎలా బంధించాలో తెలుసుకోవాలో, ఈ క్రమశిక్షణను అభ్యసించడం ప్రారంభించాలి.

### జీవితములోని కొన్ని సంఘటనలు

ఒక కళాశాల విద్యార్థిగా పరిచర్యకు సిద్ధమవుతున్నప్పుడు కూడా, నా క్రమశిక్షణ లేని నాలుక నా ఆధ్యాత్మికతను హరించడం నేను అనుభవించాను. నేను తరచుగా ఆత్మను బాధపెడుతున్నానని భయపడుతున్నాను. ఆయన ఈ మాటలను నాలో ప్రేరేపించినప్పుడు నేను పరిశుద్ధాత్మ జ్ఞానాన్ని చూడటం మొదలుపెట్టాను: "విస్తారమైన మాటలలో దోషముండక మానదు తన పెదవులను మూసికొనువాడు బుద్ధిమంతుడు."[479] నేను ప్రభువుకు వాగ్దానం చేసాను, నాపై దయ చూపిస్తే, నేను నా నాలుకను ఆయన ఆదీనముకు అప్పగిస్తానని. నాలుక విషయములో సంయమనం పాటించడం నా క్రైస్తవ జీవితంలో అత్యంత కష్టమైన వ్యాయామాలలో ఒకటి. కానీ ఈ విషయములో మనం ఎంత నైపుణ్యం కలిగి ఉంటామో, అంత శాంతి, అభిషేకం మరియు గౌరవాన్ని మనం ఆస్వాదిస్తారని నేను గ్రహించాను.

కొత్త సంవత్సరం ప్రారంభంలో, ఒక ఆధ్యాత్మిక నాయకుడు తన బృందాన్ని 21 రోజుల ఉపవాస

479. సామెతలు 10;19

ప్రార్థన ఉండాలని చెప్పాడు . అనేక వారాల పాటు అతను దానిని ప్రకటించాడు. ఉపవాస ప్రార్ధనలలో పాల్గొనేవారు పేరు ఇవ్వాలని అడిగాడు. కానీ ఉపవాస ప్రార్ధన ప్రారంభించడానికి ముందు, అతను తన బృందం ముందు నిలబడి నవ్వుతూ, తాను ఒక సమావేశంలో హాజరు కావాల్సి ఉందని, అందులో తనకు ఇష్టమైన ఆహారం అందించబడుతుందని అందుకే ఉపవాసం ప్రారంభించడాన్ని ఆలస్యం చేయబోతున్నానని చెప్పాడు. ప్రణాళికాబద్ధమైన ఉపవాసం విఫలమైందని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.

? ఈ కొన్ని విషయాలు మన వ్యక్తిగత మరియు ఆధ్యాత్మిక జీవితాలపై మరియు మన నాయకత్వంపై కూడా వ్యక్తిగత క్రమశిక్షణ ప్రభావాన్ని చూపుతాయి. వ్యక్తిగత క్రమశిక్షణ లేకపోవడం ఆధ్యాత్మిక అస్థిరతకు ఎలా తోడ్పడుతుందని మీరు అనుకుంటున్నారు?

## వ్యక్తిగత క్రమశిక్షణ యొక్క శక్తి

అతని క్లాసిక్ పుస్తకం ది డిసిప్లిన్డ్ లైఫ్‌లో, రిచర్డ్ ఎస్. టేలర్ ఇలా వ్రాశాడు, ‘‘చాలా మంది ఆధునిక పురుషులకు క్రమశిక్షణ చాలా అవసరం, కానీ తక్కువ కోరుకుంటున్నారు....చాలా తరచుగా ఇంటి నుండి వెళ్లిపోయే యువకులు, పాఠశాల వదిలిపెట్టిన విద్యార్థులు, విడాకులు కోరుకొనే భార్యాభర్తలు, సేవలను నిర్లక్ష్యం చేసే సంఘ సభ్యులు, ఉద్యోగాలు మానేసిన ఉద్యోగులు క్రమశిక్షణ నుండి తప్పించుకోవడానికి ప్రయత్నిస్తున్నారు.‘‘[480]

మరొక పాఠంలో, నేను మా మామగారి యొక్క అందమైన బ్రాడ్‌ఫోర్డ్ పియర్ చెట్టు యొక్క దృష్టాంతాన్ని ఇచ్చాను. ఇది ఒక అందమైన చెట్టు... వాలుతున్న మ్రానుతో, దాని పరిమాణం కారణంగా, ఇకపై నిటారుగా ఉంచబడలేదు. మీ మనస్సు, హృదయం మరియు సంబంధాలు ఇంకా యవ్వనంలో ఉన్నప్పుడు ఆరోగ్యకరమైన క్రమశిక్షణలు మరియు అభ్యాసాల ఏర్పాటు చాలా ముఖ్యమైనదని ఈ చెట్టు మనకు గుర్తు చేస్తుంది. స్వచ్ఛమైన మనస్సు, క్రమశిక్షణ కలిగిన జీవితం, అద్భుతమైన నైపుణ్యం, ఆరోగ్యకరమైన సంబంధాలు మరియు దేవునితో సన్నిహిత నడక వొట్టిగా జరగదు. వీటిని అత్యంత శ్రద్ధతో పెంపొందించుకోవాలి మరియు సాగు చేయాలి. మరియు మీరు ఎక్కువసేపు ఆలస్యం చేస్తే, మీ జీవితంలో నిజంగా మంచిగా ఉండే ప్రతిదీ మీరు నిటారుగా చేయలేని విధంగా వంగి ఉండవచ్చు.

క్రమశిక్షణ అనేది చాలా మంది ఆధునిక పురుషులకు చాలా అవసరం కానీ తక్కువగా అది కోరుకుంటారు -రిచర్డ్ ఎస్. టేలర్

స్థిరమైన అభ్యాసం లేకపోతె ఒక అథ్లెట్ వారి క్రీడలో అత్యుత్తమంగా రాణించలేడు, శిక్షణ లేకపోతే ఏ విశ్వాసి కూడా క్రీస్తు యొక్క ప్రతిరూపంలోనికి మారలేదు. మన శిక్షణాలో కొంత భాగం ఆధ్యాత్మిక విభాగాలు - ప్రార్థన, ఏకాంతం, ధ్యానం, సేవ మొదలైనవి ఈ కోర్సులో నేర్చుకున్నాము. కానీ ఈ తదుపరి రెండు పాఠాలలో మన శిక్షణలోని మరో కోణంపై దృష్టి పెడతాము-వ్యక్తిగత క్రమశిక్షణ లేదా స్వీయ పాండిత్యం.

## <u>గొప్ప భావము.</u>

క్రీస్తు స్వరూపంలో పెరగడం వ్యక్తిగత క్రమశిక్షణ నుండి వేరు చేయబడదు. తర్వాతి రెండు పాఠాలలో, ఆధ్యాత్మిక నిర్మాణానికి వ్యక్తిగత శిక్షణ లేదా క్రమశిక్షణలో కీలకమైన ఆరు రంగాలపై మనము చర్చిస్తాము: 1) ప్రసంగం, 2) లైంగిక కోరికలు, 3) ఆకలి, 4) స్వభావం, 5) సమయం మరియు 6) వ్యక్తిగత

480. *Richard S. Taylor, the Disciplined Life (Bloomington;Bethany House,2002), Kindle LOC,22*
481. Taylor, LOC,160

నమ్మకాలు. ఈ పాఠంలో, మనము వీటిలో ఈ రెండు వ్యక్తిగత విభాగాలను పరిశీలిస్తాము మరియు వాటిలో ప్రతి ఒక్కటి మన ఆధ్యాత్మిక, భావోద్వేగ మరియు శారీరక శ్రేయస్సుపై ఉన్న ప్రభావాన్ని అన్వేషిస్తాము. మన మొత్తం జీవాన్ని క్రీస్తు ఆధీనములోకి తీసుకురావడానికి మనము ఆచరణాత్మక జ్ఞానాన్ని పొందడానికి ప్రయత్నిస్తాము.

## 1. వ్యక్తిగత క్రమశిక్షణ అంటే ఏమిటి?

వ్యక్తిగత క్రమశిక్షణ అంటే భావోద్వేగం, కోరికలు, ఒత్తిడి లేదా సాంస్కృతిక ఆచారాల కంటే సూత్రం మరియు మంచి తీర్పు ద్వారా ప్రవర్తనను నియంత్రించే సామర్థ్యం.[481] క్రీస్తు గురించి తెలుసుకోవడం మరియు "నాశనం కాని కిరీటం" గెలవడం కొరకు, వ్యక్తిగత క్రమశిక్షణలో, మనము ప్రతి ఆలోచనను, ప్రతి కోరికను మరియు ప్రతి ఆకలిని పరిశుద్ధాత్మకు లొంగదీసుకోవడానికి కృషి చేస్తాము:

పందెమందు పోరాడు ప్రతివాడు అన్ని విషయములయందు మితముగా ఉండును. వారు క్షయమగు కిరీటమును పొందుటకును, మనమైతే అక్షయమగు కిరీటమును పొందుటకును మితముగా ఉన్నాము. కాబట్టి నేను గురి చూడనివానివలె పరుగెత్తు వాడనుకాను, గాలిని కొట్టినట్టు నేను పోట్లాడుట లేదు గాని ఒకవేళ ఇతరులకు ప్రకటించిన తరువాత నేనే భ్రష్టుడనై పోదునేమో అని నా శరీరమును నలగగొట్టి, దానిని లోపరచుకొనుచున్నాను.[482]

?వ్యక్తిగత క్రమశిక్షణ లేకుండా తనకు ఏమి జరుగుతుందని పౌలు చెప్పాడు?

వ్యక్తిగత క్రమశిక్షణ మాత్రమే మనల్ని మెరుగైన క్రైస్తవులుగా చేయదని గమనించాలి. స్వీయ-అభివృద్ధి కొరకు క్రమశిక్షణ తరచుగా అహంకారం ద్వారా ప్రేరేపించబడుతుంది. స్వీయ నియంత్రణ కొరకు సరైన ఉద్దేశ్యం ఏమిటంటే పరిశుద్ధాత్మ ద్వారా నియంత్రించబడటం మరియు అధికారం పొందడం, ఆయన ఆలయము ద్వారా దేవుని మహిమను ప్రకాశింపజేయడం!

ఆధ్యాత్మిక క్రమశిక్షణలు, అలాగే వ్యక్తిగత క్రమశిక్షణలు, కృప ద్వారా కలిగినవి. అవి నన్ను మరింత నీతిమంతులుగా చేయవు, కానీ అవి నన్ను దేవుని నుండి మరింత పొందే స్థితిలో ఉంచుతాయి. క్రమశిక్షణ అనేది దేవునికి దగ్గరయ్యే మార్గం, తద్వారా దేవుడు నాతో కలవగలడు. క్రమశిక్షణ అనేది పరిశుభ్రమైన, ఖాళీ పాత్రను దేవుడి వద్ద ఉంచడానికి ఒక మార్గం, తద్వారా ఆయన దానిని నింపగలడు!

## 2. వ్యక్తిగత క్రమశిక్షణ నిజంగా అంత ముఖ్యమా?

తిమోతికి పౌలు వ్రాసిన పత్రికలో "అపాయకరమైన సమయములో" జరిగే పాపముల పట్టికలో "స్వీయ నియంత్రణ లేకుండా" ఉండటం ఆసక్తికరంగా ఉంది.[483] ఈ రెండు వచనాలలో, స్వీయ నియంత్రణ లేకపోవడం క్రైస్తవ జీవితములో తీవ్రమైన సమస్య అని మనము తెలుసుకోగలము.

? క్రైస్తవులు, స్వీయ-నియంత్రణ లేకపోవడం అనగా అతిగా

482. 1 కొరింథి 9:25 27

483. 2 తిమోతి 3:3

484. రోమియు 8:11, 1 కొరింథి 6:19

తినడం, అతిగా నిద్రపోవడం, అధికంగా ఖర్చు చేయడం మొదలైన వాటి గురించి జోక్ చేయడం మీరు విన్నారా? మీ చుట్టూ ఉన్న క్రైస్తవులు ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణిస్తారని మీరు అనుకుంటున్నారా? ఎందుకు? లేదా ఎందుకు కాదు?

### 3. వ్యక్తిగత క్రమశిక్షణ లేదా స్వీయ పాండిత్యం ఎందుకు చాలా ముఖ్యం

**A**. దేవుడు మన శరీరంలో మాత్రమే మహిమపరచబడాలని కోరుకుంటాడు, మన హృదయం మాత్రమే కాదు, ఇది పరిశుద్ధాత్మ ఆలయం.[484]

**B**. ఆధ్యాత్మిక నాయకుడికి సరిపడనిది ఏదీ లేదు, లేదా ఆతను లేదా ఆమె జయించని శరీరంవలె-దేహం ప్రతిరోజూ పరిశుద్ధాత్మ నియంత్రణలోకి తీసుకురాబడదు. నియంత్రిత లేని అభిరుచి, సమయాన్ని ఉపయోగించడలో క్రమశిక్షణ లేకపోవడం, అణచివేయబడని నాలుక, నియంత్రన లేని కోపం మరియు ఆహారం, డబ్బు లేదా లైగింక సంబంధాల కోసం అపరిమితమైన కోరికాలు మన ఆత్మను చల్లారుస్తాయి, క్రైస్తవ పరిచారకుడి విశ్వసనీయతపై మచ్చలు వేస్తాయి మరియు వాటిని ప్రతిఫలమును తగ్గిస్తాయి. ఆధ్యాత్మిక అథ్లెట్‌కు విజయం యొక్క మొదటి నియమం, బహుమతి కోసం పోటీపడటం అనగా మనల్ని మనం పరిపాలించుకోవడం.

ధూమపానం ఇష్టపడే ప్రముఖ ఉక్రేనియన్-అమెరికన్ గాయకుడు ఇగోర్ గోరిన్ కథను రిచర్డ్ టేలర్ చెప్పాడు. ఒకరోజు అతని సంగీత ఉపాధ్యాయుడు, "ఇగోర్, మీరు గొప్ప సింగర్ అవుతారా లేక గొప్ప పైప్ స్మోకర్ అవుతారా అనేది మీరే నిర్ణయించుకోవాలి." అతడు ధూమపానమును విదిచిపట్టాడు. మీరు దేవుడు కోరుకునే వ్యక్తిగా మారడానికి స్వీయ క్రమశిక్షణ అవసరం.

### వ్యక్తిగత క్రమశిక్షణ యొక్క క్లిష్టమైన ప్రాంతాలు

#### 1. మన నాలుక

నాలుక మరియు మన జీవితాలపై దాని ప్రభావాన్ని అర్థం చేసుకోవడానికి సహాయపడే రెండు భాగాలు ఉన్నాయి: యాకోబు 3:18 మరియు మత్తయి 15:18-19.

?ఈ రెండు భాగాలను చదవండి.

మత్తయి 15లో, హృదయం మరియు నాలుక మధ్య విడదీయరాని సంబంధాన్ని యేసు మనకు గుర్తు చేస్తున్నాడు: "నోటనుండి బయటికి వచ్చునవి హృదయములో నుండి వచ్చును" (మత్తయి 15:18, నొక్కి చెప్పబడింది).

#### A. దైనందిన జీవితం మరియు సంబంధాములపై నాలుక ప్రభావం

మనము ఏది పలుకుతమో మనము అదే అని యేసయ్య బోధిస్తున్నారు. ఇది చాలా సులభం, కానీ మనలో కొంతమంది ఒప్పుకోవడం చాలా కష్టం. మన మాటలు కోపంగా ఉంటే, మనం ఇంకా కోపంగా ఉన్నాము. ఒకవేళ మన మాటలు సున్నితమైనవి కాకపోతే, మన హృదయంలో సున్నితత్వం లేని అంశాలు ఉన్నాయి. మన మాటలు పదునైనవి, కత్తిరించేవి లేదా తారుమారు చేసేవి అయితే, మనలో ఇతరుల వ్యక్తిత్వం మరియు స్వేచ్ఛ పట్ల అగౌరవ ఉండడమే. మనం ప్రగల్భంగా మాట్లాడితే, నిస్సందేహంగా మనలో అహంకారం మిగిలి ఉంటుంది. మనం ఇతరుల గురించి విమర్శనాత్మకంగా మాట్లాడినట్లయితే, దానికి కారణం మనలో ఇంకా కొంత స్థాయిలో విమర్శనాత్మక స్ఫూర్తి ఉంది. మనము సణుగుతూ మరియు ఫిర్యాదు చేసే వరముగా వుంటే, మనం ఇంకా కృతజ్ఞత లేనివారమే. మా పెదవుల ఫలము, నిస్సందేహంగా, మన వ్యక్తితముకు యొక్క అత్యంత మచ్చలేని న్యాయమూర్తి.

**?** ఇక్కడ యేసు మాటలను ప్రతిబింబించడానికి కొన్ని క్షణాలు కేటాయించండి. మీ నోటి నుండి

వచ్చే వాటి ద్వారా మీ స్వభావమును కొలుస్తునట్లైతే మీకు ఇంకా దేవుని పరివర్తన మరియు కృప అవసరమని మీరు అంగీకరించడానికి సిద్ధంగా ఉన్నారా? అవసరమైన కొన్ని విషయాలను పంచుకోవడానికి మీరు సిద్ధంగా ఉన్నారా?

యాకోబు "పరిపూర్ణ వ్యక్తి" గురించి మాట్లాడాడు. ఆయన "పరిపూర్ణుడు" అంటే ఏమిటి? ఏ కోణంలో పరిపూర్ణమైనది? అతడు మాటలో పొరపాట్లు చేయడు మరియు అందువల్ల అతని మొత్తం స్వయంపై సంపూర్ణ లేదా "ఖచ్చితమైన" నియంత్రణను కలిగి ఉంటాడు. అతను తన మాటలలో స్వీయ-సంయమనం స్థాయికి చేరుకున్నాడనే కోణంలో పరిపూర్ణమైనది, ఇది అతని జీవితంలోని ప్రతి ఇతర చర్య మరియు అభిరుచిని నిరోధించడానికి లేదా నియంత్రించడానికి వీలు కల్పిస్తుంది. యాకోబు ప్రకారం, తన నాలుకపై నియంత్రణ పొందిన ఒక వ్యక్తి ఉన్నాడు, అతని జీవితంలోని ఇతర ప్రాంతాలు కూడా క్రమబద్ధంగా వున్నాయి, " ఎవడైనను మాటయందు తప్పనియెడల అట్టివాడు లోపము లేనివాడై,తన సర్వశరీరమును స్వాధీనమందుంచుకొన శక్తిగలవాడగును.

కింది వచనాలు ఈ వచనం యొక్క అర్థాన్ని బలోపేతం చేయడానికి సహాయపడతాయి:

"అదే మొత్తం శరీరాన్ని కట్టడి చేయగలదు" -అంటే, మొత్తం మనిషి. మరియు నిస్సందేహంగా కొంతమంది దీనిని చేయగలరు, మరియు ఈ కోణంలో పరిపూర్ణంగా ఉన్నారు. - జాన్ వెస్లీ

యాకోబు యొక్క విషయము ఏమిటంటే మనిషిని ప్రతి కోణంలో పూర్తిగా మచ్చలేనివాడిగా మరియు పూర్తిగా పాపం నుండి విముక్తునిగా సూచించడం కాదు ... కానీ ఒక వ్యక్తి తన నాలుకను నియంత్రించగలిగితే, ఒక వ్యక్తికి గుర్రం మీద ఉన్నట్లుగా లేదా చుక్కాని పట్టుకున్న ఓడ నాయకుడు ఓడ మీద ఉన్నట్లుగా, అతను తనపై పూర్తి ఆధిపత్యాన్ని కలిగి ఉంటాడు. అతను ఆ విషయంలో పరిపూర్ణుడు, అతను తనపై పూర్తి నియంత్రణ కలిగి ఉంటాడు మరియు దేనిలోనూ లోపానికి బాధ్యత వహించడు. మొత్తం మనిషిని పరిపాలించే నాలుక ఆక్రమించే ముఖ్యమైన స్థానాన్ని చూపించడమే దీని ఉద్దేశము.[485]

దీని గురించి ఆచరణాత్మకంగా ఆలోచించండి. నాలుక నిశ్శబ్దంగా ఉన్నప్పుడు, రెచ్చగొట్టబడినప్పుడు కూడా అది జీవితమంతా ప్రశాంతంగా, నిశ్శబ్దంగా ప్రభావం చూపుతుంది అనేది నిజం కాదా? మరియు మనం మన మాటలను ఆలోచనాత్మకంగా మరియు గౌరవంగా మాట్లాడినప్పుడు, వేడెక్కించే మాటలు తరచుగా నిర్మాణాత్మకమైనవిగా మారతాయి మరియు ప్రేమ మరియు ఐక్యత కాపాడబడుతుందనేది నిజం కాదా?

ఉదయం మీ భార్యతో మెల్లిగా మాట్లాడిన సమయానుకూలమైన పదం రాత్రికి ప్రేమ మరియు ఆప్యాయతతో బహుమతి పొందినట్లు మీకు అనిపించలేదా? లేదా ఒక ఉద్బోధ లేదా ప్రేమపూర్వకమైన మందలింపు తరచుగా ఆత్మను కాపాడటం ద్వారా ప్రతిఫలముగా ఇవ్వబడుతుందా? దేవుని సన్నిధిలో సిద్ధం చేయబడిన సందేశాలు , ఆధ్యాత్మిక కోటలను కూల్చివేయడానికి ఎల్లప్పుడూ శక్తిగలవై మనుషుల ముందు అభిషేకంతో బోధించబడలేదా? నిజంగా, మన నాలుక మన జీవితంలో ఓడలోని చుక్కాని వంటిది. ఇది బాగా పని చేస్తున్నప్పుడు, అది మిమ్మల్ని సమస్యాత్మక నీటి ద్వారా సురక్షితంగా నడిపిస్తుందిబీ కానీ అది విరిగిపోయినప్పుడు, అది మీ జీవితాన్ని మీకు మీరుగా సృష్టించుకున్నతుఫానుల దయకు అప్పగిస్తుంది.

నేను బాలుడిగా ఉన్నప్పుడు, ఎగరాలని కోరుకునే ప్రగల్భాలు గల తాబేలు యొక్క హాస్య కథను నేను విన్నాను. ఒక రోజు తన చెరువులో ఒక పెద్ద పక్షి దిగినప్పుడు, తాబేలుకి చాలా తెలివైన ఆలోచన వచ్చింది. తనను విమానంలో తీసుకెళ్లమని పక్షిని అడిగాడు. "అది అసంభవం!" అని పక్షి అపహాస్యం చేసింది.

485. Albert Barnes commentary on James chapter three

486. సామెతలు 3;5

“లేదు, అది కాదు!” అని తాబేలు అన్నాది. “మీరు చేయాల్సిందల్లా ఈ కర్ర యొక్క ఒక చివర కొరికేస్తే, మరొక చివర నేను కొరుకుతాను. అప్పుడు, ఎగరండి!” అని తాబేలు అన్నది. పక్షి దానిని అంగీకరించింది. మైదానంలో ఉన్న ప్రజలు పైకి చూసే వరకు మరియు ముక్కులో కర్రతో ఎగురుతున్న పక్షి మరియు తన బలమైన దవడలతో తాబేలు మరొక చివరను పట్టుకున్న అద్భుతమైన దృశ్యాన్ని చూసే వరకు అంతా బాగానే జరిగింది. “ఇంత తెలివైన, అద్భుతమైన ఆలోచనను ఎవరు ఆలోచించారో నేను ఆశ్చర్యపోతున్నాను!” అని ఎవరో అరిచారు, తాబేలు అతని మాట విన్నది. అతను ప్రగల్భాలు పలకడానికి నోరు తెరిచాడు, “నేను చేసాను ...!”. అవి, అతని చివరి మాటలు! మనలో చాలా మందిలాగే, అతని నాలుక అతనిని నాశనము చేసింది.

.

## B. మీ నాలుకకు శిక్షణ ఇవ్వడానికి కొన్ని ఆచరణాత్మక సలహాలు

1) మాటల విలువను తెలుసుకోండి మరియు వాటిని తక్కువగా వాడండి: “ వట్టి మాటలు లేమిడికి కారణములు,[486]

ఆ విధముగా అయితే ఎక్కువ ఖర్చు చేయడం వల్ల బడ్జెట్ హరించబడుతుందో, అతిగా మాట్లాడటం వల్ల ఆత్మ దరిద్రంగా మారుతుంది. ప్రత్యేకమైన ప్రయోజనం లేనప్పుడు ఎక్కువ మాటలు మానసిక మరియు ఆధ్యాత్మిక పేదరికానికి దారితీస్తుందని చాలామంది కనుగొన్నారు. యేసయ్య చేసినట్లుగా మన మాటలను మరింత జాగ్రత్తగా వాడటం, క్రీస్తు స్వరూపంగా మనలను రూపుదిద్దుకోవడంలో ఒక భాగము. ఇది కనిపించినంత సులభం కాదు, ఎందుకంటే నిశ్శబ్దం మనలో చాలా మందికి అసౌకర్యాన్ని కలిగిస్తుంది.

2) నాశనము చేసే మాటల సామర్థ్యమును గూర్చి నేర్చుకోండి మరియు మీ ఆత్మను మీరు ఏలుబడిచేయండి: “ నాలుకకూడ చిన్న అవయవమైనను బహుగా అదిరి పడును. ఎంత కొంచెము నిప్పు ఎంత విస్తారమైన అడవిని తగులబెట్టును!”[487]

సామెతలు మనకు గుర్తుచేస్తుంది, “ పరాక్రమశాలికంటె దీర్ఘశాంతముగలవాడు శ్రేష్ఠుడు పట్టణము పట్టుకొనువానికంటె తన మనస్సును స్వాధీన పరచుకొనువాడు శ్రేష్ఠుడు“[488] అపరిపక్వమైన వ్యక్తి యొక్క పదాలు అదుపు తప్పుతాయి. స్వస్థపరచుటకు బదులు, అవి గాయపరుచుతాయిబీ శాంతింపజేయుటకు బదులు, అవి కలహాలు రేపుతాయిబీ చల్లగా కాకుండా, అవి ఉద్రేకాలను మరిగే స్థానానికి వేడి చేస్తాయి. భావోద్వేగాలు వేడెక్కినప్పుడు ప్రతి సంభాషణను ఆపే క్రమశిక్షణను మనం నేర్చుకోవాలి.

3) ఖ్యాతి మన మాటల ద్వారా నిర్మించబడిందని తెలుసుకోండి మరియు వాటిని తెలివిగా ఉపయోగించుకోండి: “ఒకడు మూఢుడైనను మౌనముగా నుండినయెడల జ్ఞాని అని యెంచబడును అట్టివాడు పెదవులు మూసికొనగా వాడు వివేకి అని యెంచబడును.”[489]

---

487. యాకోబు 3;5
488. సామెతలు 16;32
489. సామెతలు 17;28
490. సామెతలు 17;1, 1 థేస్స 4;11, 1 తీమోతి 2;2, 1 పేతురు 3;4
491. 1 సమూయేలు 25;23 33
492. సామెతలు 12;18,15;1,4

నిశ్శబ్ద ఆత్మ యొక్క జ్ఞానం గురించి లేఖనాలు చాలా చెప్పడం మీకు ఆశ్చర్యం కలిగించవచ్చు.[490] కానీ క్రైస్తవులుగా మనం నిర్లక్ష్యంగా, లక్ష్యరహితంగా మాట్లాడే బదులు వినే నైపుణ్యం మరియు ఆలోచనాత్మకమైన పరస్పర చర్యను పెంపొందించుకోవాలి.

గుంపులో ఒక పురుషుడు లేదా స్త్రీకి వారు చెప్పేది కొద్దిగా ఉన్నప్పటికీ, ఎక్కువగా మాట్లాడేవారికి శ్రద్ధ తరచుగా ఇవ్వబడుతుందిబీ అయితే ఎప్పుడు మాట్లాడాలి, ఎప్పుడు ప్రశాంతంగా ఉండాలో తెలిసిన వ్యక్తికి దేవుడు విలువ ఇస్తాడు. మాట్లాడే ముందు ఆలోచించే వ్యక్తికి దేవుడు విలువ ఇస్తాడు.

దేవుడు సున్నితమైన మరియు నిశ్శబ్దమైన ఉండే స్త్రీని అత్యంత ఎదురులేనిదిగా, అందమైనదిగా మరియు ఆకర్షణీయమైనదానిగా  చూస్తాడు. దైవభక్తి గల స్త్రీ యొక్క సున్నితమైన మరియు నిశ్శబ్ద స్ఫూర్తికి రాజులు మరియు దేశాల హృదయాలను కదిలించే శక్తి ఉందని చరిత్ర రుజువు చేసింది.[491]

4) చంపగలిగే మరియు జీవింపచేయగలిగే  మాటల సామర్ధ్యమును నేర్చుకోండి:[492] "జీవమరణములు నాలుక వశము దానియందు ప్రీతిపడువారు దాని ఫలము తిందురు " (సామెతలు 18:21).

మనము పలికే మాటలు స్వస్థపరచగలిగే లేదా గాయపరిచే, పునరుద్ధరించే లేదా నాశనం చేసే, ప్రోత్సహించే లేదా నిరుత్సాహపరిచే శక్తిని కలిగి ఉంటాయి. ఒక తండ్రిగా, నా పిల్లలపై మాటల ప్రభావం మరియు ఆరోగ్యకరమైన అంచనాలను నేను చూశాను. ఒక రోజు, మా తండ్రులు, చాలా మంది మా అబ్బాయిలు ఒక పొడవైన మెటల్ స్తంభం పైకి ఎక్కేందుకు ప్రయత్నిస్తుండగా చూస్తున్నారు. మూడు లేదా నాలుగు విజయవంతం కాని ప్రయత్నాల తర్వాత, నా కుమారుడు తిమోతి వదులుకోబోతున్నాడు, "హే, ఇంకా వదులుకోకు, కుమారుడా! నువ్వు నిజంగా ప్రయత్నిస్తే నువ్వు సాధించగలవని నేను నమ్ముతున్నాను!" ఆ మాటల ప్రభావం అద్భుతంగా ఉంది. అతని తండ్రి అతనిని నమ్ముతున్నాడనే వాస్తవం నా అబ్బాయిని ఎన్నడూ లేనంతగా కష్టపడేలా ప్రోత్సహించింది. అతను మళ్లీ ఎక్కడం ప్రారంభించినప్పుడు, ఈసారి అతను మరి ఎక్కువగా ప్రయత్నం చేశాడు. అతను ఎక్కుతున్నప్పుడు నేను, "కొనసాగించు, కుమారుడా! విడిచిపెట్టవద్దు!నీవు దీన్ని చేయగలవు! ఎక్కడం కొనసాగించు!" మరియు అతను దానిని చేసాడు!

సంఘములో మరియు ఇంటిలో విజయం మరియు వైఫల్యం మధ్య వ్యత్యాసం తరచుగా ఓదార్పు లేదా ప్రోత్సాహం అనే మాట అని నేను ఒప్పించాను. తండ్రి అయిన దేవుడు కూడా కుమారుడి భూసంబంధమైన జీవితంలో క్లిష్టమైన క్షణాలలో ప్రోత్సహపరిచే మాటలు మాట్లాడాడని మరొక పాఠంలో ఎలా చెప్పారో గుర్తుంచుకోండి.[493] యేసయ్యకే అటువంటి ఆదరణ కలిగించే మాటలు అవసమైతే మరి మనకు ఎంత అవసరమో ఆలోచించండి.

మన మాటలు తరచుగా ప్రవచనాత్మకంగా ఉంటాయి. "మీరు ఒక వైఫల్యం" అని మనము పిల్లవాడికి చెబితే, వారు విఫలమయ్యే అవకాశం ఉంది. "మీ తోబుట్టువుల వలె మీరు అందంగా లేరు, లేదా మీకు ఏ బహుమతిగా లేదు" అని మనము చెబితే, వారు తమను తాము నీచముగా వున్నట్లు భావించడం ప్రారంభిస్తారు మరియు వారి వైఖరి కూడా నీచముగా మారుతుంది. మరోవైపు, మన పిల్లల బలహీనతల కంటే, మన పిల్లల బలాలపై దృష్టి పెడితే, వారి విశ్వాసాన్ని పెంపొందించే మార్గాలను అన్వేషిస్తే, ఫలితాలు చూసి మనం ఆశ్చర్యపోతాం. పాపం, చాలా మంది పిల్లలు మరియు పెద్దలు తమ జీవితమంతా బేషరతుగా ప్రేమించాల్సిన వారికి నిరాశ తప్ప మరొకటి కాదుబీ సామాజికంగా, విద్యాపరంగా మరియు ఆధ్యాత్మికంగా వారు నిలకడగా తక్కువ సాధించినప్పుడు అది మనకు  ఆశ్చర్యం కలిగించదు.

---

493. లూకా 3;32

మీ సంఘము మరియు ఇల్లు మాటలను పరిశుద్ధత కోసం ఉపయోగించే ప్రదేశమా? భర్తలు, మీ భార్య అందంగా ఉందని మీరు చెబుతున్నారా? ఆమె ప్రేమ మరియు సేవ కోసం మీరు మీ ప్రశంసలను మాటలతో వ్యక్తం చేస్తున్నారా? తన భర్త నుండి అలాంటి విషయాలు విన్న భార్య మరింత అందంగా, ఆధ్యాత్మిక వ్యక్తిగా మారవచ్చు! ఇది కుమార్తెలకు కూడా వర్తిస్తుంది. భార్యలారా, మీరు మీ భర్తను ఇతర పురుషులతో పోల్చుతున్నారా, బహుశా మీ తండ్రితో, మరియు అతని వైఫల్యాల గురించి అతనికి నిరంతరం గుర్తు చేస్తుంటారాబీ లేదా మీరు కృతజ్ఞతతో ఉండగలిగే లక్షణాలపై దృష్టి పెట్టారా? గౌరవించబడే మరియు ప్రోత్సహించబడిన పురుషులు మంచి పురుషులు అవుతారు.

పాస్టర్, మీరు మీ సంఘములో ప్రోత్సాహకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయడంలో సహాయపడ్డారా, లేదా మీరు ప్రజల ప్రతికూల లక్షణాలపై దృష్టి పెట్టారా? క్రీస్తు రాబోయే సమయం దగ్గరపడుతుండగా మరియు ప్రభువు దినం సమీపిస్తున్న కొద్దీ, క్రీస్తు శరీరంలో మనకు మరింత ఓదార్పు మరియు ప్రోత్సాహం అవసరమవుతుందని పౌలు చెప్పాడు: " ఆ దినము సమీపించుట మీరు చూచినకొలది మరి యెక్కువగా ఆలాగు చేయుచు, ప్రేమ చూపుటకును సత్కార్యములు చేయుటకును ఒకనినొకడు పురికొల్పవలెనని ఆలోచింతము.''[494]

మన మందలింపు మాటలను మనస్ఫూర్తిగా ప్రోత్సాహంతోచెప్పాలి. నేను నిరంతరం డిపాజిట్ చేస్తున్న మరియు ఖర్చు చేస్తున్న నా మాటలను డబ్బులుగా భావించడం నాకు చాలా సహాయకారిగా ఉంది. నేను ఒకరిని ప్రోత్సహించిన ప్రతిసారీ, నేను వారి హృదయాలలో చిన్న డిపాజిట్లు చేస్తున్నాను, అలాంటి అనేక డిపాజిట్ల తర్వాత, నాకు విత్‌డ్రా హక్కు లభించింది (సరిచేయడం లేదా మందలించడం). నేను అరుదుగా లేదా ఎప్పుడూ ప్రోత్సహించని వ్యక్తిని మందలించడానికి లేదా సరిదిద్దడానికి ప్రయత్నించడం వల్ల మన సంబంధంలో అంతర్యం ఏర్పడుతుందని, ఇది మరలా కలుపుటకు అసాధ్యమని కొన్ని బాధాకరమైన అనుభవాల ద్వారా నేను నేర్చుకున్నాను.

5) నాలుకను పరిశుద్ధాత్మ ద్వారా తప్పా మనము ఒంటరిగా సాధుచేయలేమని తెలుసుకోండి: " మృగ పక్షి సర్ప జలచరములలో ప్రతిజాతియు నరజాతిచేత సాధుకాజాలును, సాధు ఆయెను గాని యే నరుడును నాలుకను సాధుచేయనేరడు, అది మరణకరమైన విషముతో నిండినది, అది నిరర్గళమైన దుష్టత్వమే.[495]

దేవుని కృప లేకుండా మన నాలుకను సాధు చేసుకోవడం కంటే అడవి జంతువును సాధు చేసుకోవడం మనకు సులభం అవుతుంది! నాలుకతో మన యుద్ధము పరిశుద్ధాత్మతో పరిశుద్ధపరచబడి, నింపబడవలసిన అవసరాన్ని గుర్తు చేస్తుంది. ఇది యెషయ యొక్క కథ. దేవుని సమక్షంలో, అతని అపవిత్రమైన నాలుక అతనికి అత్యంత సిగ్గును మరియు నమ్మకాన్ని కలిగించింది.[496] యువ ప్రవక్త తన అధర్మం గురించి బాధపడుతూ, నిరాశా నిస్పృహల్లో చిక్కుకున్నప్పుడు, దేవుడు మాత్రమే చేయగలిగినది దేవుడు చేసాడు: దేవుడు తన సెరాఫిమ్‌ను కృపతో తాకడానికి పంపాడు పవిత్ర బలిపీఠం నుండి కారుతో తీసిన నిప్పుతో యెషయ పెదవులను శుభ్రపరచింది."[497] ఇప్పుడు యెషయ "నేన్నునాను, నన్ను పంపండి "అని చెప్పగలిగాడు. మన పెదవుల పరిశుద్ధతకు మరియు మనం దేవునికి ఉపయోగపడటానికి మధ్య

494. హెబ్రి 10;25

495. యాకోబు 3;7,8

496. యేషయా 6;5

497. యేషయా 6;7

498. 1 పేతురు 3;10, సామెతలు 21;23

ఎల్లప్పుడూ ప్రత్యక్ష సంబంధం ఉంటుంది.

6) క్రమశిక్షణ కలిగిన నాలుక జీవమును ప్రేమిస్తుంది మరియు మంచి రోజులు కోసం నిరీక్షిస్తుందని తెలుసుకోండి: " జీవమును ప్రేమించి మంచి దినములు చూడగోరు వాడు చెడ్డదాని పలుకకుండ తన నాలుకను, కపటపు మాటలు చెప్పకుండ తన పెదవులను కాచుకొనవలెను.[498]

అనియంత్రిత గల నాలుక అదుపులేని అడవి గుర్రంలా ఉంటుంది, అది కంచెలను విచ్ఛిన్నం చేస్తుంది, ఆస్తిని నాశనం చేస్తుంది మరియు పండును తొక్కిపెడుతుంది. గాలికి నడిచే చుక్కాని లేని ఓడ, దాని మార్గంలో ఉన్న ప్రతి ఒక్కరినీ ప్రమాదంలో పడేస్తుంది మరియు రాళ్ళకు వ్యతిరేకంగా నడపబడుతుంది. మరియు మండుతున్న నాలుక అగ్నిని వెలిగిస్తుంది, అది సంఘము అంతటా వ్యాపిస్తుంది మరియు అనేక సంవత్సరాల విత్తుతను, సాగును మరియు పెరుగుదలను నాశనం చేస్తుంది.

దేవుని రాజ్యంలో జరిగిన చాలా నష్టం, వారి పెదవుల తలుపు వద్ద కాపలాదారుని ఉంచడంలో విఫలమైన వ్యక్తుల వల్ల జరిగింది. అయితే మనం జీవితాన్ని పూర్తి స్థాయిలో ప్రేమించి, దేవుడు మన కోసం ఆలోచించిన మంచి మరియు ఆశీర్వదకరమైన దినాలను ఆస్వాదిస్తే, ముందు జాగ్రత్తగా అన్ని జాగరూకతతో చూద్దాం! ఉదయం ఒక కాపలాదరుడిని పెట్టండి, మధ్యాహ్నం అతడిని మేల్కొలపండి మరియు రాత్రి అతనిని తనిఖీ చేయండి! దేవుని కృప ద్వారా, మీ పెదవులు ఎన్నటికీ కాపాడబడవనిగా ఉండరని నిర్ణయించండి.

తన జీవితం యొక్క ఈ ముందు ద్వారం కాపలా కాసే వ్యక్తికి మంచి రోజులు రాబోతున్నాయి. తనకు మంచి రోజులు రాబోతున్నాయి ఎందుకంటే అతని మాటల ద్వారా అతను గౌరవాన్ని స్థాపించాడు మరియు గౌరవాన్ని పొందాడు. అతని కుటుంబానికి మంచి రోజులు రాబోతున్నాయి ఎందుకంటే అతను కుటుంబ సంబంధాలను నిర్మించే మరియు బలోపేతం చేసే మాటలు మాట్లాడాడు. అతని చర్చిలో మంచి రోజులు ముందుకు వస్తాయి ఎందుకంటే అతను క్రీస్తు శరీరాన్ని ప్రోత్సహించే మరియు మెరుగుపరిచే మాటలు మాట్లాడాడు. మరియు అతని పెట్టుబడి యొక్క చివరి ఫలితం జీవమును ప్రేమించుట - దేవుని బహుమతుల యొక్క నిజమైన, స్వచ్ఛమైన ఆనందం.

## వ్యక్తిగత ప్రయాణం

నిజంగా, నాలుక మన జీవితాల చుక్కానివంటిది, మనల్ని ఒక గమ్యం లేదా మరొక గమ్యం వైపు నడిపిస్తుంది. నిజాయితీగా చెప్పాలంటే, నా వివాహం మరియు పరిచర్యలోని మొదటి దినములలో నేను అనుభవించిన కష్టాలు లేదా బాధలు సాధారణంగా నా పవిత్రత లేని నాలుక యొక్క కాపలా లేని ద్వారం గుండా నడిచాను గనుకనే (కీర్తన 141: 3 చూడండి). ఒక యువ మిషనరీగా, నా మాటలకు మరియు నా హృదయానికి మధ్య ఉన్న సంబంధాన్ని నేను గ్రహించడం ప్రారంభించిన సమయాన్ని నేను ఎప్పటికీ మర్చిపోలేను. నా ప్రియమైన స్నేహితుడితో చాలా నాటకీయమైన, బాధాకరమైన అనుభవం ద్వారా, నేను అతనిని మాటలతో తీవ్రంగా బాధపెట్టాను, యేసు యొక్క సున్నితమైన, దయగల హృదయం కోసం నా అవసరాన్ని చూడటానికి ప్రభువు నా కళ్ళు తెరిచాడు. ఇతరుల భావాలు, స్వేచ్ఛలు మరియు అభిప్రాయాల పట్ల నేను నిర్ధారణ చేసిన, బాధపెట్టిన, తారుమారు చేసిన మరియు నిర్లక్ష్యం చేసిన కొన్ని దృశ్యాలు నా మనస్సు ముందు కనిపించేలా నేను ప్రభువు ముందు ఏడ్చాను మరియు ఒప్పుకున్నాను. ఆ రోజు ప్రభువు దయతో నా హృదయాన్ని శుద్ధి చేసి,

వర్ణించలేని ఆనందంతో నా ఆత్మను నింపినప్పుడు, నా ఆధ్యాత్మిక ప్రయాణంలో ఒక మైలురాయిని చేరుకున్నట్లు నాకు తెలుసు. నేను ఒక మలుపు తిరిగానని నాకు తెలుసు, నేను ఎప్పుడూ వెనక్కి తిరగాలని కోరుకోవడంలేదు.

గలతీయులు 6: 6-8 చదవండి. ఇప్పుడు, మీ చుట్టూ ఉన్న వ్యక్తుల హృదయాలలో నాటబడిన చిన్న విత్తనాములుగా మీ మాటల గురించి ఆలోచించండి. ప్రతి మాట మంచి ఫలము లేదా చెడు ఫలాలను అందించే విత్తనం అయితే, భవిష్యత్తులో మీరు ఎలాంటి పంటను ఆశిస్తున్నారు?

కొన్ని నిమిషాలు తీసుకొని, మీ మాటలను అంచనా వేయడంలో మీకు సహాయపడమని ప్రభువుని అడగండి. ఆయన మీకు చూపించే వాటిని వ్రాయండి. మీ గుంపుతో మీ సమాధానాల గురించి మాట్లాడటానికి సంకోచించకండి.

## 2. మన ఆలోచనా జీవితం

మనం మన పరిపక్వతను, యేసుతో మన పోలికను, మన మాటల ద్వారా మాత్రమే కాకుండా, మన ఆలోచనల ద్వారా కూడా మనం కొలవవచ్చు. మనం ఆలోచిస్తున్నామో, లేదా మనం దేనిపైనే ఉంటున్నామో

అదే మనము![499] మన మనసులో వెళ్ళే ప్రతీ ఆలోచన మనము కాదు, కానీ మనం నివసించడానికి ఎంచుకున్న ప్రతి ఆలోచన, మనల్ని మనం నియంత్రించడానికి అనుమతించే ప్రతి ఆలోచన. మార్టిన్ లూథర్ చెప్పినట్లుగా, "మీరు మీ తలపై పక్షులు ఎగురాకుండా వుంచలేరు,  కానీ మీరు వాటిని మీ జుట్టులో గూడు కట్టకుండా కాపాడుకోవచ్చు."

## A. రోజువారీ జీవితంలో మరియు మన సంబంధాలలో మన ఆలోచన జీవితము యొక్క ప్రభావము

ఒక యువ మిషనరీగా ప్రభువు నా హృదయంలో మాట్లాడినప్పుడు మరియు "కుమారుడా , నువ్వు కోపిష్టివి" అని చెప్పిన రోజు నాకు బాగా గుర్తుంది. నేను సంస్కృతిక, అలాగే పరిచర్యలో సమస్యలతో కొన్ని నిరాశలతో వున్నాను, మరియు ప్రేమ కంటే చికాకుతో భోదిస్తూ మరియు నడిపిస్తున్నానని గుర్తించాను. నా భక్తిపూర్వక సమయంలో ఒకరోజు ఉదయం, "ఒక వ్యక్తి తన హృదయంలో ఏమి ఆలోచిస్తున్నాడో, అలాగే అతను కూడా" అని నేను ఆ దోషపూరిత పదాలను చదివాను. ఈ మాటలతో పరిశుద్ధాత్మ నా హృదయాన్ని గుచ్చాడు. కానీ నేను వాదించాను, "ప్రభూ, నేను కోపంతో ఉన్న వ్యక్తిని కాదుబీ నేను మిషనరీ!" దేవుడు ప్రతిస్పందనగా ఈ మాట  చెప్పినట్లు నేను విన్నాను, "సరే, నా కుమారుడా, నువ్వు కోపంగా ఉన్న మిషనరీ!" నేను గట్టిగా నవ్వాను! ఆయన నన్ను ఏ బిరుదు లేదా స్థానం వెనుక దాచనివ్వడు. ఒప్పుకోలు ప్రక్షాళనము మరియు స్వేచ్ఛను తెచ్చింది.

మీరు మరొక వ్యక్తి పట్ల కోపంతో, పగతో కూడిన ఆలోచనలను కలిగి ఉండటానికి శోదించబడ్డారా? మీరు ఆందోళన మరియు భయంతో బాధపడుతున్నారా? మీరు కొన్నిసార్లు రహస్య స్వీయ-విధ్వంసక ఆలోచనలతో కుస్తీ పడుతున్నారా? మోహపూరిత ఆలోచనలు మిమ్మల్ని ఓడించడానికి కారణమవుతున్నాయా?

---

499. సామెతలు 23;7

500. Keith drury, Soul shaper ( Indianpolis,IN< wesleyan Publishing House of the Wesleyan Church, 2013)167.168

501. Ibid,165.

ఆశ ఉంది, కానీ అది అంత సులభం కాదు! రెండు వందల సంవత్సరాల క్రితం జాన్ వెస్లీ బోధించాడు, "ఆత్మ మరియు శరీరం మనిషిని చేస్తాయిబీ కానీ ఆత్మ మరియు క్రమశిక్షణ క్రైస్తవుడిని చేస్తుంది." కోరిక, ప్రతికూల, స్వీయ-విధ్వంసక ఆలోచనలపై విజయం వ్యక్తిగత క్రమశిక్షణ ద్వారా, కృప ద్వారా కలుగుతుంది. మీరు ఆలోచించే విధానాన్ని మార్చుకోవచ్చు.

విజయవంతమైన ఆలోచనా జీవితం చాలా ముఖ్యం ఎందుకంటే మనం ఆలోచిస్తూనట్లుగా మనం మారతాము. "మనం సానుకూలంగా, ఉల్లాసంగా, ఆరోగ్యంగా ఆలోచిస్తే, చివరకు మనం సానుకూలంగా, ఉల్లాసంగా, ఆరోగ్యంగా ఉండే వ్యక్తులం అవుతాము. మనం దిగులుగా, ప్రతికూలంగా, అనారోగ్యంగా ఆలోచిస్తే, మనం దిగులుగా, ప్రతికూలంగా, అనారోగ్యంగా మారుతాం... ఆలోచనలు క్రియలకు దారితీస్తాయి."[500]

మన ఆలోచనా జీవితం విషయానికి వస్తే, చాలామంది ఎదుర్కొనే గొప్ప యుద్ధాలలో ఒకటి కామంతో యుద్ధం. "కామం ఉద్దేశపూర్వకంగా పాపాత్మకమైన, ఇంద్రియాలకు సంబంధించిన ఆలోచనలపై నివసిస్తుంది. ఇవి మన మనస్సులోని అడవి గుర్రాలు, అవి గుర్తించబడాలి, బంధించబడాలి మరియు క్రీస్తుకు విధేయులుగా ఉంచబడాలి."[501] వారు నిర్దోషులు కాదు, కానీ వ్యసనపరుడును మరియు విధ్వంసకరమైన వాడును.[502] మనము వాటిని ఎలా భందించాలి.

.

## B. స్వచ్ఛమైన జీవిత ఆలోచనలకు ఆచరణాత్మక క్రమశిక్షణలు

1. నిన్ను గూర్చి జాగ్రత్తగా వుండుము:[503]

నిన్నుగూర్చియు నీ బోధను గూర్చియు జాగ్రత్త కలిగియుండుము. టెంప్టేషన్ బలంగా ఎప్పుడు వుంటుందో తెలుసుకోండి. మీరు ఎప్పుడు ప్రలోభాలకు గురవుతారో తెలుసుకోండి. మరియు మీ జీవితంలో రక్షణగోడను నిర్మించండి. నేను యువన పాస్టర్‌గా ఉన్నప్పుడు, చార్లెస్ స్పర్జన్ రాసిన "లెక్చర్స్ టు మై స్టూడెంట్స్" చదివినట్లు నాకు గుర్తుంది. "మూర్ఛపోవడం" అనే అధ్యాయాలలో, అతను ఆధ్యాత్మిక నాయకులకు పరిచర్యలో వచ్చె విజయం, అలసట లేదా సంఘర్షణ సమయాలను అనుసరించే శోధనల పట్ల జాగ్రత్త వహించమని బోధిస్తాడు. ఇది నాకు గట్టి సలహా. శోధననుండి బయట పడవేసే కొన్ని కార్యక్రమాలు ఎ.కా.వా.ఎ.[504]ను ఉ పయోగిస్తాయిమ అవి శోధన నుండి బయటపడిన వ్యక్తులకు శోధన పట్ల అప్రమత్తంగా ఉండడంలో సహాయపడతాయి.

**ఎ - ఆకలి / కా - కోపం / వా - ఒంటరి / ఎ - అలసట**

మనము ఆప్యాయత కోసం ఆకలితో ఉన్నప్పుడు లేదా ఆహారం కోసం ఆకలితో ఉన్నప్పుడు, మనముకు అన్యాయము చేసేరానిభావించినప్పుడు, మనం ఒంటరిగా ఉన్నప్పుడు, మరియు మనం మానసికంగా, ఆధ్యాత్మికంగా మరియు శారీరకంగా అలసిపోయినప్పుడు ఎక్కువ హాని కలిగే అవకాశము ఉంది. మన అత్యంత హానికరమైన క్షణాల్లో సాతాను మనల్ని సద్వినియోగం చేసుకోవడానికి ఇష్టపడతాడు. ఒక రక్షణ కవచమును ఏర్పాటు చేయండి. దేవునికి దగ్గరవ్వండి మరియు సాతాను వ్యూహాల పట్ల జాగ్రత్త వహించండి. "నిబ్బరమైన బుద్ధిగలవారై మెలకువగా ఉండుడి. మీ విరోధియైన అపవాది గర్జించు సింహమువలె ఎవరిని

---

502. Ibid,164-165

503. 1 తిమోతి 4;18

504. http://bradfordhealth.com/ halt-hunger-anger- loneliness-tiredness/

505. 1 పేతురు 5:8

506. తితు 2:11,12

507. గలతీ 5:23

మింగుదునా అని వెదకుచు తిరుగుచున్నాడ.“[505]

2) దేవుని కృప ద్వారా “లేదు” అని చెప్పడం నేర్చుకోండి: “ఏలయనగా సమస్త మనుష్యులకు రక్షణకరమైన దేవుని కృప ప్రత్యక్షమై మనము భక్తిహీనతను, ఇహలోక సంబంధమైన దురాశలను విసర్జించి (“కాదు”అని చెప్పండి), శుభప్రదమైన నిరీక్షణ నిమిత్తము అనగా మహా దేవుడును మన రక్షకుడునైన యేసుక్రీస్తు మహిమ యొక్క ప్రత్యక్షత కొరకు ఎదురుచూచుచు, ఈ లోకములో స్వస్థబుద్ధితోను నీతితోను, భక్తితోను బ్రదుకుచుండవలెన,.‘[506]

కృప మనకు ఆశానిగ్రహమును నేర్పుతుంది.“నా ఆలోచనలపై నాకు నియంత్రణ లేదు” అని ఏ క్రైస్తవుడూ చెప్పడు. పరిశుద్ధాత్మ ద్వారా మన హృదయంలో పని చేసే దేవుని రక్షింణ దయ, ప్రతి క్రైస్తవుడిని “భక్తిహీనత మరియు లోకపు అభిరుచులను” విసర్జించడానికి వీలు కల్పిస్తుంది. మీలోని పరిశుద్ధాత్మ ఆశానిగ్రహము యొక్క ఆత్మ.[507] దేవుని కృప ద్వారా, మనము లొంగిపోవలసిన అవసరం లేదు. దీనిని నమ్మండి. ఈ క్షణం క్షణం లెక్కించండి. అనుచిత ఆలోచనలకు “లేదు!” అని చెప్పడం అభ్యాసము చేయండి.

శరీరసంబంధమైన ఆలోచనలను ఏది రేకెత్తిస్తుందో తెలుసుకోండి. మీకు ఇబ్బంది కలిగించేది ఏమిటో తెలుసుకోండి. దాన్ని మీ జీవితం నుండి కత్తిరించండి. మరణశిక్ష విధించండి! ఇది చాలా కఠినమైనదిగా అనిపిస్తే, దాన్ని నా నుండి తీసుకోకండి, యేసు నుండి తీసుకోండి. మోహపూరిత ఆలోచనల సందర్భంలో, ఆయన ఇలా అన్నాడు: “నీ కుడికన్ను నిన్ను అభ్యంతర పరచినయెడల దాని పెరికి నీయొద్దనుండి పారవేయుము. నీ దేహ మంతయు నరకములో పడవేయబడకుండ నీ అవయవములలో నొకటి నశించుట నీకు ప్రయోజనకరము గదా.”[508]

మీరు పరిశుద్ధత గురించి ఇంత ఆసక్తిగా ఉన్నారా? మీ మనస్సును మరియు దేవుని పట్ల మీ ప్రేమను కాపాడుకోవడానికి మీరు బాధాకరమైన, అసౌకర్య త్యాగాలు చేయడానికి సిద్ధంగా ఉన్నారా? చాలాకాలం బైబిల్ కళాశాల అధ్యక్షుడిగా ఉన్న, డాక్టర్ మైఖేల్ అవేరి, ఒప్పుకోలు చేయడానికి తన కార్యాలయానికి వచ్చిన ఒక యువకుడి కథను చెప్పాడు. ఆ యవ్వనస్తుడు అశ్లీల వెబ్‌సైట్‌లను సందర్శిస్తున్నాడని, ప్రెసిడెంట్ అవేరి తనను క్షమించమని మరియు స్వచ్ఛతకు జవాబుదారీగా ఉండాలని కోరుకున్నాడు. అతడు చాలా నిజాయితీగా, చాలా విరిగిపోయినట్లు కనిపించాడు. కొన్ని వారాల తర్వాత అదే యువకుడు మళ్లీ అదే ఒప్పుకోలుతో వచ్చాడు. మరియు కొన్ని వారాల తరువాత, మళ్ళీ. చివరగా, ప్రెసిడెంట్ అవేరి ఆ యువకుడి కళ్లలోకి చూసి అతడిని పరీక్షించాడు. “నీకు స్వచ్ఛత కావాలని నేను అనుకుంటున్నాను, కాని నాకు ఖచ్చితంగా తెలియదు. నీ కంప్యూటర్ నిన్ను మళ్లీ పాపానికి గురిచేస్తే, నీవు దానిని ఇచ్చేయడానికి, విక్రయించడానికి, లేదా దానిని ముక్కలుగా విడగొట్టతానని ఈ రోజు నీవు తీర్మానము చేయడానికి సిద్ధంగా ఉన్నావా? అప్పుడు ఆ యువకుడు అలా చేయటానికి మార్గం లేదని చెప్పాడు. అది చాలా పెద్ద త్యాగం అవుతుంది. పాఠశాలకు కంప్యూటర్ అవసరమని చెప్పాడు. అయితే నీవు స్వచ్ఛత గురించి ఇంకా సీరియస్‌గా లేరు! “అని అవేరి చెప్పారు.

ఆధ్యాత్మిక ఆనందం కోసం రక్షణ గోడను నిర్మించడానికి మరియు కొన్ని సౌకర్యాలను కోల్పోవడానికి

---

508. మత్తయి 5:28,29

509. 1 పేతురు 2;11

ఇష్టపడని వారు నిజంగా స్వచ్ఛతను కోరుకోరు. యోబు సాక్ష్యమిస్తూ, " నేను నా కన్నులతో నిబంధన చేసికొంటిని కన్యకను నేనేలాగు చూచుదును? " ఇది విజయానికి దారితీసే నిర్ణయాత్మకతకు నిదర్శనం.

3) జారత్వము నుండి పారిపో మరియు నిజమైన ఆనందాన్ని వెంటాడు: " యవనేచ్ఛలనుండి పారిపొమ్ము."[509]

కామం ఆకలితో ఉన్న సింహం లాంటిది. మీ మనస్సు యొక్క తలుపులో దాని పంజా పాదాన్ని పెట్టనివ్వవద్దు. ఒకసారి మీరు మీ మనస్సు యొక్క తలుపు తెరిచిన తర్వాత, సింహం (కామం) ఆకలిని క్షణక్షణం సంతృప్తిపరిచే వరకు మ్రింగివేస్తుంది. మరియు అతను ఎప్పటికీ తనంతట తానుగా వదలివేయలేడు. పౌలు తిమోతికి నిజంగా పరిశుద్ధముగా ఉండాలనుకుంటే, అతను తప్పనిసరిగా యవ్వనేచ్ఛల నుండి పారిపోవాలని చెబుతున్నాడు. దేవుడు నిషేధించిన దానితో అతడు తనను తాను సమర్థించకూడదు లేదా సంతోషపెట్టకూడదు.

మీరు పవిత్రంగా ఉండాలనుకుంటే ప్రలోభాలకు కారణమయ్యే కార్యక్రమాలు చూడకండి, పుస్తకాలు చదవకండి లేదా ఇంటర్నెట్ సైట్‌లను సందర్శించకండి. మీ శరీరాన్ని ఆకర్షించే స్థలాల నుండి మరియు మీకు తెలిసిన వ్యక్తులనుండి పారిపోండి. మరొక వైపు ఉన్నదానిపై మీకు ఎంత ఆసక్తి ఉన్నా, శోధనలకు తలుపు తెరవవద్దు. మీరు విజేతగా ఉండాలనుకుంటే, యోసేపు చేసినట్లుగానే మీరు తప్పక చేయాలి మరియు శోధన యొక్క విజ్ఞప్తి తరమండి. దీన్ని అలవాటుగా మార్చుకోండి!

4) దేవుడిలో సంతోషాన్ని కొనసాగించండి: "పవిత్ర హృదయులై ప్రభువునకు ప్రార్థన చేయువారితోకూడ నీతిని విశ్వాసమును ప్రేమను సమాధానమును వెంటాడుము."[510]

నాకు హద్దులు లేని విషయాల పట్ల నా అభిరుచిని కోల్పోవటానికి నేను కనుగొన్న అత్యుత్తమ మార్గం పరలోకపు, శాశ్వతమైన విషయాల ఆనందాలను మరియు సంతోషాలను అధిగమించడం. దేవుని సన్నిధిలో గడిపే ఒక క్షణము పాపభరితమైన ఆనందాలను నీరసంగాచేస్తాయి. నీతిని అనుసరించకుండా జరత్వమునుండి నుండి పారిపోవడం వలన ఎప్పటికీ జారత్వముకు దూరంగా ఉండలేము. విజయవంతమైన పురుషులు మరియు మహిళలు నీతిని వెంబడించే వారు - వారి హృదయాలను మరియు మనస్సులను దేవునితో వారి నడకను బలోపేతం చేసే మరియు దేవుని పట్ల వారి ఆనందాన్ని పెంచే విషయాలతో నింపారు! వారు దేవునితో సహవాసాన్ని ఆస్వాదిస్తారు, ఆరోగ్యకరమైన సాన్నిహిత్యాన్ని పెంపొందించుకుంటారు, మంచి పుస్తకాలు చదువుతారు, దేవుడు ఇచ్చిన ప్రతిభను అభివృద్ధి చేస్తారు మరియు ఉపయోగించుకుంటారు మరియు దేవుని రాజ్యాన్ని నిర్మిస్తారు. వారు తమ మనస్సు కాలిగా ఉండటానికి అనుమతించరు. కాలి మనస్సు దెయ్యము యొక్క ఆట స్థలం అని వారికి తెలుసు!

5) ప్రతి ఆలోచనను దేవుని వాక్యాముతో బందీగా తీసుకోండి: " మా యుద్ధోపకరణములు శరీరసంబంధమైనవి కావుగాని, దేవుని యెదుట దుర్గములను పడద్రోయజాలినంత బలముకలవై యున్నవి.

---

510. 2 తిమోతీ 2;22

511. 2 కొరింధి 10;4,5

512. ఆదికాండం 2;17

మేము వితర్కములను, దేవునిగూర్చిన జ్ఞానమును అడ్డగించు ప్రతి ఆటంకమును పడద్రోసి, ప్రతి ఆలోచనను క్రీస్తుకు లోబడునట్లు చెరపట్టి మీరు సంపూర్ణ విధేయతను కనుపరచినప్పుడు సమస్తమైన అవి ధేయతకు ప్రతిదండనచేయ సిద్ధపడి యున్నాము.[511]

ప్రతి ఆలోచనను దేవుని వాక్యానికి బానిసగా చేయడమే విజయానికి కీలకం. లైంగిక శోధనలను అధిగమించడానికి పురుషులకు సహాయపడటానికి స్టీఫెన్ ఆర్టర్‌బర్న్ మరియు ఫ్రెడ్ స్టోకర్ వరుస పుస్తకాలు రాశారు. వారు పురుషులకు నేర్పించే ఆచరణాత్మక విషయాలలో ఒకటి "కళ్ళు త్రిప్పుకోవడం" అనే క్రమశిక్షణను నేర్చుకోవడం. మరో మాటలో చెప్పాలంటే, "నిషిద్ధమైన ఫలము" నుండి త్వరగా దూరంగా చూసే క్రమశిక్షణను ఆచరించండి.[512] ఇది శక్తివంతమైన, జీవితాన్ని మార్చే క్రమశిక్షణ కావచ్చు. కానీ బైబిల్ సత్యాన్ని నిరంతరం ధృవీకరించడానికి మనస్సు శిక్షణ లేకుండా కళ్ళను త్రిప్పుకొనే క్రమశిక్షణ ద్వారా పూర్తి కాదని కూడా వారు చెప్పారు: "నాకు నా స్వంత హక్కులు లేవు", "నేను వెలయిచ్చే కొనబడ్డాను", "నేను దేవునికి ప్రేమ-బానిసను."

> బంధకము నుండి పూర్తిగా బయటపడాలంటే, మీరు కళ్ళు త్రిప్పడము ద్వారా ఆగిపోలేరు ... మీరు రెండవ తలుపు ద్వారా మరొక అడుగు వేయాలి, ఇది యేసులా ఆలోచించడానికి దేవుని వాక్యం ద్వారా రూపాంతరం చెందాలి ....
> యేసు ఎలా ఆలోచించాడు? హక్కులు లేని సేవకుడిలా. ఆయన తన తండ్రి కొరకు నీతిని ప్రేమించాడు మరియు దుష్టత్వాన్ని ద్వేషించాడు (హెబ్రీయులు 1:9 చూడండి) మరియు సేవకుడిగా మారడానికి అతను తన హక్కులను వదులుకోవాలని ఎంచుకున్నాడు, అది తన తండ్రి కోసం మమ్మల్ని ధరతో కొనుగోలు చేస్తుంది.
>
> మరియు ఇప్పుడు మనము వెల్లయిచ్చి కొనబడ్డాము, మనం యేసులాగ ఆలోచించాలి. మనము ఇకపై మన స్వంతం కాదు, మరియు అయనకు బయట మనకు స్వంత హక్కులు లేవు .... "జారత్వమునకు దూరముగా పారిపోవుడి... మీరు మీ సొత్తు కారు విలువపెట్టి కొనబడినవారు గనుక మీ దేహముతో దేవుని మహిమపరచుడి. "(1 కొరింథీయులు 6: 18-20).

లైంగిక స్వచ్ఛత కోసమైన నా పోరాటంలో, నేను ఈ వచనమునుబాగా ధ్యానము చేసాను, చివరికి ఇది నా మనస్సును పూర్తిగా మార్చింది:

**మీరు దానిని దానిని చూడటానికి లేదా దాని గురించి ఆలోచించడానికి హక్కు లేదు. మీకు అధికారం లేదు.**

ఇలా ఆలోచించడానికి మీ మనస్సు నిజంగా రూపాంతరం చెందినప్పుడు, శోధన యొక్క మరణమును మీరు అనుభవిస్తారు.[513]

మీకు స్వచ్ఛమైన ఆలోచనా జీవితం కావాలంటేబీ దేవుడు, పాపం, మీ గురించి మరియు దేవుని

513. Stephen arterburn, Fred stoeker, Every Man's challange ( Colorado Springs; Water Brook press 2004),53,54

514. కీర్తనలు 1;2

515. 1 తిమోతి 5;2

వాక్యానికి విధేయత చూపని ఇతర వ్యక్తుల గురించి ప్రతి అవాంఛనీయ ఆలోచనను సంగ్రహించండి. పగలు మరియు రాత్రి వాక్యమును ధ్యానించండి.[514] మీరు క్రీస్తులో ఎవరు, మరియు మీరు ఎవరికి చెందినవారో అది మీకు బోధించనివ్వండి. మీరు వాక్యములో ఎంత లీనమౌతారో, అంతగా మీరు లైంగికత గురించి సరిగ్గా ఆలోచిస్తారు. బహుశా మీరు అవమానమును అనుభవించారు. బహుశా క్రైస్తవ వ్యక్తిగా కూడా మీరు స్వలింగ ఆకర్షణతో పోరాడుతున్నారు, ఇది నేటి ప్రపంచంలో అసాధారణమైనది కాదు. దేవుని వాక్యంలో మిమ్మల్ని మీరు సంతృప్తి పరచుకోండి మరియు ప్రతి ఆలోచనను బందీగా తీసుకోండి.

పురుషులారా, ఇతరుల గురించి ఫాంటసీ లేదా స్వీయ-సంతృప్తి కోసం ఉపయోగింబడే వస్తువులుగా కాకుండా, దేవుని స్వరూపంలో తయారు చేయబడిన వ్యక్తులుగా, దేవుడి ద్వారా ప్రేమించబడిన మరియు వారి కోసం దేవుడు తన ఏకైక కుమారుడిని పంపినట్లుగా వారి కోసం ఆలోచించడం అలవాటు చేసుకోండి. పరిశుద్ధాత్మ ద్వారా, మర్యాదకు మరియు గౌరవానికి అర్హులైన పురుషులు మరియు మహిళలుగా శాశ్వతమైన విలువైన వ్యక్తులుగా భావించడానికి మిమ్మల్ని మీరు శిక్షణ పొందండి.

"అక్కచెల్లెండ్రని పూర్ణపవిత్రతతో యౌవన స్త్రీలను హెచ్చరించుము." అని పౌలు తిమోతికి చెప్పాడు."[515] దేవుడి కృప ద్వారా ఈ విధంగా ఆలోచించడానికి మీకు శిక్షణ ఇవ్వండి అప్పుడు మీరు గొప్ప పరివర్తనను అనుభవిస్తారు.

6) ఒప్పుకోను అభ్యాసము చేయండి మరియు జవాబుదారీగా మారండి: " మీ పాపములను ఒకనితోనొకడు ఒప్పుకొనుడిబీ మీరు స్వస్థతపొందునట్లు ఒకనికొరకు ఒకడు ప్రార్థనచేయుడి. నీతిమంతుని విజ్ఞాపన మనఃపూర్వకమైనదై బహు బలము గలదై యుండును."[516]

మీరు మీ ఆలోచనా జీవితంలో కష్టపడుతుంటే, ఒప్పుకోలు యొక్క వినయపూర్వకమైన చర్యలో స్వస్థత చేసే శక్తి ఉందని నేను సాక్ష్యమివ్వగలను. మేము నలిగిపోవుటను గురించి పాఠంలో బోధించినట్లుగా, అహంకారం కృపకు గొప్ప ఆటంకం. కానీ విరిగిన మరియు నలిగిన హృదయానికి దేవుడు ప్రతిస్పందిస్తాడు. ఇది నా కథ.

దాదాపు ఇరవై సంవత్సరాల క్రితం, మా కుమారుడు జెస్సీ (అప్పటికి 4 సంవత్సరాలు) క్యాన్సర్‌తో (కళ్ల) బాధపడుతున్నప్పుడు, నేను ఏడు రోజుల ఉపవాసం చేయాలని నిర్ణయించుకున్నాను. నా చిన్నారి అబ్బాయిని దేవుడు సస్థతపరచకుండా మా అవిశ్వాసం అడ్డుకుంటుందని నా భార్య బెకీ మరియు నేను ఆందోళన చెందాము. కొంతమంది మంచి ఉద్దేశ్యమున్న క్రైస్తవ స్నేహితులు దీనిని సూచించారు. మా హృదయాలు గాయపడ్డాయి. మేము చాలా ఇబ్బంది పడ్డాము. దేవుడు మరియు అతని మాట మాత్రమే సమాధానం అని మాకు తెలుసు. మేము ఆయనను వెతుకుతాము. మా హృదయాలు విశ్రాంతి తీసుకునే వరకు మేము అతని ఇష్టాన్ని కోరుకుంటాము. ఈ ఉపవాస సమయంలో, ప్రభువు నన్ను(బెకీ కూడా) అద్భుతమైన రీతిలో కలుసుకున్నాడు. ఆయన జెస్సీ మరియు మా కుటుంబం కోసం తన సంరక్షణ గురించి నాకు హామీ ఇచ్చాడు. మరియు, ఆయన చిత్తంలో మాకు పూర్తి విశ్రాంతి ఇచ్చారు.

కానీ ఈ ఉపవాసంలో, నేను ఊహించని విధంగా దేవుడు నన్ను విడిపించాడు. ఆరవ దినము సాయంత్రం నేను నా పిల్లలకు బైబిల్ కథ చదువుతున్నప్పుడు, పరిశుద్ధాత్మ నా హృదయంలో నేను విన్నంత

516. యాకోబు 5;17

స్పష్టంగా మాట్లాడింది. ఆయన స్వరము ఒక శక్తివంతమైన మరియు పూర్తిగా ఊహించని ఆలోచనగా వచ్చింది - కేవలం ఒక ఆలోచన కాదు, స్వేచ్ఛకు ఆహ్వానం: మీరు ఒప్పుకుంటే ... మీ క్రైస్తవ జీవితమంతా అప్పుడప్పుడు మిమ్మల్ని బాధపెడుతున్న భాద నుండి, నేను నిన్ను విడిపిస్తాను. నేను ఎవరితో ఒప్పుకోవాలో నాకు తెలుసు. నేను ఆశ్చర్యపోయాను మరియు, ఒక క్షణం, భయపడ్డాను. నేను దాని గురించి మాట్లాడలేను అని నేను అనుకున్నాను. అది అవమానకరమైనది! కానీ తరువాతి క్షణంలో, నా హృదయం అవును అని చెప్పడం నేను కనుగొన్నాను! ఈ స్వరం చాలా ప్రేమతో వచ్చింది, నేను స్వేచ్ఛగా ఉండాలని కోరుకున్నాను.

మరుసటి రోజు నేను నా విశ్వసనీయ స్నేహితుడితో కలిసి కూర్చున్నాను మరియు నేను మరియు దేవుడు తప్ప ఎవరూ చూడలేని లోపల నేను దాచిపెట్టిన ప్రతిదాన్ని ఒప్పుకున్నాను. నేను పాపంలో జీవించలేదుబీ కానీ నేను ఎప్పుడూ నా హృదయాన్ని తెరవలేదు మరియు నా వైఫల్యాన్ని బహిరంగంగా తీసుకురాలేదు, అది నాపై తన పట్టును పూర్తిగా కోల్పోలేదు. ఎప్పటికప్పుడు నేను పడిపోతున్నాను. ఒప్పుకోలు యొక్క క్షణము నుండి నాలో సస్థత మరియు స్వేచ్ఛ ప్రక్రియ ప్రారంభమైనది. ఆ క్షణం నుండి, ఒప్పుకోలు మరియు జవాబుదారీతనం అనేది నాలో పరివర్తన ప్రక్రియను కొనసాగించడానికి ప్రభువు ఉపయోగించిన అలవాటుగా మారింది. నేను నేర్చుకున్న ఒక విషయం ఏమిటంటే, శోధనను ఎప్పుడు బహిరంగ ప్రదేశంలోకి తీసుకువచ్చినప్పుడు దాని పట్టును కోల్పోతుంది.

మీరు మీ ఆలోచనా జీవితంలో కష్టపడుతుంటే, మీరు మోసపూరిత ఆలోచనలతో లేదా మరేదైనా అపవిత్రతతో పోరాడుతుంటే, ఆత్మతో నిండిన స్నేహితుడిని లేదా గురువును కనుగొనమని నేను మీకు సవాలు చేస్తున్నానుబీ మీ అవసరాన్ని వారితో పంచుకోండిబీ మరియు వారు మీ కోసం ప్రార్థించనివ్వండి. మరియు మిమ్మల్ని మీరు క్రమం తప్పకుండా జవాబుదారీగా చేసుకోండి. ఒప్పుకోలు మరియు జవాబుదారీతనము యొక్క సాధనలో శక్తి ఉంది. కానీ ఇతర సలహాలను కూడా మర్చిపోవద్దు. మీరు ఇంకా మెలకువగా ఉండాలి, ఇంకా పారిపోవలసి ఉంటుంది, ధర్మాన్ని అనుసరించుటకు ఇంకా ''లేదు'' అని చెప్పాలి, ఇంకా ప్రతి ఆలోచనను బందీగా తీసుకోవాలి.

? స్వచ్ఛమైన ఆలోచనా జీవితం కోసం ఏ ఆచరణాత్మక క్రమశిక్షణలు వారిని ఎక్కువగా ప్రభావితం చేశాయనే దాని గురించి మాట్లాడమని మీ గుంపులోని ఇద్దరు లేదా ముగ్గురు వ్యక్తులను అడగండి. ఎందుకు?

కీత్ డ్రూరీ నుండి ఒక చివరి ఆలోచన:

మీరు తప్పక ప్రయత్నించినప్పటికీ, మీరు కష్టపడటం ద్వారా (కామం) పూర్తిగా ఓడించలేరు. మీరు తప్పనిసరిగా పని చేసినప్పటికీ, కష్టపడి పని చేయడం ద్వారా ఈ అతుక్కుపోయే అలవాటును మీరు ఎప్పటికీ ఓడించలేరు. మనస్సు యొక్క ఈ దురాత్మను యేసు మాత్రమే బంధించగలడు. ఈ దొంగలను మీ హృదయమనే మందిరం నుండి తరిమికొట్టగలిగేది దేవుని కుమారుడు మాత్రమే. దేవుడు నిన్ను విడిపించగలడు. మరియు మీరు అతన్ని అనుమతించినట్లయితే ఆయన చేస్తాడు.[517]

517. Drury, 173.

**తదుపరి తరగతి సమావేశం కోసం పాఠం అసైన్‌మెంట్‌లు**

1. పరిశుద్ధాత్మను అంతర్దృష్టి కోసం అడగడం, లేఖన సూచనలతో సహా ఈ పాఠాన్ని సమీక్షించడానికి ఈ వారం కనీసం ముప్పై నిమిషాలు కేటాయించండి.

2. మీ జీవితంలో చేయవలసిన నిర్దిష్టమైన మార్పులను మీ జర్నల్‌లో రికార్డ్ చేయండి, ఎందుకంటే ప్రభువు వాటిని మీకు తెలియజేస్తాడు.

3. మీ రోజువారీ భక్తి సమయంలో కనీసం ఒక కీర్తనను ధ్యానం చేయండి మరియు కీర్తనకర్త దేవుని స్వభావం మరియు స్వభావం గురించి ఏమి చెబుతున్నారో మీ పత్రికలో రికార్డ్ చేయండి.

4. ఈ పాఠం ఆధారంగా ఆధ్యాత్మిక పరివర్తన మరియు ఎదుగుదల కోసం వ్యక్తిగత ప్రార్థనను మీ జర్నల్‌లో రికార్డ్ చేయండి.

5. మీ రోజువారీ ప్రైవేట్ ప్రార్థనలో డాక్టర్ బ్రౌన్ డైలీ ప్రార్థన గైడ్‌ని ఉపయోగించి ప్రాక్టీస్ చేయండి.

లోతైన విశ్లేషనకొరకు

**పాఠం 11 పై పరీక్ష**

1. ఈ పాఠంలో వ్యక్తిగత క్రమశిక్షణకు ఇచ్చిన నిర్వచనం ఏమిటి?

2. క్రైస్తవునికి వ్యక్తిగత క్రమశిక్షణ ముఖ్యం కావడానికి రెండు కారణాలు ఏమిటి?

3. పదకొండవ పాఠంలో పేర్కొన్న రెండు వ్యక్తిగత విభాగాలు ఏమిటి? 4. యాకోబు ప్రకారం "పరిపూర్ణమైన వ్యక్తి" ఎవరు?

5. నాలుకను నియంత్రించడానికి, సూచనలతో మూడు ఆచరణాత్మక సలహాలు ఇవ్వండి.

6. స్వచ్ఛమైన ఆలోచనా జీవితం కోసం నాలుగు ఆచరణాత్మక సూచనలను పేర్కొనండి.

# పాఠం 12

## వ్యక్తిగత క్రమశిక్షణలు

### ఆకలి, సమయం, స్వభావం మరియు వ్యక్తిగత నమ్మకాలు

**పాఠ సమీక్ష**

11వ పాఠంలో నేర్చుకున్న వ్యక్తిగత క్రమశిక్షణలను సమీక్షించండి.

**పాఠము యొక్క లక్ష్యాలు:**

ఈ పాఠం ముగిసే సమయానికి, విద్యార్థి తప్పక:

1. క్రీస్తు స్వరూపములోనికి మారుటకు వ్యక్తిగత క్రమశిక్షణ యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకోవాలి
2. అతని / ఆమె యొక్క ఆకలి, సమయం మరియు స్వభావములకు ఎలా శిక్షణ ఇవ్వాలి మరియు ఈ విభాగాలను ఎలా ఆచరణలో పెట్టాలి అను దానిపై మరింత ఆచరణాత్మక అవగాహన కలిగియుండాలి
3. వ్యక్తిగత నమ్మకాలను అభివృధిపరచడములో ఉన్న ప్రాముఖ్యతను తెలుసుకోండి.

**జీవితములో కొని ఘటనలు**

ఈ కోర్సు మీద పనిచేస్తున్నపుడు, నేను ఒక పెద్ద పాస్టర్ గారితో సహవాసమును కలిగియుండుటను ఆనందిచాను. మా సంభాషణలో, అతను తన జీవితాంతలోను మరియు పరిచర్యలోను తనకున్న గొప్ప సమస్య బద్ధకం అని ఒప్పుకున్నాడు. "నేను ఎక్కువగా నిద్రపోవటానికి మరియు చాలా తక్కువ సమయము ప్రార్థన చేయటానికి శోదించబడ్డాను ! నేను నిరుత్సాహపడినప్పుడు లేదా విసుగు చెందినప్పుడు ప్రార్థన లేదా అధ్యయనం చేయకుండా అవసరమైనదాని కంటే ఎక్కువ సమయం నిద్రపోయేవాడిని" అని అతను ఒప్పుకున్నాడు. శుభవార్త ఏమిటంటే, నా స్నేహితుడు ఇంకా ప్రభువు అతనిని మార్చడానికి అంగీకరిస్తున్నాడు. ఒక సాయంత్రం, మా సంభాషణ తర్వాత, తాను ఒక ప్రార్థించే వ్యక్తి కావాలనే తన ఉద్దేశమును తన సమాజముకు తెలియజేసాడు. ఈ నిర్ణయాన్ని కొనసాగించడం అంత సులువు కాదని, కాని పరిశుద్ధాత్మ దేవునిచే అరంభించబడిన వ్యక్తిగత క్రమశిక్షణ చాలా అవసరము అని గ్రహించాడు.

మేము ఒకప్పుడు శిష్యునిగా చేయుటకు ప్రయత్నించిన ఒక యవ్వన తల్లి ఆధ్యాత్మికంగా చాలా అస్థిరంగా వుండేది. ఆమెకు దేవుని కోసం నిజమైన తృష్ణ కలిగి వుండేది, కానీ వ్యక్తిగత క్రమశిక్షణ లేమి తనకు మరియు ఆమె కుటుంబానికి చాలా ధుఖాన్ని కలిగించింది. ఆమె బట్టలు ఉతికే సమయానికి బట్టలు ఎక్కువైపోయేవి, సింకులో గిన్నెలు నిండి పోయేవి. ఆమె ఆత్మీయ జీవితము కుడా స్థిరముగా లేదు. మంచి పదార్థములు తినకపోవడంవల్ల

మరియు వ్యాయామము చేయకపోవడం వలన ఆమె అనారోగ్యంగా ఉండేది. ఆమె తన భర్తను మరియు పిల్లలను పట్టించుకునేది కాదు.

వ్యక్తిగత క్రమశిక్షణ లేకపోవడం వలన తన ఆత్మీయ జీవితము అసంతృప్తిగా వుండేది. చాలా సంవత్సరాల పోరాటం తర్వాత ఆమె తన వ్యక్తిగత క్రమశిక్షణ పట్ల ఆసక్తి చూపించింది. తరువాత తన జీవితం మారడం ప్రారంభమైంది.

## గొప్ప భావము.

క్రీస్తు స్వరూపంలో మారడం అనునది వ్యక్తిగత క్రమశిక్షణ నుండి వేరు చేయబడదు. ఈ పాఠంలో, మన ఆధ్యాత్మిక నిర్మాణానికి వ్యక్తిగత క్రమశిక్షణ చాలా ముఖ్యమైన ప్రాంతాలను మేము చర్చిస్తాము: 1) **మాటలలో**, 2) **ఆలోచన జీవితం, లైంగిక కోరికలతో సహా**, 3) **ఆకలి**, 4) **స్వభావం**, 5) **సమయం**, మరియు 6) **వ్యక్తిగత నమ్మకాలు**. మొదటి రెండు వ్యక్తిగత క్రమశిక్షణలను మనముపరిశీలించాము. ఈ పాఠములో మనము చివరి నాలుగు గురించి చర్చిస్తాము.

క్రైస్తవ జీవితంలో విజయం పొందడం అనగా యేసు క్రీస్తు యొక్క రూపాన్ని కలిగి ఉండడం అనునది మనలను మనం ఎంతగా తర్ఫీదు చేసుకుంటాము అని దాని పైన ఆధారపడి యున్నది. వ్యక్తిగత క్రమశిక్షణ అన్నవి దేవునిలో సంతోషమును అదేవిధంగా దేవునిని మహిమ పరిచే సామర్ధ్యమును పెంచుతుంది మరియు ఆయన సువార్తను వ్యాపింప చేస్తుంది. దావీదు యొక్క జీవితం దీనిని వివరిస్తుంది.

ఒక యవ్వన గొర్రెల కాపరిగా దావీదు వీణ, వడిసెల మరియు కవిత్వంలలో పాండిత్యమును సంపాదించాడు. ఈ చిన్న పాండిత్యాలు తన ఊహకు మించిన అవకాశాలకు ద్వారములు తెరిచాయి. వీణ అతన్ని రాజు ముందు తీసుకువచ్చింది, వడిసెల అతనికి గౌరవం ఇచ్చింది, చివరికి ఒక రాజ్యమును కుడా ఇచ్చింది మరియు తన కవిత్వం ఇప్పటికీ ప్రతి రోజు లక్షల మంది భక్తుల జీవితాలను రూపొందించడానికి ప్రోత్సహిస్తుంది, ప్రభావితం చేస్తుంది మరియు సహాయపడుతుంది.

చిన్న చిన్న విషయాలు పెద్దగా ఉపయోగపడవని నీవు అనుకొనియుండ్డవచ్చు, కాని అవి ఎంతో ఉపయోగపడతాయి.

చిన్న విషయాలలో విశ్వసనీయత కలిగియుండటం చాలా ముఖ్యము. అమీ కార్మికేల్ ఆమె తన పాఠకులు ఈ విధముగా సవాలు చేసింది, "ప్రతిదీ ముఖ్యం, అతి చిన్న విషయం కూడా చాలా ముఖ్యము". ప్రభువు కొరకు మీరు ప్రతీ పని చేస్తే, గొప్పది లేదా చిన్నది, అప్పుడు ఆయన మీ కోసం ఎంచుకున్న ఏ పనినైనా చేయడానికి మీరు సిద్ధంగా ఉంటారు.

## పాఠం

వ్యక్తిగత క్రమశిక్షణ అనునది మనం ఆలోచిస్తున్నంత సులభమైనది కాదు. ఒక రోజు, నా భార్య, బెకీ, ఆమె సోదరిపై కోపపడిన మా కుమార్తె క్యారీని క్రమశిక్షణలో పెట్టింది. క్యారీ వయసు కేవలం మూడు లేదా నాలుగు సంవత్సరాలు మాత్రమే. "స్వీయ నియంత్రణ కొరకు మీకు సహాయం చేయమని మీరు నిజంగా ప్రభువును అడగాలి" అని బెకీ చెప్పింది. క్యారీ ఆమె గదిలోకి వెళ్ళి, కొద్ది నిమిషాల తర్వాత ఆమె ముఖంలో

పెద్ద చిరునవ్వుతో వచ్చింది! "ఎందుకు నీవు నవ్వుతున్నావు, ప్రియతమా? నీవు ఎందుకు చాలా సంతోషంగా ఉన్నావు?" అని ఆమె మమ్మీ అడిగింది. అప్పుడు ఆమె "ఎందుకంటే నేను స్వీయ నియంత్రణ కోసం ప్రార్థించాను!" అని చెప్పింది. చాలా మంది క్రైస్తవుల మాదిరిగానే, క్యారీ కూడా స్వీయ నియంత్రణను దేవునిని కోరుకున్న తక్షణమే ఆమెకు ఇస్తాడు అని. కానీ, క్యారీ తండ్రిగా, దేవుడు అలా చేయలేదని నేను గమనించాను!

చాలా సంవత్సరాల వ్యక్తిగత క్రమశిక్షణ అవసరమైన కొన్ని విషయాలలో తక్షణ పరిపక్వతను కోరుకునే ధోరణిని సంఘములో చుస్తున్నాము.

## క్రమశిక్షణ కలిగిన క్రైస్తవులు అత్యంత సంతోషంగా ఉంటారు

క్రమశిక్షణ కలిగిన వ్యక్తులు కోపముగా వుంటారు మరియు సంతోషం లేనివారు అనే ఆలోచన ఉంది. అది దానిని మనం ఎలా చూస్తామనే దానిపై ఆధారపడి ఉంటుంది. ఒలింపిక్ అథ్లెట్లు తమ క్రీడను అభ్యసించినప్పుడు, వారు ఖచ్చితంగా తమ నొప్పిని భరిస్తారు, కాని వారు పోటీ యొక్క ఆనందము మరియు బంగారు పతకం ధరించే అవకాశం కోసం దీన్ని చేస్తారు. ఒక రైతు మట్టిని దున్ని, విత్తనాలను నాటినప్పుడు, అతను ఎంతో కష్టమును భరిస్తాడు. కానీ అతను తన పంట ఇచ్చేఆనందం కోసం చేస్తాడు: "పడికెడు విత్తనములు చేత పట్టుకొని యేడ్చుచుపోవు విత్తువాడు సంతోషగానము చేయుచు పనలు మోసికొనివచ్చును."[518] క్రైస్తవులు తమను తాము ఆధ్యాత్మికంగా మరియు వ్యక్తిగతంగా క్రమపరచుకుంటారు, ఎందుకంటే ఇది దేవునిలో వారి జీవితమును అభివృద్ధికి నడిపిస్తుంది. మనము క్రమశిక్షణ కలిగిన పురుషుడు లేదా స్త్రీ పట్ల ఎప్పుడూ జాలిపడకూడదు. దేవుని దయ వల్ల, వారు జీవితంలో ఎక్కువ ప్రయోజనం పొందుతున్నారు.

## వ్యక్తిగత క్రమశిక్షణలో క్లిష్టమైనవి (మునుపటి పాఠం నుండి కొనసాగింపు)

### 3.ఆహారం విషయములో నిను నీవు నియంత్రించుకొ

అన్ని వ్యక్తిగత విభాగాలలో ఇది చాలా కష్టమైనదని సందేహం లేకుండా చెప్పవచ్చు. జీవించడానికి మాత్రమే కాదు గాని మనము వ్యక్తిగతముగా ఆనందిచుట కొరకు దేవునిచే ఇది దయచేయబడినది. అది దేవుని స్థానాన్ని ఆక్రమించటకు ఉద్దేశించినది కాదు.

ఇది మనకు సౌకర్యం మరియు సంతృప్తిని అందించడానికి ఉద్దేశించినది కాదు. మీరు పేద దేశంలో ఉన్నారా లేదా సంపన్న దేశంలో నివసిస్తున్నారా , అనేది ముఖ్యం కాదు, మీ ఆధ్యాత్మికతకు పురోగతి ఆకలి శిక్షణ అనునది చాలా అవసరం.

పాశ్చాత్య దేశాలలో, కొంతమంది క్రైస్తవులు తిందిబోతుతనమును మరియు స్వీయ-ఆనందమును సాధారణీకరించారు. మనము కొన్నిసార్లు అతిగా తినుటను గురించి నవ్వుతాము. మనము "మీరు తినగలిగినవి" రెస్టారెంట్‌లను ఎంచుకుంటాము. తద్వారా మనము మరి ఎక్కువగా తినుటకు వీలుపడుతుంది. కానీ లేఖనాలు చెబుతున్నాయి, "మరియు పందెమందు పోరాడు ప్రతివాడు అన్ని విషయములయందు మితముగా ఉండును".[519] అన్ని విషయాల్లోనూ అనగా ఆహారం పట్ల కూడా అని అర్థము.

---

518. కీర్తనలు 126; 6

519. 1 కొరింథి 9;25

520. మత్తయి 6;21

**ఆధ్యాత్మిక నిర్మాణానికి మన ఆకలిని నియంత్రించుట ఎందుకు కీలకమైనది?**

**A. మన ఆకలి మన జీవితాల దిశను నిర్ణయిస్తుంది:** నీ ధనమెక్కడ నుండునో అక్కడనే నీ హృదయము ఉండును.[520]

మనం కోరుకునే విషయాల కొరకు మనం ఎల్లప్పుడూ వేదుకుతుంటాము అని యేసు బోధించాడు - అది మన కడుపు కొరకైన  కోరికలు కోసం కావచ్చు, సెక్స్, ఆస్తులు లేదా అధికారం కొరకైన మక్కువ కావచ్చు లేదా దేవుని కొరకు మన హృదయము ఆశపడుటయైనా కావచ్చు. మనం విలువైనవిగా ఎంచుకున్న వాటి ద్వారా మన హృదయాలు  ఏర్పడతాయి. మీరు అతిగా తినే ధోరణి కలిగిన పురుషుడు లేదా స్త్రీ అయితే అది మీ ఆధ్యాత్మిక పురోగతికి ఆటంకం కలిగిస్తుందని మీరు తెలుసుకోవాలి.

సామెతలు చెబుతుంది, " నీవు తిండిపోతువైనయెడల నీ గొంతుకకు కత్తి పెట్టుకొనుము."[521] జాన్‌వెస్లీ ఈ

వచనమును ఇలా వివరించారు, "ఒక వ్యక్తి మీ గొంతు వద్ద కత్తితో నిలబడినట్లుగా, మీ ఆకలిని అరికట్టండి"![522] అదే విధమైన రాడికల్ స్వీయ నిగ్రహమును లైంగిక శోధన గురించి యేసు బోధించారు.[523]

**బి. ఏదైనా మంచి విషయంలో అతిగా మెలగడం అనునది ఉత్తమమైన విషయాలలో మన సంతృప్తిని తగ్గిస్తుంది:** నినీతికొరకు ఆకలిదప్పులు గలవారు ధన్యులు, వారు తృప్తి పరచబడుదురు.ం[524]

ఆహారం లేదా ఇతర సహజమైన ఆకలితో నిమగ్నమవ్వడం మన మనస్సులో శాశ్వతమైన వాటికి తక్కువ స్థలాన్ని వదిలివేస్తుంది. జాన్ పైపర్ చెప్పినట్లుగా: "దేవుని మహిమ యొక్క అభివ్యక్తి కోసం మనలో బలమైన ఆశ లేకపోతే... అది ఎందుకంటే,  లోకపు బల్ల వద్ద చాలా కాలం స్థిరపడుట వలన. మన ఆత్మ చిన్న విషయాలతో నిండిపోయింది, మరియు గొప్ప విషయాలకు చోటు లేదు.[525]

నేను చిన్న బాబుగా ఉన్న రోజులో నాకు ఇష్టమైన సమయం రాత్రి భోజనం! వాస్తవానికి, అది ఇప్పటికీ ఉంది! రుచికరమైన, ఇంట్లో వండిన భోజనం మరియు నా భార్య యొక్క సహవాసము మరియు నవ్వు కోసమైన ఎదురుచూపు మరియు బల్ల చుట్టూ ఉన్న పిల్లలు, అవి జీవితంలో గొప్ప సంతోషాలు.

కానీ సార్లు, ప్రత్యేకించి నా యవ్వన దినాలలో, రాత్రి భోజనానికి ముందు నా ఓర్పును విడిచి తినే చిరుతిండి దాని యొక్క స్వచ్ఛమైన ఆనందాన్ని పాడుచేస్తుది.  నేను తింటాను, కానీ అదే సంతృప్తితో కాదు. ఇక్కడ ఒక పాఠం ఉంది: అసహనం అనునది, తినుటను మరింత ఆనందదాయకంగా చేసే ఎదురుచూపు భావాన్ని తొలగిస్తుంది, మరియు స్వీయ ఆనందం - ఎక్కువైన మంచి విషయాలు - క్రైస్తవుల ఆధ్యాత్మిక సంతృప్తిని దొంగిలిస్థాయి.

**జ. ఆహారం కోసం ఆకలి చాలా బలంగా ఉంటే,అది మన ఆధ్యాత్మిక దృష్టిని అడ్డుకుంటుంది.**

యోహాను 4 లో, శిష్యులు ఆహారాన్ని కొనడానికి సమారియాకు వెళ్లగా, యేసు దాహం వేసిన

521. సామెతలు 23;2
522. సామెతలు 23;2 మిద జాన్ వెస్లి యొక్క ద్యానము.
523. మత్తయి 5;28,29,30
524. మత్తయి 5;7
525. John Piper's brook, A Hunger for God, is a great resourse
526. యోహాను 4;32,34

ఆత్మను రక్షణ వైపు నడిపించాడు. శిష్యులు తిరిగి వచ్చినప్పుడు, వారు యేసును తినమని కోరారు. కానీ ఆయన చెప్పాడు, "...భుజించుటకు మీకు తెలియని ఆహారము నాకున్నది... నన్ను పంపినవాని చిత్తము నెరవేర్చుటయు, ఆయన పని తుదముట్టించుటయు నాకు ఆహారమైయున్నది".[526] యేసయ్యకు కూడా తన శిష్యులవలె జీవించడానికి ఆహారం అవసరం, ఆత్మ యొక్క పనికి ఆకలిని అడ్డము కలిగించుటకు అనుమతి ఇవ్వకూడదని శిష్యులకు శిక్షణ ఇస్తున్నారు. తండ్రికి ఇష్టమైన పని చేయడం ఒక ఉత్తమమైన భోజనం కంటే చాలా సంతృప్తినిస్తుంది అని వారికి నేర్పించాడు.

దేవుని విషయాలు తప్ప మరేమీ మీ మనస్సుపై ఆధిపత్యం వహించకూడదు. ఆహారం మరియు లైంగిక కోరికలను గూర్చిన సందర్భంలో, పౌలు చెప్పాడు, "అన్నిటియందు నాకు స్వాతంత్ర్యము కలదుగాని అన్నియు చేయదగినవి కావు. అన్నిటియందు నాకు స్వాతంత్ర్యము కలదుగాని నేను దేనిచేతను లోపరచు కొనబడనొల్లను."[527]

గ్రంథాలలో తిండిపోత మరియు తాగుడు యొక్క ఘోరమైన పాపాలు అదే స్వీయ ఆనందం నుండి ప్రవహిస్తాయని చెప్పబడింది.

? ద్వితీయోపదేశకాండము 21:20 మరియు సామెతలు 23:21 చూడండి. తిండిపోతు పాపమును గూర్చి ఎంత మంది వ్యక్తులు తీవ్రంగా తీసుకుంటారు అని మీరు అనుకుంటున్నారు?

**మా ఆకలిని అరికట్టడంలో మాకు సహాయపడే కొన్ని ఆచరణాత్మక సలహాలు:**

1) మీ కంటే ముందు ఇతరులకు సేవ చేయండి. స్వీయ-ఆనందంపై పోరాడటానికి ఇది గొప్ప మార్గం.

2) సమపాలన వైపు మిమ్మల్ని మీరు క్రమశిక్షణలో ఉంచుకోండి. చిన్న భాగాలను తీసుకోండి, ఇది బాధాకరమైన వ్యాయామం!

3) రెస్టారెంట్‌లకు వెళ్లకపోవడం ద్వారా మీ గొంతుపై కత్తిని ఉంచండి, అది మిమ్మల్ని అతిగా తినేలా చేస్తుంది.

4) ఆరోగ్యకరమైన ఆహారం వైపు మిమ్మల్ని మీరు క్రమశిక్షణలో ఉంచుకోండి

5) ఆధ్యాత్మిక విభాగాలపై పాఠాలలో బోధించిన విధంగా ఉపవాసం పాటించండి. దేవుని కొరకు ఆకలి - ఉపవాసం - మండుతున్న ఆకలి మంటలను ఆర్పడానికి ఉత్తమమైన క్రమశిక్షణలలో ఒకటి.

6) సంయమనం మరియు సమపాలన కోసం మీ ఉద్దేశమును దేవుని ఆనందం కొరకు చేయండి! ఇది గుర్తుంచుకొండి. వ్యక్తిగత క్రమశిక్షణ ఎన్నటికీ అంతం కాదు కానీ శాశ్వతమైన విషయాలకై మరింత ఆనందమును ఇచ్చే సాధనం.

**4. మీ స్వభావాన్ని నియంత్రించుకో:** పరాక్రమశాలికంటె దీర్ఘశాంతముగలవాడు శ్రేష్ఠుడు పట్టణము పట్టుకొనువానికంటె తన మనస్సును స్వాధీన పరచుకొనువాడు శ్రేష్ఠుడు.[528] ప్రాకారము లేక పాడైన పురము ఎంతో తన మనస్సును అణచుకొనలేనివాడును అంతే.[529]

మానవ ప్రవర్తనను అధ్యయనం చేసే వ్యక్తులు ప్రతి వ్యక్తి యొక్క వ్యక్తిత్వం మరియు స్వభావం ప్రత్యేకమైన

527. 1 కొరింథి 6;12,13

528. సామెతలు 16;32

529. సామెతలు 25;28

కలయిక అని మనకు  బోధించారు. వివిధ వ్యక్తిత్వ లక్షణాలు కొన్నిసార్లు ఈ విధముగా  నిర్వచించబడ్డాయి:[530]

**A. బహిర్ముఖం మరియు అంతర్ముఖం**

జ బహిర్ముఖులు మనుష్యుల చుట్టూ ఉండటాన్ని ఇష్టపడతారు కానీ అందరి దృష్టిని తమవైపు త్రిప్పుకుంటారు.

జ అంతర్ముఖులు మరింత ప్రతిబింబనియులు మరియు ఏకాంతాన్ని ఆస్వాదిస్తారు కానీ చాలా అవసరమైన సహవాసము నుండి ఉపసంహరించుకుంటారు.

**B. అర్థము చేసుకోవడం మరియు అంతర్ దృష్టి:**

జ

జ

**C. ఆలోచన మరియు అనుభూతి**

జ ఆలోచించే వ్యక్తులు విశ్లేషణాత్మక, తార్కిక మరియు సహేతుకమైనవారు కానీ ఇతరులపై సున్నితత్వంతో కష్టపడతారు .

జ భావించే వ్యక్తులు ఇతరులు ఏమి అనుకుటారో అని అనుకుంటారు కాని ప్రజలను మెప్పించడానికి ఇష్టపడతారు.

**D . తీర్పు మరియు అవగాహన**

జ తీర్పుతీర్చే వ్యక్తులు క్రమం మరియు నియంత్రణ వంటివి ఇష్టపడతారు కానీ అసహనం మరియు కోపంతో పోరాడుతున్నారు. అవగాహన కలిగిన వ్యక్తులు వెనక్కి వుంటారు మరియు రిలాక్స్ అవుతారు కానీ వాయిదా వేయడంలో పోరాడుతున్నారు.

జ ప్రతి వ్యక్తి తప్పనిసరిగా వారి వ్యక్తిత్వాన్ని మరియు స్వభావాన్ని పరిశుద్ధాత్మ నియంత్రణలోకి తీసుకురావాలి.

పరిశుద్ధాత్మ ద్వారా సాధికారత పొందిన ఆశనిగ్రహ ఫలం కాకుండా, మన బలహీనతలు మన జీవితాలపై ఆధిపత్యం చెలాయిస్తాయి మరియు దేవుడిని మహిమపరచడానికి ప్రత్యేక సామర్థ్యాన్ని నాశనం చేస్తాయి.

## స్వభావమును స్వీయ క్రమశిక్షణ పొందడానికి ఆచరణాత్మక సలహా:

1. యేసు జీవితాన్ని అధ్యయనం చేయండి మరియు మీ వ్యక్తిత్వాన్ని పవిత్ర ఆత్మ ద్వారా అతని వ్యక్తిత్వానికి అనుగుణంగా చేయండి. మనము ఆయనలా ఎంత మారతామో, మన వ్యక్తిత్వం మరియు స్వభావం అంతగా పవిత్రం అవుతాయి.

2. మీ గురించి తెలుసుకోండి మరియు క్రీస్తు మీ సోదరులు మరియు సోదరీమణులను బాధపెట్టినందుకు సాకులు చెప్పడానికి నిరాకరించండి. వినయంగా ఉండండి. వైఫల్యంతో నిరుత్సాహపడకండి కానీ దయను కోరుతూ ఉండండి.

3. మీ వలె దేవుడు మిమ్మును సృష్టించినందుకు కృతజ్ఞత కలిగి వుండండి మరియు ఇతరుల వ్యక్తిత్వామునకు మరియు స్వభావముకై దేవునిని స్తుతించండి.

? మీ గ్రూప్ సభ్యులను కొన్ని వ్యక్తిత్వం మరియు స్వభావం బైబిల్ పాత్రల బలహీనతలు మరియు బలాలను పేర్కొనమని అడగండి. వారి స్వభావం మరియు వ్యక్తిత్వం యొక్క ఏ లక్షణాలు పవిత్రం చేయాల్సిన అవసరం ఉందని మీరు అనుకుంటున్నారు, మరియు ఏ లక్షణాలు పవిత్రపరచబడవు అని అనుకుంటున్నారు?

**5. సమయము విషయములో మిమ్మును మీరు క్రమశిక్షణలో ఉంచుకోండి:** ''తన పనిలో నిపుణతగలవానిని చూచితివా? అల్పులైనవారి యెదుట కాదు వాడు రాజుల యెదుటనే నిలుచును''.[531] ఉతక మీద తలుపు తిరుగును తన పడకమీద సోమరి తిరుగును.''[532]

**A. సమయం విషయములో వ్యక్తిగత క్రమశిక్షణ అంటే శ్రేష్ఠమైనదాన్ని వెంటాడటం:**

కొన్ని సంవత్సరాల క్రితం కొండలలో వుండే ఒక చిన్న అమ్మాయి పొందిన స్వస్థత చూపిన ప్రభావాన్ని నేను ఎప్పటికీ మర్చిపోలేను. మేము ఆమె కోసం ప్రార్థించడం మొదలుపెట్టినప్పుడు, ఒక సమూహము గుమిగూడడం ప్రారంభించారు అందులో కొందరు రక్షించబడ్డారు, కానీ కొందరు ఇప్పటికీ అన్యమత చీకటిలో వుండి పోయారు. క్రైస్తవులమైన మేము ఈ చిన్న అమ్మాయిని చుట్టుముట్టి, ఆమెను మా చేతులతో పట్టుకున్నప్పుడు, మేము సాతాను యొక్క భయంకరమైన శక్తిని అనుభూతి చెందాము మరియు దయ్యాల దాడి యొక్క ప్రభావాన్ని మా కళ్ళతో చూశాము. కానీ మేము దేవునికి మొరపెట్టుతు, కలిసి పాడుతూ మరియు యేసు రక్తం విజయం పొందామని పలికినప్పుడు, ఆ చిన్న అమ్మాయి చాలా నిశ్చలంగా మారింది మరియు తరువాత నిద్రలోకి జారుకుంది. దాదాపు పదిహేను నిమిషాల తరువాత, ఆమె కూర్చుని, నీరు త్రాగుతానని అడిగింది, ఆపై, ఆశ్చర్యపోతూ, ఏమీ జరగనట్లు వెళ్ళిపోయింది! ఈ అద్భుతము, సాతాను పట్టులో చాలా కాలముగా ఉన్న ఒక గ్రామముపై క్రీస్తు యొక్క ఉన్నతమైన అధికారానికి శక్తివంతమైన సంకేతం అయింది, మరియు దేవుడు మహిమపరచబడ్డాడు.

> అనారోగ్యాన్ని నాశనం చేయడానికి క్రీస్తు చనిపోయాడు మరియు అతను ఇంకా చేస్తాడు. కానీ అతను ఒక ఖచ్చితమైన అర్థంలో, ఇప్పుడు చేస్తానని చెప్పలేదు, కానీ తరువాత కాలంలో అతను అధికారం మరియు గొప్ప కీర్తి వచ్చినప్పుడు.
>
> హెన్రీ ఫ్రాస్ట్

సంకేతాలు మరియు అద్భుతాలను వెతుకుటలో ఉన్న ప్రమాదమును గురించి జాగ్రత్త వహించండి,[595] అవిశ్వాసం నుండి మీ హృదయాన్ని కాపాడుకోండి. దేవుడు తన అభీష్టానుసారం ప్రజలను ఇంకా స్వస్థపరిచి, విడుదల చేస్తున్నాడు.

5. శ్రేయస్సు వేదాంతశాస్త్రం కొన్నిసార్లు సంకేతాలను వెతకాలని బోధిస్తుంది.

మార్కు 16: 17-18లో యేసు ఇలా అంటాడు, "నమ్మినవారి వలన ఈ సూచకక్రియలు కనబడును. ఏవనగా, నా నామమున దయ్యములను వెళ్లగొట్టుదురు. క్రొత్త భాషలు మాటలాడుదురు, పాములను ఎత్తి పట్టుకొందురు, మరణకరమైనదేది త్రాగినను అది వారికి హాని చేయదు, రోగుల మీద చేతులుంచినప్పుడు వారు స్వస్థత నొందుదురని వారితో చెప్పెను.

ఈ "సంకేతాలు" నిజానికి, సువార్తను అనుసరిస్తున్నాయి, ఎందుకంటే ఇది ప్రపంచవ్యాప్తంగా విశ్వసనీయంగా ప్రకటించబడింది, ప్రత్యేకించి అది తెలియని ప్రదేశాలలో ప్రకటించబడింది . ప్రభువా, మా అవిశ్వాసమును బట్టి మమ్మల్ని క్షమించు!

అయితే ఈ సంకేతాలను మరియు అద్భుతాలను వెతకకూడదు. వారు సహజంగా సువార్త యొక్క నమ్మకమైన బోధనను అనుసరిస్తారు. మనం వినయంతో, విధేయతతో మరియు ఆశతో ప్రపంచంలోకి సువార్తను ప్రకటిస్తున్నప్పుడు, దేవుని శక్తి ఆయన సంఘములో మరియు సంఘము ద్వారా ప్రదర్శించబడుతుంది.

ఒక ఉదాహరణగా,పౌలు ప్రయాణిస్తున్న ఓడ శిథిలమై, మాల్తే ద్వీపంలో ఒడ్డుకు

595. మత్తయి 21; 39

596. అపోస్తలు 28

కొట్టుకుపోయినప్పుడు,[596] అది దేవుని దృక్కోణం నుండి ఖచ్చితంగా అనుకోకుండా జరిగినది కాదు. ఎవరి విమోచన కోసం దేవుడు చనిపోయాడో, ఆ వ్యక్తులతో నిండిన ద్వీపాన్ని చూశాడు. అగ్ని కోసం కర్రలను సేకరించడంలో పౌలు సహాయం చేయడంతో, ఒక విషపూరితమైన పాము అతని చేతిని పట్టుకుంది. అతను చనిపోనందున, దేవుడు ఆ ద్వీపంలో పౌలు కోసం పరిచర్య తలుపులు తెరవడం ప్రారంభించాడు.

6. శ్రేయస్సు వేదాంతశాస్త్రం కొన్నిసార్లు ఏమని బోధిస్తుంది అంటే యేసు "నిన్న, నేడు మరియు నిరంతరం ఒకే విధముగా ఉన్నాడు,[597] అప్పుడు మనం ఎల్లప్పుడూ ప్రార్థనకు ఒకే సమాధానాలను ఆశించాలి.

నిజానికి, యేసుక్రీస్తు స్వభావములోను మరియు వక్తిత్వములోను మార్పులేనివాడు, కానీ అతని కార్యకలాపాలు చాలా అనూహ్యామైనవి. దేవుడు మనం ప్రోగ్రామ్ చేయగల, నియంత్రించగలిగే లేదా తారుమారు చేయగలిగే యంత్రంకాదు. అయన తన ఇష్టానికి అనుగుణంగా, మన మంచి కోసం మరియు అతని కీర్తి కోసం పనిచేసే వ్యక్తి.

## బాధపడే తన పిల్లల పట్ల దేవుని ప్రేమ మారదు;

మనం నమ్మగలిగే ఒక విషయం ఏమిటంటే, యేసు తన ప్రేమలో మార్పులేనివాడు! అయన మమ్మల్ని విడిచిపెట్టడు. అతని పునరుత్థాన శక్తి మనలో బలంగా ఉంటుంది - కొన్నిసార్లు పర్వతాన్ని కదిలించే శక్తి, కొన్నిసార్లు దానిని అధిరోహించే శక్తి, మరియు కొన్నిసార్లు దాని గుండా వెళ్ళే శక్తి! ఆయన సమాధానము మరియు శాంతి ఎల్లప్పుడూ శ్రమలలో మనలను నిలబెడుతుంది. ఆయన సార్వభౌముడు కాబట్టి, మనం ఎదుర్కొనే ప్రతి పరిస్థితి ఆయన నియంత్రణకు లోబడి ఉంటుంది.

ఐదు వారాల వయసున్న జెస్సీకి రెటినోబ్లాస్టోమా (కంటిలో క్యాన్సర్) ఉన్నట్లు నిర్ధారణ అయిన తర్వాత నేను ఇంటికి వెళ్లిన గంట ప్రయాణాన్ని ఎప్పటికీ మర్చిపోలేను. ప్రేమగల తల్లితండ్రులు వలె బెకీ మరియు నేను ముందు ఈ అనుకోని సంఘటన వల్ల బాధపడ్డాము, కానీ మేము వెళ్తున్నప్పుడు, చెప్పలేని దైవిక శాంతి మనల్ని చుట్టుముట్టింది. ఈ క్షణానికి మమ్మల్ని తీసుకువచ్చిన స్పష్టమైన, పరిస్థితులను గుర్తుకు తెచ్చుకోవడంతో ఈ శాంతి మాకు అనుగాహింపబడింది. సమాధానము మరియు స్తుతులతో మా హృదయాలనునింపిన కొన్ని విషయాలు ఇక్కడ ఉన్నాయి. మొదటిది, మేము ఖూాలో ఉండకూడదు, కానీ మేము ఉన్నాము. మా మొదటి మిషనరీ యాత్ర ప్రారంభించడానికి కొన్ని వారాల ముందు, నేను ఒక నేరాన్ని చూడటం జరిగిపోయింది మరియు ఇండియానా రాష్ట్రం నేను దానికి సాక్ష్యం ఇస్తే మా కుటుంబానికి ఇంటికి వెళ్ళుటకు డబ్బులు చెల్లించడానికి అంగీకరించింది. రెండవది, విచారణ సమయంలో మనీలా నుండి బయలుదేరడానికి మేము జెస్సీ జనన ధృవీకరణ పత్రం మరియు పాస్‌పోర్ట్‌ను సకాలంలో పొందలేము, కానీ మేము పొందుకోగలిగాము. బాబు పుట్టిన మూడు రోజుల్లో, మేము హాస్పిటల్ నుండి చెక్ అవుట్ చేసాము, మనీలా ట్రాఫిక్ ద్వారా వెళ్ళాము మరియు పదిహేను నిమిషాల వ్యవధిలో రాయబార కార్యాలయానికి చేరుకున్నాము. మేము ఆ రోజు చివరి కస్టమర్‌లు. మూడవది, మేము మిచిగాన్లోని డాక్టర్ కార్యాలయంలో ఉండకూడదు, కానీ మేము ఉన్నాము. మేము ఏమీ అనుమానించనప్పటికీ, ఫీల్డ్‌కు తిరిగి రావడానికి ముందు మేము బాగా శిశువును తనిఖీ చేసుకోవాలని నిర్ణయించుకున్నాము. నాల్గవది, మేము అప్పటికే డాక్టరు ఆఫీసు

597. హెబ్రీ 13;3

నుండి బయటకు వెళ్లేందుకు మా కోట్లు వేసుకుంటుండగా, మా శిశువైద్యుడు స్నేహితుడు జెస్సీ కళ్లలోకి చివరిసారిగా చూసాడు. ఈ చివరి చూపు జేసీ జీవితాన్ని కాపాడినదిగా మారింది. మేము వ్యాధిని గుర్తించకుండా ఫిలిప్పీన్స్‌కు తిరిగి వచ్చి ఉంటే, జెస్సీ ఖచ్చితంగా చనిపోయేవాడు.

ఆ అక్టోబర్ రోజున మేము కారులో వెళ్తున్నప్పుడు, దేవుడు తెరవెనుక, మా జీవితాల వివరణాత్మక నిర్వహణకు మునుపెన్నడూ తెరవని విధంగా మా కళ్ళు తెరిచాడు. మరియు అతని సార్వభౌమ, ప్రావిడెన్షియల్ సంరక్షణ యొక్క అద్భుతమైన మమ్ములను ఆశ్చర్యపరచింది. మన విశ్వాసం దేవుడిని ఆజ్ఞాపించగల మరియు తారుమారు చేయగల మన సామర్థ్యంపై ఆధారపడలేదు, కానీ మన జీవితాల్లోని ప్రతి పరిస్థితిని ఆయన ప్రేమపూర్వకమైన, శ్రద్ధగల, సార్వభౌమత్వ నియంత్రణకు లోబడేలా చేసే శక్తిపై ఆధారపడింది.

7. శ్రేయస్సు వేదాంతశాస్త్రం కొన్నిసార్లు విశ్వాసం యొక్క అర్థాన్ని వక్రీకరిస్తుంది.

యాకోబు సంఘముకు ఓ అందమైన ఆహ్వానాన్ని ఇస్తాడు:

> మీలో ఎవడైనను రోగియై యున్నాడా? అతడు సంఘపు పెద్దలను పిలిపింపవలెనుబీ వారు ప్రభువు నామమున అతనికి నూనె రాచి అతనికొరకు ప్రార్థనచేయవలెను. విశ్వాససహితమైన ప్రార్థన ఆ రోగిని స్వస్థపరచును, ప్రభువు అతని లేపును.[598]

ఒక రోజు మధ్యాహ్నం నేను కొంత మంది పాస్టర్‌లతో ఒక గ్రామం మీదుగా వెళ్తున్నప్పుడు, చాలా అనారోగ్యంతో ఉన్న శిశువును ప్రార్థన కోసం మా వద్దకు తీసుకువచ్చారు. నేను గుర్తుచేసుకున్నట్లుగా, పిల్లవాడు రెండు వారాలుగా అనారోగ్యంతో ఉన్నాడు. మరియు మేము కన్నీరు కారుస్తున్న తల్లి నుండి విచారకరమైన కథను వింటున్నప్పుడు, మా హృదయాలు ప్రభువు కరుణతో నిండిపోయాయి. అనారోగ్యంతో ఉన్న ఈ శిశులవుపై మేము చేయి వేసి ప్రార్థించడం మొదలుపెట్టినప్పుడు, పరిశుద్ధాత్మ మా హృదయాలకు సాక్ష్యమిచ్చింది నిజంగా అతని స్వస్థపరచుట ఆయన చిత్తము అని. అ విషయమును నేను ఎప్పటికీ మర్చిపోలేను. ప్రార్థన చేయడం కష్టం కాదు, అది సహజమైనది. మనము దేవునిపై మన చిత్తాన్ని విధించలేదు కానీ మేము అయన సాధనములము అని భావించాము. స్వస్థపరచుటకు మా విశ్వాసము మరియు అడగడానికి ధైర్యము మా స్వంత ప్రయత్నం ద్వారా వచ్చినవి కాదు, ప్రభువు ఉద్దేశ్యం మరియు దయ ద్వారా వచ్చింది. మరుసటి రోజు మేము ఆ గ్రామానికి తిరిగి వచ్చినప్పుడు, మేము ఊహించినట్లుగానే, శిశువు పూర్తిగా స్వస్థత పొంది కనిపించింది. యాకోబు చెప్పే విశ్వాసపు ప్రార్థన ఇది అని నేను నమ్ముతున్నాను.

విశ్వాసం అంటే కేవలం నమ్మకం. దేవుని పిల్లలు తమకు ఇష్టమైనది కోరడం విశ్వాసం కాదు. విశ్వాసము అంటే దేవుడు చేయగలడని, అలాగే అయన చేయాలనుకున్నదంతా చేయగలడని కూడా నమ్మడం.

శారీరక శ్రమ తరచుగా మనకు నమ్మకాన్ని పెంచే అవకాశాలను అందిస్తుంది. హెన్రీ ఫ్రాస్ట్ ఇలా వ్రాశాడు:

> నాకు ఇది ఆశీర్వాదకరమైన అనుభవం: అనారోగ్యమందైనా లేదా ఆరోగ్యమందైనా, అనారోగ్యం పూర్తిగా నన్ను నేను తన ఆధీనంలో ఉంచుకొనుటకు వస్తే, స్వస్థత కోసం అతను నన్ను ఏమి చేస్తాడు అని విచారించడానికి, అయన అద్భుతంగా నయం చేస్తాడు అనుటకు పరిస్థితులు సూచిస్తున్నాయా అని

---

598. యాకోబు 5:15

599. ఫ్రాస్ట్ 110.

అడగడానికి, వెతకడం, అలాంటి వైద్యం లేకపోవడం, ఇతర రకాల వైద్యం గురించి అతని మనస్సు తెలుసుకోవడం. మరియు, చివరకు, ఏది ఏమైనా విధేయతతో మాత్రమె గాక విశ్వాసంతో మరియు స్తుతులతో కూడా ఆయన సంకల్పమును అంగీకరించడమే.[599]

? శ్రేయస్సు వేదాంతశాస్త్రం యొక్క ఈ ఏడు లోపాలను కలిసి చర్చించండి. ఈ లోపాలు చర్చిలలో లేదా మీకు తెలిసిన క్రైస్తవులలో వ్యక్తమవుతున్నాయా? ఈ దోషాలను నమ్మడం వల్ల కలిగే కొన్ని ఫలితాలు ఏమిటి? స్వస్థత మరియు విడుదలను గుర్చిన కథలను కూడా పంచుకోవడానికి సంకోచించకండి.

## ముగింపు

శ్రమ అనేది ప్రేమగల దేవుడి చేతిలో ఉన్న సాధనం. దానిని ఆలింగనం చేసుకోండి. దానితో ఆయన మిమ్మల్ని మరియు నన్ను తన కుమారుని రూపములోనికి మారుస్తున్నాడు. దీనిని గుర్తుంచుకోవడం వలన, అది మన హృదయాలకు శాంతిని అందిస్తుంది మరియు మన పరివర్తనను వేగవంతం చేస్తుంది.

ఒక చిన్న చెక్క ముక్క ఒక ఫిర్యాదు చేసింది, ఎందుకంటే దాని యజమాని దానిని కొట్టడం, కత్తిరించడం మరియు దానికి రంధ్రాలు చేస్తున్నాడు. కానీ దానిని కత్తిరించేవాడు దాని ఫిర్యాదుపై శ్రద్ధ చూపలేదు. అతను పిల్లనగ్రోవిని తయారు చేస్తున్నాడు...[600]

## తదుపరి తరగతి సమావేశం కోసం పాఠం పరిక్ష

1. పరిశుద్ధత్మను అంతర్దృష్టి కోసం అడగడం, లేఖన సూచనలతో సహా ఈ పాఠాన్ని సమీక్షించడానికి ఈ వారం కనీసం ముప్పై నిమిషాలు కేటాయించండి.
2. మీ జీవితంలో చేయవలసిన నిర్దిష్టమైన మార్పులను ప్రభువు వాటిని మీకు తెలియజేస్తుండగా మీ జర్నల్‌లో రికార్డ్ చేయండి.
3. మీ రోజువారీ భక్తి సమయంలో కనీసం ఒక కీర్తనను ధ్యానం చేయండి మరియు కీర్తనకర్త దేవుని స్వభావం మరియు వ్యక్తిత్వమును గురించి ఏమి చెబుతున్నారో మీ పత్రికలో రికార్డ్ చేయండి.
4. ఈ పాఠం ఆధారంగా ఆధ్యాత్మిక పరివర్తన మరియు ఎదుగుదల కోసం వ్యక్తిగత ప్రార్థనను మీ జర్నల్‌లో రికార్డ్ చేయండి.
5. మీ రోజువారీ వ్యక్తిగత ప్రార్థనలో డాక్టర్ బ్రౌన్ డైలీ ప్రార్థన గైడ్‌ని ఉపయోగించడం నేర్చుకోండి.

## లోతుగా వెళ్ళుట

13 వ పాఠముపై పరిక్ష

1. క్రైస్తవులకు శ్రమలు దేవుని చిత్తంలో ఒక భాగమని గ్రంథం నుండి రుజువు చేయండి.
2. క్రైస్తవులు ప్రపంచాన్ని చూడవలసిన రెండు లెన్సులు ఏమిటి?
3. బాధలో యేసు మనకు ఉదాహరణ అని ఏ భాగము బోధిస్తుంది?

---

600. A quote of M.R. Dehaan, Broken Things, from Charles swindoll, favorite and Illustrations(Philippianes,OMF Literature, 1998)547

4. సృష్టి అంతా మూలుగుతోందని ఏ వచనములు బోధిస్తున్నాయి?

5. రోమి. 8:28-29 ప్రకారం, దేవుని ప్రేమించువారికి, మేలుకలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నవని చెబుతుంది. ఆయన అంతిమ ఉద్దేశ్యం ఏమిటి? వారు తన గలవారవుటకు వారిని ముందుగా నిర్ణయించెను.

6. ఈ పాఠంలో పేర్కొన్న శ్రమ వలన కలిగే ఏడు ప్రయోజనాలలో మూడు ఏమిటి?

7. మీ స్వంత మాటలలో, శ్రేయస్సు వేదాంతశాస్త్రం యొక్క లోపాలను కనీసం రెండు వివరించండి.

## పాఠం 14

## క్రైస్తవ సమాజము ద్వారా కట్టబడుట

### పాఠ్య సమీక్ష

**పాఠము యొక్క లక్ష్యాలు**

ఈ పాఠం ముగిసే సమయానికి, విద్యార్థి తప్పక:

(1) క్రీస్తు యొక్క సమాజము అయిన సంఘమును ఒక నిధి చూడటం నేర్చుకోవాలి

(2) ఈ ఆధ్యాత్మిక సంఘం ఆధ్యాత్మిక ఎదుగుదలకు ఎంత ముఖ్యమో అర్థం చేసుకోవాలి

(3) సంఘ విషయాలలో ఎక్కువగా పాల్గొనుటకు నిర్ణయించుకోవాలి

### జీవితములోని కొన్ని ముఖ్య ఘటనలు

♦ లాటినో యువతి అయిన గ్రేసియా తన చర్చిలో "వేషధారుల" వల్ల గాయపడింది మరియు కొంతవరకు విరక్తి చెందింది. ఆమె ఎవరినైనా నమ్మడం చాలా కష్టం. ఆమె ఇప్పటికీ వారానికి ఒకసారే సంఘ ఆరాధనకు హాజరవుతుంది, కానీ ఆదివారం ఉదయం ఆరాధన కాకుండా ఎవరితోనైనా అరుదుగా కలుస్తుంది. దేవుడితో తనకున్న వ్యక్తిగత సంబంధమే సరిపోతుందని ఆమె భావిస్తోంది.

♦ ఇవాన్, ఆసియాలో ఒక వ్యాపారవేత్త, తన నగరంలో ఒక పెద్ద ఆరాధనా కార్యక్రమానికి హాజరవుతాడు, కానీ అతను సంఘములో పరిచర్య చేయుటకు చాలా బిజీగా ఉంటాడు. అతను తన దశమభాగం ఇస్తాడు తప్ప  మరేమీ చేయడు. అతనికి తన సంఘములో  ఎవరి పేరు తెలియదు.

♦ అకాచి ఆఫ్రికాలో ఒక సువార్తికుడు, అతను ఎల్లప్పుడూ ఇచ్చేవాడిగా వున్నాడు , కానీ దేవుని కుటుంబం నుండి అరుదుగా దయ పొందుతాడు. అతను ఇతర క్రైస్తవ పురుషులకు తన జీవితంలో మాట్లాడే అవకాశం ఇవ్వనందున అతను ఒంటరిగా మరియు ఆధ్యాత్మికంగా బలహీనంగా మారుతున్నాడు.

♦ జిమ్ మరియు లిసా, ఉత్తర అమెరికన్లు, గత పది సంవత్సరాలలో  అనేకసార్లు సంఘమును మార్చారు. వారు ఇప్పటికీ పూర్తిగా "సౌకర్యవంతంగా" ఉన్నదాన్ని కనుగొనలేదు, కాబట్టి వారు ఏ ఒక్క సంఘానికి కట్టుబడి లేరు. వారు హాజరయ్యే ప్రతి చర్చికి వారి అయిష్టాలు మరియు "ఆందోళనలు" త్వరగా వ్యక్తం చేస్తారు,పరిచర్యలలో ఎప్పుడూ స్వచ్ఛందంగా పనిచేయరు మరియు చిన్న చిన్న సమూహములలోని  తోటి విశ్వాసులతో అరుదుగా కనెక్ట్ అవుతారు. వారు ఏమి కోల్పోతున్నారో వారికి తెలియదు!

- ◆ క్రొత్త నిబంధన సంఘ క్రైస్తవులు: మరియు వారేకమనస్కులై ప్రతిదినము దేవాలయములో తప్పక కూడుకొనుచు ఇంటింట రొట్టె విరుచుచు, దేవుని స్తుతించుచు, ప్రజలందరివలన దయపొందినవారై ఆనందముతోను నిష్కపటమైన హృదయముతోను ఆహారము పుచ్చుకొనుచుండిరి.[601]

చివరి కథ మినహా అన్నీ కల్పితమైనవే అయినప్పటికీ, చర్చిపట్ల చాలామంది క్రైస్తవుల వైఖరిని అవి వివరిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా, క్రీస్తు శరీరంలోని ఇతర సభ్యులతో లోతైన, అర్థవంతమైన మరియు రూపాంతరమైన మార్గాల్లో కనెక్ట్ అవ్వని విశ్వాసులు పెద్ద సంఖ్యలో ఉన్నారు.

? చాలా మంది క్రైస్తవులు దేవుని కుటుంబంలో పాల్గొనడం లేదని మీరు ఎందుకు అనుకుంటున్నారు? సోమరితనం ఏ పాత్ర పోషిస్తుంది? ఉదాసీనత? లేక స్వార్థమా? లేక భయమా? ఇతర క్రైస్తవులతో కొన్నిసార్లు లోతైన సంబంధాలను పెంపొందించుకోవడానికి క్రైస్తవులు ఎందుకు భయపడుతున్నారు?

## గొప్ప భావము.

ఈ పాఠం కోసం నా భారం ఏమిటంటే, మనము క్రైస్తవ సంఘంలో పాల్గొంటున్నప్పుడు పరిశుద్ధాత్మ దేవుడు మనలను యేసుక్రీస్తు రూపములోనికి మారుస్తున్నది. ఈ సత్యం చాలా ముఖ్యం! మనం ఆధ్యాత్మికంగా పరిణతి చెందితే దానిని తోసిపుచ్చలేము. ఆధ్యాత్మిక అభివృద్ధికి అవసరమైన ఆదరణ, క్షేమాభివృద్ధి, జవాబుదారీతనం మరియు క్రియాశీల పరిచర్య అవకాశాలను అందించడమే ప్రతి క్రైస్తవ చర్చి పట్ల దేవుని ఉద్దేశ్యం.

ఈ పాఠంలో, ఒక వ్యక్తికి ఆరాధన, పరిచర్య, సహవాసము, శిష్య బృందాలు, ప్రార్థన సమావేశాలు, సాక్ష్యాలు మొదలైన వాటి ద్వారా సంఘములో పాల్గొనడం మరియు నిబద్ధత కలిగి ఉండటము ఎందుకు అంత ముఖ్యమైనవి అని మనము అన్వేషిస్తాము. క్రైస్తవ సమాజంలో పాల్గొనడం ద్వారా మనల్ని యేసు స్వరూపములోనికి మార్చే శక్తిని మనము అన్వేషిస్తాము.

? ఎఫెసీయులు 4:11-13 మరియు రోమ. 12:4-16 ను కలిసి చదవండి. ఈ లేఖనముల నుండి, తోటి విశ్వాసులుగా మనం ఒకరికొకరు సేవ చేసుకునే కొన్ని మార్గాలు ఏమిటి? ఎఫెసీయులు 4:13 ప్రకారం తుది లక్ష్యం ఏమిటి?

ప్రేమలో మరియు సేవలో ఒకరికొకరు మనం చేసే ప్రతిదాని లక్ష్యం (రోమ 12) ఒకరినొకరు సవరించుకోవాల్సి ఉంటుందని అర్థం చేసుకోవడం ముఖ్యం, తద్వారా మనం ప్రతి ఒక్కరూ మన పరిపూర్ణ రక్షకుని స్వరూపమును మరింతగా భరిస్తాము (ఎఫెసీయుల 4). మన హృదయంలో నిక్షిప్తమైన ఈ సత్యం, చిన్న చిన్న చర్యలకు కూడా అర్థాన్ని జోడిస్తుంది.

**సంఘము అంటే ఏమిటి?** మీరు మరియు నేను క్రీస్తు యొక్క విలువైన రక్తంతో కొనుగోలు చేయబడ్డాము మరియు క్రీస్తు సంఘములోనికి - అనగా అతని శరీరం, అతని వధువు, అతని ఆలయం, అతని విమోచన కుటుంబములోనికి పరిశుద్ధాత్మ ద్వారా బాప్టిస్మము పొందాము! మనమందరము కలసి ఒక సంఘము! సంఘము ఒక భవనం కాదుబీ సంఘము అనగా నీవే! అది మనమే. ఇది మన భర్తలు, భార్యలు, పిల్లలు మరియు స్నేహితుల సమూహమే. చర్చి అనగా మనం ఆదివారాల్లో వెళ్లే ప్రదేశంగా లేదా మనం అక్కడ కలిసే వ్యక్తుల గురించి మాత్రమే ఆలోచించవద్దు. విమోచన పొందిన వారందరూ దేవుని సార్వత్రిక సంఘములో భాగం. మరియు క్షేమాభివృద్ధి కోసం

601. అపోస్తలు 2;46-47a

ఒకరితో ఒకరు సంభంధమును కలిగి వుండటం అనునది ఆధ్యాత్మిక పరిపక్వతకి అవసరం.

## పాఠం

క్రైస్తవ సమాజంలో పాల్గొనడం ఎందుకు అంత ముఖ్యమైనది? ఇక్కడ కొన్ని కారణాలు మాత్రమే ఉన్నాయి:

### 1.సంఘంలో పాల్గొనుట కోసం మనము తయారు చేయబడ్డాము

త్రిత్వమైయున్న - తండ్రియైన దేవుడు, కుమారుడు మరియు పరిశుద్ధాత్మ దేవుని స్వరూపంలో మనం సృష్టించబడ్డాము. త్రిత్వములో ఉన్న ఈ వ్యక్తులు శాశ్వతంగా సన్నిహిత, సంతోషకరమైన సహవాసం కలిగి ఉన్నారు. మనము అదే సామర్థ్యం మరియు అవసరతతో సృష్టించబడ్డాము. మనము సహవాసము కోసం సృష్టించబడ్డాము. మనము "ఒకరి కోసం ఒకరం" సృష్టించబడ్డాము.[602] లోతైన మరియు అర్థవంతమైన ఆధ్యాత్మిక సంబంధాల కోసం మనము సృష్టించబడ్డాము. సంఘము అనునది మన ఆధ్యాత్మిక జీవితములో లేనప్పుడు, మనం బలహీనంగా, మరింత స్వార్థపూరితంగా, పాపానికి గురయ్యే, శత్రువుల దాడులకు గురయ్యే, ఒంటరిగా, మరింత విరిగిపోయిన మరియు మరింత వ్యక్తిగత మరియు ఆధ్యాత్మిక వైకల్యంతో ఉన్నాము. ఒక వ్యక్తి ఒంటరిగా జీవిస్తున్నంత కాలం ఈ స్వీయ-కేంద్రీకృత వంకరి తనమును గ్రహించలేడు. ఒక వ్యక్తి తన ఆత్మలోని సమస్యలను గ్రహించడానికి సమాజంలో జీవించాలి."[603]

> **ఒక వ్యక్తి ఒంటరిగా జీవిస్తున్నంత కాలం ఈ స్వీయ-కేంద్రీకృత వంకను గుర్తించలేడు. ఒక వ్యక్తి తన స్వంత సమస్యలను గ్రహించడానికి సమాజంలో జీవించాలి**

ఒంటరితనం అనేది సాతాను వ్యూహం. అతను గ్రంథంలో "గర్జించు సింహము వలె, ఎవరిని మ్రింగివేయుదునా అని తిరుగుతునాడు" చిత్రీకరించబడ్డాడు.[604] సింహాలు తమ వేటను ఎలా వేటాడతాయో ఆఫ్రికాలో నివసించే వారికి తెలుసు.సింహము తను వేటాడుతున్న మందలో ఒకటి బలహీనమైనదై మిగిలిన మంద యొక్క రక్షణ నుండి వేరుచేయబడే వరకు వెంటాడుతుంది. అప్పుడు, సింహం దూసుకెళ్లి మ్రింగివేయడానికి అది సరియైన సమయం.

దేవుడు భూమి పునాది వేయబడి నప్పటి నుండి ప్రజలను కుటుంబాలుగా పిలువబడే చిన్న సమాజములుగా ఉంచాలని నిశ్చయించుకున్నాడు. శిశువులు, పిల్లలు, యువకులు మరియు మధ్య వయస్కులు మరియు వృద్ధులకు కూడా ఒక కుటుంబం అవసరం. జన్మించిన ఒక శిశువును ఊహించుకోండి, కాని తర్వాత ఆమె తల్లి ఆమె వదిలిపెట్టింది. ఆమె తనను తాను పోషించుకోలేక, వేడెక్కలేనందున, ఆమె చనిపోతుంది! వారి తల్లిదండ్రుల ఓదార్పు, మార్గదర్శకత్వం, క్రమశిక్షణ మరియు సూచనలను ఆస్వాదించని పిల్లలు మరియు యువకులను ఊహించండి. వారు శ్రామలపాలవుతారు. వారిని చూసుకోవడానికి ఎవరూ లేని వృద్ధులను ఊహించండి. వారి జీవితాలు సాధారణంగా చాలా విచారంగా ముగుస్తాయి.

మీరు జీవితంలో ఏ సమయములో ఉన్నా, మీకు కుటుంబం కావాలి. మీకు ఆరోగ్యకరమైన భూసంబంధమైన కుటుంబం లేకపోతే, మీరు ఆధ్యాత్మికంగా, మానసికంగా మరియు సామాజికంగా ఆరోగ్యకరమైన క్రైస్తవుడిగా మారడానికి చాలా కష్టపడతారు. కాని దేవుడు మీ కోసం మరొక కుటుంబాన్ని

602. కొత్త నిబంధనలో ఈ పదం 50 సార్లు పునరావృతమైంది.

603. Dennis Kinlaw, The Mind of Christ( Wilmore:The Francis Asbury Sociery,1998),65.

604. 1 పేతురు 5;8

అందించాడు, అదే దేవుని కుటుంబం!

సమాజంలో పాల్గొనవలసిన అవసరం కొత్త నిబంధన గ్రంథమంతటిలో  వ్యక్తపరచబడింది. మాకు ఒకరికొకరు అవసరమని వారు స్పష్టం చేస్తున్నారు - మనం స్వతంత్రంగా జీవించడానికి సృష్టించబడలేదు. క్రొత్త నిబంధనలో కనీసం యాభై-ఐదు సార్లు "ఒకరినొకరు" అనే ప్రస్తావనలు ఉన్నాయి. ఇది ఆధ్యాత్మిక సంఘంకు దేవుడు ఇచ్చిన ప్రాముఖ్యతను రుజువు చేస్తుంది. ఈ యాభై ఐదు సూచనలలో ఇరవై అయిదు సార్లు "ఒకరినొకరు ప్రేమించుడి" అని మనల్ని ఆదేశిస్తాయి. కాని ఇంకా చాలా ఉన్నాయి:

- యొకరితో ఒకరు సమాధానముగా ఉండుడి (మార్కు 9:50)
- ఒకరి పాదములను ఒకరు కడుగుడి (యోహాను 13:14)
- ఒకరి నొకరు ప్రేమింపవలెనని (యోహాను 13:34)
- ఒకనియందొకడు అనురాగముగల వారై యుండుది (రోమా. 12:10)
- ఒకనితో నొకడు మనస్సుకలిసి యుండుడి (రోమ. 12:16)
- ఒకనికొకడు తీర్పు తీర్చ కుందము (రోమా. 14:13)
- ఒకనినొకడు చేర్చుకొనుడి (రోమా. 15:7)
- ఒకరికొకరు బుద్ధి చెప్పుకోండి (రోమా. 15:14)
- ఒకనికొరకు ఒకడు కనిపెట్టుకొని యుండుడి (1 కోరింది. 11:33)
- ఒకరినొకరు పరామర్శించుకొనుడు (1 కోరింది. 11:33)
- యొకనికొకడు దాసులైయుండుడి (గలతీ. 5:13)
- ఒకనినొకడు సహించుడి (ఎఫేసి. 4:2)
- ఒకని యెడల ఒకడు దయగలిగియుండుడి (ఎఫేసి. 4:32)
- ఒకనినొకడు కీర్తనల తోను సంగీతములతోను ఆత్మసంబంధమైన పాటలతోను హెచ్చరించుకొనుడి (ఎఫేసి. 5:19)
- ఒకని నొకడు క్షమించుడి (కలోసి. 3:13)
- ఒకనికి ఒకడు బోధించుచు (కలోస్సి. 3:16)
- ఒకనికి ఒకడు ఆదరించుకోనుడి (1 తేస్సలో. 4:18)
- యొకనికొకడు క్షేమాభివృద్ధి కలుగజేయుడి (1 దేస్స. 5:11)
- మీ పాపములను ఒకనితొనొకడు ఒప్పుకొనుడి (యాకోబు 5:16)
- ఒకనికొరకు ఒకడు ప్రార్థనచేయుడి (యాకోబు 5:16)
- కరుణాచిత్తులును యుండుడి (1 పేతురు 3:8)
- ఒకనికి ఒకడు ఆతిథ్యము చేయుడి (1 పేతురు 4:9)
- లోబడియుండుడి (1 పేతురు 5:5)
- అన్యోన్యసహవాసము గలవారమై యుందుము (1 యోహాను 1:7)

క్రైస్తవ్యము ఒక కుటుంబము! మనము పరస్పర ఆధారిత, అనుసంధానమైన జీవితాలను గడపాలి. మనము ఇతర క్రైస్తవులతో ఆధ్యాత్మికంగా మరియు మానసికంగా చాలా సన్నిహితంగా ఉండాలి, వారు ఏడ్చినప్పుడు, మనం ఏడ్చేవాళ్లముగాను, మరియు వారు సంతోషించినప్పుడు, మనము ఆనందించే వారము గాను వుండాలి.[605] ఒక

605. రోమియులకు 12;15

606. యాకోబు 2;15,

సోదరుడు లేదా సోదరి వస్త్రహీనులుగు, నిరాశ్రయులుగా మరియు ఆకలితో ఉన్నప్పుడు, వారి అవసరాలను తీర్చడానికి మనము చేయగలిగినది చేయాలి.[606] యాకోబు ప్రకారం, ఇది నిజమైన క్రైస్తవ్యము.

## 2. యేసయ్య కేవలం వ్యక్తులను కాపాడటానికే కాదు, సంఘాన్ని ఏర్పాటు చేయడానికి వచ్చాడు

సందేహం లేకుండా, చాలామంది ఇతర విశ్వాసులతో ఆరాధనలో, అవసరాలను పంచుకోవడంలో, కలిసి భోజనం చేయడంలో, పాపాలను ఒప్పుకోవడంలో, ఆధ్యాత్మిక సహవాసంలో మరియు ప్రార్థనలో పాల్గొనకపోవడానికి కారణం, వారు సంఘమునకు విలువ ఇవ్వడం ఎన్నడూ నేర్చుకోలేదు.

### A. యేసు తన సంఘమును నిర్మిస్తున్నాడు

యేసయ్య ఎందుకు శ్రమపడ్డాడు మరియు మరణించాడు అని మీరు సగటు సంఘ సభ్యుడిని అడిగితే, "నా పాపాల నుండి నన్ను కాపాడటానికి," "నేను అతనితో వ్యక్తిగత సంబంధం కలిగి ఉండటానికి" అని వారు సమాధానం ఇస్తారు. ఈ ప్రతిస్పందనలు నిజం, కానీ మొత్తం నిజం కాదు. యేసయ్య, మత్తయి 16:18 లో, పూర్తి సత్యాన్ని చెప్పాడు, "నేను నా సంఘమును నిర్మిస్తాను, మరియు నరకం యొక్క ద్వారాలు దానికి వ్యతిరేకముగా ఉండవు." "చర్చి" అనే పదానికి "పిలువబడిన సంఘం" లేదా "సమూహము" అని అర్థం. మనమందరము కలిసి ఈ చర్చిని ఏర్పాటు చేసాము. యేసయ్య మనల్ని దేవుడితో మరియు ఒకరితో ఒకరు ఒకరిని చేయడానికి, ప్రపంచం నుండి మరియు పాపము నుండి పిలిచాడు. వారును మనయందు ఏకమైయుండవలెనని వారికొరకు మాత్రము నేను ప్రార్థించుటలేదుబీ వారి వాక్యమువలన నాయందు విశ్వాసముంచువారందరును ఏకమైయుండ వలెనని వారికొరకును ప్రార్థించుచున్నాను.[607]

మనకు చర్చి అవసరం లేనట్లుగా, మనకు ఒకరి అవసరం మరొకటి లేనట్టుగా చెప్పడం లేదా నటించడం, ఇది యేసు ప్రణాళికను తృణీకరించడమే. సార్వత్రిక సంఘములో మీ చిన్న సంఘమును (మీ స్థానిక సంఘమును) విమర్శించడం అనగా, ప్రార్థన చేయకుండా, ప్రేమించకుండా, మరియు దానిని బాగుచేయుట మరియు అందంగా చేయడానికి మీరు చేయగలిగినదంతా చేయకుండా ఉండుట యేసు యొక్క అత్యంత విలువైన సొత్తును మరియు దాని కోసం అతను చేసిన త్యాగాన్ని తొక్కడమే!

### B. సంఘము ఆయన విలువైన వధువు

సంఘమును "క్రీస్తు వధువు" అని పిలుస్తారు. మనమందరం కలిసి క్రీస్తు యొక్క వధువు. "అది కళంకమైనను ముడతయైనను అట్టిది మరి ఏదైనను లేక, పరిశుద్ధమైనదిగాను, నిర్దోష మైనదిగాను మహిమగల సంఘముగాను ఆయన తనయెదుట దానిని నిలువబెట్టుకొనవలెనని, వాక్యముతో ఉదకస్నానముచేత దానిని పవిత్రపరచి, పరిశుద్ధపరచుటకై దానికొరకు తన్ను తాను అప్పగించుకొనెను".[608] మీరు యేసయ్య వధువు గురించి ఎలా మాట్లాడుతున్నారో జాగ్రత్తగా చుచుకోనుడి! తన పెండ్లికుమార్తె గురించి ప్రజలు బాధ కలిగించే మాటలు చెప్పడం, ఆమె మచ్చలను ఎగతాళి చేయడం, ఆమె మలినాలను చూసి నవ్వడంవలన ఏ వరుడికైనా చాలా కోపం వస్తుంది. క్రిస్టియన్స్ అని చెప్పుకునే మనము అయన తన విలువైన రక్తం చిందించిన వధువు యొక్క తప్పులను మరియు

---

607. యోహాను 17;21.

608. ఎఫేస్సి 5;26-27

మచ్చలను ఎత్తి చూపినప్పుడు యేసు ఎంత బాధపడ్డాలి మరియు కోపంగా ఉండాలి. సంఘము మరింత ఆధ్యాత్మికంగా అందంగా మారడానికి మన సమయమును మరియు వనరులను కేటాయించుటకు సాకులు చెబుతున్నాము.

### C. సంఘము క్రీస్తు పేరు పెట్టబడిన ఒక కుటుంబం

పౌలు చెబుతున్నాడు, "ఈ హేతువుచేత పరలోకమునందును, భూమిమీదను ఉన్న ప్రతి కుటుంబము ఏ తండ్రినిబట్టి కుటుంబమని పిలువబడుచున్నదో ఆ తండ్రియెదుట నేను మోకాళ్లూనియున్నాను"[609]. కుటుంబంగా ఒకరినొకరు ప్రేమించడం మరియు కాపాడుకోవడం మనం నేర్చుకోవాలి. మరియు యేసయ్య కుటుంబంతో వ్యవహరించె విషయములో జాగ్రత్తగా ఉండాలి.

### D. సంఘము అనేది క్రీస్తు శరీరం,ఇది ఒకదానిపై ఒకటి ఆధారపడిన అనేక విభిన్న బహుమతులతో రూపొందించబడింది.[610]

ఒకరిని ఒకరు ముక్కలు చేసుకోనకుండా దేవుడు మనకు ఇచ్చిన బహుమతుల వైవిధ్యం పట్ల మన ప్రశంసలను పెంచాలి. మనం క్రీస్తు శరీరాన్ని తృణీకరించకూడదు, కానీ ఒకరినొకరు పరిపక్వతకు తీసుకురావడానికి త్యాగాలు చేయాలి! [611]

### E. సంఘము, పరిశుద్ధాత్మ[612] ద్వారా నివసించబడిన మరియు సజీవమైన రాళ్ళు అని పిలువబడే క్రైస్తవుల నుండి యేసుచే నిర్మించబడిన ఒక దేవాలయం.

మనము " యేసుక్రీస్తుద్వారా దేవునికి అనుకూలము లగు ఆత్మసంబంధమైన బలులనర్పించుటకు పరిశుద్ధయాజ కులుగా ఉండునట్లు, మీరును సజీవమైన రాళ్లవలెనుండి ఆత్మ సంబంధమైన మందిరముగా కట్టబడుచున్నారు."[613]. యేసయ్య నిర్మిస్తున్న ఆధ్యాత్మిక మందిరములో మనము సజీవ రాళ్లుగా ఉన్నందున, మనం ఒకరిపై ఒకరు పరస్పరం ఆధారపడతాం. మనము, "చీకటిలోనుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి మిమ్మును పిలిచిన వాని గుణాతిశయములను ప్రచురముచేయు నిమిత్తము, ఏర్పరచబడిన వంశమును, రాజులైన యాజకసమూహమును, పరిశుద్ధ జనమును, దేవుని సొత్తయిన ప్రజలునై యున్నారు."[614] మనము ఉహించు దానికన్నా చాలా లోతైన విషయము.

కనుక మనము ఒకరితో ఒకరం వేరై దేవునితో ఎలా ఒంటరిగా గడప గలము. మనము అలా చేయలేము. మనము ఈ భవనం యొక్క చిన్న భాగంలో మనం తప్పనిసరిగా పాల్గొనాలి, ఇతర "సజీవ రాళ్లలో" మమ్మల్ని పెట్టుబడి పెట్టాలి, తద్వారా మనమందరం దేవుని సన్నిధితో నిండిన దేవాలయంగా మర్చబడతాము.

సంఘమును గురించిన ఈ అవగాహన వలన నా జీవితము ఎంతో రూపాంతరం చెందింది. నేను

---

609. ఎఫెస్సి 3;14-15
610. 1 కోరింధి 12;12-27
611. కోలస్సి 1;28-29
612. 1 కోరింధి 3;16
613. 1 పేతురు 2;2
614. 1 పేతురు 2;9

1993లో బైబిల్ స్కూల్ నుండి పట్టభద్రుడయ్యాను మరియు మూడు వారాల తర్వాత ఒక చిన్న చర్చికి పాస్టర్ అయ్యాను. ప్రారంభంలో నేను కొన్నిసార్లు దేవుడు నాకు కేటాయించిన స్థానిక చర్చి యొక్క విలువను అభినందించడానికి నేను చాలా కష్టపడ్డాను, ప్రత్యేకించి దాని వాటా సమస్యలు ఉన్నందున. 1996 లో ఒక చల్లని, మంచుతో కూడిన, శీతాకాలపు రాత్రి పట్టణంలో డ్రైవింగ్ చేస్తున్నప్పుడు, డాక్టర్ జాన్ మాక్ఆర్థర్ రేడియో ఉపన్యాసం వింటూ, నేను ఎన్నడూ లేని విధంగా చర్చిని చూడటం ప్రారంభించాను. అతని సందేశం ఏమిటంటే, "ఎందుకు నేను సంఘమును ప్రేమిస్తున్నాను". మరియు అతను బోధించినప్పుడు, నేను నా సంఘమును ప్రేమించడం ప్రారంభించాను! సంఘము కొరకైన దేవుని అద్భుతమైన ప్రణాళికకు పరిశు ద్ధాత్మ దేవుడు నా కళ్ళు తెరిచినందున నేను ఆనందతో కన్నీరు కార్చాను. ఇక్కడ జాన్ బోధనలో ఒక చిన్న భాగం మాత్రమే ఉంది:

త్రిత్వము యొక్క రహస్యంలో, త్రిత్వములోని సభ్యుల మధ్య అద్భుతమైన మరియు శాశ్వతమైన ప్రేమ ఉందని మనం చూస్తాము ..... ఆ ప్రేమ తప్పనిసరిగా వ్యక్తపరచబడాలి. నిజమైన ప్రేమ ఎల్లప్పుడూ ఇవ్వాలని కోరుకుంటుంది. మరియు తన కుమారుడిపై తన పరిపూర్ణ ప్రేమను ప్రదర్శిస్తూ, తండ్రి కుమారుడికి ప్రతిజ్ఞ చేసాడు..... తన కుమారునికి విమోచన పొందిన ప్రజలకు అనగా నీతిమంతులుగా తీర్చబడిన, పవిత్రపరచబడిన మరియు మహిమపరచబడిన వారిని వాగ్దానం చేసాడు. సమయం ప్రారంభానికి ముందు నుండి వారు తండ్రి మరియు కుమారుడు నివసించిన ప్రదేశంలో నివసించుటకు విమోచించినవారిని మహిమకు తీసుకువస్తానని ఆయన వాగ్దానం చేశాడు. ఈ సమిష్టి శరీరము తన నామముకొరకు(అపో. 15:14) ప్రతి తెగ మరియు ప్రజలు మరియు నాలుక మరియు దేశం నుండి పిలువబడిన జనులు, ఇది పరిశుద్ధాత్మ కోసం ఒక సజీవ దేవాలయాన్ని ఏర్పరుస్తుంది, ఇది దేవుని నివాస స్థలం అవుతుంది.

దేవుని శాశ్వత ఉద్దేశ్యం యొక్క పూర్తి ప్రాముఖ్యత ప్రకటన గ్రంథములో వివరించబడింది. అక్కడ మనము పరలోకమును గుర్చిన కొంత వివరణ లభిస్తుంది. విజయవంతమైన వారు గొర్రెపిల్లను ఆరాధిస్తారు మరియు కీర్తించారు, ఆయనను స్తుతిస్తారు- మరియు అతనితో కూడా పరిపాలిస్తారు (ప్రక 22: 3-

సంఘము అక్కడ ఏమి చేస్తుందని మీరు అనుకుంటున్నారు?

5). స్వచ్ఛమైనదియు మరియు మచ్చలేనిదియు మరియు చక్కటి నారతో దుస్తులు ధరింపబడినదియునైన(19: 7-8) సామూహిక శరీరం అతని వధువుగా చిత్రీకరించబడింది. చీకటి, కన్నీళ్లు, దుఖము మరియు నొప్పి లేని చోట వారు అతనితో శాశ్వతంగా నివసిస్తారు(21: 4). మరియు వారు గొర్రెపిల్లను ఎప్పటికీ మహిమపరుస్తారు మరియు ఆయనకు పరిచర్య చేస్తారు. అది దేవుని సంపూర్ణ ఉద్దేశము. సంఘము తన కుమారుడికి అతని బహుమతి కావడానికి కారణం అదే." [615]

మంచుతో నిండిన ఆ రాత్రి దయ వల్ల నేను ఊహించలేనంత అద్భుతమైన దానిలో భాగం అయ్యానని నేను గ్రహించాను! క్రీస్తు యొక్క వధువు కుమారునికి తండ్రి ఇచ్చిన ప్రేమ బహుమతి! ఒక స్థానిక సంఘము ఎంత పాడైపోయినా, దాని బోధన ఎంత ఎండిపోయినా, దాని సంగీతం ఎంత పేలవంగా ఉన్నా, దాని సహవాసాన్ని

615. John MacArthur, "Why I love the Church"

నెరవేర్చకపోయినా, దాని సభ్యులు ఎంత లోకానుసారులైనా, నేను ఆమెను ప్రేమించాలని నా హృదయంలో తీర్మానిన్చుకున్నాను.

? సంఘమును గురించి మీరు విభిన్నంగా ఆలోచించడానికి ఈ విభాగం ఎలా కారణమైంది?

## 3. ఆధ్యాత్మిక సంఘ అనుభవము కలిగిన క్రైస్తవులపై పవిత్ర ఆత్మ యొక్క శక్తి విడుదల చేయబడింది

క్రొత్త నిబంధనలో పరిశుద్ధాత్మ కురిపించడం గురించి మనం చదివిన ప్రతిసారీ, అది ఐక్య హృదయాలతో ప్రార్థిస్తూ, శిష్యుల సమూహం సమావేశమైనప్పుడు అది జరిగింది అని గమనిస్తాము. పెంతేకొస్తు రోజున శిష్యులు "ఏకమనస్సుతో ఎడ తెగక ప్రార్థన చేయుచుండగా... వారందరూ ఒకే చోట ఏకగ్రీవంగా ఉన్నారు. మరియు వారందరూ పరిశుద్ధాత్మతో నింపబడ్డారు"[616] పరిశుద్ధాత్మ కేవలం ఒక వ్యక్తిపై కాదు, గుంపుపై కురిపించబడింది. వాస్తవానికి, పరిశుద్ధాత్మ వ్యక్తులను కూడా నింపుతుందని మనకు తెలుసు. కానీ మనస్సుగల విశ్వాసులు ఐక్యత, ప్రేమ మరియు ప్రార్థనలో కలిసినప్పుడు ప్రత్యేకమైన మరియు అద్భుతమైన ఏదో జరుగుతుంది.

తరువాత, హింసింపబడుట వలన తీవ్ర ఒత్తిడిలో, వారు "కలిసి సమావేశమై" మరియు "ప్రార్థించినప్పుడు, మొత్తం భవనం" కదిలిందిబీ మరియు వారందరూ పరిశుద్ధాత్మతో నింపబడ్డారు, మరియు వారు దేవుని వాక్యాన్ని ధైర్యంగా ప్రకటించారు." [617] నిరాశాజనకమైన పరిస్థితులలో మీరు పవిత్ర ఆత్మను ఎక్కువగా కోరుకుంటే: ప్రార్థన, ఆరాధన మరియు ఇతర క్రైస్తవులతో ప్రరిచర్య చేయండి.

### A. ప్రతికూల సమయములో మనకు క్రైస్తవ సంఘం అవసరం.

నా కుటుంబములో కుడా కొని ఆవంతర సందర్భములు ఎదుర్కున్నాము, అప్పుడు ప్రోత్సాహం, సలహా మరియు బలం కోసం తరచుగా క్రీస్తు శరీరాన్ని ఆశ్రయించాము. మా క్రొత్తగా జన్మించిన కుమారుడు జెస్సీకి క్యాన్సర్ నిర్ధారణ మరియు నాలుగు సంవత్సరాల చికిత్స ద్వారా, మేము క్రీస్తు శరీరానికి చేరుకున్నాము మరియు దేవుని కుటుంబం నిజంగా ఎంత విలువైనదో తెలుసుకున్నాము. మాతో వారి ప్రార్థనలు మరియు మా కుటుంబ అవసరాలలో వారు భాగస్వామ్యం చేయడం ద్వారా మేము సమాధాన ఆత్మతో నిండిపోయాము. మిషనరీలుగా, ఒంటరితనం, భయం, అనారోగ్యం మరియు ఆధ్యాత్మిక యుద్ధ సమయాలను అనుభవిస్తూ, ఆధ్యాత్మిక కుటుంబం ద్వారా ప్రతి సంక్షోభంలో శాంతి, స్వస్థత, విజయం మరియు విముక్తి యొక్క ఆత్మతో నిండిపోయాము. ఈ పాఠం మంచి వేదాంతశాస్త్రం మాత్రమే కాదు. ఇది జీవిత సవాళ్లకు ఆచరణాత్మక నిజం. ఒక సంఘము కలిసి ఉన్నప్పుడు పరిశుద్ధాత్మ ద్వారా ప్రత్యేక శక్తి పోయబడుతుంది.

గోప్యత కొరకైన వారి స్వార్థపూరిత కోరిక కారణంగా చాలా మంది క్రైస్తవులు బలహీనంగా మరియు బలహీనంగా ఉన్నారు!

క్రైస్తవులు కొన్నిసార్లు వారి అవసరాలు, వారి తప్పులు మరియు ఆధ్యాత్మిక వైఫల్యాలు, వారి భారాల

616. అపోస్తలు 1:14, 2:1,4

617. అపోస్తలు 4:31

గురించి పారదర్శకంగా ఉండటం ఎందుకు చాలా కష్టముగా ఉంటుంది? ఒకరికొకరు నిజాయితీగా ఉండటానికి మనం సురక్షితమైన వాతావరణాన్ని ఎలా సృష్టించగలం?

## B. పరిశుద్ధాత్మ ద్వారా, మనం కలిసి క్రీస్తు సాక్షులుగా అధికారం పొందాము

యేసయ్య తన శిష్యులతో చెప్పారు, ‘‘పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తినొందెదరు గనుక మీరు యెరూషలేములోను, యూదయ సమరయ దేశముల యందంతటను భూదిగంతముల వరకును నాకు సాక్షులైయుందురు’’.[618] మనము దీనిని చదివినప్పుడు, కొన్నిసార్లు మనం సాక్ష్యమివ్వడానికి వ్యక్తిగతంగా అధికారం పొందాలని మాత్రమే ఆలోచిస్తున్నామని అనుకుంటున్నాను. కానీ యేసు తన సంఘము అంతటితో కలిసి మాట్లాడుతున్నాడు. కలిసి వారు దేవుని ఆత్మతో నిండిన సాక్షులుగా ఉంటారు.

**మన స్థానిక సంఘము ద్వారా మనం పరిశుద్ధాత్మను అనుభవించకపోతే ఏమి చేయాలి?**

ప్రతి స్థానిక సంఘము క్రీస్తు యొక్క సార్వత్రిక, ఆధ్యాత్మిక సంఘములో భాగం కాదని అంగీకరించడం ముఖ్యం. మరణం మరియు క్షయం ఉన్న మరియు పరిశుద్ధాత్మచే విడిచిపెట్టబడిన విశ్వాసుల సంఘాలు ఉన్నాయి. ఇవి మనం పాల్గొనవలసిన సంఘాలు కాదు.

ప్రతి నిజమైన సంఘము కూడా పవిత్ర ఆత్మతో సమానంగా నింపబడిన, లేదా సమాన విమోచనతో, సమానంగా దేవునికి ఇష్టమైన, లేదా లేఖనాలకు సమానంగా నమ్మకమైనది కాదని కూడా మనం అంగీకరిద్దాం. వారికి మరియు వారి కుటుంబాలకు ఏ సహవాసము అత్యంత ఆరోగ్యకరమైనది అనేదాని గురించి ప్రార్థనతో వివేచనను వెతకాలి, ఆపై దానిలో చురుకుగా పాల్గొనలి! మనలో ఆత్మ ఫలం ఏర్పడినప్పుడు ఇది జరుగుతుంది. క్రీస్తు మనలో ఏర్పడినప్పుడు ఇది జరుగుతుంది.

చాలా సంవత్సరాల క్రితం ఫిలిప్పీన్స్‌లో, మా సమ్మర్ బైబిల్ క్యాంప్ వక్తల బోధన చాలా నిరాశపరిచింది! అతని బోధన బోరింగ్, పొడి మరియు శక్తిలేనిదిగా వుంది. అక్కడ ఉన్న కొందరు గొణుగుతూ, ఫిర్యాదు చేయడం ప్రారంభించారు. ఆరాధనలలో ఒకదాని తర్వాత సమావేశమైన మా బృందానికి మా పాస్టర్ ఒకరు చెప్పినది నేను ఎన్నటికీ మర్చిపోలేను: అతను చాలా వినయంగా, ‘‘ ‘‘ సోదరులారా, మనము ప్రేమలో లోతుగా ఎదగడానికి ఇది మనకు అవకాశం!’’ ఇది నా హృదయంలోకి దేవుడి నుండి వచ్చిన సాధారణ, శక్తివంతమైన పదం. మేము ఆరాధించేటప్పుడు, సహవాసము మరియు ఇతర విశ్వాసులతో పరిచర్య చేస్తున్నప్పుడు, మనల్ని నిరాశపరిచే విషయాలు ఎల్లప్పుడూ ఉంటాయి. మనల్ని ప్రేమలో అభివృద్ధిపరచుటకు దేవుడు ఈ అసౌకర్య క్షణాలను ఉపయోగిస్తాడు.

క్రైస్తవులు వారి సంఘము చనిపోయినట్లు మాట్లాడినప్పుడు వారు వారి స్వంత మరణం గురించి ఎక్కువగా మాట్లాడుతుంటారని నేను తరచుగా కనుగొంటాను! తన సంఘంతో ఎంత నిరుత్సాహానికి గురైన ఒక పాస్టర్ గురించి ఇది నాకు గుర్తుచేస్తుంది, అతను వచ్చే ఆదివారం తన చర్చికి అంత్యక్రియలు నిర్వహిస్తానని వార్తాపత్రికలో ప్రకటించాడు! సంవత్సరాలుగా లేని ఉత్సాహముతో ప్రజలు ఆ ఆదివారం ఉదయం కనిపించారు. భవనం నిండిపోయింది. మరియు ముందు భాగంలో ఒక సేవపేటిక ఉంది!

---

618. అపోస్తలు 1:8

పాస్టర్ గారు ఆ సేవపెటిక మూత తెరిచి, చనిపోయిన చర్చిని చూడటానికి ఒక లైన్ ఏర్పాటు చేయడానికి అందరినీ ఆహ్వానించడం ద్వారా ఆరాధన ప్రారంభించాడు. వారు లోపలికి చూసినప్పుడు, వారు అద్దంలో తమను తాము చూసుకున్నారు!

సువార్తను సాక్ష్యమివ్వడానికి వారు కలిసి చేసినప్పుడు విశ్వాసులపై ఒక ప్రత్యేక ఆత్మప్రవాహం ఉంటుంది. నేను మెక్సికోలోని ఒక సమాజం గురించి ఆలోచిస్తున్నాను, వారు చాలా ప్రణాళికలు, ప్రార్థనలు మరియు ఇవ్వడం ద్వారా, సువార్త పంచుకోవడానికి మరియు పేదలకు సేవ చేయడానికి వారి పట్టణం చుట్టూ ఉన్న అన్యమత సమాజాలలోకి వెళతారు. వారు దీన్ని వారానికోసారి మరియు నెలవారీగా చేస్తారు. మరియు, దేవుడు వారికి ఆత్మలతో ప్రతిఫలమిస్తున్నాడు. నేను కూడా మెక్సికోలోని ఒక యూత్ గ్రూప్ గురించి ఆలోచిస్తున్నాను, అతను యేసు పేరిట ఆసుపత్రులకు వెళ్తాడు మరియు పేదలు, వారి కుటుంబాలకు సహాయం చేయలేని వారికి ఆహారం అందిస్తారు. వారు కలిసి దేవుని సాక్షులుగా వున్నారు మరియు పరిశుద్ధాత్మ వారి పరిచర్యపై కుమ్మరించబడుతోంది.

ఆత్మలను సంపాదించే బాధ్యత ఒక్క క్రైస్తవుడిపై మాత్రమే కాదు, అది మన అందరిపైన ఉంది. మనలో ప్రతి ఒక్కరికి బహుమతి, సాక్ష్యం, పిలుపు ఉంటుంది. సాక్షిగా ఉండుటలో మనలో ప్రతి ఒక్కరికి చిన్న భాగం ఉంది, కానీ మనలో ఎవరూ ఇవన్నీ చేయలేరు. కొంత నాటుతారు, మరియు కొంత మంది నీరు పోస్తారు . దేవుడు దానిని పెంచేలా చేస్తాడు.[619]

ఈ కోర్సు యొక్క మొదటి పాఠంలో, నేను రక్షింపబడిన మా పొరుగువారి గురించి పంచుకున్నాను. నేను ఆ సాక్ష్యం వ్రాసి ఒక సంవత్సరం అయింది. ఈ గత నెలల్లో, డానీ మరియు కిమ్ వారి విశ్వాసంలో పెరుగుతూనే ఉన్నారు. వారి చుట్టూ ఉన్న ప్రతి ఒక్కరూ ఆ విషయమును గమనించారు, మరియు వారిద్దరూ మా స్థానిక సహవాసముకు గొప్ప ఆశీర్వాదముగా ఉన్నారు.

కిమ్‌కు అవిశ్వాసురలైన స్నేహితురాలు వుండి, ఆమె పేరు హెట్టి, ఆమెకి అతనికి నలభై ఏళ్లుగా తెలుసు. ఆమె దేవుడితో సరిగా ఉండడానికి హృదయపూర్వక ఆసక్తిని వ్యక్తం చేసింది. ఈ స్నేహితురాలు క్రీస్తును వ్యక్తిగతంగా ఎన్నడూ తెలుసుకోలేదు, అయినప్పటికీ ఆమె సంవత్సరాలుగా సువార్తను గూర్చి కొంతవరకు అవగాహనా వుంది మరియు చాలా కష్టపడి జీవించింది. డానీ, కిమ్, బెకీ మరియు నేను ఆమెను చూడటానికి వెళ్ళాము. ఆధ్యాత్మిక విషయాలపై ఆమె ఆసక్తి గురించి నేను హెట్టిని అడిగినప్పుడు, ఆమె ఇలా చెప్పింది: ''డానీ మరియు కిమ్‌లలో జరిగిన మార్పును నేను నమ్మలేకపోతున్నాను. నేను వారిని నలభై ఏళ్లుగా తెలుసు మరియు వారి జీవితాల్లో తేడాను నమ్మలేకపోతున్నాను! '' తరువాత సంభాషణలో, ఆమె, ''నేను రక్షించబడాలనుకుంటున్నాను'' అని చెప్పింది. నేను స్పష్టమైన సువార్త బైబిల్ అధ్యయనాన్ని పంచుకున్నాను, మరియు మేము కలిసి హెట్టిని యేసయ్య దగ్గరకు నడిపించాము. డానీ మరియు కిమ్‌ల సాక్షి కాకుండా నేను హెట్టికి సాక్ష్యమివ్వడానికి ప్రయత్నించినట్లయితే, చాలా ప్రభావం ఉండేదని నేను అనుకుంటున్నాను. మేమిద్దరం కలిసి క్రీస్తు సాక్షులం.

## 4. దేవుడు తన కుమారుని స్వరూపంగా మమ్మల్ని రూపొందించడానికి ఆయన ఏర్పరచు కున్న మార్గము క్రైస్తవ సంఘము

చాలా మంది విశ్వాసులు వారి స్థానిక సంఘము వలన గాయపడ్డారు, కాబట్టి వారు ప్రతి స్థానిక

619. 1 కోరింథి 3;6

సంఘమును విడిచిపెట్టారు. వారు ఎవరికీ కట్టుబడి ఉండకూడదని నిర్ణయించుకున్నారు. వారు అప్పుడప్పుడు హాజరవుతారు, కాని వారు చురుకుగా పాల్గొనరు. వారు తరచుగా గ్రహించని విషయం ఏమిటంటే, వారు క్రైస్తవ సంఘాన్ని విడిచిపెట్టినప్పుడు, వారిని పవిత్రపరిచే దేవుని మార్గాలను వదిలివేస్తున్నారు.

మీరు మరింత స్వీయ-దాతగా, మరింత సంతోషంగా, ఆప్యాయంగా, క్రీస్తు వలె మారాలనుకుంటే, మీరు ఈ కుటుంబంతో క్రమం తప్పకుండా కలసి ఉండాలి.

సంఘ ఆరాధన, చిన్న సమూహ శిష్యత్వం మరియు ఒకరిపై ఒకరు జవాబుదారీతనం ద్వారామనము దేని కొరకు సృష్టింపబడ్డామో ఆ రుపములోనికి మారగాలము. కానీ ఏ విధమైన చర్చి/ఆధ్యాత్మిక సంఘం ఎక్కువగా రూపాంతరం చెందుతోంది?

## మార్పుచేందుతున్న సంఘములు

### A. మార్చగలిగే సంఘములు స్వీకరిస్తాయి. [620]

కొత్త నిబంధన సంఘములో తగాదాలు ఉన్నాయి. రోమ14 లో, ఉదాహరణకు, రోమా సంఘములో "సందేహాస్పదమైన విషయాల" గురించి విభేదాలు ఉన్నాయి.[621] కొందరు యుదా మతముచే ఆమోదిమ్పబడని మాంసాన్ని తినలేకపోయారు, మరికొందరు అలా చేయగలిగారు. కొందరు యూదుల విందు దినాలను పాటించాలని భావించారు, మరికొందరు అలా చేయలేదు. రెండు వైపులా ఒకరికొకరు తీర్పునిచ్చారు,[622] ఈ పదాన్ని పౌలు13 వచనాలలో 3 సార్లు ఉపయోగిస్తాడు. ఆరాధన మరియు సహవాసం కష్టతరం అవుతున్నాయి. విషయాలు చాలా అసహ్యకరమైనవిగా మారాయి! పరిష్కారం ఏమిటి?

ఒకరిని ఒకరు "చేర్చుకోనుడి" అనేది పౌలు చెప్పిన పరిష్కారం. అతను ఈ పదాన్ని కూడా మూడుసార్లు ఉపయోగించాడు. ఆధ్యాత్మికంగా బలవంతులగా వున్నవారు "విశ్వాసంలో బలహీనంగా ఉన్నవారిని చేర్చుకోవాలి, కాని సందేహాస్పదమైన విషయాలపై వివాదాలకు చేయకూడదు."[623] "దేవుడు అతడిని చేర్చుకున్నాడు" కాబట్టి బలహీనులైన వారు వాటిని తినేవారిని కూడా చేర్చుకోవాలి.[624] పౌలు అదే సమస్యను మనసులో ఉంచుకుని మొత్తం సంఘమునకు చెప్పిన విషయము ఏమిటంటే, కాబట్టి క్రీస్తు మిమ్మును చేర్చుకొనిన ప్రకారము దేవునికి మహిమ కలుగునట్లు మీరును ఒకనినొకడు చేర్చు కొనుడి.[625]

యేసయ్య సంఘము ఎల్లప్పుడూ చాలా వైవిధ్యమైనది, మరియు ఏవైనా సమస్యలపై ఒకరినొకరు తీర్పు తీర్చుకోవడానికి గొప్ప శోధన ఉంటుంది. ఒకరినొకరు చేర్చుకోవడమే దానికి పరిష్కారము.

మనము స్పష్టంగా బైబిలులో లేని సిద్ధాంతాలు లేదా జీవనశైలితో రాజీపడాలని దీని అర్థం కాదు. కానీ మోక్షం యొక్క ఫలాన్ని చూపించే నిజమైన విశ్వాసులు స్వాగతించబడే వాతావరణాన్ని మనం కలిగించాలని దీని అర్థం.[626]

జాన్ వెస్లీ, ఒక ప్రసిద్ధ ఉపన్యాసంలో, మానవ బలహీనత మరియు అవగాహన లేమి అనునది

---

620. మత్తయి 11;34-35, 28;18-20, రోమియులకు 15:7
621. రోమియులకు 14:1
622. Ibid 14:4,10,13
623. Ibid 14:1
624. Ibid 14:3
625. రోమియులకు 15:7
626. మార్కు 9;35-41 కూడా చూడండి.
627. John Wesley, *Catholic Spirit.*

అనివార్యమైన పరిణామం అని, మనందరం ఆధ్యాత్మిక విషయాలలో కొంత భిన్నమైన అభిప్రాయాలను కలిగి ఉన్నామని చెప్పారు. మనం దృష్టి పెట్టవలసిన ప్రధాన ప్రశ్న ఇది: "నా హృదయం నీ హృదయంతో ఉన్నట్లుగా నీ హృదయం సరైనదిగా ఉన్నదా? అలా అయితే, మీ చేయి నాతొ కలపండి."[627]

చేర్చుకునే సంఘం అనేది అన్నింటినీ సహించేది కాదు, ప్రతి విషయంలోనూ ఆమోదయోగ్యమైనది కాదు, అదే విధంగా సమస్త వారములు కలిగినది కాదు, కానీ సత్యము మరియు ప్రేమతో ఐఖ్యపరచబడినది.

? చేర్చుకునే వ్యక్తి లేదా చేర్చుకునే సమాజం కావడంలో కొన్ని సవాళ్లు ఏమిటి?

## B. మార్చగలిగే సంఘాలు క్షేమాభివృద్ధిని కలుగజేస్తాయి

సంఘము యొక్క సిద్ధాంతం మరియు అభ్యాసంలో ఈ విషయమును గూర్చి బాగా ధ్యానించాము, కాబట్టి ఈ విషయమై ఎక్కువ చెప్పను.

1). బైబిలు ఉపదేశము మరియు బోధన ద్వారా
2). దేవునికి మహిమ తెచ్చే ఆరాధన ద్వారా
3). నిజమైన సహవాసము ద్వారా
4). పరిచర్య ద్వారా

## C. మార్చగలిగే సంఘాలు జవాబుదారీతనం కలిగి వుంటాయి .[628]

క్రైస్తవ సమాజంలో మనం తప్పనిసరిగా పాల్గొనవలసిన ముఖ్యమైన కారణాలలో ఇది ఒకటి. మనందరికీ జవాబుదారీతనం అవసరం - ముఖ్యంగా పాస్టర్‌లు మరియు క్రైస్తవ నాయకులు. జవాబుదారీతనం వ్యక్తిత్వాని నిర్మిస్తుంది. జవాబుదారీతనం నన్ను పాపానికి మరింత భయపడేలా చేస్తుంది. ప్రజలు నాపై ఆధారపడుతున్నారని మరియు నా నుండి దైవిక ప్రవర్తనను ఆశిస్తారని తెలుసుకోవడం పవిత్రమైనది.

జవాబుదారీతనం కొన్నిసార్లు ఘర్షణకు దారితీస్తుంది. ఇది కూడా పవిత్రమైనది మరియు స్వాగతించబడాలి. మన జీవితామును మాట్లాడే ప్రజలు మనకు అవసరం. మనకు మానముగా ఇతరులకు చెప్పాలి మరియు మన తప్పులను ఒప్పుకోవాలి. మనకు పారదర్శకత అవసరం. జవాబుదారీతనం లేకపోతే, మనము ఆధ్యాత్మికలో అజాగ్రత్తగలవారము అవుతాము.

దావీదు రాజు అతనిని సత్యంతో ఎదుర్కోవడానికి ఒక సముయేలు అవసరం ఉంది.[629] పేతురు సువార్త నుండి వైదొలగుతున్నప్పుడు పౌలు మందలించాల్సిన అవసరం ఉంది.[630]

1) మనం లేఖనాలకు ఒకరినొకరు జవాబుదారీగా ఉంచాలి.

ఎల్లప్పుడూ లేఖనాలు!

---

628. కొలస్సి 3;16, 1 థేస్సలోనిక 5;14
629. 2 సమూయేలు 12
630. గలతీ 2;11

2) మనము బుద్ధి చెప్పుటకు ఆజ్ఞాపించబడ్డాము.

బుద్ధి చెప్పుడి అంటే హెచ్చరించడం, కనిపెట్టడం మరియు ఒకరికొకరు మార్గనిర్దేశం చేయడం. పౌలు ఇలా హెచ్చరించాడు, అక్రమముగా నడుచుకొనువారికి బుద్ధి చెప్పుడి''.[631]

2 థెస్సలొనీకయులకు 3:15 -అయినను అతనిని శత్రువుగా భావింపక సహోదరునిగా భావించి బుద్ధి చెప్పుడి.

3) మనము క్రమశిక్షణను కలిగియుండాలి, క్రమశిక్షణలో మందలింపు, దిద్దుబాటు మరియు సూచనలు ఉంటాయి.

ప్రారంభ మెథడిస్టులు జవాబుదారీతనం యొక్క ప్రభావానికి కొన్ని స్వచ్ఛమైన ఉదాహరణలు. పరిశుద్ధాత్ముని నడిపింపులో, వారి నాయకుడు జాన్ వెస్లీ, ఇంగ్లండ్‌లోని మురికివాడలు, వీధి మూలల మరియు పొలాలలో (ఎక్కువగా) పేదలు, నిర్లక్ష్యం చేయబడిన పురుషులు మరియు మహిళలకు బోధించారు మరియు దాదాపు క్రీస్తు కొరకు లెక్కలేనన్ని ఆత్మలను రక్షించాడు. కానీ ఈ మారిన వ్యక్తులలో అధిక సంఖ్యలో పరిణతి చెందిన, ఆత్మతో నిండిన శిష్యులుగా మారడాన్ని కూడా అతను చూశాడు. కారణము ఏమిటి? మతం మారినవారు ఒకరికొకరు కట్టుబడి ఉండాలని ఆయన పట్టుబట్టారు.

వెస్లీ ... ప్రజలు (గృహ) చర్చిల వలె పనిచేసే సొసైటీలు అని పిలవబడే వాటిలో చేరాలని పట్టుబట్టారు.

అదనంగా, వారు పన్నెండు మంది మరియు క్లాస్ లీడర్‌తో కూడిన తరగతిలో చేరమని అడిగారు. ప్రతి వారం వారు తమ ఆత్మల స్థితిగతుల గురించి ఒకరితో ఒకరు నిజాయితీగా పంచుకోవడానికి తరగతి సమావేశానికి రావాలని సవాలు చేశారు. వెస్లీ దీని గురించి చాలా సీరియస్‌గా ఉన్నారు, క్లాస్ మీటింగ్‌కు ప్రజలు హాజరు కాకపోతే, వారు అతని వద్దకు వచ్చి ఎందుకు హాజరుకాలేదో పంచుకుంటే తప్ప తిరిగి రావడానికి వీలు ఉండడేది కాదు.

నేటి ప్రపంచంలో వెస్లీ అభ్యాసం (ప్రతిచోటా) పని చేయకపోయినా, అది ఖచ్చితంగా ఆ సమయంలో పనిచేసింది. కమ్యూనిటీల నేపథ్యంలో అతను క్రీస్తు యొక్క రుపములోనికి ఎదగడానికి ప్రజలకు ఒక పద్ధతిని అందించాడు (అందుకే ''మెథడిస్ట్'' అనే పేరు).[632]

మీ పాపములను ఒకనితోనొకడు ఒప్పుకొనుడి, మీరు స్వస్థతపొందునట్లు ఒకనికొరకు ఒకడు ప్రార్థనచేయుడి. నీతిమంతుని విజ్ఞాపన మనఃపూర్వకమైనదై బహు బలము గలదై యుండును. (యాకోబు 5:16). దేవుని యొక్క ఈ ఆజ్ఞను పాటించడమే తరగతి సమావేశం యొక్క లక్ష్యం. ఆ సమావేశాలలో తరచుగా అడిగే ప్రశ్నలు ఇక్కడ ఉన్నాయి:

1. మన చివరి సమావేశం దగ్గర నుండి మీరు చేసిన పాపాలు ఏమిటి?
2. మీరు ఏ శోధనలకు గురయ్యారు?
3. మీరు వాటిని ఎలా జయించారు?
4. మీరు ఆలోచన, పలికిన, లేదా చేసిన వాటిలో మీకు పాపమా లేదా పాపము కాదా అనుటలో అనిశ్చయత కలిగి వున్నారు?

631. 1 థేస్సలోనిక 5;14

632. James Bryan Smith, the Good and Beautiful Community (Downers Grove:Inter Varsity Press, 2010),135

ఇవి చాలా కఠినమైన ప్రశ్నలు, కానీ మనం వాటిపై ఆసక్తి కలిగి ఉంటే, ఈ రకమైన ప్రశ్నలు మనలను ఎలా మార్చగలవో ఆలోచించండి. జాన్ వెస్లీ గారి జర్నల్‌లో దాదాపు ఆశ్చర్యపరిచే ఓకే విషయము ఉంది, అది ఆయన బోధించిన ఒక నిర్దిష్ట పట్టణంలో సొసైటీలు మరియు తరగతి సమావేశాలు నిర్వహించడంలో విఫలమైనందుకు ఆయన బాధపడ్డాడు. అక్కడ చాలా మంది ఆత్మలు క్రీస్తు వద్దకు వచ్చాయి, కాని అతను ఇరవై సంవత్సరాల తరువాత తిరిగి వచ్చినప్పుడు అక్కడ కొన్ని ఫలాలు ఉన్నాయి. అయన చెప్పేది ఇదే:

అపొస్తలుడిలా బోధించడం, రేపబడిన ఉన్నవారిని కలపకుండా మరియు దేవుని మార్గాల్లో వారికి శిక్షణ ఇవ్వకుండా ఉండుట,హంతకుడి కోసం పిల్లలను కనుటయే అని నాకు గతంలో కంటే ఎక్కువ నిశ్చయత కలిగింది. ఎన్నో ప్రసంగాలు వున్నాయి, కాని క్రమముగా జరిగే సమాజాలు లేవు, క్రమశిక్షణ లేదు, క్రమం లేదా కనెక్షన్ లేదు. పర్యవసానమేమిటంటే, ఒకసారి మేల్కొలపబడిన  వారిలో పదిమందిలో తొమ్మిది మంది ఇప్పుడు గతంలో కంటే వేగంగా నిద్రపోతున్నారు.[633]

జవాబుదారీతనం లేకుండా, సంఘాలు భావోద్వేగంగా మరియు ఉపరితలంగా మారతాయి. డా. డెన్నిస్ కిన్లావ్, మన సొంత హృదయం యొక్క అవసరాలను చూడడానికి మీకు మరియు నాకు ఇతర విశ్వాసుల జవాబుదారీతనం అవసరమని నమ్ముతారు. అతడు వ్రాస్తాడు:

క్రైస్తవ కమ్యూనిటీ యొక్క ఈ అవసరం జాన్ వెస్లీ యొక్క ప్రారంభ మెథడిజంలో తరగతులను సృష్టించడం వెనుక ఉద్దేశ్యమని నేను నమ్ముతున్నాను. పవిత్రతను బోధించడానికి ఇంత కన్నా మంచి మార్గం ఉందని నేను అనుకోను. ఈ సమావేశాలు ఒకరి స్వంత శరీరేచ్చాను మరియు ఒకరి స్వప్రయోజనాల నిరంకుశత్వాన్ని వెల్లడించాయి. మనము సాధారణంగా సంఘమును విశ్వాసంలో ఒకరినొకరు పెంపొందించుకోవడానికి, మరియు క్షేమాభివృద్ధి కలుగాజేసుకునే ఒక స్థలముగా భావిస్తాము. కానీ ఇది పరీక్షించుకునే మరియు స్వీయ బహిర్గతం కోసమైన ఒక ప్రదేశం. అది మనకు సంఘలో మనకు బాధాకరమైన భాగం. కానీ ఇది అవసరమైన భాగం. విదేశీ మిషన్ రంగంలో, మిషన్ కార్మికుల గొప్ప సమస్యలు రక్షింపబడని వారితో కాదు, ఇతర మిషనరీలతో ఉంటాయి. అది దైవిక ప్రణాళికలో భాగం (మమ్మల్ని పవిత్రపరచడానికి).[634]

## కమ్యూనిటీలో పాల్గొనడానికి ఆచరణాత్మక సలహా

1. మిమ్మల్ని మీరు ఇతరులకు మరియు మీ సంఘస్తులకు అందుబాటులో ఉంచుకోండి.
2. క్రీస్తుకు సంఘము ఎంత విలువైనదో తరచుగా గుర్తు చేసుకోండి మరియు ఒకరినొకరు కుటుంబంలా చూసుకోండి.
3. సంఘస్తులకు ఏదో ఒక పరిచర్యను కట్టుబెట్టండి, అది మరుగుదొడ్లు కడుగుట అయినా  సరే.
4. మీకు అనిపించినఇష్టము వున్నా మరియు మీకు ఇష్టం లేకపోయినా కట్టుబడి ఉండండి.
5. మిమ్మల్ని మీరు ఇతరులకు హాని కలిగించే విధముగా ఉండకండి. మీరు ఒక పురుషుడు అయితే, మరొక దేవుని బిడ్డ యొక్క స్నేహం మరియు జవాబుదారీతనం కోసం వెతకండి. మీరు ఒక మహిళ అయితే, మీ జీవితాన్ని మరొక దైవభక్తి గల మహిళతో పంచుకోండి.

633. Ibid, 133.
634. Kinlaw, 65-66

6. మీరు ఆరాధన కోసం కూడినప్పుడు, మీరు హృదయంతో చేయండి.

7. మీ స్థానిక సంఘములో సమస్యలు ఉన్నప్పుడు, పరిష్కారించుటలో భాగంగా ఉండండి.

## చివరి పాఠ్య పరిక్ష

మీ తోటి క్లాస్‌మేట్‌లను కలవండి మరియు ఈ కోర్సు నుండి మీరు పొందిన ఆధ్యాత్మిక పాఠాలు మరియు దేవుడు మీ జీవితంలో ఈ పాఠాలను ఉపయోగించిన విధానము గురించి సాక్ష్యమివ్వండి.

## లోతుగా వెళ్ళుట

పాఠం 14వ పాఠముపై పరీక్ష

1. సంఘము అంటే ఎవరు?

2. ఎఫెసీయులు 4:11-13లో, సంఘముకు ఏ ప్రయోజనం కోసం ఆధ్యాత్మిక వారములు ఇవ్వబడ్డాయి?

3. కొత్త నిబంధన, ''ఒకరికొకరు'' అనే పదబంధాన్ని ఎన్నిసార్లు ఉపయోగిస్తుంది?

4. ఈ వాక్యాన్ని ముగించండి: ''యేసు -------- రక్షించడానికి మాత్రమే కాదు, ---------ను నిర్మించుటకు

పాఠ సమీక్ష